# సామాన్య భాషాశాస్త్రం పాఠ్యక్రమం

మూలం

ఫర్దినా ద ససూర్

అనువాదకులు

డా. కె. నాగభూషణరావు, ఎం.ఎ., పిహెచ్.డి.

శ్రీమతి ఎస్. పార్వతి, ఎం.ఎ.

తెలుగు అకాడమి

హైదరాబాదు

1978

# ప్రస్తావన

తెలుగు అకాడమి ఇంతవరకు ఇంటర్మీడియట్ స్థాయిలో పాఠ్య గ్రంథాలను, డిగ్రీ స్థాయిలో పఠనీయ గ్రంథాలను అనేకం ప్రచురించింది. ఇది శాస్త్ర గ్రంథ ప్రచురణలో తొలిదశ. మలిదశలో సంస్కృతాంగ్ల భాషల్లోని కొన్ని ప్రామాణిక గ్రంథాలకు అనువాదాలను ఆయా శాస్త్రాంశాలమీద వాటి వాటి ప్రాముఖ్యాన్ని పురస్కరించుకొని మోనోగ్రాఫులను ప్రచురించదలచింది. ఇందువల్ల తెలుగు బోధన మాధ్యంగా సుప్రతిష్ఠితం అవుతుందని ఆశిస్తున్నాం

ప్రామాణిక గ్రంథానువాదాల్లో ఇది ఒకటి. అధునిక భాషాశాస్త్రం అనుక్షణం విస్తరిస్తున్నప్పటికీ 1906-11 మధ్యకాలంలో ఫర్దినా ద ససూర్ బోధించిన మూడు భాషా విషయక పాఠాలు ఈ నాటికీ సిద్ధాంతదృష్ట్యా ఆలోచనీయంగానే ఉన్నాయి. ఆయన శిష్యులు తాము రాసుకున్న నోట్సులు ఆధారంగా ఈ గ్రంథాన్ని 1915 లో ప్రచురించారు. మూల గ్రంథం ఫ్రెంచ్ భాషలో ఉన్నది వేడ్ బాస్కిన్ చేసిన ఆంగ్లానువాదాన్ని లండన్ లోని పీటర్ ఒవెన్ కంపెనీవారు 1964 లో ద్వితీయ ముద్రణగా ప్రచురించిన గ్రంథానికిది తెలుగు అనువాదం. ఈ నాటికీ ఈ అనువాదానికి భాషాశాస్త్రసాహిత్యంలో సగౌరవ స్థానం ఉందని ఆశిస్తున్నాం.

తెలుగు అనువాదం చేసిన డా. కె. నాగభూషణరావుకి, శ్రీమతి ఎన్. పార్వతికి, కావలసిన బొమ్మలు గీసి ఇచ్చిన చిత్రకారుడు శ్రీ గోలి శివరామయ్యగారికి మా కృతజ్ఞతలు. ఈ గ్రంథం భాషాభిమానులకు ఆదరణీయ మౌతుందని ఆశిస్తున్నాం. సహృదయ విమర్శకులు ఇచ్చే సూచనలను పునర్ముద్రణలో తప్పక పరిశీలించగలం.

# విషయసూచిక

పేజీ

ప్రస్తావన iii

## ఉపోద్ఘాతం

అధ్యాయం

I. భాషాశాస్త్ర చరిత్రం - ఒక పరిశీలన 1

II. భాషాశాస్త్రవిషయం - పరిధి; ఇతర శాస్త్రాలతో దాని సంబంధాలు 6

III. భాషాశాస్త్ర ధ్యేయం

1. భాషా నిర్వచనం 8
2. వాగ్వ్యవహార వాస్తవికతలలో భాషా స్థానం 11
3. మానవీయ వాస్తవికతలో భాషకున్న స్థానం : సంకేతశాస్త్రం 16

IV. భాషా శాస్త్రం : భాషణ శాస్త్రం 18

V. భాషలోని అంతర్బహిర్మూలకాలు 20

VI. భాషకు లిఖిత రూపకల్పన

1. విషయాధ్యయనావసరం 23
2. లేఖన ప్రభావం : వాగ్రూపంకన్నా అది ప్రబలతరం కావటానికి కారణాలు 24
3. లేఖన వ్యవస్థలు 26
4. లేఖనోచ్చారణలమధ్య విప్రతిపత్తి కారణాలు 28

VI. వర్ణ నిర్మాణ శాస్త్రం

1. నిర్వచనం 33
2. వర్ణానుసారి లేఖనం 35

అ ను బం ధం

## వర్ణ నిర్మాణశాస్త్ర నియమాలు

అధ్యాయం

I. వర్ణ నిర్మాణ జాతులు

1. వర్ణ నిర్వచనం 40
2. ముఖయంత్రం - దాని వ్యాపారం 43
3. మౌఖికోచ్చారణ ప్రకారం ధ్వని వర్గీకరణ 46

II. వాక్ప్రవాహంలో వర్ణాలు

1. వాక్ప్రవాహంలోని ధ్వనులను అధ్యయనం చేయవలసిన అవసరం 53
2. అంతఃస్ఫోటనం : బహిస్ఫోటనం 55
3. వాక్ప్రవాహంలో బహిరంతఃస్ఫోటనల విభిన్న సంయోజనాలు 58
4. అక్షరావధి : స్వరశిఖరి 61
5. అక్షర విభజన సిద్ధాంత విమర్శ 63
6. అంతర్బహిస్ఫోటనల దీర్ఘత 64
7. చతుర్థ వివర వర్ణాలు; సంధి స్వరాలు; లిప్యంతరణ సంబంధి ప్రశ్నలు 65
8. సంపాదక వివరణ 67

మొదటి భాగం

## సామాన్య నియమాలు

అధ్యాయం

I. భాషా సంకేత స్వభావం

1. సంకేతం, సంకేతితం, సంకేతకం 70
2. నియమం I : సంకేతం యాదృచ్ఛిక స్వభావం 73
3. నియమం II : సంకేతకం రేఖీయ స్వభావం 75

II. సంకేతావికారిత, పరిణామ శీలత

1. అవికారిత 76
2. పరిణామ శీలత 80

III. స్థితిశీల, వికసనశీల భాషాశాస్త్రం

1. మూల్య సంబంధులైన శాస్త్రాలన్నింటిలోని అంతర్ద్వంద్వతలు 86
2. అంతర్ద్వంద్వత, భాషాశాస్త్ర చరిత్ర 89
3. ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వత 90
4. తులనాత్మకంగా ఉదాహృతమైన రెండు వర్గాల మధ్యగల విభేదం 95
5. వాటివాటి విధానాలను, నియమాలను అనుసరించి రెండు విధాల భాషాశాస్త్రాలను సరిపోల్చుట 98
6. ఏకకాలిక సూత్రం, భిన్నకాలిక సూత్రం 99
7. ఒక సార్వకాలిక దృక్పథముందా ? 104
8. ఏకకాలికతా భిన్నకాలికతల సాంకర్య ఫలితాలు 105
9. తుది నిర్ణయాలు 107

రెండో భాగం

## ఏక కాలిక భాషాశాస్త్రం

I. సాధారణ విషయాలు 110

II. భాషావిషయక మూర్త వస్తువులు
1. వస్తు, ప్రమాణ, నిర్వచనం
2. పరిమితి నిర్ణయ విధానం
3. పరిమితి నిర్ణయంలో వాస్తవిక బాధలు
4. తుది నిర్ణయం
III. ఏకరూపతలు, వాస్తవికతలు, విలువలు
IV. భాషాశాస్త్రీయ మూల్యం
1. ధ్వనిపూర్వకమైన వ్యవస్థితాలోచనగా భాష
2. సాంకేతిక దృక్పథంలో భాషాశాస్త్రీయ మూల్యం
3. భౌతిక దృక్పథంలో భాషాశాస్త్రీయ మూల్యం
4. సాకల్యదృష్టిలో సంకేతం
V. విన్యాస క్రమాత్మక సాహచర్యాత్మక సంబంధాలు
1. నిర్వచనాలు
2. విన్యాసక్రమాత్మక సంబంధాలు
3. సాహచర్యాత్మక సంబంధాలు
VI. భాషా రీతి
1. విన్యాసక్రమాత్మక ఘనత్వాలు
2. ద్వివిధ సమూహానాల యుగపన్నిర్వాహం.
3. నిరపేక్ష సాపేక్ష యాదృచ్ఛికతలు
VII. వ్యాకరణం — దాని విభాగాలు
1. నిర్వచనలు : సాంప్రదాయిక విభజనలు
2. హేతుబద్ధ విభాగాలు
VIII. వ్యాకరణంలోని అమూర్త భావాల పాత్ర

మూడో భాగం

## భిన్నకాలిక భాషాశాస్త్రం

I. సాధారణ విషయాలు
II ధ్వన్యాత్మక పరిణామాలు
1. వాటి నిరపేక్ష నియతత్వం
2. వ్యవస్థిత ధ్వన్యాత్మక పరిణామాలు.
3. విధానానికి చెందిన ముఖ్యవిషయాలు
4. ధ్వని పరిణామ కారణాలు
III. క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు
1. వ్యాకరణబంధ విచ్ఛేదన
2. శబ్ద నిర్మాణక్రమ లోపం
3. ధ్వని జంటమాటలు లేనేలేవు

4. పర్యాయరూపత

5. పర్యాయరూపతా సూత్రాలు

6. పర్యాయరూపత, వ్యాకరణ బంధం

IV. సామ్యం

1. నిర్వచనం, ఉదాహరణలు

2. రూపసామ్య దృగ్విషయాలు మార్పులుకావు

3. భాషలో సృజనాత్మకశక్తిగా సామ్యం

V. సామ్యం, క్రమ వికాసం

1. సామ్యతా నవప్రవర్తన భాషయందు ఏవిధంగా ప్రవేశిస్తు

2. వ్యాఖ్యానంలో పరిణామ లక్షణాలుగా సామ్యతానవ ప్రవ

VI. భ్రామక వ్యుత్పత్తి

VII. సంయోజనం

1. నిర్వచనం

2. సంయోజనం, సామ్యం

VIII. భిన్నకాలిక అంశాలు, ఏకరూపతలు, యాథార్థ్యాలు

మూడునాలుగు భాగాలకు అనుబంధాలు

1. కర్తృబోధక అభివ్యక్త విశ్లేషణ

2. కర్తృబోధక విశ్లేషణ, ఉపాంశాలను నిర్వచించుట

3. వ్యుత్పత్తి శాస్త్రం


నాలుగో భాగం

## భౌగోళిక భాషాశాస్త్రం


I. భాషా విభిన్నత

II. భౌగోళిక విభిన్నతలోని చిక్కులు

1. ఏకస్థలంలో అనేక భాషల సహజీవనం

2. సారస్వతభాష, స్థానిక నుడికారం

III. భౌగోళిక విభిన్నతకు కారణాలు

1. ప్రాథమిక కారణం, కాలం

2. అవిచ్ఛిన్న ప్రదేశంపైన కాలప్రభావం

3. మాండలికాలకు సహజావధులు లేవు

4. భాషలకు సహజావధులు లేవు

IV. భాషాతరంగవ్యాప్తి

1. ఏకీకరణశక్తి, ప్రాంతీయత

2. రెండు శక్తులను ఒకటిగా న్యూనీకరణం

3. భిన్న ప్రదేశాలలోని భాషావిభేదనం

# అనువర్తిత భాషాశాస్త్రం


I. భిన్నకాలిక భాషాశాస్త్రానికి చెందిన రెండు సమ్యగ్దృష్టులు

II. ప్రాచీనతమభాష, మూలరూపం

III. పునర్నిర్మాణాలు

1. వాటి స్వభావాలు, లక్ష్యాలు
2. పునర్నిర్మాణం, తులనాత్మక యాథార్థ్యాలు

IV. మానవశాస్త్ర, ప్రాక్చరిత్రలకు భాష చేసిన సేవ

1. భాష, జాతి
2. సాంస్కృతికైకత్వం
3. పురాజీవ భాషాశాస్త్రం
4. భాషారూపం, సామాజిక గణమనస్సు

V. భాషా కుటుంబాలు, భాషా రూపాలు

పారిభాషిక పదకోశం (ఇంగ్లీషు-తెలుగు)

పారిభాషిక పదకోశం (తెలుగు-ఇంగ్లీషు)

పదసూచిక

# ఉపోద్ఘాతం

## అధ్యాయం - 1

## భాషాశాస్త్ర చరిత్రం-ఒక పరిశీలన

భాషా విషయక వాస్తవికాలకు సంబంధించి ఏర్పడ్డ భాషాశాస్త్రం యథార్థమూ విశిష్టమూ అయిన ఒక ధ్యేయాన్ని సంతరించుకోక పూర్వం మూడు దశలు అధిగమించింది.

మొదట 'వ్యాకరణం' అనే విషయాన్ని అధ్యయనం చేసినారు. గ్రీకులు ప్రారంభించగా ప్రధానంగా ఫ్రెంచ్‌వారు కొనసాగించిన ఈ అధ్యయనం తర్కంమీద ఆధారపడ్డది. దానిలో శాస్త్రీయ దృక్పథంలేదు. అది భాషకే దూరమైపోయింది. అసాధురూపాల నుంచి సాధురూపాలను పృథక్కరించడానికి కావలసిన సూత్రాలను రూపొందించటమే దాని ఏకైక లక్ష్యము. అది వాస్తవ పరిశీలనానికి సుదూరమైన ఒక ఆధికారిక శాస్త్రం. దాని పరిధి పరిమితం.

తరవాత అవతరించింది ప్రాచీన భాషాశాస్త్రం (philology). చాలా ప్రాచీన కాలంలోనే అలెగ్జాండ్రియాలో ఒక ప్రాచీన భాషాశాస్త్రీయ సంప్రదాయం ఏర్పడి ఉంది. కాని ఈ పేరు 1777 లో ఫ్రెడ్‌రిక్ అగస్ట్ వుల్ఫ్ (Friedrich August Wolf) ఆరంభించగా ఈనాటికీ కొనసాగుతున్న ఒక శాస్త్రీయోద్యమానికి చాలా తరచుగా అనువర్తితమవుతున్నది. భాషా పరిశీలనమే దాని ఏకైక లక్ష్యంకాదు. తొలినాటి ప్రాచీన భాషా శాస్త్రజ్ఞులు లిఖిత గ్రంథసంస్కరణ, వివరణ, వ్యాఖ్యానాలకే ప్రాముఖ్యమిచ్చినారు. వారి అధ్యయనం సారస్వత చరిత్ర, ఆచార వ్యవహారాలు, (సామాజిక) సంస్థలు[1] మొదలైన వాటిలో ఆసక్తికలిగించింది. విమర్శన పద్ధతులను వారు తమ స్వప్రయోజనాలకు అనువర్తించుకొన్నారు. వారు విభిన్నకాలాలకు చెందిన పాఠాలను పోల్చి ఆయా గ్రంథకర్తల భాషా వైలక్షణ్యాన్ని నిర్ణయించటమో, ప్రాచీనమూ అస్పష్టమూ అయిన భాషలో రచితమైన శాసనాలను విడమరచి వివరించటమో ముఖ్య ప్రయోజనంగా భావించటం వల్లనే భాషావిషయక ప్రశ్నలు వేసుకొన్నారు. ఈ పరిశీలనలు నిస్సందేహంగా చారిత్రక భాషాశాస్త్రానికి నాంది

---

1. కొందరు పాఠకులు ఆగ్రహిస్తారని తెలిసికూడా మూల (గ్రంథభాష) ఫ్రెంచ్‌లోని కొన్ని శైలీగతలక్షణాలను అట్లాగే ఉంచినాను. [అను] (కుండలీకృత సంక్షేపచిహ్నాలు (S.), సంక, (Ed.), అను, (Ir.), లు వరసగా అథస్సూచికలను ససూర్ (Saussure) వ్రాసిన *Course de linguistique generale* గ్రంథ సంకలనకర్తలు, అనువాదకులు — వీరిలో ఎవరికి ఆపాదించాలో సూచిస్తాయి).

అయినాయి. రిచ్చల్ (Ritschel's) చేసిన ప్లాటస్ (Plautus) అధ్యయనం వాస్తవంగా భాషాశాస్త్రీయమే. కాని ప్రాచీన భాషాశాస్త్రీయ విమర్శన ఇంకా ఒక విషయంలో లోపసహితమే. అది లిఖితభాషను అతిగా అనుసరిస్తూ సజీవభాషను నిర్లక్ష్యం చేస్తుంది. అంతేకాక దానికి గ్రీక్, లాటిన్ ప్రాచీనతతో తప్ప ఇంక దేనితోనూ జోక్యంలేదు.

ఒకదానితో మరొకభాషను సరిపోల్చవచ్చుననే విషయాన్ని పండితులు కనిపెట్టడంతో మూడోదశ ఆరంభమయింది. ఈ ఆవిష్కరణమే "తులనాత్మక ప్రాచీన భాషాశాస్త్రానికి" మూలం. 1816 లో Überdas Conjugations system der Sanskrit sprache అనే గ్రంథంలో ఫ్రాన్జ్ బాప్ (Franz Bopp) సంస్కృతాన్ని జర్మన్, గ్రీక్, లాటిన్ మొదలైన భాషలతో సరిపోల్చినాడు. వీటి సాదృశ్యాలను గ్రంథస్థం చేసి ఈ భాషలన్నీ ఒకే కుటుంబానికి చెందుతాయని చెప్పిన వారిలో బాప్ మొదటివాడు కాడు. అతనికంటె ముందే (1794లో కీర్తిశేషుడైన) ఆంగ్లప్రాచ్య విషయవేత్త విలియం జోన్స్ (W. Jones) గమనార్హంగా ఈపని చేసినాడు. కాని జోన్స్ అక్కడక్కడ చేసిన కొన్ని వివరణలు 1816కు పూర్వం సామ్య పరిశీలన తాత్పర్య ప్రాధాన్యాలు సాధారణావగాహనలో ఉన్నట్లు నిరూపించటంలేదు. యూరప్, ఆసియాలలోని కొన్ని భాషలతో సంస్కృతానికి సంబంధమున్నదని ఆవిష్కరించిన ఖ్యాతిని బాప్ పొందక పోవచ్చుగాని, సంబంధి భాషల తులనాత్మక పరిశీలన ఒక స్వతంత్ర శాస్త్ర విషయంగా రూపొందగలదని అతడు స్పష్టంగా గుర్తించినాడు. ఒక భాషను మరొక భాషద్వారా విశదీకరించటం, ఒక భాషలోని రూపాలను వేరొక భాషా రూపాల ద్వారా వివరించటం అనేవి అతనికంటె ముందు ఎవ్వరూ చేసినవికావు.

అంతకుముందే సంస్కృత భాషావిష్కరణ జరగకుంటే కనీసం అంత తొందరగా బాప్ తన శాస్త్రాన్ని సృష్టించగలిగేవాడా అన్నది సందేహాస్పదం. లాటిన్, గ్రీక్‌లకు తోడు మూడో నిదర్శనంగా సంస్కృతం సిద్ధించటంతో బాప్ అధ్యయనానికి బహు విస్తృతమూ, సుస్థిరమూ అయిన ఆధారం ఏర్పడింది. అదృష్టవశాన తులనాత్మక పరిశీలనాన్ని తేజోవంతంచేసే పాత్ర సంస్కృతానికి మహత్తరంగా, సవ్యంగా కుదిరింది.

ఉదాహరణకు : లాటిన్ భాషలోని *genus* (*genus, generis, genere, genera, generum*, మొ॥), గ్రీక్‌లోని (*géneos, genei, génea, genéōn*, మొ॥) అనే రూపావళులను పోలికవల్ల తెలిసేదేమీలేదు. కాని వీటికి అనురూపమైన సంస్కృత రూపావళి (*గణః* gánas, *గణసః* ganasas, *గణసి* gánasi, గణసాం gánasām, మొ॥) సమకూరగానే పరిస్థితి మారిపోతుంది. గ్రీక్ లాటిన్ రూపాల సామ్యము మొదటి చూపులోనే కనబడుతుంది. *గణస్* అనే రూపం ప్రాథమిక దశను సూచిస్తుందనే ఊహను మనము తాత్కాలికంగా అంగీకరిస్తే — ఇది వివరణను సులభీకరిస్తుంది — అప్పుడు గ్రీక్ రూపాలలో రెండు అచ్చుల మధ్య వచ్చిన సకారము (*s*) సర్వత్రా లోపించి ఉంటుందని మనం నిర్ణయిస్తాం. తర

దోషాలు శాస్త్రీయ పరిశోధనలో ప్రాథమిక దశలోఉన్న ఏ ఒక్కరు చేసిన తప్పు నైనా ప్రవచించి ప్రదర్శిస్తాయి. ఈ నా వ్యాఖ్యాన ధోరణిలో వాటిలో ఎన్ని టినో ఎత్తిచూపే సందర్భం వస్తుంది.

పండితులు భాషాజీవనానికి ఆధారభూతమైన నియమాలను అన్వేషించటం 1870 ప్రాంతందాకా ఆరంభించలేదు. తరవాత భాషల మధ్యన ఉండే సాదృశ్యాలు భాషాదృగ్విషయంలో ఒక భాగంమాత్రమేననీ, వాస్తవ పునర్నిర్మాణానికి సరిపోల్చటం ఒక మార్గమో, విధానమోననీ గమనించటం మొదలుపెట్టినారు.

రొమాన్స్, జెర్మానిక్ భాషాధ్యయనంవల్ల ఉద్భూతమైన అచ్చమైన భాషాశాస్త్రం తులనాత్మకాధ్యయనాలను ఉచితస్థానంలో ఉంచుతుంది. 1836-38 లో ఆరబ్ధమైన *Grammatik der romanischen Sprachen* అనే గ్రంథంలో డియజ్ ఆరంభించిన రొమాన్స్ భాష్యాధ్యయనాలు భాషాశాస్త్రం వాస్తవ గమ్య సమీపస్థితిని చేరటానికి కారణమైనాయి. ఏమంటే ఇండో-యూరపియన్ పండితులకు సాధ్యంకాని ఉదాత్త పరిస్థితులు రొమాన్స్ పండితులకు లభించినాయి. రొమాన్స్ భాషలకు మూలరూపమైన లాటిన్ వారికి హస్తామలకంగా ఉండేది. ఉపలబ్ధ పాఠ సమృద్ధి భిన్న మాండలికాల క్రమ వికాసాన్ని సవివరంగా కనుక్కోవటానికి వీలు కల్పించింది. ఈ రెండు పరిస్థితులూ ఊహాక్షేత్రాన్ని సంకుచితపరచి వారి పరిశోధన అంతటికీ గణనీయమైన స్పష్టాకృతిని సమకూర్చినాయి. జెర్మానిక్ పండితులుకూడా సదృశ పరిస్థితిలోనే ఉన్నారు. వారు నేరుగా మూల రూపాన్ని అధ్యయనం చేయలేకపోయినా శతాబ్దాల చరిత్రగతిలో మూల-జెర్మానిక్ నుంచి ఏర్పడ్డ భాషల చరిత్రను నిరూపించటానికి అసంఖ్యాక పాఠాలు అవకాశం కల్పించినాయి. మొదటి ఇండో - యూరపియన్ పండితులకంటె నిజస్థితిని సరిగా అవగాహన చేసుకొన్న జెర్మానిక్ పండితులు పూర్వులకంటె భిన్నమైన నిర్ణయాలకు వచ్చినారు.

1875లో వెలువడ్డ '*Life and Growth of Language*' గ్రంథకర్త అమెరికన్ పండితుడు విట్నీ (Whitney) ఇందుకు ప్రథమప్రేరణ ప్రసాదించినవాడు. తరవాత కొద్దికాలానికే నవ్య వ్యాకర్తలు (Junggramatiker) ఒక కొత్త సంప్రదాయాన్ని రూపొందించినారు. ఈ సంప్రదాయ నాయకులందరూ జర్మన్‌లే: కె. బ్రగ్‌మన్ (K. Brugmann), హెచ్. ఓస్తాఫ్ (H. Osthoff) లు; ఇ. సేవార్స్ (E. Sievers); హెచ్. పాల్ (H. Paul); స్లావిక్ పండితుడు లెస్కిన్ (Leskien) మొదలైనవారు తులనాత్మకాధ్యయన ఫలితాలను చారిత్రక దృక్పథంతో సమన్వయించి వాస్తవాలను వాటి సహజక్రమంలో జోడించటమే వారు చేసిన సేవ. వారి కృషి ఫలితంగా భాష అంటే స్వయం ప్రవర్ధమానమయ్యే జీవద్వస్తువుగా కాక, వ్యవహర్తల సామూహిక మానసిక వ్యాపారఫలితంగా భావితమైంది. అదే సమయంలో పండితులు ప్రాచీన భాషాశాస్త్ర, తులనాత్మక ప్రాచీన భాషా

శాస్త్రాల[2]లోని అభిప్రాయాలు ఎంత తప్పులో, ఎంత అసమగ్రాలో గుర్తించినారు. వారు ఇంత సేవ చేసినప్పటికీ ఆ నవ్య వ్యాకర్తలు యావద్విషయాన్నీ విశదీకరించలేదు. సామాన్య భాషాశాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక సమస్యలు ఇంకా పరిష్కారం నిరీక్షిస్తూనే ఉన్నాయి.

అధ్యాయం - 2

# భాషాశాస్త్ర విషయం - పరిధి ; ఇతర శాస్త్రాలతో దాని సంబంధాలు

మానవ వాగ్ వ్యవహారాభివ్యక్తులన్నీ — అవి ఆటవిక జాతులవి కానీ నాగరిక జాతులవికానీ, ప్రాచీన కావ్య భాషా సంబంధులుకానీ, అపకర్షి కాల సంబంధులుకానీ - భాషాశాస్త్రగర్భిత విషయాలౌతాయి. ప్రతికాలంలోను భాషా శాస్త్రజ్ఞుడు నిర్దుష్ట వ్యవహారాన్నీ ఆలంకారిక భాషలనేకాక ఇతర అభివ్యక్తి రూపాలన్నిటినికూడా వివేచించవలె. అంతమాత్రమే సమస్తంకాదు. తరుచుగా అతడు భాషను ప్రత్యక్షంగా గమనించలేడు కాబట్టి లిఖిత గ్రంథాలను పరిగణించాలి. ఏమంటే సుదూర దేశ కాలాలలోని నుడికారాలను కేవలం గ్రంథాలద్వారానే అతడు సంపాదించగలడు.

భాషాశాస్త్ర పరిధి ఈ విధంగా ఉండాలి :

(1) భాషా కుటుంబాల చరిత్రను గుర్తించి, సాధ్యమైనంతవరకు ప్రతి (భాషా) కుటుంబ మాతృకనూ పునర్నిర్మించటంతో సమానమైనట్లు పరిశీలనీయ భాషలన్నిటినీ వర్ణించి వాటి చరిత్రను గుర్తించటం;

(2) అన్ని భాషల్లో శాశ్వతంగా సార్వత్రికంగా ప్రవర్తించే పరిణామ శక్తులేవో నిర్ణయించి నిర్దిష్ట చారిత్రక దృగ్విషయాలన్నిటికీ అనువర్తించే విధంగా సామాన్య సూత్రాలను నిగమించటం;

(3) దానినే పరిమితీకరించి, నిర్వచించటం.

---

2. ఈ నూతన సంప్రదాయం పూర్వ సంప్రదాయంకంటె యథార్థతరమైన విధానం పాటిస్తూ తులనాత్మక సంప్రదాయ పరిభాష, ప్రత్యేకించి దాని అతార్కిక రూపకాలు (metaphors) సరికావని వాదించింది. ''భాష ఇది చేసింది, అది చేసింది'' అనిగాని, ''భాషా జీవితం'' అని గాని చెప్పటానికి ఇంకెవరూ సాహసించలేదు. ఎందుకంటే భాష ఒక మూర్త పదార్థం కాదు; అది వ్యవహర్తలలోనే ఉంటుంది, అయితే ఎంతో దూరం పోనక్కరలేదు. ఏదో ఒక సమన్వయ పద్ధతిఉంది. కొన్ని రూపకాలు అపరిహార్యాలు. భాషా సత్యాలతో సంవదించే పదజాలాన్ని మాత్రమే మనం వాడాలనటం, ఈ సత్యాలు మన నింకా కలవరపరచవని భ్రమించటమే. ఇది ఏమాత్రం యథార్థంకాదు. ఆ కాలంలో దూష్యమయిన అభివ్యక్తులలో ఒకదాన్ని కొన్ని సందర్భాలలో వాడటానికి నేను సందేహించను [స.].

భాషాశాస్త్రానికి తననుంచి కొన్ని సందర్భాలలో దత్తాంశాలను గ్రహించే, తనకు దత్తాంశాలను కొన్ని సమయాలలో సమకూర్చే ఇతర శాస్త్రాలతో సన్నిహిత సంబంధముంది. ఈ సరిహద్దు రేఖలు అన్ని సమయాలలో స్పష్టంగా కనిపించవు. ఉదాహరణకు, భాషాశాస్త్రాన్ని మానవ సంస్కృతిశాస్త్రం (ethnography) నుంచీ భాషను కేవలం లిఖిత సాధనంగా వాడే పూర్వ చరిత్ర నుంచీ జాగ్రత్తగా వేరుచేయాలి. భాష సామాజిక సత్యం కాబట్టి జాతిదృష్టితో మాత్రమే మానవుని పరిశీలించే మానవశాస్త్రం (anthropology) నుంచి కూడా దాన్ని దూరంగా ఉంచవలె. అయితే అప్పుడు భాషాశాస్త్రాన్ని సమాజశాస్త్రం (Sociology) తో కలిపి చేయవలెనా ? భాషాశాస్త్రానికీ, సామాజిక మనస్తత్వ శాస్త్రానికీ (Social Psychology) మధ్య ఉన్న సంబంధాలేమిటి ? భాషాగతమైన దంతా - దాని భౌతిక, ధ్వని పరిణామాలవంటి యాంత్రికాభివ్యక్తులతోనహా — ప్రాథమికంగా మానసికమే. భాషాశాస్త్రము అటువంటి అమూల్య దత్తాంశాలను సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రానికి సమకూరుస్తుంది కాబట్టి అది ఈ అనుశాసనంలో (discipline) ఒక అంతర్భాగం కాదా ? ఇక్కడ ఇటువంటి ప్రశ్నలు ఎన్నిటినో లేవదీస్తాను. తరవాత వాటిని విపులంగా చర్చిస్తాను.

భాషాశాస్త్రానికీ, ధ్వనిధర్మశాస్త్రానికీ (Physiology of sounds) ఉన్న సంబంధాలు విడదీయరానంత క్లిష్టాలు కావు. ఈ సంబంధము ఏకపాక్షికం. ఏమంటే భాషాధ్యయనం ధ్వని ధర్మశాస్త్రంనుంచి వివరణలను నిష్కృష్టం చేస్తుంది; కాని ప్రతిఫలంగా దేన్నీ సమకూర్చదు. ఎటువంటి సందర్భంలోనూ ఈ రెండు అనుశాసనాలనూ కలగలపటం తగదు. వస్తుత భాషను నిర్మించేదేదీ భాషా సంకేతానికి చెందిన ధ్వనిలక్షణంతో సంబంధించింది కాదని తరవాత నిరూపిస్తాను.

ప్రాచీన భాషాశాస్త్రవిషయంలో మనము ఇదివరకే హద్దులు గుర్తించినాం. ఈ రెండు శాస్త్రాలమధ్య ఉన్న సంపర్కావకాశాలనూ, అవి ఒకదానికి మరొకటి చేసే పరస్పర సహాయాన్ని వదలివేస్తే అది భాషాశాస్త్రంకన్నా భిన్నమే.

చివరకు, భాషాశాస్త్ర ప్రయోజనమేమిటి ? ఈ విషయంలో చాలా కొద్దిమందికి స్పష్టాభిప్రాయాలున్నాయి. వాటిని పేర్కొనటానికిది చోటుకాదు. కాని భాషాశాస్త్రీయ ప్రశ్నలు, ఉదాహరణకు చారిత్రకులు, ప్రాచీన భాషాశాస్త్రవేత్తలు, మొదలైన గ్రంథాధ్యేతలందరికీ ఆసక్తిజనకాలనే విషయం స్పష్టమే. ఇంకా స్పష్టతరమైన విషయము సామాన్య సంస్కృతిలో భాషాశాస్త్రానికున్న ప్రాముఖ్యం. వ్యక్తుల, సమాజాల జీవితాలలో ఇతర విషయాలన్నిటికన్నా భాష ప్రధానతరమయినది. భాషాశాస్త్రం కొద్దిమంది నిపుణుల అభిమాన విషయంగా కొనసాగవలెననటం అనూహ్యం. ఏదో ఒక విధంగా ప్రతి ఒక్కరికీ దానితో సంబంధముంది. కాని ఇన్ని అసంబద్ధాభిప్రాయాలూ, పక్షపాతాలు, అపోహలు, కల్పనలు రేకెత్తిన విజ్ఞానక్షేత్రం మరొకటిలేదు. భాషాశాస్త్రంమీద నిలుపుకొన్న ఆసక్తికి ఇది విపరీత ఫలితం. మనోవిజ్ఞాన దృష్టితో

ఈ దోషాలు అనక్తి జనకాలేకాని ఇతరా లన్నిటికన్నా వాటిని నిరాకరించి పరిహరించటం భాషాశాస్త్రజ్ఞునిపని.

## అధ్యాయం - 3

# భాషాశాస్త్ర ధ్యేయం

### *1. భాషా నిర్వచనం*

సమైక్యమూ, మూర్తమూ అయిన భాషాశాస్త్ర ధ్యేయమేమిటి ? ఈ ప్రశ్న ప్రత్యేకం క్లిష్టమయింది. ఎందుకో తరవాత చూద్దాం. ఇక్కడనేను ఆ క్లేశమేమిటో మాత్రమే పేర్కొదలిచినాను.

ఇతర శాస్త్రాలు విభిన్న దృష్టిపథాలతో పరిశీలించదగిన పూర్వనిశ్చితమైన ధ్యేయాలతో కృషిచేస్తాయి. కాని భాషాశాస్త్రం అట్లాకాదు ఒకరు ఫ్రెంచ్ పదం *nu* 'నగ్నము'ను ఉచ్చరించినారనుకోండి. స్థూలంగా పరిశీలించేవాడు ఆ పదము భాషలో ఒక మూర్తవస్తువని భ్రమించి పేర్కొనబోతాడు. కాని నిశితతరమైన పరిశీలన ఆ పదం ఒక ధ్వనిగానా, ఒక భావాభివ్యక్తిగానా, లాటిన్‌లోని *nudum* మొదలైనవాటికి తుల్యంగానా — ఏ విధంగా పరిగణించినామనే విషయంమీద ఆధారపడి మూడో నాలుగో భిన్న వస్తువులను వ్యక్తీకరించవచ్చు. వస్తువే దృక్పథంకన్నా పూర్వకాలికం కావలసి ఉండగా. దృక్పథమే వస్తువును సృష్టించినట్లు భాసిస్తుంది. అంతేకాదు. నిర్దిష్ట సత్యాన్ని పరిశీలించటంలో ఒక పద్ధతి తక్కినవాటికన్నా మెరుగనిగాని, ఏ విధంగానయినా శ్రేష్ఠతరమనిగాని ముందుగా మనకేదీ చెప్పదు.

అంతేకాక మన మవలంబించే దృక్పథంతో నిమిత్తం లేకుండానే ఒక దానినుంచి మరొకటి విలువలు సంతరించుకొనే పరస్పర సంబంధంగల రెండు పక్షాలు భాషాశాస్త్రీయ దృగ్విషయంలో ఎప్పుడూ ఉంటాయి. ఉదాహరణకు :

1. ఉచ్చరితాక్షరాలు శ్రుతి గోచరమయ్యే ధ్వనితరంగ సంబంధి ప్రభావాలు. కాని ఉచ్చారణావయవాలు లేకుండా శబ్దాలు ఉండలేవు. ఉదాహరణకు *n* ధ్వని ఈ రెండు పక్షాల మధ్య ఉన్న సంబంధం మూలంగానే నిలుస్తుంది. భాష అన్నది కేవలం శబ్దాలే అని తేల్చలేము. లేదా పరస్పరికంగా ధ్వని తరంగ సంబంధి ప్రభావాన్ని పరిగణించకుండా మనము ఉచ్చారణావయవాల కదలికలను నిర్వచించలేం (చూ. అనుబంధం : వర్ణనిర్మాణశాస్త్ర సూత్రాలు — ఒకటో అధ్యాయం).

2. కాని శబ్ద మన్నది ఒక సామాన్య విషయ మనుకోండి; అదే భాష అవుతుందా ? కాదు. అది కేవలం ఆలోచన సాధనమే. దానికి స్వతస్సిద్ధంగా అస్తిత్వంలేదు. ఈ అంశం దగ్గర ఒక బలవత్తర నూతన సంబంధ ముత్పన్నమౌతుంది: ధ్వని తరంగ – ఉచ్చారణ సంబంధాలు రెండూగల సంకీర్ణాంశమైన

ఒక శబ్దము తన వంతుకు తాను ఒక ఉద్దేశ్యంతో కలిసి సంకీర్ణ శారీరక మానసిక కాంశాన్ని సృష్టిస్తుంది. అయితే అదికూడా సమగ్ర స్వరూపాన్ని చిత్రించదు.

3. భాషకు అటు వైయక్తికమూ ఇటు సామాజికమూ అనే రెండు ముఖా లున్నాయి. వాటిలో ఒకటి లేకుండా మరోదాన్ని భావించలేం. అంతేకాదు.

4. భాష ఎప్పుడూ ఒక ప్రతిష్ఠిత వ్యవస్థనూ ఒక పరిణామాన్నీ — ఈ రెంటినీ సూచిస్తుంది. ఏ క్షణంలోనయినా అది ఒక సమకాలిక వ్యవస్థగానూ, భూతకాలికోపలబ్ధిగానూ ఉంటుంది. ఆ వ్యవస్థకూ దాని చరిత్రకూ, దాని ప్రస్తుత స్థితికీ, దాని పూర్వస్థితికీ మధ్యగల భేదాలను గుర్తించటం తొలిచూపులో చాలా సులభంగా కనిపిస్తుంది. వాస్తవానికి ఈ రెండు విషయాలూ ఒకదానినుంచి మరో దానిని వేరుచేయటానికి వీలులేనంత సన్నిహితంగా పరస్పర సంబంధం కలవి. ఉదాహరణకు పిల్లల భాషను అధ్యయనం చేయటంతో ఆరంభించి భాషాదృగ్విష యాన్ని దాని శైశవ దశలలో అధ్యయనం చేయటంవల్ల సమస్యను సులభీకరించ గలమా? లేదు. ఏమంటే భాషనుగురించి వ్యవహరించేటప్పుడు శైశవ విలక్ష ణతా సమస్య శాశ్వత విలక్షణతా సమస్యకన్నా భిన్నమైనదని భావించటం పూర్తిగా అపోహపడటమే. మనము విషవలయంలో చిక్కుకొనిపోయినాం.

ఏ కోణంనుంచి ఈ ప్రశ్నను మనం పరిశీలించినా భాషాశాస్త్రధ్యేయ మేమో పూర్తిగా ఎక్కడా తెలుసుకోలేం. సర్వత్రా ఒక ద్వైధీభావము మన కెదురౌతుంది: ప్రతి సమస్యనూ ఏదో ఒక కోణంనుంచి మాత్రమే పరిశీలించి నప్పుడు పైన పేర్కొన్న ద్వంద్వతలను గుర్తించలేని ప్రమాదానికి గురిఔతాం. అట్లా కాకుండా భాషను అనేక దృక్పథాలతో ఒకేసారి అధ్యయనంచేస్తే భాషా శాస్త్ర ధ్యేయం మనకు విజాతీయమూ అసంబద్ధమూ అయిన అస్తవ్యస్త విష యాల సమాహారంగా కనిపిస్తుంది. వాటిలోని ఏ విధానమైనా తాము భాషా శాస్త్రంకన్నా విలక్షణాలయినప్పటికీ దాని విధానాలలోని లోపాలు కారణంగా వాగధ్యయనాన్ని తమ ధ్యేయాలలో ఒకటిగా గుర్తించే అనేక శాస్త్రాలకు — మనస్తత్వశాస్త్రం, మానవశాస్త్రం, ఆధికారిక వ్యాకరణం, ప్రాచీన భాషాశాస్త్రం మొదలయినవాటికి — అవకాశం కల్పిస్తుంది.

నేను గమనించినంతలో పూర్వోక్త క్లేశాలన్నిటికీ ఒకే ఒక పరిష్కార ముంది. *ఆరంభించి దగ్గరనుంచి భాష అనే ఆధారంమీదనే మనము స్థిరంగా నిలబడాలి. వాగ్వ్యవహారానికి సంబంధించిన ఇతరాభివ్యక్తులన్నిటికీ భాషనే ప్రమాణంగా ఉపయోగించాలి.* వాస్తవానికి అనేక ద్వంద్వత్వాలలో భాష ఒక్కటే స్వతంత్ర నిర్వచన సాధ్యమై మనస్సంతృప్తిని కల్పించే ఆధారం సమకూరుస్తుంది.

అయితే సామాజికభాష (*langue*) అంటే ఏమిటి? మానవభాషా వ్యవ హారంలో (*langage*) ఇది తప్పకుండా ఒక ముఖ్య భాగమయినప్పటికీ ఇది కేవలం నిశ్చితభాగమే కాబట్టి (మొత్తంమీద) ఇదే అదని భ్రమించగూడదు. ఇది భాషా శక్తికి (faculty of speech) చెందిన ఒక సామాజిక ఫలమేగాక ఆ శక్తిని ప్రద

ఒక శబ్దము తన వంతుకు తాను ఒక ఉద్దేశ్యంతో కలిసి సంకీర్ణ శారీరక మానసి కాంశాన్ని సృష్టిస్తుంది. అయితే అదికూడా సమగ్ర స్వరూపాన్ని చిత్రించదు.

3. భాషకు అటు వైయక్తికమూ ఇటు సామాజికమూ అనే రెండు ముఖా లున్నాయి. వాటిలో ఒకటి లేకుండా మరోదాన్ని భావించలేం. అంతేకాదు.

4. భాష ఎప్పుడూ ఒక ప్రతిష్ఠిత వ్యవస్థనూ ఒక పరిణామాన్నీ — ఈ రెంటినీ సూచిస్తుంది. ఏ క్షణంలోనయినా అది ఒక సమకాలిక వ్యవస్థగానూ, భూతకాలికోపలబ్ధిగానూ ఉంటుంది. ఆ వ్యవస్థకూ దాని చరిత్రకూ, దాని ప్రస్తుత స్థితికీ, దాని పూర్వస్థితికీ మధ్యగల భేదాలను గుర్తించటం తొలిచూపులో చాలా సులభంగా కనిపిస్తుంది. వాస్తవానికి ఈ రెండు విషయాలూ ఒకదానినుంచి మరో దానిని వేరుచేయటానికి వీలులేనంత సన్నిహితంగా పరస్పర సంబంధం కలవి. ఉదాహరణకు పిల్లల భాషను అధ్యయనం చేయటంతో ఆరంభించి భాషాదృగ్విష యాన్ని దాని శైశవ దశలలో అధ్యయనం చేయటంవల్ల సమస్యను సులభీకరించ గలమా ? లేదు. ఏమంటే భాషనుగురించి వ్యవహరించేటప్పుడు శైశవ విలక్ష ణతా సమస్య శాశ్వత విలక్షణతా సమస్యకన్నా భిన్నమైనదని భావించటం పూర్తిగా అపోహపడటమే. మనము విషవలయంలో చిక్కుకొనిపోయినాం.


ఏ కోణంనుంచి ఈ ప్రశ్నను మనం పరిశీలించినా భాషాశాస్త్రధ్యేయ మేమో పూర్తిగా ఎక్కడా తెలుసుకోలేం. సర్వత్రా ఒక ద్వైవిధీభావము మన కెదురౌతుంది: ప్రతి సమస్యనూ ఏదో ఒక కోణంనుంచి మాత్రమే పరిశీలించి నప్పుడు పైన పేర్కొన్న ద్వంద్వతలను గుర్తించలేని ప్రమాదానికి గురిఔతాం. అట్లా కాకుండా భాషను అనేక దృక్పథాలతో ఒకేసారి అధ్యయనంచేస్తే భాషా శాస్త్ర ధ్యేయం మనకు విజాతీయమూ అసంబద్ధమూ అయిన అస్తవ్యస్త విష యాల సమాహారంగా కనిపిస్తుంది. వాటిలోని ఏ విధానమైనా తాము భాషా శాస్త్రంకన్నా విలక్షణాలయినప్పటికీ దాని విధానాలలోని లోపాలు కారణంగా వాగధ్యయనాన్ని తమ ధ్యేయాలలో ఒకటిగా గుర్తించే అనేక శాస్త్రాలకు — మనస్తత్వశాస్త్రం, మానవశాస్త్రం, ఆధికారిక వ్యాకరణం, ప్రాచీన భాషాశాస్త్రం మొదలయినవాటికి — అవకాశం కల్పిస్తుంది.

నేను గమనించినంతలో పూర్వోక్త క్లేశాలన్నిటికీ ఒకే ఒక పరిష్కార ముంది. *ఆరంభించి దగ్గరనుంచి భాష అనే ఆధారంమీదనే మనము స్థిరంగా నిలబడాలి. వాగ్వ్యవహారానికి సంబంధించిన ఇతరాభివ్యక్తులన్నిటికీ భాషనే ప్రమాణంగా ఉపయోగించాలి.* వాస్తవానికి అనేక ద్వంద్వత్వాలలో భాష ఒక్కటే స్వతంత్ర నిర్వచన సాధ్యమై మనస్సంతృప్తిని కల్పించే ఆధారం సమకూరుస్తుంది.

అయితే సామాజికభాష (*langue*) అంటే ఏమిటి ? మానవభాషా వ్యవ హారంలో (*langage*) ఇది తప్పకుండా ఒక ముఖ్య భాగమయినప్పటికీ ఇది కేవలం నిశ్చితభాగమే కాబట్టి (మొత్తంమీద) ఇదే అదని భ్రమించగూడదు. ఇది భాషా శక్తికి (faculty of speech) చెందిన ఒక సామాజిక ఫలమేగాక ఆ శక్తిని ప్రద

పునర్నిర్మించటం సాధ్యమవుతుంది. ఈ పనికి కనీసం ఇద్దరు వ్యక్తులు ఉపస్థితులు కావాలి. ఆ వలయాన్ని పూర్తిచేయటానికి అది కనీస సంఖ్య. A, B లనే ఇద్దరు వ్యక్తులు పరస్పరం సంభాషించుకొంటున్నారని భావించండి.

తమ అభివ్యక్తికి ఉపయోగపడే భాషాధ్వనుల (ధ్వని ప్రతిరూపాల) నిరూపణలతో మానసిక వాస్తవాలు (భావాలు) సహచరిస్తున్నచోట —— A అనే వాని మెదడులో - వలయ వివృతి (opening of the circuit) ఉందనుకోండి. ఒక నిర్దిష్టభావం తనకు అనురూపమైన ధ్వనిప్రతిరూపాన్ని మెదడులో రేకెత్తిస్తుంది. కేవలం మానసిక (*Psychological*)మైన ఈ దృగ్విషయం పర్యాయంలో శారీరక (*Physiological*) మైన ఒక ప్రక్రమాన్ని అనుగమిస్తుంది. ప్రతిరూపానికి అనురూపమైన ప్రచోదనను (impulse) మెదడు ధ్వనులను ఉత్పాదించే అవయవాలకు ప్రసారం చేస్తుంది. అప్పుడు A నోటినుంచి B చెవికి ధ్వనితరంగాలు పయనిస్తాయి. ఇది కేవలం భౌతికమైన (*Physical*) ప్రక్రమం. తరవాత ఈ వలయం Bలో కొనసాగుతుంది. కాని దాని క్రమం విపర్యస్తంగా ఉంటుంది: చెవినుంచి మెదడుకు ధ్వని ప్రతిరూపానికి శారీరక ప్రసారం (physiological transmission), మెదడులో అనురూపభావంతో ప్రతిరూపానికి మానసిక సాహచర్యం (Psychological association). అప్పుడు B మాట్లాడితే అతని మెదడునుంచి A మెదడు వైపు సరికొత్తచర్య సరిగ్గా మొదటి చర్య మార్గంలోనే అవే దశాక్రమాలలో అనుగమిస్తుంది. దీన్ని కింది విధంలో చిత్రీకరిస్తాను :




ఇంతదాకా చేసిన విశ్లేషణ సమగ్రమని చెప్పదగింది కాదు. స్వచ్ఛమైన ధ్వని తరంగ సంబంధి సంవేదనను, గుప్తధ్వని ప్రతిరూపంతో ఆ సంవేదనను నిర్ధరించటాన్ని, ధ్వననానికున్న మాంసల ప్రతిరూపాన్ని, ఇంకా ఇటువంటివాటిని మనం వేరుపరచి చెప్పవచ్చుకూడా. అత్యవసరాలని భావించిన మూలకాలనే చేర్చాను. కాని ఈ చిత్రం దర్శన మాత్రాన్నే భౌతిక (ధ్వనితరంగాలు) శారీరక (ధ్వనన, శ్రవణాలు) విభాగాల మధ్యగల పార్థక్యాన్ని స్పష్టం చేస్తుంది.

వాస్తవానికి పద ప్రతిరూపం ధ్వనికి వేరుగా ఉంటుందనీ, దానితో సహచరించే భావం వలెనే అది కేవలం మానసికమేననీ మనం గుర్తించక తప్పదు.

నేను రేఖాకారంలో చూపిన వలయాన్ని ఇంకా ఇట్లా విభజించవచ్చు.

(a) నోటినుండి చెవికి పయనించే ధ్వని ప్రకంపనాలు కలిసిన వెలుపలి భాగమూ; మిగిలిందంతా చేరిన లోపలి భాగమూ;

(b) మానసిక, మానసికేతర భాగాలు. రెండోది ముఖ యంత్రావయవాల శారీరకోత్పాదనలతో (Physiological Productions) సహా వ్యక్తికి వెలుపల ఉండే భౌతిక వాస్తవాలను చేర్చుకొన్నది.

(c) ఒక చైతన్యభాగం, ఒక స్తబ్ధభాగం; వక్తృసాహచర్యకేంద్రం (associative centre) నుంచి శ్రోత చెవివరకు వెళ్ళే ప్రతిదీ చేతనవంతం. శ్రోత చెవినుంచి ఆతని సాహచర్య కేంద్రానికి వెళ్ళేదంతా స్తబ్ధం.

(d) చివరకు వలయంలోని మానసికభాగంలో చేతనవంతంగా ఉన్న సమస్తమూ నిర్వాహకం (executive) (C→S); స్తబ్ధమైనదంతా గ్రహణశీలం (receptive) (S→C).

వియోజిత సంకేతాలను వదలివేయగానే మనం గమనించే సహచారి, సమన్వయకారి శక్తినికూడా చేర్చాలి. భాషను ఒక వ్యవస్థగా ఏర్పాటు చేయటంలో ఈ శక్తి ఒక ప్రముఖపాత్ర వహిస్తుంది (చూ. రెండోభాగం, అయిదో అధ్యాయం: విన్యాసక్రమాత్మక, సాహచర్యాత్మక సంబంధాలు).

అయితే సహచారి, సమన్వయకారి శక్తిగల పాత్రను స్పష్టంగా అర్థం చేసుకోవటానికి వాగ్వ్యవహారానికి ప్రాథమిక దశామాత్రమైన వైయక్తికచర్యను మనం వదిలిపెట్టి సామాజిక వాస్తవికతను పరిశీలించవలె.

వాగ్ వ్యవహారంవల్ల ఒకరికొకరు సన్నిహితులయిన వ్యక్తులందరిలో ఒక రకమైన మధ్యస్థతను నెలకొల్పవచ్చు. అందరూ — బహుశా ఒకేవిధంగా కాకున్నా ఇంచుమించుగానైనా ఒకేరకం భావాలతోకూడిన అవేరకం సంకేతాలను అభివ్యక్తం చేస్తారు.

భాషకు సామాజిక(ంగా) నిశ్చితరూపం (Social crystallization) ఎట్లా ఏర్పడుతుంది? వలయంలోని ఏభాగాలు అందులో ఉపయోగపడతాయి? ఎందుకంటే బహుశా అన్నిభాగాలూ దానిలో సమానంగా పాల్గొనవు.

ఆరంభంనుంచే మానసికేతరభాగాన్ని నిరాకరించ వచ్చు. మనకు తెలియని భాషను ప్రజలు మాట్లాడటం విన్నప్పుడు మనం ధ్వనులను మాత్రమే గ్రహిస్తాం. కాని సామాజిక వాస్తవికతకు వెలపల ఉంటాం; కారణం మనకవి అర్థంకాకపోవటమే.

వలయంలోని మానసికభాగమైనా అందుకు పూర్తిగా బాధ్యత వహించదు. నిర్వహణ ఎప్పుడూ సామూహిక నిర్వహణ కాదు కాబట్టి నిర్వాహకపక్షం లేనట్లే. నిర్వహణం ఎప్పుడూ వైయక్తికమే. వ్యక్తే ఎప్పుడూ దానికి అధికారి. నిర్వాహక విభాగాన్ని భాషణం (speaking) లేదా మౌఖిక (Parole) మన

దలుచుకొన్నాను.

గ్రహణశీల, సమన్వయకారి శక్తుల ప్రవృత్తిద్వారా అందరికీ ఒకే విధంగా ప్రత్యక్షమయ్యే ముద్రలు (impressions) వక్తల మనస్సులలో ఏర్పడతాయి. భాష మిగిలిన వాటన్నిటినుంచీ దూరంగా నిలిచే విధంగా ఆసామాజిక ఉపలబ్ధాన్ని చిత్రీకరించటం ఎట్లా ? వ్యక్తులందరి మనస్సులలో నిక్షిప్తమయిన పద ప్రతిరూపాల మొత్తాన్ని మనం సమకూర్చుకోగలిగితే, భాషగా రూపొందే సామాజిక బంధాన్ని మనం గుర్తించగలం. అది ఒక సమాజంలోని సభ్యులు భాషను నిరంతరోపయోగంవల్ల నింపిన కాణాచి. అది ప్రతి వ్యక్తి మెదడులోను లేదా - మరింత ప్రత్యేకించి చెప్తే వ్యక్తి సమూహాల మనస్సులలో సమర్థమైన అస్తిత్వాన్ని సంతరించుకొన్న ఒక వ్యాకరణ వ్యవస్థ. ఏమంటే ఏ వక్తలోను భాష సంపూర్ణంగా లేదు. అది ఒక సాముదాయకతలోనే సమగ్రంగా ఉంటుంది.

భాషణ (Speoking) నుంచి భాషను వేరుచేయటంలో మనం (1) వైయక్తికంనుంచి సామాజికాన్నీ, (2) అప్రధానమూ ఇంచుమించు యాదృచ్ఛికమూ అయిన దాని నుంచి సారభూతాన్నీ ఏక సమయంలో వేర్పరుస్తున్నాం.

భాష ఒక వక్తృవ్యాపారం కాదు. అది వ్యక్తి అప్రయత్నంగా సంతరించుకొన్న ఉపలబ్ధం. అది ఎప్పుడూ పూర్వాలోచనను అపేక్షించదు. వర్గీకరణ ప్రయోజనానికి మాత్రమే పర్యాలోచన ప్రవేశిస్తుంది; ఆ విషయం తరవాత గ్రహిద్దాం (చూ. పైవలెనే).

భాషణం అందుకు విరుద్ధంగా ఒక వైయక్తికచర్య. అది యథేష్టమూ, బౌద్ధికమూ. ఈ వ్యాపారానికి లోపల (1) వక్త స్వీయాలోచన వ్యక్తీకరించటానికి భాషా సంకేతరూపంలో వాడే సంయోజనాలకూ; (2) అతడు ఆ సంయోజనాలను వెలువరించటాన్ని అనుమతించే మానసిక శారీరక పద్ధతికీ మధ్య ఉండే భేదాన్ని మనం గుర్తించాలి.

మాటలనుకాక వస్తువులనే నేను నిర్వచించినానని గుర్తించాలి. విభిన్న భాషల్లో సమానార్థాలులేని కొన్ని సందిగ్ధార్థక పదాలవల్ల ఈ నిర్వచనాలకు ప్రమాదం కలగలేదు. ఉదాహరణకు జర్మన్ *Sprache* కు "భాష" (language) "వాగ్వ్యవహారం" (Speech) అనే రెండర్థాలున్నాయి ; *Rede* దాదాపు "భాషణ" (speaking) తో సంవదిస్తుంది. కాని కథనం (discourse) అనే ప్రత్యేక సహజార్థాన్ని కూడా సమకూరుస్తుంది. లాటిన్ *lingua* కు అర్థము "భాష" (language), మొదలైనవి అయితే *sermo* శబ్దం "వాగ్వ్యవహారము" (speech), "భాషణ" (speaking) అనే రెండర్థాలను ఉపలక్షిస్తుంది. పైన నిర్దేశించిన ఏ అభిప్రాయాలతోనైనా ఏ పదమూ సరిగ్గా సంవదించదు. అందుకనే పదాల కిచ్చిన నిర్వచనాలన్నీ వ్యర్థమైనాయి. వస్తువులను నిర్వచించటానికి పదాలనుంచి ఆరంభించటం ఒక చెడ్డ పద్ధతి.

సంగ్రహంగా భాషా విలక్షణతలు ఇవి :

(1) వాగ్వ్యవహార వాస్తవికతల విజాతీయ సాకల్యంలో భాష ఒక

సుస్పష్ట నిర్వచనంగల విషయం. శ్రవణ ప్రతిరూపం భావంతో సహచరించే భాషణ వలయానికి (speaking circuit) పరిమితమైన అంశంలో దాన్ని స్థానీకరించ వచ్చు. అది వ్యక్తికి వెలపలఉన్న వాగ్వ్యవహారానికి సామాజిక పక్షం. అతడు దానిని తానుగా ఎప్పుడూ సృష్టించనూలేడు; మార్చనూలేడు. ఒక సమాజంలోని సభ్యులు చేసుకొన్న ఒకరకం ఒప్పందాన్నిబట్టి మాత్రమే అది నిలుస్తుంది. అంతే కాక ఒక భాషా ప్రవృత్తిని నేర్చుకోవలెనంటే ఆ వ్యక్తి ఎప్పుడూ పనినేర్చు సేవక పద్ధతిలో మెలగవలె; శిశువు క్రమంగా మాత్రమే దానిని సమీకరించుకొంటుంది. ఒక భాషను మాట్లాడే అవసరంనుంచి దూరమైన మానవుడు తాను వినే వాక్సంకేతాలను అర్థం చేసుకోగలిగితే తన ధారణలో నిలుపుకోగల విలక్షణ విషయమది.

(2) భాష భాషణవలెకాక మనంతట మనం ప్రత్యేకంగా అధ్యయనం చేయగల విషయం. మృతభాషలు ఏమాత్రం వాడుకలో లేకున్నా ఆ భాషా నిర్మాణాంగాలను మనం సులభంగా సమీకరించుకోవచ్చు. ఇతర వాగ్-వ్యవహార మూలకాలను మనం వదిలివేయవచ్చు. నిజానికి ఇతర మూలకాలను మినహాయిస్తేనే భాషాశాస్త్రం సాధ్యమౌతుంది.

(3) వాగ్వ్యవహారం విజాతీయంకాగా భాష నిర్వచనప్రకారం సజాతీయము. అది ఒక సంకేత వ్యవస్థ. దాంట్లోని సారభూతమైన అంశం, అర్థాల, ధ్వని ప్రతిరూపాల కలయిక. దాంట్లో సంకేతభాగాలు రెండూ మానసికాలు.

4) భాషణకన్నా ఏ కొంచెమూ తక్కువకాని మూర్తవస్తువు భాష. మనకు భాషాధ్యయనంలో ఇది ఒక సహకారి. భాషా సంకేతాలు ప్రాథమికంగా మానసికాలైనా అమూర్తాలు కావు. సాముదాయికాంగీకారం సంపాదించిన సహచరులూ - వాటి సంఘటనవల్ల ఏర్పడ్డ భాష - మెదడులో స్థాన మేర్పరచు కొన్న వాస్తవికతలు. ఇంతేకాక భాషీయ సంకేతాలు స్పష్టవ్యాలు. వాటిని సాంప్రదాయిక లేఖన ప్రతీకలుగా కుదించటం సాధ్యం. అయితే భాషణ వ్యాపారాల (*actes de parole*) ఛాయాచిత్రాలను సవిస్తరంగా సిద్ధపరచటం అసాధ్యము. అల్పాల్ప పదోచ్చారణమైనా అసంఖ్యాకమైన కండరాల కదలికలను ప్రతిఫలిస్తుంది. ఆ కదలికలను గుర్తించి లేఖ్యరూపంలో (graphic form) పెట్టటం ఎంతో క్లేశంతోగాని సాధ్యంకాదు. భాషలో దీనికి భిన్నంగా ధ్వని ప్రతిరూపం మాత్రమే ఉంది. దీనిని నియతమైన దృశ్యప్రతిరూపంగా (visual image) అనువదించవచ్చు. ఎందుకంటే మాట్లాడటంలో ధ్వని ప్రతిరూపాలను సిద్ధించటానికి అవసరమయ్యే అసంఖ్యాక ప్రవచనాలను మనం లక్ష్యపెట్టకపోతే, ఒక్కొక్క ధ్వని ప్రతిరూపం ఒక పరిమిత సంఖ్యాక మూలకాల వర్ణాల (Phonemes) మొత్తంకన్నా ఎక్కువకాదు. ఆ మూలకాల వర్ణాలసంఖ్య పర్యాయంలో తుల్య సంఖ్యాక లేఖన ప్రతీకల (Written Symbols) వల్ల స్మృతికి వస్తాయి (చూ. అనుబంధం; రెండో అధ్యాయం - వాక్ప్రవాహంలో వర్ణాలు : లిప్యంతరణానికి సంబంధించిన ప్రశ్నలు). భాషకు సంబంధించిన విషయాలను లేఖ్యరూపంలో పెట్టటం శక్యమైనందువల్లనే నిఘంటు వ్యాకరణాలు దాన్ని సుస్పష్టంగా నిరూపించటా

నికి పిలవుతున్నది. ఎందుకంటే భాష ధ్వని ప్రతిరూపాల కాణాచి; ఆ ప్రతిరూపాలకు లేఖనం ద్రష్టవ్యరూపం.

### 3. మానవీయ వాస్తవికతలో భాషకున్న స్థానం : సంకేత శాస్త్రం

ఇంతదాకా పేర్కొన్న భాషా లక్షణాలు ఇంకా ప్రముఖమైన విలక్షణతను వెలువరిస్తాయి. వాగ్వ్యవహార దత్తాంశాల పరిధిలో ఒకసారి భాషావధులను పృథక్కరించినామంటే మానవ దృగ్విషయంగా భాషను వర్గీకరించవచ్చుకాని వాగ్వ్యవహారాన్ని కాదు.

మనం ఇప్పుడే భాషను ఒక సామాజిక సంస్థగా గుర్తించినాం. కాని అనేక లక్షణాలు దాన్ని తదితర రాజకీయ, తార్కికాది సంస్థలనుంచి దూరంగా ఉంచుతారు. భాషా విశిష్ట స్వభావాన్ని ప్రకాశింపజేయటానికి మనం కొత్తరకం వాస్తవాలను సేకరించటం ఆవశ్యకం.

భావాలను అభివ్యక్తీకరించే సంకేతాల వ్యవస్థే భాష. కాబట్టి అది లేఖన వ్యవస్థతోను, చెవిటి - మూగవారి అక్షరమాలతో, ప్రతీకాత్మక కర్మలు, నాగరిక నియమాలు, సైనిక సంకేతాలు మొదలైనవాటితో పోల్చదగ్గది. కాని ఈ విధానాలన్నిట్లోను భాష ముఖ్యతమం.

ఒక సమాజంలోని సంకేతాల చైతన్యాన్ని అధ్యయనంచేసే శాస్త్రం భావనీయం. అది సామాజిక మనస్తత్వ శాస్త్రంలో ఒక భాగం. అందువల్ల పర్యవసానంలో సామాన్య మనస్తత్వ శాస్త్ర భాగమూ అవుతుంది. దాన్ని నేను సంకేత శాస్త్రం (Semiology[3] : గ్రీక్ Seemîon 'sign' = సంకేతం నుంచి) అంటాను సంకేత శాస్త్రం సంకేతాలెట్లా ఏర్పడతాయో. ఏ సూత్రాల ప్రకారం అవి నడుస్తాయో తెలుపుతుంది. ఈ శాస్త్రం ఇప్పటికి పుట్టలేదు కాబట్టి అది ఎట్లా ఉంటుందో ఎవరూ చెప్పలేరు, కాని ఆ శాస్త్రానికి మనే హక్కుంది ; దానికో స్థానాన్ని ముందే నిశ్చయించవలసి ఉంది. సాధారణ సంకేత శాస్త్రమనే సామాన్యశాస్త్రంలో భాషాశాస్త్రం ఒక భాగం మాత్రమే. సంకేత శాస్త్రం ద్వారా కనుక్కొన్న సూత్రాలు భాషాశాస్త్రానికి అనువర్తించ దగ్గవి. మానవ శాస్త్ర వాస్తవికతల సాకల్యంలో భాషాశాస్త్రం ఒక సునిశ్చిత ప్రదేశాన్ని సుసంస్థితం చేస్తుంది.

సంకేత శాస్త్రానికి సముచితస్థానం నిర్ణయించే పని మనస్తత్వ శాస్త్ర

---

3. సంకేతశాస్త్రాన్ని అర్థ విపరిణామాలను అధ్యయనంచేసే శబ్దార్థశాస్త్రం (Semantics) గా భ్రమించరాదు; దీన్ని ససూర్ క్రమబద్ధంగా సమీక్షించలేదు. శబ్దార్థశాస్త్ర ప్రధాన నియమం మొదటిభాగం, రెండో అధ్యాయంలోని పరిణామశీలత అనే ప్రకరణంలో సూత్రీకృతం.

వేస్తది.[4] సంకేత శాస్త్ర దత్తాంశాల సాకల్యంలో భాషను ఒక ప్రత్యేక వ్యవస్థగా చేసేదేమిటో తెలుసుకోవటం భాషాశాస్త్రజ్ఞుని పని. ఈ విషయాన్ని మళ్ళీ తర వాత చర్చిస్తాను; ఇక్కడ ఒక విషయం మాత్రం గుర్తుకు తేదలిచినాను. శాస్త్రాలలో భాషాశాస్త్రానికి ఒక స్థానం నిర్దేశించగలిగినానంటే అందుకు (కారణం) సంకేతశాస్త్రంతో దానికి సంబంధం కల్పించటమే.

తక్కిన ఇతరశాస్త్రాలన్నిటివలె ఒక స్వీయ ధ్యేయంగల స్వతంత్ర శాస్త్రంగా సంకేతశాస్త్రం ఇంకా ఎందుకు గణనకు రాలేదు? భాషాశాస్త్రజ్ఞులు ప్రయోజనశూన్యంగా ప్రయాస పడుతున్నారు. సంకేతశాస్త్రం సమస్యను అర్థంచేసుకోవటంలో ఇతర విషయాలన్నిటికన్నా భాషే ఆధారంగా ఉంటుంది. అయితే నిర్దుష్టంగా చెప్పాలంటే భాషను భాషగానే అధ్యయనం చెయ్యాలి. ఇంతదాకా భాషాధ్యయనం దాదాపు ఎప్పుడూ ఇంకో విషయంతో సందర్భపడి ఇతర దృక్పథాలనుంచే జరిగింది.

అన్నిటికన్నా మొదట సామాన్య ప్రజల అగంభీరాభిప్రాయం ఒకటి ఉంది: భాషలో ప్రజలు నామకరణ వ్యవస్థకు మించి ఇంకేమీ చూడరు (చూ. మొదటిభాగం: అధ్యాయం 1: భాషాసంకేత స్వభావం). దాని నిజ స్వరూప పరిశోధన అందువల్ల నిషిద్ధమయింది.

వ్యక్తి నిష్ఠమయిన సంకేత పద్ధతిని (Sign-mechanism) అధ్యయనం చేసే మనస్తత్వ శాస్త్రజ్ఞుని దృక్పథ మొకటి ఉంది. ఇది సులభతమ విధానం. కాని అది వైయక్తికాచరణను దాటిపోదు. సామాజికమైన సంకేతాన్ని చేరదు.

సంకేతాలను సామాజిక దృక్పథంతో అధ్యయనం చేసినప్పుడయినా భాషను తక్కిన సామాజిక సంస్థలతో జతపరిచే లక్షణాలకు మాత్రం - అవి ఇంచుమించు స్వచ్ఛందమైనవి - ముఖ్యత్వమిచ్చినారు. ఫలితంలో గమ్యం దూరీకృత మయింది. సామాన్యంగా సంకేతాత్మక వ్యవస్థలకు, ప్రత్యేకంగా భాషకు చెందిన నిర్దిష్ట విలక్షణతలు పూర్తిగా విస్మృతాలయినాయి. ఎందుకంటే ప్రథమ దృష్టికి స్పష్టంకాని సంకేత విలక్షణతలోని ప్రత్యేకత అది వైయక్తిక సంకల్పానికి గాని సాంఘిక సంకల్పానికిగాని ఎల్లప్పుడూ ఏదో ఒక విధంగా అందకపోవటం.

సంక్షేపంగా చెప్పాలంటే ఇతర సంస్థలన్నిటినుంచి సంకేతశాస్త్ర వ్యవస్థలను వేరుచేసే విలక్షణత భాషలోనే స్పష్టంగా కనిపిస్తుంది. భాషలో చాలా స్వల్పాధ్యయనం జరిగిన విషయాలలోనే ఆ లక్షణం స్వయం వ్యక్తమౌతుంది. కాబట్టి సంకేతశాస్త్రావశ్యకతగాని ప్రత్యేక ప్రయోజనంగాని స్పష్టంగా గుర్తింపు పొందలేదు. కాని నా దృష్టిలో భాషాసమస్య ప్రధానంగా సంకేతశాస్త్ర సంబంధిగా

4. చూ. A. Naville వ్రాసిన *classification des Sciences*, (2 వ ముద్రణ), పు. 104 [సంపా.] సంకేతశాస్త్ర (Semiology or Semiotics) పరిధిని గురించి Charles Morris తన *Signs, Language and Behavior* (New York: Prentice – Hall, 1946) అనే గ్రంథంలో సుదీర్ఘంగా సమీక్షించినాడు. [అను.]

కనబడుతుంది. అన్ని వికాసాలూ ఆ ప్రధాన వాస్తవికతనుంచే తమ వైలక్షణ్యాన్ని సంతరించుకొంటాయి. సత్యమైన భాషాస్వభావం మనం కనిపెట్టాలంటే ఇతర సంకేతశాస్త్ర వ్యవస్థలన్నిటితో భాషావ్యవస్థకున్న సమాన లక్షణాలను మనం తెలుసుకోవాలి. మొదట చూడగానే చాలా ప్రధానంగా కనిపించే భాషాశక్తులు (ఉదా : ముఖయంత్రపాత్ర) తక్కిన ఇతర వ్యవస్థలనుంచి భాషను వేర్పరచటానికి మాత్రమే ఉపకరించినట్టయితే అవి అప్రధానాలుగానే పరిగణితమౌతాయి. ఈ విధానం భాషాసమస్యను విశదీకరించటానికి మించికూడా ఉపయోగపడుతుంది. మతకర్మలు, ఆచారాలు మొదలైనవి సంకేతాలని అధ్యయనం చేయటంవల్ల యథార్థవిషయాలను స్పష్టంగా విశదీకరించగలమని సంకేతశాస్త్రంలో వాటిని చేర్చి సూత్రీకరించి వివరించవలసిన అవసరాన్ని తెలియజెప్పగలమనీ నా విశ్వాసం.

## అధ్యాయం - 4

# భాషాశాస్త్రం : భాషణ శాస్త్రం

వాగ్వ్యవహారాన్ని పూర్తిగా అధ్యయనం చేయటంలో భాగంగా భాషకు ఒక శాస్త్రాన్ని రూపొందించటంలో భాషాశాస్త్ర సమస్తాన్నీ నేను సంక్షేపంగా వర్ణించినాను. 'భాషణ'గా రూపొందిన వాగ్-వ్యవహారంలోని ఇతర మూలకాలన్నీ స్వేచ్ఛగా తమకుతామే మొదటి శాస్త్రంకన్నా అప్రధానాలౌతాయి. ఈ అప్రధానత మూలంగానే భాషాశాస్త్రిభాగాలకు సహజస్థానం లభిస్తుంది.

ఉదాహరణకు మాట్లాడటానికవసరమైన శబ్దాల ఉత్పత్తిని పరికించండి. మోర్స (Morse) సంకేతాలను ప్రసారం చేయటంలో ఉపయోగించే విద్యుత్పరికరాలు అసలు సంకేతాలకు వలెనే వాగవయవాలు భాషకు బాహిరమైనవి. ధ్వననం - అంటే ధ్వని ప్రతిరూపాల నిర్వహణ - ఏ మార్గంలోనూ వ్యవస్థను మార్చలేదు. వాస్తవంలో ఒక స్వర సమ్మేళనానికీ దాన్ని నిర్వహించిన విధానానికీ ఎటువంటి సంబంధమూ పూర్తిగా లేదన్న పద్ధతిలో భాషను ఒక స్వరసమ్మేళనంతో పోల్చవచ్చు. స్వరసమ్మేళన నిర్వహణలో సంగీతశాస్త్రిజ్ఞులు చేసే తప్పులు ఈ వాస్తవాన్ని సరిపెట్టలేవు.

భాషనుంచి ధ్వననాన్ని వేరుచేయటాన్ని వ్యతిరేకించటానికి ధ్వని పరిణామాలు ఒక కారణం కావచ్చు. అవి భాషణలో ఏర్పడేవీ, భాష భవిష్యత్తు మీదనే అఖండ ప్రభావం నెరపగలవీ అయిన ధ్వనిపరివర్తనలు. భాష ధ్వనిపరిణామాలతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా నిలుస్తుందని మధ్యపెట్టే హక్కు నిజంగా మనకుందా ? ఉంది. ఏమంటే, పదాల భౌతిక స్వరూపాన్నిమాత్రమే అవి మారుస్తాయి. తరవాత వ్యాఖ్యానాలలోని మార్పులద్వారా పరోక్షంగా మాత్రమే అవి సంకేత వ్యవస్థాత్మకమైన భాషను ప్రభావితం చేస్తాయి. ఆ దృగ్విషయంలో ధ్వని

సంబంధి అన్నది లేనేలేదు (చూ. మొదటిభాగం : అధ్యాయం 3 - ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వత). ధ్వని పరిణామ కారణాలను నిర్ణయించటం ఆసక్తికర విషయం కావచ్చు. భాషాధ్వనులను అధ్యయనం చేయటం ఈ విషయంలో తోడ్పడుతుంది. ఇందులో ఏదీ ప్రముఖం కాదు : భాషాశాస్త్రంలో మనం చేయవలసిందంతా ధ్వని పరివర్తనాలను పరిశీలించటం, వాటి ఫలితాలు పరిగణించటం.

ధ్వననాన్ని గురించి నేను చెప్పింది భాషణలోని ఇతర భాగాలన్నిటికీ వర్తిస్తుంది. భాషతో వాటికున్న సంబంధంద్వారా తప్ప భాషాశాస్త్రంలో చోటు లేని ఎన్నో అనుశాసనాలలో వక్తృవ్యాపారాన్ని అధ్యయనం చేయాలి.

భాషణాధ్యయనం అప్పుడు ద్విధావిభక్తం. అచ్చంగా సామాజికమూ, వ్యక్తిదూరమూ అయిన భాష తన ధ్యేయంగాగల దాని ప్రాథమిక భాగం కేవలం మానసికం. వాగ్వ్యవహారంలోని వైయక్తికపక్షం (అంటే ధ్వననంతో సహా భాషణం) ధ్యేయంగాగల ద్వితీయభాగం మానసిక - భౌతికం (psychophysical).

ఒకదానిమీద మరొకటి ఆధారపడుతున్న ఈ రెండు ధ్యేయాలకూ సన్నిహిత సంబంధం ఉందనటం నిస్సందేహం. భాషణ అవగాహన యోగ్యమై అన్నివిధాలా ప్రభావవంతంగా ఉండాలంటే భాష అవసరం. కాని భాషా నిరూపణకు భాషణ అవసరం; చారిత్రకంగా దాని వాస్తవికత ఎప్పుడూ ప్రథమ గణనీయం. వ్యవహర్తకు భాషణాప్రక్రియలోని సహచారిత (association) తో మొదట సంబంధం ఏర్పడకపోతే ఒక శబ్ద ప్రతిరూపంతో ఒక ఉద్దేశాన్ని సంయోజించే బాధ్యతను తనమీద ఎట్లా పెట్టుకొంటాడు? అంతేకాదు. మన మాతృభాషను మనం ఇతరుల (సంభాషణల)ను వినటంద్వారా నేర్చుకొంటాం. అసంఖ్యాకానుభవాల తరవాతనే మన మస్తిష్కంలో అది నిక్షిప్తమౌతుంది. చివరకు భాషను పరిణమింపచేసేది భాషణమే. ఇతరుల (సంభాషణ) వినటంద్వారా సేకరించిన (మానసిక) ముద్రలు భాషాసంబంధమైన మన అలవాట్లను మారుస్తాయి. భాషా భాషణలు అందువల్ల అన్యోన్యాశ్రయాలు. మొదటిది రెండో దానికి సాధనమూ, సాధ్యమూ రెండూను. కాని వాటి అన్యోన్యాశ్రయత్వం అవి రెండూ కేవలం విభిన్నాలుగా ఉండటానికి ప్రతిబంధకంకాదు.

దాదాపుగా ఒక నిఘంటువుకున్న సరూప ప్రతులను ప్రతివ్యక్తికీ పంపిణీ చేసినట్లు సమాజంలోని ప్రతి సభ్యుని మస్తిష్కంలోనూ నిక్షిప్తమైన ముద్రల సమాహార స్వరూపంలో భాష ఉంటుంది (చూ. ప్రవేశిక - అధ్యాయం 3 : వ్యవహార వాస్తవికతలలో భాషకున్న స్థానం). భాష ప్రతి వ్యక్తిలోను ఉంటుంది. అయినా అది అందరికీ సామాన్యమే. న్యాసధారుల (depositaries) అభీష్టానుసారంగా అది మార్పు పొందదు. దాని అస్తిత్వవిధానాన్ని కింది సూత్రం ద్వారా వ్యక్తీకరించవచ్చు.

$1 + 1 + 1 + 1 + \ldots\ldots\ldots = I$ (సాముదాయిక నిర్మాణక్రమం).

ఒకే సమాజంలో భాషణ వహించే పాత్ర ఏది ? అది ప్రజలు మాట్లాడే వాటి మొత్తం : అందులో చేరేవి (అ) వక్తల సంకల్పంమీద ఆధారపడే వైయక్తిక సంయోజనలూ, (ఆ) ఈ సంయోజనలను అమలుపరచటానికి అవసరమైన తుల్య సంకల్ప పూర్వకాలైన ధ్వననచర్యలూ.

ఈ విధంగా భాషణ ఒక సాముదాయిక సాధనంకాదు. దాని అభివ్యక్తులు వైయక్తికాలూ క్షణికాలూను. భాషణలో కింది సూత్రంలోవలె కేవలం కొన్ని ప్రత్యేక చర్యల సమాహారముంది :

$$(1 + 1' + 1'' + 1''' \text{---------})$$

పూర్వోక్త కారణాలన్నిటినీబట్టి భాషా భాషణలను ఒకే దృక్పథం నుంచి పరిశీలించటం ఊహాసిద్ధమే. మొత్తంమీద 'భాషణ' సజాతీయంకాదు కాబట్టి దాన్ని అధ్యయనం చేయటం వీలుపడదు. అయితే ఇక్కడ సూచించిన ప్రధానతా ప్రధానతలు సమస్యనంతటినీ విశదీకరిస్తాయి.

భాషణ సిద్ధాంత సూత్రీకరణ ప్రయత్నంలో మనకు కనిపించే మొదటి ద్విధాకరణం (bifurcation) అటువంటిది. ఒకేసారి అనుసరించటానికి వీలుకాని రెండు మార్గాలలో ఏదో ఒకటి మనం ఎన్నుకోవాలి. వాటిని ప్రత్యేకంగా అనుసరించవలసిందే.

వాస్తవంగా అవసరమైతే భాషాశాస్త్రమనే సంకేతాన్ని ఎవరైనా ఈ రెండు అనుశాసనాలకూ వర్తించవచ్చు. భాషణ శాస్త్రాన్ని (linguistics of speaking) గురించి ప్రసంగించవచ్చు. కాని ఆ శాస్త్రాన్ని కేవలం భాషే ధ్యేయంగా కల అసలైన భాషాశాస్త్రంతో కలగాపులగం చేయరాదు.

భాషకు సంబంధించిన భాషాశాస్త్రాన్ని మాత్రమే నేను పరామర్శిస్తాను. ఇకముందు ఏదైనా ఒక అంశం దృష్టాంతీకరించటానికి భాషణ సంబంధి విషయాన్ని వాడితే ఆ రెంటి పరిధులనూ వేరుచేసే అవధులను విస్మరించటానికి ఎప్పుడూ యత్నించను.

## అధ్యాయం - 5

# భాషలోని అంతర్బహిర్మూలకాలు

భాషకు నేనిచ్చే నిర్వచనం ప్రకారం భాషా నిర్మాణాంగానికో వ్యవస్థకో అతీతమైన సమస్తమూ-ఒక్క మాటలో బాహ్య భాషాశాస్త్రం (external linguistics) అనుకొనేదంతా - దానిలోకిచేరదు. కాని బాహ్యభాషాశాస్త్రం భాషణాధ్యయనమారంభించినపుడు మనం పరిశీలించే ఎన్నో ముఖ్య విషయాలను చర్చిస్తుంది.

భాషాశాస్త్రం సంస్కృతిశాస్త్రం (ethnology) గా పర్యవసించే టప్పటి అంశాలన్నీ ఒక భాషాచరిత్రను, ఒక జాతిచరిత్రతోనో ఒక నాగర

కతా చరిత్రతోనో సంధానించే అంశాలన్నీ, ప్రప్రథమంగా పరిశీలనీయాలు. భాషా, మానవసంస్కృతిశాస్త్రాల (ethnography) సన్నిహిత వ్యతిచర్య (interaction) అచ్చమైన భాషాదృగ్విషయాలను కలిపే బంధాలను స్మృతికి తెస్తుంది (చూ. ప్రవేశిక-అధ్యాయం 2: ఇతరశాస్త్రాలతో దాని సంబంధాలు). ఒకదేశసంస్కృతి ఆదేశభాషమీద తనప్రభావం నెరపుతుంది. అంతేకాక చాలా వరకు ఆభాష ఆదేశ నిర్మితిలో బాధ్యతవహిస్తుంది.

తరవాత ప్రధానమైనవి భాషకూ రాజకీయచరిత్రకూ మధ్య ఉన్న సంబంధాలు రోమన్‌ల విజయం వంటి గొప్ప చారిత్రక సంఘటనలు భాషా వాస్తవికతా సముదాయం మీద అపరిగణనీయ ప్రభావం నెరపినాయి. విజయ ఫలితాలు ధరించే అనేకరూపాలలో ఒకటైన సహనివేశం (colonization) విభిన్న పరిసరాలలోకి ఒక నుడికారాన్ని వ్యాపింప జేయటంద్వారా దానిలో మార్పులు తెస్తుంది. అన్నిరకాల వాస్తవికాంశాలను ప్రమాణీకరించటానికి నిదర్శనాలను పేర్కొనవచ్చు. ఉదాహరణకు నార్వే రాజకీయంగా డెన్మార్క్‌తో కలిసి పోయినప్పుడు డేనిష్ భాషను స్వీకరించింది. ఈనాడు నార్వేజియన్‌లు ఆభాషాప్రభావాన్ని వదిలించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. భాషలు జీవించ టానికి రాజ్యాల ఆంతరంగిక రాజకీయాలు ఏమీ తక్కువ ప్రధానంకాదు. (స్విట్జర్లండ్ వంటి) కొన్ని ప్రభుత్వాలు అనేక భాషల సహజీవనాన్ని అను మతిస్తాయి. (ఫ్రెంచ్ వంటివి) మరికొన్ని భాషైక్యం కోసం పాటుపడతాయి. నాగరకతా పురోగమనం ప్రత్యేకభాషల (న్యాయపరిభాష, శాస్త్రపరిభాష, మొ.) అభివృద్ధికి తోడ్పడుతుంది.

ఇప్పుడు మనం మూడో అంశానికి వద్దాం : అది భాషకూ (చర్చి, పాఠశాల, మొ.) అన్నిరకాల సంస్థలకూ (మధ్య) ఉండేసంబంధాలు. యథా క్రమంలో ఈ సంస్థలన్నీ ఒక భాషలోని సారస్వత వికాసంతో ముడివడి ఉన్నాయి ఇది రాజకీయ చరిత్రనుంచి విడదీయరాని సామాన్య దృగ్విషయం. ప్రతి అంశంలోను సారస్వత భాష, సారస్వతం స్పష్టంగా గుర్తించే పరిహద్దులను అతిక్రమిస్తుంది. మనం కేవలం మొగసాలల (Salons), న్యాయస్థానాల, జాతీయ విద్యా సంస్థల ప్రభావాన్ని పరిగణిస్తే చాలు. అంతే కాకుండ సారస్వత భాష తనకూ స్థానిక మాండలికాలకూ మధ్య ఉండే వైరుధ్యాలనే ప్రధాన ప్రశ్నను లేవదీస్తుంది. (చూ. నాలుగో భాగం-అధ్యాయం 2: సారస్వత భాష, స్థానిక జాతీయాలు). భాషా శాస్త్రజ్ఞుడు గ్రాంథిక, దేశ భాషల పరస్పర సంబంధాలను కూడా తప్పక పరిశీలించాలి. ఎందుకంటే సంస్కృతీ ఫలితమైన ప్రతి సారస్వత భాషా తన జన్మ స్థానమైన వ్యవహార భాష నుంచి చివరకు దూరంగా విడి పోతుంది.

చివరికి భాషల భౌగోళిక వ్యాప్తికీ మాండలిక విదళనానికీ (dialectal splitting) సంబంధించిన భాషా శాస్త్రానికి చెందుతుంది. ఏ భాష అస్తిత్వంతోనైనా భౌగోళిక దృగ్విషయం అతి సన్నిహితంగా నిబద్ధమయింది

కాబట్టి నిస్సందేహంగా అంతర్బహిర్భాషా శాస్త్రాల మధ్య ఉండే భేదం అత్యంతం ఆభాసాత్మకంగా ఇక్కడ కనిపిస్తుంది. కాని భౌగోళిక వ్యాప్తి మాండలిక విదళనమూ వాస్తవానికి ఒక భాషాంతర్గత నిర్మాణాన్ని మార్చలేదు.

పూర్వోక్త సమస్యలు అసలైన భాషాధ్యయనం నుంచి విడదీయరానివని కొందరు వాదిస్తున్నారు. ప్రత్యేకించి జీవితావసర వాస్తవికతలకు (Realia)[5] అధిక ప్రాముఖ్యం వచ్చినప్పటి నుంచి ఈ అభిప్రాయం ప్రచురంగా ఉంది. ఒక మొక్క అంతర్నిర్మాణం (భూసార వాతావరణాదులైన) అన్య శక్తుల వల్ల పూర్తి చెందినట్లు వ్యాకరణ నిర్మాణం భాషా పరిణామం కలిగించే బహిశ్శక్తుల మీద నిరంతరం ఆధారపడదా? భాషలో కొల్లలుగా కనిపించే పారిభాషిక పదాలకూ, అన్య దేశ్యాలకూ వాటి వికాసాన్ని పరిగణించకుండా సంతృప్తికరమైన వివరణలను సమకూర్చలేమని తోస్తుంది. ఒక భాష స్వభావ సిద్ధంగా సావయవంగా పొందిన వృద్ధిని సారస్వత భాషవంటి బాహిరాలైనందువల్ల నిర్జీవ శక్తులైన కృతక రూపాల నుంచి వేరు చేయటం సాధ్యమా? సామాన్య భాషలు ఎప్పుడూ స్థానిక మాండలికాలతోబాటుగానే పెంపొందుతున్నాయి.

బహిర్భాషా శాస్త్ర దృగ్విషయాధ్యయనం అత్యంత ఫలప్రదమని నా విశ్వాసం కాని బాహిరదృగ్విషయాన్ని అధ్యయనం చేయకుండా భాషాంతర్నిర్మాణాన్ని అర్థం చేసుకోలేమనటం మటుకు పొరపాటు. అన్యదేశ్య పదాదానాన్ని ఉదాహరణగా తీసుకోండి. ఆరంభంనుంచి ఒక భాషా జీవితంలో అన్యదేశ్య పదాదానం స్థిరశక్తి కాదని మనం గుర్తిస్తాం. ఏకాంత స్థితాలైన కొన్ని మారుమూల లోయలలో బయటి నుంచి ఒక్క కృతకరూపమైన ఎన్నడూ గ్రహించని మాండలికాలున్నాయి. అంటువంటి భాషలన్నీ సాధారణ వాగ్వ్యవహార నియమాలకు వెలియైనవనీ, అవి ఎప్పుడూ సమ్మిశ్రణం పొందనంతటి అసామాన్య నిర్మాణాధ్యయనాన్ని[6] ("teratological study) అపేక్షిస్తాయనీ మనమంటామా? ఇంకా ముఖ్యమైన విషయమేమంటే ఒక భాషా వ్యవస్థలో భాగంగా ఒక అన్యదేశ్యాన్ని అధ్యయనం చేసినప్పుడు అది అటువంటిదని ఎంతమాత్రం లెక్కకురాదు. అన్ని యథార్థ సంకేతాలవలెనే సజాతీయ పదాలతో దానికున్న సంబంధ విభేదాలను బట్టి మాత్రమే అది అన్యదేశ్యంగా భాసిస్తుంది. మామూలుగా చెబితే ఒక భాషా వికాసానికి దోహదం చేసిన పరిస్థితులను గురించిన జ్ఞానం అన్నివేళలా అపరిహార్యంకాదు. జెన్డ్ (Zend), ప్రాచీన స్లావిక్ (old stavic) వంటి కొన్ని భాషల విషయంలో మూల (భాషా) వ్యవహర్తల

---

5. *Realien* పదాన్ని జర్మన్ భాషలో అన్ని జీవితావసర వాస్తవికతలనూ మూర్తామూర్త పదార్థాదుల ఆకార పరిణామాదులనూ నిర్దేశించటానికి వాడతారు. *Real lexicon* అనే శీర్షికతో జర్మన్ భాషలో వెలువడ్డ అసంఖ్యాక గ్రంథాలను సంప్రదించండి. [అను.]

6. అసామాన్య నిర్మాణాల ( teratological ) అధ్యయనానికి సంబంధించిన. చూ. తరవాతి అధ్యాయం చివర, అథస్సూచిక 12 [అను.]

రూపు రేఖలు కూడా తెలియవు. కాని అటువంటి సమాచార లోపం ఆయా భాషల అంతర్గత లక్షణాలను అధ్యయనం చేయటంలోను, అవి పొందిన పరివర్తనలను తెలుసుకోవటంలోను మనకు అవరోధం కాదు. ఏ విధంగానైనా ఈ రెండు దృక్పథాలనూ వేర్పరచటం కర్తవ్యం. వాటిని ఎంత స్పష్టంగా పృథక్కరిస్తే అంత మంచిది.

ఈ రెండు దృష్టిపథాలనూ వేరుచేయటానికి అవసరమైన ఉత్తమ నిదర్శనం, వాటిలో ఒక్కొక్కటి ఒక్కొక్క విశిష్టవిధానాన్ని అవలంబించటమే. బహిర్భాషాశాస్త్రం ఏ ఒక వ్యవస్థలోనో చిక్కుపడకుండా అనేక వివరాలను సేకరించగలదు. ఉదాహరణకు ప్రతి రచయితా తాను సరిగా గమనించినంతలో ఒక భాషావ్యాప్తి దాని సరిహద్దులనతిక్రమించటాన్ని గుర్తిస్తాడు. స్థానిక మాండలికాలతోపాటుగా సారస్వత భాషను సృష్టించిన శక్తులను గుర్తించదలిస్తే అతడు ఎప్పుడూ ఒకదాని తరవాత ఒకటిగా వాటిని గుర్తించగలడు. ఏదో ఒక క్రమవిధానంతో అతడు వాస్తవాంశాలను అమర్చినట్లయితే అది కేవలం స్పష్టతకోసమే.

అంతర్భాషాశాస్త్రంలో ఈ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఏదో ఒక అమరిక మాత్రమే సరిపోదు. భాష నిర్దిష్ట విన్యాసంగల ఒక వ్యవస్థ. చదరంగంతో పోలిస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. చదరంగంలో బాహిరమైన దానిని ఆంతరమైన దానినుంచి వేరుపరచటం సులభతరం. ఈ ఆటను పర్షియా వారినుంచి యూరప్ వారు నేర్చినారన్న వాస్తవం బాహిరమైనది. అందుకు భిన్నంగా దాని వ్యవస్థతో సంబంధించినవన్నీ (ఆటలో పాటించే) నియమాలూ ఆంతరమైనవి. కొయ్య పావులకు బదులుగా దంతపు పావులను వాడినా, ఈ మార్పువల్ల దాని వ్యవస్థమీద ఎటువంటి ప్రభావమూ ఉండదు. కాని పావుల సంఖ్యను పెంచినా తగ్గించినా ఈ మార్పు ఆ క్రీడా "వ్యాకరణం" మీద మహత్తర ప్రభావం చూపుతుంది. ఆంతరమేదో, బాహిరమేదో ప్రతివ్యక్తి ఎప్పుడూ విధిగా గుర్తించాలి. ప్రతి సందర్భంలోనూ ఒక దృగ్విషయ స్వభావాన్ని ఈ సూత్రం పాటించటం ద్వారా నిర్ణయించవచ్చు. ఏవిధంగానైనా వ్యవస్థను మార్చేదంతా ఆంతరమే.

అధ్యాయం - *6*

# భాషకు లిఖితరూపకల్పన

## *1.* విషయాధ్యయనావసరం

భాషాశాస్త్రానికి సుస్పష్టధ్యేయం ప్రతి వ్యక్తి మెదడులో నిక్షిప్తమై ఉన్న సమాజోపలబ్ధం. అంటే భాష. కాని ఈ ఉపలబ్ధం వ్యవహర్తృసమూహాలనుబట్టి మారుతుంది. మనం భాషలతో పనిచేయాలి. భాషాశాస్త్రజ్ఞుడు భాష

లను పరిశీలించి సరిపోల్చి వాటిలో ఏది సార్వత్రికమో నిరూపించటానికి వీలుగా అధికాధిక సంఖ్యాక భాషలతో తాను విధిగా పరిచయం ఏర్పరచుకోవలసి ఉంది.

కాని మనం సాధారణంగా భాషలను గురించి లేఖనం ద్వారానే తెలుసుకొంటాం. మాతృభాషను అధ్యయనం చేసేటప్పుడు కూడా మనం లిఖిత గ్రంథాలను వాడతాం. లిఖితాధార వినియోగావసరం దూరదేశ భాషల విషయంలో అధికమౌతుంది. మృతభాషాధ్యయనంలో ఈ అవసరం మరింత ఎక్కువ. పారిస్ (Paris), వియన్నా (Vienna) లలో నేడు జరుగుతున్నట్లు ప్రజలు అన్ని కాలాలలో చేసి ఉన్నట్లయితే ప్రతి సందర్భంలోనూ గ్రంథాలు ప్రత్యక్షంగా మనకు అందుబాటులో ఉండేవి. అక్కడ అన్ని భాషల ప్రతిచయ నాలూ (samples) గ్రంథస్థమవుతున్నాయి. అట్లా జరిగినా లిఖిత ప్రతిరూపాలు (recorded specimens) ఇతరులకు లభ్యమయ్యేది లేఖనం ద్వారా మాత్రమే.

తన అంతర్ వ్యవస్థకు (inner system) సంబంధించకపోయినా నిరంతరం భాషను ప్రతిబింబించటానికి లేఖనం వాడుకలో ఉంది. మనం దాన్ని సులభంగా నిర్లక్ష్యం చేయలేం. దాని ప్రయోజనం, లోపాలు, ప్రమాదాలతో మనకు పరిచయం ఉండితీరాలి.

## 2. *లేఖన ప్రభావం ; వాగ్రూపంకన్నా అది ప్రబలతరం కావటానికి కారణాలు*

భాషాలేఖనాలు రెండూ రెండు భిన్నమైన సంకేత వ్యవస్థలు. మొదటి దానికి కేవలం ప్రాతినిధ్యం వహించటం కోసమే రెండోది ఉంటుంది. భాషాశాస్త్రధ్యేయం శబ్దాల లిఖిత, వాగ్రూపాలు రెండూ కాదు; వాగ్రూపాలు మాత్రమేదాని ధ్యేయం. కాని ఉచ్చరిత శబ్దంగాని లిఖిత ప్రతిరూపంతో ఎంత సన్నిహితంగా నిబద్ధమయుందంటే లిఖితరూపమే ప్రధానపాత్ర నాక్రమిస్తున్నది, అసలు సంకేతానికన్నా ఉచ్చారణ సంకేత (Vocal sign) లిఖిత ప్రతిరూపానికే ప్రజలు ఎక్కువ ప్రాముఖ్యం ఆపాదిస్తారు. ఒకవ్యక్తిని సాక్షాత్తుగా చూడటంకన్నా అతని ఛాయాచిత్రం చూడటంవల్ల ఎక్కువగా తెలుసుకోవటంలో ఇటువంటి పొరపాటే ఉంది.

ఎప్పుడూ ఉంటూఉన్న ఈ భ్రమ ప్రస్తుతం భాష విషయం వాదప్రతి వాదాలకు దారితీసిన అనేకాభిప్రాయాలలో ప్రతిబింబిస్తున్నది. లిఖితంకాని భాష చాలాతొందరగా మారిపోతుందన్న అభిప్రాయాన్నే తీసుకోండి. ఇంతకన్నా సత్యదూరమైనదేదీలేదు. కొన్ని పరిస్థితుల్లో లేఖనం పరిణామవేగాన్ని కొంత అరికట్టవచ్చు. కాని దాని అభావం ఏవిధంగానూ భాషాపరిరక్షణకు అపాయకారి కాదు. తూర్పుప్రష్యా (eastern Prussia)లోను, రష్యాలోని ఒక భాగంలోను ఇంకా వ్యవహృతమవుతున్న లిథుయేనియన్ (Lithuanian) (భాష) లోని ప్రాచీనతమ లిఖిత గ్రంథాలు 1540 నుంచీ లభిస్తున్నాయి. కాని అంత ఇటీవలి కాలం భాషకూడా క్రీ. పూ. 300 నాటి లాటిన్ భాషకన్నా, మూల ఇండో-యూరపియన్ (Proto-Indo-European) భాషాస్వరూపాన్ని మరింత విశ్వసనీ

యంగా ప్రదర్శిస్తుంది. భాషలు లేఖనంకన్నా ఎంతవరకు స్వతంత్రాలో నిరూపించటానికి ఈ ఒక్క ఉదాహరణమే చాలు.

కొన్ని ఆత్యల్ప భాషావాస్తవాలే ఎటువంటి అంకన (notation) సహాయంలేకుండా పరిరక్షితాలైనాయి. ప్రాచీన ఉచ్చజర్మన్ (Old High German) కాలంలో ప్రజలు *tōten fueolen, stōzen* అని వ్రాసినారు. దాదాపు పన్నెండో శతాబ్ది చివరలో ఈ రూపాలు *töten füelen,* లుగా కనిపించినాయి: కాని *stōzen* అట్లాగే నిలిచింది. ఈమార్పు ఎట్ల మొదలయింది? ఎక్కడెక్కడ అజ్వ్రక్రియ (*umlaut*) ఏర్పడిందో అక్కడల్లా తరువాతి అక్షరంలో ఒక య (*Y*) కారం చేరింది. మూల జర్మానిక్ (Proto Germanic) తో ఇవి **daupyan* **folyan* అని ఉండేవి. కాని * *stautan* అనే ఉండేది. సారస్వత యుగారంభ సమయంలోనే (800 ప్రాంతంలో) య (*y*)కారం బలహీనమై లేఖనంలో మూడు శతాబ్దుల దాకా దాని అవశేషాలైనా కనపడలేదు. అయితే వాగ్రూపంలో దాని అవశిష్టం లేశమాత్రంగా నిలిచేఉంది. అదే ఆశ్చర్యకరంగా 1180 ప్రాంతంలో అజ్వ్రక్రియా రూపంలో మళ్ళీ కనబడింది. లేఖన సహాయం లేకుండానే ఉచ్చారణలోని ఒక స్వల్పభేదం కచ్చితంగా కాలాంతరంలో కనిపించింది.

ఈవిధంగా భాషకు లేఖనం మీద ఆధారపడని నిశ్చితమైన స్థిరమైన మౌఖిక సంప్రదాయ (oral tradition) మొకటి ఉండనే ఉంది. కాని లిఖితరూప ప్రభావం మనం దీన్ని గుర్తించటాన్ని నిరోధిస్తుంది. మానవ స్వభావ శాస్త్రజ్ఞులు (humanists) అంతకు ముందు చేసి ఉన్నట్లే మొదటి తరం భాషా శాస్త్రజ్ఞులు భాషా లేఖనాలను తారుమారు చేసినారు. బాప్ (Bopp) కూడా లిపిధ్వనుల తేడాను స్పష్టంగా గుర్తించ లేకపోయినాడు. అతని గ్రంథాలు ఒక భాష, దాని వర్ణమాల అవిభాజనీయాలనే అభిప్రాయం కలిగిస్తాయి, అతని తరవాతి తరంలోని వారు అదే వలలో పడినారు. గ్రిమ్ (Grimm) (ఊష్మధ్వని b కు బదులుగా) లిప్యంతరీకరించిన *th* వల్ల అది ఒక ద్విరుక్తధ్వని అనేగాక ఒక మహాప్రాణస్పర్శధ్వని (aspirated occlusive) అనికూడా భావించి అందువల్ల దానికి తన హల్విక్రియాసూత్రం (Law of consonantal mutation or *Lantver Schiebung*) లో ఒక నిర్దిష్ట స్థానం కేటాయించినాడు (చూ. మూడో భాగం-అధ్యాయం 2 : వ్యవస్థిత ధ్వని పరిణామాలు). పండితులు ఇప్పటికీ భాషా లేఖనాలను తారుమారు చేస్తున్నారు. లిపి సంస్కరణను వ్యతిరేకించినాడు కాబట్టి బెర్త్‌లాట్ (Berthelot) "ఫ్రెంచ్‌ను వినాశం నుంచి రక్షించినా"డని గేస్టన్ దెస్ షాంప్స్ (Gaston Deschamps) అన్నాడు.

అయితే లేఖన ప్రభావాన్ని విశదీకరించటం ఎట్లా?

1. మొదట శబ్దాల లేఖ్యరూపం (graphic form) కొంత శాశ్వతమూ స్థిరమూ అనీ, కాలమానం మొత్తంలో భాషా సమైక్యాన్ని నిరూపించ టానికి అది ఎంతో తగిందనీ మనకు స్ఫురిస్తుంది. అది కేవలం కాల్పనికమైన ఐక్యాన్ని సృష్టించినా ఏకైక వాస్తవ బంధమైన భాషా ధ్వని బంధం కంటె

బాహిరమైన లేఖన బంధమే సులభతరంగా గ్రాహ్యం.

2. చాలమంది ప్రజలు దృశ్యమానముద్రలు (Visual impressions) కన్నా కేవలం నిశితతరమైనవని, శ్రుతి గోచర ముద్రల (aural impressions) కన్నా ఎక్కువ కాలం నిలవగలవని మొదటి వాటికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. లేఖ్య రూపం భాషాధ్వనులను తోసి రాజని వాటికన్నా తామే బలవత్తరాలుగా నిలవగలుగుతాయి.

3. లేఖనానికున్న అనుచిత ప్రాముఖ్యాన్ని సారస్వత భాష బలపరుస్తుంది. దానికి నిఘంటువులు, వ్యాకరణాలు ఉన్నాయి. పాఠశాలలో పుస్తకాల నుంచి పుస్తకాల ద్వారానే పిల్లలకు బోధిస్తారు. స్పష్టంగా భాష ఒక క్రమ పద్ధతికి (code) బద్ధమై ఉంటుంది. ప్రయోగాలకు సంబంధించిన నిర్దిష్ట సూత్ర సమితీ లేఖన శాస్త్రమూ ఆ పద్ధతిలో భాగాలే. అందుకనే లేఖనం ప్రాథమిక ప్రాముఖ్యం గడిస్తుంది. ఫలితమేమంటే ప్రజలు వ్రాయటం నేర్చుకోవటానికి ముందే మాట్లాడటం నేర్చుకొన్నామని విస్మరించటం. కాని సహజానుక్రమం (natural sequence) దీనికి వ్యత్యస్తం.

4. చివర భాషకూ లేఖన శాస్త్రానికీ మధ్య సమన్వయం లేనప్పుడు భాషా శాస్త్రజ్ఞునికి తప్ప ప్రతి ఒక్కనికీ ఈ వివాద పరిష్కారం కష్టమే. ఇక ఈ సందర్భంలో అతనికి ప్రమేయం లేదు కాబట్టి లిఖిత రూపమే చాలావరకు సాధువుగా చెలామణి అవుతుంది. కారణం అది బలపరచే ఏ పరిష్కారమైనా సులభతరం కావటమే. ఇట్లా లేఖనం అనుచిత ప్రాధాన్యం సంపాదిస్తుంది.

### 3. లేఖన వ్యవస్థలు

కేవలం రెండే లేఖన వ్యవస్థలున్నాయి :

1. భావలిపి (ideography) వ్యవస్థలో ప్రతి శబ్దమూ దాంట్లోని భాషా ధ్వనులతో ఏ సంబంధమూ లేని ఏకైక సంకేతం ద్వారా నిరూపితమవుతుంది. ప్రతి లిఖిత సంకేతమూ ఒక సంపూర్ణ శబ్దానికీ, తత్ఫలితంగా ఆ శబ్దం వ్యక్తీకరించే ఉద్దేశానికీ ప్రతీకగా నిలుస్తుంది. భావలిపి వ్యవ్యస్థకు సాంప్రదాయికోదాహరణం చైనీస్ (Chinese).

2. "ధ్వని విధేయ" మని (phonetic) సామాన్యంగా పిలిచే వ్యవస్థ శబ్దంగా రూపొందే ధ్వనుల అనుపూర్విని పునరుత్పాదించటానికి ప్రయత్నిస్తుంది. విధేయ వ్యవస్థలు కొన్ని సందర్భాలలో అక్షరాత్మకాలూ కొన్ని వేళలలో వర్ణాత్మకాలు (alphabetic) అంటే భాషణలో ఉపయోగపడే న్యూనీకరణా సాధ్యమైన మూలకాల మీద ఆధారపడిన ధ్వనులు.

అంతేకాకుండా కొన్ని భావ సంకేతాలు (ideograms) తమ మూలార్థాన్ని కోల్పోయి వ్యస్త ధ్వనులకు ప్రతీకలైనప్పుడు భావ లిపి వ్యవస్థలు స్వేచ్ఛగా మిశ్ర విధానాలవుతాయి.

లిఖిత శబ్దం మన మనస్సులో ఉచ్చరిత శబ్దాన్ని తొలగించ చూస్తుందనే ప్రతిపాదన ఉభయ లేఖన వ్యవస్థల పట్లా యథార్థమే అవుతుంది. కాని భావ

లిపి వ్యవస్థలో ఈ మొగ్గుదల బలవత్తరం. చైనా వానికి ఒక భావ సంకేతమూ ఒక ఉచ్చరిత శబ్దమూ రెండూ ఒక అభిప్రాయానికి ప్రతీకలు. ఆతనికి లేఖనం- రెండో భాష. ఇక సంభాషణలో ఒకే ధ్వనిగల రెండు శబ్దాలు వినబడితే భావ వ్యక్తీకరణకు ఆతడు లేఖనాన్ని ఆశ్రయించవలసిరావచ్చు. కాని చైనా భాషలో ఉచ్చరిత శబ్దానికి బదులుగా మనస్సులో లిఖిత శబ్దాన్ని వాడవలసివచ్చినప్పుడు ప్రతి విధానం (substitution) నిరపేక్షం కావటంవల్ల ఒక ధ్వని విధేయవ్యవస్థలో ఉండే క్లేశావహ ఫలితాలు ఉండవు. ఒకే లేఖ్య ప్రతీక (graphic symbol) చైనా వారి భాషలోని విభిన్న మాండలిక శబ్దాలలో ఒకే తీరుగా నిలవగలదు.

ఈ చర్చను ధ్వని విధేయ వ్యవస్థకే-గ్రీక్ వర్ణమాల[7] నుంచి ఉత్పన్నమై నేడు వాడుకలో ఉండే దానికే-పరిమితం చేస్తాను.

---

7. ససూర్ లిప్యంతరణవ్యవస్థకూ అంతర్జాతీయ ధ్వని శాస్త్రజ్ఞసమితి (International Phonetic Association) వారు సూచించినదానికీ మధ్యగల సమన్వయం స్థూలంగా ఇది :

| SAUSSURE | IPA | | SAUSSURE | IPA | |
|---|---|---|---|---|---|
| p | [P] | *p*in | l | [l] | *l*et |
| b | [b] | *b*in | r | [r] | *r*un |
| m | [m] | *m*an | i | [i] | r*e*peat |
| t | [t] | *t*en | u | [u] | b*oo*t |
| d | [d] | *d*ig | ü | [y] | French P*u*r |
| n | [n] | *n*ot | ę, è | [ɛ] | p*e*t |
| k | [k] | *c*at | ẹ, é | [e] | ch*a*otic |
| g | [g] | *g*et | ẽ | [ɛ̃] | French vin |
| n | [ŋ] | thi*ng* | ǫ | [ɔ] | *ou*ght |
| f | [f] | *f*ox | ọ | [o] | n*o*tation |
| v | [v] | *v*ixen | õ | [ɔ̃] | French b*on* |
| þ | [θ] | *th*in | ǫ̈ | [œ] | French *seul* |
| ð | [ð] | *th*en | ọ̈ | [ø] | French cr*eu*se |
| s | [s] | *s*ing | ǫ̃̈ | [œ̃] | French *un* |
| z | [z] | *z*ero | ɑ | [ɑ] | f*a*ther |
| š | [ʃ] | *s*ure | ã | [ɑ] | French bl*a*nc |
| ž | [ʒ] | a*z*ure | w | [w] | *w*ait |
| χ́ | [c] | German ic*h* | y | [j] | *y*es |
| χ | [X] | German doc*h* | ə | [ə] | *a*bove |

ప్రత్యేకించి అనుబంధం ప్రథమాధ్యాయంలోని 'మౌఖికోచ్చారణ ప్రకారం ధ్వని వర్గీకరణ' అనే భాగం చూడండి [అను.]

ఒక ధ్వని విధేయ వర్ణమాల ఎరువు తెచ్చుకొన్నదై అప్పటికే అసంగతాంశాలతో నిండి ఉండకపోతే దాన్ని మొట్ట మొదట రూపొందించినపుడు చాలావరకు అది భాషను హేతుబద్ధంగా నిరూపిస్తుంది. తర్క (శాస్త్ర) విషయంలో గ్రీక్ (భాష) ప్రత్యేకించి పేర్కొనదగింది (చూ. అనుబంధం. అధ్యాయం 2). కాని వ్రాతకూ ఉచ్చారణకూ మధ్య సమసంబంధం (harmonious relation) ఎక్కువ కాలం నిలవదు. ఎందుకు? ఈ విషయాన్ని పరీక్షించకతప్పదు.

### *4. లేఖనోచ్చారణల మధ్య విప్రతిపత్తి కారణాలు*

లేఖనోచ్చారణల మధ్య అన్వయం లేకపోవటానికున్న అనేక కారణాలలో చాలా ముఖ్యమైన వాటినే నేను స్మరిస్తాను.

మొదట భాష నిరంతరం పరిణామం చెందుతుంటే లేఖనం స్థిరంగా ఉండబోతుంది. ఫలితమేమంటే గ్రంథస్థం చేయవలసిందానితో వ్రాత ఎంత మాత్రం సంవదించని స్థితి ఒకటి తటస్థించింది. ఒక ప్రత్యేక కాలంలో చాలా నిష్కృష్టమైన లిప్యంతరణం ఒక శతాబ్దం తరవాత అసంగతమౌతుంది. కొంత కాలం ప్రజలు తమ లేఖ్య ప్రతీకలను ఉచ్చారణలోని మార్పుల ననుసరించి మార్చుకోవచ్చు. కాని ఆ పైన ఆ ప్రయత్నం విరమించుకొంటారు. *oi* విషయంలో ఫ్రెంచ్ భాషలో ఇది తటస్థించింది.

| | ఉచ్చారణ | | లిఖిత రూపాలు |
|---|---|---|---|
| పదకొండో శతాబ్దం | ... 1 | *rei, lei* | *rei, lei* |
| పదమూడో శతాబ్దం | ... 2 | *roi, loi* | *roi, loi* |
| పధ్నాలుగో శతాబ్దం | ... 3 | *roè, loè* | *roi, loi* |
| పందొమ్మిదో శతాబ్దం | ... 4 | *rwa, lwa* | *roi, loi* |

రెండో కాల విభాగం వరకూ ఉచ్చారణలోని మార్పులు లిపి బద్ధమైనాయి; భాషా చరిత్రలోని ప్రతి మెట్టుకూ లేఖన చరిత్రలో దానితో సంవదించే మరో మెట్టుతో జత కుదిరింది. కాని పధ్నాలుగో శతాబ్దం తరవాత భాషా పరిణామం కొనసాగుతూ ఉంటే శబ్దాల లిఖిత రూపాలు మార్పు లేకుండా అట్లాగే నిలిచిపోయినాయి. ఆ కాలంనుంచీ భాషకూ దాని లేఖన శాస్త్రానికీ మధ్యగల వ్యత్యాసం ఎక్కువగా పెరుగుతూ వచ్చింది. చివరకు అసంగత ధ్వనులను జత పరచే సంప్రదాయం లేఖన వ్యవస్థనే దెబ్బతీసింది. అటు *o* తో గాని ఇటు *i*తో గాని సంబంధంలేని ఒక విలువకు *oi* సంయోజనం సంపాదించింది.

ఇట్లాంటి ఉదాహరణలను అనంతంగా సంతరించవచ్చు. ఉదాహరణకు ఫ్రెంచ్ వారు *mè, fè* అని పలికే పదాలను *mais* 'కాని' ; *fait* 'యథార్థం' అని ఎందుకు వ్రాయాలి ? చకారానికి (*c*) తరుచుగా సకారోచ్చారణ (*s*) ఎందుకుండాలి ? ఫ్రెంచ్ భాష పాతకాలపు లిపిక్రమాన్ని (spelling) ఇంకా నిలుపుకొని ఉండటమేనని సమాధానం.

లిపిక్రమం ఎప్పుడూ ఉచ్చారణకన్నా వెనకబడుతుంది. ఫ్రెంచ్

(భాష) లోని ల కారం (*l*) ఈనాడు యకారం (*y*) గా మారుతూ ఉంది. వ్యవహర్తలు *essuyer* 'తుడిచిపెట్టు', *nettoyer* 'శుభ్రపరచు' లను పలికినట్లే *éveyer, mouyer* లనూ పలుకుతున్నారు. కాని ఈ మాటల లిఖితరూపాలు ఇంకా *éveiller* 'మేల్కొను'; *mouiller* 'తడుపు' అనే ఉన్నాయి.

లిపిక్రమానికీ ఉచ్చారణకూ మధ్యనున్న తేడాకు మరో కారణం ఇది : వేరొక భాషనుంచి వర్ణమాలను ఎరువుతెచ్చుకొన్నప్పుడు దాని మౌలికాంశాలు ఈ నూతన వ్యాపారానికి సరిపోకపోవచ్చు. ఆవశ్యకమైన ఉపాయాలు కనిపెట్టవలసి వస్తుంది. (ఉదా. ఒకే ధ్వనిని సూచించటానికి రెండు అక్షరాలను వాడటం). జర్మానిక్ భాషలలోని అఘోష దంత్యోష్మ (voiceless dental fricative) వర్ణం þ ను తీసుకోండి. ఈ ధ్వనికి లాటిన్‌లో సంకేతం లేదుకాబట్టి థకారాన్ని *th* వాడటమయింది. మిరోవిన్జియన్ (Merovingian) రాజు చిల్‌పెరిక్ (Chilperic) ఈధ్వనికి ఒక ప్రత్యేక ప్రతీకను లాటిన్ వరమాలలో చేర్చాలని ప్రయత్నించినాడు. కాని అతని యత్నం విఫలమయింది. థకారం (*th*) ఆమోదం పొందింది. మధ్యయుగంలో ఆంగ్ల భాషలో సంవృత ఎకారం (*e*) ఒకటి (ఉదా. *sed*), వివృత ఎకారం (*e*) ఒకటి (ఉదా. *led*) ఉండేవి. వర్ణమాల ఈ రెండు ధ్వనులకూ వ్యావర్తక ప్రతీకలను (distinctive symbols) సమకూర్చలేకపోగా లిపిక్రమంలో అవి *seed, lead* లుగా రూపొందినాయి. ద్వైధ ప్రతీక (double symbol) అయిన *ch* ను ఫ్రెంచ్ భాషలో నిశ్శబ్ద š మొదలైన వాటికి బదులుగా వాడుతున్నారు.

వ్యుత్పత్తి (శాస్త్ర) ప్రభావం కూడా లిపిక్రమోచ్చారణల మధ్యగల అంతరం విస్తృతం కావటానికి తోడ్పడుతుంది. ప్రత్యేకించి కొన్ని కాలాలలో (ఉదా. సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ కాలంలో) దీనిప్రభావం చాలా ఎక్కువగా కనిపిస్తుంది. చివరకు మిథ్యా వ్యుత్పత్తి (false etymology) కూడా తరుచుగా ఒక శబ్దాన్ని లిపిబద్ధం చేసేటప్పుడు స్థానం సంపాదించింది : ఫ్రెంచ్ *poids* 'బరువు' అనేశబ్దంలో ఆది లాటిన్ *pondus* నుంచి నిష్పన్నమైన దన్నట్లు *d* చేరింది. కాని వాస్తవానికి *pensum*[8] నుంచి ఏర్పడ్డ శబ్దం *poids*. ఈ నియమానువర్తనం తప్పా, ఒప్పా అన్న మీమాంస గణనీయంకాదు. శబ్దాలను వాటి వ్యుత్పత్తి ననుసరించి లిపిబద్ధం చేయటంలోనే ఆభాస (fallacy) ఉంది.

ఈ వ్యత్యాసానికి ఉన్న ఇతర కారణాలు అంత స్పష్టమైనవి కావు. వ్యుత్పత్తిశాస్త్ర కారణాలవల్ల కూడా కొన్ని అసంగతాలు ఉంతవ్యాలు కావు. జర్మన్‌లో *tun* కు బదులు *thun* ఎందుకు వాడుకలో ఉంది? *h* పదాదిహల్లు నను గమించిన మహాప్రాణత్వాన్ని తెలుపుతుందంటారు. ఆయితే మహాప్రాణత్వ మున్నప్పుడల్లా దాన్ని చేర్చవలసి ఉండగా అట్లాంటి శబ్దాలెన్నిటినో *h* చేర్చ

---

8. సం, ఆంగ్లపదం *island, ig* 'ద్వీపం' *land* 'భూమి' ల నుంచి నిష్పన్నమయింది; కాని *isle* చే ప్రభావితమయింది. ప్రాచీన ఫ్రెంచ్ పదం donter నుంచి నిష్పన్నమైన dubitare కు అనుగుణంగా మారింది. [అను].

కుండానే వ్రాస్తునారు (*Tugend, Tisch,* మొ).

## 5. విప్రతిపత్తి ఫలితాలు

వ్రాతలోని అసంగతాంశాలను వర్గీకరించాలంటే గ్రంథం పెరుగుతుంది. ఒక ప్రధానాసౌకర్యం ఒకే ధ్వనికి మారుగా నిలిచే ప్రతీకల అనేకత్వం. ఫ్రెంచ్‌లో ž కు బదులు *j, g, ge* లను (*joli* 'చక్కని', *geler* 'గడ్డకట్టు', *geai* 'పాలపిట్ట') *z* కు బదులు *z, s* లు రెంటినీ, *s* స్థానంలో *c, ç, t* లను (*nation* 'దేశము'), *sc* (*acquiescer* 'సమ్మతించు'), *sç* (*acquiesçant* 'అధీనంలో ఉండు') *x* లను (*dix* 'పది' K స్థానంలో *c, qu, k, ch, cc cqu* లను (acquérir 'సంపాదించు') వాడుతున్నారు. విపర్యయంలో ఒక ప్రతీక అనేక ధ్వని భేదాలకు మారుగా నిలుస్తుంది: *t* అనేది *t* కి గాని *s* కు గాని *g* అనేది *g* కి గాని ž కు గాని, ఇట్లా అనేకం.[9]

పరోక్ష లిపిక్రమాలు (indirect spellings) కూడా మన దృష్టిని ఆకట్టుకొంటాయి. *Zettel, Teller* లలో ద్విత్వహల్లు లేదు. జర్మన్‌లో *tt, ll,* మొ. వాడటం కేవలం వాని పూర్వాచ్చు వివృతమూ, హ్రస్వమూ అని తెలపటానికే. అదేవిధమైన అపగామిత (aberration) వల్ల పూర్వాచ్చును దీర్ఘీకరించటానికి ఆంగ్లభాషలో అనుచ్చరిత (silent) మైన *e* చేరుస్తారు. *mad, made.* వాస్తవంలో పూర్వాక్షరంలో మార్పు కలిగించే *e* (మన) దృష్టికి రెండో అక్షరమున్నట్లు భాసిస్తుంది.

ఈ హేతుదూర లిపి క్రమాలకు భాషలో ఇంకా ఏదో ప్రయోజనముంది. కాని ఇతరాలకు కార్యకారణ సంబంధాలు కూడా లేవు. ఫ్రెంచ్ (భాష) లో ప్రాచీన భవిష్యత్కాల రూపాలు *mourrai* '(నేను) చావాలి', *courrai* '(నేను) పరిగెత్తాలి', మొదలైనవి తప్ప ద్విత్వహల్లులున్నవి లేవు; కాని ఆ భాషా లిపిక్రమంలో అసహజ ద్విత్వహల్లులు అసంఖ్యాకంగా ఉన్నాయి (*bourru* 'మొరటు', *sottise* 'తెలివితక్కువ తనం', *souffrir* 'బాధపడు' మొ.)

అస్థిరంగా ఉంటూ నిరంతరం నియతికోసం పాకులాడుతూండే లేఖనం కొన్ని కాలాలలో అనిశ్చితంగా ఉండవచ్చు. దానికి ఫలితం విభిన్నకాలాలలో భాషా ధ్వనులను లిపిబద్ధం చేసే ప్రయత్నంవల్ల ఉత్పన్నమయ్యే చంచల లేఖన సంప్రదాయాలే. ప్రాచీన ఉచ్చజర్మన్ (Old High German) లోని *ertha, erdha, erda* లను గాని *thrī, dhrī drī* లను గాని తీసుకోండి. *th, dh, d* లు ఒకేధ్వని భాగానికి (Phonic element) ప్రతీక లవుతాయి. అయితే ఏ భాగానికి ? లేఖనం దీనికి సమాధానం సమకూర్చలేదు. దీనిలో ఉత్పన్నమయ్యే చిక్కు ఇది: ఒకే శబ్దానికి రెండు అక్షరక్రమాలు కనిపించినప్పుడు నిజానికి

---

9. లిపి క్రమానికీ ఉచ్చారణకూ మధ్యగల అసంగతత్వం ఫ్రెంచ్ భాషలోకన్నా ఆంగ్లంలో ఎక్కువ స్పష్టంగా కనిపిస్తుంది : సరైన అంత్యప్రాసగల రెండు ధ్వనులు *fight, bite. c* అనేది *c* తోపాటు *s, k* ల స్థానంలోకూడా నిలుస్తుంది ; ఇటువంటివి. [అను.]

రెండు రకాల ఉచ్చారణలూ వాస్తవంగా నిరూపితమైనాయని అన్ని వేళలలో మనం నిర్ణయించలేము. సన్నిహిత మాండలిక గ్రంథాలలోని ఒక శబ్దానికి అక్షరక్రమం ఒకమాండలికంలో *asca* గానూ మరో మాండలికంలో *ascha* గానూ కనిపించిందనుకోండి. ఆ ధ్వని ఒకటే అయితే, లిప్యంతరణలు లేఖన సంప్రదాయ చాంచల్యాన్ని సూచిస్తాయి. లేకపోతే ఈ వైవిధ్యం గ్రీక్ రూపాలు *Paízō, Paízdō, Paíddō* లలో వలే ధ్వని సంబంధి అవుతుంది; మాండలికమూ అవుతుంది. లేదా రెండు భిన్నకాలాలకు చెందనవి కావచ్చు. *hwat, hweel* మొదలైన ఆంగ్ల రూపాల స్థానంలో తరవాత *what, wheel* మొ॥వి కనపిస్తాయి. ఇది లేఖనా పరిణామానికి దారితీస్తుందా ? ధ్వని పరిణామానికా ?

ఇంతదాకా జరిగిన చర్చకు సారాంశమిది: భాషను వ్రాత మరుగుపరుస్తుంది. భాషకు అది సహజాకారం కాదు; మారు వేషమే. ఈ వాస్తవాన్ని ఫ్రెంచ్‌లోని *oíseau* 'పక్షి' అనేశబ్దాన్ని వ్రాసే వర్ణక్రమం స్పష్టంగా నిరూపిస్తుంది. ఒక్క ఉచ్చరిత ధ్వని (Spoken Sound) కూడా (*Wazō*) దాని స్వయ ప్రతీకవల్ల సూచితం కాలేదు. ఇక్కడ భాషాస్వరూపంలోని ఏ ఒక్క భాగాన్నీ వ్రాత లిపిబద్ధం చేయలేదు.

ఇంకో ఫలితం లేఖనం సూచించ గలదను కొన్నదాన్ని అది ఎంత తక్కువగా సూచిస్తుందో దాన్ని ఒక ఆధారంగా వాడే పూనిక అంత బలవత్తరమవుతుంది. వ్యాకర్తలు లిఖితరూపాన్ని దృష్టికితేవటం ఎప్పుడూ మానరు. మనస్తత్వరీత్యా ఆ ఉన్ముఖతను సులభంగానే వివరించవచ్చు. కాని ఆవలి పరిణామాలే బాధాకరాలు. "ఉచ్చరించు" (Pronounce) "ఉచ్చారణ" (Pronunciation) అనే పదాలను స్వేచ్ఛగా వాడటంవల్ల తప్పు మార్గాన్ని అనుమతిస్తూ భాషకూ లేఖనానికీ మధ్య ఉండే వాస్తవిక, సహజ పరిణత సంబంధాన్ని తారుమారు చేస్తుంది. ఒక నిర్దిష్టక్షరాన్ని ఒక నిర్దిష్ట పద్ధతిలోనే ఉచ్చరించ వలెనని ఎవరు చెప్పినా ధ్వనికి బదులు తప్పుగా ధ్వని ప్రతిరూపాన్ని గ్రహించటమే అవుతుంది. ఫ్రెంచ్ *oi* ని *wa* గా ఉచ్చరించాలంటే ఈ అక్షరక్రమం స్వతంత్రంగా ఉండి ఉండవలసింది. *aw* వాస్తవంలో *oi* గా లిఖిత మయింది. *o, i* ల విలక్షణోచ్చారణకు ఒక వింతదనాన్ని ఆరోపించటం కూడా తప్పుదారిని పట్టించటమే. ఏమంటే భాష దాని లిఖిత రూపంమీద ఆధారపడుతుందనీ, లేఖ్యప్రతీకలే నియమమైనట్లు వ్రాతలో కొంత స్వాతంత్ర్యం వహించవచ్చుననీ ఇది సూచిస్తుంది.

ఫ్రెంచ్ *h* విషయంలో వలె ధ్వనికి లేఖ్యప్రతీకలకూ మధ్య నున్న సంబంధాన్ని గురించి కొన్ని మిథ్యాభిప్రాయాలు వ్యాకరణ సూత్రాలలో కూడా కనిపిస్తాయి. అల్పప్రాణాచ్చుతో మొదలయ్యే కొన్ని శబ్దాలు వాటి లాటిన్ రూపాలను గుర్తు చేసికొని *h* తో లిఖితమయినాయి : *homme* 'మనిషి' (మొదట్లో *ome*). లాటిన్‌లో *homo* అని ఉంది కాబట్టి. కాని జర్మానిక్ మూలాలైన పదాలలోనే పదాదిన *h* నిజానికి ఉచ్చరితమవుతుందేది : *hache* 'చే గొడ్డలి' *hareng* 'ఒక చిన్న చేప', *honte* 'సిగ్గు' మొ. మహాప్రాణత్వం వాడుకలో ఉన్నంత

వరకూ జర్మానిక్ మూలాలైన పదాలు, పదాది హల్లుల నియతికి సంబంధించిన సూత్రాలకు విధేయంగా ఉండేవి. వక్తలు ఇట్లా పలికినారు : *den haches* 'రెండు చేగొడ్డళ్ళు', *le hereng* 'ఆ చిన్నచేప'. ఇతర పదాలు పదాది అచ్చుల నియతికి సంబందించిన సూత్రాలకు కట్టుబడినాయి. వక్తలు ఇట్లా పలికినారు : *deu-z-ommes* 'ఇద్దరు మనుషులు', *l'omme* 'ఒక మనిషి'. "సంధి (*liaison*) లోపం (*elision*) మహాప్రాణమైన *h* కి ముందు రావు" అనే సూత్రం ఆ కాలానికి సరిగా సరి పడింది. కాని ఈనాడు ఆ సూత్రము అర్థరహితం. ధ్వని కాకుండా సంధిని, లోపాలను నిరోధించే దేనికైనా ఈ పేరు తగిలిస్తే తప్ప *h* ఏ మాత్రం వాడు కలో నిలవదు. మళ్ళీ మనం ఒక విష వలయంలో చిక్కుకొన్నాం. *h* కేవలం వ్రాత యొక్క కాల్పనికమైన లేఖన (సంప్రదాయ) ఫలితమే.

ఒక శబ్దోచ్చారణను నిర్ణయించేది దాని అక్షరక్రమం కాదు ; దాని చరిత్ర మాత్రమే. ఒక ప్రత్యేక కాలంలో ఒక శబ్ద స్వభావం నిబద్ధ పరిణా మంలో ఒక క్షణకాలం నిలుస్తుంది. నిర్దిష్ట సూత్రాలు దాని పరిమాణాన్ని నిరూ పిస్తాయి. ప్రతిదశ తత్పూర్వదశను బట్టే నిర్ణీత మౌతుంది. ఆలోచించవలసిన విషయం చాలా తరుచుగా (మనం) విస్మరించే శబ్ద పరిణామమూ దాని వ్యుత్పత్తి.

*Auch* అనే పట్టణం పేరు ధ్వని విధేయ లిప్యంతరణంలో (phonetic transcription) *oš*, *š* కు చిహ్నంగా పదాంతంలో *ch* నిలిచే ఒకే ఒక ఫ్రెంచి శబ్దమది. కాని మనం "కేవలం *Auch* లోనే శబ్దాంతంలోని *ch* ని *š* గా ఉచ్ఛ రించాలి" అంటే మనం చెప్పిందేమీలేదు. మనను బాధించే ఒకే ఒక ప్రశ్న ఇది : లాటిన్‌లోని *Auscii* రూపం *oš* గా ఎట్లా మారగలిగింది ? లేఖన సంప్రదాయం అప్రధానం.

ఫ్రెంచ్‌లోని *gageure* 'పందెం' ను ఉచ్చరించవలసింది *ö* తోనా *ü* తోనా? కొందరు వ్యవహర్తలు *heure* 'గంట' ను *ör* గా ఉచ్చరిస్తాం కాబట్టి *gažör* అనే పలకాలని అంటారు. కాదు, *geôle* 'జైలు' లోవలె *ge* అనేది *ž* తో సమానం కాబట్టి దాన్ని gažür గానే ఉచ్చరించాలని ఇతరులంటారు. ఈ వాదం అర్థరహితం. వాస్తవ విషయం వ్యుత్పత్తి సంబంధి, *tournure* 'ఆకారము' ఏ విధంగా *tourner* 'తిప్పు' నుంచి ఏర్పడ్డదో అట్లాగే *gageure* అనే రూపం *gager* 'సంపాదించు' నుంచి ఏర్పడింది. gazür న్యాయసమ్మతమైనది *gažör* కేవలం లేఖన సందిగ్ధతా ఫలితమే.

అయితే లేఖన నిరంకుశత్వం ఇంతటితో ఆగదు. అక్షరక్రమం జన సామాన్యం మీద తన ప్రభావం నెరపటం ద్వారా భాషమీద అధికారం చెలా యిస్తుంది. భాషను మారుస్తుంది. ఇది లిఖితగ్రంథాలు ప్రధానపాత్ర వహించే అత్యంత సారస్వతాభివృద్ధిగల భాషలలోనే సంభవిస్తుంది. అప్పుడు దృశ్య ప్రతి రూపాలు (visual images) తప్పు ఉచ్చారణకు దారితీస్తాయి. అట్లాంటి పొరపాట్లు

వాస్తవంగా నిదాన సంబంధులు (Pathological)[10]. అక్షర క్రమాభ్యాసాలు అనేక ఫ్రెంచ్ పదాల ఉచ్చారణలో తప్పులు తెచ్చిపెట్టినాయి. (లాటిన్ *fabe* నుంచి ఏర్పడిన *Lefèvre* అనే ఇంటి పేరుకు రెండురకాల అక్షరక్రమా లుండేవి ఒకటి లౌకికమూ, సామాన్యమూ, మరొకటి శిష్టమూ, వ్యుత్పత్తి సంబంధీ *Lefèvre, Lefèbvre.* ప్రాచీన లేఖన వ్యవస్థ *v, u* లను విడిగా ఉంచకపోవటంవల్ల *Lefèbvre* నిజానికి ఎప్పుడూలేని ఒక *b* తోను, సందిగ్ధతా ఫలితమైన *u* తోను *Lefèbure* గా పఠితమయింది. నేడు రెండో రూపమే నిజానికి ఉచ్చరిత మౌతున్నది.

కాలం గడచేకొద్ది అక్షరక్రమం వల్ల తప్పు ఉచ్చారణలు బహుళంగా కనిపిస్తాయి. వక్త లుచ్చరించే అక్షరాల సంఖ్య బహుశా పెరుగుతుంది. కొందరు పారిస్ పౌరులు *Sept femmes* 'ఏడుగురు స్త్రీలు'[11] లోని *t* నిపలుకుతున్నారు. *Vingt* 'ఇరవై' లోని చివరి రెండక్షరాలను కూడా ఉచ్చరించే రోజు రావచ్చునంటాడు డార్మ్‌స్టేటర్. ఇది నిజంగా భయంకరమైన లేఖన సంప్రదాయ ఫలితమే.

ఇట్లాంటి వికృత ధ్వని రూపాలు భాషలో ఉంటాయి. కాని దాని సహజ ప్రవృత్తి నుంచి రూపొందవు. అవి బాహిర ప్రభావ ఫలితాలు. పరిశీలన కోసం భాషాశాస్త్రం వీటిని ఒక ప్రత్యేక విభాగంలో చేర్చాలి. అవి అసామాన్య నిర్మాణ (teratological) విషయాలు[12]

## అధ్యాయం - 7

# వర్ణ నిర్మాణశాస్త్రం[13]

### *1* నిర్వచనం

లిఖితశబ్ద ప్రత్యక్ష ప్రతిరూపం నుంచి తెలిసి తెలిసి ఎవరు తన్నుతాను దూరం చేసుకొన్నా ఆకారశూన్యమూ, నిర్వహణా సాధ్యమూ అయిన సాక

10. నిదానశాస్త్రం (*Pathology*) ఫ్రెంచ్‌లో *Littre* వల్లప్రాచుర్యంలోకి వచ్చింది తరవాత దీనిని *Gilliéron*, Darmsteter లతో బాటు ససూర్ కూడా వాడినాడు. చూ. అధస్సూచిక 6. [అను.]

11. [se] అనే ఉచ్చారణ నేడు చ్యుతం అవుతున్నది. *often* లోని *t* ని ఉచ్చరించటం పట్లగల అభిముఖ్యాన్ని పోల్చిచూడండి. [అను.]

12. *Gilliéron* జీవశాస్త్ర వ్యవహారావశేషాలు ససూర్ పరిభాషలో కనిపిస్తాయి (e.g. in *Pathologie et thérapeutique verbales*, Paris, 1921). [అను.]

13. ససూర్ వర్ణ నిర్మాణశాస్త్ర నిర్వచనాన్ని తరవాత విశేషించి ప్రవంచిస్తాడు (చూ. ప్రత్యేకించి ఈ అధ్యాయంలో ఉత్తర భాగాలు, అనుబంధం - అధ్యాయం 1 : ముఖయంత్రం, దాని వ్యాపారం, రెండోభాగం - అధ్యాయం 4 : ఒక ధాతిక

ల్యాన్ని మాత్రమే చూడగలుగుతారు. లిఖిత రూపాన్ని తొలగించటం ఈత నేర్చుకొనేవానికి ప్రాణరక్షణోపకరణం లేకుండా చేయటమే.

కృత్రిమమైన దానిబదులు వెంటనే సహజమైనదాన్ని ఉంచటం వాంఛనీయమే. కాని మొట్టమొదట భాషాధ్వనులను అధ్యయనం చేయకుండా ఇది అసాధ్యం. వాటిలేఖ్యప్రతీకలేకాక ధ్వనులన్నా అస్పష్టాభిప్రాయాలు మాత్రమే. ఇక వ్రాతవల్ల సమకూరే ఆధారం వంచనాశీలమైనా అభిలషణీయమే. ఉచ్చరిత ధ్వని ధర్మశాస్త్రాన్ని (Physiology of articulated sounds) గురించి ఏమీ తెలియని మొదటితరం భాషాశాస్త్రజ్ఞులు ఎప్పుడూ చిక్కులలో పడుతూ ఉండేవారు. నా దృష్టికి సత్యాభిముఖ మార్గంలో అది ప్రథమ సోపానమనిపిస్తుంది. ఏమంటే కేవల ధ్వన్యధ్యయనమే వాంఛితాధారాన్ని సమకూరుస్తుంది కాబట్టి. ఆధునిక భాషాశాస్త్రజ్ఞులు చివరకు వెలుగు చూసినారు. తమ స్వప్రయోజనాలకోసం కృషిసాగిస్తూ ఇతరులు (శరీర ధర్మశాస్త్రజ్ఞులు, సంగీత సిద్ధాంతజ్ఞులు మొ.) ఆరంభించిన పరిశోధనలను ఆధారం చేసుకొని లిఖితపదం నుంచి విముక్తమయిన ఒక అనుబంధశాస్త్రాన్ని మనకు ప్రసాదించినారు.

ధ్వనిధర్మ శాస్త్రాన్ని (జర్మన్ Laut- లేదా *Sprach physiologie*) తరుచుగా ధ్వనిశాస్త్రం (Phonetics)అని పిలుస్తారు, (ఫ్రెంచ్ *Phonetique*, జర్మన్ *Phonetik*). నాకు ఈ పేరు అనుచితంగా కనిపిస్తుంది. ప్రత్యామ్నాయంగా నేను వర్ణ నిర్మాణశాస్త్రం (Phonology)అని వాడతాను. ఏమంటే ధ్వనిశాస్త్రం మొదట నిర్దేశించింది-అట్లాగే నిర్దేశిస్తూ ఉండవలసింది కూడా-ధ్వని పరిణామాధ్యయనం. రెండు కేవల విభిన్నాలైన అనుశాసనాలను ఒకే పేరుతో వ్యవహరించకూడదు. ధ్వనిశాస్త్రం ఒక చారిత్రక శాస్త్రం. అది సంఘటనలను, మార్పులను విశ్లేషిస్తుంది. కాలానుసారిగా పయనిస్తుంది. వర్ణనిర్మాణ శాస్త్రం కాలబద్ధం కాదు. ఏమంటే ఉచ్చారణ రీతి (Articulatory mechanism) ఎప్పుడూ మారదు.

ఈ రెండు అధ్యయనాలూ విభిన్నాలే కాని (అన్యోన్యం వ్యతిరేకాలు కావు. ధ్వనిశాస్త్రం భాషాశాస్త్రంలోని ఒక ప్రాథమిక భాగం. ధ్వని నిర్మాణ శాస్త్రం-ఇదిపునరుక్తి దోషానికి గురి అవుతుంది) - కేవలం ఒక అనుబంధానుశాసనమే. ఇది కేవలం వాగ్వ్యవహారానికి చెందుతుంది (చూ. ప్రవేశిక-

---

దృక్పథంనుంచి భాషాశాస్త్రమూల్యం, రెండోభాగం – అధ్యాయం 6 : ద్వివిధసమూహాల యుగపన్నిర్వాహం). M. గ్రామన్ట్ (Grammont) మాత్రమే ససూర్ సంప్రదాయమనుసరించినాడు. ఆంగ్లేయ, అమెరికన్ భాషాశాస్త్రజ్ఞులు తరుచు వర్ణనిర్మాణశాస్త్రం (phonology) అనే మాటను భాషాధ్వనుల చారిత్రకాధ్యయనమనిగాని ఒక నిర్దిష్ట భాషలోని ధ్వని ప్రమేయాధ్యయనమనిగాని సూచించటానికీ, ధ్వనిశాస్త్రం (phonetics)అనేదాన్ని వాగ్వ్యవహారంలో వాడుకొనే ధ్వనుల ప్రకారతలను (modalities) అధ్యయనం చేయటానికీ వాడుతున్నారు. ఫ్రెంచ్ *phonologie*, జర్మన్ *phonologie* లతో సంవదించే వర్ణశాస్త్రాన్ని (phonemics) భాషలోని భేదక ధ్వనులను అధ్యయన చేయటానికి వాచకంగా వాడతారు. [అను.]

అధ్యాయం 4). భాష అన్నది లేకుంటే కేవలం ధ్వన్యాత్మక చలనాలు (Phonational movements) ఏమి నిర్వహించేదీ స్పష్టం కాదు. కాని అవి భాషగా రూపొందలేవు. ఇక ప్రతి ఒక్క శ్రవణ సంబంధి ముద్రనూ (auditory impression) ఉత్పత్తి చేయటానికి అవసరమయ్యే ముఖయంత్ర చలనాలన్నిటినీ మనం వివరించిన తరవాత కూడా ఏ విధంగానూ భాషాసమస్యను విస్పష్టం చేయలేము. రంగు రంగుల దారాలు ఎదురెదురుగా కనిపించేటట్టు తయారయిన పట్టుజాలరు కళాత్మకంగా ఉన్నట్లు శ్రవణ సంబంధి ముద్రల దృశ్యమాన ప్రతియోగిత (visual oppositions) మీద ఆధారపడిన ఒక వ్యవస్థ అది. విశ్లేషణలోని ప్రధాన విషయం ప్రతియోగితల పాత్రే కాని ఆ రంగులు ఏర్పడ్డ ప్రక్రమం (Process) కాదు.

వర్ణనిర్మాణ వ్యవస్థను సంగ్రహంగా అనుబంధంలో ఇచ్చినాను. భాషాశాస్త్రం లేఖన సంబంధి మాయల నుంచి తప్పించుకోవటానికి వర్ణనిర్మాణ శాస్త్రం ఎంతవరకు సహకరించగలదో నిర్ణయించటానికి ఇక్కడ నేను ప్రయత్నిస్తాను.

## 2. *వర్ణానుసారి లేఖనం :*

ఇతర విషయాలన్నిటికన్నా ముఖ్యంగా ఉచ్చరిత ధ్వనులను సందిగ్ధతారహితంగా లిఖించే పద్ధతి భాషాశాస్త్రజ్ఞునికి అవసరం. వాస్తవంలో అసంఖ్యాక లేఖన వ్యవస్థలు సూచితాలైనాయి.

నిర్దుష్టమైన వర్ణానుసారి లేఖనానికి కావలసిన అవసరాలేమిటి? ప్రథమంగా వాక్ప్రవాహం (Spoken chain) లోని ప్రతి ఒక్క మూలకానికీ ఒక్కొక్క ప్రతీక ఉండాలి. ఈ ఆవశ్యకం అన్ని వేళలో పరిగణితం కాలేదు. ఈ విధంగా విశ్లేషకంటే వర్గీకరణంతోనే ఎక్కువ జోక్యం పెట్టుకొన్న ఆంగ్లేయ వర్ణనిర్మాణ శాస్త్రజ్ఞులు కొన్ని ధ్వనులకు ద్వి-త్రి-అక్షర ప్రతీకలుంచుకొన్నారు. రెండోది అంతస్స్ఫోటక (Implosive) బహిః స్ఫోటక (Explosive) ధ్వనులమధ్య కచ్చితమైన పార్థక్యం నిరూపించటానికి ఒక పద్ధతి ఉండాలి (చూ. అనుబంధం-అధ్యాయం 2).

ఇప్పటికే వ్యవహార సిద్ధంగా ఉన్న వ్యవస్థకు మారుగా వర్ణానుసారి లిపిని (Phonological alphabet) కల్పించటానికి హేతువులున్నాయా? ఇక్కడ నేను ఈ ఆసక్తికర విషయాన్ని కేవలం ప్రస్తావిస్తాను. వర్ణానుసారి లేఖనం కేవలం భాషాశాస్త్రజ్ఞుల వినియోగానికే ననుకొంటాను. మొదట ఆంగ్లేయులు, జర్మన్‌లు, ఫ్రెంచ్‌వారు మొ. ఏకవిధ వ్యవస్థను (uniform system) పాటించేటట్లు చేయటం ఎట్లా సాధ్యమవుతుంది? తరవాత అన్ని భాషలకూ వర్తించే వర్ణమాల విశేష చిహ్నాల (diacritics)వల్ల బహుశా కష్టసాధ్యమవుతుంది. అంతే కాదు. వర్ణానుసారి లేఖనంలో ఉన్న ఒక పూట ప్రదర్శించే క్లేశావహ స్వరూపం చెప్పరానిదైనా నిష్కృష్టతను సాధించటానికి చేసే ప్రయత్నాలు ఆ వ్రాత ఏమి తెలపటానికి రూపొందిందో దాన్నే మరుగుపరుస్తూ పఠితను కలవరపరుస్తుంది.

దానివల్ల కలిగే ప్రయోజనాలు దానిలోని అసౌకర్యాలకు సరితూగవు. వర్ణానుసరణ సూక్ష్మత (Phonological exactitude) శాస్త్ర పరిధికి అవతల అంత వాంఛనీయం కాదు.

చదవటం మరో విషయం. మనం రెండు విధాలుగా చదువుతాం. నూతనమో, అపరిచితమో అయిన ఒక శబ్దాన్ని అక్షరాక్షరంగా ఉచ్చరిస్తాం. కాని ఒక సాధారణ పరిచిత శబ్దాన్ని దానిలోని అక్షరాలతో నిమిత్తం లేకుండా ఒక్కచూపుతో గుర్తిస్తాం. ఆ శబ్ద ప్రతిరూపం సర్వమూ ఒక భావలిపి లక్షణం పొందుతుంది. ఇక్కడ సాంప్రదాయిక లేఖన (శాస్త్ర)ం బాధాకరంగా పరిణమిస్తుంది. ఫ్రెంచ్ భాషలోని కింది రూపాలమధ్య ఉండే సంబంధం గుర్తించటం అవసరం : *tant* 'అంత', *temps* 'వాతావరణం', *et* 'మరి', *est* అగు, *ait* 'కలిగిఉండు', *du* 'యొక్క', *dû* 'తప్పక', *il* devait 'అతడు ఋణపడినాడు', *ils devaient* 'వారు ఋణపడినారు' మొ[14] లేఖనంలోని ఘోరాసంబద్ధాంశాలను మాత్రం తొలగించగలమని ఆశిద్దాం. భాషలను బోధించటంలో వర్ణానుసారి లిపి సహకారి అయినప్పటికీ ప్రయోజనాన్ని సామాన్యీకరించనే కూడదు.

*3. లేఖన సాక్ష్యగ్రాహత :*

లేఖనం భ్రమాపాదకమనే భావం కలగగానే లిపి సంస్కరణం వెంటనే తలపెట్టాలని ఎవ్వరూ అనుకోరాదు. వర్ణనిర్మాణ శాస్త్రం వాస్తవంగా చేసే ఉపకృతి భాషను అర్థం చేసుకోవటానికి ముందు మనం పరిశీలించవలసినవి లిఖిత రూపాలు. కాబట్టి వాటి ద్వారా వ్యవహరించటంలో తీసుకోవలసిన ముందు జాగ్రతలను సమకూర్చటమే. లేఖనం సమకూర్చిన సాక్ష్యం అది వ్యాఖ్యాతమైనప్పుడే ప్రామాణికమౌతుంది. మనం అధ్యయనం చేసిన ప్రతి భాషకు ఒక వర్ణ నిర్మాణ వ్యవస్థను (అంటే భాషా ప్రవృత్తి కవసరమైన ధ్వనుల వర్ణనను) రూపొందించాలి. ఏమంటే ప్రతి భాషా ఒక నియత సంఖ్యాకమైన విస్పష్ట భేదనిరూపిత వర్ణాల (Well differentiated phonemes) తోనే వర్తిస్తుంది. భాషాశాస్త్రజ్ఞునికి ఆసక్తి కలిగించే వాస్తవాల సమితే ఈ వ్యవస్థ. లేఖ్య ప్రతీకలకు దానితో కేవలం ఒక అస్పష్ట సాదృశ్యం మాత్రమే ఉంటుంది. ఈ సాదృశ్య నిష్కృష్టతను నిర్ణయించటంలోని క్లేశం పరిస్థితులనూ, భాషనూ అనుసరించి మారుతుంది.

గతకాల భాషాధ్యయనం చేసే భాషాశాస్త్రజ్ఞునికి అందుబాటులో ఉండేవి పరోక్షదత్తాంశాలు (Indirect data) మాత్రమే దానికి వర్ణనిర్మాణ వ్యవస్థను ఏర్పరచటంలో అతడు ఏ మౌలిక సాధనాలుపయోగించగలడు ?

(1) మొదటిదీ అత్యంత ప్రధానమయిందీ బహిస్సాక్ష్యం (external evidence): ప్రత్యేకించి సమకాలిక (భాషా) ధ్వన్యుచ్చారణల వర్ణనలు. పదహారు, పదిహేడు శతాబ్దుల ఫ్రెంచ్ వ్యాకర్తలు-ముఖ్యంగా విదేశీయులకు

---

14. ఆంగ్లపదాలు *sow, sew; to, too, two; due, dew*; మొ॥ పోల్చిచూడండి. [అను.]

బోధించటంలో ఆసక్తి ఉన్నవారు- ఎన్నో ఆసక్తిజనక పరిశీలనలను మనకు అందిచ్చినారు. కాని సమకాలికుల రచనలలో ఉన్న విషయాలు తరుచుగా అస్పష్టాలు కారణం ఆ గ్రంథకర్తలకు వర్ణ నిర్మాణాత్మక విధానం (Phonological method) తెలియక పోవటమే. వారి వర్ణనలలోని పరిభాష భ్రమపూరితం. దానిలో శాస్త్రీయ నైశిత్యం లేదు. ఫలితమేమంటే, వారి సాక్ష్యాధారాన్ని పర్యాయంలో వ్యాఖ్యానించవలసి వస్తుంది. ఉదాహరణకు ధ్వనులకు వారు పెట్టిన పేర్లు తరుచుగా భ్రాంతిమూలకాలు. గ్రీక్ వ్యాకర్తలు నాద ధ్వనులైన *b, d, g,* మొ. వాటిని "మధ్య" హల్లులనీ (mésai), శ్వాసధ్వనులు *p, t, k,* మొ. వాటిని *psilai* అని పేర్కొన్నారు. వీటినే లాటిన్ వ్యాకర్తలు *tenues* అని అనువదించారు.

(2) అంతస్సాక్ష్యంతో బాహిర దత్తాంశాలను జోడించటం ద్వారా ఇంకా కచ్చితమైన సమాచారం లభిస్తుంది. దాన్ని రెండు శీర్షికల కింద వర్గీకరిస్తాను.

(a) మొదటి తరగతిలో *ధ్వని సంబంధి పరిణామ నియతి* (*regularity* of phonetic evolution) మీద ఆధారపడ్డ నిదర్శనలున్నాయి. ఒక అక్షరం విలువ నిర్ణయించటంలో మరో కాలంలో ఆ అక్షరం ఏ ధ్వనికి బదులుగా నిలిచిందో తెలుసుకోవటం అవసరం. దాని ప్రస్తుత విలువ, మొదటి నుంచీ కొన్ని ప్రాక్కల్పన (hypothesis) లను మనం తోసిపుచ్చగల ఒక పరిణామ ఫలం. ఉదాహరణకు సంస్కృతంలోని ç ధ్వనికున్న కచ్చితమైన విలువ ఏదో మనకు తెలియదు. కాని అది మూల ఇండో యూరపియన్ తాలవ్య *k,* స్థానంలో నిలిచిందన్న వాస్తవం స్పష్టంగా ఊహాపరిధిని సంకుచిత పరుస్తుంది,

మార్పు జరిగిన కాలమూ అదే కాలంలో జరిగిన ఒక నిర్దిష్ట భాషలోని సదృశ ధ్వనుల సమాంతర పరిణామమూ (Parallel evolution) రెండూ భాషా శాస్త్రజ్ఞునికి తెలిస్తే అతడు సామ్యాధారిత హేతువాదాన్ని (analogical reasoning) ఉపయోగించి ఒక క్రమ సంబంధాన్ని నిరూపించగలడు.

సహజంగా ప్రారంభ స్థానమూ, అంతిమ ఫలితమూ రెండూ తెలియనప్పుడు మధ్యస్థోచ్చారణను (intermediate Pronunciation) నిర్ణయించే సమస్య సులభతరం. ఫ్రెంచ్ *au* (ఉదా. *sauter* 'ఎగురు')లో మధ్య యుగాలలో ఒక సంధి స్వరం (diph-thong) ఉండి ఉండాలి. ఏమంటే అది ప్రాచీనమైన *al* కు నవీనమైన *o* కు మధ్యస్థం. మనం మరేదైనా మార్గంలో ఆ సంధి స్వరం ఒక నిర్దిష్ట కాలంలో కూడా ఉన్నదని తెలుసుకోగలిగితే అది అంతకు ముందు కాలంలోకూడా ఉన్నదని భావించటం శ్రేయస్కరం. ప్రాచీన ఉచ్చ జర్మన్ (O H G) లో *wazer* వంటి పదంలోని *z* ఏ ధ్వనికి బదులుగా ఉందో మనకు సరిగా తెలీదు. కాని మార్గ దర్శకమైనవి ఒకపక్క ప్రాచీన రూపం *Water* మరో వైపున ఆధునిక జర్మన్ *Wasser.* *z* అనేది *t, s,* లకు మధ్యస్థ ధ్వని అయి ఉండాలి. *t, s* లు రెంటినీ పరిగణించని ఎటువంటి ప్రాక్క-

ల్పనదైనా మనం తిరస్కరించవచ్చు. ఉదాహరణకు *z* ఒక తాలవ్యధ్వనికి సంకేతమని భావించటం అసాధ్యం. ఏమంటే రెండు దంత్యోచ్చారణల మధ్య ఒక దంత్యోచ్చారణ మాత్రమే తార్కికంగా రాగలుగుతుంది.

(b) అనేక రకాల సమకాలిక సాక్ష్యాలు (Contemporary evidence) ఉన్నాయి, లిపిక్రమ భేదాల ద్వారా అనేక రకాలలో కొన్ని లభిస్తాయి. ఒక కాలంలో ప్రాచీన ఉచ్చ జర్మన్ (OHG) లో *wazer, zehan, ezan* రూపాలు కనిపిస్తాయి కాని ఎప్పుడూ *wacer, cehan* మొ. కనిపించవు. *esan, essan, waser, wasser* మొ. రూపాలను మనం చూసినపుడు ఎట్లాగైతేనేమి మనం *z* ధ్వని *s* కు సన్నిహితమనీ అదే కాలంలో *c* సంకేతంగా గల ధ్వనికి అది భిన్నమనీ సులభంగా నిర్ణయించవచ్చు. *wacer* వంటి రూపాలు తరవాతి కాలంలో కనిపించటం మొదటి రెండు భిన్న వర్ణాలూ కొంతవరకు కలిసి పోయినాయని నిరూపిస్తుంది.

ఉచ్చారణాధ్యయనంలో కావ్య గ్రంథాలు అమూల్యాధారాలు. పద్య రచనా వ్యవస్థ, అక్షరసంఖ్య, పరిమాణం (quantity); ధ్వని సాదృశ్యం (అనుప్రాస (alliteration) స్వరావృత్తి (assonance), అంత్యప్రాస (rime) ) లలో దేని మీద ఆధారపడ్డదనే విషయాలమీద ఆధారపడి అవి ఎన్నో రకాల సమాచారం సమకూరుస్తాయి. గ్రీక్ లేఖనం కొన్ని దీర్ఘాచ్చులను (ఉదా *w* గా లిప్యంతరీకృతమైన ö ) సూచించింది. కాని మిగిలినవి అట్లా చేయలేదు *a, i, u*,ల పరిమాణాన్ని గురించి తెలుసుకోవటానికి మనం కవులను తప్పక సంప్రతించాలి. ఈ విధంగా ఏకాలం వరకు ప్రాచీన ఫ్రెంచ్ *gras, faz* (లాటిన్ *facio* 'నేను చేస్తా') ల చివరి హల్లులు భిన్నంగా ఉన్నాయో, ఏ కాలం నుంచి అవి సన్నిహితాలౌతూ వచ్చి ఏకమైనాయో నిర్ణయించటంలో అంత్యప్రాస నియమం మనకు తోడ్పడుతుంది. అంత్యప్రాస స్వరావృత్తులు రెండూ లాటిన్ *a* నుంచి నిష్పన్నమైన *e* (ఉదా. *Patrem* నుంచి *père* 'తండ్రి' *talem* నుంచి *tal* 'అటువంటి' *mare* నుంచి *mer* 'సముద్రం') ఇతర *e* ల వలె ఉచ్చరితం కాలేదని సూచిస్తాయి. ఈ పదాలు *elle* 'ఆమె' (*illa* నుంచి), *vert* 'ఆకుపచ్చ' (*viridem*నుంచి), *belle* 'చక్కని' (*bella* నుంచి) మొదలైనవాటితో ఎప్పుడూ అంత్యప్రాస స్వరావృత్తులలో కనిపించవు.

చివరకు అన్యదేశ్య పదాలు, శ్లేషలు, కాకమ్మ - పిచ్చికమ్మ కథలు, వాటిలోని లిపిక్రమాలు మొ. సమకూర్చిన సాక్ష్యమున్నది- ఉదాహరణకు గ్రామ్య లాటిన్ (Vulgar Latin) లోని *cautio* శబ్దోచ్చారణను గురించిన సమాచారాన్ని గోథిక్ (Gothic) లోని *kawtsjo* వెల్లడిస్తుంది. పద్దెనిమిదో శతాబ్ది చివరి కాలంలో ఫ్రెంచ్ *roi* 'రాజు' శబ్దం *rwè* గా ఉచ్చరితమయిందనే విషయాన్ని నిరోప్ (Nyrop) పేర్కొన్న ఉపర్యుక్త కథ (*Grammaire historique de la langue Française*, పుట. 178) నిరూపిస్తుంది : విప్లవకారుల విచారణ స్థానానికి తీసుకొనివచ్చిన ఒక స్త్రీని సాక్షుల సమక్షంలో "నీవు (మనకొక) రాజు (*roi*) కావలెననలేదా?" అని ప్రశ్నించినారు. గాని దాని కామె జవాబు : "నేను

కేపెట్ (Capet) వంటి రాజును గాని ఇతరులను గురించి గాని మాట్లాడనే లేదు. కాని నేను చెప్పింది (నూలు) వడికే రాట్నం (*rauet maître* అని మాత్రమే.

ఇంత దాకా పేర్కొన్న విధానాలు ఒక కాలంలోని వర్ణ నిర్మాణ వ్యవస్థను గురించి కొంత జ్ఞానం ఆర్జించుకోవటానికి లేఖనం సమకూర్చిన సాక్ష్యాన్ని వివరించి దాన్ని ఉపయోగకరంగా వినియోగించటానికి మనకు సహకరిస్తాయి.

ఒక జీవద్భాషను పరిశీలించే ఏకైక హేతుబద్ధ విధానంలోని అంశాలు (అ) ప్రత్యక్ష పరిశీలన (direct observation) ద్వారా అభివ్యక్తమైన విధంలో ధ్వని వ్యవస్థను రూపొందించటం, (ఆ) ఈ ధ్వనులను అసమగ్రంగా నిరూపించటానికి వాడిన సంకేత వ్యవస్థను పరిశీలించటం- ఎందరో వ్యాకర్తలు ఇంకా నేను విమర్శించిన పాత పద్ధతికే అంటిపెట్టుకొని తాము వర్ణించదలచుకొన్న భాషలో ప్రత్యక్షరమూ ఎట్లా ఉచ్చరిత మయిందో చెబుతున్నారు. ప్రాచీనతర విధానాన్ని ఉపయోగించటంవల్ల ఎట్లాగైతేనేమి వారు ఒక భాషలోని వర్ణనిర్మాణ వ్యవస్థను స్పష్టంగా నిరూపించలేరు.

అయినప్పటికీ సరైన మార్గంలో పురోగమించటం ఇప్పటికే జరిగింది, వర్ణనిర్మాణ శాస్త్రజ్ఞులు లేఖన, లిపి క్రమాలను గురించి మనకున్న ఉద్దేశాలను సంస్కరించటానికి ప్రముఖ సేవలు చేసి ఉన్నారు.

అనుబంధం

# వర్ణ నిర్మాణశాస్త్ర నియమాలు

## అధ్యాయం - 1

# వర్ణనిర్మాణ జాతులు

### 1. వర్ణ నిర్వాచనం

(ఈ భాగానికి ససూర్ 1897లో "Théorie de la Syllabe" పేరట ఇచ్చిన మూడు ఉపన్యాసాలకు సంక్షిప్త లేఖనంలో వ్రాసుకొన్న ప్రతిని మేము వాడుకోగలిగినాం. ఇందులో ఆయన ఒకటో అధ్యాయంలో చర్చించిన సామాన్య నియమాలను కూడా స్పృశించినాడు. అంతేగాక ఆయన వ్రాసుకొన్న లఘుటీకలలోని విషయం చాలా భాగం వర్ణనిర్మాణ శాస్త్రానికి వర్తిస్తుంది. అనేకాంశాల మీద ఈ లఘుటీకాంశాలు I, III పాఠ్యక్రమాలు సమకూర్చిన దత్తాంశాలను విశదీకరించి సమగ్రం చేస్తాయి. (అనువాదకుని గమనిక.)

వర్ణనిర్మాణ శాస్త్రజ్ఞులనేకులు దాదాపు కేవలం ధ్వనన చర్య (Phonational act) కే-అంటే (కాకలకం, నోరు, మొ) ముఖ యంత్రావయవాలవల్ల ధ్వనులనుత్పత్తి చేయటం వరకే-తమను సీమితం చేసుకొని శ్రవణ సంబంధి (auditory) విభాగాన్ని ఉపేక్షిస్తారు. వారి విధానం తప్పు. చలించే ముఖ యంత్రావయవాల ప్రతిరూపం మన దృష్టికెంత ప్రత్యక్షమో శ్రవణ ముద్ర (auditroy impression) కూడ అంత ప్రత్యక్షమే. ఏ సిద్ధాంతానికైనా అది ఆధారం కూడా. వర్ణనిర్మాణ ప్రమాణాల అధ్యయనం జరగక ముందు శ్రవణ ముద్రలు అచేతన స్థితిలో ఉంటాయి *b, t* మొ. ఏమిటో మనకు మన చెవులు తెలుపుతాయి ధ్వని ప్రవాహాన్ని ఉచ్చరించటంలో నోరు, కాకలకం చేసిన సంచలనాలన్నిటినీ ఛాయా చిత్రీకరించగలిగినా ఉచ్చారణాత్మక సంచలన శ్రేణిలోని అవాంతర భాగాలను పరిశీలకుడు పృథక్కరించ లేకపోతున్నాడు. ఒక ధ్వని ఎక్కడ మొదలయిందో, రెండోది ఎక్కడ అంతమయిందో అతడు తెలుసుకోలేడు. శ్రవణ ముద్రాభావం లేకుండా *fal* లో ఉన్నవి మూడు కనిష్ఠ ప్రమాణాలు కాని, రెండు గాని నాలుగు గాని కావని ఎట్లా చెప్పగలం ? కానీ వాక్ప్రవాహంలో మనం ఒక ధ్వనిని విన్నప్పుడు దాన్ని వెంటనే గుర్తించ గలం. అక్కడసాధర్మ్య (homogeneity) ముద్ర ఉన్నంతవరకూ ఆ ధ్వనిఅద్వితీయం (unique) ప్రధాన విషయం ధ్వని దీర్ఘతకాదు (*fāl* : *făl*); గుణమే (quality) ధ్వనిశృంఖల (Sound - chain) సమాన విస్పందనాలు (Equal

beats)గా కాక సమాన సజాతీయ భాగాలుగా విభక్తమయింది. అక్కడ నుంచే వర్ణనిర్మాణ శాస్త్రం స్వాభావికంగా వేరు పడుతుంది.

ఇక్కడ ప్రాచీన గ్రీక్ వర్ణమాల గమనార్హం. గ్రీక్‌లో ప్రతి సామాన్యధ్వనీ ఒకే ఒక లేఖ్య సంకేతాన్ని, ఒక్కొక్క లేఖ్య సంకేతం ఎప్పుడూ అదే సామాన్య ధ్వనినీ నిరూపిస్తుంది. గ్రీక్ వర్ణమాల **అమోఘమైన ఆవిష్కరణ** (discovery). అది తరవాత రోమన్‌లకు సంక్రమించింది. *bárbaros* 'బర్బరుడు' అనేది లిప్యంతరితమైనప్పుడు ప్రతి అక్షరమూ ఒక సజాతీయ విస్పంద నతో సంవదిస్తుంది :

| B | A | P | B | A | P | O | Σ

పై చిత్రంలో అడ్డగీత ధ్వని ప్రవాహానికి మారుగా నిలుస్తుంది. ఇక పొట్టి నిలువు గీతలు ఒక ధ్వని నుంచి వేరొక ధ్వనికి మధ్య ఉన్న అవకాశాన్ని తెలుపుతుంది. ప్రాచీన గ్రీక్ వర్ణమాలలో ఆంగ్లంలోని *sh* వంటి (*s* కు బదులు) సంకీర్ణ సంకేతాంశాలు (Complex graphs) లేవు. *s* కు ప్రత్యామ్నాయంగా *c*, *s* లు ఉన్నట్లు ఏకధ్వనికి పరివర్తనీయ ధ్వనులు (Interchangeable Sounds) లేవు. *ks* కు బదులు *x* వలె ద్విధ్వను (Double Sounds) లకు సంకేతాలు లేవు. లేఖనానికి చక్కని వర్ణనిర్మాణ వ్యవస్థను కల్పించటంలో అవశ్యకమూ పర్యాప్తమూ అయిన ఆధారమైన శబ్దసంకేతాంశాల అన్వేక నిష్పత్తిని (one-to-one -ratio) గ్రీకులు [1] దాదాపు సమగ్రంగా సంగ్రహించినారు.

ఇతర జాతులు ఈ లక్షణాన్ని గ్రహించలేదు-వారి వర్ణమాలలు సజాతీయ శ్రవణ సంబంధి విస్పందనాలను (Homogeneous auditory beats) బట్టి వాక్ప్రవాహాన్ని విశ్లేషించవు. ఉదాహరణకు సిప్రియట్‌లు (the Cypriots) *pa, ti, do* మొ. వంటి సంకీర్ణతర ప్రమాణాల వద్ద ఆగిపోయినారు. అటువంటి

1. నిర్ధారణకోసం వారు *kh, th, ph*లకు మారుగా *x, φ, o* లు వ్రాసినారు. Phéro కు సంకేతం φEPO. కాని ఇది తరవాతి నవప్రవర్తనం (innovation). ప్రాచీన శాసనాలలో KHAPIΣ అనేకాని XAPIΣ అని ఉండదు అవే శాసనాలలో *K* కి రెండు సంకేతాలున్నాయి: *Kappa, Koppa.* కాని పరిస్థితి భిన్నమయింది : *K* కొన్ని సందర్భాలలో తాలవ్యం (palatal) గా కొన్ని వేళలలో కంఠ్యం (velar) గా ఉండగా ఉచ్చారణలో రెండు వాస్తవ భేదాలు రూపొందినాయి. అంతేకాకుండా తరవాత *Koppa* అదృశ్యమయింది. చివరకు — ఇది చాలా సూక్ష్మాంశం - ప్రాచీన గ్రీక్ లాటిన్ శాసనాలలో ఒక ద్విరుక్తహల్లును తరుచుగా ఒకే సాధారణాక్షరంతో సూచించేవారు (ఉదా. FUISE గా లిఖితమైన లాటిన్ *fuisse*); తరవాత చూడబోయేవిధంగా సజాతీయాలు కాని విస్పష్టంగా ముద్రితమయ్యే రెండు విస్పందనాల కాలం సాగుతుంది కాబట్టి ఇది నియమోల్లంఘనమే. అయినా రెండు శబ్దాలూ భిన్నాలైనా రెంటికీ ఒక సామాన్య లక్షణం ఉంది కాబట్టి ఆ పొరపాటు క్షంతవ్యమే (చూ. అనుబంధం — అధ్యాయం 2 : అంత్యస్ఫోటనం, బహిస్ఫోటనం) [స.]

అంకనాన్ని (notation) అక్షరాత్మక (syllabic) మనేవారు. కాని ఇంకా ఇతర రకాలైన అక్షరాలు (ఉదా. *pak, tra,* మొ.) ఉన్నాయి కాబట్టి ఈ పేరు సరి కాదు. సెమైట్‌లు (the Semites) హల్లులను మాత్రమే సూచించినారు. *bár-boros* వంటి శబ్దాన్ని వారు BRBRS అని లిప్యంతరీకరించి ఉండేవారు.

వాక్ప్రవాహంలోని ధ్వనులను కేవలం శ్రవణ సంబంధి ముద్రలు ఆధారంగానే పరిమితీకరించవచ్చు కాని ఈ ధ్వని వర్ణన పూర్తిగా ఒక భిన్న ప్రక్రమం. కేవలం ఉచ్చారణాత్మక చర్య (articulatory act) మీద ఆధారపడి మాత్రమే వర్ణనం సాగించవచ్చు. ఏమంటే ధ్వన్యంశాలను (units of sound) వాటి స్వీయ ప్రవాహంలోనే విశ్లేషించటం అసాధ్యం. ధ్వననం (Phonation) లో నిబద్ధమైన చలనాలను (movements) మనం పరిశీలించక తప్పదు. అక్కడ ఒక నిర్దిష్టధ్వని స్పష్టంగా ఒక నిర్దిష్ట చర్యతో సంవదిస్తుంది : *h* శ్రవణ విస్పందనం)— b' (ఉచ్చారణ విస్పందనం). వాక్ప్రవాహాన్ని భేదించటం వల్ల ఏర్పడ్డ ప్రథమ ప్రమాణాలు (First units) b, $b^1$ ల వల్ల రూపొందినవి. అవివర్ణాలు (Phonemes). శ్రవణ ముద్రల, ఉచ్చారణాత్మక చలనాల సమాహారమే వర్ణం. అంటే పరస్పర వ్యవస్థితాలైన శ్రవణోచ్చారణ ప్రమాణాలు కలిసి వర్ణమవుతాయి. ఈ విధంగా ప్రతి ప్రవాహంలోను ఒక నిశ్చితస్థాన మున్న సంకీర్ణ ప్రమాణ మది.

వాక్ప్రవాహాన్ని విశ్లేషించటం ద్వారా మొదట లభ్యమైన మూలకాలు ఈ ఈ ప్రవాహంలోని తరంగాల వంటివి. వాటి అస్తిత్వం తీరిపోయిన తరవాత వాటిని అధ్యయనం చేయటానికి వీలుకాని అక్షయణీయ చలనాలు (irredcible moments). ఉదాహరణకు *ta* వంటి సమూహనం ఎప్పుడూ రెండు చలనాల కలయిక : నిర్ణీత దీర్ఘతగల ఒక భాగం, దానితో కలిసినది ఇంకొకటి. దీనికి పోటీగా అక్షయణీయమైన *t* ని విడిగా గ్రహించి కాలంతో నిమిత్తంలేని అమూర్తతలో అధ్యయనం చేయవచ్చు. ఒక ధ్వనికున్న వ్యావర్తక విలక్షణత (distinctive character) ను మాత్రమే పరిగణించి కాలానుపూర్వి Succession of time) మీద ఆధారపడే సమస్తాన్నీ పరిత్యజిస్తే *t* సామాన్యంగా T జాతిదనీ (నేను పెద్దక్షరాలను జాతిని సూచించటానికి వాడతాను), *i* అనేది I జాతిదనీ ఇట్లాగే మనం చెప్పుకోవచ్చు. అట్లాగే ఒక సంగీత శ్రేణి (musical series) అయిన *do, re, mi* ని ఒక కాలంలోని మూర్త పరంపరగా మాత్రమే పరిగణించవచ్చు. అయితే దానిలోని అక్షయణీయ మూలకాలలో ఒకదాన్ని నేను ఎన్నుకొంటే దాన్ని అమూర్తంగా భావించి అధ్యయనం చేయగలను.


విభిన్న భాషలలోని చాలినన్ని వాక్ప్రవాహాలను విశ్లేషించిన వర్ణ నిర్మాణ శాస్త్రజ్ఞుడు భాషావ్యాపారాని కవసరమైన మూలకాలను గుర్తించి వర్గీకరించగలడు. అప్పుడు ధ్వని తరంగ సంబంధంలో (acoustically) అప్రధానాలైన రూపాంతరతలను (Variations) ఉపేక్షిస్తే అతడు జాతులసంఖ్య అనంతం కాదని కనుగొంటాడు. ప్రత్యేక గ్రంథాలు ఈ జాతులను పట్టికలు తయారుచేసి

వాటిని వివరంగా వర్ణిస్తాయి.[2] ఇక్కడ అటువంటి వర్గీకరణ ఆధారపడిన సామాన్య స్థిరనియమాలను కేవలం సూచించ దలచినాను.

అయితే మొదట ముఖయంత్రాన్ని (vocal apparatus) గురించి విభిన్నావయవాల శక్యవ్యాపారాన్ని (Possible Functioning) గురించి, శబ్దోత్పత్తి సాధనాలుగా ఇవే అవయవాలు ధరించే పాత్రను గురించి కొన్ని మాటలు నన్ను చెప్పనివ్వండి.

## 2. *ముఖయంత్రం - దాని వ్యాపారం*[3]

1. ముఖయంత్ర వర్ణనను ఒక కల్పనాత్మక చిత్రానికే (schematic drawing) పరిమితం చేస్తాను. చిత్రంలోని A - నాసా వివరాన్ని (nasal cavity) తెలుపుతుంది. B ఆస్య వివరాన్ని (oral cavity), c (రెండు నాద తంత్రుల (vocal chords) మధ్యనున్న కంఠబిలం (glottis) ε తో సహా) కాకలకాన్ని (the larynx) తెలుపుతాయి.




ఆస్యంలో విడమరచి పేర్కొనవలసిన ముఖ్య యంత్ర భాగాలివి : పెదవులు α, a; నాలుక β-γ (β అగ్రాన్ని, γ మిగిలిన భాగాన్ని తెలుపు

2. చూ. Sivers *Grundzüge der phonetik,* ఐదో ముద్రణ, 1902; Jesperson, *Lehrbuch der phonetik,* రెండో ముద్రణ 1913; Roudet, *Elements de phonétique générale* 1910. [అను.]

3. ససూర్ సంక్షిప్తవర్ణనకు Jesperson వ్రాసిన *Lehrbuch der phonetik* అనే గ్రంథం ఆధారంగా కొన్ని విషయాలు చేర్చినాం. కింది వర్ణాల పట్టికలను సిద్ధం చేయటంలో పాటించిన నియమాన్నికూడా ఈ గ్రంథంనుంచే గ్రహించినాం (చూ. ఈ అధ్యాయం లోని తరవాతి భాగం). అయితే మేము కేవలం ససూర్ ఉద్దేశానుగుణంగా చేసిన ఈ చేర్పులు అయన ఆలోచనలను ఏ విధంగానూ మార్చవని పాఠకునికి హామీ ఇస్తున్నాం. [సం.]

తాయి); ఊర్ధ్వదంతాలు d; తాలువు (palate)-అస్థిమయమైన కఠిన తాలువు (bony hard palate) *f-h* ముందూ చలనశీలత్వచంతో ఏర్పడ్డ మృదుతాలువు (soft palate) *i* వెనకా, చివరికి లంబిక (uvula) ర.

గ్రీక్ అక్షరాలు ఉచ్చారణ సమయంలో కదిలే అవయవాలను సూచిస్తాయి: లాటిన్ అక్షరాలు నిశ్చల భాగాలను నిర్దేశిస్తాయి.

రెండు సమాంతర కండరాలు (Parallel muscles) గాని నాదతంత్రులతో గాని ఏర్పడ్డ కంఠ బిలం ఆ తంత్రులు దూరమైనప్పుడు వివృతమవుతుంది. అవి దగ్గరకు వచ్చినపుడు సంవృతమవుతుంది. పూర్తిగా సంవృతి (closure) జరగదు; వివృతత్వం (opening) ఒక్కొకసారి ఎక్కువగానూ, ఒక్కొకసారి తక్కువగానూ ఉంటుంది. స్వేచ్ఛగా వాయు ప్రసారం జరగటానికి వీలుగా వివృతత్వం విశాలంగా ఉన్నప్పుడు కంపనం (vibration) వినిపించదు. వాయు ప్రసారం అల్ప వివృత మార్గంలో జరిగి తంత్రులను కంపింపజేసినప్పుడు నాదత (voicing) సంభవిస్తుంది. సహజ ధ్వని ప్రసారణలో మరో ప్రత్యామ్నాయ మార్గంలేదు.

నాసావివరం (nasal cavity) పూర్తిగా చలనరహితావయవం. వాయు ప్రసారం లంబిక ర ను పైకెత్తటంవల్ల మాత్రమే నిరోధించవచ్చు; అది వివృతద్వారమో, సంవృతద్వారమో.

ఆస్యవివరం చాలా రకాలైన అవకాశాలకు వీలుంది. నాళం పొడవును పెంచటానికి పెదవులను, వాయువును బయటికి ఊదడానికి లోనికి పీల్చటానికి హనువులనూ (jaws), రకరకాలుగా కదలి వివరాన్ని సంకుచితపరచటానికి గాని పూర్తిగా మూసివేయటానికి గాని పెదవులూ నాలూకా ఉపయోగించవచ్చు.

ధ్వన్యుత్పత్తిలో అవే అవయవాల పాత్రకు, వాటి కదలికలు అనులోమానుపాతంలో (direct Proportion) ఉంటాయి. కాకలక, నాసా వివరాల వ్యాపారంలోని ఏకవిధత్వం(uniformity) ఆస్యవివర వ్యాపారంలోని వైవిధ్యంతో తుల్యమవుతుంది.

శ్వాసకోశాలలో నుంచి నిర్గమించిన గాలి మొదట కంఠ బిలం ద్వారా ప్రయాణిస్తుంది. నాదతంత్రులను బిగించటంవల్ల కాకలకీయ ధ్వనులను (laryngeal sounds) ఉత్పత్తి చేయటం సాధ్యమే. కాని కాకలకం భాషాధ్వనులను వేరుపరచి వర్గీకరించటానికి తోడ్పడే వర్ణ నిర్మాణ సంబంధి విభేదాలను ఉత్పాదించలేదు; ఈ విషయంలో కాకలకీయ ధ్వని ఏక విధమే. కంఠబిలం నుంచి ఉద్గారిత (emitted) మయ్యే ఈ ధ్వనిని నేరుగా గమనిస్తే ఈ ధ్వని చాలా వరకు మార్పులేని గుణం కలదిగా కనిపిస్తుంది.

నాసానాళం దాని ద్వారా ప్రయాణించే స్వర కంపనాలకు (vocal vibrations) అనురణకం (resonator) గా తప్ప మరే విధంగాను ఉపయోగించదు. అది ఒక ధ్వన్యుత్పత్తి సాధనంగా ప్రవర్తించదు.

అట్లాకాకుండా ధ్వన్యుత్పత్తి సాధనంగానూ అనురణకంగానూ రెండు గానూ ఆస్యవివరం ప్రవర్తిస్తుంది. కంఠబిలం బాగా తెరుచుకొన్నప్పుడు కాకల కీయకంపనం ఉండదు. వినబడే ధ్వని ఆస్యవివరంలోనే ఉత్పన్నమౌతుంది. (అది ధ్వనో, కేవలం రొదో (noise) నిర్ణయించే పని నేను భౌతిక శాస్త్రజ్ఞునికి వదలి వేస్తాను). అయితే నాదతంత్రుల బిగింపు కాకలకాన్ని కంపింపజేసినప్పుడు నోరు ముఖ్యంగా కాకలకీయ ధ్వనిని కొంత మూర్ఛటానికి ఉపయోగపడుతుంది.

సంక్షేపంగా ధ్వన్యుత్పత్తిలో ఇమిడిఉన్న కారకాలు (factors). ఉచ్ఛ్వాసనం (expiration), మౌఖికోచ్చారణం (oral articulation), కాకలక కంపనం (vibration of the larynx), నాసానురణనము (nasal resonance) అనేవి.

కాని వర్ణాల భేదక ధర్మాల (differential Properties) సామాన్య పరిగణనం (simple enumeration) గుర్తించదు. వర్ణాల వర్గీకరించటంలో అవి ఎట్లా ఏర్పడినాయి అన్న విషయంకన్నా ఒక వర్ణంనుంచి మరొకటి భిన్నంగా చేసేది ఏదన్న విషయం ప్రధానం. వర్ణాన్ని వర్గీకరించటంలో నిజ లక్షణం కన్నా వ్యతిరేక లక్షణమే ప్రధానతరం కాగలదు. ఈ విధంగా ప్రతి ఒక్క ధ్వనన చర్యలోనూ ఒక భాగంలో ఉండే నిజ లక్షణమైన ఉచ్ఛ్వాసనానికి భేదక యోగ్యతలేదు. కాని నాసానురణనం వ్యతిరేక లక్షణమైన అభావం (absence) వల్ల, వాని అస్తిత్వం (Presence) వల్ల వర్ణాలను ఉపలక్షీకరించవచ్చు. ప్రధాన విషయమేమంటే పైన పేర్కొన్న లక్షణాలలో రెండు స్థిరాలు; అవి ధ్వనుత్పత్తికి అవసరమూ పర్యాప్తమూను :

(అ) ఉచ్ఛ్వాసనం;

(ఆ) మౌఖికోచ్చారణం;

మరి మిగిలిన రెండూ లేకపోనూవచ్చు; మొదటి రెంటి మీద అధ్యారోపితమూ (superimposed) కావచ్చు :

(ఇ) కాకలక కంపనం

(ఈ) నాసానురణనం

అంతేకాక అ, ఇ, ఈ, లు ఏక విధాలైతే ఆ అనేక విధాల ధ్వన్యుత్పత్తిని సాధ్యం చేస్తుందని మనకు తెలుసు.

ఒక వర్ణం దాని ధ్వనన చర్యను నిర్ణయించినప్పుడే గుర్తింపబడుతుందనీ, ధ్వనన చర్యలన్నింటినీ గుర్తించినప్పుడే వర్ణాల జాతులన్నీ నిర్ణీతమవుతాయనీ మనం గుర్తుంచుకోవాలి. ధ్వన్యుత్పత్తిలో ఇమిడి ఉన్న ధర్మాలను గురించి ఇంత దాకా జరిగిన వర్గీకరణం ధ్వనన చర్యను ఆ, ఇ, ఈ వల్ల మాత్రమే వేర్పరించవచ్చునని నిరూపిస్తుంది. ప్రతి వర్ణ విషయంలోనూ మనం దాని మౌఖిక ఉచ్చారణను, కాకలకీయ ధ్వని అస్తిత్వాన్ని (~) తదభావాన్ని ([ ]), నాసానురణ నాస్తిత్వాన్ని (....), తదభావాన్ని ([ ]) బట్టి నిర్ణయించాలి. ఈ మూటిలో ఏదో ఒకటి తెలియనపుడు ఒక ధ్వనిని గుర్తించటం అసమగ్రం. కాని మూడు లక్షణాలూ తెలియగానే వాటి విభిన్న సంయో

జనలు (different combinations) ధ్వనన చర్యల ప్రాథమిక జాతులనన్నిటినీ నిర్ణయిస్తాయి.

కింది పట్టిక శక్యరూపాంతరతలను (Possible variations) తెలుపుతుంది :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| a | ఉచ్ఛ్వసనం | ఉచ్ఛ్వసనం | ఉచ్ఛ్వసనం | ఉచ్ఛ్వసనం |
| b | మౌఖికోచ్చారణ | మౌఖికోచ్చారణ | మౌఖికోచ్చారణ | మౌఖికోచ్చారణ |
| c | [ ] | ~ | [ ] | ~ |
| d | [ ] | [ ] | .... | .... |

మొదటి నిలువు వరస శ్వాస ధ్వనులను (voiceless sound) తెలుపుతుంది, రెండోది నాదధ్వనులను (voiced soudns) మూడోది శ్వాసవదను నాసిక ధ్వనులను (voiceless nasalised sound) నాలుగోది నాదవదనునాసిక ధ్వనులను (voiced nasalised sounds) ఉపలక్షిస్తాయి

కాని ఒకటి తెలియకుండా మిగిలి పోయింది. అదే మౌఖికోచ్చారణ స్వభావం. కాబట్టి అత్యంత ప్రధానమైన విషయం మౌఖికోచ్చారణలో శక్యమైన వైవిధ్యాలను (varieties) నిర్ణయించటం.

*3. మౌఖికోచ్చారణ ప్రకారం ధ్వనివర్గీకరణ*

ఉచ్చారణ స్థానాన్ని (pla:e of articulation) బట్టి ధ్వనులను సాధారణంగా వర్గీకరించటం జరుగుతుంది. నా పరిశీలన పద్ధతి వేరుగా ఉంటుంది. ఉచ్చారణ జరిగే స్థానంతో నిమిత్తం లేకుండా ఎప్పుడూ కొంత *వివరం* (aperture) ఉంటుంది-అంటే సంపూర్ణ సంవృతత్వ వివృతత్వాలనే చరమస్థాయుల మధ్య వ్యాపించే ఒక నిర్దిష్ట స్థాయిగల తెరపి ఉంటుంది. అది ఆధారంగా అల్పాల్ప వివరం నుంచి అధికాధిక వివరం వరకు కొనసాగుతూ ధ్వనులు ఏడు సంవర్గాలు (categories) గా ఏర్పడతాయి. వాటిని నేను 0, 1, 2, 3, 4, 5, 6 అంకెలతో ఉపలక్షిస్తాను. ఒక్కొక్క సంవర్గం లోపల మాత్రమే వర్ణాలను వాటి ఉచ్చారణ స్థానాన్ని బట్టి విభిన్న రకాలు (types) గా విభజిస్తాను.

చాలా అంశాలలో అంత నిర్దిష్టమూ, పరిపూర్ణమూ కాక పోయినా ప్రస్తుత పరిభాషనే అనుసరిస్తాం. కంఠ్యం (Gutturall), తాలవ్యం (Palatal), దంత్యం (dental), పార్శ్వికం (liquid) వంటి పదాలన్నీ

కొంచెం హెచ్చు తగ్గుగా అతార్కికాలు. ఇంతకన్నా ఎక్కువ హేతుబద్ధమైన ప్రణాళిక తాలువును కొన్ని ప్రదేశాలు (areas) గా విభజించటం. అప్పుడు మన దృష్టిని జిహ్వాయోచ్చారణ (lingual articulation) పైన కేంద్రీకరిస్తూ, ప్రధాన సంయోగ స్థానాన్ని నిర్దేశించటం ఎప్పుడూ సాధ్యమౌతుంది. ఒక సూత్రాన్ని రూపొందించటంలో ఈ అభిప్రాయాన్ని గుర్తుచేసి ముఖయంత్రరేఖా చిత్రం లోని (చూ. ఇదే అధ్యాయం; పూర్వప్రకరణం) అక్షరాలను ఉపయోగిస్తాను. వివర సంఖ్య (number of the aperture) ను (కదితే అవయవాన్ని తెలిపే) గ్రీక్ అక్షరానికీ (నిశ్చలావయవాన్ని తెలిపే) లాటిన్ అక్షరానికీ మధ్యన సూచిస్తాం. అట్లా *Boe* అంటే నాలుక కొన ఊర్ధ్వ దంతమూల కంటకాన్ని (upper aleolar ridge) స్పృశిస్తున్నపుడు సంపూర్ణ సంవృతి (complete closure) జరుగుతుందని అర్థం.

చివరకుప్రతి ఒక్క ఉచ్చారణలోనూ వర్ణాల విభిన్నజాతులు సహవర్తి లక్షణాల వల్ల (concommitant features) చిహ్నితమవుతాయి. ఆ లక్షణాలను కాకలకీయ ధ్వని నాసానురణనాలు (nasal resonance) తమ అభావ, అస్తిత్వాలవల్ల వేర్పరుస్తాయి.

ఈరెండు సహచారి లక్షణాలూ సూత్రమూ వర్ణాలను వర్గీకరించటానికి సామాన్యమూ, హేతు బద్ధమూ అయిన సాధనాన్ని సమకూరుస్తాయి. ఏమైన సంకీర్ణమో విశిష్టమో అయిన లక్షణంగల వర్ణాలను వాటి వ్యావహారిక ప్రాముఖ్యం (Practical importance) తో నిమిత్తంలేకుండా గుర్తించటం ఇక్కడ సాధ్యపడదు. (ఉదా. మహాప్రాణాలు (aspirates) *ph, dh,* మొ.; స్పృష్టోష్మాలు (affricates) *tš, dž, pf,* మొ.; తాలవ్యీకృతహల్లులు; I వంటి ఊనికలేని అచ్చులు (weak vowels) లేదా e వంటి అనుచ్చరితాచ్చులు (mute vowels.) మొ. అట్లాగే వ్యావహారిక ప్రాముఖ్యంలేని, విభిన్న ధ్వనులుగా పరిగణితంకాని సామాన్య వర్ణాలను కూడా గుర్తించాలని ఎవరూ ఆశించరాదు.

*A.* శూన్యవివరం (*Zero aperture*) : స్పర్శాలు

ఆస్యవివరాన్ని క్షణకాలం వాయునిరోధకంగా (air tight) పూర్తిగా మూసివేసినందువల్ల ఏర్పడ్డ వర్ణాలన్నీ స్పర్శాలలో చేరతాయి, ఒకధ్వని సంవృతి (closure జరిగినపుడు పుడుతుందో, మోచనం (release) జరిగినపుడేర్పడుతుందో చర్చించేందు కిదిస్థలంకాదు; వాస్తవానికది ఈరెంటిలో ఏ ఒక్క విధంలోనైన ఏర్పడవచ్చు (చూ. తరవాతి అధ్యాయం: అంతస్స్ఫోటనం, బహిస్స్ఫోటనం).

వాటి వాటి ఉచ్చారణస్థానాలనుబట్టి ప్రధానంగా స్పర్శాలు మూడు రకాలని పేర్కొన్నారు : ఓష్ఠ్యాలు (p, b, m); దంత్యాలు (t, d, n), కంఠ్యాలు (k, g, ṅ).

మొదటిరకం పెదవులతో ఉచ్చరితమౌతుంది- రెండోరకాన్ని ఉచ్చరించటంలో నాలుక కొన తాలువు (palate) ముందుభాగాన్ని స్పృశిస్తుంది.

మూడోదాన్ని పలకటంలో నాలుక వెనకభాగం తాలువు. వెనకభాగాన్ని తగులు తుంది.

చాలా భాషలు - విశేషించి ఇండోయూరపియన్ భాషలు - రెండు రకాల కంఠ్యోచ్చారణలను పృథక్కరిస్తాయి : ఒకటి తాలవ్యం (f - h ప్రదేశంలో), రెండోది కంఠ్యం (i ప్రదేశంలో). కాని ఇతరత్రా (ఉదా. ఆంగ్లంలో) ఈ తేడా అట్టే లక్షితంకాదు, కాని ఒక కంఠ్యమైన *k* (*cart* లోని *c* ధ్వని వంటిది.), మరొక తాలవ్యమైన *K* (*King* లో వలె) శ్రుతి గోచర మౌతుంది.

కింది పట్టిక వివిధ స్పర్శ వర్ణాలను సూత్రీకరిస్తుంది :

| ఓష్ఠ్యాలు | | | దంత్యాలు | | | కంఠ్యాలు | | |
|---|---|---|---|---|---|---|---|---|
| p | b | (m) | t | d | (n) | k | g | (ṅ) |
| αOa | αOa | ϰOa | βOe | βOe | βOe | γOh | γOh | γOh |
| [ ] | ~ | ~ | [ ] | ~ | ~ | [ ] | ~ | ~ |
| [ ] | [ ] | ... | [ ] | [ ] | ... | [ ] | [ ] | ... |

అనునాసిక m, n. ṅ లు వాస్తవంగా నాదానునాసిక సర్పాళ్లు (voiced nasalised occlusives); *amba* ను ఉచ్చరించటంలో *m* నుంచి *b* కుపక్ర మించటంలో నాసాఖాతలను (nasal fossae) నిరోధించటానికి లంబికను (uvula) పైకెత్తుతాము.

సిద్ధాంతరీత్యా ప్రతి రకంలోను ఒక శ్వాసానునాసికం (voiceless nasal) ఉంది. అది కంఠమూలీయ కంపనం (glottal vibration) లేనిది. ఈ విధంగా స్కాండినేవియన్ భాషలలో శ్వాస ధ్వని తరవాత శ్వాస *m* వస్తుంది. ఫ్రెంచిలోకూడా శ్వాసానునాసికాలున్నాయి. కాని వ్యవహర్తలు వాటిని అర్థ భేదక మూలకాలుగా (differential elements) భావించరు.

అనునాసికాలు పట్టికలో కుండలీకృతాలైనాయి. వాటిని ఉచ్చరించే టప్పుడు నోరు పూర్తిగా సంవృతమైనా నాసానాళం (nasal channel) లోని తెరపి ఆధ్వనులకోసం విస్తరిస్తుంది (చూ. C తరగతి).

B. *వివరం 1 : ఊష్మాలు* (Fricatives or spirants)

B తరగతి వర్ణాల ప్రధాన లక్షణం ఆస్యవివరంద్వారా అసంపూర్ణ సంవృతితో గాలిని బయటికి వెళ్ళనీయటం. ఊష్మ (spirant) అనే పేరు సర్వ సామాన్యం; ఇక (*fricative*) (లాటిన్ fricāre) అనే పదం సంవృతి తార తమ్యాన్ని తెలియజేయకపోయినా వాయు నిర్గమనంలో సిద్ధించే ఘర్షణాన్ని (friction) సూచిస్తుంది.

B తరగతి వర్ణాలు A తరగతి వర్ణాల మాదిరిగా మూడు రకాలుగా ఏర్పడవు. మొదట (*p, b* లతో సంవదించే) సహజోష్ఠ్యాలు సకృత్తు— —

కలో ఉన్నాయి. వాటిని నేను పరిగణించను. సాధారణంగా కింది పెదవిని పై పండ్లు తగిలినపుడు ఏర్పడిన (*f*, *v*) దంతోష్ఠ్యాలతో (labiodentals) అవి వినిమయ మౌతాయి. స్పృశించటంలో జిహ్వాగ్రం ధరించే ఆకృతిని బట్టి దంత్యాలను అనేక విధాలుగా విభజించినారు. వివరాలలోకి వెళ్ళకుండా నేను $\beta$, $\beta'$, $\beta''$ లను జిహ్వాగ్రం ధరించే విభిన్నాకారాలను తెలపటానికి వాడతాను. తాలువుకు సంబంధించిన ధ్వనులలో సాధారణంగా (తాలవ్యమైన) అగ్రోచ్చారణను (front articulation) (కంఠ్యమైన) అంత్యోచ్చారణ[4]ను (back articulation) చెవి వేరుచేస్తుంది.

| దంతోష్ఠ్యాలు | | దంత్యాలు | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| f | v | þ | ð | s | z | š | ž |
| αId | αId | βId | βId | β'Id | β'Id | β''Id | β''Id |
| [ ] | ~ | [ ] | ~ | [ ] | ~ | [ ] | ~ |
| [ ] | [ ] | [ ] | [ ] | [ ] | [ ] | [ ] | [ ] |

| తాలవ్యాలు | | కంఠ్యాలు | |
|---|---|---|---|
| χ' | γ' | χ | γ |
| γIf | γIf | γIi | γIi |
| [ ] | ~ | [ ] | ~ |
| | [ ] | [ ] | [ ] |

þ = English *th* in *thing*
ð = ,, *th* in *then*
s = ,, *s* in *say*
z = ,, *s* in *rose*
š = ,, *sh* in *show*
ž = ,, *g* in *rouge*
χ' = German *ch* in *ich*
y' = North German *g* in *liegen*
χ = German *ch* in *Bach*
γ = North German *g* in *Tage*

స్పర్శాలలోని *n*, *m*, *ṅ* మొ. వాటితో సంవదించే ధ్వని ఊష్మాలలో–ఉందా? అంటే అనునాసికాలైన *v*, *z* మొ. వాటిలో ఉందని ఊహించటం

4. తన పద్ధతిపైగల విశ్వాసంతో ససూర్ A తరగతి విషయంలో మూల ఇండో యూరపియన్ (Proto-Indo-European) లోని $K_1$, $K_2$ శ్రేణులకు ఎంతో ప్రాముఖ్యమున్నా ఇటువంటి విభజన చేయటం అవసరమని భావించలేదు.

సులభం. ఉదాహరణకు ఫ్రెంచ్ *inventer* 'కల్పించు'లో అనునాసికమైన *v* వినిపిస్తుంది. కాని ఎన్నో భాషలలో అనునాసికోష్మం భేదక ధ్వని (distinctive sound) కాదు.[5]

C. వివరం 2 : అనునాసికాలు (చూ. పూర్వ ప్రకరణము)

D. వివరం 3 : పార్శ్వికాలు (Liquids)

రెండు రకాల ఉచ్చారణలను పార్శ్వికాలని విభజించినారు.

(i) పార్శ్వికోచ్చారణలో (కింది సూత్రాలలో *l* గా సూచితమైనవి) నాలుక తాలువు పూర్వభాగంలో విశ్రమించి రెండు పక్కలా తెరపి (opening) వదులుతుంది. ఉచ్చారణ స్థానాన్ని బట్టి దంత్యమైన *l*, తాలవ్యమైన *l*`, కంఠ్యమైన *t* లను వేర్పరచటం సాధ్యమే. ఎన్నో భాషలలో పార్శ్వికవర్ణాలు *b, z* మొ. వాటి మాదిరి నాదధ్వనులే. అయినా శ్వాస పార్శ్వికం (Voiceless lateral) అసాధ్యం కాదు. ఫ్రెంచ్‌లో కూడా శ్వాస వర్ణాన్ననుసరించి వచ్చే *l* ను కాకలకీయ ధ్వని (laryngeal sound) లేకుండా (ఉదా. *pluie* 'వాన' లోని *l* కన్నా *bleu* 'నీలం' లోని *l* భిన్నం) ఉచ్చరించవచ్చు. కాని వ్యవహర్తలు ఈ విభేదాన్ని గుర్తించరు.

ప్రత్యేకించి ఒక అనునాసిక ధ్వని తరవాత (ఉదా. ఫ్రెంచ్ *branlant* 'వణకటం' లోని *l*) అనునాసిక *l* ఉచ్చరితమవుతుంది కాని అది చాలా సకృత్తుగానే. అది భేదక లక్షణమూ కాదు. కాబట్టి దాన్ని గురించి ఎక్కువ చర్చించ నవసరం లేదు.

(2) స్పందనోచ్చారణ (vibrant articulation) లో (కింది సూత్రంలో *ṛ* గా సూచితమయింది) నాలుకను తాలువు నుంచి *l* ను ఉచ్చరించేటప్పటికన్నా దూరంగా నిలపటం జరుగుతుంది. కాని నాలుకకు తాలువుకు మధ్య జరిగే అనిర్దిష్ట సంఖ్యాక సంపర్కాలు కంపితాల వివరాన్ని పార్శ్వికాల వివరంతో సమానం చేస్తాయి. స్పందనం రెండు విధాల ఏర్పడుతుంది : జిహ్వాగ్రాన్ని దంతమూల కటకం (alveolar ridge) వైపు ముందుకు నడపటంవల్ల (కంపితమైన *r*), జిహ్వామూలానికి తాలువుతో సంపర్కం జరగటంవల్ల (జిహ్వామూలీయమైన *r* లేదా *burr*). నాదాత్మక పార్శ్వికాలను లేదా అనునాసిక పార్శ్వికాలను గురించి చెప్పిందంతా కంపితాలకు కూడ వర్తిస్తుంది.

మూడో వివరం తరవాత మనం ఒక కొత్త విభాగంలో ప్రవేశిస్తాం : హల్లుల నుంచి అచ్చులకు చేరుకొంటాం. ఇంతవరకూ ఈ రెంటి మధ్య ఉండే విభేదాన్ని ఒక స్వల్ప కారణం కోసం ప్రస్తావించలేదు. రెండింటికీ ధ్వనన

5. ఫ్రెంచ్ (మూలం) లో ఇట్లా ఉంది : "*mais en générale la fricative nasale n'est Pas un son dont la langue ait Conscience.*" [అను.]

| l̂ | l′ | ɫ | r | |
|---|---|---|---|---|
| β′3e | γ′3f-h | γ′3i | $\beta^v$3e | γ3oy̆ |
| ~ | ~ | ~ | ~ | ~ |
| [ ] | [ ] | [ ] | [ ] | [ ] |

పద్ధతి (phonational mechanism) ఒకటే. అచ్చుకు వర్తించే సూత్రం ఒక నాద హల్లుకు (voiced consonant) వర్తించే సూత్రంతో అన్నివిధాలా సరిపోతుంది. మౌఖికోచ్చారణ దృక్పథంతో ప్రత్యేకతను గుర్తించనవసరంలేదు. ధ్వని తరంగ సంబంధి (acoustical) ప్రభావం మాత్రమే భిన్నం. ఒక నిర్దిష్ట వివరస్థాయి దాటిన తరవాత నోరు ప్రధానంగా అనురణకం (resonator) గా పనిచేస్తుంది. కాకలకీయ శబ్దాల రణనం (timbre) నిలిచి మౌఖికరవం (oral noise) తగ్గిపోతుంది. కాకలకీయ శబ్దం ఎంత బహిర్గతమయిందన్న విషయం నోరు ఎంత గట్టిగా సంవృతమైనదన్న దాని మీద ఆధారపడుతుంది. నోరు ఎంత వివృతమైతే రవం (noise) అంత తగ్గుతుంది. ఈ విధంగా అచ్చులలో అచ్చమైన యాంత్రిక ప్రక్రమం (mechanical process) ద్వారా ధ్వని ప్రాముఖ్యంవహిస్తుంది.

E వివరం *4 : i, u, ü*

E తరగతి అచ్చులు ఇతరాచ్చులకంటె చాలా ఎక్కువ, దాదాపు హల్లులంతటి సంవృతత్వమపేక్షిస్తాయి. తరవాత తెలియవచ్చే కొన్ని పరిణామాలు సాధారణంగా E తరగతి వర్ణాలకిచ్చే అంతస్థాలు (semi-vowels) అన్న పేరును సార్థకం చేస్తాయి.

ప్రత్యాకర్షితోష్ఠాలతో ( retracted lips - ), అగ్రోచ్చారణతోను (front articulation) *i* వర్ణం ఉత్పన్నమవుతుంది. *u* వర్ణం వర్తులితోష్ఠాలతో (rounded lips ◯) కంఠోష్ఠ్యోచ్చారణతోనూ ఏర్పడుతుంది. *ü* వర్ణం *u* వర్ణోష్ఠస్థానంతోను, *i* వర్ణోచ్చారణతోను ఏర్పడుతుంది.

అన్ని ఇతరాచ్చులవలెనే *i, u, ü* లకు కూడా అనునాసిక రూపాలున్నాయి. అవి చాలా సకృత్తు కాబట్టి ఇక్కడ వాటిని పట్టించుకోనక్కరలేదు. ఏమైనా ఫ్రెంచ్‌లో *in, un* లుగా లిఖితాలైన ధ్వనులు వాస్తవానికి అనునాసిక *i, u* లు (చూ. తరవాతి పేరా) కావనేది ఇక్కడ గమనార్హం.

శ్వాస *i* వర్ణం - అంటే కాకలకీయ ధ్వని లేకుండా ఉచ్చరితమైన వర్ణం - ఉందా? ఇదే ప్రశ్న *u, ü* ల విషయంలోనూ, తక్కిన అన్ని అచ్చుల విషయంలోనూ ఉదయిస్తుంది. శ్వాస హల్లులతో సంవదించే వర్ణాలున్నాయి.

కాని వాటిని లంబిక నిశ్చలంగా ఉండగా ఉచ్చరితమయ్యే శ్వాసాచ్చులని (whispered vowels) భ్రమించగూడదు. వాటి ముందుచ్చరితమయ్యే మహా ప్రాణులైన *h* వర్ణాలవంటివి శ్వాసాచ్చులు. *hi* లో స్పందనంలేని *i* ధ్వని ముందు, తరవాత సాధారణమైన *i* వినిపిస్తాయి.

F *వివరం 5 : e, o, ö*

| i | u | ü |
|---|---|---|
| —4f | ⌣ 4i | ⌣ 4f |
| ~ | ~ | ~ |
| [ ] | [ ] | [ ] |

F తరగతి వర్ణాల ఉచ్చారణ *i, u, ü* ల ఉచ్చారణతో సరిగా సంవదిస్తుంది. అనునాసికాచ్చులు తరుచుగా తటస్థిస్తాయి (ఉదా. ఫ్రెంచ్ *Pin* 'దేవదారువృక్షము', *Pont* 'వంతెన', *brun* 'గోధుమవన్నె' లలో *ẽ*, *õ*, *ö̃* వంటివి). శ్వాసరూపాలు *he, ho, hö* ల లోని మహా ప్రాణులైన *h* వర్ణాలు.

*గమనిక :* చాలా భాషలు F తరగతిలోనే ఉన్న అనేక వివరాల తారతమ్యాలను పృథక్కరిస్తాయి. ఉదాహరణకు ఫ్రెంచ్‌లో కనీసం రెండు శ్రేణులు (series) ఉన్నాయి: ఒకటి సంవృతం (*dè* 'కుడుక', *dos* 'వెనుక' *deux* 'రెండు' లలోని ẹ, ọ, ọ̈ ల వంటివి), మరోకటి వివృతం (*mer* 'కడలి', *mort* 'చావు', *meurtre* 'హత్య' లలోని *ę*, *ǫ*, ǫ̈ ల వంటివి).

| e | o | ö | ẽ | õ | ö̃ | a | ã |
|---|---|---|---|---|---|---|---|
| —5f | ⌣ 5i | ⌣ 5f | —5f | ⌣ 5i | ⌣ 5f | – 6i | – 6i |
| ~ | ~ | ~ | ~ | ~ | ~ | ~ | ~ |
| [ ] | [ ] | [ ] | .... | .... | .... | [ ] | .... |

G *వివరం 6 : a*

***a*** కు గరిష్ఠమైన వివరముంది. ఈ అచ్చుకు *ã* అనే అనునాసిక రూపముంది. స్పష్టంగా చెప్పాలంటే అది కొంచెం సంకుచితం (contracted). అది ***ha*** లోని *h* వంటి శ్వాసరూపం (voiceless form) కూడా.

అధ్యాయం - 2

# వాక్ప్రవాహంలో వర్ణాలు

## 1. వాక్ప్రవాహంలోని ధ్వనులను అధ్యయనం చేయవలసిన అవసరం

ఉచ్చరిత ధ్వనుల (speech sounds) విస్తృత విశ్లేషణలు ప్రత్యేక నిబంధాలలో (treatises)- విశ్లేషించి ఆంగ్లేయ ధ్వని శాస్త్రజ్ఞుల (phoneticians) గ్రంథాలలో-కనిపిస్తాయి.

భాషాశాస్త్రంలో వర్ణ నిర్మాణశాస్త్రానికున్న అనుబంధ పాత్రను సువిస్తృత విశ్లేషణలు మాత్రమే సిద్ధం చేస్తాయా? అట్లాంటి వివరాల బాహుళ్యానికి వస్తుతః విలువలేదు. సంశ్లేషణ (synthesis) మాత్రమే ప్రయోజనాత్మకం. భాషా శాస్త్రజ్ఞుడు వర్ణ నిర్మాణ శాస్త్రజ్ఞులలో (phonologists) ఉత్కృష్టుడు కానవసరంలేదు. అతడు భాషాధ్యయనానికి అవసరమైన నిర్దిష్ట దత్తాంశాలు కొన్ని మాత్రం తనకు లభ్యపడాలంటాడు.

వర్ణ నిర్మాణ శాస్త్ర విధానం ఒక అంశం దగ్గర ప్రత్యేకంగా దోష యుక్తం. వర్ణ నిర్మాణ శాస్త్రజ్ఞులు భాష కేవలం ధ్వనులతోనే కాక, ఉచ్చరిత ధ్వని పరిమితులతో కూడా ఏర్పడిందన్న సంగతిని మరిచిపోతుంటారు. వారు ధ్వనుల అన్యోన్య సంబంధాల మీద అవసరమైనంత ఆసక్తిని ఇప్పటికీ చూపటం లేదు. ఈ సంబంధాలు వెంటనే తెలిసేవి కావు. అక్షరాలను (syllables) గుర్తించటం వాటిలోని ధ్వనులను గుర్తించటం కన్నా తేలిక. కొన్ని అతి ప్రాచీన లేఖన వ్యవస్థలు అక్షరీయ ప్రమాణాలను (syllabic unit) గుర్తించినాయని మనం గమనించి ఉన్నాం (చూ. ప్రవేశిక-అధ్యాయం 6 : లేఖన వ్యవస్థలు). వర్ణాత్మక వ్యవస్థ (alphabetic system) తరవాతనే రూపొందింది.

అంతేకాకుండా భాషాశాస్త్రంలో ఎప్పుడూ ఒక సామాన్య ప్రమాణం (simple units) బాధకం కానేకాదు. ఒక నిర్దిష్ట భాషలో ఒక నిర్దిష్టకాలంలో ప్రతి *a* ధ్వనీ *o* ధ్వనిగా మారితే ఆ మార్పువల్ల సిద్ధించేదేమీ లేదు. వర్ణ నిర్మాణాత్మకంగా దాన్ని వివరించటానికి ప్రయత్నించకుండానే భాషా శాస్త్రజ్ఞుడు ఆదృగ్విషయాన్ని (phenomenon) గ్రంథస్థం చేసి ఊరుకోవచ్చు. తమ అంతర్గతాశ్రయిత (inner dependence) మీద ఆధారపడిన రెండు మూలకాలు గాని అనేక మూలకాలుగాని ఒక సంబంధంలో ప్రతిష్ఠితాలయినప్పుడు మాత్రమే ధ్వని శాస్త్రం అమూల్యమవుతుంది. ఏమంటే ప్రతి మూలకమూ పొందే విచరణాలు (variations) ఇతర మూలకం లేదా మూలకాలలోని విచరణాలను బట్టి పరిమితమౌతాయి. అక్కడ రెండు మూలకాలున్నాయన్న ఒక్క వాస్తవికతే ఒక సంబంధానికీ, ఒక నియతికీ హేతువౌతుంది. ఇది ఒక సామాన్యోపపాదన (simple statement) కన్నా పూర్తిగా భిన్నమయింది. ఒక వర్ణ నిర్మాణ నియమాన్ని కనుక్కోవాలని ప్రయత్నించటంలో ఈ శాస్త్రం పృథక్కృత ధ్వనుల

(isolated sounds) పట్ల పక్షపాతం చూపటం ద్వారా తన్నుతానే వ్యతిరేకించు కొంటున్నది. కలవరపెట్టటానికి రెండు వర్ణాలు చాలు. ఉదాహరణకు ప్రాచీన ఉచ్చ జర్మన్‌లోని: *hagl, balg wagn, lang, donr, dorn* లు తరవాతి కాలంలో *haga balg, wagan, lang, donnar, dorn* లుగా మారినాయి. ప్రసక్త వర్ణాల క్రమాన్ని బట్టి, స్వభావాన్ని బట్టి ఫలితం మారుతుంది కొన్ని వేళలలో మూల హల్లుల మధ్య ఒక అచ్చు ఆదేశమవుతుంది. కొన్ని వేళలలో సంయోజనం (combination) అట్లాగే ఉండిపోతుంది. అయితే దీనికి సూత్రం రూపొందించటం ఎట్లా? ఈ భేదానికి మూలమేది? నిస్సందేహంగా ఆయా పదాలలోని హల్లుల *gl, lg, gn* మొ.) సంయోజనాలలోనే: స్పష్టంగా ప్రతి సంయోజనంలోనూ ఒక స్పర్శ ధ్వనికి (occlusive) పార్శ్వికానునాసికాలలో ఏదో ఒకటి పూర్వంగానో పరం గానో ఉంటుంది. కాని అది ఏమి నిరూపిస్తుంది? *g, n* అను సజాతీయ పరిమాణా లుగా (homogeneouns quantities) మనం గుర్తించినంతవరకు *g—n, n—g* ల కేవల సంపర్కక్రమం oider of contact) ఫలితాలను ఎందుకు మారుస్తుందో మనం అర్థం చేసుకోలేము.

జాతుల వర్ణ నిర్మాణ శాస్త్రంతోబాటు ద్విధాభూత సంయోజనలను (binary combinations), వర్ణానుక్రమాలను (sequences of phonemes) వాదం కోసం వినియోగించే ఒక సంపూర్ణంగా విభిన్నమైన శాస్త్రానికి అక్కడ అప్పుడు అవకాశం కలుగుతుంది. ఇది పూర్తిగా విషయాంతరం. పృథక్కృత శబ్దాల అధ్యయనంలో ఉచ్చారణావయవాల స్థానాన్ని గుర్తిస్తే చాలు. ఒక వర్ణాని కున్న ధ్వనితరంగాత్మక గుణం (acoustical quality) ఒక ప్రధానాంశం కాదు. ఏమంటే దాన్ని శ్రవణేంద్రియం నిర్ణయిస్తుంది. ఉచ్చారణలో మాత్రం వక్తకు అపరిమిత స్వేచ్ఛ ఉంది. సన్నిహితాలైన రెండు శబ్దాలను ఉచ్చరించవలసి వచ్చి నప్పుడయితే ఆ సమస్య అంత తేలిక కాదు వాంఛించిన ఫలితానికీ, ఉత్పన్న మైన ఫలితానికీ మధ్య వీలున్న తేడాను మనం తప్పక మనస్సులో ఉంచుకోవాలి. మన ముద్దేశించినట్లే ఉచ్చరించగల సామర్థ్యం మనకు అన్ని సమయాలలో ఉండదు. ఉచ్చారణాత్మక చలనాలను సహాలగ్నం చేసే అవకాశం వర్ణనిర్మా ణాత్మక జాతులను (phonological species) సహాలగ్నం చేసే స్వేచ్ఛను అదు పులో పెడుతుంది. సమూహనాల లోపల ఏమి జరుగుతుందో చెపప్పాలంటే ఉచ్చారణాత్మక చలనాలను (articulatory movements) బీజగణిత సమీకరణాలు గాను (algebraic equations) . పరిగణించే ధ్వని శాస్త్రం ఒకటి ఉండాలి. ఒక దాన్ని ఒకటి వ్యవస్థితంచేసే నిర్దిష్ట సంఖ్యాకాలైన యాంత్రిక మూలకాలనూ (mechanical elements), ధ్వనితరంగ మూలకాలనూ (acoustic elements) ద్విధాభూత సంయోజనం సూచిస్తుంది. ఒకదాని విచరణం మిగిలిన వాటి మీద అవశ్యకమూ గణనీయమూ అయిన దుష్ఫలితం కలిగి స్తుంది. ఒక ధ్వననాత్మక చర్య (phonational act) లో వర్ణాల స్థానిక భేదాలన్నిటి

కన్నా ఆధిక్యంలో ఉండి ఏకైక విశ్వజనీన లక్షణంగా ఉండేది. ఉచ్చారణాత్మక చలనాల యాంత్రిక క్రమతే (mechanical regularity), సామాన్య భాషా శాస్త్రంలో సంయోజనాత్మక వర్ణ నిర్మాణ శాస్త్ర ప్రాముఖ్యం స్పష్టమే. సాంప్రదాయక వర్ణ నిర్మాణ శాస్త్రం భాషలలోని ధ్వనులన్నిటినీ (విచరణీయాలూ యాదృచ్ఛికాలూ అయిన మూలకాలను) ఉచ్చరించటానికి సూత్రాలను సమకూర్చటంతో సాధారణంగా ఆగిపోతుంటే, సంయోజనాత్మక వర్ణ నిర్మాణ శాస్త్రం (combinatory phonology) శక్యతలను (possiblities) పరిమితీకరించి, పరస్పరాధారితాలైన వర్ణాల స్థిర సంబంధాలను (constant relations) నిర్వచిస్తుంది. (పూర్వోక్త) *hagl*, *balg* మొ. వాటి విషయం సుదీర్ఘంగా చర్చితమైన మూల ఇండో యూరపియన్ సరళాలను గురించిన ప్రశ్నను పైకి తెస్తుంది. ప్రస్తుతం ఈ పశ్నను పరిష్కరించటంలో సంయోజనాత్మక వర్ణ నిర్మాణ శాస్త్రం చాలా ఉపయోగకారి. ఏమంటే మొదటి నుంచి చివరవరకు దాని వ్యాపారమంతా వర్ణాలను అక్షరాత్మక సమూహనాలుగా చేయటమే. అదే పద్ధతిలో పరిష్కరించవలసిన సమస్య అదొక్కటే కాకపోయినా, ఒక విషయం మాత్రం నిశ్చయం. వర్ణ సంయోజనలను శాసించే సూత్రాలను పూర్తిగా పరిగణించనిదే సరళధ్వనులను గురించిన ప్రశ్నను సాధారణంగామనం చర్చించలేము.

## 2. అంతఃస్ఫోటనం : బహిఃస్ఫోటనం

నేను ఒక ప్రాథమిక పరిశీలన నుంచి ప్రారంభిస్తాను. *appa* లోని రెండు *p* ల ఉచ్చారణలోనూ ప్రత్యక్షణీయమైన భేదముంది. మొదటి *p* సంవృతి వల్ల పర్యవసిస్తుంది; రెండోది మోచనం (release) వల్ల. ఆ రెండు ప్రభావాల సాదృశ్యం -*pp*- అనే వర్ణానుక్రమాన్ని (చూ. పూర్వాధ్యాయం : ముఖ యంత్రం, దాని వ్యాపారం, అధస్సూచిక 3) లిప్యంతరీకరించటంలో ధ్వని శాస్త్రజ్ఞులు ఒకే *p* ని వాడటానికి దారి తీసింది. కాని మనం *appa* (*ap̆p̂a*) లోని రెండు *p* ల మధ్యగల భేదం సూచించటానికీ, ఒక దానికి పరంగా మరొకటి లేనప్పుడు వాటిని గుర్తించటానికి (సం *ap̆ta*, *atp̂a*) ప్రత్యేక చిహ్నాలను (><) వాడవచ్చు. ఈ విభేదం ఇతర స్పర్శాలన్నిటికీ, ఊష్మాలకు (*af̂fa*). అనునాసికాలకు (*amm̂a*) పార్శ్వికాలు (*al̂l̂a*), సర్వసాధారణంగా *a* (*aôôa*) తప్ప మిగిలిన అన్ని అచ్చులతో సహా అన్ని వర్ణాలకూ వర్తిస్తుంది.

సంవృతిని అంతఃస్ఫోటనమనీ (implosion) వివృతిని బహిఃస్ఫోటనమనీ (explosion) పేరొన్నాం. ఒక *p* అంతఃస్ఫోటనం (*p̆*) గానో బహిఃస్ఫోటనం (*p̂*) గానో ఉంటుంది. సంవృత, వివృత ధ్వనులను గురించి ఇదే అర్థంలో భావించవచ్చు.

అంతఃస్ఫోటన, బహిఃస్ఫోటనాలు కాక స్పర్శత్వాన్ని ఇచ్ఛానుసారం

దీర్ఘీకరించటానికి వీలున్న ఒక అంతరాన్ని (interval) మనం నిస్సందేహంగా వేరుచేయవచ్చు; ఒక వర్ణానికి విస్తృతతర వివరముంటే (సం. *alla* లోని *l*) ఉచ్చారణావయవాలు నిశ్చలంగా ఉండగా ధ్వన్యుద్గారం (emission of sound) మాత్రం కొనసాగుతుంది. సామాన్యంగా వాక్ప్రవాహాలన్నిట్లో మాధ్యమికాయతులు (intermediate stretches) ఉంటాయి. వాటిని నేను ఆయామాలు (holds or sistants) అంటాను. అయితే అవి అంతఃస్ఫోటితోచ్చారణవలె ఉంటాయి. ఏమంటే వాటి ప్రభావం సమం. ముందు పుటలలో నేను కేవలం అంతఃస్ఫోటన, బహిఃస్ఫోటనలను గురించి మాత్రమే చర్చిస్తాను.

ఒక వివరణాత్మక వర్ణ నిర్మాణ (శాస్త్ర) సమీక్షలో నేను రేఖామాత్రంగా పాటించిన పద్ధతి అంగీకార యోగ్యంకాదు. కానీ అక్షర విభజనలోని సారాంశాలను వీలైనంత సామాన్య ప్రణాళికగా కుదించటానికి రూపొందించిన రేఖాకృతిలో అది సమర్థనీయమే. దానివల్ల వాక్ప్రవాహాన్ని అక్షరాలుగా విభజించటంవల్ల తటస్థించే ఇబ్బందులన్నిటినీ పరిష్కరించబోతున్నట్లు చెప్పుకోను. కాని కేవలం ఈ సమస్యను అధ్యయనం చేయటానికి ఒక సహేతుకాధారాన్ని రూపొందించగలను.

ఇంకో విమర్శ ధ్వన్యుద్గారానికి (emission of sounds) అవసరమైన వివృత, సంవృత చలనాలనూ ఆధ్వనులు పుట్టటానికి కావలసిన విభిన్న వివరాలనూ కలగాపులగం చేయరాదు. ఏ నిర్దిష్ట వర్ణమైనా అంతఃస్ఫోటితంగాను, బహిఃస్ఫోటితంగానూ ఉండగలదు. కాని వివరం అంతఃస్ఫోటన, బహిఃస్ఫోటనలను ప్రభావితం చెయ్యదు. అంటే వివరం పెరిగే కొద్దీ ఆ రెండు చలనాల మధ్య గల భేదం తగ్గుతుందని అర్థం కాదు. *i, u, ü* లలో ఈ భేదం ఇంకా స్పష్టంగా దృశ్యమానమే. *ai ia* లో మనమొక సంవృతమైన *i* ని, ఒక వివృతమైన *i* గుర్తించగలం. అదే విధంగా *auua, aüüa* లలో అంతఃస్ఫోటిత ధ్వని, దానికి పరంగా ఉన్న బహిఃస్ఫోటిత ధ్వని ఒకదానితో మరొకటి ఎంతగా భేదిస్తాయంటే వ్రాత

---

6. ఆయామాలను (holds) గురించిన ససూర్ సమీక్ష అతని సిద్ధాంతంలోని అత్యంత వివాదాస్పదాంశాలలో ఒకటి. కొన్ని ఆక్షేపణలను నిరోధించటానికి, ఏ ఆయామమైనా (ఉదా. f కారోచ్చారణలోని దానివంటిది) రెండు బలాల (forces) ఫలితమని ఎవరైనా గుర్తించాలి : (1) విరుద్ధావయవాల (opposing organs) మీది వాయుపీడనం (air pressure); (2) పీడనాన్ని తుల్యీకరించటానికి తాము బిగిసేకొద్దీ ఆ అవయవాలు కల్పించే నిరోధం (resistance). ఈ విధంగా అవిచ్ఛిన్నాంతఃస్ఫోటనమాత్రమే ఆయామం. అందుకనే ఏ సందర్భంలోనైనా ఒకే జాతికిచెందిన ఒక అంతఃస్ఫోటిత ధ్వనీ ఒక అనుక్రమంలో (sequence) ఉచ్చరితమైనపుడు ఆద్యంతమూ దాని ప్రభావం ఒకటిగానే ఉంటుంది. దాన్ననుసరించి యాంత్రికమూ, ధ్వనితరంగాత్మకమూ అయిన ఏకవస్తువు రెండు రకాల ఉచ్చారణలను ఏకీభవింపచేయటం తర్కవిరుద్ధంకాదు. దీనికి విరుద్ధంగా స్ఫోటనం ఈ రెంటికన్నా భిన్నమయింది : నిర్వచనరీత్యా అది ఒక మోచనం (release). ఆరవ ప్రకరణంకూడా చూడండి. [అను.]

కొన్ని వేళల్లో వాటి క్రమ నిర్మాణాన్ని (relguar Pattern) వేర్పరుస్తుంది. ఇంగ్లీష్ *w* జర్మన్ *j* తరుచుగా ఫ్రెంచ్ *y* (*yeux* 'కళ్లు' మొ.) *ǔ*, *ǐ* లకు మారుగా వాడుకలో ఉన్న *u*, *i* లతో ప్రతియోగంలో ఉన్న వివృత ధ్వనులకు (opening Sounds) బదులుగా నిలుస్తాయి. కాని వివరం విస్తృతతరమైనప్పుడు (ఉదా. *e, o*) ఒక భేదాన్ని సిద్ధాంతరీత్యా ఊహించటానికి వీలున్నా (సం. *aè é a, aò ó a*) ఆచరణలో అంతఃస్ఫోటన, బహిఃస్ఫోటనల మధ్యగల తేడాను గుర్తించటం శక్యంకాదు. చివరకు మనమింతకు ముందు చూసినట్లు గరిష్ఠ వివరం తేడానంతటినీ తొలగిస్తుంది. *a* ధ్వనికి అంతఃస్ఫోటనమూ లేదు; బహిః స్ఫోటనమూ లేదు.

కాబట్టి వర్ణాల పట్టికను, *a* వర్ణ విషయంలో తప్ప, ద్విగుణీకరించాలి. న్యూనీకరించటానికి వీలులేని ప్రమాణాల పట్టిక కింది విధంగా సిద్ధిస్తుంది:

*p̀ ṕ*, మొ.
*f f́*, మొ.
*m̀ ḿ* మొ.
*r̀ ŕ*, మొ.
*ì ý*, మొ.
*è é*, మొ.
*a*.

లిపిక్రమం (spelling) అనుమతించిన భేదాలను (*ú*, *í*) వదిలివేయటానికి భిన్నంగా వాటిని (*w*. *y*) నేను జాగ్రతగా పరిరక్షిస్తాను; నా దృక్పథంలోని సామంజస్యం ముందు ముందు తెలుస్తుంది (చూ. ఏడో ప్రకరణం).

ప్రప్రథమంగా మనం అమూర్తత్వం (abstraction) నుంచి విడివడినాం. ఇప్పుడు మొదటిసారిగా మనం వాక్ప్రవాహంలో ఒక విస్పందనంతో (beat) సంవదించి. ఒక స్థానాన్నాక్రమించే న్యూనీకరణా సాధ్యమూ, మూర్తమూ (concrete) అయిన ప్రమాణాలను కనుక్కొన్నాం. *P* అనేది *p̀ ṕ* ల (వాస్తవంగా అస్తిత్వం గల ప్రమాణాలు ఇవి మాత్రమే) సాధారణ విలక్షణతలను సంధానిస్తున్న ఒక అమూర్త ప్రమాణం (abstract unit) కన్నా భిన్నమేమీ కాదు. అదే విధంగా ఓష్ఠత్వం ("labiality") అనే ఉచ్చతరామూర్తత్వం PBM లను సంధానిస్తుంది. P ని మనం జంతుశాస్త్రంలోని ఒక జాతిగా భావించవచ్చు. ఆ జాతులలో పుం, స్త్రీ ప్రతినిధులున్నాయి కాని ఆదర్శనంతమైన ప్రతిరూపం (specimen) లేదు. ఇంతకు ముందు మనం అమూర్తాలను వేర్పరచి వర్గీకరిస్తూ వచ్చినాం. కాని మనం మూర్తాన్ని చేరటానికి అమూర్తాన్ని దాటి వెళ్ళవలసి ఉంది.

ప్రమాణ నిర్వచనాన్ని చాలా జాగ్రతగా పరిశీలించకుండా అమూర్తాలను వాస్తవ ప్రమాణాలుగా పరిగణించటంలో వర్ణ నిర్మాణ (శాస్త్రం)

చాలా పెద్ద తప్పు చేసింది. అమూర్త మూలకాలను వేర్పరచడంలో గ్రీక్ వర్ణ సమామ్నాయం విజయవంతమైంది. గణనీయతమమైన విశ్లేషణ లేకుండా ఆ విజయం సాధ్యమయ్యేది కాదు (చూ. అనుబంధం - అధ్యాయం 1 : వర్ణ నిర్వచనం). ఇప్పటికీ గ్రీకుల విశ్లేషణ సంపూర్ణంగా గ్రహీతం కాలేదు కాబట్టి అసమగ్రమే.

అమూర్తమైన $p$ అంటే కచ్చితంగా ఏమిటి? వాక్ప్రవాహంలోని ఒక భాగంగా కాలమానంలో పరిగణిస్తే అది ప్రత్యేకించి $\overset{<}{p}, \overset{>}{p}$ లలో ఏదీ కాదు. $\overset{>}{p}\overset{<}{p}$ కానేకాదు. ఎందుకంటే ఈ సంయోజనం స్పష్టంగా పరిక్షయణీయం (decomposable). ఇక వాక్ప్రవాహానికి బాహ్యమని దాన్ని గురించి మనం ఆలోచిస్తే అది స్వతంత్రాస్తిత్వంలేని, మనకెందుకూ పనికిరాని విషయం. $l+g$ ల సంయోజనానికి ప్రస్తుతః అర్థమేమిటి? రెండు అమూర్తాలు కాలమానంలో ఒక క్షణంగా రూపొందలేవు. కాని $\overset{>}{l}\overset{>}{k}, \overset{<}{l}\overset{<}{k}, \overset{>}{l}\overset{<}{k}, \overset{<}{l}k$ లను గురించి మాట్లాడటమూ, ఆవిధంగా సంభాషణలోని యథార్థ మూలకాలను ఒక్కటిగా చేర్చటమూ పూర్తిగా విభిన్న విషయాలు. అప్పుడు సాంప్రదాయిక వర్ణ నిర్మాణ శాస్త్రాన్ని సంకటపరచటానికి రెండు మూలకాలు ఎట్లా సరిపోతాయో మనం చూస్తాం. అమూర్త వర్ణ నిర్మాణాత్మక ప్రమాణాలతో పనిచేయటంలోని అశక్యత యథాతథంగా ప్రదర్శితమౌతుంది.

(వాక్) ప్రవాహంలో ప్రసక్తమైన ఏ సామాన్య వర్ణంలోనైనా (ఉదా. *Pa* లేదా *apa* లోని *P*) అంతఃస్ఫోటన, బహిఃస్ఫోటనాలు ($a\overset{<}{p}a$) వెంట వెంటనే తటస్థిస్తాయని ఒక సిద్ధాంతం తెలుపుతుంది. నిస్సందేహంగా ఏ వివృతి అయినా తప్పకుండా మోచన పూర్వకమయ్యే ఉంటుంది. మరొక ఉదాహరణ కావలెనంటే $\overset{>}{r}\overset{<}{p}$ ను ఉచ్చరించటంలో నేను మొదట $r$ కోసం సంవృత్తిని ఏర్పరిచి తరవాత పెదవులు $P$ కోసం సంవృతమవుతుండగా వివృతమైన $r$ ను ఉచ్చరించాలి. కాని నేను ఆ అభ్యంతరానికి ప్రత్యుత్తరం చెప్పటానికి నా దృక్పథాన్ని అభివ్యక్తం మాత్రమే చేయవలసి ఉంటుంది. ధ్వనాత్మక చర్యను విశ్లేషించటంలో సుస్పష్టంగా శ్రోత్ర గ్రాహ్యమైన భేదక మూలకాలను (differential elements) మాత్రమే, వాక్ప్రవాహంలోని ధ్వని తరంగ ప్రమాణాల (acoustical units) పరిమితిని ఆమోదిస్తూ నేను పరిగణించాలి. ధ్వని తరంగ చాలక ప్రమాణాలను (acoustic-motor units) మాత్రమే పరిగణించాలి. కాబట్టి అంతఃస్ఫోటితమైన $p$ తో బాటు బహిఃస్ఫోటితమైన ఉచ్చారణ నా దృష్టిలో లేనట్టే. ఏమంటే అది శ్రుతి గ్రాహ్య ధ్వనిని ఉత్పాదించదు. లేదా కనీసం వర్ణ ప్రవాహంలో అది ప్రధానమూ కాదు. ముందు ప్రసక్తమయ్యే వికాసాలను అవగాహన చేసుకోవాలంటే ఈ ప్రాథమికాంశాన్ని పూర్తిగా మనస్సు కెక్కించుకోవాలి.

*3. వాక్ప్రవాహంలో బహిరంతః స్ఫోటనల విభిన్న సంయోజనలు*

సిద్ధాంతరీత్యా శక్యాలైన అంతర్బహిఃస్ఫోటనలకు సంబంధించిన ఈ

నాలుగు సంయోజనలలోని ప్రతి అనుక్రమం నుంచీ ఏమి సిద్ధిస్తుందో ప్రస్తుతం ఆలోచించండి : (1) <>, (2) ><, (3) <<, (4) >>.

(1) *బహిఃస్ఫోటన-అంతస్స్ఫోటనల సంయోజనం* (<>): వాక్ప్రవాహాన్ని విచ్ఛిన్నం చేయకుండా మనమెప్పుడూ బహిఃస్ఫోటిత, అంతఃస్ఫోటిత వర్ణాలను కలపవచ్చు: *k̂r̂*, *p̂î*, *ŷm̂*, మొ. (ఉదా. సం. *k̂r̂ta-*, ఆం. *p̂îty* మూల ఇండో యూరపియన్ **ŷm̂to-*, మొ.) బహుశః *k̂î*, మొ. కొన్ని సంయోజనలకు యథార్థమైన ధ్వని తరంగాత్మక ప్రభావంలేదు. ఏ నిర్దిష్టస్థానం దగ్గరనయినా సంవృతీకరించటానికి వీలుగా ఉచ్చారణావయవాలు సక్రమస్థానంలో ఉండటానికి వివృతమవుతున్న *k* ని ఉచ్చరించటం తోడ్పడుతుందనేది వాస్తవం. ఈ రెండు ధ్వననాత్మక చలనాలూ ఒకదాన్ని మరొకటి ఆటంకపరచేవి కావు.

(2) *అంతఃస్ఫోటన-బహిఃస్ఫోటనల సంయోజనం* (><) : అదే నియమాలతో అదే రకం మినహాయింపులతో అంతఃస్ఫోటిత, వర్ణాలను సంఘటించటం ఎప్పుడూ సాధ్యమే : *î m̂*, *k̂ t* మొ. (ఉదా. గ్రీక్ *haî ma*, ఆం. active, మొ.)

అనుక్రమికమైన ఉచ్చారణ క్షణాలు (articulatory moments) ఒకటో సంయోజనానికి విపర్యస్తక్రమంలోవలె ఒకదానొకటి సహజంగా అనుసరించవనుకొండి. పదాది స్థానంలోని అంతఃస్ఫోటన, బహిఃస్ఫోటనల మధ్య గల భేదమిది : ఉచ్చారణావయవాలను తటస్థీకరించబోయే (neutralize) బహిఃస్ఫోటనం, అనుగమ్యమాన క్షణాలలో ప్రవర్తించదు. కాని అంతఃస్ఫోటనం ఏ యాదృచ్ఛిక బహిఃస్ఫోటనానికైనా వినియోగ స్థానం కాలేని ఒక నిశ్చిత స్థితిని ఏర్పరుస్తుంది. ఆకారణంవల్ల రెండో వర్ణాన్ని సరైన స్థానంలో ఉచ్చరించటానికి అవసరమైన అవయవాలను ఏదో విధంగా సుగమం చేసే చలనంలో (facilitating movement) ఉంచటానికి ప్రతివ్యక్తీ ఎప్పుడూ ప్రయత్నిస్తూ ఉండాలి. ఉదాహరణకు *ŝp̂* లోని *S* ను ఉచ్చరించేటప్పుడు *P* వర్ణాన్ని ఆరంభించటానికి వీలుగా అధరోష్ఠాలు సంవృతంకావాలి. అయితే సుగమం చేసే చలనానికి గణనీయమైన ప్రభావం లేదని అనుభవం చెబుతుంది. ప్రవాహానుపూర్వికి (succession of the chain) ఏ విధంగానూ ఆటంకం కాని నిభృత ధ్వనిని (furtive sound) మాత్రమే అది ఉత్పాదిస్తుంది.

(3) *అంతఃస్ఫోటిత సహలగ్నం* (*implosive link* ><) : క్రమానుగత బహిఃస్ఫోటనలు రెంటిని ఉత్పన్నం చెయ్యవచ్చు. కాని వాటిలో రెండోది న్యూనవివరమో, సమాన వివరమో గల వర్ణానికి చెందితే వ్యతిరేక సందర్భంలో గాని 1, 2 సంయోజనల అనుక్రమాలలో గాని పర్యవసించే ధ్వనితరంగాత్మకేకతా ముద్ర (impression of acoustical untiy) లోపిస్తుంది : *p̂k̂* ని *p̂k̂* a గా ఉచ్చరించవచ్చు. కాని ఈ ధ్వనులు ఒక ప్రవాహంగా రూపొందవు. కారణం P, K జాతులకు ఒకే విధమైన వివరం ఉండటమే *cha-p̂k̂*a[7] లోని మొదట

7. ఒకేవిధమైన వివరంగల బహిఃస్ఫోటిత వర్ణాల సంయోజనా లుండటం కొన్ని

*a* తరవాత ఆపటంవల్ల ఈ అస్వాభావికోచ్చారణ సిద్ధిస్తుంది. దీనికి విరుద్ధంగా *pr* అవిచ్ఛిన్నంగా భాసిస్తుంది (సం. *price*; *ry* కూడా క్లేశం కలిగించదు (సం. ఫ్రెంచ్ *rien* 'నాస్తి') ఎందుకు ? ఎందుకంటే మొదటి బహిఃస్ఫోటనం జరిగీ జరగటం తోనే మొదటి దాని ధ్వనితరంగాత్మక ప్రభావంతో జోక్యం పెట్టుకోకుండానే ఉచ్చారణావయవాలు రెండో బహిఃస్ఫోటనం చేసేటందుకు సరైన స్థితికివచ్చి సిద్ధంగాఉండి ఉంటాయి. ఈ విధంగా ఉచ్చారణావయవాలు *price* లోని *p* ఉచ్చ రితమవుతుండగానే *r* ను ఉచ్చరించటంకోసం సిద్ధంగా సుస్థితిలో ఉన్నాయి. అయితే విపర్యస్త శ్రేణిని (reverse series) ఉచ్చరించటం (*rp*) యాంత్రికంగా అసాధ్యమేమీకాదు (వివృతమైన *r* ను ఉచ్చరిస్తూనే *p* ని ఉచ్చరించటానికి సిద్ధ మవుతాము కాబట్టి). కాని *p* ఉచ్చారణకు కావలసిన అల్పతర వివరంతో పోల్చి చూస్తే *r* చలనం అవ్యక్తంగా ఉంటుంది. *rp* శ్రూతి గోచరంకావటానికి రెండు ప్రత్యేక చలనాలవసరం. ఉద్గారానికి అవరోధం కలుగుతుంది.

ప్రతి ఆనుక్రమిక వివరమూ (successive aperture) ముందరికన్నా (ఉదా. *krwa*) విస్తృతతరమైనప్పుడు ఒక అవిచ్ఛిన్నమైన (continuous) బహిః స్ఫోటిత సహాలగ్నం రెంటికన్నా ఎక్కువ మూలకాలను గ్రహించవచ్చు.[8] నేను వివరంగా చర్చించలేని ఒక కొన్ని ప్రత్యేక సందర్భాలను అటుంచి సహజమైన శక్య బహిఃస్ఫోటనల సంఖ్యా పరిమితి ఆచరణలో గుర్తించదగ్గ వివర సంవృతి వివృతుల సంఖ్యా భేదంతో సమానం.

(4) *అంతఃస్ఫోటిత సహాలగ్నం* (>>). ఇందుకు విపర్యస్తమైన సూత్రం అంతఃస్ఫోటిత సహాలగ్నానికి అన్వయిస్తుంది. ఒక నిర్దిష్ట వర్ణం అను గమ్యమాన వర్ణంకన్నా ఎక్కువ వివృతమైనప్పుడల్లా విచ్ఛిన్నతా ప్రభావం

---

భాషలలో (ఉదా. గ్రీక్ లోని పదాది *kt*; సం. *kteíno*) చాలా సాధారణం. ఈ సంయోజనలు ఉచ్చరించటానికి చాలా సులువైన వాటిలో ధ్వని తరంగాత్మకమైన ఐక్యం లోపిస్తుంది. (చూ. తరువాతి అధస్సూచిక.)

8. కావలెనని అతిసూక్ష్మీకరణం ద్వారా, ఇక్కడ ససూర్ పరిగణించింది వర్ణ వివరస్థాయి మాత్రమే. దాని ఉచ్చారణ స్థానమూ, నిర్దిష్ట స్వభావమూ కాదు (శ్వాసమూ, నాదమూ, స్పందనమూ, పార్శ్వికమూ, మొ.) కేవలం వివరసూత్రం మీద ఆధారపడి చేసిన నిర్ణ యాలు అన్నీ నిరపవాదంగా వాస్తవిక సందర్భాలకు అన్వయించవు. ఉదాహరణకు *trya* వంటి అనుక్రమంలో వాక్ప్రవాహాన్ని విచ్ఛిన్నం చెయ్యకుండా మొదటి మూడు మూల కాలనూ క్లేశంతో మాత్రమే ఉచ్చరించవచ్చు: *trya* (*y* ధ్వని *r* ను తాలవ్యీకరించి దానితో మేళవించకపోతే). కాని *try* లోని మూడుమూలకాలూ నిర్దుష్ట బహిఃస్ఫోటన సంపర్కాన్ని చేస్తాయి (సం. *meurtrier* మొ. వాటికి సంబంధించిన సంపాదకుని సూచన కూడా ఇదే అధ్యాయం). *trwa* దీనికి భిన్నంగా క్లేశాన్ని కలిగించదు. అనునాసికాన్ని అంతఃస్ఫోటితంగా (*pmla*) ఉచ్చరించకపోవటం క్లేశావహమైన *pmla* వంటి సహాలగ్నాలను కూడా పేర్కొనాలి. అపగామి (*aberrant*) సందర్భాలు ప్రత్యేకించి బహిఃస్ఫోటనంలో కని పిస్తాయి. అవి అవరోధాలను ఎంతమాత్రమూ సహించని తక్షణ చర్య. (సంపా.)

పట్టు విడవదు (ఉదా. ìr̀, r̀t̀). ఈ నియమాన్ని పాటించకపోయినా-అనుగమ్యమాన వర్ణం వివృత తరమో సమవివరవంతమో అయినా-ఉచ్చారణ అప్పటికీ సాధ్యమైనప్పటికీ అవిచ్ఛిన్నతా ముద్ర లోపిస్తుంది. *àšìta* లోని *šr̀* ప్రాథమికంగా *Cha - Pka* లోని *p̀k̀* వంటిదే (చూ. పూర్వోక్తం) అన్నివిధాల బహిఃస్ఫోటిత సహాలగ్నంలో విశ్లేషితమైన దానిలో ఈ దృగ్విషయం (phenomenon) సంవదిస్తుంది. *rt̀* లోని *t*, దాని సంకుచితతర వివరస్థితి వల్ల *r* ను బహిఃస్ఫోటనం నుంచి మినహాయిస్తుంది. విభిన్నోచ్చారణ స్థానాలు గల వర్ణాలతో ఏర్పడిన *r̀ṁ* వంటి సహాలగ్నంలో *ḿ* బహిఃస్ఫోటనం నుంచి *r* ను మినహాయించదు. కాని దాని బహిఃస్ఫోటనాన్ని పూర్తిగా లోగొనటంవల్ల అదే ఫలితానికి దారి తీస్తుంది. లేకపోతే, వ్యత్యస్తక్రమంలో *mr* లాగా నిభృతమూ (furtive) యాంత్రికంగా అపరిహార్యమూ అయిన బహిఃస్ఫోటనం వాక్ప్రవాహాన్ని విచ్ఛిన్నం చేస్తుంది.

ప్రతి మూలకంలోనూ దాన్ని అనుగమించే దానిలోకన్నా విస్తృతతర వివరముంటే (సం. *ắrśť*) అంతఃస్ఫోటిత సహాలగ్నం బహిఃస్ఫోటిత సహాలగ్నంలాగా స్పష్టంగా రెండుకన్నా ఎక్కువ మూలకాలను గ్రహించగలదు.

సహాలగ్నాల విచ్ఛిత్తి నట్లా పక్కనుంచి శరీర ధర్మ సంబంధిగా పేర్కొనదగిన సహజ విచ్ఛిన్న ప్రవాహం వైపు ప్రస్తుతం దృష్టి మరలుద్దాం: ఫ్రెంచ్ *Particulièrement* : *p ắ ŕ ť í ḱ ú l y e r mã̃*[9]. ఆ ప్రవాహం ముఖ యంత్రావయవాల మోచనాల, వివృతుల అనుక్రమంతో సంవదించే క్రమ విభక్త సహాలగ్నాల (graduated links) అనుక్రమంతో లక్షితమయింది.

ఇట్లా నిర్వచించిన సహజ (వాక్) ప్రవాహం అత్యంత ప్రాముఖ్యం గల అనుగమ్యమాన పరిశీలనలను సంభవం చేస్తుంది.

### 4. అక్షరావధి : స్వరశిఖరి

ధ్వని ప్రవాహంలో ఒక అంతఃస్ఫోటనం నుంచి ఒక బహిఃస్ఫోటనానికి పరిణమించటం అక్షరావధిని (ఉదా. *Particulièrment* లోని *ù ḱ*) గుర్తించే ఒక విలక్షణ ప్రభావాన్ని ఉత్పన్నం చేస్తుంది. ఒక యాంత్రిక నియమమూ (mechanical) నిర్దిష్ట ధ్వనితరంగాత్మక ప్రభావాల క్రమబద్ధ సహఘటన (regular coincidence) అనేవి వర్ణనిర్మాణ శాస్త్రంలో అంతఃస్ఫోటన-బహిఃస్ఫోటన సంయోజనకు అస్తిత్వాన్ని సంపాదించిపెడతాయి. దాన్ని సంఘటితం చేసిన జాతితో నిమిత్తం లేకుండా దాని లక్షణం యథాతథంగా ఉంటుంది. దానిలో ఎన్ని శక్య సంయోజన (Possible combinaticns) లున్నాయో అన్ని జాతులున్న ఒక రకం (type) రూపొందింది.

అంతఃస్ఫోటనం నుంచి బహిఃస్ఫోటనానికి పయనించే వేగం మీద ఆధారపడి అక్షరావధి కొన్ని సందర్భాలలో ఏక వర్ణ శ్రేణిలోనే విభిన్న స్థానా

9. ఆంగ్లంలోని *Particularly* [P̂ar t̂ik îu lâr lî] అనే అక్షర విభజనలోని తేడాను గమనించండి (అను.)

లలో తటస్థిస్తుంది. ఉదాహరణకు *ardra* లో *ăr̆ d̆r̆ ă* అనే విభజన కాని, *ăr̆d̆r̆ă* అనే విభజన కాని ప్రవాహాన్ని విచ్ఛిన్నం చెయ్యదు. ఏమంటే అంతఃస్ఫోటిత సహలగ్నం *ăr̆ d* బహిఃస్ఫోటిత సహలగ్నం *d̆r̆* ఈ రెండూ క్రమ విభక్తాలు (graduated) కావటమే. *Particulièrment* (*ŭl̆ y̆ĕ*, లేదా *u l̆ y̆ĕ*) లోని *u l̆ y̆ĕ* కి కూడా అదే నియమం అన్వయిస్తుంది.

ఆ తరవాత ఒక ధ్వని విరామం (silence) నుంచి పదాది నున్న అంతఃస్ఫోటనానికి (>, ఉదా. *artist* లోని *art*) పయనించటంలోనో, బహిఃస్ఫోటనం నుంచి అంతఃస్ఫోటనానికి (<>, ఉదా. *Particulièrment* లోని *Part-*) పయనించటంలోనో స్వరసంబంధి ప్రభావం కారణంగా తన పరిసర ధ్వనులకన్నా వేరుగా పృథక్కృతమవుతుంది. *a* ధ్వనికిగల విస్తృతతర వివరంమీద స్వరసంబంధి ప్రభావం ఏ విధంగానూ ఆధారపడిలేదు; ఎందుకంటే *pr̆t* లో *r* అదే ప్రభావం చూపుతుంది కాబట్టి వాటి వర్ణ నిర్మాణాత్మక జాతితో అంటే వాటి వివరస్థాయితో-నిమిత్తం లేకుండా అది పదాది అంతఃస్ఫోటనలోనే గర్భితమై ఉంది. అంతఃస్ఫోటనం విరామం తరవాత వస్తుందా, బహిఃస్ఫోటనం తరవాతనా అన్నది అప్రధానం. స్వరసంబంధి అనిపించే ధ్వనే *స్వరశిఖరి*.

స్వర శిఖరులకే నాదధ్వనులని (sonants) కూడా పేరు. ఆ అక్షరంలోని మిగిలిన ధ్వనులన్నీ నాదేతరాలు (con-sonatns [consonantes]) అచ్చులు, హల్లులు [consonnes] విభిన్న జాతులను నిర్దేశిస్తాయి (చూ. పూర్వాధ్యాయం, చివరి ప్రకరణం). నాదాలూ, నాదేతరాలూ మరో దృష్టితో చూస్తే అక్షరాలలోని ప్రమేయాలను ఉపలక్షిస్తాయి. ఈ పరిభాషా ద్వంద్వవ్యవస్థ (dual system of terminology) ఉన్న సందిగ్ధతలను పోగొడుతుంది. ఈ విధంగా I జాతి ఫ్రెంచ్ *fidèle* 'విశ్వాస పాత్రమైన' *pied* 'పాదం' లలో ఒకటే. అదో అచ్చు[10] కానీ అది *fidèle* లో నాదధ్వని, *pied* లో నాదేతరం (హల్లు). నాదేతర ధ్వనులు అంతఃస్ఫోటితాలో (ఉదా. *boy* అని వ్రాసే ఆంగ్ల *boi* లోని *ĭ*) బహిఃస్ఫోటితాలో (ఉదా. *pied* అని వ్రాసే ఫ్రెంచ్ *p y̆ ĕ* లోని *y*) కాగా, నాద ధ్వనులన్నీ ఎప్పుడూ అంతఃస్ఫోటితాలని విశ్లేషణ ద్వారా తెలుస్తుంది. ఈ రెండు తరగతుల మధ్య ఏర్పరచిన పార్థక్యాన్ని విశ్లేషణం ధ్రువీకరిస్తుంది. నియతంగా *e*, *o*, *a* లు నాదధ్వనులు. కాని ఇది కేవలం సహఘటన (cioncidence). ఏ ఇతర శబ్దాల కన్నా కూడా విస్తృతతర వివరం కలవి కావటంచేత అవి ఎప్పుడూ ఒక అంతఃస్ఫోటిత వాక్-ప్రవాహారంభంలోనే ఉంటాయి. విపర్యంగా అత్యల్ప వివారాలైన స్పర్శాలు (occlusives) ఎప్పుడూ నాదేతరాలే ఆచరణలో 2, 3, 4 వివరాల (అనునాసిక, పార్శ్వక, అంతస్థ) ధ్వనులు అవ్యవహిత ధ్వనుల మీద, వాటి ఉచ్చారణ స్వభావాల మీద ఆధారపడి నాదాలుగా గాని నాదేతరాలుగా గాని భాసిస్తాయి.

---

10. పో. చు. ఆంగ్ల fee [fij], few [fju], (అను.)

5. అక్షర విభజన సిద్ధాంత విమర్శ

ప్రతి వాక్ప్రవాహంలోని అక్షర విభజననూ చెవి గ్రహిస్తుంది. అది ప్రత్యక్షరంలోని నాదాక్షరాన్ని కూడా గ్రహిస్తుంది. ఎవరైనా ఈ రెండు వాస్తవాలనూ అంగీకరించి కూడా అవి రెండూ ఎందుకు సరైనవా అని ఆశ్చర్య పడతారు. అందుకు విభిన్న వివరణలున్నాయి.

(1) కొన్ని వర్ణాలు ఇతర వర్ణాలకన్నా శ్రావ్యతరమైనవని గుర్తించి కొందరు పండితులు అక్షరాలను వర్ణాల శ్రావ్యత మీద ఆధారితం చేయబూనుకొన్నారు. కాని *i*, *u* వంటి సఘోష వర్ణాలు విధిగా అక్షరాలుగా రూపొందకుండా ఎట్లా ఉంటాయి? అంతేకాకుండా *s* వంటి ఊష్మాలు అక్షరాత్మకాలు కాబట్టి (ఉదా. *pst*) శ్రావ్యత అనే దాని పరిమితి ఎంత ? సంపృక్త ధ్వనుల (sounds in contact) సాపేక్ష శ్రావ్యత మాత్రమే చర్చనీయమైతే అత్యల్ప శ్రావ్యతగల మూలకం కూడా అక్షరాత్మకంగా ఉన్న *wl* వంటి సంయోజనలను (ఉదా. మూల-ఇండో-యూరపియన్ **wlkos* 'తోడేలు') ఎవరైనా ఎట్లా వివరిస్తారు?

(2) అచ్చుగా వర్గీకృతమైన ఒకానొక ధ్వని తప్పకుండా అజ్-ముద్రను (ఉదా. మనం ఇదే అధ్యాయంలోని ద్వితీయ ప్రకరణంలో *y*, *w* లు *i*, *u* లు తప్ప వేరేమీ కావని గమనించినాం) వేయనవసరంలేదని చూపిన వారిలో ప్రథముడు ఇ. సీవర్స్ (E. Sievers). కాని ఒక శబ్దానికి ద్వంద్వ ప్రవృత్తి (dual function) గాని ధ్వని తరంగాత్మక ద్వంద్వ ప్రభావం (dual acoustical effec) గాని ('ప్రవృత్తి' ('function') దీన్నే తెలుపుతుంది కాబట్టి) ఎందుకుండాలని అడిగే వానికి సమాధానమిది: నిర్దిష్ట ధ్వని ప్రవృత్తి ఆ ధ్వని "అక్షరీయ స్వరాన్ని" (syllabic accent) గ్రహిస్తుందా లేదా అన్న అంశం మీద ఆధారపడుతుంది.

ఇది ఒక విషవలయం. నాదధ్వనులను సృష్టించే అక్షరీయ స్వరాన్ని అన్ని సందర్భాలలోను నేను ఎన్నుకొన్న చోటనే ఉంచటానికి నాకు స్వేచ్ఛ ఉంటే, ఆ స్వరాన్ని కూడా నాదవంతమనే పేర్కొనవచ్చు. కాని అక్షరాత్మక అనేది దేనికైనా వాచకమైతే, దాని అర్థం అక్షర సూత్రాల నుంచే నిష్పన్నం కావాలి. అటువంటి సూత్రాలు లేకపోవటమే కాదు. అక్షర నిర్మాణం అక్షరీయ స్వరం మీదనే ఆధారపడినట్లు నాద గుణం (sonantic quality) అక్షర నిష్పాదకం (silbenbildend) గా వర్ణిత మయింది.

పై 1, 2 పద్ధతులకూ, మన పద్ధతికీ మధ్య ఉన్న భేదం స్పష్టం. (వాక్) ప్రవాహంలో ఉన్న అక్షరాలను యథాస్థితంగా విశ్లేషించటం వల్ల, మనం తగ్గించటానికి వీలు కాని ప్రమాణాలుగా వివృత, సంవృత ధ్వనులను గ్రహించినాం. తరవాత ఈ ప్రమాణాలను కలపటం వల్ల మనం అక్షరావధిని (syllabic boundary), స్వరశిఖరిని (vocalic peak) నిర్వచించగలిగినాం. ఏ శారీరక పరిస్థితులలో ధ్వని తరంగాత్మక ప్రభావాలు తప్పక ఏర్పడతాయో

ఇప్పుడు మనకు తెలుసు. పైన విమర్శించిన సిద్ధాంతాలు ఇందుకు విరుద్ధ మార్గాన్ని అనుసరిస్తాయి. ఆ సిద్ధాంత ప్రతిపాదకులు పృథక్కృత వర్ణ నిర్మాణాత్మక జాతుల నుంచి అక్షరావధిని, నాదధ్వని స్థానాన్ని గమిస్తున్నట్లు నటించినారు. నిర్దిష్ట వర్ణ శ్రేణిలో ఒక ఉచ్చారణ మరొక ఉచ్చారణ కంటె ఎక్కువ సహజమూ, సులభమూ కావచ్చు. కాని మొత్తం మీద వివృత సంవృతోచ్చారణలలో ఏదో ఒకటి ఉపాదేయమయ్యే అవకాశం కన్పిస్తుంది. అక్షర విభజన నేరుగా వర్ణ నిర్మాణాత్మక జాతుల మీద కంటే ఎన్నిక మీదనే ఆధారపడుతుంది.

నిస్సందేహంగా నా సిద్ధాంతం అన్ని ప్రశ్నలనూ పూర్తిగా స్పృశించదు. పరిష్కరించదు. ఉదాహరణకు చాలా తరుచుగా తటస్థించే ప్రకృతి భావం (hiatus) సాధారణంగా బుద్ధి పూర్వకమో అనుద్దిష్టమో అయిన అంతఃస్ఫోటిత సహలగ్న విచ్ఛిన్నత మాత్రమే. ఉదా. $\check{i}$—$\hat{a}$ (ఫ్రెంచ్ *il cria* 'వాడు అరిచినాడు' లో), $\hat{a}$—$\check{i}$ (ఫ్రెంచ్ *ébahi* 'ఆశ్చర్యపడినాడు'లో)![11] వర్ణ నిర్మాణాత్మక జాతులకు విస్తృత వివరమున్నప్పుడు అది చాలా సులభంగా తటస్థిస్తుంది.

క్రమ విభాగ చిహ్నితాలు కాకున్నా సాధారణ సమూహాలవలె ధ్వని ప్రవాహం (phonetic chain) లో పడే విచ్ఛిన్న బహిఃస్ఫోటిత సహలగ్నాలు కూడా ఉన్నాయి. ఇంతకు ముందు నేనొక ఉదాహరణ ఇచ్చినాను, *kteíno* (చూ. ఇదే అధ్యాయ.-అథస్సూచిక 7) లేదా, *pzta* అనే అనుక్రమం (sequence) గ్రహించండి సాధారణంగా అది *p̂žt̂â* అని ఉచ్చరితమౌతుంది. అది రెండక్షరాలతో ఏర్పడాలి. *Z* అనే కాకలకీయ ధ్వని (laryngeal sounds) విస్పష్టంగా ఉచ్చరితమైతే దానిలో రెండక్షరాలు తప్పక ఉంటాయి. కాని *Z* అవరుద్ధమయితే (muffled) అది స్వల్ప వివరాన్ని పేక్షించే వర్ణాలలో *z* ఒకటి కాబట్టి, దానికీ *a* కీ మధ్య ఉన్న ప్రతియోగం (opposition) సరిపోదు. ఫలితంలో ఒకే ఒక అక్షరం వ్యక్తమవుతుంది. *pzta* వంటిదేదో శ్రుతమవుతుంది.

విచ్ఛిన్న బహిఃస్ఫోటిత సహలగ్నాలన్నిటిలో సంకల్పమూ, ఉద్దేశ్యమూ ఐక్యం చేసుకొన్నప్పుడు కొంత మేరకు శారీరకావశ్యకాలను వర్జించటం శక్యమౌతుంది. ఏది ఐచ్ఛికమో, ఏది శారీరకమో నిర్ణయించటం తరుచుగా క్లేశావహం. కాని ధ్వననం (phonation) అంతర్బహిఃస్ఫోటనల ఆనుపూర్వి (succession) మీద ఆధారపడుతుంది. ఇది అక్షర విభజనలో ప్రాథమికాంశం.

### 6. అంతర్బహిఃస్ఫోటనల దీర్ఘత

బహిఃరంతఃస్ఫోటనల ప్రవృత్తి మీద ఆధారపడి అక్షరాలకు మనమిచ్చే వివరణ సాధారణంగా ఛందస్సత్త్వాన్ని సామాన్యీకరించే ఒక ప్రధాన పరిశీలనకు దారి తీస్తుంది. లాటిన్, గ్రీక్‌లలో రెండు రకాల దీర్ఘాచ్చులను మనం వేరుపరచగలం : సహజమైన దీర్ఘాలు (māter), స్థానాన్ని బట్టి దీర్ఘాలైనవి (*fāctus*),

11. ఆంగ్లంలోని *rearm* (i-a)*:* *Aïda* (a-i). [అను].

*factus* లో *fac* ఎందుకు దీర్ఘంగా పరిగణితమైంది? *ct* అనే సంయోజనం కారణంగానా? కాదు. ఏమంటే, సంయోజనమొక్కటే దీర్ఘతను నిర్ణయిస్తే, రెండు హల్లులతో మొదలయ్యే ప్రత్యక్షరమూ దీర్ఘంగా ఉండాలి. కాని ఇది నిజంకాదు (సం. cli̬ens, మొ.).

వాస్తవకారణం బహిరంతఃస్ఫోటనలకూ, ప్రాథమికంగా దీర్ఘతకు విభిన్నమైనవి. మొదటిది ఎప్పుడూ శ్రవణేంద్రియంతో గుర్తించటానికి వీలు కానంత శీఘ్రగామి. ఆ కారణంచేత కూడా అది ఎప్పుడూ స్వరంగా భాసించదు. అంతఃస్ఫోటనం మాత్రమే మాపనీయం. కాబట్టి అంతఃస్ఫోటనం ఆరంభమయ్యే అచ్చును గురించి విపులంగా చర్చించదలచినాం.

అంతేకాకుండా స్పర్శోష్మ పార్శ్వకాల (occlusive, Fricative, and liquid) సంయోజనాలకు ముందువచ్చే అచ్చులను రెండు విధాలుగా పరిగణిస్తాం. *Patron* లోని *a* దీర్ఘంకాని, హ్రస్వంకాని కావచ్చు. రెండు సందర్భాలలోనూ ఒక్కటే నియమం. వాస్తవానికి *t̂r̂*, *t̂r̂* లు రెండూ సమాన సౌలభ్యంతోనే ఉచ్చరితాలౌతాయి. మొదటి పద్ధతి ఉచ్చారణ *a* ధ్వనిని హ్రస్వంగా ఉండనిస్తుంది. రెండోది ఒక దీర్ఘాక్షరాన్ని (long syllable) సృష్టిస్తుంది. *factus* వంటి పదంలోని *a* ధ్వనికి ద్వివిధ పరిగణన వీలుపడదు. *ĉt̂* అని ఉచ్చరితం కావచ్చు, కాని *ĉt̂* అని వీలుకాదు.

*7. చతుర్థ వివరవర్ణాలు; సంధిస్వరాలు; లిప్యంతరణ సంబంధి ప్రశ్నలు :-* చివరికి చతుర్థ వివరంలోని వర్ణాలను గురించి మరికొంత చర్చించవలసిఉంది. ఇతర ధ్వనుల విషయంలో జరిగేదానికి విరుద్ధంగా చతుర్థ వివరంలోని వర్ణాలకు (చూ. ఇదే అధ్యాయం: ప్రకరణం 2) సంకేతాంశ సమితికి (set of graphs) ప్రయోగాలలో ద్వైవిధ్యం ($w = \check{u}$, $u = \hat{u}$; $y = \check{i}$, $i = \hat{i}$) గోచరిస్తుంది. కారణం సామాన్యం. *aiya*, *auwa* ల వంటి సమూహనాలలో మోచన (release) సంవృతుల (Closure) మధ్య ఉన్న భేదం అన్యస్థలాలలోకన్నా స్ఫుటతరమయింది. *î*, *û* లు సుస్పష్టంగా స్వర లక్షణాలను[12] ప్రదర్శిస్తాయి. వాస్తవాన్ని విశదీకరిస్తున్నట్లుగా కాకపోయినా వ్యంజనాత్మకమైన *i* తరవాత సంవృత్తి (closure) ఎప్పుడూ ఉండదని నేను చెప్పదలచినాను. *ai* లో *î* కి *aiya* లోని *y* తో సమమైన ప్రభావం లేదు. (సం. ఆంగ్లంలోని *boy*, ఫ్రెంచ్ లోని *pied*). అప్పుడు స్థానాన్నిబట్టి *y* హల్లు, *i* అచ్చు, ఏమంటే I జాతి రూపాంతరతలు అవపేక్షంగా తటస్థించవు. ఇవే అభిప్రాయాలు *u*, *w* లకు *ü*, *ẅ* లకూ వర్తిస్తాయి.

సంధిస్వర(diphthong)ప్రశ్నను ఇంతకుపూర్వం చేసిన చర్చ విశదీకరిస్తుంది. అంతఃస్ఫోటిత సహాలగ్నంలో అది ఒక ప్రత్యేక విధం; *âr̂ta*, *ân̂ta* లు నిర

12. చతుర్థ వివరంలోని *i* ని, వ్యంజన లక్షణాలన్నీ ఉన్న ఒక వర్ణనిర్మాణాత్మక జాతి ఐన మృదుతాలవ్యోష్మంగా (ఉదా, ఉత్తరజర్మన్ *liegen* లోని *g*) భ్రమించరాదు. [స.]

పేక్షకంగా సమాంతరాలు. రెండో మూలకం వివరం మాత్రమే భిన్నం. నిర్దిష్ట ధ్వని తరంగాత్మక ప్రభావాన్ని కలిగిస్తూ సాపేక్షంగా వివృతమైన ద్వితీయ మూలకంగల సంధిస్వరమే ఒక అంతఃస్ఫోటిత సహాలగ్నం. సంయోజనంలోని రెండో మూలకంలో నాదధ్వని కొనసాగుతుందని మనం చెప్పవచ్చు. వి పర్యయంలో *tya* వంటి ఒక సంయోజనం చివరి బహిః స్ఫోటితం వివరంమీద మాత్రమే ఆధారపడి *tra* వంటి మరో సంయోజనం కన్నా విశిష్టంగా ఉంటుంది. సంయోజనంలోని ద్వితీయ మూలకంలోనే నాదధ్వని ఉంటుందని మనం చెప్పవచ్చు. ఆరోహిసంధిస్వరాలని (ascending diphthongs) వర్ణ నిర్మాణ శాస్త్రజ్ఞులు (phonologists) పేర్కొనేవి వాస్తవానికి సంధి స్వరాలు కావనీ, బహిరంతఃస్ఫోటన సంయోజనలు మాత్రమేనని, వాటిలోని ప్రథమ మూలకం వివృత తరమయినా (tya) నిర్దిష్ట ధ్వనితరంగాత్మక ప్రభావాన్ని ఉత్పన్నం చేయదనీ దీని భావం. *u*, *i* ల మీద స్వరంగల *uo*, *ia* వంటి సంయోజనలు (ఉదా. కొన్ని జర్మన్ మాండలికాలలోని *buob*, *liab*) కూడా *ou*, *ai* మొ. వాటివల్ల ఏర్పడి సమైక్య ప్రభావం కలిగించలేని మిథ్యా సంధిస్వరాలే (false diphthongs). సంయోజనంలో కృత్రిమైక్యాన్ని కల్పించటానికి ఏదో ఒక ఉపాయాన్ని ఆశ్రయించకుండా మనం *uo* ను 'అంత స్ఫోటితం + అంతఃస్ఫోటితం'గా ఉచ్చరించలేము; సహాలగ్న విచ్ఛేదాన్ని పరిహరించనూ లేము.

అంతఃస్ఫోటిత సహాలగ్నాలకు సంబంధించిన సామాన్య సూత్రాలకు అన్వయించేటట్లు మనంచేసే సంధిస్వర నిర్వచనం ఇతరులూహించినట్లు అది వర్ణనిర్మాణ సంబంధి దృగ్విషయాలలో ఒకటిగా వర్గీకరించదగని అసంగత విషయం కాదని తెలుపుతుంది. దాన్ని ఒక ప్రత్యేక సంవర్గంలో ఉంచవలసిన అవసరం లేదు. సంధిస్వరాద్వితీయత (unqueness of the diphthong) వాస్తవానికి ఆసక్తికరమూ కాదు; ప్రధానమూ కాదు ప్రధాన విషయం నాదధ్వని అంత్యాన్నికాక ఆరంభాన్ని నిర్ణయించటం.

ఇ. సీవర్స్. ఇతర భాషా శాస్త్రజ్ఞులు చాలా మంది వ్రాతలో *i, u, ü, r̥, n̥* మొ. వాటికీ, *i̯, u̯, ü̯, r, n* మొ. వాటికీ మధ్య భేదాన్ని పాటిస్తారు (*i̯* = అనక్షరిక (unsilbisches) *i*, *i* = అక్షరిక (silbisches) *i*). నేను *mirta, mairta, myarta*, అని వ్రాస్తే వారు *mirta, mai̯rta, miarta* అని వ్రాస్తారు. *i, y* లు ఒకే వర్ణ నిర్మాణాత్మక జాతికి చెందుతాయని గుర్తించి నందువల్ల (ఒక ధ్వని ప్రవాహం సంస్థిత జాతుల (species in juxtsposition) చేత నిర్మిత మయిందనే అభిప్రాయానికి ఇంకా అంటిపెట్టుకొని) ఈ రెంటికీ ఒకే జాతివాచక సంకేతం (generic sign) ఉండాలని అభిప్రాయ పడుతున్నారు. వారి లిప్యంతరణం (transliteration) వాగ్రూప సాక్ష్యాధారం గలదైనా అతార్కికం అది గుర్తించ వలసిన అసలు భేదాన్ని పరిత్యజిస్తుంది. వివృతమైన *i, u* (= *y, w*) లను సంవృతమైన *i, u* లతో (ఉదా. వారు *newo, neuo* ల మధ్య భేదాన్ని

గు_ర్తించ లేరు) కలిపినారు. విపర్యయంగా సంవృతమైన *i, u* లను రెండుగా చీల్చి నారు. (సం. *mirta, mairta,* లు). సీవర్స్ విధాన వినియోగంవల్ల ఉత్పన్నమైన కొన్ని క్లేశాలకు ఉదాహరణలివి: మొదట *rhé wō, rheû ma* లకు భిన్నంగా ప్రాచీన గ్రీక్‌లో ఉన్న *dwí s, duí s* లు. సరిగా ఒకేరకం వర్ణ నిర్మాణాత్మక నియమాలలోనే ఈ రెండు ప్రతియోగాలు సంభవిస్తాయి; సమమైన లేఖ్య ప్రతీకల తోనే (the same graphic symbols) మామూలుగా సూచిత మౌతాయి. పరవర్ణం వివృత తరమూ, సంవృతతరమూ అనే విషయమాధారంగా *u* వివృతమో (*w*) సంవృతమో (*u*) అవుతుంది. కాని *du̯is, duis, rheu̯o, rheu̯ma* అనే లిప్యంత రణం ఈ ప్రతియోగాలను పూ_ర్తిగా తొలగించివేస్తుంది. అదేవిధంగా మూల-ఇండో - యూరపియన్‌లోని *mā ter, mā trai, mā teres, matrsu* అనే శ్రేణి, *sū neu, sū newai, sū newes, sū nusu* అనే శ్రేణి *r, u* లు రెండింటి ద్వివిధ పరిగణనలో (dual treatment) కచ్చితంగా సమాంతరాలే. కనీసం రెండో శ్రేణి లోనైనా అంతర్బహిః స్ఫోటితాల మధ్య ఉన్న ప్రతియోగం సుస్పష్టం. కాని నేను విమర్శించిన లిప్యంతరణము (*sū neu̯, sū neu̯ai, sū neu̯es, sū nusu*) ఈ ప్రతి యోగాన్ని మరుగుపరుస్తుంది. వివృత, సంవృత ధ్వనుల (*u, w,* మొ.) మధ్య ప్రవ_ర్తిత మవుతున్న విభేదాలు పరిరక్షితాలు కావటమేకాక **యావద్** వ్యవస్థకూ వి_స్తరించి పర్యా_ప్త మవుతూంది. అందువల్ల మనం *mā ter, matpai, matepes, matrsu* అనే వ్రాయాలి. అప్పుడు అక్షరవిభజన ప్రవృ_త్తి సునిరూపిత మవుతుంది. స్వరశిఖరులు, అక్షరావధులు బహిర్గతమవుతాయి.

*సంపాదక వివరణ :-* పైన చర్చించిన సిద్ధాంతాలు ఎన్నో సమస్యలను వెలికి తెచ్చినాయి. వీటిలో కొన్నిటిని ససూర్ తన ఉపన్యాసాలలో స్పృశించినాడు. మనం కొన్ని ఉదాహరణ లిద్దాము :

i) ఒకే ధ్వని పర్యాయంలో రెండుసార్లు నాదధ్వనిగాను, రెండుసార్లు నాదేతరంగాను ప్రవ_ర్తిస్తుందని ప్రదర్శించటానికి సీవర్స్ *beritn̥nn̥n* (జర్మన్ berittenen) ఒక విశిష్టోదాహరణను ఉట్టంకించి నాడు (వా_స్తవానికి *n* ఒకేసారి ఘోషవంతంగా (con-sonant) ప్రవృ_త్తమవుతుంది. ఆ పదాన్ని *beritn̥nn̥* అనే లిప్యంతరీకరించాలి. అందువల్ల ఆట్టే ప్రయోజనంలేదు). "ధ్వని" (sound), "జాతి" (Species) అనేవి సమానార్థకాలుకావని మరో ఉదాహరణమేదీ ఇంత కన్నా స్పష్టతరంగా నిరూపించలేదు. మనం *n* ను గురించి చర్చించినట్లయితే-అంటే అంతఃస్ఫోటనం, ఆయామాత్మకోచ్చారణ (Sistant articulation) అనే వాటిని గురించి చర్చిస్తే- ఫలితం ఒక దీర్ఘాక్షరం (long syllable) మాత్రమే. నాదవంత (sonantic), ఘోషవంత (eon-sonantic) *n* ధ్వనుల పర్యాయరూపతలను సృష్టించటానికి, మనం మొదట అంతః స్ఫోటనం (మొదటి *n*) నుంచి బహిః స్ఫోటనానికి (రెండో *n*), తరవాత తిరిగి అంతః స్ఫోటనానికి (మూడో *n*) గమించవలసి ఉంటుంది. ఈ రెండు అంతః స్ఫోట నాలకూ పూర్వం మరో అంత స్ఫోటనం లేదు కాబట్టి ఈ రెండూ నాదవంతాలే,

2) meurtrier 'హత్య', ouvrier 'పనివాడు' మొ. ఫ్రెంచ్ పదాలలోని పదాంతంలోని - trier, - vrier అనేవి ఆచరణలో ఎలా ఉచ్చరితాలైనప్పటికీ (చూ. అథస్సూచిక 8) ఒకే ఒక అక్షరాన్ని నిర్మిస్తాయి. తరవాత వ్యవహర్తలు వాటిని రెండక్షరాలలో (*meur - tri - er*, ప్రకృతి భావంతోకాని, లేకుండా కాని; అంటే *trie* లేదా *triye*) ఉచ్చరించటం ఆరంభించినారు. ఈ మార్పు i అనే మూలకంమీద "అక్షరీయ స్వరాన్ని" (Syllabic accent) ఉంచటంవల్ల కాక దాని బహిఃస్ఫోటితోచ్చారణగా మార్చటంవల్లనే వచ్చింది.

*ouvrier* రూపానికి గ్రామ్యోచ్చారణ *ouvérier*13 ఈ మార్పు - *Vrier* ను రెండక్షరాలుగా విభజించటంతో సమానం, కాని ఇక్కడ మూడోది కాక రెండో మూలకం ( *r* ) ఉచ్చారణ మార్చుకొని నాదవర్ణమయింది : *uvrye* ⟶ *uvrye*. ఆ తర్వాత నాదవంతమైన *r* కు ముందు ఒక *e* బయలుదేరింది.

3) ఫ్రెంచ్‌లో హల్పరకమైన *s* కు ముందు ఆద్యాగమాచ్చులను గురించిన (Prosthetic vowels) సుప్రసిద్ధోదాహరణం కూడా మనం పేర్కొనవచ్చు : లాటిన్ *scūurm iscūtutm* ఫ్రెంచ్ *escu, écu* 'డాలు'. ఇక్కడ *sk* ఒక విచ్ఛిన్న సహాలగ్నం (చూ. అనుబంధం-ద్వితీయాధ్యాయం మూడో ప్రకరణం) ; *sk* స్వాభావికతరం. కాని అంతః స్ఫోటితమైన *s* తాను వాక్యాదిలో ఉన్నప్పుడు గాని తత్ పూర్వపదం బలహీన వివరం గల హల్లుతో అంతమయినప్పుడుగాని ఒక స్వరశిఖరిగా వర్తిస్తుంది. ఆద్యాగమాలైన *i, e* లు *s* నాద గుణాన్ని మాత్రమే ప్రపంచిస్తాయి. ప్రత్యక్షణీయమైన (Perceptible) వర్ణ నిర్మాణాత్మక విలక్షణత ఏదయినా వ్యవహర్తలు పరిరక్షించటానికి ప్రయత్నించినపుడు స్ఫుటతరంగా పర్యవసిస్తుంది. *esclandrc* 'నింద' కు గ్రామ్యోచ్చారణలుగా *esquelette, estatue* లు ఏర్పడటానికి ప్రామాణికమైన ఫ్రెంచ్‌లో *squelette* 'అస్థిపంజరం',) *statue* 'శిలావిగ్రహం') అదే దృగ్విషయం కారణం. *ed* అని లిప్యంతరీకృతమైన *dc* 'యొక్క' అనే అవ్యయానికున్న గ్రామ్యోచ్చారణలో కూడా అదే కన్పిస్తుంది : *un oeil ed tanche* 'ఒకరకం చేపకున్న (a teneh's eye) : *de tance* మధ్యధ్వని లోపం (Syncope) వల్ల *d' tanche* అయింది. కాని ఈ స్థానంలో ప్రత్యక్షణీయంగా ఉండటానికి *d* తప్పక అంతఃస్ఫోటితం (*d tanche*) కావాలి. ఫలితం మళ్ళీ అద్యాగమస్వరమే.

4) ప్రాచీన ఇండోయూరపియన్ నాదవర్ణాలను మళ్ళీ స్మరించి ఉదాహరణకు ప్రాచీన ఉచ్చజర్మనే *balg* యథాతథంగా ఉండగా *hagl* ఎందుకు *hagal* గా మారిందని ప్రశ్నించటం ఆనసరంకాదు. ఇక్కడ అంతఃస్ఫోటిత సహాలగ్నంలోని (*balg*) రెండో మూలకమైన *l* ఘోషవంతంగా ప్రవర్తించింది. దాని ప్రవృత్తిని మార్చుకొనటానికి కారణం లేదు. కాని *hagl* లోని *l* అంతఃస్ఫోటితము

---

13: సం. ఆంగ్లంలోని *burglar*, [అను.]

యినప్పటికీ స్వరశిఖరిగానే ఉంది. నాదవంతంగా ఉంటూ అది వివృతతరమైన ఆద్యాగమాచ్చును (అక్షరక్రమాన్ని సాక్ష్యంగా మనం అంగీకరిస్తే *a* ను) సంతరించుకొంది. కాలగమనంతో ఎట్లాగైతే నేమి ఆ అచ్చు న్యూనభేదకమయింది. ఈనాడు *Hagel* మళ్ళీ *hàg̀l̀* గా ఉచ్చరితమవుతున్నది. ఈ జర్మన్ పదోచ్చారణకు ఫ్రెంచ్‌లోని *oigle* 'గద్ద' కూ మధ్య ఉన్న భేదానికి *l* ధ్వని గుణమే కారణం ఫ్రెంచ్ పదంలో అనుచ్చరితమైన (mute) *e* (*èg̀l̀ə*) పరంగా ఉన్న వివృతమైన *l* ఉంటే *Hagel* లో సంవృతమైన *l* ఉంది.

మొదటి భాగం

# సామాన్య నియమాలు


## అధ్యాయం I

## భాషాసంకేత స్వభావం

### 1. సంకేతం, సంకేతితం, సంకేతకం

భాషను మూలకాలుగా విభజించినప్పుడు అది కేవలం ఒక నామకరణ ప్రక్రియ (naming process)-ప్రతి శబ్దమూ అది నిర్దేశించే పదార్థంతో సంవదించే టట్లుగా ఉన్న శబ్దాల పట్టిక మాత్రమే అని కొందరు పరిగణిస్తారు. ఉదాహరణకు:

ఈ భావం (conception) అనేకాంశాలలో విమర్శన పాత్రం అవుతుంది. శబ్దాల కంటే పూర్వమే ఉపస్థితోద్దేశాలు (ready-made ideas) అస్తిత్వంలో ఉన్నట్లు ఒక అభిగ్రహణం (assumption) ఈ భావం వెనక ఉంది. (ఈ అంశంమీద చూడు రెండో భాగం, అధ్యాయం IV, భాషా శాస్త్రీయ మూల్యం); నామం మౌఖికమా (vocal) లేక మానసికమా (psyehological) అనే విషయం ఇందులో ప్రసక్తం కాలేదు. (*arbor* అనే దాన్ని మాటవరసకు ఉభయ దృక్పథాలనుంచీ పరిశీలించవచ్చు); ఇక చివరిది. నామాన్ని, పదార్థాన్ని జతకలపటం సులువైన పరికర్మ (operation) అనే అభిగ్రహణానికి తావిస్తున్నది- అది ఏమైనా కావచ్చు కాని సత్యం మాత్రం కాదు. అయితే, భాషాంశం (linguistic unit) రెండు పదాల సహచరణం ద్వారా ఏర్పడిన ఒక ద్వైధ





వస్తువు (double entry) అని చూపటం ద్వారా సాదాగా ఉన్నట్లు తోచే ఈ ధోరణి మనను సత్యానికి దగ్గరగా చేర్చగలదు.

భాషా సంకేతంలో పాల్గొనే రెండు పదాలూ మానసికాలేననీ, ఒక సహచారి బంధం (associative bond) ద్వారా అవి మెదడులో ఏకీకృతం అవుతున్నాయనీ మనం వాగ్వలయం (speaking circuit) గూర్చి ఆలోచిస్తున్నప్పుడు (ప్రవేశిక; మూడో అధ్యాయం, రెండో ప్రకరణం) గుర్తించి ఉన్నాం. ఈ అంశం అవధారణకు తెచ్చుకోవలసినది.

భాషా సంకేతం పదార్థాన్ని, నామాన్ని కాక భావననూ, ధ్వని ప్రతిరూపాన్ని (sound-image) ఏకీకృతం చేస్తుంది.[1] ఆ రెండోది కేవల భౌతికమైన అనుభవనీయ ధ్వనికాదు; ధ్వనియొక్క మానసిక ముద్ర అంటే మన ఇంద్రియాలపైన ముద్రితమైనటువంటిది ధ్వని ప్రతిరూపం జ్ఞానాత్మకం (sensory); ఆ అర్థంలోనే; సహచరణంలో రెండోది, సాధారణంగా మరింత అమూర్తమైనది అయిన భావనకు దీనికి తేడా తెలిసే నిమిత్తమే నేను దానిని అనుభవనీయం (material) అంటున్నది.


మన వాగ్వ్యవహారాన్నే మనం గమనిస్తే, మన ధ్వని ప్రతిరూపాల మానసిక స్వభావం స్పష్టమౌతుంది. పెదవులు, నాలుక కదిలించకుండానే మనలో మనం మాట్లాడుకోగలుగుతాం ; ఏదో ఒక పద్యాన్ని మనస్సులో వల్లించుకోగలుగుతాం . మన భాషలోని శబ్దాలను ధ్వని ప్రతి రూపాలుగా మనం పరిగణిస్తాం కాబట్టి శబ్దాలను ఏర్పరుస్తాయి. అంటూ 'వర్ణాలను' గూర్చి మాట్లాడటం మానివేయాలి. మౌఖిక వ్యాపారాన్ని సూచించే ఈ పదం సంభాషణలో ఆంతర ప్రతిరూపాన్ని (inner image) సిద్ధింపజేసుకోవటానికి, భాషిత శబ్దానికి మాత్రమే వర్తిస్తుంది. నామాలు ధ్వని ప్రతి రూపాన్ని నిర్దేశిస్తాయని మనం గుర్తుంచుకొంటే, శబ్దంలో ఉండే ధ్వనులు అక్షరాలు అని అనటం వల్ల ఏర్పడే అపార్థాలను పరిహరించగలుగుతాం.

భాషా సంకేతం ఇరుపక్షాలున్న మానసిక వస్తువు. దానిని చిత్రం ద్వారా చూపవచ్చు :




ఈ రెండు మూలకాలు సన్నిహితంగా ఏకీకృతమై ఉన్నాయి. వీటిలో ప్రతి ఒకటి రెండవదానిని గుర్తుకు తెస్తుంది. లాటిన్ శబ్దం *arbor* అనే దాని అర్థం కనుక్కోవటానికి ప్రయత్నించినా, లేక 'చెట్టు' అనే భావాన్ని నిర్దేశించ టానికి లాటిన్ ఉపయోగించే శబ్దాన్ని కనుక్కోవటానికి ప్రయత్నించినా, ఆ భాష ఏ సహచారితలను అనుమతిస్తుందో అవే వాస్తవికతకు అనుగుణంగా ఉన్నట్లు కనబడతాయి అనేది స్పష్టం. ఊహాసాధ్యాలైన తక్కిన వాటిని మనం పరిగణనలోకి తీసుకోము

భాషా సంకేతానికి మనం చేసుకున్న నిర్వచనం ఒక ప్రధాన పారిభాషిక సమస్యను లేవదీస్తుంది. ఒక భావం, ఒక ధ్వని ప్రతిరూపం - వీటి సమ్మేళనాన్నే నేను 'సంకేతం' అని పేర్కొంటున్నాను. కాని ప్రస్తుత వ్యవహారంలో ఆ పదంసాధారణంగా ఒక్క ధ్వని ప్రతిరూపాన్ని. శబ్దాన్ని (ఉదాహరణకు arbor మొ॥) మాత్రమే నిర్దేశిస్తున్నది. arbor అనేది 'చెట్టు' అనే భావాన్ని నిర్దేశిస్తుంది; తత్ఫలితంగా ఇంద్రియగ్రాహ్యమైన భాగమే సమస్త భావానికి ఉపలక్షక మౌతుంది; కాబట్టే arbor అనేది ఒక సంకేతమైంది అన్న మాటను విస్మరించటం జరుగుతున్నది.




ఇక్కడ ప్రసక్తమైన మూడు అభిప్రాయాలను (notions) అన్యోన్య సూచకాలు, పరస్పర ప్రతిప్రయోగాలు అయిన మూడు పేర్లతో వ్యవహరిస్తే ఈ

సందిగ్ధత తీరుతుంది. సమస్తాన్ని (whole) నిర్దేశించటానికి 'సంకేతం' (sign [signe]) అనే శబ్దాన్నే అట్టిపెట్టుకోవాలని, భావం (concept), ధ్వని ప్రతిరూపం (sound - image) అనే వాటి బదులు క్రమంగా 'సంకేతితం' (signified [signifié]), సంకేతకం (signifier [signifiant]) అనే శబ్దాలను ఉపయోగించుకోవాలని నా ఉద్దేశం. ఈ చివరి రెండు శబ్దాలు ఆ రెండింటిలో ఉన్న పరస్పర ప్రతియోగితను' ఆ రెండు భాగాలే అయిన సమస్తంతో ఉన్న ప్రతియోగితను చక్కగా సూచించటంలో తగి ఉన్నాయి. ఇక సంకేతం (sign) విషయంలో ఆ శబ్దంతో నేను రాజీపడటానికి కారణం దానికి బదులుగా ఉపయోగించదగిన మరేశబ్దమూ కనబడక పోవటం, సాధారణ భాషలో మరో పదం లభ్యం కాకపోవటం.

ఈ నిర్వచనాన్నిబట్టి భాషా సంకేతానికి ఆద్య (primordial) లక్షణాలు ఉన్నాయి. వాటిని ప్రతిజ్ఞాపిస్తూ (enunciating) ఇట్లాంటి ఏ అధ్యయనానికైనా ఆధారభూతమైన నియమాలను కూడ ప్రతిపాదిస్తున్నాను.

## 2. నియమం I : సంకేతం యాదృచ్ఛిక స్వభావం.

సంకేతక, సంకేతితాల మధ్యనున్న బంధం యాదృచ్ఛికమైనది. సంకేతితంతో సంకేతకానికి ఉన్న సహచారిత ద్వారా సిద్ధించే సమస్తాన్నే నేను సంకేతం అని వ్యవహరిస్తున్నాను కనక కొద్దిలో ఇట్లా అనవచ్చు: 'భాషా సంకేతం యాదృచ్ఛికమైనది' (*The linguistic sign is arbitrary*).

'సోదరి' అన్న ఉద్దేశం, ఫ్రెంచ్‌లో దానికి సంకేతంగా ఉపయోగపడే s-ö-r అనే ధ్వనుల అనుక్రమంతో ఎటువంటి ఆంతర సంబంధం ద్వారాను సహాలగ్నత చెంది లేదు. మరి ఏ యితర (ధ్వనుల) అనుక్రమం ద్వారానైనా సరే ఆ ఉద్దేశాన్ని అట్లాగే నిరూపించవచ్చు నన్నమాట భాషలలో ఉన్న భేదాలవల్ల, అసలిన్ని భాషలు ఉండటంవల్ల రుజువవుతున్నది. "ఎద్దు" (ox) అనే సంకేతితానికి ఒకపక్కన *b-ö-f* అనే సంకేతకం, మరో పక్కన *O-K-S* (*Ochs*) అనేది ఉన్నాయి.

సంకేతం యాదృచ్ఛిక స్వభావాన్ని ఎవ్వరూ కాదనరు. అయితే ఒక సత్యాన్ని కనుక్కోవటం ఎంత సులభమో, దానికి ఒక ఉచితస్థానాన్ని నిర్దేశించటం అంత సులభంకాదు. నియమం I భాషాపరమైన సమస్త శాస్త్రంలోను ఆధిపత్యం వహిస్తుంది; దాని పర్యవసానాలు అసంఖ్యాకం. చూసీ చూడగానే అవి అన్నీకూడా విదితం కావన్నమాట యథార్థమే; ఎన్నో డొంక తిరుగుళ్ళ తరవాతనే వాటిని, వాటితోపాటు ఈ నియమం ఆద్య ప్రాముఖ్యాన్ని గుర్తించటం జరుగుతుంది.

ఇక్కడొకమాట: సంకేతశాస్త్రం (Semiology) ఒక శాస్త్రంగా వ్యవస్థితమైనప్పుడు మూకాభినయం (pantomime)వంటి పూర్తి సహజ సంకేతాల మీదనే ఆధారపడి అభివ్యక్తి విధానాలను ఒక భాగంగా ఇముడ్చు

కొంటుందా, లేదా అనే ప్రశ్న బయలుదేరుతుంది. కొత్త శాస్త్రం వాటిని ఆదరిస్తుందనే అనుకున్నా, అప్పటికీ అది ప్రధానంగా సంకేత యాదృచ్ఛికత మీద ఆధారపడిన వ్యవస్థల సంపూర్ణ సమూహానికే సంబంధించి ఉంటుంది. వాస్తవానికి, సమాజం వాడుకచేసే ప్రతి అభివ్యక్తి మార్గమూ సూత్రప్రాయంగా సాముదాయిక ప్రవర్తనమీద లేదా - పర్యవసానంలో అదే అర్థమైన రూఢి (convention) మీద ఆధారపడి ఉంటుంది. మాటవరసకు సభ్యతా సూత్రాలు వాటిమీద తరుచుగా కొంత స్వాభావిక వ్యక్తీకరణత్వ ముద్ర పడి ఉండటం సంభవమే అయినా (ఉదాహరణకు తమ చక్రవర్తి సన్నిధిలో చైనీయులు తొమ్మిదిసార్లు నేలతాకేటట్లు వంగి వంగి ప్రణామాలు చేయటం) నియమానుసారంగా నిర్ణయించినవే: ఈ సభ్యతా సూత్రాలను పాటించేటట్లుగా చేసేది. ఆ అంగ విక్షేపాలలో ఇమిడిఉన్న విలువకాదు, ఆ నియమమే. సంపూర్ణంగా యాదృచ్ఛికాలైన సంకేతాలు ఇతర సంకేతాలకంటె ఎక్కువగా సంకేత శాస్త్ర ప్రక్రియ ఆదర్శాన్ని సిద్ధింపజేస్తాయి. అందువల్లనే అభివ్యక్తి వ్యవస్థలన్నిటిలోకి అత్యంత సంకీర్ణము, సార్వత్రికము అయిన భాష అత్యంత విలక్షణమైనది కూడాను; భాష ఒకానొక ప్రత్యేక సంకేత వ్యవస్థ మాత్రమే అయినప్పటికీ ఈ దృష్టితో భాషా శాస్త్రం సంకేత శాస్త్రపు అన్నిశాఖలకూ ప్రముఖ నమూనా (master-pattern) కాగలదు.

'ప్రతీక' (symbol) అనే శబ్దాన్ని భాషాసంకేతాన్ని నిర్దేశించటానికి ఇంకా నిక్కచ్చిగా చెప్పాలంటే 'సంకేతం' అని ఇక్కడ పేర్కొన్నదాన్ని నిర్దేశించటానికి వాడటం జరిగింది. నియమం I శబ్దాన్ని వాడటాన్ని ప్రత్యేకంగా వ్యతిరేకిస్తుంది. 'ప్రతీక' లక్షణమేమిటంటే, అది ఎన్నిటికీ సంపూర్ణంగా యాదృచ్ఛికం కాదు. సంకేతకానికి, సంకేతితానికి మధ్యన సహజసంబంధం యొక్క అల్పాంశం (rudiment) ఉండటంచేత అది ఆభాసం కాదు. న్యాయానికి ప్రతీకగా తుల (a pair of scales) బదులు ఇష్టం వచ్చిన ఏదో మరొక ప్రతీక, రథంవంటి దానిని ప్రతిక్షేపించటానికి వీలులేదు.

'యాదృచ్ఛికం' అనే శబ్దంకూడా వ్యాఖ్యను అపేక్షించేదే. సంకేతకాన్ని ఎన్నుకోవటం పూర్తిగా వక్తయిష్టమే అన్నభావాన్ని ఈ శబ్దాన్ని బట్టి గ్రహించరాదు (ఒక సంకేతం భాషాసమాజంలో ఒకసారి రూఢమైన తరవాత దాన్ని మార్చే అధికారం వ్యక్తికి ఉండదని మనం ముందు ముందు గుర్తిస్తాం); అది పూర్వోద్దిష్టం కాదు (unmotivated) అనే నా భావం-అంటే వాస్తవానికి దానికి సంకేతితంతో ఎటువంటి సహజ సంబంధమూ లేకపోవటం వల్లనే అది యాదృచ్ఛికం అవుతుంది.

ముగించేముందు నియమం I స్థాపించటానికి ఉండగల రెండు ఆక్షేపణలను పరిశీలిద్దాం :

1) సంకేతకం ఎన్నిక సర్వదా యాదృచ్ఛికమే కాదు అని రుజువు చెయ్యటానికి 'ధ్వన్యనుకరణాన్ని' పేర్కొనవచ్చు, కాని ధ్వన్యనుకరణంద్వారా

సిద్ధించే రూపాలు భాషావ్యవస్థలో అవయవ భూతమైన మూలకాలు కావు. పైగా, వాటి సంఖ్య సాధారణంగా అనుకొనే దానికన్నా చాలా తక్కువ. ఫ్రెంచ్‌లోని *fouet* 'కొరడా', *glas* 'మృతి మొదలయిన సందర్భాలలో మోగించే గంట' (knell) వంటి శబ్దాలు కొందరి చెవులకు సార్థకధ్వనులుగా వినబడవచ్చు. కాని, ఈ గుణం వాటికి అన్నివేళలా లేదని చెప్పటానికి వాటి లాటిన్ రూపాలను చూస్తే చాలు (*fouet* 'బీచ్ చెట్టు' అనే అర్థమిచ్చే *fāgus* నుంచి, *glas* 'కాహళి ధ్వని' (sound of a trumpet) అనే అర్థమున్న *classicum* నుంచి నిష్పన్నమైనాయి). వాటి ప్రస్తుత ధ్వనుల గుణం అంతకంటే వాటికి ఆరోపిస్తున్న గుణం ధ్వని పరిణామంలో ప్రామాణికంగా ఏర్పడిన పర్యవసానమే.

అధికారికంగా గ్రహించదగిన ధ్వన్యనుకరణ శబ్దాలు (ఉదా. *glug-glug*, tick-tock మొ) పరిమిత సంఖ్యేయాలు మాత్రమేకాదు, కొంతవరకు యాదృచ్ఛికంగా ఎన్నికైనవి కూడా. ఎందుచేతనంటే, అవి కొన్ని కొన్ని ధ్వనులకు ఉజ్జాయింపుగాను, అంతో ఇంతో సాంప్రదాయికంగాను చేసిన అనుకరణాలే పో. చూ. ఇంగ్లీష్‌లో *bow-bow*, ఫ్రెంచ్‌లో *ouaoua*). ఇంతేకాక, ఒకసారి భాషలోకి ఈ శబ్దాలు ప్రవేశించినతరవాత అవి ఇతర శబ్దాలవలెనే అదే పరిణామానికి- ధ్వని సంబంధి, పద నిర్మాణ సంబంధి మొ. - కొంతవరకు గురి అవుతాయి. (పో. చూ. *pigeon*, ఇది ధ్వన్యనుకరణంనుంచి సిద్ధించిన వల్గర్ లాటిన్ pīpiō నుంచి చివరికి నిష్పన్నమైంది) : పూర్వోద్దిష్టంకాని భాషా సంకేతం లక్షణాన్ని సాధారణంగా పొందటంలో ఇవి తమ మౌలిక లక్షణాన్ని కొంతవరకు కోల్పోతాయనటానికి ఇది స్పష్టమైన ఉదాహరణ.

2) ధ్వన్యనుకృతులకు సన్నిహితసంబంధులైన 'ఆశ్చర్యార్థకాలకు' (Interjections) కూడా ఈ వాదమే వర్తిస్తుంది. కనక ప్రస్తుతవాదాన్ని అవి కూడా పూర్వపక్షంచేయలేవు. అవి వాస్తవికతకు సహజమైన శక్తులు అనదగిన వాటివల్ల చోదితాలై వెలువడే ఆకస్మిక అభివ్యక్తులు అని వాదించవచ్చు. కాని చాలా ఆశ్చర్యార్థకాల విషయంలో సంకేతితానికి, వాటి సంకేతకాలకు మధ్య నిర్ణీతమైన బంధం ఏదీలేదని నిరూపించవచ్చు. భాషకు, భాషకు అటువంటి అభివ్యక్తులలో ఎంత వ్యత్యాసం ఉన్నదో గ్రహించటానికి రెండు భాషలను పోల్చి చూస్తే చాలు (ఉదా. ఫ్రెంచ్‌లోని aïe ! అనే దానికి తుల్యమైనది ఇంగ్లీష్‌లో ouch !). పైగా ఎన్నో ఆశ్చర్యార్థకాలు ఒకప్పుడు నిర్దిష్టార్థాలున్న శబ్దాలని మనకు తెలుసు. (పో. చూ. ఫ్రెంచ్ *diable* ! 'darn'! *mordieu*! 'golly' from *mort dieu* 'God's death' etc).[1]

### 3) నియమం II : సంకేతకం రేఖీయ స్వభావం

సంకేతకం శ్రవణ సంబంధి (auditory) కాబట్టి, అది కాలంలో

1. పో. చూ. ఇంగ్లీష్ *goodness!*, *zounds!* (God's Wounds! నుంచి). [అను.]

ఆవిష్కృత మౌతుంది. అందువల్ల దానికి ఈ లక్షణాలు ఏర్పడతాయి: (అ) అది ఒక కాలావధి (span) కి ప్రాతినిధ్యం వహిస్తుంది, (ఆ) ఆకాలావధి ఏకముఖం గానే మాపనం చేయదగినది; అది ఒక రేఖ.

నియమం II విశదమైనదే ; భాషాశాస్త్రజ్ఞులు దాన్ని పేర్కొనకుండా ఉపేక్షించినారనటం స్పష్టం. అందుకు కారణం అది చాలా సరళమైనది (simple) కావటం అనటంలో సందేహం లేదు; అయినప్పటికీ అది ప్రాథమిక నియమం; దాని పర్యవసానాలు అసంఖ్యాకం. దీనికి నియమం I కి ఉన్నంత ప్రాముఖ్యం ఉన్నది; భాషారీతి యావత్తూ దానిమీద ఆధారపడి ఉంది (చూ. రెండో భాగం : అధ్యాయం V. నిర్వచనాలు). ఒకేసారి అనేక ముఖాలుగా సమూహాలను అమర్చటానికి వీలయ్యే దృశ్య సంకేతాలకు (నౌకా సంకేతాలు మొ.) భిన్నంగా శ్రవ్యసంకేతాలకు కాలం అనే ఏకైక ముఖం మాత్రమే ఉంది. వాటి మూలకాలను ఒక అనుక్రమంలో సమర్పించటం జరుగుతుంది; అవి ఒక గొలుసుగా ఏర్పడతాయి. ఈ లక్షణం వాటిని లిఖితరూపంలో పెట్టినప్పుడు సులువుగా బోధపడుతుంది. కాలాను క్రమణిక లేఖనంలో లేఖ్య చిహ్నాల స్థలీయరేఖ రూపం పొందుతుంది.

ఒకొక్కొక్కసారి సంకేతకం రేఖీయస్వభావం విశదంగా ఉండదు. ఉదాహరణకు ఒక అక్షరాన్ని (syllable) స్వరితం చేసినప్పుడు ఒకే అంశం మీద అనేక సార్థక (significant) మూలకాలపైన నేను కేంద్రీకరిస్తున్నట్లు కనబడుతుంది. కాని అది ఒక భ్రమ; అక్షరమూ, దాని స్వరమూ కలిసి ఒకే ధ్వనన చర్య అవుతాయి. ఈ చర్యలో పూర్వాపరాలకు వేరువేరు ప్రతియోగితలే కాని ద్వంద్వత లేదు (ఈ విషయమై చూ. రెండో భాగం : అధ్యాయం VI, ద్వివిధసమూహనాల యుగపన్నిర్వాహం).

## అధ్యాయం *II*

# సంకేతావికారిత, పరిణామశీలత

## 1. అవికారిత (Immutability)

సంకేతకం, అది నిర్దేశించే ఉద్దేశానికి సంబంధించినంతవరకు స్వాతంత్రంగా ఏన్నుకున్నట్లే పైకి కనబడినా, ఆ సంకేతాన్ని వాడే భాషా సమాజానికి సంబంధించినంతవరకు నిర్ణీతమైనదే, స్వతంత్రమైనది కాదు. జన సామాన్యానికి ఈ విషయంలో ప్రమేయం లేదు; భాషలో ఎన్నికైన సంకేతకాన్ని మార్చి మరొకదాన్ని వాడటానికి వీలులేదు. విరుద్ధత ఉన్నట్లుగా కనబడే ఈ సత్యాన్నే

వ్యావహారికంగా 'వంచన చేయటానికి వీలుగా పేర్చిపెట్టుకున్న పేక ముక్కల దస్తా' ("the stacked deck") అని అనవచ్చు. భాషను "ఎన్నిక చేసుకో !" ("Choose !") అంటాం. కాని వెంటనే చేరుస్తాం. "అది ఈ సంకేతమే కావాలికాని మరొకటి కాదు" అని. జరిగిన ఎన్నికను కావాలనుకొన్నా ఏ వ్యక్తీ ఏవిధంగానూ మార్చలేడు. అంతేకాదు, సమాజమే తానై ఒక్కశబ్దాన్ని కూడా నియంత్రించ లేదు; అస్తిత్వంలో ఉన్న భాషకే అది బద్ధమై ఉంటుంది.

భాషను స్వచ్ఛమూ, సామాన్యమూ అయిన ఒక ఒప్పందంగా గుర్తించటం ఇకమీదట కుదరదు. సరిగా ఈ దృక్పథంనుంచే భాషాసంకేతం విశేషాసక్తిదాయకమైన అధ్యయన విషయం అవుతున్నది; ఎందుచేతనంటే, ఒక సమాజం అంగీకరించిన సూత్రం అందరూ సహించేదే కాని ధారాళంగా సమ్మతించేది మాత్రంకాదని చెప్పటానికి భాషే ఉత్తమమైన ఉపపత్తిని సమకూరుస్తుంది.

భాషా సంకేతాన్ని ఎందుకు మనము నియంత్రించలేమో మొదట చూద్దాం; ఆ తరవాత ఈ దృగ్విషయం వల్ల ఏర్పడే ముఖ్య పర్యవసానాలేమిటో సమీకరిద్దాం.

మనం ఏ కాలాన్ని ఎన్నుకొని చూసినా, ఎంత వెనక్కి వెళ్లినా భాష ఇంకా అంతకు ముందు కాలంనుంచి సంక్రమించిన వారసత్వంగానే ఎప్పుడూ కనిపిస్తుంటుంది. ఏదో ఒక ముహూర్తాన పదార్థాలకు పేర్లు ఏర్పరచటం, భావాలకు, ధ్వని ప్రతిరూపాలకు మధ్య ఒప్పందం రూపొందించడం అనేవి జరిగినట్లు ఒక చర్యను మనం ఊహించవచ్చు; అయితే అటువంటిచర్య ఎప్పుడూ నమోదై లేదు. అట్లాంటివేవో జరిగి ఉండాలన్న అభిప్రాయం సంకేతం యాదృచ్ఛిక స్వభావాన్ని గూర్చి మనకున్న సునిశితమైన ఎరుకవల్లనే కలిగింది.

భాష గిడిచిపోయిన తరాలనుంచి తమకు సంక్రమించినదేనని, ఆ విధంగానే దాన్ని స్వీకరించవలసి ఉన్నదని తప్ప అన్యవిధంగా దాన్నిగూర్చి ఏ సమాజానికీ వాస్తవానికి ఇప్పుడుగాని ఇంతకుముందుగాని తెలిసినట్లు లేదు. అందుకనే, భాషోత్పత్తికి సంబంధించిన ప్రశ్న మామూలుగా అనుకునేటంత ముఖ్యమైనదికాదు. అసలు ఆ ప్రశ్న వేయవలసినంత ప్రాముఖ్యం కూడా లేదు; భాషా శాస్త్రం కున్న నిజమైన ఏకైక లక్ష్యం ఉన్న భాషా విశేషపు (idiom) సాధారణ సక్రమ జీవితం మాత్రమే. ఏ భాషాస్థితి అయినా చారిత్రక శక్తులవల్ల ఉత్పన్నమైనదే. అందులోని సంకేతం ఎందుకు మార్చకూడదో, అంటే యాదృచ్ఛికంగా ఒకదాని బదులు ఇంకొకదానిని వాడటం ఎందుకు అసాధ్య మౌతుందో, ఆ శక్తులే వివరిస్తాయి.

భాష వారసత్వంగా సంక్రమించినది అనిచెప్పి అంతటితో దాన్ని వదిలివేస్తే ఏమీ వివరించినట్లు కాదు. అమలులో ఉన్న, వారసత్వంగా వచ్చిన సూత్రాలను అప్పుడప్పుడు ఎప్పుడూ మార్చనేకూడదా ?

ఈ ఆక్షేపణకు బదులు చెప్పాలంటే భాషను సామాజిక దృశ్యబంధ (Setting) లో ఉంచి, ఆ తరవాత ఏ ఇతర సామాజిక సంస్థ విషయంలో నైనా రూపొందించినట్లే ప్రశ్నను రూపొందించాలి. ఇతర సాంఘిక సంస్థలు ఎట్లా (తరతరాలకు) ప్రసారితాలు అవుతున్నాయి ? ఈ సాధారణవర్తియైన ప్రశ్నలో అవికారితకు సంబంధించిన ప్రశ్న ఇమిడిఉంది. మొట్టమొదట మనం ఆ ఇత సంస్థలకు అధికతరంగానో అల్పతరంగానో ఉన్న స్వతంత్రత ఎంతో నిర్ణ యించవలసి ఉంటుంది; నిర్ణీతమై ఉన్న సంప్రదాయానికీ, సమాజం స్వతంత్ర చర్యకు మధ్యఉన్న అనుపాతం (proportion) సంస్థకు, సంస్థకు వేరువేరుగా ఉన్నట్లు మనకు విశదం అవుతుంది. ఆ తరవాత ఒక సంవర్గానికి చెందిన సంస్థ(ల)లో ఒకరకం శక్తులకు మరోరకం శక్తులకంటె ఎక్కువో తక్కువో ప్రభావం ఉన్నట్లు కనుగొంటాము. అప్పుడు మళ్లా భాషదగ్గరికి వచ్చిచూస్తే భాషా ప్రసారానికి సంబంధించిన చారిత్రకకారకం ఎందుకు పూర్తిగా ప్రభావ వంతంగా ఉండి హఠాత్తుగా, విస్తృతంగా మార్పు రావటాన్ని నిషేధి స్తున్నది అనే ప్రశ్న వేయవలసి ఉంటుంది.

ఈ ప్రశ్నకు అనేక సంభావ్య సమాధానాలు ఉన్నాయి. ఉదాహర ణకు, తరం తరవాత వచ్చేతరం అలమరలో సొరుగుల మాదిరిగా ఒకదానిమీద ఒకటి పేర్చినట్లు ఉండవు; ఒకదానితో ఒకటి కలిసిపోయి చొచ్చుకొని పోయి నట్లు ఉంటాయి, ప్రతి తరంలోను రకరకాల వయస్సుల వాళ్ళు ఉంటారు; అందువల్ల భాషలో వచ్చే వికృతులు తీరాల అనుక్రమంతో ముడిపడి ఉండవు అన్న సత్యాన్ని పేర్కొనవచ్చు. మాతృభాష నేర్చుకోవటానికి అవసరమైన ప్రయత్నాలన్నిటినీ స్మరించుకొని సార్వత్రికమైన మార్పు అసాధ్యమన్న నిర్ణయానికి రావచ్చు. ఒక భాషావిశేషాన్ని సక్రియాత్మకంగా ఉపయోగించటంలో ఆలోచన (reflection) కు స్థానం ఉండదని కూడా చెప్పవచ్చు. మాట్లాడేటప్పుడు వక్తల మనస్సులలో భాషా సూత్రాలు మనస్సులో మెదులుతూ ఉండవు; అటువంటప్పుడు వాళ్ళు వాటిని మార్చటం ఎట్లా అని ప్రశ్న వేయవచ్చు. అథవా మెదులుతూ ఉన్నా జనం తాము పరిగ్రహించిన భాషతో సాధారణంగా తృప్తిపడి ఉంటారు గాబట్టి ఆ సూత్రాలను గూర్చిన స్పృహ వాళ్ళలో విమర్శనా దృష్టిని రేకెత్తించదు.

ఇంతవరకూ చేసిన ఆలోచనలు ముఖ్యాలే అయినా ప్రధాన విషయ సంబంధులు కావు. ఇక వివరించబోయేవి అంతకంటే ప్రాథమికాలు, సూటియైనవి. తక్కినవన్నీ వీటిమీదనే ఆధారపడి ఉంటాయి.

*1.* సంకేత యాదృచ్ఛిక స్వభావం. మార్పు సిద్ధాంతరీత్యా సంభవమేనన్న విషయాన్ని మనం పైన అంగీకరించవలసివచ్చింది; మరికొంత ఆలోచిస్తే, సంకేతం యాదృచ్ఛిక స్వభావమే నిజానికి భాషను వికృతీకరించే ప్రయత్నాలనుంచి పరిరక్షిస్తున్నదని తెలుస్తుంది. భాషను గూర్చి ప్రజలకు ఇప్పుడున్నదానికంటె ఎక్కువ స్పృహ ఉన్నాకూడా దాన్ని ఎట్లా చర్చించ

వలెనో వాళ్ళకు తెలియదు. ఏ విషయంపైనన్నా చర్చ జరగాలంటే అందుకు తగిన ఆధారం ఉండవలసి రావటమే అందుకు కేవలం కారణం. మాట వరసకు ఏక వివాహ (mono gamous) పద్ధతి మంచిదా బహు వివాహ (poly gamous) పద్ధతిమంచిదా అన్న చర్చవస్తే ఉభయపక్షాలను సమర్థిస్తూ వాదించటానికి అవకాశం ఉన్నది. ప్రతీకల వ్యవస్థను గురించీ వాదం జరపవచ్చు; సంకేతిత పదార్థంతో ప్రతీకకు హేతుబద్ధమయిన సంబంధం ఉంది గనక (చూ. మొదటిభాగం: అధ్యాయం I, నియమం II, సంకేతం యాదృచ్ఛిక స్వభావం.), కాని భాష యాదృచ్ఛిక సంకేతాలతో కూడిన వ్యవస్థ కావటంచేత చర్చకు తావిచ్చే ఆధారంకాని స్థిరమైన భూమిక గాని లేదు. sister కంటె soeur గాని boeuf కంటె ochs గాని ఇట్లా మేలయినవని చెప్పవలసిన కారణం లేదు.

*2. ఏ భాషనైనా రూపొందించటానికి అవశ్యకమైన సంకేత బాహుళ్యం* (multiplicity). భాషలో మార్పును నిరోధించే మరొక ముఖ్యాంశం భాష రూపొందటంలో విధిగా పని పడే సంకేతాల బహు సంఖ్యాకత. ఇరవై నుంచి నలభై దాకా అక్షరాలతో కూడిఉంటే ఒక లేఖన వ్యవస్థస్థానే అవసరమైతే మార్చి మరోవ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చు, మూలకాల సంఖ్య పరిమితంగాఉన్నట్లయితే అట్లాగే మార్పుచేసుకోవచ్చు, కాని భాషాసంకేతాలు అసంఖ్యాకంగా ఉంటాయి.

*3. వ్యవస్థలోని అతి సంకీర్ణత.* భాష ఒక వ్యవస్థ, ఈ ఒక్క విషయంలోను (ముందుముందు మనం చూడబోతున్నట్లు) భాష సంపూర్ణంగా యాదృచ్ఛికం కాదు, కొంతవరకు తర్కం (logic) దానిని నియమిస్తుంది. ఈ విషయంలో కూడా దాన్ని పరివర్తన చేయటానికి ప్రజాబాహుళ్యం అసమర్థమని స్పష్టపడుతుంది. ఈ వ్యవస్థ బాగా తరిచి ఆలోచిస్తేనే తప్ప అర్థంకాని ఒక సంకీర్ణ యంత్రాంగం; దాన్ని నిత్యమూ ఉపయోగించే వాళ్ళకే అది అంతుచిక్కదు. నిపుణులు (specialists), వ్యాకర్తలు, తార్కికులు మొదలైన వాళ్లు కల్పించుకుంటే మాత్రమే దానిలో మార్పు సాధ్యమౌతుంది. కాని వాళ్ళు చేసిన యత్నాలూ విఫలం కావటమే అనుభవంలో ఉంది.

*4) నవప్రవర్తనం (innovation) పట్ల సాముదాయిక ఉదాసీనత (inertia).* భాష సర్వవేళలా సర్వులకూ సంబంధించినది - ఇది అత్యంత ముఖ్యమైన విషయం; సమాజమంతటా అభివ్యాప్తమై ఉండి సమాజం చేత నడపబడే భాష అందరూ అనుదినమూ వాడేటటువంటిది. ఈ విషయంలో మాత్రం తక్కిన వ్యవస్థలకు భాషకు మధ్య ఎటువంటి సాపత్యమూ కుదరదు స్మృతి విధులు, మత కర్మకాండ, నావిక సంకేతాలు మొదలైనవి ఏకకాలంలో కొందరు వ్యక్తులకు మాత్రమే, అదీ కొంత కాలం పాటు మాత్రమే వర్తిస్తాయి : భాష, అట్లా కాకుండా, అందరికీ, అన్నివేళలా వర్తిస్తుంది. అందుకనే దానిమీద యావన్మంది ప్రభావమూ పడుతుంది. భాషలో విప్లవాత్మకమైన మార్పు సంభవం

కాదని చెప్పటానికి ఈ ముఖ్య సత్యమే చాలు. సామాజిక వ్యవస్థ లన్నిటిలోకి భాషే చొరవ దీసుకోవటానికి మిక్కిలి అననుకూలమైనది. భాష సామాజిక జీవితంతో మేళనం పొందుతుంది. అయితే సామాజిక జీవితంలోని నిసర్గ ఉదాసీనత భాష యథాస్థితి పరిరక్షణకు ఒకముఖ్యశక్తిగా పనిచేస్తుంది.

అయితే భాష సామాజిక శక్తుల ద్వారా ఉత్పన్నమైనది అని చెప్పినంత మాత్రాన అది అస్వంతంత్రము (unfree) అని స్పష్టంగా నిరూపించినట్లు కాదు. భాష ఎప్పుడూ గతకాలపు వారసత్వమేనన్నమాట జ్ఞాపకం ఉంచుకొని, ఈ సామాజిక శక్తులు కాలంతో ముడిపడి ఉన్నాయని చేర్చవలసి ఉంటుంది. సాముదాయికత అనే బరువు మాత్రమే కాక కాలంకూడా భాషను అదుపులో ఉంచుతుంది. ఈ రెంటికీ అవినాభావత ఉంది. అనుక్షణమూ గతకాలంతోటి సంఘటితంగా ఉండటం ఈప్సితం (cho:ce) స్వతంత్రతకు ప్రతిబంధకమౌతుంది. మనం మనిషి (man) అనీ కుక్క (dog) అనీ అంటాం. సమీకృత దృష్టితో చూస్తే, ఈప్సితాన్ని స్వతంత్రంగా ఉంచే యాదృచ్ఛిక సంప్రదాయం, ఈప్సితాన్ని స్థిరీకరించే కాలం ఈ రెండు పరస్పర ప్రతిపక్ష శక్తులకుమధ్య ఉన్న బంధాన్ని ఇది ఏమీ నివారించటం లేదు. సంకేతం యాదృచ్ఛికం; కనక సంప్రదాయాన్ని తప్ప మరే ఇతర సూత్రాన్ని అది అనుసరించదు. అది సంప్రదాయంమీద ఆధారపడి ఉన్నది; కనక అది యాదృచ్ఛికము.

## 2. పరిణామ శీలత (MUTABILITY)

భాష అవిచ్ఛిన్నత (continuity) ను భద్రపరిచే కాలం ముందు చెప్పిన దానికి విరుద్ధంగా కనబడే మరో ప్రభావాన్ని కూడా నెరపుతుంది; అది భాషా సంకేతాలలో అంతో ఇంతో సత్వరంగా వచ్చే పరిణామం. అందువల్ల, ఒక విధంగా చూస్తే సంకేతం అవికారిత గూర్చి, పరిణామ శీలత గూర్చి కూడా మనం చెప్పుకోవచ్చు.[3]

చరమ విశ్లేషణలో తేలేది ఈ రెండు యథార్థాలు ఒకదానిపై ఒకటి అధారపడినవనే: సంకేతం తన్నుతాను శాశ్వతం చేసుకుంటుంది కాబట్టి మార్పుకు తావిస్తుంది. మార్పు అంతటిలోను ప్రాధాన్యం వహించేది పాత పదార్థం విడవకుండా కొనసాగటమే; గతాన్ని లక్ష్యపెట్టక పోవటం సాపేక్షకమైనది అంశం. అందువల్లనే పరిణామ నియమం అవిచ్ఛిన్నతా నియమం మీద ఆధారపడి ఉంటుంది.

---

3. భాషకు పరస్పర విరుద్ధమైన రెండు గుణాలు ఉన్నటు చెప్పినందుకు ససూర్ మాటలలో అతార్కికతగాని, విరోధాభాసం (Paradox) గాని ఉన్నదని తప్పు పట్టటం సరికాదు. కొట్టవచ్చినట్లుగా ఉన్న రెండు వ్యతిరేక పదాలను వాడటంద్వారా వక్తలకు భాషనుమార్చే సామర్థ్యం లేకపోయినా భాష మారుతూనే ఉంటుందని ససూర్ గట్టిగా నొక్కి చెప్పదలుచుకున్నాడు. అది స్పష్టగ్రాహం కాకపోవచ్చు (intangible) కాని మార్పుచెందనిది మాత్రంకాదు. (సం)

కాలంలో మార్పు అనేక రూపాలను పొందుతుంది. వాటిలో దేని మీదనైనా ప్రధానమైన ఒక భాషాశాస్త్రాధ్యాయాన్ని వ్రాయవచ్చు, వివరాల జోలికి పోకుండా, ఏయే విషయాలను రేఖామాత్రంగా చెప్పుకోవచ్చునో చూద్దాము.

మొదట, శబ్దపరిణామం అనేదానికి మనం చెప్పుకునే అర్థం ఏమిటో ఖచ్చితంగా అనుకుందాం. అది సంకేతకంలో వచ్చిన ధ్వని పరిణామానికి గాని లేదా సంకేతితభావాన్ని ప్రభావితంచేసిన అర్థం విపరిణామానికి గాని ప్రత్యేకంగా సంబంధించినదని ఎవరైనా అనుకోవచ్చు. ఈ దృక్పథం సమగ్రం కానేరదు. మార్పును తెచ్చే శక్తులు ఏవైనప్పటికీ. అవి విడివిడిగా పనిచేసినా, కలిసి ఒకటిగా పనిచేసినా వాటి పర్యవసానం '*సంకేతిత, సంకేతకాల మధ్య ఉండే సంబంధంలో పరివృత్తి (shift)* ని' తేవటమే.

కొన్ని ఉదాహరణలు; లాటిన్ *necāre* 'చంపటం' (kill) ఫ్రెంచ్‌లో *noyer* '(నీటిలో) ముంచటం' (drown) అయింది. ధ్వని ప్రతిరూపమూ, భావమూ రెండూ మారినాయి; ఈ దృగ్విషయంలోని రెండు భాగాలను పృథక్కరించటం నిష్ప్రయోజనం. ఉద్దేశానికి (idea), సంకేతానికి మధ్యన ఉన్న బంధం శిథిలమైందనీ, వాటి సంబంధంలో పరివృత్తిఏర్పడిందనీ మొత్తంమీద చెబితేచాలు. ప్రాచీన లాటిన్‌లోని *necāre* ను ఫ్రెంచ్ *noyer* తో పోల్చి చూసే బదులు అయిదారు శతాబ్దాలనాటి 'ముంచటం' (drown) అని అర్థమిచ్చే *necare*తో పోల్చి చూస్తే పరిస్థితి భిన్నంగా ఉంటుంది. అయితే ఇక్కడకూడా సంకేతకంలో చెప్పుకోదగ్గ మార్పు లేకపోయినా ఉద్దేశానికీ, సంకేతానికీ మధ్యనఉన్న సంబంధంలోమాత్రం పరివృత్తి రానేవచ్చింది.[4]

పూర్వ జర్మన్‌లోని *dritteil* 'మూడోభాగం' (one - third) ఆధునిక జర్మన్ Drittel అయింది. ఇక్కడ భావం మారకుండా అట్లాగే ఉన్నా, సంబంధం మటుకు రెండు విధాలుగా మార్పు పొందింది; సంకేతకం ఒక వస్త్వంశం (material aspect) లో మాత్రమే కాక వ్యాకరణ రూపంలోకూడా మార్పు పొందింది. ఆధునిక రూపంలో *Teil* 'భాగం' ('part') అనేది అంతర్నిహితంగా లేదు; *Drittel* అనేది సరళశబ్దమైంది ఏదోఒక విధంగా సంబంధంలో పరివృత్తి ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది.

ఆంగ్లో శాగ్జన్ లోని ప్రాక్ సారస్వత (preliterary) రూపం *fot* 'పాదం' (foot) అట్లాగే మిగిలిపోయిందికాని దాని బహువచన రూపం *fōti* మాత్రం fet (ఆధునికాంగ్లరూపం feet)గా మారింది. దీనిలో ఇమిడి ఉన్న తక్కిన మార్పులన్నీ అటుంచినా ఒకటి మటుకు నిశ్చితం: వాటి సంబంధంలో

4. 1911 లో మే నుంచి జులై దాకా పాత పారిభాషిక పదాలను (idea. sign) కొత్తవాటిని (signified, signifier) అటూ ఇటూ మార్చి వాడినాడు [అను.]

పరివృత్తి ఏర్పడింది. ధ్వని సారాంశానికి (Substance) భావానికి మధ్య ఇతర విధాల సంవాదాలు రూపొందినాయి.

సంకేతితానికి, సంకేతానికి మధ్య ఉన్న సంబంధాన్ని అప్పటప్పటికి పరివృత్తిచేసే శక్తుల నుంచి పరిరక్షించు కోగల శక్తి భాషకు మౌలికంగాలేదు. భాషా సంకేతం యాదృచ్ఛిక స్వభావం కలది కావటంవల్ల ఏర్పడిన పర్యవసానాలలో ఇది ఒకటి.

మానవుల తక్కిన వ్యవస్థలు - ఆచారాలు, న్యాయసూత్రాలు మొ॥- ఇట్లాకాదు; అవి పదార్థాల స్వాభావిక సంబంధాల మీదనే అవన్నీ ఈ పద్భేదాలతో ఆధారపడినవి.అవశ్యంగా అవి సాధించదలుచుకున్న ప్రయోజనాలనుదృష్టిలో పెట్టుకొని రూపొందించిన సాధనాలను అనుసరించినవి. వస్త్రధారణలోని పోకులు కూడా పూర్తిగా యాదృచ్ఛికమైనవికావు. మానవశరీరం తప్పనిసరిచేసే కొన్ని నిబంధనలకు లోబడే ఏవో కాస్త మార్పులు చేసుకోగలుగుతాం. భాష కావలసిన సాధనాలను సమకూర్చుకునే ఎన్నికలో పరిమితులేవీ లేవు;ఎందుకంటే, ఫలానిఉద్దేశాన్ని ఫలానిధ్వన్యనుక్రమంతోనిర్దేశించి తీరాలన్న కట్టుబాటు విధించే దేదిలేదు.

భాష అనుభూత (genuine) వ్యవస్థేనని నొక్కిచెప్పటానికి విట్నీ (whitney) సంకేతాల యాదృచ్ఛిక స్వభావాన్నే ఎంతో సమంజసంగా ఆధారంగా గ్రహించినాడు; అట్లా చెయ్యటంద్వారా అతడు భాషాశాస్త్రాన్ని సముచితమైన దారిలో పెట్టినాడు. అయితే అతడు ఆ దారినే మరికాస్త ముందుకు పోయి తక్కిన అన్ని వ్యవస్థలనుంచి భాషను మౌలికంగా వేరుచేసి ఉంచేది దానిలోని యాధృచ్ఛికతే అన్న విషయాన్ని గమనించలేదు. భాష క్రమపరిణామం చెందే పరిస్థితిని గమనిస్తే ఇది స్పష్టమౌతుంది. అంతకంటే సంకీర్ణంగా ఉండేది మరొకటిలేదు. సాంఘిక శక్తి, కాలం - ఈ రెంటి నుంచీ ఉపలబ్ధమయ్యేది కావటంచేత దానిలో ఏ భాగాన్ని ఎవరూ మార్చలేరు. అంతేకాకుండా, ధ్వని పదార్థమూ ఉద్దేశాలమధ్య ఎటువంటి సంబంధాన్నైనా స్థాపించవచ్చునన్న స్వాతంత్ర్యం సిద్ధాంతరీత్యా భాషాసంకేతాల యాదృచ్ఛికత నుంచి క్రమాగతమౌతుంది (entails). ఫలితంగా, సంకేతంలో కలిసి ఉన్న రెండు మూలకాలలో ప్రతి ఒకటీ మరెక్కడా కని విని ఎరుగనంతగా జీవంతాల్చి ఉంటుంది. భాష కూడా ధ్వనులనుగాని, అర్థాలనుగాని మార్చగలిగిన అన్ని శక్తుల ప్రభావంవల్ల (నే) మారటంగాని, అంతకంటె మేలుగా చెబితే పరిణామం పొందటంగాని జరుగుతుంది. పరిణామం అనివార్యం; ఏ భాషకాని దానినుంచి తప్పించుకున్నట్లు నిదర్శనంలేదు. కొంత కాలం గడిచిన మీదట, కొన్ని స్పష్టమైన పరివృత్తులను నమోదు చేయగలుగుతావు.

పరిణామశీలత ఎంత అపరిహార్యమైన దంటే కల్పిత భాషలు సైతం దానిని తప్పించుకోలేవు. ఒకభాషను ఎవరు సృష్టించినా సరే, అది నిత్య వ్యవహారంలో లేనంత వరకే దానిని నియంత్రించగలుగుతారు. తన ప్రయోజనాన్ని అది నెరవేర్చి ప్రతిఒక్కరి సొత్తూ కాగానే ఆ నియంత్రణ ఇకపోతుంది. ఉదాహ

రణకు, ఎస్పరేంటో (esperanto) నే తీసుకోండి. అదే నెగ్గినిలబడితే, అనుల్లం ఘ్యమైన ఈ సూత్రాన్నుంచి తప్పించుకోగలదా? ఒకసారి వ్యవహారంలోకి తీసుకు వచ్చిన తరవాత ఎస్పరేంటో సంపూర్ణ సంకేత శాస్త్ర సంబంధి జీవితంలో ప్రవే శిస్తుంది. అప్పుడు దానిని నిర్మించటంలో వినియోగపడిన తార్కిక సూత్రాలతో ఏ మాత్రమూ పొందికలేని సూత్రాలను అనుసరించిన పద్ధతిలో అది ప్రసారిత మౌతుంది; అప్పుడిక వెనక్కి తిరిగిపోయే వీలే ఉండదు. రాబోయే తరాలవారు ఉన్నది ఉన్నట్లుగానే స్వీకరించి తీరాలన్న దృక్పథంతో ఒక స్థిరభాషను ప్రవే శపెట్టడం కోడి బాతుగుడ్డు పెట్టి పొదగాలని సూచించటమే. అట్లా ప్రవేశ పెట్టిన భాషఅన్ని భాషలనూ చుట్టబెట్టే మహా ప్రవాహవేగంలో దిక్కు మొక్కు లేకుండా కొట్టుకు పోతుంది.

సామాన్య సంకేత శాస్త్రసూత్రమొకటిసంకేతాలను శాశిస్తుంది:కాలం లోని అవిచ్ఛిన్నత కాలంలోని మార్పుతో కూడి ఉంటుకిది. (Continuity in-time is coupled to change in time) ఈ విషయం లేఖన వ్యవస్థల వల్ల బధిర మూకుల వాగ్వ్యవహారం మొదలైన వాటివల్ల ధృవపడుతున్నది.

అయితే మార్పుచెందే అవసరానికి ఊతనిస్తున్నదేది? అవికారిత నియమం గూర్చి వ్రాస్తున్నప్పటి అంత విశదంగా ఈ అంశంమీద లేనని నన్ను తప్పు పట్ట వచ్చు. అందుకు కారణం మార్పుకు సంబంధించిన వివిధ శక్తులను వివక్షించక పోవటమే. అవి ఎంతవరకు అవశ్యకాలో గ్రహించటానికి వాటిలో ఉన్న మహత్తర వైవిధ్యాన్ని పరిశీలించ వలసి ఉంటుంది.


అవిచ్ఛిన్నతకు గల కారణాలు పరిశీలకుని అందుబాటులో ఉన్నంత వరకు ప్రాగనుభవ వేద్యాలే (apriori), కాని కాలంలో వచ్చేమార్పులు మాత్రం కావు. దీన్ని గూర్చిన సంపూర్ణ చర్చకు ఇది తావుకాదు. సాధారణంగా సంబం ధాలలో ఏర్పడే పరివృత్తి వరకు పరిమితం చేసుకోవటం మంచిది. కాలం అన్ని టినీ మారుస్తుంది. విశ్వజనీనమైన ఈ సూత్రంనుంచి భాషమటుకు ఎందుకు తప్పించుకోవాలో కారణమేదీలేదు.

మనం చేసిన చర్చలోని ప్రధానాంశాలను ఒకసారి సమీక్షించుకొని వాటిని ప్రవేశికలో రూపొందించిన సూత్రాలతో అన్వయిద్దాం.

(1) నిష్ఫల శబ్దయుక్తమైన నిర్వచనాలను పరిహసించి వాగ్వ్యవ హారం నిరూపించే సంపూర్ణ దృగ్విషయంలో మొదట మనం రెండు భాగా లను వేర్పరిచాం: భాష, భాషణం. భాష వాగ్విరహితమైన భాషణం. వ్యక్తి అర్థంచేసుకోవటానికి, అర్థంకావటానికి అవకాశమిచ్చే భాషాభ్యాసాల(Linguistic habits) సమస్త సమితిభాష.

(2) అయితే ఈ నిర్వచనంకూడా భాషను సామాజిక సందర్భానికి బాహ్యంగానే ఉంచుతున్నది. వాస్తవికతలోని వైయక్తిక విభాగాన్నిమాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నది కనుక భాష కల్పితమైనదేదో అన్నట్లు చూపుతు న్నది; భాషాసిద్ధి (realization) కి వక్తల సమాజం (masse Parlante) ఆవశ్య


కం. పైకిఎట్లా కనిపించినా, సంకేతశాస్త్ర సంబంధి దృగ్విషయం కావటంచేత సామాజిక యాథార్థ్యంనుంచి విడిగాభాషకు మనుగడలేదు. భాషకున్న సామాజిక స్వభావం దాని ఆంతర లక్షణాలలో ఒకటి. ఈ కింద పటంలో చూపినట్లుగా అందులోఉన్న రెండు అవిభాజ్య వస్తువులు భాషకు ఒక సంపూర్ణనిర్వచనాన్ని ఇవ్వటంలో క్లిష్టత కలిగిస్తాయి.




అయితే, ఈ వర్ణించిన పరిస్థితులలో భాష సజీవంగా ఉన్నట్లు కాలేదు- జీవసామర్థ్యం (potential life)తో మాత్రమే ఉంది; మనం సామాజిక యథార్థ్యాన్ని మాత్రమే పరిగణనలోకి గ్రహించాం కాని చారిత్రక యాథార్థ్యాన్ని కాదు.

3) భాషాసంకేతం యాదృచ్ఛి;కం ఇప్పుడు నిర్వచించిన ప్రకారం భాష, సహేతుకతా నియమం పైనవే ఆధారపడి ఉండటంవల్ల, స్వతంత్రమూ ఇచ్ఛానుగుణంగా వ్యవస్థీకరించదగినదే అయిన ఒక వ్యవస్థ అనిపిస్తుంది. విడిగా గ్రహించి పరిశీలిస్తే, దాని సామాజిక స్వభావం ఈ దృక్పథాన్ని నిశ్చింతగా తోసివెయ్యలేదు. సామాజిక మనస్తత్త్వం కేవల తార్కికతమీద ఆధారపడి పని చేయదనటం నిర్వివాదాంశం; వ్యక్తులమధ్య వాస్తవిక సందర్భాలలో సహేతుకతను తోసి రాజనే అంశాలనన్నిటినీ పరిగణించవలసి ఉంటుంది. కావలసిన వాళ్ళు కావలసినట్లుగా మార్చివెయ్యటానికి అనువైన సాధారణ ఆచారం కాకుండా భాషను అట్టిపెట్టేది దాని సామాజిక స్వభావంకాదు; సామాజిక శక్తితో కలిసి పనిచేసే కాలప్రభావం అనిచెప్పవచ్చు. కాలాన్ని వదిలివేస్తే,భాషా యాథార్థ్యాలు అసమగ్రమై, సిద్ధాంత నిర్ణయం అసాధ్యమౌతుంది.

వక్తలసమాజాన్ని వదిలివేసి, కాలాన్ని మాత్రమే అన్వయించిచూస్తే- అనేక శతాబ్దాలుగా జీవిస్తున్న ఏకైకవక్తను ఊహించి చూడండి- బహుశః భాషలో మార్పేది కనబడకపోవచ్చు. కాలం భాషను ప్రభావితం చెయ్యక పోవచ్చు. విపర్యయంగా కాలాన్ని పరిగణించకుండా వక్తలసమాజాన్ని మాత్రమే పరిగ్రహిస్తే, భాషను ప్రభావితంచేసే సామాజిక శక్తుల ప్రభావాన్ని మనం గమనించలేకపోతాం. కనుక, అసలైన యాథార్థ్యాలను చూపాలంటే మన ముందటి పటానికి కాలగమనాన్ని కూడాసూచించేసంకేతాన్ని చేర్చవలసి ఉంటుంది.




ఇప్పుడిక భాషస్వతంత్రం కాదు; సామాజిక శక్తులు దానిపయిన తమ ప్రభావాన్ని ప్రసరింపజేసే వీలు కాలం ప్రసాదిస్తుంది. స్వేచ్ఛను రద్దుపరిచే అవిచ్ఛిన్నతా సూత్రం దగ్గరగా ఇది మనలను చేరుస్తుంది. అయితే, అవిచ్ఛిన్నత అవశ్యంగా మార్పును, సంకేతిత, సంకేతికాలమధ్యన ఉండే సంబంధంలో రకరకాల స్థాయులలో పరివృత్తులను కొని తెస్తుంది.

అధ్యాయం - III

# స్థితిశీల, వికసనశీల భాషాశాస్త్రం

## ( STATIC AND EVOLUTIONARY LINGUISTICS )

### 1. మూల్యసంబంధులైన శాస్త్రాలన్నింటిలోని అంతర్ద్వంద్వతలు


కాలం అనే కారకం (factor) భాషా శాస్త్రానికి విలక్షణమైన ఇబ్బందులనుసృష్టిస్తుందనీ, భాషా శాస్త్రానికి పూర్తిగా విభిన్న దిశలకు దారి తీసే రెండు మార్గాలను నిర్దేశిస్తుందనీ చాలా కొద్దిమంది భాషా శాస్త్రజ్ఞులు మాత్రమే అనుమానించగలుగుతారు.

మౌలికమైన ఈ ద్వంద్వత చాలా ఇతర శాస్త్రాలకు వర్తించదు. కాలం వాటి పయిన ప్రత్యేక ప్రభావాన్ని కనబరచదు. నక్షత్రాలు చెప్పుకోదగిన మార్పులకు లోనవుతాయని ఖగోళశాస్త్రం గుర్తించింది. కాని అందుమూలంగా ఆ శాస్త్రం రెండు ప్రత్యేక శాస్త్రాలుగా చీలిపోవలసిన ఆవశ్యకత ఏర్పడలేదు. భూవిజ్ఞాన శాస్త్రం అనుక్షణమూ అనుక్రమాలను (successions) పరిశీలిస్తుంది; అయితే అంతమాత్రాన అందులోని స్తరాల అధ్యయనం మౌలికంగా విశిష్టమైన నూతనశాస్త్రం కాలేదు న్యాయశాస్త్రంలోనూ వర్ణనాత్మక శాస్త్రవిభాగం, చారిత్రకశాస్త్రవిభాగం ఉన్నాయి; ఇది పరస్పర విలక్షణత ఉన్నవని ఎవరూ అనరు. రాజ్యాల రాజకీయ చరిత్ర కాలగమనంలో ఆవిష్కృతమయ్యేదే; అయితే అందులోని ఒకానొక యుగం గూర్చి వర్ణన చేసే చరిత్రకారుడు చరిత్రను విడిచివేసి తనకృషి సాగించడు దీనికి విపర్యయమైనది రాజకీయ సంస్థలకు (institutions) సంబధించిన శాస్త్రం ప్రధానంగా వర్ణనాత్మకమైనది, కాని అవసరం పడినప్పుడు దాని సంఘటితత్వాన్ని చెడగొట్టుకోకుండానే సులువుగా చరిత్రసంబంధి ప్రశ్నలకు సమాధానం చెప్పగలదు.

ఇందుకు విరుద్ధంగా, ఆర్థికశాస్త్రాలమీద ఆ ద్వంద్వత తన ప్రభావం ఒత్తిడిని ఇప్పటికే తేగలుగుతున్నది. ఇతర శాస్త్రాలలోకంటే భిన్నంగా రాజకీయ ఆర్థిక శాస్త్రం; ఆర్థిక చరిత్ర ఒకేశాస్త్రంలో విడివిడిగా ఉంటే రెండు పృథక్ శాస్త్రవిభాగాలైపోయినాయి; ఈ విషయాలపై ఇటీవల వెలువడిన గ్రంథాలు ఈ వివక్షితను స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక శాస్త్రవేత్తలు ముందుకు సాగిపోతూ తమకు తెలియకుండానే ఒక ఆంతర ఆవశ్యకతకు తలలొగ్గుతున్నారు. అట్లాంటి అవశ్యకతే దేనినియమం దానికిఉన్న రెండు విభాగాలుగా మనం భాషాశాస్త్రాన్ని విభజించవలసిన పరిస్థితి కల్పిస్తున్నది. రాజకీయార్థిక

శాస్త్రంలో మాదిరిగానే మనకుకూడా ఇక్కడ 'మూల్యం' (Value) అనే అభిప్రాయం ప్రసక్తమౌతున్నది; ఈ రెండు శాస్త్రాలలోను 'విభిన్న క్రమాలకు చెందిన పదార్థాలకు సమత్వం కలిగించే వ్యవస్థ' (*system for equatihg things of different orders*) తోచే ప్రమేయం ఉంది. ఒక దానిలో ఆ పదార్థాలు శ్రమ, వేతనాలు కాగా రెండవదానిలో సంకేతిత, సంకేతకాలు.

సరిగా ఏ నిరూపకాల (co—ordinates) ననుసరించి వస్తు విషయం విన్యసించటం జరుగుతున్నదో ఆ నిరూపకాల గూర్చి మరింత నిష్కర్షగా సూచించటం అన్నిశాస్త్రాలకు లాభసాటిగా ఉంటుందన్నమాట నిశ్చితం. సర్వత్రా, ఈ కింది చిత్రంతో సూచించినట్లుగా ఈ రెండు అక్షరాలను వివక్షితం చేసి నిర్దేశించాలి. 1) ఏకకాలికతల అక్షం (AB), (the axis of simultaneities) – ఇది సహజీవనంలో ఉన్న పదార్థాలమధ్య సంబంధాలను తెలుపుతుంది: దీనిలోనుంచి కాలం కలిగించుకొనే జోక్యం పరిహరించటం జరుగుతుంది. 2) అనుక్రమాల అక్షం (CD) (the axis of sucessions) - దీనిపయిన ఒక పర్యాయం ఒక్క పదార్థాన్నే పరిగణించవలసి ఉంటుంది. కాని మొదటి అక్షంపయిన ఉన్న విషయాలన్నిటికీ వాటి మార్పులతో సహా దీనిపయిన స్థానం ఉంది.




మూల్యాలకు సంబంధించిన ఏ శాస్త్రానికైనా ఈ వివక్ష ఆచరణ రీత్యా అవసరమే: కొన్ని సందర్భాలలో ఇది విధిగా కూడా అవసరం అవుతుంది. నిరూపకాక్షాలు రెండింటినీ పరిగణనలోకి తీసుకోకుండా యథాస్థిత (per se) మూల్యాల వ్యవస్థకూ, కాలానికి సంబంధించి ఉన్నప్పుడుండే ఆ మూల్యాలకూ మధ్యన ఉండే విభేదాన్ని పాటించకుండాను ఈ క్షేత్రాలలో విద్వాంసులు తమ పరిశోధనను వ్యవస్థీకరించుకోలేరు.

భాష పరిశుద్ధమూల్యాల (pure values) వ్యవస్థ; ఆ మూల్యాలను నిర్ణయించేది పదాల తాత్కాలికమైన అమరిక తప్ప మరొకటికాదు. అందుచేత ఈ వివక్ష భాషాశాస్త్రజ్ఞునికి తక్కిన వాళ్లందరికంటెకి మరీ ముఖ్యమౌతుంది. మూల్యం అనుక్షణం సహ అస్తిత్వం ఉన్న మూల్యాల వ్యవస్థపైన ఆధారపడి ఉంటుందన్నమాట జ్ఞాపకం పెట్టుకుంటే మూల్యాన్ని – అది ఆర్థికరంగంలో

మాదిరిగా పదార్థాలలోను, వాటి సహజ సంబంధాలలోను ఏదో ఒకవిధంగా వేరూని ఉన్నంతవరకు (ఉదాహరణకు నివేశన భూమి (plot of ground) మూల్యం దాని ఉత్పాదకతతో ముడిపడి ఉంటుంది) - కాలంలో కొంతవరకు గుర్తించవచ్చు. పదార్థాలతో దానికి ఉన్న సంబంధం తప్పనిసరిగా దానికి సహజమైన ఆధారాన్ని కల్పిస్తుంది; అటువంటి మూల్యాలమీద ఆధారపడి చేసిన నిర్ణయాలు అందువల్ల పూర్తిగా యాదృచ్ఛికంగా ఎన్నటికీ ఉండవు; వాటి చరశీలత పరిమితం. అయితే, సహజ దత్తాంశాలకు భాషాశాస్త్రంలో స్థానం లేదని మనం ఇంతకుముందే అనుకున్నాం.

మూల్యాల వ్యవస్థ సంకీర్ణమూ దృఢవ్యవస్థీకృతమూ అయినకొద్దీ సంకీర్ణతను బట్టేదానినిఈ రెండు నిరూపకాలను అనుసరించి అధ్యయనం చేయటం మరీ అవసరమవుతుంది. ఈ అంశం భాషావిషయంలో ఉన్నంతగా మరే ఇతర వ్యవస్థలోను మూర్తీభవించి ఉండదు. మరెక్కడా ఇంత ఖచ్చితమయిన విలువలు ప్రసక్తంకావటం కాని ఇంత దృఢంగా పరస్పరాశ్రయత ఉన్న ఇంత పద బాహుళ్యంగాని, ఇంతవైవిధ్యంగాని కనబడదు. భాష అవిచ్ఛిన్నతకు హేతువులు వివరించటంలో ఈ వరకే పేర్కొన్న సంకేత బాహుళ్యం మూలంగా కాలం లోను, వ్యవస్థలోను ఉండే సంబంధాలను ఏకకాలంలో అధ్యయనం చేయటం పూర్తిగా అసాధ్యం అవుతుంది.

రెండురకాల భాషాశాస్త్రాలను విడివిడిగా గుర్తించటానికి గల హేతువులు స్పష్టమైనాయి. ఈ శాస్త్రాలకు ఏమిపేర్లు పెట్టాలి ? ఉన్నపదాలేవీ కూడా ఈ వివక్షను నిశితంగా వ్యక్తంచేసేవికావు. 'భాషాశాస్త్ర చరిత్ర' (Linguistic History), 'చారిత్రక భాషాశాస్త్రం' (Historical Linguistics) అనేవి చాలా అస్పష్టం (Vague)గా ఉన్నాయి. రాజకీయ చరిత్ర అన్నప్పుడు సన్నివేశాల కథనంతో పాటుగా వివిధ యుగాల వర్ణనకూడా అందులో ఉండటంచేత అధ్యేత (student) తాను భాషను కాలనిరూపకాక్షం వెంబడి అధ్యయనం చేస్తున్నారని భావించి వరుసక్రమంలో దాని వివిధ స్థితులను వర్ణించవచ్చు; కాని. ఇందుకు భాషను ఒక స్థితినుంచి మరొక స్థితికి తీసుకొని వెళ్ళే దృగ్విషయాల ప్రత్యేక అధ్యయనం అవసరం. 'వికసనం' (*Evolution*), 'వికసనశీల భాషాశాస్త్రం' (*evolutionary linguistics*) అనేవి అంతకంటే ఎక్కువ విస్పష్టం (Precise)గా ఉన్నాయి; అందుకని ఈ పదాలనే తరుచు ఉపయోగిస్తాను. దీనికి విరుద్ధంగా 'భాషాస్థితులశాస్త్రం' (science of *language states* [*é tats de langue*]) లేదా 'స్థితిశీలభాషాశాస్త్రం' (*Static Liuguistics*) అని చెప్పుకోవచ్చు.

ఒకే విషయానికి సంబంధించిన రెండు క్రమాల దృగ్విషయాల ప్రతియోగితను, పరస్పరాభిగమనాన్ని (crossing) మరింత స్పష్టంగా సూచించే నిమిత్తం 'ఏకకాలిక' (*synchronic*), 'భిన్నకాలిక' (*diachronic*) భాషాశాస్త్రాలు అని అనటం బాగుంటుందని నాభావం. మనశాస్త్రంలో స్థితికి సంబంధించినదంతా ఏకకాలికం; వికసనశీలకు సంబంధించినదంతా భిన్నకాలికం. అట్లాగే 'ఏకకాలి

కత' (*synchrony*) 'భిన్నకాలికత' (*diachrony*) వరుసగా భాషాస్థితిని, వికసన దశను సూచిస్తాయి.

## 2. అంతర్ద్వంద్వత, భాషాశాస్త్ర చరిత్ర

భాషాయాథార్థ్యాలను అధ్యయనం చేసేటప్పుడు మనకు మొట్ట మొదట స్ఫురించేది వక్తకు సంబంధించినంత వరకు వాటి కాలాను క్రమణిక ప్రశ్న లేదన్నమాట. వక్తకు ఎదురయ్యేది (భాషా) స్థితి. అందుకనే,ఒకస్థితినిఅవ గాహనచేసుకోదలచిన భాషా శాస్త్రజ్ఞుడు ఆస్థితికి హేతుభూతమైన ప్రత్యంశాన్ని గూర్చిన ఎరుకను వదిలివేసి, భిన్నకాలికతను పట్టించుకోకుండా ఉండాలి. గతాన్ని పూర్తిగా విస్మరిస్తేనేఅతడు వక్తల మనస్సును అర్థచేసుకోగలుగుతాడు. చరిత్ర జోక్యం వల్ల అతని నిర్ణయాలు తప్పిపోవటం జరుగుతుంది. వివిధ జురా (Jura) శిఖరాలనుంచి ఏకకాలంలో చూచి ఆల్ప్సపర్వతాల బృహత్ దృశ్యాన్ని చిత్రీకరించే ప్రయత్నం చెయ్యటం హాస్యాస్పదంగా ఉంటుంది. బృహత్దృశ్యాన్ని తయారు చేయాలంటే ఒకే ఒక్క ప్రముఖస్థానం నుంచి పరిశీలించవలసి ఉంటుంది. భాషకూ ఈ మాట వర్తిస్తుంది; ఒక్కస్థితిపైన దృష్టి కేంద్రీకరిస్తేతప్ప భాషాశాస్త్రజ్ఞుడు దానిని వర్ణించనూ లేడు, ప్రయోగ ప్రమాణాలను సిద్ధం చేయనూలేడు. భాషా పరిణామాన్ని అనుగమించే భాషాశాస్త్రజ్ఞుడు కనిపించే దృశ్యాలలో పరివృత్తులను నమోదుచేయటంకోసం జురా శిఖరాలలో ఒకదాని నుంచి ఒకదానికి తరలి వెళ్లే పరిశీలకునివంటి వాడు.

ఆధునిక భాషాశాస్త్రం మనుగడలోకి వచ్చినప్పటినుంచీ భిన్నకాలి కతలో పూర్తిగా నిమగ్నమై పోయింది. తులనాత్మక ఇండో-యూరపియన్ ప్రాచీన భాషాశాస్త్రం (Compartive Indo-European Philology) లభ్యమైన విషయ సామగ్రిని పరికల్పనాత్మకమైన (hypothetical) ప్రాచీన భాషారూపాన్ని నిర్మించేటందుకు వాడుతుంది. తులనం గతాన్ని పునర్నిర్మించే సాధనం మాత్రమే. సంకుచిత పరిధిలో చేసే ఉపసమూహాల (రొమాన్స్‌భాషలు, జర్మానిక్‌భాషలు మొ:) అధ్యయనంలో కూడ పద్ధతిఇదే. స్థితులు అనియతం గాను, అల్పాల్పం (Piecemeal) గాను మధ్యమధ్య వస్తుంటాయి. బాప్ (Bopp) ప్రవేశపెట్టిన ధోరణి అట్లాంటిది. అందువల్ల భాషను గూర్చిన అతని భావం కలగూర (hybrid) గాను, సంశయాత్మకం (hesitating) గాను ఉంటుది.

ఇది ఇట్లా ఉండగా, ఆధునిక భాషాశాస్త్ర ప్రాదుర్భావానికి ముందు భాషను అధ్యయనం చేసిన- అంటే సాంప్రదాయిక పద్ధతుల ప్రేరణఉన్న 'వైయ్యాకరణులు' (grammarians) వాళ్ల విధానం ఏమిటి? ఈ సందర్భంలో వాళ్ల దృక్పథంలో పూర్తిగా విమర్శకు అతీతంగా ఉన్నదనటం ఆశ్చర్యాన్నే కొలుపుతుంది. వాళ్ల భాషాస్థితులను వర్ణించటానికే ప్రయత్నించినట్లు వాళ్ల గ్రంథాలు స్పష్టం చేస్తాయి. వాళ్లనుసరించిన కార్యక్రమం ఖచ్చితంగా ఏకకా

లికం. ఉదాహరణకు "పోర్ట్ రాయల్ గ్రామర్" (The *Port Royal Grammar*) లూయీ XIV కాలంలోని ఫ్రెంచ్ భాషాస్థితిని వర్ణించి మూల్యనిర్ణయం చేయటానికి యత్నించింది. ఈ పనికి మధ్యయుగాలనాటి భాషతో నిమిత్తంలేదు; క్షితిజ సమాంతర నిరూపకాక్షాన్ని విధేయతా దృష్టితో అనుసరించటం జరిగింది (చూ. ఇంతకుముందు ఇచ్చిఉన్న చిత్రం) మరయితే పద్ధతి సరియైనదే; అంటే దాని అనువర్తనం నిర్దుష్టమని భావంకాదు. సాంప్రదాయిక వ్యాకరణం శబ్ద రూపసిద్ధివంటి భాషలోని పెద్ద విభాగాలపట్లనే ఉపేక్ష చూపింది; అది యాథార్థ్యాలను నమోదుచేయటం పెట్టుకోకుండా అధికారికమైన సూత్రాలను విధించే రూపాన్ని గ్రహించింది; అందులో సర్వతోముఖదృష్టి (overall perspective) లోపించింది; ఉచ్చరిత శబ్దంనుంచి లిఖిత రూపాన్ని వేరుచేయటం మొదలయిన వాటిలో కూడా తరుచు అది అసమర్థమైంది.

ప్రాచీన వ్యాకరణం (Classical grammar) అశాస్త్రీయమనే విమర్శ ఒకటుంది. అయినా బాప్ ప్రారంభించిన భాషాశాస్త్రంకంటే దాని ఆధారం (basis) తక్కువ విమర్శ పాత్రమైనది; దత్తాంశాలు అంతకంటే నిర్దిష్టంగా (better defined) ఉన్నాయి. బాప్ భాషాశాస్త్రం పరిమితులు సరిగా నిర్వచించుకోలేదు; దానికి స్పష్టమైన లక్ష్యమూ లేదు. స్థితులకు అనుక్రమాలకు మధ్య నిశితమైన వివక్ష చేయలేకపోయినందున బాప్ శాస్త్రం ఆ రెండు క్షేత్రాలలోనూ అస్తవ్యస్తంగా కాలు పెడుతున్నది.

భాషా శాస్త్రం చరిత్రకు అతిప్రముఖ స్థానమిచ్చి సాంప్రదాయిక వ్యాకరణంలోని స్థితిశీలదృక్పథానికి దృష్టి మళ్లిస్తుంది. అయితే అట్లా చెయ్యటంలో కొత్త స్ఫూర్తి, ఇతర విధానాలు మాత్రం ఉంటాయి. ఈ పునఃప్రౌఢత (rejuvenation) కు చారిత్రక పద్ధతి ప్రాణం పోస్తుంది; పర్యాయంగా, చరిత్రక పద్ధతి భాషాస్థితులను మెరుగుగా అవగాహన చేసుకోవటంలో తోడ్పడుతుంది. పాత వ్యాకరణం ఏకకాలిక యాథార్థ్యాన్ని మాత్రమే గమనించింది; భాషాశాస్త్రం కొత్తరకం దృగ్విషయాలను ఆవిష్కరించింది; అయితే అది చాలదు. సంపూర్ణ ప్రతిఫలాన్ని సాధించాలంటే ఈ రెండు తరహాల యాథార్థ్యాల నడుమ ఉన్న ప్రతియోగితను తెలుసుకోగలిగి ఉండాలి.

## ౩. ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వాత

ఏకకాలిక, భిన్నకాలిక దృక్పథాలు రెంటి మధ్యన ఉన్న ప్రతియోగిత పరమమైనది (absolute); రాజీ ప్రశ్నే ఉదయించదు. ఆ భేదం ఏమిటో, ఎట్లా తగ్గించరానిదో ఈ యాథార్థ్యాలు నిరూపిస్తాయి.

లాటిన్ (*Crispus*) 'ఒకతలంపయిన చిన్న చిన్న ముడతలు, గొగ్గులు వచ్చేటట్లు చేయటం' ('crisp') నుంచి ఫ్రెంచ్ ధాతువు *crép-* ఏర్పడి దానినుంచి *crépir* 'rough cast', *décrepir* 'remove mortar' అనే క్రియలు వచ్చినాయి. ఇట్లా ఉండగా ఎప్పుడో ఒకప్పుడు మూలం తెలియని *dēcrepitus* అనే శబ్దాన్ని లాటిన్ నుంచి ఎరువు తెచ్చుకోవటం జరిగి, దానినుంచి *décrépit* వృద్ధాప్యం

వల్ల శిథిలమైన ('decrepit') ఏర్పడింది. ఇప్పుడు వ్యవహర్తృసమాజం నిస్సంశయంగా *un mur décrépi* 'చవుడు రాలిపోతున్న గోడ' ('a wall from which mortar is falling') అన్నదానికి *un homme décrépit* వృద్ధాప్యంచేత శిథిలమైన మనిషి' ('a decrepit man') అన్నదానికి ముడిపెడుతున్నారు-చారిత్రకంగా ఈ రెండు శబ్దాలకీ ఏమీ సంబంధం లేకపోయినప్పటికీ. ఇంటిని గురించి మాట్లాడుతూ ప్రజలు *façade décrépite* (శిథిల మయిన ఇంటిముందు భాగం) అని అనడం కద్దు! భాషలో సహజ-అస్తిత్వం ఉన్న రెండు రూపాలమధ్య సంబంధంతో ప్రమేయం ఉన్నందున ఇది స్థితి సంబంధి. దీనిని సాధించేటందుకు కొన్ని వికసనశీల సంఘటనల ఆనుషంగికత (concurrence) అవసరం. *crisp*-ఉచ్చారణ *crép*- గామారటం, ఒకానొక సమయంలో లాటిన్ నుంచి కొత్తపదాన్ని ఎరువు తెచ్చుకోవటం జరగవలసి వచ్చింది. భిన్నకాలిక యాథార్థ్యాలు అవి రూపొందించే స్థితియాథార్థ్యాలకు సంబంధించి ఉండవనటం స్పష్టమౌతున్నది. అవి మరొక వర్గానికిచెందినవి.

అంతకంటె తిరుగులేని ఉదాహరణం మరొకటి. ప్రాచీన హైజర్మన్‌లో *gast* 'అతిథి' ('guest') బహువచన రూపం మొదట *gasti*. అట్లాగే *hant* 'చేయి' ('hand') బహువచన రూపం *hanti* ఈ విధంగా ఉండేది. తరవాత పదాంతంలోని–*i* అజ్విక్రియ (umlaut)కి కారణమైంది, అంటే పూర్వాక్షరంలోని a ను e గా మార్చటానికి కారణభూతమైంది. *gasti*⟶*gesti*; *hanti*⟶*henti* ఆతరవాత చివరి--*i* రణనాన్ని (timbre) కోల్పోయింది: *gesti*⟶*geste* మొ. దీని ఫలితమేమిటంటే ఈనాడు జర్మన్‌లో *Gast*: *Gäste*, *Hand*: *Hände* ఈ విధంగా ఏకబహువచనరూపాలలో ఇట్లాంటి భేదాన్నే కనబరిచే శబ్దసమూహం ఏర్పడింది. ఇటువంటిదే ఆంగ్లోశాక్సన్‌లోను జరిగింది. *fōt*: **fōti*, *tōþ*: **tōþi*, *gōs*: **gōsi* మొ తొలినాటి రూపాలు. తొలివర్ణపరిణామంలో, అజ్విక్రియల వల్ల **fōti* అనేది **fēti* అయింది; రెండో పరిణామంలో చివరి --*i* చ్యుతమై *fēti*, *fēt* అయింది; దానితరవాత *fōt* బహువచనరూపం *fēt*; *tōþ*, *tēþ*; *gōs gēs*; మొ. ఏర్పడినాయి. (ఆధునిక ఇంగ్లిష్ లో *foot: feet, tooth, : teeth, goose ; geese.*)

అంతకుపూర్వం వక్తలు *gast*: *gasti*, *fōt*: *fōti*, అని వ్యవహరించేటప్పుడు కేవలం *i* చేర్చటమే బహువచన నిర్దేశకమైంది ; *Gast* : *Gäste* ; *fōt*: *fēt* బహువచననిర్దేశంలో కొత్తయంత్రాంగం ఏర్పడినట్లు రూపిస్తాయి, ఆ యంత్రాంగం రెండు సందర్భాలలోను ఒక్కటేకాదు; ప్రాచీనఇంగ్లీష్‌లో స్వరప్రతియోగిత మాత్రమే ఉంది. జర్మన్‌లో అదనంగా చివరి -*e* ఉండటమో లేకపోవటమో కూడా ఉంది; అయితే ఇక్కడ ఆ భేదం అంత ముఖ్యమైనది కాదు.

రూపాలేవైనా ఏక, బహు వచనాల మధ్య సంబంధాన్ని ప్రతి ఒక ఘట్టంలోను క్షితిజ సమాంతరాక్షం ద్వారా వ్యక్తం చేయవచ్చు.

. ⟵⟶ .    కాలవ్యవధి (period) A

. ⟵⟶ .    కాలవ్యవధి B

ఒక రూపంనుంచి మరొక రూపానికి మార్పు తెచ్చిన ఏ యథార్థ్యాలపైనా లంబాక్షం పయిన గుర్తించ సమగ్ర చిత్రాన్ని పూరించాలి.

. ⟵⟶ .    కాల వ్యవధి A

↓    ↓

. ⟵⟶ .    కాల వ్యవధి B

ఇది ప్రస్తుతమైన అనేకాంశాలను సూచిస్తుంది :

1) భిన్నకాలిక యాథార్థ్యాలు ఏ విధంగానూ మరో సంకేతం ద్వారా ఒక మూల్యాన్ని సూచించటానికి యత్నించవు; *gasti* అనేది *gesti, geste* (Gäste) అయిందన్న విషయానికి సంజ్ఞల (Substantives) బహు వచనంతో ఎట్టి ప్రమేయమూ లేదు; *tragit* ⟶ *trägt* లో కూడా అదే అజ్విక్రియ క్రియా విభక్తిలో జరిగింది. ఇట్లాగే తక్కినవి. భిన్నకాలిక యాథార్థ్యం స్వతంత్ర సంఘటన; దానినుంచి ఏర్పడే నిర్దిష్టమైన ఏక కాలిక పర్యవసానాలకు దానితో ఎట్టి సంబంధమూ ఉండదు.

2) భిన్నకాలిక యథార్థ్యాలు వ్యవస్థను మార్చటానికి కూడా ఉపకారకాలు కావు. వక్తలు ఒకరీతి సంబంధాల వ్యవస్థ నుంచి మరో రీతి వ్యవస్థకు తరలిపోవాలని కోరుకోరు; వికృతి అమరికలో ఉన్న మూలకాల మీద ప్రభావం కనబరుస్తుందేమోగాని అమరిక (arrangement) పైన మాత్రం కాదు.

ఇక్కడికి వచ్చేసరికి, ఇదివరకే ప్రతిజ్ఞాపితమైన నియమం కనబడుతుంది: వ్యవస్థ ప్రత్యక్షంగా ఎన్నడూ వికృతి పొందదు. తనంతట తానుగా అది మార్చరానిది; అందులోని కొన్ని మూలకాలు మార్పు చెందుతాయి. ఆ చెందటంలో సమగ్ర స్వరూపానికి ఆ మూలకాలను బంధించి ఉంచే సంఘటితత్వం (Solidarity) పరిగణనలోకి రాదు. ఇది ఎట్లాంటిదంటే. సౌర కుటుంబంలోని (ఏదో ఒకానొక గ్రహం తన పరిమాణాలను, భారాన్ని మార్చుకోవటం లాంటిది. సమగ్ర స్వరూపంలోని ఒకానొక భాగంలో జరిగిన ఈ మార్పువల్ల సార్వత్రిక పర్యవసానాలు ఏర్పడి మొత్తం వ్యవస్థ సమతౌల్యస్థితిని చెదరగొట్టవచ్చు. బహుత్వాన్ని వ్యక్తీకరించటానికి రెండుపదాల మధ్య ప్రతియోగిత అవసరం: అవి *fōt : fōti* కావచ్చు లేదా *fōt : fēt* కావచ్చు; ఈ రెండూ సంభవమే; కాని వక్తలు ఒకదాని నుంచి మరొకదానికి తరలి పోయినారు. అందులో వాళ్ళు చేసినదేమీ లేదనే అనవచ్చు. ఉన్నదంతా తీసివేసి కొత్తది తెచ్చుకోవటమూ జరగలేదు; ఒక వ్యవస్థ మరో వ్యవస్థను సృష్టించనూలేదు. మొదటి వ్యవస్థలో ఒక మూలకం మార్పు పొందింది. ఆ మార్పే కొత్త వ్యవస్థను నిర్మించజాలింది.

3) పైన వెల్లడించిన అభిప్రాయం (భాషా) స్థితికి సంతత కాకతాళీయ స్వభావాన్ని సూచిస్తున్నది. భాషను మనమే మనకోసం సిద్ధపరచుకుంటా

మనే దురభిప్రాయం ఉంది కాని భాష భావ వ్యక్తీకరణంకోసం సృష్టించి అమర్చి పెట్టుకున్న యంత్రాంగం కానేకాదు. పైగా అందుకు విరుద్ధంగా, మార్పుకు పర్యవసానంగా ఏర్పడిన స్థితి విధిగా గర్భితమైఉన్న అర్థాన్ని సంకేతించటానికే ఏర్పడదు. కాకతాళీయంగా సంభవించినస్థితిలో (*fōt:fēt*) ఉన్న విభేదాన్ని వక్తలు ప్రయోజనకరంగా వినియోగించుకొన్నారు; ఏక, బహువచనాల తేడాను అది సంకేతించేటట్లు చేసుకొన్నారు; ఈ ప్రయోజనాన్ని నెరవేర్చటంలో *fōt* : **fōti* కంటె *fōt*: *fēt* మెరుగైనదేమీ కాదు. ప్రతి స్థితిలోనూ ఉన్న వస్తువులోకి మనస్సు చొరబడి ప్రాణంపోయటం జరిగింది. చారిత్రక భాషా శాస్త్రం ప్రోత్సాహంతో ఏర్పడిన ఈ కొత్తదృష్టి సాంప్రదాయిక వ్యాకరణంలో లేదు. అందులో ఉన్న పద్ధతులు ఇట్లాంటి దృక్పథాన్ని అలవరుచుకోనిచ్చేవికావు. తాత్విక దృక్పథంతో చూస్తే ఇది ఎంతో ముఖ్యమైనప్పటికీ భాషా తత్త్వ వేత్తలకుకూడా చాలా మందికి దీనిని గూర్చి తెలియనే తెలియదు.

4) భిన్నకాలిక శ్రేణుల యాథార్థ్యాలు కనీసం ఏకకాలిక శ్రేణుల యాథార్థ్యాల తరగతికి చెందినవేనా? కానేకావు. ఎందువల్లనంటే, ఏకకాలిక యాథార్థ్యం ఎప్పుడూ ఉద్దిష్టం (significant) కాగా మార్పులు పూర్తిగా అనుద్దిష్టములైనవి (unintentional) అని మనం గమనించి ఉన్నాం. అందులో ఎప్పుడూ రెండు సమకాలిక (simultaneous) పదాలు ఉంటాయి. *Gäste* ఒక్కటే ఉండదు: *Gast* : *Gäste* అనేది ప్రతియోగితే బహుత్వాన్ని తెలుపుతుంది. భిన్నకాలిక యాథార్థ్యం దీనికి కేవలం వ్యతిరేకంగా ఉంటుంది : ఒక్కపదమే ప్రసక్తమౌతుంది - కొత్తది (*Gäste*) రావాలంటే, పాతది (*gasti*) వైదొలగవలసి ఉంటుంది.

సాదృశ్యంలోని అట్లాంటి యాథార్థ్యాలను గుచ్చిఎత్తి ఒకేశాస్త్రంలో కూర్చే ప్రయత్నం అర్థ రహితమైనది భిన్నకాలిక దృక్పథంలోని దృగ్విషయాలు వ్యవస్థలను నియంత్రించేవే అయినప్పటికీ వ్యవస్థలకు సంబంధించినట్టివి.

ముందు ఇచ్చిన ఉదాహరణలనుంచి మనం రూపొందించిన నిర్ణయాలను బలపరచి, సంపూరణంచేసే మరి కొన్ని ఉదాహరణలు చూద్దాం.

ఫ్రెంచ్‌లో చివరి అక్షరం (syllable) లో అనుచ్చరితమైన *e* (ə) ఉన్నప్పుడు తప్ప స్వరితం (accent) చివరి అక్షరం మీదనే పడుతుంది. ఇది ఏకకాలిక యాథార్థ్యం; ఫ్రెంచ్ పదాల, సమస్త సమితి (whole set) కి, స్వరితానికి మధ్యన ఉండే సంబంధం, దీనికి మూలమైన దేమిటి? పూర్వముండిన స్థితి. స్వరకల్పన (accentuation) విషయంలో లాటిన్‌లో ఇంతకంటే భిన్నమైన, సంకీర్ణతరమైన వ్యవస్థ ఉండేది: ఉపధాక్షరం దీర్ఘమైతే అది స్వరితమయ్యేది, లేకపోయినట్లయితే, స్వరితం ఉపధాపూర్వం (antepenult) మీద దేపది (పో.చూ. am*ī*cus, *á*nima). లాటిన్ సూత్రం నిర్దేశించే సంబంధాలకు ఫ్రెంచ్ సూత్రానికీ సాదృశ్యంలేదు. అయితే, స్వరితం స్థానంలో మాత్రం ఏమీతేడా లేదు, అంటే నిస్సంశయంగా అదే స్థానంలో ఉంటుంది. లాటిన్‌లో

ఏ అక్షరం స్వరితమైందో ఫ్రెంచ్ శబ్దాలలోనూ ఎప్పుడూ అదే స్వరితమౌతుంది. *amī́ cum⟶amí ⟶ ánimum⟶âme* శబ్దరూపాలు మారటంవల్ల ఆ రెండు కాల దశలకు వర్తించే సూత్రాలలోనూ తేడావచ్చింది. స్వరితం తరవాత ఉన్నదంతా అదృశ్యంకావటమో, లేదా అనుచ్చరితంగా సంక్షిప్తం కావటమో జరిగిందని మనకు తెలుసు. శబ్దంలో వచ్చిన పరివర్తన ఫలితంగా, మొత్తం పదాన్ని దృష్టిలో ఉంచుకొన్నప్పుడు స్వరిత స్థానం ఉనికి పూర్వమున్నటువంటిది కాదు; ఆ తరవాత వక్తలు ఈ కొత్త సంబంధం గుర్తించి, సహజాతాత్మకంగా (instinctively) లిఖిత రూపాలలో ఎరువు తెచ్చుకొన్న శబ్దాలలోసైతం (*facile, consul, ticket, burgrave, etc*) చివరి అక్షరాన్నే స్వరితం చేయసాగినారు. *amī́ cum amí* లాంటి శబ్దాలలో అదే అక్షరం స్వరితం అవుతున్నందున, వక్తలు వ్యవస్థలను మార్చటానికి గాని, కొత్త సూత్రాన్ని అనువర్తనం చేయటానికి గాని యత్నించ లేదనటం స్పష్టం; కాని భిన్నకాలిక యాథార్థ్యమొకటి మధ్యన అడుగుపెట్టింది: వక్తలు కావాలని ప్రత్యేకం చేసినదేమి లేకుండానే స్వరిత స్థానాన్ని మార్చివేశారు. భాషావ్యవస్థకు సంబంధించిన అన్నింటి మాదిరిగానే స్వరకల్పన సూత్రంకూడా ఒక పదాల అమరిక, పరిణామానికి కాక తాళీయంగా, అనైచ్ఛికంగా ఏర్పడిన ఫలితం.

అంతకంటే విస్పష్టమైన ఉదాహరణ ఇది. ప్రాచీన స్లావిక్‌లో *slovo* 'శబ్దం' (word)కు తృతీయైకవచనం *slovemь*, ప్రథమా బహువచనం *slova* షష్ఠీ బహువచనం *slovъ* మొ; రూపనిష్పత్తిలో ప్రతివిభక్తికి ఒక్కొక్క (అంత్య) ప్రత్యయముంది. మూల ఇండో యూరపియన్ లోని *ĭ ŭ* లకు స్లావిక్ ప్రతినిధులైన ь, ъ అనే దుర్బలాచ్చులు (weak vowels) ఈనాడు అదృశ్యమై పోయినాయి. ఉదాహరణకు జెక్ భాషలో *slovo, slovem, slova, slov* అనే రూపాలే ఉన్నాయి; అట్లాగే *žena* 'స్త్రీ' (woman) : ద్వితీయైకవచనం *ženu*, ప్రథమా బహువచనం *ženy*, షష్ఠీ బహువచనం *žen*. ఇక్కడ షష్ఠిలో (slov, žen) ప్రత్యయ శూన్యత (zero inflection) కనబడుతుంది. దీన్నిబట్టి ఒక ఉద్దేశాన్ని ప్రకటించేందుకు భౌతిక సంకేతం (material sign) ఆవశ్యకం కాదని గ్రహించవచ్చు; భాష అస్తినాస్తుల (something and nothing) మధ్య ప్రతియోగితతో తృప్తిపడుతుంది. *žen* ను షష్ఠీబహువచనంగా జెక్ వక్తలు ఎట్లా గుర్తిస్తున్నారంటే, అది *žena* కాని *ženu* కాని మరోయితర రూపం కాని కాకపోవటంవల్లనే. చూడగానే మొట్టమొదట షష్ఠి బహువచనంలాంటిది నిర్దిష్టమైన అభిప్రాయానికి సంకేత శూన్యత ఉండటం విచిత్రంగానే కనబడుతుందికాని అంతా కాకతాళీయంగానే జరుగుతుందని చెప్పటానికి ఈయాథార్థ్యం రుజువు సమకూరుస్తుంది. క్షీణతకు గురిఅయినప్పటికీ పనిచేస్తూనే ఉండే యంత్రాంగం భాష.

ఇదంతాకూడా ఈ వరకే చెప్పిఉన్న నియమాలను ధ్రువీకరిస్తున్నది. సారాంశంగా:

భాష ఏకకాలిక సంఘటితతత్వంలో పరిశీలించటానికి వీలయిన, పరిశీలించవలసిఉన్న విభాగాలతో కూడుకొన్న వ్యవస్థ మార్పులు వ్యవస్థను మొత్తంగా కాకుండా దానిలోని ఏదో మూలకాన్ని మాత్రమే ప్రభావితం చేస్తాయి కనక వాటిని వ్యవస్థకు బాహిరంగా మాత్రమే అధ్యయనం చేయాలి. అట్లాఏర్పడిన ప్రతి వికృతి నిస్సందేహంగా వ్యవస్థ పయిన తన ప్రభావాన్ని చూపుతుంది; అయితే తొలియాథార్థ్యం ఒక్కస్థలంలో మాత్రమే తన ప్రభావాన్ని చూపుతుంది. దానికీ, తరవాత మొత్తం వ్యవస్థమీద కొనితెచ్చే ప్రభావానికి ఎటువంటి అంతరబంధమూ ఉండదు. అనుక్రమంలో వచ్చేపదాలకు, సహ-అస్తిత్వంగల పదాలకు మధ్యన, పాక్షిక యాథార్థ్యాలకు, వ్యవస్థను ప్రభావితం చేసే యాథార్థ్యాలకు నడుమ మౌలికంగా ఉండే విభేదం ఆరెండు వర్గాల యాథార్థ్యాలను ఒకే ఒక్కశాస్త్రం కింద అధ్యయన విషయంగా గ్రహించటాన్ని నివారిస్తుంది.


### *4. తులనాత్మకంగా ఉదాహృతమైన రెండు వర్గాలమధ్యగల విభేదం*

స్వయంతంత్రత (autonomy) ఏకకాలికత పరస్పరాధారం రెండింటిని చూపాలంటే, వీటిలో మొదటి దానిని సమతలంపయిన పడేటట్లుచేసిన ఒక వస్తువు బొమ్మ (projection)తో పోల్చవచ్చు, ఏవస్తువు బొమ్మపడేటట్లుచేసినా మో ఆ వస్తువు స్వభావంమీదనే బొమ్మసూటిగా ఆధారపడి ఉంటుంది; అయినా ఇది దానికంటె భిన్నమైనది. వస్తువువేరు, దాని బొమ్మవేరు కాకపోయినట్లయితే దానికో ప్రత్యేక శాస్త్రం రూపొందేదేకాదు. భాషాశాస్త్రంలోనూ చారిత్రక యాథార్థ్యాలకు భాషాస్థితికి మధ్య అట్లాంటి సంబంధమే ఉంది. భాషాస్థితి ఒకానొక నిర్దిష్టకాలంలో ఆయాథార్థ్యాలప్రతిబింబం వంటిది. వస్తువులవంటివైన భిన్నకాలిక సంఘటనలను అధ్యయనం చేయటంద్వారా ఏకకాలికస్థితులను గురించి తెలుసుకోలేం. ఎంత జాగ్రత్తగా వస్తువులలోని వైవిధ్యాన్ని అధ్యయనం చేసినా రేఖాగణిత రీత్యా ప్రాముఖ్యం ఉన్న బొమ్మలనుగూర్చి తెలుసుకోలేనట్లే ఇదీను.

అట్లాగే ఒక మొక్క కాండాన్ని అడ్డంగాకోస్తే కోసినచోట ఉపరితలం ఒక సంకీర్ణ చిత్రం మాదిరి కనబడుతుంది. అ చిత్రం దీర్ఘాకృతిలో ఉండే తంతువుల ఒక దృశ్యంమాత్రమే. ఆ తంతువులను చూడాలంటే మొదటి లంబంగా మరోకోత కోయాలి. ఈ సందర్భంలో కూడా ఒకదృశ్యం ఆ రెండో దృశ్యంపైన ఆధారపడి ఉంది. నిలువుకోతలో మొక్కను ఏర్పరిచే తంతువులు కనబడతాయి; అడ్డుకోతలో ఒక ప్రత్యేక తలంలో వాటి అమరిక కనబడుతుంది. అయితే అడ్డుకోత తంతువుల మధ్య ఉన్న కొన్ని సంబంధాలను, నిలువుకోతలో కనబడని వాటిని చూపుతుంది. కాబట్టి దానికంటె విశిష్టమైనది.

ఇట్లా ఎన్నిరకాల పోలికలనైనా ఊహించవచ్చుగాని అన్నిటిలోకిచాలా ఉపయోగకారి అయినది భాష పనిచేసే తీరును, చదరంగపు ఆటను పోల్చి

చూడటం, ఈ రెండు సందర్భాలలోను మూల్యాల వ్యవస్థ, దృశ్యమానమై వాటి వికృతులు ఎదురవుతాయి. భాష సహజ రూపంలో సమర్పించేదాని కాల నిక సంసిద్ధి (artificial realization) మాదిరిగా కనబడుతుంది చదరంగపుఆట



దీనిని మరికొంత జాగ్రత్తగా పరిశీలిద్దాం.

మొట్టమొదట, చదరంగపుపావుల ఒకస్థితి భాషయొక్క ఒక స్థితిని సన్నిహితంగా పోలిఉంటుంది. భాషలోని ప్రతిపదానికి ఇతరపదాలతో దానికిఉన్న ప్రతియోగితను బట్టి మూల్యం సమకూరినట్లే, పావుల క్రమానుగత (respcetive) మూల్యంకూడ చదరంగం బల్లమీద వాటిస్థానంమీదనే ఆధారపడి ఉంటుంది.

ఇక రెండోది; ఈ వ్యవస్థ ఎప్పుడూ క్షణికమే. ఒక స్థితికీ దాని తరవాత స్థితికి ఇదిమారుతుంది. ఈ విలువలు ఆట ప్రారంభం కాకముందే ఏర్పడి ఉండి, ప్రతికదలిక తరవాత కొనసాగుతూ అమలులోఉన్న కొన్ని సూత్రాల పైన కూడా అంతకు మించి ఆధారపడి ఉన్నాయనటం నిర్వివాదం. ఒకసారి శాశ్వతంగా, సార్వత్రికంగా (once and for all) అంగీకృతాలైన సూత్రాలు భాషకూ ఉన్నాయి; అవే సంకేతశాస్త్ర నిత్యనియమాలు.

ఆఖరిదిగా, ఒక సమతాస్థితి (equilibrium) నుంచి తరవాతి దానికి లేదా,- మన పరిభాషప్రకారం-ఒక ఏకకాలికత నుంచి దాని తరవాతి దానికి ఒక్కపావును మాత్రమే జరపాలి. ఈ మూలనుంచి ఆమూలదాకా సార్వత్రికమైన కదలికలు జరుగం. ఇందులో భిన్నకాలిక దృగ్విషయం దాని విశిష్ట లక్షణాలతో సహా ప్రతిబింబిస్తున్నది. వాస్తవానికి:

(a) ప్రతి ఎత్తులోను ఒకే ఒక్కపావును కదల్చటం జరుగుతుంది: అట్లాగే భాషలోనూ మార్పులు వివిక్త (isolated) మూలకాలనే ప్రభావితం చేస్తాయి.

(b) అయినప్పటికీ ఆ కదలిక పర్యవసానంగా వ్యవస్థ మొత్తంమీద ప్రభావం ఏర్పడుతుంది; ఆ ప్రభావం విస్తృతి నంతటినీ ముందుగానే ఆకళింపుకు తెచ్చుకోవటం ఆటగానికి సాధ్యంగాదు. తత్ఫలితంగా మూల్యంలో వచ్చే మార్పులు, పరిస్థితులనుబట్టి పూజ్యం (nil) కావచ్చు. అతి గంభీరంగా ఉండ

వచ్చు లేదా వాటి ప్రాధాన్యం సాదాగాను ఉండవచ్చు. ఒక్కొక్క కదలిక ఆటమొత్తాన్ని పూర్తిగా మార్చివేసి అప్పటికప్పుడు వెంటనే సంబంధం కనబడని పావులను కూడా ఆ తరవాత ప్రభావితం చేయవచ్చు. ఇదంతా భాష విషయంలోనూ వర్తిస్తుందని ఇంతకు సరిగా ముందే మనం గ్రహించి ఉన్నాం.

(c) చదరంగంలో ప్రతి ఎత్తు దానిముందు దానికంటే, తరవాత ఏర్పడబోయే సమతాస్థితికంటె పూర్తిగా విభిన్నమైనది. అందువల్ల వచ్చే మార్పు పూర్వోత్తర స్థితులలో దేనికి చెందినదికాదు: స్థితు ప్రధానమైనవి.

చదరంగం ఆటలో ఏ ప్రత్యేక స్థితిని తీసుకొన్నా తత్పూర్వపు స్థితుల మీద ఆధారపడి ఉండకపోవటం అనే ఒక అద్వితీయ లక్షణం దానికి ఉంది. ఆ స్థితికి చేరుకోవటానికి అవలంబించినదారి ప్రధానం కానేకాదు. ఆట మొదటినుంచి జాగ్రత్తగా చూస్తూ వచ్చినవానికి, ఆటలో ఏదో ఒక మంచి ఘట్టంలో ఎట్లా ఉందో చూడటానికి వచ్చిన వానికంటె ఎక్కువ సౌకర్యం (advantage) ఉండదు. ఆ ప్రత్యేక స్థితిని అభివర్ణించటానికి, పది సెకన్లముందు ఆట ఎట్లా ఉండినదో జ్ఞాపకం చేసుకోవటానికి యత్నించటం శుద్ధ దండగ. భాషకూ ఇదంతా వర్తిస్తుంది. భిన్నకాలికతకు ఏకకాలికతకు మధ్యమౌలిక విభేదం దీనివల్ల మరింత నిశితమౌతుంది. భాషణం (speaking) ఒక భాషాస్థితిలో మాత్రమే జరిగేపని; ఒకస్థితికి, తరవాత స్థితికి మధ్య పనిచేసే మార్పులకు అటు దానిలోనూ స్థానం లేదు. ఇటు దీనిలోనూ స్థానంలేదు.

ఒక్క సందర్భంలో మాత్రం ఈ పోలిక సరిగా చెల్లదు. చదరంగం ఆడేవాడు ఒక పరివృత్తిని తెచ్చి, దానిద్వారా వ్యవస్థపైన ఒక ప్రభావాన్ని సృష్టించాలని 'ఉద్దేశిస్తాడు' (*intends*) ; భాషలో అట్లాంటి పూర్వభావనలేదు. భాషలోని 'పావుల' పరివృత్తి, లేదా వికృతి ఉద్దేశవిరహితం (spontaneous) గాను, కాకతాళీయంగాను నెరవేరేపని. *hanti* కి బదులుగా వచ్చిన *Hände, gasti* కి బదులుగా వచ్చిన *Güste* - వీటిలో అజ్వ్రక్రియ (చూ. ఇదే అధ్యాయం : అంతర్ద్వంద్వతకు ఇచ్చిన ఉదాహరణలు) బహువచన రూప నిష్పత్తికి కొత్త వ్యవస్థను ఉత్పాదించింది; అపైన, *tragit* నుంచి *trägt* లాంటి క్రియా రూపాలు ఏర్పడటానికికూడా కారణమైంది. చదరంగం ఆట అన్ని విధాలా ప్రత్యంశం లోనూ భాష పనిచేసే తీరుతో సమానం అని చూపాలంటే అతర్కితంగాను, అజ్ఞానంతోను ఆడే ఆటగాణ్ణి మనం ఊహించు కోవలసివస్తుంది. అయితే, భాషా శాస్త్ర దృగ్విషయాలలో రెండువర్గాలవాటికి మధ్య వివక్ష చేయవలసిన గట్టి ఆవశ్యకతను నిరూపించటం ద్వారా ఈ ముఖ్య భేదం మన తులనాత్మక పరిశీలనను విజ్ఞానదాయకం చేస్తుంది. ఎందువల్లనంటే, భిన్నకాలిక యాథార్థ్యా లను ఉద్దేశపూర్వకంగా మార్పుతీసుకొని వచ్చేటప్పుడే అవి నియంత్రించే ఏకకా లిక వ్యవస్థ కిందికి కుదించటానికి వీలుకాదన్నప్పుడు, సంకేత వ్యవస్థా పాలనపైన గుడ్డిగా ఒక బలాన్ని ప్రయోగించేటప్పుడు అట్లా కుదించటం అసలుసాధ్యం కానే కాదు.

*౨. వాటివాటి విధానాలను, నియమాలను అనుసరించి రెండువిధాల భాషాశాస్త్రాలను సరిపోల్చటం*

భిన్నకాలికతకు, ఏకకాలికతకు మధ్యఉన్న ప్రతియోగిత ప్రతిచోట స్పష్టమౌతూనేఉంటుంది.

ఉదాహరణకు, బాగా స్పష్టంగా కనబడిపోయే యాథార్థ్యంతో ఆరంభించాలంటే, అవిరెండూ తుల్యప్రాధాన్యం ఉన్నవి కావు. ఈ సందర్భంలో వక్తల సమాజానికి అదే యథార్థమైన ఏకైక వాస్తవికత కావటంచేత, ఏకకాలిక దృక్పథమే ప్రాధాన్యం వహిస్తుందనటం స్పష్టమే (చూ. ఇదేఅధ్యాయం: అంతర్ద్వంద్వత, భాషాశాస్త్రచరిత్ర). భాషాశాస్త్రజ్ఞుని విషయంలోకూడా ఇదే నిజమౌతుంది; అతడు గనక భిన్నకాలిక దృశ్యాన్ని అనుసరిస్తే, భాషను మార్చే సంఘటనల శ్రేణిని చూడగలడే తప్ప భాషను పరిశీలించలేడు. ఒకానొకస్థితి పుట్టుపూర్వోత్తరాలను తెలుసుకోవటం కంటె ముఖ్యమైనది మరొకటి లేదని చాలామంది గట్టిగా చెబుతుంటారు; ఒకవిధంగా అది నిజమే; ఒకస్థితిని రూపొందించిన బలాలు ఆస్థితి స్వభావాన్ని తెలుసుకోవటంలో చక్కగా తోడ్పడతాయి. ఆ బలాలను గూర్చి తెలుసుకొంటే కొన్నిరకాల పొరపాట్లుకూడా మనం చేయబోము (చూడు. ఇదే అధ్యాయం: ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వత) అయితే ఇందువల్ల భిన్నకాలిక భాషాశాస్త్రం ఒకసాధనం మాత్రమే కాని, చరమగమ్యం కాదనే రుజువవుతుంది. పత్రికా రచనగూర్చి చెప్పేమాటలే భిన్నకాలికతకు వర్తిస్తాయి: దానినుంచి దూరంగా పోతే అది ఎక్కడికయినా తీసుకుపోతుంది(it leads everywhere if one departs from it).

భిన్నకాలికత, ఏకకాలికతల పద్ధతులుకూడా భిన్నమైనవే. ఆ భిన్నత రెండు విధాలు.

(a) ఏకకాలికత చూపేది ఒకే ఒకసమ్యగ్దృష్టి(perspective). అది వక్తలది; వక్తల దగ్గరనుంచి ఆధారాలను సేకరించటమే దానిపద్ధతి; ఒకవిషయం ఎంతవరకుసరిగా వాస్తవికమో తెలుసుకోవాలంటే వక్తల మనస్సులలో అదిఎంతవరకు ఉన్నదో నిర్ధారణంగా తెలుసుకొంటే సరిపోతుంది. భిన్నకాలిక భాషాశాస్త్రం, అట్లా కాకుండా రెండు సమ్యగ్దృష్టుల వివక్షించవలసి ఉంటుంది వాటిలో ఒకటి కాలగమనాన్ని అనుసరించే 'పురోగామి' (*Prospective*) రెండోది గతకాలాన్ని అనుసరించిన 'అనుదర్శి' (*retrospective*). ఫలితంగా, దీని పద్ధతులలో ద్విగుణనం (duplication) కావలసివస్తుంది; దీన్నిగూర్చి అయిదో విభాగంలో పరిశీలిద్దాం.

(b) ఈ రెండు శాస్త్రాల పరివ్యాప్తిక్షేత్రాల హద్దులు నిర్ణయించటానికి ఫలితంగా రెండో విభేదం ఏర్పడుతుంది. ఏకకాలికాధ్యయనం వస్తువు ఏకకాలికంగా ఉన్న అన్నీ కాదు; ప్రతిభాషకూ సంవదించిన యాథార్థ్యాల సాకల్యం మాత్రమే; అవసరమైతే మాండలికాలు, ఉపమాండలికాల దాకా మాత్రమే విడివిడిగా చూడటం జరుగుతుంది. నిజానికి 'ఏకకాలిక' అనేపదం ఉండవలసినంత ఖచ్చితంగా లేదు; మరో పదాన్ని తెచ్చుకోవాలి; అది కాస్త

పొడుగైన పదమే - 'వైయక్తి కైకకాలిక' (*idiosynchronic*) అనేది. భిన్నకాలిక భాషా శాస్త్రంలో ఇంత విశిష్టీకరణం (specialization) అవసరమే లేదు; అవసరం లేకపోవటమేకాదు తోసిపుచ్చుతుందికూడా; అక్కడ అధ్యయనంచేసే పదాలు అవశ్యమూ ఒకే భాషకు చెంది ఉండవలసిన పనికూడా లేదు. (పోల్చి చూడండి : మూల ఇండో యూరపియన్ *esti*, గ్రీక్ *esti*, జర్మన్ *ist*, ఫ్రెంచ్ *est*), భిన్నకాలిక సంఘటనల అనుక్రమం , స్థలంలో వాటి సంఖ్య పెరగటం వీటివల్లనే భాషలలో వైవిధ్యం ఏర్పడుతుంది. అట్లా ఏర్పడిన రెండు రూపాలను జతకలపటానికి, ఆ రెండింటి మధ్యన ఒకచారిత్రక బంధం-అది ఎంత అప్రత్యక్షమైనదైనా సరే-ఉన్నదని చూపగలిగితే చాలు.

ఇంతకుముందు చెప్పిన ప్రతియోగితలు అంత ప్రధానమైనవికావు. గంభీరమైనవికావు.వికసనశీల, స్థితిశీల యాథార్థ్యాల నడుమఉన్న మౌలికవైరుధ్యం యొక్క ఒకపర్యవసానం ఏమిటంటే, వాటిలో ఏదో ఒకదానితో సంబంధించి ఉన్న అభిప్రాయాలన్నీ ఒకే మేరకు పరస్పరం అనుక్షయణీయాలు కాకపోవటం. ఏ అభిప్రాయమైనా ఈ సత్యాన్ని నిరూపిస్తుంది. ఉదాహరణకు ఏకకాలిక, బహుకాలిక 'దృగ్విషయాలలో ఎక్కడా సమానాంశతలేదు (ఇదే అధ్యాయం: అంతర్ద్వంద్వత - ఉదాహరణలు). ఒకటేమో ఏకకాలంలోని మూలకాలమధ్యఉన్న సంబంధం మరొకటి కాలక్రమంలో ఒక మూలకం బదులు మరో మూలకాన్ని ప్రతివిధానం (substitution) చేయటం - ఒక సంఘటన.

భిన్నకాలిక, ఏకకాలిక ఏకరూపతలు (identities) కూడా రెండు వేర్వేరు పదార్థాలని ముందు (రెండోభాగం : అధ్యాయం III ఏకరూపతలు, వాస్తవికతలు, విలువలు) మనం చూడబోతున్నాం. చారిత్రకంగా ఫ్రెంచ్ లోని వ్యతిరేకార్థకం *pas*, విశేష్యరూపం *pas* 'అడుగు' ('step') రెండూ ఏక రూపాలే; కాని ఆధునిక ఫ్రెంచ్‌లో ఈ రెండూ పృథగ్రూపాలు. ఇంతవరకు గమనించిన అంశాలు ఈ రెండు దృక్పథాలనూ కలగాపులగం చేయకుండా ఉండవలసిన ఆవశ్యకతను చూపటానికి సరిపోతాయి; ఇప్పుడు చేయబోతున్న వివక్షలో ఈ ఆవశ్యకత మరింత స్పష్టం కాగలదు.

## 6. ఏకకాలిక సూత్రం, భిన్నకాలిక సూత్రం

సూత్రాల ప్రస్తావన భాషాశాస్త్రంలో ప్రచురమైన ఆచారం. అయితే భాషాయాథార్థ్యాలు నిజంగా సూత్రాలకు లొంగుతాయా? లొంగితే, ఆ సూత్రాలు ఎట్లాంటివి? భాషా సామాజిక సంస్థ కాబట్టి సమాజాలను నియంత్రించే సూత్రాలతో సాదృశ్యంగల నిర్దేశాలు భాషను పాలిస్తాయని ప్రాగనుభవ వేద్యంగా (*apriori*) ఊహించవచ్చు. అయితే ప్రతి సామాజిక సూత్రానికి రెండు మౌలిక లక్షణాలు ఉన్నాయి: ఆ సూత్రం 'విధ్యాత్మకం' (*imperative*), 'సార్వత్రికం' (*general*): అది బలాత్కృతిగా వస్తుంది. అన్ని సందర్భాలకు అన్వయిస్తుంది-ఈ విషయమై కాలస్థలసంబంధులైన కొన్ని పరిమితులు ఉంటాయనుకోండి.

భాషా సూత్రాలు ఈ నిర్వచనానికి సరిపడతాయా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే, ఇంతకు ముందు చెప్పినదానికి అనుగుణంగా, మొదట చేయవలసినది మళ్లీ ఏకకాలిక భిన్నకాలిక క్షేత్రాలను వేరుచేయటం. ఈ రెండు సమస్యలను కలగాపులగంచేయరాదు. ఉభయ సామాన్యంగా ఒక భాషాసూత్రాన్ని గూర్చిచెప్పటం (కనబడని) దయ్యాన్ని కదలకుండా పట్టుకోవటం లాంటిది.

గ్రీక్ నుంచి ఉద్దేశపూర్వకంగా రెండువర్గాలను కలగలుపుచేసిన కొన్ని ఉదాహరణలు చూడండి:

1. మూల ఇండో యూరపియన్‌లోని నాదాత్మక మహాప్రాణధ్వనులు (Voiced aspirates) శ్వాసాత్మకాలు(Voiceless) అయినాయి : *dhūmos⟶ thumos 'ప్రాణశ్వాస' ('breath of life'), *bherō ⟶ phérō 'భరిస్తాను' (I bear) మొ॥

2. స్వరితం ఉపధాపూర్వంకంటె ఇంకా వెనకకు ఎన్నటికీ పడదు.

3. శబ్దాలన్నీ అచ్చుతోగాని, 'స' (*s*), 'న' (*n*), 'ర' (*r*) లలో ఒక దానితోగాని అంతమవుతాయి, ఇతర హల్లులు అంతాన ఉండవు.

4. అచ్చుకు ముందున్న పదాది 'స' (*s*) కారం 'హ' (*h*) (మహాప్రాణత్వ చిహ్నం) అవుతుంది : *scptm* (లాటిన్ *septem*) ⟶heptá

5. పదాంత 'మ' (*m*) 'న' (*n*) గా మారుతుంది. **jugom*⟶*zugón* (పో.చూ. లాటిన్ *jugum*).[5]

6. పదాంత స్పర్శకాలు (occlusives) చ్యుతమైనాయి: **gunaik*⟶ *gúnai*, **epherst*⟶*éphere*, **epheront*⟶*épheron*

సూత్రం, భిన్నకాలికం : 'ధ' (*dh*) థ *th* కావటం మొ. జరిగినాయి. సూత్రం 2 శబ్ద ప్రమాణానికి (word-unit) స్వరితానికి ఉన్న సంబంధాన్ని, సహస్థితాలైన రెండు పదాలమధ్య ఉన్న ఒకరకమైన ఒప్పందాన్ని (contract) వ్యక్తీకరిస్తుంది; ఇది ఏకకాలిక సూత్రం. సూత్రం 3 శబ్దప్రమాణానికి, దాని అంతానికి సంబంధించినది కాబట్టి అదీ ఏకకాలికమే. సూత్రాలు 4,5,6 భిన్నకాలికాలు : 'స' (*s*) 'హ' (*h*) అయింది ; -*m* బదులు -*n* వచ్చింది; -*t*, -*k* మొ. జాడలేకుండా అదృశ్యమైపోయినాయి.

---

5. మిల్లెట్ (Meillet) (*Mem. de la Soc. de Ling''* IX, pp365 ff), గోథియట్ (Gauthlot) *La fin du mot indo-européen*, pp.158 ff )లను అనుసరించి, చివరి -*m* మూల ఇండోయూరపియన్‌లో లేదు. అందులో -*n* మాత్రమే ఉంది. ఈ సిద్ధాంతాన్ని ఒప్పుకొంటే 5వ సూత్రాన్ని ఈ విధంగా చెప్పవచ్చు; ప్రతి పదాంత -*n*ను గ్రీక్ నిలుపుకొన్నది; ఒక పూర్వస్థితిని నిలువుకోవటంలో పర్యవసించే ధ్వని సంబంధి దృగ్విషయానికి, మార్పుతేవటంలో పర్యవసించేదానికి స్వభావంలో ఏమీ తేడాలేదు కాబట్టి, ప్రదర్శితమైన విలువలో కూడా ఏమీ తగ్గిపోదు (చూ. మూడో భాగం ; అధ్యాయం 2, వ్యవస్థిత ధ్వని పరిణామాలు) [సం]

మూడో సూత్రం 5,6 సూత్రాల ఫలితమని కూడా మనం గమనించవలసి ఉంటుంది; రెండు భిన్నకాలిక యాథార్థ్యాలు కలిసి ఒక ఏకకాలిక యాథార్థ్యాన్ని సృష్టించినాయి.

రెండువర్గాల సూత్రాలను విడదీసిచూస్తే 2,3 సూత్రాలు 1,4,5,6 సంఖ్యలుగల సూత్రాల కంటే మౌలికంగా భిన్నమైనవని గమనించవచ్చు.

ఏకకాలిక సూత్రం సార్వత్రికమేకాని విధ్యాత్మకంకాదు. సామూహికమైన వాడుక వల్ల సంతరించుకొన్నబలంతో అది వ్యక్తులవాడుకపైన అధికారం నెరపుతుందన్నమాట (చూ. మొదటిభాగం: అధ్యాయం 2 అవికారిత) నిజమే, అయితే వక్తలకు ఉన్న విధి విషయమై నేనిక్కడ ఆలోచించటం లేదు. నాఉద్దేశం 'భాషలో' ఒక అంశంమీద స్థాపించిన క్రమబద్ధత నిలబడుతుంది అని ఏశక్తీ హామీ యివ్వలేదు అని. సూక్ష్మంగా ఉన్న అమరికను వ్యక్తీకరిస్తుంది కాబట్టి ఏకకాలికసూత్రం ఒక వ్యవహారస్థితిని నివేదిస్తుంది; ఒకతోటలో చెట్లు క్వింకంక్స్ ఆకారంలో అమరి ఉన్నాయిఅని చెప్పేసూత్రం వంటిది. అ సూత్రం నిర్వచించే అమరిక విధ్యాత్మకం కాదు కనకనే అస్థిరం కావచ్చు. లాటిన్ స్వరకల్పనాన్ని వివరించే ఏకకాలిక సూత్రం (అన్ని విధాల ముందు ఇచ్చిన సూత్రం 2తో తుల్యమైనది)కంటే నియతంగా ఉండేది మరొకటి లేదు; అయినా ఆస్వరకల్పన సూత్రం పరివర్తన బలాలకు ఎదురుతిరగక కొత్త సూత్రానికి-ఫ్రెంచ్‌లోని సూత్రం-దారి యిచ్చింది (చూ. ఇదే ఆధ్యాయం, ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వత). ఒక్కముక్కలో చెప్పాలంటే, ఏకకాలిక సూత్రమని ఎవరన్నా దాని అర్థం ఒక అమరిక, క్రమబద్ధతకు సంబంధించిన ఒక నియమం అని మాత్రమే.

భిన్నకాలికత, ఇందుకు భిన్నంగా, ఒకప్రభావాన్ని సృష్టించే, ఒకపని నెరవేర్చే గతిశీలబలానికి సంబంధించినది. అయితే, ఈ విధ్యాత్మకత పరిణామశీల యాథార్థ్యాలకు సూత్రభావనను వర్తింపజేయటానికి సరిపోదు; ఒకయాథార్థ్యాల సమితి ఒకే నియమానికి లొంగిఉంటేనే మనం సూత్రం అనేదానిని చేయగలుగుతాం; కొన్ని కొన్ని అందుకు భిన్నంగా ఉన్నా, భిన్నకాలిక సంఘటనలు ఎప్పుడూ కాకతాళీయంగాను, ప్రత్యేకంగానూ ఉంటాయి.

అర్థసంబంధి యాథార్థ్యాలలోని కాకతాళీయ, ప్రత్యేక స్వభావం చూడగానే కనిపించేది. ఫ్రెంచ్ *poutre* 'ఆడగుర్రం' (mare)కు 'కొయ్యముక్క అడ్డదూలం' ('piece of wood, rafter')అనే అర్థం రావటం కొన్ని ప్రత్యేక కారణాలవల్ల జరిగినదేకాని, అదేకాలంలో జరిగిఉండవచ్చుననుకొన్న ఇతర మార్పులమీద ఆధారపడి కాదు. భాషాచరిత్రలో నమోదైన అనేక కాకతాళీయమైన వాటిలో ఇది ఒకటి మాత్రమే.

వాక్యనిర్మాణ, పదనిర్మాణ పరివర్తనలలోనైతే ఈ విషయం చూడగానే అంత స్పష్టంకాదు ఒకానొకకాలంలో ఫ్రెంచ్‌లోని పాత కర్తృ విభక్తి (subject-case) రూపాలు దాదాపుగా అన్నీ అదృశ్యమైపోయినాయి.

ఈ సందర్భంలో యాథార్థ్యాల సమితి దృశ్యమానంగా ఒకే సూత్రాన్ని అనుసరించింది; కానీ నిజం అదికాదు. ఎందుచేతనంటే, ఆ యాథార్థ్యాలన్నీ ఒకే ఒక్క వివిక్తయాథార్థ్యం యొక్క బహుళ అభివ్యక్తులు. కర్తఅనే ప్రత్యేక అభిప్రాయం ఒక్కటి మార్పుచెందింది, అది అదృశ్యం కావటంతోటే రూపాల శ్రేణులుమొత్తం అదృశ్యమైనాయి. భాష బాహ్యాంశాలను మాత్రమే చూచేటప్పుడు అద్వితీయ దృగ్విషయం అభివ్యక్తుల బాహుళ్యంలో కనబడకుండా మునిగిపోతుంది. ఏమయినా మౌలికంగా ఒకేఒక్క దృగ్విషయం ఉంది; ఆ చారిత్రక సంఘటన *poutre* అనే పదం పొందిన అర్థవిపరిణామం మాదిరిగానే ఆక్రమంలో వివిక్తమైనటువంటిది. అది ఒక వ్యవస్థలో అంతర్భాగంగా సిద్ధిపొందినందువలన 'సూత్రం' అనే భ్రమ కొలుపుతుంది. వ్యవస్థయొక్క దృఢమైన (rigid) అమరిక భిన్నకాలిక యాథార్థ్యం ఏకకాలిక యాథార్థ్యం మాదిరిగానే అవే సూత్రాలకు లొంగుతాయిఅన్న భ్రమను కలిగిస్తుంది.

చివరగా ధ్వని పరిణామాలను తీసుకొంటే ఇదే దానిపట్లకూడా నిజమౌతుంది. అయినా, ధ్వని సంబంధి సూత్రాలను గురించి చెబుతూనే ఉంటారు. ఒకానొక నిర్దిష్ట కాలంలో ఒకానొక నిర్దిష్ట ప్రాంతంలో ఒకే విధమయిన ధ్వని అంశాలు ఉన్న శబ్దాలు అన్నీ ఒకే మార్పుకు గురి అవుతాయని నిజానికి అంటారు; ఉదాహరణకు: ఇంతకు ముందు చెప్పుకొన్న సూత్రం 1 **dhūmos*→Greek *thūmos*) నాదాత్మక మహాప్రాణాలున్న గ్రీక్ శబ్దాలన్నిటిని ప్రభావితం చేస్తుంది. (పో. చూ. **nebhos*→*néphos*, **medhu*→*méthu*, **anghō*→*ánkho*. మొ.); సూత్రం 4 (**septm*→*heptá*) సకారంతో మొదలయ్యే అన్నిశబ్దాలకు, **serpō* →*hérpō*, **sūs*→*hûs* వర్తిస్తుంది. అప్పుడప్పుడు దీనిని గూర్చిన వివాదం వచ్చినా, ఈ నియతి దృఢంగా స్థాపితమైనదనే చెప్పవచ్చు. స్పష్టంగా ఉన్న మినహాయింపులు అట్లాంటి మార్పుల అవశ్యసంభవనీయతను తగ్గించజాలవు; ఎందుచేతనంటే ఆ అపవాదాలనిపించే వాటిని మరికొన్ని ప్రత్యేక ధ్వని సూత్రాలచేతగాని (చూ. ఇదే అధ్యాయం: ఏకకాలికతా, భిన్నకాలికతల సాంకర్యఫలితాలు, శీర్షికలో ఇచ్చే ఉదాహరణ *trikhes : thriksi*), మరొక వర్గానికి చెందిన యాథార్థ్యాల (సామ్యం,)జోక్యం ద్వారాగాని వివరించవచ్చు. సూత్రం అనే శబ్దానికి పైన ఇచ్చిన నిర్వచనానికి ఇంతకంటే మేలుగా సరిపడేది మరొకటి ఉండదు. అయినప్పటికీ, ఒకధ్వని సూత్రం కిందికి వచ్చే సందర్భాల సంఖ్య ఎట్లా ఉన్నా, ఆ సూత్రం రూపించే యథార్థ్యాలన్నీ ఒకే ఒక్క విశిష్టయాథార్థ్యం అభివ్యక్తులు మాత్రమే.

ధ్వని పరిణామం ప్రభావితం చేసేది శబ్దాలనా ధ్వనులను మాత్రమేనా అన్నదే నిజమైన సమస్య. దీనికి వచ్చే సమాధానం అసందిగ్ధమైనది: *nephos*, *methu*, *ankhō* మొ. వాటిలో ఒకానొక వర్ణం — నాదాత్మకమైన మూల ఇండోయూరపియన్ మహాప్రాణం - శ్వాసాత్మకమైంది, మూల గ్రీక్‌లోని పదాది సకారం హకారమైంది. వీటిలో ప్రతి యాథార్థ్యమూ

వివిక్తమైనది; అదే వర్గానికి చెందిన ఇతర సంఘటనలతోగాని, మార్పు ఏర్పడిన శబ్దాలతోగాని సంబంధంలేకుండా స్వతంత్రమైనది.[6] అన్ని శబ్దాల ధ్వని పదార్థం కూడా మార్పుచెందిందనుకోండి; కాని ఆ విషయం ఈ దృగ్విషయం నిజమైన స్వభావాన్ని గ్రహించటంలో మనలను వంచించరాదు.

ధ్వని పరివర్తనలలో శబ్దాలు సూటిగా భాగస్వాములు కావు అని చెప్పటానికి ఆధారమేమిటి? పరివర్తనలు మౌలికంగా శబ్దాలకు పరాయివి, శబ్దాలలో సారభూతమైన భాగాన్ని అవి స్పృశించవు అని అతి సామాన్యంగా కనబడే విషయమే. శబ్ద-ప్రమాణం (word - unit) అందులో ఉండే వర్ణాల సాకల్యంచేత మాత్రమే ఏర్పడేదికాదు; వాటి భౌతిక గుణంకంటె భిన్నమైన లక్షణాలచేత ఏర్పడుతుంది. పియానోలో ఒక సూత్రమేదో అపశ్రుతిలో ఉందనుకొందాం. దానికి సంబంధించిన మెట్టు నొక్కినప్పుడల్లా అపస్వరంతో ఉన్న ధ్వనివస్తుంది. అయితే ఈ అపస్వరత ఎక్కడఉంది? శ్రావ్యతలోనా? కానే కాదు; శ్రావ్యత ప్రభావితంకాలేదు; పియానోలో మాత్రమే లోటుఉన్నది. ధ్వనిశాస్త్రంలోనూ అదే నిజం. మన వర్ణవ్యవస్థ భాషలోని శబ్దాలను ఉచ్చరించటానికి మనం వాడేసాధనం. అందులోని ఒక మూలకం మార్పుచెందినప్పుడు రకరకాల పర్యవసానాలు ఏర్పడవచ్చు, కాని ఆ మార్పు ఒక విధంగా చెప్తే, మన నిధిలోఉన్న శ్రావ్యతల వంటివైన శబ్దాలకు ఏమాత్రం సంబంధించి ఉండదు.

కాబట్టి భిన్నకాలిక యాథార్థ్యాలు ప్రత్యేకమైనవి; వ్యవస్థలో పరివృత్తి ఆవ్యవస్థకు బాహ్యంగా మాత్రమే కాక (చూ. ఇదే అధ్యాయం: ఉదాహరణ పూర్వకమైన అంతరద్వంద్వత) వివిక్తంగాఉండి తమంతటతాము ఏ వ్యవస్థను ఏర్పరచనివి అయిన సంఘటనల ద్వారానే సంభవిస్తుంది.

ఇంతవరకు చెప్పుకున్న దానిని సంగ్రహంగా మళ్లచెప్తే ఏకకాలిక యాథార్థ్యాలు, అవి ఏమైనప్పటికీ, ఒక విధమైన క్రమబద్ధతను కనబరుస్తాయే కాని అవి విధ్యాత్మకమైనవికావు:భిన్నకాలిక యాథార్థ్యాలు, అందుకు భిన్నంగా భాషపయిన బలవంతంగా తమ ప్రభావాన్ని చూపుతాయేకాని అవి ఏ విధంగానూ సార్వత్రికాలు కావు.

---

6. పైన ఇచ్చిన ఉదాహరణలన్నీ కూడా కేవలం (ఆకృతి) కల్పనాత్మక (schematic) మైనవే. వీటైనన్ని ఎక్కువ ధ్వని పరిణామశ్రేణులను ఒకే తొలి నియమానికి సంబంధించేటట్లుగా ప్రస్తుతం ప్రయత్నిస్తున్న భాషాశాస్త్రం చేస్తున్న పని సమంజసమైనదే: ఉదాహరణకు మిల్లెట్ గ్రీక్ స్పర్శకాలలోని పరివర్తనలను క్రమేపి వాటి ఉచ్చారణ దుర్బలం కావటంద్వారా వివరిస్తున్నాడు (చూ. *Mem, de la Soc, de Ling.* IX, PP 163ff). ధ్వని పరిణామాల స్వభావాన్ని గూర్చిన తుదినిర్ణయాలు చరమ విశ్లేషణలో సహజంగానే సార్వత్రిక యాథార్థ్యాలుఉంటే, వాటికి వర్తింపజేయవచ్చు. [సం.]

ఒక్క-ముక్కలో - ఇదే నేను స్పష్టంగా చెప్పటానికి యత్నిస్తున్న అంశం — ఈ రెండు వర్గాల యాథార్థ్యాలలోను ఏదీ కూడా ఇంతకుముందు మనం నిర్వచించుకొన్న అర్థంలో సూత్రం అనేదానికి కట్టుబడేదికాదు. అయినప్పటికీ కూడా ఇంకా భాషాసూత్రాలు అని ఎవరయినా వాడదలుచు కొంటే. ఆ మాటకు అది ఏవర్గం యాథార్థ్యాలను నిర్దేశిస్తుందో అనేదానిమీద ఆధారపడి పూర్తిగా వేరే అర్థమే ఉంటుంది.

*7. ఒక సార్వకాలిక దృక్పథముందా?*

ఇంతదాకా సూత్రం (law) అనే పదాన్ని న్యాయశాస్త్ర సంబంధి అర్థంలోనే వాడినాము. కాని, భౌతిక ప్రకృతిశాస్త్రాలలో వాడే అర్థంలో, అంటే సర్వత్ర, సార్వకాలికంగా సరిచూచుకో దగిన (verifiable) సంబంధాలు అనే అర్థంలో భాషలో ఈ పదాన్ని వాడగూడదా? సంగ్రహంగాచెప్తే, భాషను సార్వకాలికతదృష్ట్యా అధ్యయనం చేయగూడదా?

నిస్సందేహంగా, ధ్వనిసంబంధి మార్పులు ఎప్పుడూ జరుగుతూనే వచ్చినాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి కనుక, ఈ సార్వత్రిక దృగ్విషయం భాషలో ఒక శాశ్వత లక్షణం అందుచేత అది భాషాసంబంధి సూత్రాలలో ఒకటి. చదరంగంలో మాదిరిగానే భాషా శాస్త్రంలోనూ (చూ. ఇదే అధ్యాయం; తులనాత్మకంగా ఉదాహృతమైన రెండు వర్గాలకు మధ్యగల విభేదం) అన్ని సంఘటనలనూ దాటి అతీతంగా బతికిఉండే సూత్రాలు ఉన్నాయి. అయితే అవి రూపుగొన్న యాథార్థ్యాలతో సంబంధం లేకుండా స్వతంత్రమైన అస్తిత్వం గల సార్వత్రిక నియమాలు. మనము విశిష్టమైన, స్పష్ట గ్రాహ్యమైన యాథార్థ్యాలను గూర్చి ఆలోచించేటప్పుడు సార్వకాలిక దృక్పథం అనే ప్రసక్తి లేదు. ప్రతి ధ్వనిపరిణామం దానికి సరిగా ఎంతటి వ్యాప్తి ఉన్నా ఒక నిర్దిష్టకాలానికి, ప్రాంతానికీ పరిమితమైనది; అన్నికాలాలలోను, అన్నిస్థలాలలోను ఏమార్పు సంభవించదు. ఈ సార్వత్రిక నియమాలనేవి ఏది భాషకు చెందినదో, ఏదికాదో నిర్ణయించే ఆ ఆధారాంశాలు మాత్రమే. సార్వకాలిక వివరణకులొంగే రూపుగొన్న (concrete) యాథార్థ్యమేదీ భాషకు చెందినది కావటానికి వీలులేదు. ఫ్రెంచ్ శబ్దం *chose* 'వస్తువు, పదార్థం' (thing) తీసుకొందాము. భిన్నకాలిక దృక్పథంతో చూస్తే ఇది దానికి లాటిన్ మూలమైన *causa* అన్నదానికి ప్రతియోగితలో ఉంది. ఏకకాలిక దృక్పథంనుంచి చూస్తే ఆధునిక ఫ్రెంచ్‌లో దానితో సహచరించే ప్రతిదానికి ప్రతియోగితలో ఉంది. ఆ శబ్దంలోని ధ్వనులను మాత్రమే స్వతంత్రంగా తీసుకొన్నప్పుడు (*š̌oz* సార్వకాలిక పరిశీలనకు వీలునిస్తాయి, కాని వాటికి భాషాసంబంధి మూల్యంలేదు. సార్వకాలిక దృక్పథం దృష్ట్యా కూడా, *šoz* ను *ün šoz admirablə* 'ఒక ప్రశస్త పదార్థం' ('an admirable thing') అనే వాక్యప్రవాహంలో పరిశీలిస్తే అది ఒక అంశం (unit) కాదు. ఆకార విరహితమైన రాశి; ఆమాటకు వస్తే *oza* అనో *nšo* గ్రహించక *šoz* అనే ఎందుకు గ్రహించాలి? దానికి అర్థంలేదు కాబట్టి అది,

ఒక మూల్యమూ కాదు. భాషలోని విశిష్ట యాథార్థ్యాలను అందుకోవటానికి సార్వకాలిక దృక్పథం ఉపయోగపడదు.

*8. ఏకకాలికతా, భిన్నకాలికతల సాంకర్య ఫలితాలు రెండు ఉదాహరణలను గ్రహిద్దాం.*

(a) ఏకకాలికమైన నిజం భిన్నకాలికతకు చెందిన నిజాన్ని కాదంటున్నట్లు కనిపిస్తుంది. పైపైన మాత్రమే చూచేవాడు. ఈ రెంటిలో ఏదో ఒక దానిని మాత్రమే ఎంపిక చేసుకోవలసి ఉన్నట్లు ఊహిస్తాడు. నిజానికి ఇది అనావశ్యకం; ఒక నిజం మరోనిజాన్ని తోసివెయ్యదు. ఫ్రెంచ్ *dépit* 'స్పర్ధ ('spite') అనేదానికి మొదట్లో తేలికభావం (contempt) అనే అర్థమున్నది; అంతమాత్రాన ఈనాడు దానికి పూర్తిగా భిన్నమైన అర్థం ఉంది. ఇందుకది ప్రతిబంధకం ఏమీకాదు. వ్యుత్పత్తి ఏకకాలిక మూల్యమూ పరస్పర విభిన్నమైనవి. అట్లాగే సాంప్రదాయిక వ్యాకరణం శత్రర్థకం (present participle) రూపాంతర శీలమైనదనీ, ఆధునిక ఫ్రెంచ్‌లో కొన్ని సందర్భాలలో విశేషణం మాదిరిగానే అన్వయం (agreement) చూపుతుందనీ (పో.చూ. une eau *courante*) 'ప్రవహించే నీరు' ('*running* water') మరికొన్నిచోట్ల రూపాంతరశీలం కాదని (పో.చూ. une personne *courant* dans la rue 'వీధిలో పరుగెత్తుతున్న మనిషి' a person *running* in the street) చెబుతుంది. అయితే చారిత్రక వ్యాకరణం అది ఒకే ఒక్క రూపానికి సంబంధించిన ప్రశ్న కాదని చూపుతుంది: మొదటిది రూపాంతరశీలమైన లాటిన్ కృదంత విశేషణం (*currentum*) కొనసాగింపు కాగా రెండోది రూపాంతరశీలంకాని భావార్థకం (gerund) యొక్క *currendō* పంచమీ రూపంనుంచి ఏర్పడింది.[7] ఏకకాలికమైన నిజం భిన్నకాలికమైన నిజాన్ని కాదంటున్నదా? చారిత్రక వ్యాకరణం పేరిట సాంప్రదాయిక వ్యాకరణాన్ని ఖండించవలసి ఉందా? లేదు. అట్లా చేసినట్లయితే సగం యాథార్థ్యాలను తెలుసుకొన్నట్లే; చారిత్రక యాథార్థ్యం ఒక్కటే ప్రధానమని భాషను ఏర్పరచటానికి (constitute) అదొక్కటే చాలుననీ అనుకోరాదు. ఉద్భవాన్ని (origin) దృష్టిలో పెట్టుకొని చూస్తే కృదంత విశేషణమైన *courant* లో రెండు మూలకాలు ఉన్నాయనటం నిస్సందేహం; అయితే వక్తల సమాజపు సామూహిక మనస్సులో ఈ రెండూ కలిసిపోయి ఒకటిగానే భాసించింది. భిన్నకాలికమైన నిజంమాదిరిగా ఏకకాలిక నిజం కూడా అంతే కేవలమైన నిర్వివాదాంశమే.

(b) ఏకకాలికమైన నిజం భిన్నకాలికమైన దానికి ఎంత సదృశమంటే ప్రజలు ఆ రెంటినీ కలగలుపు చేసుకొని, వాటిని విడదీయటం అనావశ్య

---

7. సార్వత్రికంగా ఆమోదం పొందిన సిద్ధాంతాన్ని ఇటీవల ఎమ్. ఇ. లార్చ్ (*Das invariable Participium praesentis.* Erlangen, 1913) ఎదుర్కొనటానికి యత్నించినాడు. కాని విఫలమైనాడని అనుకొంటాం, బోధనాత్మకమైన మూల్యం ఉన్న ఉదాహరణను విడిచిపెట్టవలసిన కారణం లేదు. [సం.]

కమని భావిస్తారు. ఉదాహరణకు, ఫ్రెంచ్ *père* 'తండ్రి' (father) అనేపదానికి అర్థం వివరించటానికి లాటిన్ *pāter* కు కూడా అదే అర్థమనే విషయం తెస్తారు. మరోఉదాహరణ : లాటిన్‌లో అపదాది వివృతాక్షరాలలో హ్రస్వ *a* అనేది *i* అయింది. *faciō* తో పాటుగా *conficiō*, *amīcus* తో *inimīcus* మొ. ఉన్నాయి. ఈ సూత్రాన్ని తరుచు ఇట్లా చెబుతారు : "*faciō* లోని *a* అనేది ప్రథమాక్షరంలో ఉండబోని కారణంగా *conficiō* లో *i* గా మారుతుంది." ఇది నిజంకాదు; *a* ఎన్నడూ *conficiō* లో *i* గా మారలేదు. నిజాన్ని పునఃస్థాపించాలంటే రెండు కాలవ్యవధులనూ, నాలుగు పదాలను గుర్తించవలసి ఉంటుంది. వక్తలు ముందు *facio* - *confaciō* అనేవారు. తరవాత *confaciō* అనేది *conficiō*గా మారింది. *faciō* మాత్రం మారకుండా అట్లాగే ఉండిపోయింది. అందువల్ల వక్తల వ్యవహారాలలో *facio* - *conficiō* ఉన్నట్లైంది.

*faciō*⟷*confaciō* కాలవ్యవధి A

*faciō*⟷*conficiō* కాలవ్యవధి B

'మార్పు' అనేది వచ్చిఉంటే అది *confaciō* అనేది *conficiō* కావటంలో ఉంది; అసమంజసంగా ఏర్పరిచిన ఆ సూత్రం *confaciō* ప్రస్తావనే చేయదు! ఆ విధంగా భిన్నకాలికమైన మార్పుకాక దానికంటే పూర్తిగా భిన్నమైనది మరొక యాథార్థ్యం కూడా ఉంది. అది కేవలం *faciō*, *conficiō*ల మధ్య ఏకకాలిక ప్రతియోగితకు మాత్రమే సంబంధించినది. అది యాథార్థ్యమనటానికి వీలులేదు, ఫలితం మాత్రమే అని చెప్పే అవకాశం లేకపోలేదు. అయినప్పటికీ కూడా అది తనవర్గానికి చెందిన ఒక యాథార్థ్యమే అవుతుంది! నిజానికి ఏకకాలిక దృగ్విషయాలన్నీ అట్లాగే ఉంటాయి. *faciō*: *conficiō* ల మధ్య ప్రతియోగిత నిజమైన మూల్యాన్ని ఆ ప్రతియోగిత అధిక విశిష్టత కలది కాకపోవటంవల్లనే గుర్తించటం జరగలేదు. కాని *Gast*: *Gäste*; *gebe*:*gibt* వంటి ప్రతియోగితలు ధ్వనిపరిణామంలో కాకతాళీయంగా ఏర్పడినఫలితాలే అయినప్పటికీ ఏకకాలిక వర్గానికి చెందిన మౌలికవ్యాకరణ దృగ్విషయాలైనాయి. ఉభయ వర్గాలు తక్కిన అంశాలలో సన్నిహితంగా సంబంధించి ఉండి పరస్పరం నియమించుకొంటాయన్న యాథార్థ్యం బట్టి వాటిని వేరుచేసి ఉంచటం అంత అవసరం కాదన్న నిర్ణయం సాధ్యమౌతున్నది; నిజానికి అట్లాంటి పద్ధతి నిష్ప్రయోజనమని గుర్తించక భాషాశాస్త్రం కొన్నిదశాబ్దాలుగా వాటిని కలగలుపు చేసింది.

ఈ పొరపాటు కొన్ని సందర్భాలలో తేటతెల్లంగా కనబడుతుంది. ఉదాహరణకు గ్రీక్ *phuktós* ను సాధించటానికి గ్రీక్‌లో *g* కాని, *kh* కాని శ్వాసాత్మక హల్లుల ముందు *k* అయింది అని చెప్పి, *phugeîn*: *phuktós*, *lékhos*: *léktron* మొ. ఏకకాలిక అనురూపతలను ఉదాహరిస్తే సరిపోతుందని అనిపించవచ్చు. కాని *tríkhes*: *thriksí* లాంటి సందర్భంలో *t* అనేది *th* 'కావటం' వంటి ఒక గట్టిచిక్కు ఎదురవుతుంది. ఈ రూపాలను చారిత్రకంగాను, సాపేక్ష కాలక్రమం (relative chronology) ద్వారా మాత్రమే సాధించవచ్చు. మూలగ్రీక్

ప్రాతిపదిక *thrikhకు పదాంత—si చేరి thriksí అయింది. lekh- అనే ధాతువు నుంచి léktron అనేదానిని నిష్పన్నంచేసిన అతి ప్రాచీన ప్రక్రియతో తుల్యమైనదే ఇక్కడి ప్రక్రియ కూడా. ఆ తరవాత ఒకే శబ్దంలో ఒక మహాప్రాణధ్వనికి తర వాత మరొకటి వచ్చినప్పుడు ముందున్నది స్పర్శకంగా మారిపోయింది. అట్లా *thrí khes అనేది trí khes అయింది; సహజంగా thriksi ఈ సూత్రం నుంచి తప్పించుకొంది.

## 9. తుది నిర్ణయాలు

భాషా శాస్త్రాన్ని రెండుగా చేసే ఘట్టం ఇక్కడ రెండోసారి వచ్చింది. మొదట భాష, భాషణం అనే రెంటిలో ఒకదాన్ని ఎంపిక చేసుకొనే అవసరం కలిగింది (చూ. ప్రవేశిక : అధ్యాయం IV). మళ్లా ఇక్కడ రెండు దారులూ చీలే చోటికి వచ్చినాం : ఒకదారి భిన్నకాలికతకు, రెండవది ఏక కాలికతకు దారితీస్తున్నాయి.

వర్గీకరణకు సంబంధించిన ఈ ద్విత్వనియమాన్ని అవగాహన చేసు కొన్న తరవాత మనం ఒకమాట చేర్చుకోవచ్చు : భాషలో భిన్నకాలికమైన ప్రతిదీ భాషణంవల్లనే భిన్నకాలిక మౌతుంది. మార్పుకు సంబంధించిన మూల బీజం భాషణంలోనే ఉంది. ప్రతిమార్పు అది సార్వత్రికంగా వచ్చేముందర ఎవరో కొద్దిమంది వ్యక్తుల ద్వారానే ప్రారంభమౌతుంది. 16వ శతాబ్దిదాకా క్రియారూపనిష్పత్తి ich was wir waren (పో.చూ. ఇంగ్లీష్ I was, we were) అనే ఉండగా ఆధునిక జర్మన్‌లో ich war, wir waren అని అంటున్నారు. was బదులుగా war అనేదాన్ని ప్రవేశపెట్టటం ఎట్లా జరిగింది? కొద్దిమంది వక్తలు waren అనే దాని ప్రభావం కింద సాదృశ్యంకు లోబడి war అని సృష్టించినారు: ఇది భాషణానికి సంబంధించిన యాథార్థ్యం. కొత్తగా వచ్చిన రూపం పలుసార్లు పునరుక్తమై సమాజంచేత ఆదృతమైంది : అప్పుడది భాషా యాథార్థ్యమైంది. అయితే భాషణంలో వచ్చిన నవకల్పనలకు అన్నిటికీ అట్లాంటి సఫలత ఉండదు. అవి వ్యక్తినిష్ఠంగా ఉన్నంతకాలం మనం భాషను అధ్య యనం చేస్తున్నాం కనక వాటిని పట్టించుకోనక్కరలేదు. వక్తల సమాజం ఆ నవకల్పనలను ఆదరించేదాకా అవి మన పరిశీలనలో చేరే యోగ్యతను సంత రించుకోవు.

పరిమాణాత్మకమైన యాథార్థ్యానికి ముందుగా ఎప్పుడూ భాషణ రంగంలో ఒక యాథార్థ్యం, ఆ మాటకు వస్తే సదృశ యాథార్థ్యాల బాహుళ్యం ఉంటుంది. ఏ నవకల్పన చరిత్రలోనైనా ఎప్పుడూ రెండు విభిన్న ఘట్టాలుంటాయి ; అవి (1) వ్యక్తిగత వ్యవహారంలో అది పొటమరించటం. (2) అది బాహ్యరూపంలో అట్లాగే ఉన్నా సమాజం చేత ఆదరింపబడి భాషా యాథార్థ్యం కావటం. దీనివల్ల పైన చేసిన వివక్షు దృఢపడుతుందే కాని పూర్వ పక్షంకాదు.

భాషా శాస్త్రాధ్యయనం సాగవలసిన హేతుబద్ధమైన రూపాన్ని ఈ పట్టిక నిరూపిస్తుంది.

(మానవ) భాష (human) speech
- భాష (language)
  - ఏకకాలికత (synchrony)
  - భిన్నకాలికత (diachrony)
- భాషణం (speaking)

ఒక శాస్త్రం యొక్క ఆదర్శవంతమైన సిద్ధాంత రూపం దాని అనువర్తన ప్రయోజనాలఅవసరాల బలవంతాన ఏర్పడినది ఎన్నటికీ కాజాలదని గుర్తించాలి; భాషాశాస్త్రంలో ఈ ప్రయోజనావసరాలు తక్కినవాటిలో కంటే మరీ ఒత్తిడి తెచ్చేవిగా ఉంటాయి. భాషాశాస్త్ర పరిశోధనలో అధికంగా కనబడే గందరగోళానికి కొంత యివే కారణం. ఇక్కడ స్థాపించిన వివక్షను శాశ్వతంగా అంగీకరించటం జరిగినా, నిర్వచించిన ఆదర్శం పేరిట పరిశోధనలను బలవంతాన ఖచ్చితంగా తీర్చిదిద్ది ఒకదారిన పెట్టటం కుదరదు.

ఉదాహరణకు ప్రాచీన ఫ్రెంచ్‌ను ఏకకాలికాధ్యయనం చేసేటప్పుడు భాషాశాస్త్రజ్ఞుడు పనిచేసేయాథార్థ్యాలకు,నియమాలకు 13వశతాబ్దం నుంచి 12వ శతాబ్దంలోకి ఆ భాష పూర్వ గాథను వెతుక్కుంటూ వెళ్లేటప్పుడు కనవచ్చే వాటికి మధ్య తుల్యాంశాలేవీ ఉండవు. పైపెచ్చు అతడు పనిచేసే యాథార్థ్యాలు, నియమాలు ఇప్పుడింకానిలిచిఉన్న బంటూభాషనో, క్రీ పూ 400 నాటి ఏటిక్ గ్రీక్‌నో, ఇంకా ఆమాటకు వస్తే ఈనాటి ఫ్రెంచ్‌నోవర్ణించేటప్పుడు బయటపడేవాటికి సదృశ్యంగా ఉంటాయి. వైవిధ్యంగల ఈ వర్ణనలన్నీ ఒకేరకం సంబంధాలపైన ఆధారపడి ఉంటాయి. ప్రతిభాషా ఒక సంవృత వ్యవస్థ (closed system)అయితే, భాషలన్నిటా కొన్ని నిర్దిష్టనియమాలేఉండి భాషాశాస్త్రవేత్తకు ఎక్కడికి పోయినా అవే కనిపిస్తాయి. అతడు ఒకేవర్గంలో పనిచేస్తూ ఉండటమే అందుకు కారణం. చారిత్రకాధ్యయనం కూడా ఇందుకు భిన్నమైనదేమీకాదు. భాషాశాస్త్రజ్ఞుడు ఫ్రెంచ్ చరిత్రలో ఏదోఒక నిర్దిష్టభాగాన్ని (ఉదాహరణకు 13వ శతాబ్దంనుంచి 12వ శతాబ్దంవరకు) పరీక్షిస్తున్నా, జావనీస్‌నో ఏదో మరో ఇతర భాషను పరీక్షిస్తున్నా ప్రతి సందర్భంలోనూ అతడు పనిచేసేది ఒకేరకం యాథార్థ్యాలతోటే; భిన్నకాలిక వర్గానికిచెందిన సార్వత్రిక సత్యాలను స్థాపించటానికి వాటిని పోల్చిచూడటమే అతడుచేయవలసింది. ఆదర్శప్రాయమైన విషయం ఏమిటంటే ప్రతివిద్వాంసుడూ ఏదోఒక పరిశోధన క్షేత్రానికి అంకితమైపోయి. ఆ వర్గంలో సాధ్యమైనన్ని అధిక సంఖ్యాక యాథార్థ్యాలతో పనిచేయటమే; అయితే అట్లాంటి భిన్న భిన్న భాషలలో శాస్త్రదృష్టితో అధికారం సంపాదించటం

చాలా కష్టమైనపని. అట్లాకాకుండా, వ్యవహారంలో ఉన్న ప్రతిభాషను అధ్యయనానికి ఒక ప్రమాణంగా స్వీకరించి పరిస్థితుల ప్రాబల్యం చేత దానినే పర్యాయంగా చారిత్రక, స్థితిశీలదృక్పథాలనుంచి పరిశీలించటమే జరుగుతుంది. అన్నిటి కంటెముందు, ఇట్లాఒక ప్రమాణాన్ని (unit) ఏర్పరచటం సిద్ధాంతరీత్యా సమంజసం కాదన్నమాట జ్ఞాపకం ఉంచుకోవాలి. భాషావైవిధ్యం గంభీరమైన ఏకత్వాన్ని నిగూఢపరుస్తుంది. భాషాధ్యయనంలో మనం ఏమార్గాన్ని అవలంబించినా, ప్రతియాథార్థ్యమూ అది ఏవర్గానికి చెందినదో ఆ వర్గంలో దానినిగానే గ్రహించాలిగాని, రెండింటిని మిళితం చేయరాదు.

ఇంతకుముందు నిర్వచించిన రీతిగా ఉన్న భాషాశాస్త్రంలోని రెండు విభాగాలను ఇప్పుడు క్రమంగా అధ్యయనం చేద్దాము.

*ఏకకాలిక భాషాశాస్త్రం* సహ-అస్తిత్వంలో ఉన్నపదాలను బంధించి ఉంచి, వక్తల సామూహిక మనస్సులో ఒకవ్యవస్థను ఏర్పరిచే తార్కిక, మానసిక సంబంధాలతో ప్రమేయంఉన్నది.

*భిన్నకాలిక భాషాశాస్త్రం* అందుకు భిన్నంగా, సామూహిక మనస్సు గ్రహించజాలని క్రమానుగత పదాలను బంధించిఉంచే సంబంధాలను అధ్యయనం చేస్తుంది; ఆ పదాలు ఒకవ్యవస్థగా ఏర్పడకుండా ఒకదాని బదులు మరొకటి వచ్చి నిలిచేవి.

రెండో భాగం

# ఏకకాలిక భాషాశాస్త్రం

అధ్యాయం *1*

## సాధారణ విషయాలు

సాధారణ ఏకకాలిక భాషాశాస్త్ర ధ్యేయం ఏ భాషాస్థితికిగాని అవయవాలైన వైయక్తిక ఏకకాలిక (idiosynchronic) వ్యవస్థ ప్రాథమిక నియమాలను స్థాపించటమే. మొదటిభాగంలో వివరించిన చాలా అంశాలు చాలావరకు ఏకకాలికతకు సంబంధించినవే; ఉదాహరణకు సంకేతం సాధారణ ధర్మాలను రెండు భాషా శాస్త్రాలను విభజించదగిన అవసరాన్ని నిరూపించే టందుకు వాడినా, అవి ఏకకాలికతలో అవయవభూతమైనవే.

'సామాన్య వ్యాకరణం' అని మనం వ్యవహరించేదంతా ఏకకాలికతకు చెందినదే; ఎందువల్లనంటే, వ్యాకరణం కిందికివచ్చే విభిన్న సంబంధాలన్నింటినీ స్థాపించగలగటం భాషాస్థితులద్వారానే సాధ్యపడుతుంది. ముందు వచ్చే అధ్యాయాలలో స్థితిశీల భాషాశాస్త్రంలోని ప్రత్యేక సమస్యలను పరిష్కరించటానికో, లేదా, ఒక భాషాస్థితిని సూక్ష్మవిశేషాలతో వివరించటానికో ఆవశ్యకమైన మౌలిక నియమాలను మాత్రమే పరిశీలిద్దాం.

చారిత్రక భాషాశాస్త్రాధ్యయనంకంటే స్థితిశీల భాషాశాస్త్రాధ్యయనమే సాధారణంగా మరీకష్టమైనది. పరిణామాత్మక యాథార్థ్యాలు విస్పష్టంగా ఉంటాయి;సులువుగాఅర్థచేసుకోదగిన క్రమానుగత పదాలను బంధించిఉంటాయి. అందులో కనబడే సంబంధాలు. వరసగా వచ్చిన మార్పులశ్రేణిని అనుసరించటం సులువుగానూ, తరచు కుతూహలకరంగానూ కూడా ఉంటుంది. కాని, మూల్యాలను, సహ-అస్తిత్వమున్న సంబంధాలను లోతుగా తరచిచూసే భాషాశాస్త్రంలో ఎక్కువ చిక్కులు తగులుతాయి.

వ్యవహారంలో భాషాస్థితి అనేది ఒక బిందువులాంటిదికాదు; అది ఒక నిర్దిష్టకాలవ్యవధి ; ఏర్పడిన పరివర్తనల మొత్తం అత్యల్పస్థాయికి లేదా కనిష్ఠ స్థాయికి చెందినటువంటి కాలవ్యవధి. ఆ వ్యవధి విస్తృతి పదేళ్లుకావచ్చు. ఒక తరంకావచ్చు. ఒకశతాబ్దమో, ఇంకా ఎక్కువో కూడా కావచ్చు. ఒకభాషబహు దీర్ఘకాలం ఏమీ మార్పేలేనట్లుగా ఉండి ఉండి ఒక్కసారిగా కొద్ది సంవత్సరాలలో మౌలికమైన పరివర్తనలకు గురికావటం సంభవమే. ఒకానొకకాలంలో

పక్కపక్కనే ఉన్న రెండు భాషలలో ఒకటి ఉద్భృతంగా మారి రెండోది అసలుమారకపోవటమూ జరగవచ్చు. వీటిలో మొదటిదానికి భిన్నకాలిక అధ్యయనము, రెండోదానికి ఏకకాలిక అధ్యయనమూ అవసరమౌతాయి. ఒక కేవల భాషాస్థితిని నిర్వచించాలంటే మార్పులు లేనిది అని అనవలసి ఉంటుంది. కాని ఏది ఎట్లాఉన్నా భాష మారుతూనే ఉంటుంది. కాబట్టి అధ్యయనావసరాలకు భాషా స్థితినిగ్రహించటం అంటే ప్రాముఖ్యంలేని మార్పులను లెక్కలోకి తీసుకోక పోవటమే. సంవర్గమానాల (logarithms) లెక్కలు కట్టేటప్పుడు అతిసూక్ష్మ పరిమాణాలను గణితశాస్త్రజ్ఞులు విడిచిపెట్టివేసినట్లే ఇదికూడా.

రాజకీయ చరిత్రలో కాలంలో ఒక స్థానమైన శకానికి (*era*), కొంత వ్యవధిని ఇముడ్చుకొన్న యుగానికీ (period) మధ్యభేదాన్ని పాటిస్తారు. అయినా కొన్ని లక్షణాలు మొత్తంగా కొంతకాలం మారకుండా ఉన్నవని భావించినప్పుడు ఆంటోనియన్ ఇరా, ద ఇరా ఆఫ్ క్రూసేడ్స్ మొ. విధంగా వ్యవహరించటం కద్దు. స్థితిశీల భాషాశాస్త్రం అట్లాంటి శకాలతో వ్యవహరిస్తుంది అని అన్నా అనవచ్చు. అయితే అంతకంటే స్థితి అన్నదే మేలయిన పదం. సాధారణంగా ఒకశకానికి ముందు చివరల ఉన్న వ్యవహారస్థితిని మార్చటానికి చూచేవదోఒక తీవ్రోపద్రవంజరుగుతుంది. భాషలోనూ అట్లాంటివేవో జరుగుతాయన్న భావానికి స్థితి అనే పదం ఆస్కారాన్ని ఇవ్వదు. ఆదేకాక, చరిత్రలోనుంచి తెచ్చుకొన్న పదం కావటంచేత శకం అనేది భాషనుగూర్చి తక్కువగాను, దాని చుట్టూఉండి నియంత్రించే పరిస్థితులను గూర్చి ఎక్కువగాను ఆలోచించేటట్లు కూడా చేస్తుంది. ఒక్క ముక్కలోచెప్తే, అది మనం బాహిర భాషాశాస్త్రం అని వ్యవహరించేదానినే (చూ. ప్రవేశిక: అధ్యాయం V) సూచిస్తున్నట్లు కనబడుతుంది.

అంతేకాకుండా, భాషాస్థితిని నిర్వచించటంలో ఉన్న కష్టం కాల పరిమితి నిర్ణయించటం ఒక్కటేకాదు; స్థలంకూడా అట్లాంటి సమస్యనే తెస్తుంది. సంగ్రహంగా చెప్తే, భాషాస్థితి అనే భావన ఉజ్జాయింపయినది మాత్రమే. తక్కిన చాలా శాస్త్రాలలో మాదిరిగానే, స్థితిశీలభాషాశాస్త్రంలోను మామూలుగా దత్తాంశాల సంశ్లిష్టతను తగ్గిస్తేనేతప్ప ఆలోచనా సరళి కుదరదు.

అధ్యాయం - 2

# భాషా విషయక మూర్త వస్తువులు

## 1. వస్తు, ప్రమాణ, నిర్వాచనం

భాషను రూపొందించే సంకేతాలు వాస్తవికవిషయాలే(real objects) కాని అమూర్తీకృతాలు(abstractions)కావు. (చూ. ప్రవేశిక: అధ్యాయం III. వ్యవహార వాస్తవికతలలో స్థానం); భాషాశాస్త్రంలో సంకేతాల, వాటి సంబంధాల అధ్యయనం జరుగుతుంది: అవి మన శాస్త్రంలో మూర్తవస్తువులు (*concrete entities*).

ఈ మొత్తం విషయంలో అతిప్రాధాన్యం వహించే రెండు నియమాలను మొదట జ్ఞాపకం తెచ్చుకొందాం:

1) సంకేతకం సంకేతితంతో సహచరించటం ద్వారా మాత్రమే భాషావస్తువుకి (linguistic entity) అస్తిత్వం ఉంటుంది. (చూ. మొదటి భాగం: అధ్యాయం I, సంకేతం, సంకేతితం, సంకేతకం). ఈ రెండు మూలకాలలో ఏదో ఒకటిమాత్రమే మిగిల్చినప్పుడు వస్తువు అదృశ్యమౌతుంది. ఒక మూర్తధ్యేయం బదులుగా వట్టి అమూర్తీకృతం మాత్రమే అప్పుడు ఎదురవుతుంది. వస్తువులో ఒక భాగాన్ని మాత్రమే గ్రహించి దానిని సాకల్యంగా గ్రహించగలిగినామని భావించే ప్రమాదం ఎప్పుడూ ఉంది; ఉదాహరణకు వాక్ప్రవాహాన్ని అక్షరాలుగా విడదీసినప్పుడు ఇదే జరుగుతుంది. వర్ణనిర్మాణ శాస్త్రంలోతప్ప అక్షరాలకు ప్రాధాన్యం లేకపోవడం ఇందుకు కారణం. ధ్వనుల అనుక్రమం ఒక అభిప్రాయానికి ఆధారమైతేనే భాషఅవుతుంది. అట్లా కాకుండా విడిగా పరిశీలిస్తే అది శరీర ధర్మశాస్త్రాధ్యయన విషయమౌతుందే కాని అంతకంటే మరేమికాదు.

సంకేతకంనుంచి విడదీసినప్పుడు సంకేతితం విషయమూ అంతే అవుతుంది. స్వతంత్రంగా విడదీసి పరిశీలిస్తే, "ఇల్లు" ("house") "తెల్ల" ("white") "చూచు"("see") మొ. భావాలన్నీ మనోవిజ్ఞాన శాస్త్రానికి చెందినవి. శబ్దప్రతిరూపంతో సహచారిత ఏర్పడినప్పుడే అవి భాషావస్తువులవుతాయి. భాషలో ఒకధ్వని ఖండం (slice of sound) భావంయొక్క ఒక గుణమైనట్లే, భావమనేది దాని ధ్వని పదార్థం యొక్క గుణం ద్విముఖమైన భాషాప్రమాణాన్ని (unit) ఆత్మ, శరీరం కలిసి ఏర్పడిన మానవవ్యక్తితో తరుచు పోలుస్తూ ఉంటారు. ఈ పోలిక అంతతృప్తికరమైనదికాదు. ఇంతకంటే

హైడ్రోజన్, ఆక్సిజన్‌ల సమ్మేళనమైన నీరువంటి రసాయనిక సంయోగ పదార్థంతో పోల్చడం మెరుగు; విడివిడిగా తీసుకొన్నప్పుడు ఇందులోని ఏ మూలకానికీ నీటికున్న ఏధర్మమూ లేదు.

2) భాషావస్తువును సీమితం చేస్తేనే (delimit) తప్ప, అంటే ధ్వని ప్రవాహంలో దానిచుట్టుఉన్న సమస్తంనుంచి దానిని విడదీస్తేనే తప్ప ఖచ్చితంగా నిర్వచించలేం. భాషాయంత్రాంగంలో ఇట్లా సీమితం చేసిన వస్తువులు లేదా ప్రమాణాలు పరస్పర ప్రతియోగితలో ఉంటాయి.


కలగాపులగం అయిపోకుండా స్థలంలో ఉండగల దృశ్యసంకేతాలతో తుల్యంగా భాషాసంకేతాలను గ్రహించి, అందులోని సార్థక మూలకాలను మానసిక ప్రక్రియల అవసరం లేకుండా అట్లాగే పృథక్కరించ వచ్చుననే ఊహ మొదట రావచ్చు. భాషాసంకేతాలను సూచించటంలో "రూపం" (form) అన్న పదాన్ని వాడుకచేస్తుండటం (పో. చూ. "క్రియారూపం" ("verbal-form") "విశేష్యరూపం" (noun form) అనే వ్యవహారం). ఈ తప్పుచేయటానికి మద్దతునిస్తుంది. అయితే ధ్వనిప్రవాహం ప్రధానలక్షణం. అది రేఖీయం (linear)గా ఉండటమే అని (చూ. మొదటిభాగం: అధ్యాయం I, నియమం II : సంకేతకం రేఖీయ స్వభావం) మనకు తెలుసు. దానంతట దానినే పరిశీలిస్తే, అది ఒక రేఖమాత్రమే, అవిచ్ఛిన్నంగా రిబ్బన్ మాదిరిగా ఉండే దానిలో స్వయం సంపూర్ణం. విస్పష్ట నిరూపితమూ అయిన విభాగమేదీ శ్రవోగోచరం కాదు. ఆప్రవాహాన్ని విభజించచాలంటే అర్థాల సహాయాన్ని మనం ఆపేక్షించవలసి ఉంటుంది. ఒక అపరిచిత భాష వింటున్నప్పుడు ఆ ధ్వనుల అనుక్రమాన్ని ఎట్లా విశ్లేషించవలెనో మనంచెప్పలేము, ఎందువల్లనంటే, భాషాదృగ్విషయంలోని ధ్వనిభాగాన్ని మాత్రమే దృష్టిలోఉంచుకొని విశ్లేషణ సాగించటం అసంభవం. కాని మనకు ఆ ప్రవాహంలోని ప్రతిభాగంయొక్క అర్థం, ప్రమేయం తెలిస్తే, ఆ భాగాలు వాటంతట అవే ఒకదానినుంచి మరొకటి విడివడి రూపరహితమైన ఆ రిబ్బన్ ఖండాలుగా విభక్తం కావటం గమనించగలుగుతాము. అయినా ఆ విశ్లేషణలో భౌతికమైనదేమీ ఉండదు.

సారాంశంగా, భాష ముందే సీమితమై ఉన్న సంకేతాల సమితిగా ఇక ఆ సంకేతాలను వాటి అర్థాన్ని బట్టి, అమరికనుబట్టి అధ్యయనం చేయటమే తరువాయి అన్నట్లు సిద్ధంగా లభ్యంకాదు ; అది కలగాపులగమై ఉన్న ఒకరాశి; దానిలోని ప్రత్యేక మూలకాలు శ్రద్ధవల్ల పరిచయంద్వారా మాత్రమే ఆవిష్కృత మవుతాయి. ప్రమాణానికి (unit) విశిష్టమైన ధ్వన్యాత్మక లక్షణమేదీ ఉండదు; మనం చేయగలిగిన నిర్వచనమల్లా ఇదే: అది వాక్ప్రవాహంలో *దానిముందుగాని వెనకగాని ఉన్న సమస్తాన్నీ వదిలివేసి ఒకానొక భావానికి సంకేతకంగా ఉండేది.*

## 2. పరిమితి నిర్ణయ విధానం

భాష తెలిసినవ్యక్తి అతిసులువైన పద్ధతిలో అందులోని ప్రమాణాలను వేర్పరుస్తాడు. కనీసం సిద్ధాంతరీత్యానైనా ఇది నిజం. భాషణాన్ని భాషకు మూలాధారమైన పదార్థంగా ఉపయోగించి అది రెండు సమాంతర ప్రవాహాల వల్ల ఏర్పడినదిగా, ఒకటి భావాల ప్రవాహం (A), రెండోది ధ్వని ప్రతిరూప ప్రవాహం (B)-తీసుకోవటమే అతని పద్ధతి.

ఖచ్చితమైన పరిమితి నిర్ణయంలో ధ్వని ప్రతిరూపాల ప్రవాహంలో చేసే విభజన (a, b, c)భావాల ప్రవాహంలోచేసేవిభజన (a′,b′,c′) కి అనుగుణంగా ఉంటుంది.




ఫ్రెంచ్ నుంచి ఉదాహరణంగా *sižlaprã* తీసుకొందాం. *l* తరవాత విభజించి *siž*l ఒక ప్రమాణంగా చేయవచ్చునా? వీలులేదు. భావాలను గమనిస్తే చాలు ఈ విభజన తప్పని తెలిపోతుంది. అట్లాగే *siž-la-prã* అనేవిధంగా అక్షర విభజన చేసినా అది భాషామూల్యం ఉన్న విభజన అని చెప్పటానికి వీలులేదు: దీనిని ఇట్లామాత్రమే విభజించవచ్చు: (1) *si-ž-la-prã* (si je la prends ('if I take it') (2) *si-ž-l-aprã* (si je l apprends 'if I' learn it) : శబ్దాలకు సంగతంచేసే అర్థాన్ని బట్టి ఏదో నిర్ణయించటం జరుగుతుంది.[1]

ఇట్లావచ్చిన ఫలితాన్ని సరిచూచుకొనేటందుకు, మనం సక్రమంగానే ప్రమాణాన్ని నిర్ధారణ చేస్తున్నామనుకోవటానికి, అదే ప్రమాణం ఉన్న అనేక వాక్యాలను పోల్చి తక్కినదానినుంచి దానిని విడదీసి ప్రతి సందర్భంలోను ఆ పరిమితి నిర్ణయం అర్థానికి అనుకూలంగా ఉన్నదా అనిసరిచూచుకోగలగాలి. రెండు ఫ్రెంచ్ పదబంధాలను తీసుకొందాము – మొదటిది *laforsdüvã* (la *force* du vent 'the *force* of the wind), రెండోది *abudfors* (a bout de force 'exhausted'; *literally* : 'at the end of one's *force*'). ఈ రెండు చోట్ల అదేభావం అదేధ్వని ఖండం, *fors* తో తాదాత్మ్యతవహిస్తున్నది. కనక అది తప్పనిసరిగా ఒక భాషా ప్రమాణమే, కాని *ilməforsaparle* (il me *force* a parler 'he *forces* me to talk') అన్నప్పుడు *fors* అన్నదానికి పూర్తిగా వేరే అర్థం వస్తుంది : అందుచేత అదిమరో ప్రమాణం.

1. పో. చూ. ఇంగ్లీ ష్లో సమాలు [jurmain]: "Your mine" లేదా You're mine." [అను.]

### 3. పరిమితి నిర్ణయంలోని వాస్తవిక బాధలు

పైన చెప్పిన పద్ధతి సిద్ధాంతరీత్యా చాలా సులువైనదిగానే కనిపిస్తుంది కాని దానిని అమలు పరచటం సులువేనా? పృథక్కరించవలసిన ప్రమాణాలు శబ్దాలే అని అభిప్రాయంతో బయలుదేరితే సులువనే అనిపిస్తుంది. వాక్యం శబ్దాల సమ్మేళనం తప్ప మరేమిటి? శబ్దాలకంటే తేలికగా గ్రహింపగలవి వేరే మున్నాయి? పైన ఇచ్చిన ఉదాహరణనే మళ్లా గ్రహించి చూస్తే *sižlaprã* వాక్ప్రవాహాన్ని విశ్లేషిస్తే నాలుగు ప్రమాణాలను పరిమితి నిర్ణయంచేయగలిగినామని చెప్పవచ్చు. ఆ ప్రమాణాలు *si-je-l-apprends* అనే శబ్దాలు. అయితే, శబ్దంయొక్క స్వభావాన్ని గూర్చి ఏకాభిప్రాయంలేదనే విషయాన్ని గుర్తించగానే మనం చిక్కునబడతాం. ఆపదానికి వాడుకగా చెప్పే అర్థం మూర్త ప్రమాణం (concrete unit) అభిప్రాయంతో పొసగదని ఏకాస్త ఆలోచించినా తెలుస్తుంది.

ఈ విషయమై నమ్మకం కుదరాలంటే ఫ్రెంచ్ *cheval* 'గుర్రం' ('horse'), బహువచన రూపం *chevaux* లను గూర్చి ఆలోచిస్తే చాలు. ఈ రెండూ ఒకే పదంయొక్క రెండు రూపాలని ప్రజలు చటుక్కున చెప్పేస్తారు. కాని సమస్తరూపాలుగా పరిశీలిస్తే అవి అర్థం విషయంలోగాని, ధ్వని విషయమై గాని రెండు భిన్న విషయాలు. *mwa* (*le mois* de septembre 'the *month* of september' లోని *mois*), *mwaz* (un *mois* oprès 'a *month* later లోని *mois*) లలో కూడా ఒకే శబ్దంయొక్క రెండు రూపాలున్నాయి; పైగా మూర్తప్రమాణం అనే ప్రశ్నేలేదు. అర్థం ఒకటేకాని ధ్వని ఖండాలు మాత్రం భిన్నమైనవి. మూర్త ప్రమాణాలను శబ్దాలతో తుల్యంచేయటానికి యత్నించగానే ఒక ద్వైవిధీభావ సమస్య ఎదురవుతుంది: *cheval, chevaux* లను, *mwa, mwaz* అనే రెండు ధ్వనులను బంధించే స్పష్టమైన సంబంధాన్ని ఉపేక్షించి అవి భిన్న భిన్న శబ్దాలనైనా చెప్పాలి; లేదా, మూర్తప్రమాణాలబదులు ఒకేశబ్దంయొక్క వివిధ రూపాలను సంధానించే అమూర్తీకరణంతో తృప్తిఅయినాపడాలి. మూర్త ప్రమాణంకోసం మనం శబ్దంలో కాక అన్యత్రా వెతకాలి. పైగా చాలా శబ్దాలు సంకీర్ణ (complex) ప్రమాణాలు; వాటిలోఉండే ఉపప్రమాణాలను (sub-units) (ప్రత్యయాలు, ఉపసర్గలు, ధాత్వంశాలు) తేలికగానే వేరుపరచగలం. *pain-ful, delight-ful* వంటి నిష్పన్న రూపాలను స్పష్టమైన అర్థం. ప్రమేయం ఉన్న వివిన్న విభాగాలు చేయవచ్చు. ఇందుకు విపర్యయంగా కొన్ని ప్రమాణాలు శబ్దాలకన్నా పెద్దవి: (సమాసాలు (ఫ్రెంచ్) *porte-plume* 'penholder'), పడిగట్టు పలుకుబళ్లు (locations) (*s' il vous plaît* 'please') విభక్త రూపాలు (*il a été* (he has been') మొ. కాని ఈ ప్రమాణాలుకూడా అసలు శబ్దాలంతగానూ ధ్వని ప్రవాహంలో కనవచ్చే ప్రమాణాల వ్యూహానుంచి విడదీసే పనిలోను, భాష వేటిమీద పనిచేస్తుందో ఆ మూర్త మూలకాలను నిర్దేశించటంలోను క్లిష్టత కలిగిస్తాయి.

ప్రమాణాలకు పరిమితులను నిర్ణయించటంలో వచ్చేవాస్తవికమైన చిక్కులు వక్తలకు తెలియవనటంలో సందేహంలేదు. ఏ మాత్రపు స్వల్పమైన ప్రాముఖ్యం ఉన్నట్లు కనబడినా అది ఒక మూర్త మూలకమేనని వాళ్లు అనుకొంటారు. కథనం (discourse) లోనుంచి వాళ్లు దానిని వేర్పరించటం చేయక మానరు. వివిధ ప్రమాణాలు సత్వరంగా, సున్నితంగా ఎట్లా వ్యూహంగా ఏర్పడతాయో (inter play) భావించటం ఒక ఎత్తు, ఒక క్రమపద్ధతిలో విశ్లేషించటం ద్వారా వాటిని వివరించడం మరొకఎత్తు.

భాషలో వాక్యాలే మూర్త ప్రమాణాలని చెప్పే ఒక సిద్ధాంతం బహుళవ్యాప్తిలో ఉంది: మనం వాక్యాలలోనే మాట్లాడి, ఆతరువాత వాటిలా శబ్దాలను పృథక్కరిస్తాం. కాని వాక్యం ఎంతవరకు భాషాసంబంధి (చూ. ఇదే భాగం : అధ్యాయం 4, విన్యాసక్రమాత్మక సంబంధాలు?) భాషణానికి చెందినదైతే వాక్యం భాషాప్రమాణమనటానికి వీలులేదు. అయితే ఈ చిక్కును ఒక పక్కన పెట్టగలమనుకొందాం. ఉచ్చరించగల వాక్యాలనన్నిటినీ మొత్తంగా దృష్టిలో పెట్టుకొంటే, అవి ఒక దానినొకటి ఏవిధంగానూ పోలిఉండక పోవటమేవాటిలో కొట్టవచ్చినట్లు కనబడేలక్షణం. జంతుశాస్త్రంలో వచ్చే ప్రజాతులన్నిటిలోని వ్యక్తులలో ఎంత వైవిధ్యం ఉంటుందో వాక్యాలలో వైవిధ్యం అంత ఉంటుందని మనకు ముందు తోస్తుంది. కాని ఇది భ్రమమాత్రమే. ఒకే ప్రజాతికి చెందిన జీవుల లక్షణాలలోని సామాన్యాంశం వాటిమధ్య గల భేదాలకంటే ఎక్కువ ముఖ్యమైనది. తద్విపరీతంగా వాక్యాలలో వైవిధ్యమే ప్రధానమైనది ఆ వైవిధ్యాన్ని తగ్గించే సామాన్యాంశం కోసం వెతికితే మనకు తెలియకుండానే మళ్లాతగిలేది శబ్దమూ దాని వ్యాకరణాత్మక లక్షణాలు. అట్లా మనం మళ్లా ముందువచ్చిన ఇబ్బందులలోనే పడతాం.

## 4. తుదినిర్ణయం

చాలా శాస్త్రాలలో ప్రమాణాలను (units) గూర్చిన ప్రశ్నేఉత్పన్నం కాదు: ఆ ప్రమాణాలు మొదటినుంచి సీమితం అయ్యే ఉంటాయి. జంతుశాస్త్రంలో ఆ జంతువే ముందు సాక్షాత్కరిస్తుంది. స్థలంలో పృథక్కృతాలుగా ఉన్ననక్షత్రాలతోటే ఖగోళశాస్త్రం వ్యవహరిస్తుంది. రసాయన శాస్త్రవేత్త పొటాసియం బైక్రోమేట్ స్వభావాన్ని, సంఘటనాన్ని అధ్యయనం చేయటంలో అది చక్కగా నిర్వచింపబడి వస్తువు అవునాకాదా అన్న సందేహమే పొడసూపదు.

వెంటనే గుర్తించగలిగిన మూర్తప్రమాణాలు ఒక శాస్త్రంలో లేవంటే అందుకు కారణం వాటి అవసరం లేకపోవటమే. ఉదాహరణకు చరిత్రలో ప్రమాణం వ్యక్తియా, శకమా, జాతియా? మనకు తెలియదు. అయితేనేమి? ఏమిటో తెల్సియనక్కర లేకుండానే చరిత్రాధ్యయనం చేయవచ్చు.

అయితే చదరంగం ఆట పూర్తిగా వివిధాలైన పాత్రల సంయోగమే అయినట్లు, భాషకూడా అందులో మూర్త ప్రమాణాల ప్రతియోగితమీద ఆధారపడిన ఒక వ్యవస్థ. ఆ మూర్త ప్రమాణాలను తెలుసుకోవటం మాని వెయ్యనూలేము; ఎటు తిరిగినా వెనక్కి వాటిదగ్గరకు ఒక్క అడుగు ముందుకు వెయ్యనూలేం. అయినప్పటికీ కూడా వాటి పరిమితులను నిర్ణయించటం చాలా నైపుణ్యంకోరే సమస్య: అసలు అట్లాంటివి ఉన్నాయా అన్న సందేహమే ముందు కలుగుతుంది.

ఈ విధంగా భాషలోఉన్న విచిత్రమైన లక్షణమేమిటంటే చూడగానే కనబడిపోయే స్వభావంలేని వస్తువులతో అది కూడుకొని ఉంది. అయినా అవి ఉన్నాయనిగాని, అవి పనిచేసేతీరే భాష అవుతుందనికాని కించిత్తు సందేహమైనా రానివ్వనటువంటి వస్తువులు అవి. ఇతర సంకేతాత్మక వ్యవస్థలకంటే భాషకు ఉన్న ప్రత్యేకత సరిగా ఈ అంశంలోనే.

అధ్యాయం-3

# ఏకరూపతలు, వాస్తవికతలు, విలువలు.

స్థితిశీల భాషాశాస్త్రంలో ఏ మౌలికాభిప్రాయమైనా సూటిగా ప్రమాణాన్ని గూర్చిన మన భావంమీదనే ఆధారపడి ఉంటుంది; అంతేకాదు; దానితో మేళవించి ఉంటుంది. కాబట్టి ఇంతకు ముందు మనం చెప్పుకొన్న విషయం మరో అతిముఖ్యమైన సమస్యను ఉత్పన్నం చేస్తుంది. ఈ విషయాన్ని ఏక కాలిక ఏకరూపత, వాస్తవికత, విలువ అనే అభిప్రాయాలకు సంబంధించిన అను క్రమంలో చూపదలుచుకొన్నాను.

A. ఏకకాలిక *ఏకరూపత* అంటే ఏమిటి? ఫ్రెంచ్ వ్యతిరేకార్థకం *Pas* 'not' ను భిన్నకాలిక ఏకరూపత అయిన లాటిన్ *passum* తో కలిపి ఉంచే ఏకరూపతను గూర్చిన ప్రశ్న కాదిది. ఆ విషయం మరోచోట చెప్పటం జరుగుతుంది. (చూ. మూడోభాగం: అధ్యాయం 8). je ne sais *pas* 'I *don't* know' అనే వాక్యం, ne dîtes *pas* cela *don't* say that అనే వాక్యం ఈ రెండింటిలోనూ ఒకే మూలకం ఉన్నదని చెప్పటానికి ఆధారమైన ఆ ఆసక్తికరమైన ఏకరూపతకు సంబంధించినది ఇది. పనీపాటా లేకవేసిన ప్రశ్నఅని ఎవరయినా అంటే అనవచ్చు. రెండు వాక్యాలలోనూ ఒకే ధ్వని ఖండానికి ఒకే అర్థం ఉండటంవల్ల ఏకరూపతఉంది. ధ్వని ఖండాలు భావాలు అనురూపంగా ఉండటం ఏకరూపతకు రుజువు అయితే (చూ. కిందటి అధ్యాయం; పరిమితి నిర్ణయ విధానం la *force* duvent: a bout de *force*), దాని విపర్యయం(reverse)

నిజంకాదు. ఈ అనురూపత లేకుండానే ఏక రూపత ఉండవచ్చు. ఒక ఉపన్యాసంలో ఉపన్యాసకుడు పలుసార్లు *Gentlemen!* అంటూ ఉంటే శ్రోత ఒకే అభివ్యక్తిని పునః పునః వాడినట్లు భావించవచ్చు; కాని ఉచ్చారణలోను తానకల్పన (intonation) లోను ఉన్న వైవిధ్యాలు విభిన్న సందర్భాలలో చెప్పుకోదగిన ధ్వని భేదాలకుకారకాలవుతాయి. ఆ భేదాలు ఎంతటివంటే అన్యత్రా విడివిడిగా విభిన్నంగా ఉంటే శబ్దాలమధ్య ఉండేటంతటివి (పో. చూ. ఫ్రెంచ్ *pomme* 'apple' *Paume* 'palm', *goutte* 'drop', *je goute* 'I taste', *fouir* 'jlee *fouir* 'stuff' మొ.)[2] పైగా ఒకసారి అన్నప్పటి *Gentlemen!* కు తరవాత అన్న దానికి అర్థం దృక్పథంతోకూడా సంపూర్ణమైన ఏకరూపత లేపోయినా ఏకరూపత ఉన్నదన్న భావం వదిలి పెట్టిపోదు. అట్లాగే, తన ఏకరూపతను ఏ కొంచెమూకూడా పోగొట్టు కోకుండానే ఒకశబ్దం ఎంతో విభిన్నమైన ఉద్దేశాలను వ్యక్తీకరించ గలుగుతుంది. (పో. చూ. ఫ్రెంచ్ *adopter* une mode '*adopt* a fashion', *adopter* un enfant '*adopt* a child',; la *flour* du Pommier '*the flower* of the apple tree' la *flewer* de la noblesse 'the *flower* of nobility', మొ.).

భాషాయంత్రాంగం విభేదాలకు, ఏకరూపతలకు అయత్తమై ఉంటుంది; ఇందులో విభేదాలు, ఏకరూపతలకు పరిపూరకాలయినవే (counter parts). ఆ విధంగా ఏకరూపతలకు సంబంధించినసమస్య సర్వత్రా కనబడుతుంది; పైగా అది వస్తువులకు, ప్రమాణాలకు సంబంధించిన సమస్యతో పాక్షికంగా మేళవించి ఉంటుంది కొన్నిఅంశాలమీద విజ్ఞాన దాయకంగా ఉంటూ విస్తృత సమస్యను జటిలం చేస్తుంది. ఈ స్వభావం బోధపడటానికి భాషకుబాహ్యాస్థితాలయిన కొన్ని యథార్థ్యాలతో పోల్చిచూడవచ్చు. ఉదాహరణకు ఇరవై నాలుగుగంటల వ్యవధిలో జినీవానుంచి పారిస్‌కు వెళ్లే గం॥లకుసాయంత్రం8.25 రైలుబండ్లురెండున్నాయి. అవి ఏకరూపత కలవని చెబుతాం. ప్రతిరోజూ అదే బండి వెళ్తున్నదనిభావిస్తాం కాని ఇంజన్, పెట్టెలు, నడిపే సిబ్బంది బహుశా అంతా వేరు వేరుఅయి ఉండవచ్చు. లేదా ఒక వీధి పాడయిపోతే తవ్వి మళ్ళా వేస్తారు. భౌతికవస్తువుల దృష్టితో పాతదేదీ అక్కడ లేకపోయినా మనం అదే వీధి అని అనుకొంటాం. మరి ఒక వీధిని పూర్తిగా పునర్నిర్మిస్తే అదే ఎట్లాఅయింది? ఎట్లాగంటే వీధి అంటే కేవలం భౌతికవస్తువు కాదుగనక ఆ పరిస్థితులలోని భౌతికద్రవ్యాలకంటె భిన్నమైన కొన్నిపరిస్థితులమీద ఆ భావం ఆధారపడి ఉంది. ఉదా. ఇతర వీధులతో పోల్చిచూసినప్పుడు దాని ఉనికి. అట్లాగే మనదృష్టిలో ఎక్స్‌ప్రెస్ (రైలుబండి) అంటే మెదిలే భావం అది బయలుదేరేసమయం, దాని మార్గం, ఇతర బండ్లకంటె దానిని భిన్నంగా చేసిన అన్ని సాధారణ స్థితిగతులు

---

2. పో. చూ. ఇంగ్లీష్ *bought : boat, : naught: note, for: for: four* (చాలామంది వక్తలలో) [అను.]

ఆ స్థితిగతులన్నీ ఉంటే, అవే వస్తువులు రూపొందుతున్నాయి.అయినా కూడా భౌతికమైన సిద్ధికి బాహ్యంగా ఒక వీధినో ఒక రైలుబండినో ఊహించలేం గనక ఆ వస్తువులు అమూర్తాలు కానేకావు.

ఈ చెప్పిన ఉదాహరణలనే సంపూర్ణంగా భిన్నమైన మరో సందర్భంతో పోల్చి చెప్తాను నా సూటొకటి ఎవరో ఎత్తుకుపోయినారు. పాత వస్తువులను అమ్మే అంగడిలో నాకు మళ్ళా అది కనిపించింది. గుడ్డ, దాని లైనింగు, కత్తిరింపులు మొ. కేవలం అచేతన పదార్థాలతో కూడుకొన్న భౌతిక వస్తువు అది. దానితో ఎంత సాదృశ్యం ఉన్నదైనా మరోసూటు నాది కాలేదు. అయితే భాషా సంబంధి ఏకరూపత దుస్తుల ఏకరూపతవంటిది కాదు. అది రైలుబండి, వీధి వాటి ఏకరూపతవంటిది. *Gentlemen*! అనే శబ్దాన్ని అంటున్న ప్రతిసారీ దాని పదార్థాన్ని నేనుమళ్ళిమళ్ళీకల్పిస్తున్నాను. ప్రతి ఉచ్చారణ ఒక కొత్తధ్వన్యాత్మక క్రియ, కొత్త మానసిక క్రియ. అదే మాట రెండు సార్లన్నప్పుడు అ రెండింటి మధ్యన ఉన్న బంధం భౌతిక ఏకరూపత మీదకాని అర్థగత ఏకత్వంమీదకాని కాక అన్వేషించవలసి ఉన్నవి, భాషాప్రమాణాల యధార్థస్వభావాన్ని వివరించేవి అయిన మూలకాల మీదనే ఆధారపడి ఉంది.

B, ఏకకాలిక వాస్తవికత అంటే ఏమిటి? భాషలోని ఏ మూర్త అమూర్త మూలకాలకు ఈ పేరు వర్తిస్తుంది?

భాషాభాగాలమధ్య ఉన్న భేదాన్ని ఉదాహరణంగా గ్రహిద్దాం. శబ్దాలను విశేష్యాలు; విశేషణాలు మొ. విధంగా విభజించటానికి ఆధారమేమిటి? భూగోళపు నమూనా (globe) మీద అక్షాంశరేఖాంశాల డిగ్రీలను గుర్తించినట్లుగా వ్యాకరణానికి అనువర్తింపజేసే కేవల తార్కిక బాహ్యబాహ్య నియమం కింద ఈ విభాగం చేస్తున్నారా? లేదా, భాషావ్యవస్థలో స్థానముండి దానిచేత నియంత్రితమయ్యే దేనితోనైనా ఆ విభాగం అనురూపంగా ఉందా? ఒక్కముక్కలోచెప్తే, అది ఏకకాలిక వాస్తవికతేనా? రెండో ఊహే సంభావ్యంగా కనిపిస్తుంది కాని మొదటిదానిని కూడా సమర్థించవచ్చు. *Ces gants sont bon marché* 'these gloves are cheap' అన్న ఫ్రెంచ్ వాక్యంలో *bon marchè* విశేషణమేనా? తార్కిక దృక్పథంతో చూస్తే విశేషణమైనట్లే కనిపిస్తుంది కాని వ్యాకరణరీత్యా మాత్రం కాదు. *bon marché* విశేషణంవలె ప్రవర్తించటం లేదు (అది చరశీలంకాదు, అది విశేష్యం ముందు ఎన్నడూ ఉండదు మొ.): పైపెచ్చు, అది రెండు శబ్దాల కలయికవల్ల ఏర్పడింది. భాషాభాగాలమధ్య విభేదం భాషలోని శబ్దాల వర్గీకరణకు వినియోగ పడవలసినది. శబ్దసముదాయాన్ని భాషాభాగంగా ఎట్లా పరిగణించటం? అయితే *bon* 'good' విశేషణం *marché 'market'* విశేష్యం అనిచెప్తే ఆ వివరణ ఇక్కడ సరిపోదు. మనం లోపభూయిష్ఠమూ, అసమగ్రమూ అయిన వర్గీకరణం చేస్తున్నట్లైంది: శబ్దా

లను విశేష్యాలు క్రియలు, విశేషణాలు మొ. విధంగా విభజించటం నిర్వివాద భాషా వాస్తవికత కాదు.[3]

భాషావ్యవస్థలోని సంఘటనాంశాలకు (constituents) వాస్తవికంగా అనురూపంగా ఉన్నాయో లేవో చూసుకోకుండా వైయాకరణులు రూపొందించిన భావాలతోనే భాషాశాస్త్రంలో పని సాగుతున్నది. మరి అవి అభూతాలయితే వాటికి ప్రతిగా ఏ వాస్తవికతలను మనం నిలపగలం?

ఈ విషయమైన అన్ని భ్రమలను వదుల్చుకోవాలంటే, మొదట మనం భాషలోని మూర్తవస్తువులు సూటిగా అందుబాటులోకి వచ్చేవి కావన్న మాట విశ్వసించవలసి ఉంటుంది. వాటిని చేజిక్కించుకొనే ప్రయత్నం చేస్తే, నిజమైన యాథార్థాలు, మనకు కనబడతాయి. అక్కడినుంచి ప్రారంభించి, భాషాశాస్త్రంలో పరిష్కరించుకోవలసిన యాథార్థ్యాలన్నింటిని అమర్చుకోవటానికి అవసరమైన వర్గీకరణాలన్నీ చేసుకోగలుగుతాము. అట్లా కాకుండా, వర్గీకరణాలను మూర్తవస్తువులపైన ఆధారపడి కాక మరేవిధంగానైనా చేస్తే - ఉదాహరణకు, తర్కశాస్త్ర సంవర్గాలకు అనురూపంగా ఉన్నాయి కాబట్టి భాషా భాగాలు భాషలోని సంఘటనాంశాలు అని చెప్పటం - సార్థక మూలకాలుగా విభక్తాలయిన ధ్వని పదార్థంకంటె ఇతరంగా భాషాయాథార్థ్యాలేవీ లేవన్న విషయాన్ని విస్మరించటమే అవుతుంది.

C. చివరిమాటగా, ఈ అధ్యాయంలో స్పృశించి ఉన్న ప్రతి అభిప్రాయమూ ఇతరత్రా విలువలు అని వ్యవహరించిన దానితో మౌలికంగా భేదించలేదు. చదరంగపు పావులతో మరొక కొత్తవిధంగా పోల్చిచూస్తే (చూడు. మొదటిభాగం : అధ్యాయం 3, తులనాత్మకంగా ఉదాహృతమైన రెండువర్గాల మధ్యగల విభేదం), ఈ విషయం స్పష్టమౌతుంది. ఉదాహరణకు ఒకశకటును తీసుకొందాం. దానంతట అదిగా చూస్తే, అది ఆటలో ఒక మూలకమా? బల్లపైన దానికని ఉన్న గడి, ఆటలోని తక్కిన నిబంధనలు అవన్నీ అవతలపెట్టి దాని భౌతికరూపంబట్టి చూస్తే ఆటగాడికి దాని ప్రయోజనమేమిటి? దానికి విలువను నిర్ణయించి, జతచేస్తేనే అది నిజమైన మూర్తమూలకం అవుతుంది. ఒకశకటుపావు పాడైపోవటమో జరిగిందనుకొందాం. అప్పుడు అట్లాంటిదే మరోపావు తెచ్చిపెట్టుకోవచ్చునా? మరోశకటు పావేకాదు. ఆ పావుతో ఆకారంలో ఏ మాత్రమూ పోలికేలేని దేనినైనా ఆ విలువ ఇవ్వగలిగితే ప్రతిక్షేపించి వాడుకోవచ్చు. కనక, మూలకాలు కొన్ని స్థిరసూత్రాలకు లోబడి పరస్పరం సమతౌల్య స్థితిని నిలిపే మూలకాలు ఉన్న భాషవంటి సంకేతాత్మక వ్యవ

3. రూపం, ప్రవృత్తి, అర్థం (form, function and meaning) ఇవన్నీ ఫ్రెంచ్‌లోకంటే ఇంగ్లీషులో భాషా భాగ పరికరణ మరీ కష్టమయ్యేటట్లు చేస్తున్నాయి. పో. చూ. *ten-foot : ten-feet in a ten-foot pole : the pole is ten-feet long.* (అను.)

స్థలలో ఏకరూపత అనేభావం విలువతోటి ఏకరూపతతోటి మేళనం పొంది ఉంటాయని గమనించవచ్చు.

సంగ్రహంగాచెప్తే, విలువఅనే అభిప్రాయం వస్తువు; మూర్తవస్తువు, వాస్తవికత అనేవాటికి సంబంధించిన అభిప్రాయాలను పరివేష్టించి ఉంటుంది. వైవిధ్యం ఉన్న ఈ అభిప్రాయాల మధ్య ప్రాథమికమైన భేదం లేకపోతే, అదే సమస్యను క్రమంగా పలువిధాల వివరించ వచ్చునని తేలుతున్నది. ప్రమాణం, వాస్తవికత, మూర్తవస్తువు లేదావిలువ–వీటిలో దేనిని నిర్వచించే ప్రయత్నం చేసినా, స్థితిశీల భాషాశాస్త్రంలో అత్యంత ప్రధానమైన కేంద్రస్థాన ప్రశ్నకే చేరు కొంటాం;

ఆచరణరీత్యా చూస్తే ప్రమాణాలుఅంటే ఏవో నిర్ధారించి, వాటిని వర్గీకరించటంద్వారా వైవిధ్యానికిగల కారణాలను కనుక్కోవటంతో ప్రారంభించటం ఆసక్తి దాయకంగా ఉంటుంది. శబ్దంఅంటే ఏమిటోనిర్వచించటం కష్టమే అయినప్పటికీ అదే మనస్సుకు చప్పునతోచే ప్రమాణం, భాషాయంత్రాంగంలో కేంద్రాంశం కనక భాషను శబ్దాలుగా ఎందుకు విభజించినారో ఆ కారణాన్ని అన్వేషించటం ముఖ్యం; అయితే అదే ఒక ప్రత్యేకగ్రంథ మయ్యేటంత విషయం. తరవాత ఉపప్రమాణాలను (subunits), ఆ తరువాత అంతకంటే విస్తృతతరప్రమాణాలను అట్లా వర్గీకరించవలసి ఉంటుంది. ఈవిధంగా ఏక కాలిక భాషాశాస్త్రం వ్యవహరించే మూలకాలను నిర్ధరించి నట్లయితే ఏకకాలిక దృగ్విషయాల నన్నిటినీ వాటి ప్రాథమిక నియమానికి అనుసంధానించటం జరుగుతుంది కాబట్టి ఆశాస్త్రం తన ధ్యేయాన్ని నెరవేర్చ గలుగుతుంది. ఈ మౌలిక సమస్యను ఇంతవరకు పరిష్కరించటం జరిగెందనికాని, ఆ సమస్య పరిధి అందులోని కష్టం ఆకళింపు చేసుకోవటం జరిగిందనికాని చెప్పటానికి వీలులేదు. భాషవిషయంలో సరియైన నిర్వచనం చేయకుండా ఏర్పరిచిన ప్రమాణాలతోనే జనం తృప్తిపడి ఉండటం జరిగింది. నాదృష్టిలో విలువఅనేదే అత్యంత ప్రముఖమైన విషయంకనుక, ఈ ప్రమాణాల సమస్య ఎంతముఖ్యమైన సమస్యఅయినప్పటికీ విలువల అధ్యయనం చెయ్యటం ద్వారానే ఆ సమస్యను పరిష్కరించటానికి ప్రయత్నించటం మేలు అనుకొంటాను.

అధ్యాయం-4


# భాషా శాస్త్రీయ మూల్యం

## 1. ధ్వని పూర్వకమైన వ్యవస్థితాలోచనగా భాష

భాష అచ్చమైన విలువలతో కూడుకొన్న వ్యవస్థ అనిచెప్పటానికి భాష పనిచేసేతీరులోఉన్న రెండు మూలకాలను,ఉద్దేశాలు, ధ్వనులు. పరిశీలిస్తేచాలును.

శబ్దాలద్వారా వ్యక్తీకరించడంతో నిమిత్తం లేకుండా మనఆలోచన మానసికంగా ఆకృతి విరహితమూ, నిర్విభేదకము (indistinct) అయిన రాశి. తత్త్వశాస్త్రజ్ఞులు. భాషాశాస్త్రజ్ఞులుకూడా సంకేతాల సహాయంలేనిదే రెండు ఉద్దేశాల మధ్యన స్పష్టమైన, సుసంగతమైన విభేదనాన్ని చేయలేమని గుర్తించటంలో అంగీకారం తెలుపుతూనే ఉన్నారు. భాషలేకపోతే ఆలోచన అస్పష్టంగా, విడినక్షత్రాలను గుర్తించటానికి వీలుకాకపోయినా పాలపుంతఅవలినక్షత్రమండలం వలె ఉంటుంది. భాష ఏర్పడకపూర్వంపూర్వస్థితోద్దేశాలు (pre-existing Ideas) లేవు. విభేదనమూలేదు.

ఆలోచన ఈవిధంగా స్థిరరూపంలేకుండా తేలుతున్నట్టు ఉండగా ధ్వనులు ముందే పరిమితినిర్ణయం జరిగిన వస్తువులను ఇస్తాయా? అవి అంతకంటే అసీమితాలుగా ఉంటాయి. ధ్వని పదార్థం అలోచన కంటే ఎక్కువస్థిరంగాను, దృఢంగాను ఉండదు. అది ఆలోచన అవశ్యంగా సరిగా పట్టవలసిన అచ్చులాంటిదేమీకాదు, ఆలోచనకు అవసరమైన సంకేతకాలను సమకూర్చటానికి విడివిడి భాగాలు విభక్తం కావలసినది, మలుచుకోవటానికి వీలుగాఉండేది అయినపదార్థం మాత్రమే. అందుచేత భాషాయాథార్థ్యం దాని సమగ్రరూపంలో అంటేభాషగా అటు కలగాపులగంగా ఉన్నఉద్దేశాల అనిశ్చిత తలం (A) పైనా, ఇటుఅంతే




అస్పష్టంగాఉన్న ధ్వనుల తలం (B) మీదా వరుసగా గుర్తించిన ఉపవిభాగాల శ్రేణిఅనీ చిత్రించవచ్చు. ఈ క్రిందిచిత్రం స్థూలంగా దాన్ని వివరిస్తుంది.

ఆలోచనకు సంబంధించి భాషవహించవలసిన ముఖ్యపాత్ర ఉద్దేశాలను వ్యక్తీకరించే భౌతిక ధ్వని విధానాన్ని సృష్టించటంకాదు;అవశ్యంగా ప్రమాణాల పరస్పర పరిమితి నిర్ణయాన్ని రూపొందించే పరిస్థితులలో అలోచనకు, ధ్వనికి మధ్యన లంకెపర్చరచటమే నిసర్గంగా అవ్యవస్థితం (chaotic) అయిన ఆలోచన ఒక విఘటన ప్రక్రియ (process of its decomposition) లో వ్యవస్థితం కావలసిఉంది. ఆలోచనలకు భౌతికాకృతి కూర్చటంగాని, ధ్వనులను మానసిక వస్తువులుగా మార్చటంగాని జరగదు. ఇంకాకొంత నిగూఢంగానే ఉన్న యాథార్థ్యం ఏమిటంటే - 'ఆలోచన-ధ్వని' అనగానే విభజన స్ఫురిస్తుంది; ఆకృతి విరహితాలయిన రెండు ద్రవ్యరాశులమధ్య వ్యవహరిస్తూ ఆకృతిపొందుతూ భాష తన ప్రమాణాలను నిర్మించుకొంటుంది. నీటి ఉపరితలంపైన అంటిఉన్న గాలిని ఊహించుకొంటే, వాతావరణ పీడనంమారితే నీటిఉపరితలం కొన్ని విభాగాల శ్రేణులుగా - అలలుగా మారుతుంది. ఆ అలలు ఆలోచన ధ్వనిపదార్థంతో జత గూడటాన్ని పోలి ఉంటాయి.

ఇంతకుముందు నిర్వచించిన విధంగా (చూ. ప్రవేశిక: అధ్యాయం 3, భాషానిర్వచనం) భాష ఉచ్చారణల పరిధిక్షేత్రం (domain of articulations) అని చెప్పవచ్చు. ప్రతిభాషా శబ్దానికీ అందులో సభ్యత్వం ఉంది. ఒక ఉద్దేశం ధ్వనిలో స్థాపితమైన, ఒక ధ్వని ఉద్దేశానికి సంకేతమైన ఒక (*articulus*) అది.

భాషను ఒకకాగితంతో కూడా పోల్చవచ్చు. ఆలోచన దానిముందు పక్క; ధ్వని వెనకపక్క. వెనకపక్క తెగకుండా ముందుపక్కను మాత్రమే కోయలేము. అట్లాగే భాషలోనూ ఆలోచననుంచి ధ్వనినిగాని, ధ్వనినుంచి ఆలోచననుగాని విడదీయలేము. విభజన అంటూ చేయగలిగితే అది అమూర్తంగా మాత్రమే. దాని ఫలితం కేవల మనోవిజ్ఞాన సంబంధిగానో, కేవల ధ్వనివిజ్ఞాన సంబంధిగానో మాత్రమే ఉంటుంది.

కనక. భాషాశాస్త్రం ధ్వనిమూలకాలూ, ఆలోచన మూలకాలూ కలిసే సరిహద్దు ప్రదేశం లోనే పనిచేస్తుంది. *వాటికలయిక ఒకరూపాన్ని సృష్టిస్తుందేకాని పదార్థాన్నికాదు.*

ఈ అభిప్రాయాలు ఇంతకుముందు సంకేతాల యాదృచ్ఛికతను గూర్చి చెప్పినదానిని (చూ. మొదటిభాగం: అధ్యాయం 1, నియమం 1: సంకేతం యాదృచ్ఛిక స్వభావం) బాగా అర్థంచేసుకోవటానికి తోడ్పడతాయి. భాషాయాదార్థ్యం సంధానించే రెండు క్షేత్రాలూ ఆకృతి విరహితంగానూ అయోమయంగాను ఉండటం మాత్రమేకాదు; నిర్ణీతమైన ఒక ఉద్దేశాన్ని పేర్కొనటానికి ఒకనిర్ణీత ధ్వనిఖండాన్ని ఎన్నుకోవటం పూర్తిగా యాదృచ్ఛికమైనది కూడా. ఇదే నిజంకాకపోతే, విలువఅని అభిప్రాయం బాహ్యంగా రుద్దబడిన మూలకంతో కూడుకొన్నది అవుతుంది. కాబట్టి విలువ విషయంలో పట్టువిడుపుల ధోరణికి అవకాశం ఏర్పడుతుంది. అయితే వాస్తవానికి విలువలు

పూర్తిగా సాపేక్షమైనవే; అందువల్లనే ధ్వనికి, ఉద్దేశానికి మధ్యనున్న బంధం మౌలికంగా యాదృచ్ఛికమైంది.

సామాజిక యాథార్థ్యం ఒక్కటి మాత్రమే ఒక భాషావ్యవస్థను ఎట్లాసృష్టించ గలుగుతుందో సంకేతం యాదృచ్ఛిక స్వభావమే వివరిస్తుంది. కేవలం వాడుకవల్ల, సార్వత్రిక అంగీకారంవల్లనే రూపొందే విలువలు ఏర్పడాలంటే సమాజం ఉండక తప్పదు. తనంతటతానై ఒకేఒక్క-వ్యక్తి ఒక్క-విలువను కూడా నిర్ణయించటానికి శక్తుడు కాజాలడు.

పైగా, ఇదివరకు నిర్వచించినట్లుగా, విలువఅనే ఉద్దేశం ఒకానొక ధ్వని ఒకానొకభావంతో కలవటంవల్ల ఏర్పడేదే పదంఅని భావించటం పూర్తిగా తప్పని చూపుతుంది. పదాన్నిగనుక ఈవిధంగా నిర్వచిస్తే, వ్యవస్థనుంచి దాన్ని వేరుచేయటమే అవుతుంది. పదాలతో ప్రారంభించి వాటిని చేర్చుకుంటూ పోయివ్యవస్థను నిర్మించవచ్చుననే అపోహకు ఈ నిర్వచనం దారితీస్తుంది. నిజానికి ఇందుకు వ్యతిరేకంగా అంతరాధీనత (interdependence) ఉన్న మొత్తాన్ని తీసుకొని విశ్లేషణద్వారా దానిమూలకాలను గ్రహించ వలసి ఉంది.

దీన్ని మరికొంత విస్తృత పరచటానికి విలువను వరసగా ఈ దృక్పథాలతో అధ్యయనం చేద్దాం - సంకేతితం లేదా భావం (ఖండం 2), సంకేతకం (ఖండం 3), సాకల్య సంకేతం (ఖండం 4).

భాషలోని వస్తువులనుగాని ప్రమాణాలనుగాని సూటిగా పట్టుకోవటం కుదరని కారణంచేత శబ్దాలతో ప్రారంభిద్దాం. భాషాప్రమాణానికి ఇచ్చిన నిర్వచనానికి (చూ. ఇదేభాగం: అధ్యాయం 2 పరిమితి నిర్ణయంలోని వాస్తవిక బాధలు) శబ్దం సరిగా సరిపోదుగాని, కనీసం ప్రమాణానికి కొంత పోలికలోనైనా ఉంటుంది; పైగా అది మూర్తమైనది కావటం విశేషం. పర్యవసానంగా ఒక ఏకకాలిక వ్యవస్థలోని వాస్తవికపదాలకు తుల్యాంశాలుగా శబ్దాలను ఉపయోగిద్దాం; అట్లా ఏర్పడిన నియమాలు వస్తువులకు సాధారణంగా సరిపడి ఉంటాయి.


## 2. సాంకేతిక దృక్పథంలో భాషాశాస్త్రీయమూల్యం

ఒకశబ్దం విలువను గూర్చి చెప్పేటప్పుడు సాధారణంగా మనం ఒక ఉద్దేశానికి ప్రాతినిధ్యం వహించటమనే ధర్మాన్ని గూర్చి ఆలోచిస్తాం. నిజానికి భాషాశాస్త్రీయమూల్యంలో ఇది ఒకవైపు మాత్రమే. ఇదే నిజమైనట్లయితే. విలువ అనేది సంకేతనం కంటె ఎట్లాభిన్నమైనది? ఈ రెండు శబ్దాలు పర్యాయపదాలే కావచ్చునా? ఈరెండింటి మధ్యన ఒకదానికొకటని పొరపాటుపడే వీలున్నప్పటికీఆ పొరపాటు ఆ రెండింటి సాదృశ్యం కాక వాటి మధ్యఉన్న సూక్ష్మవిభేదనం వల్లమాత్రమే జరిగేది కాబట్టి అవి పర్యాయ పదాలుకావనే చెప్పాలి.

సాంకేతిక దృక్పథంనుంచిచూస్తే విలువలు నిస్సందేహంగా సంకేతనంలో ఒక మూలకం; సంకేతనం విలువ మీద ఆధారపడి ఉండటం; అయినా

దానికంటే వేరుకావటం ఎట్లాసంభవమో గమనించటం కష్టమే. ఈ సమస్యను మనం పరిష్కరించకపోతే భాషను పేర్లుపెట్టే ఒకవ్యవస్థస్థాయికి దింపే ప్రమాదం ఉంది (చూ. మొదటిభాగం: అధ్యాయం 1, సంకేతం, సంకేతితం, సంకేతకం)


మొట్టమొదట, సాధారణంగా అర్థంచేసుకొనే పద్ధతిలో, ఇంతకు ముందు మొదటిభాగం మొదటిఅధ్యాయంలో సంకేతం, సంకేతితం, సంకేతకం-వీటిగూర్చి ఆలోచిస్తున్నప్పుడు సంకేతనం గూర్చి రూపొందించిన చిత్రాన్ని గ్రహిద్దాం.




ఈ చిత్రంలో బాణపుగుర్తులు చూపిస్తున్నట్లు ఇది ధ్వనిప్రతిరూపం యొక్క తుల్యాంశమే (counterpart) శబ్దాన్ని స్వతంత్రంగాను స్వయం పుష్టం (self-contained) అయిన దానినిగా గ్రహిస్తే, జరిగేదంతా ధ్వని ప్రతిరూపానికీ భావానికి, మాత్రమే సంబంధించినది.

అయితే, ఇక్కడ ఒక విరోధాభాస ఉంది: ఒక విధంగా చూస్తే, భావం ధ్వనిప్రతిరూపంతో తుల్యవిభాగం (counterpart) అనిపిస్తుంది; మరో విధంగా సంకేతమే భాషలోని తక్కిన సంకేతాలతో తుల్యవిభాగం అవుతుంది.

ఈ కిందచూపిన చిత్రంలో మాదిరిగా, భాష కేవలం ఇతర పదాల సమకాలీనమైన ఉనికి ద్వారానే తమ మూల్యాన్ని నిష్పన్నం చేసుకొనే పరస్పరాధారిత పదాల వ్యవస్థ.




అటువంటప్పుడు విలువను ధ్వనిప్రతిరూపానికి తుల్యవిభాగమైన సంకేతనాన్ని కలగలుపుచేసి భ్రమించటం ఎట్లాజరుగుతుంది? ఇక్కడ క్షితిజసమాంతర రేఖలతో చూపిన సంబంధాలను ఇంతకు ముందు చిత్రంలో లంబరేఖలతో చూపినసంబంధాలతో తుల్యంగా ఎన్నటం అసాధ్యమని అనిపిస్తుంది. మరోవిధంగా చెప్తే ఇంతకుముందు ఇదేఅధ్యాయంలో కాగితం తీసుకొని దానిని రెండుగా

చేయటం అనే ఉదాహరణ ఇవ్వటం జరిగింది- ఆ ఉదాహరణను మళ్లీ గ్రహిస్తే దానిలో A,B,C,D మొ. భిన్న ఖండాలమధ్య కనబడే సంబంధానికి, ఒక్కొక్క ఖండానికి ముందు వెనక భాగాలకు అంటేA|A′ , B|B′ మొ ఉండే సంబంధానికి తేడా ఉంది.

ఈ సమస్యను పరిష్కరించాలంటే, భాషకు బాహిరంగా కూడా అన్ని విలువల విషయంలోనూ ఈ విరోధాభాస ఉందన్న విషయాన్ని ముందుగా గుర్తించాలి. వాటిలో ఉన్నవి.

(1) దేనివిలువనైతే నిశ్చయించవలసిఉందో ఆ వస్తువుతో *వినిమయం* చేయటానికి వీలయిన *సాదృశ్యంలేని* వస్తువు (a *dissimilar* thing);

(2) దేని విలువనైతే నిశ్చయించవలసి ఉందో ఆ వస్తువుతో *పోల్చటానికి* వీలయిన *సదృశ* వస్తువులు

ఒక విలువకు అస్తిత్వం ఉండాలంటే ఈ రెండు కారకాలూ అవసరమే. అందువల్ల, ఆయిదు ఫ్రాంకుల నాణెం విలువను నిశ్చయించాలంటే ఈ విషయాలు తెలుసుకోవలసిఉంది: (1) దానినిఇచ్చి, మరోరకమయిన వస్తువును కొంత నిర్ణీత పరిమాణం కలదానిని తీసుకోవచ్చు- ఉదా: రొట్టె , (2) అదేవ్యవస్థలో ఉండే అట్లాంటి విలువకల మరొకదానితో దానిని పోల్చిచూడవచ్చు; ఉదా. ఒక ఫ్రాంక్ నాణెం లేదా మరోవ్యవస్థకు చెందిన నాణెములతోనైనా పోల్చవచ్చు (డాలర్ మొ.) అట్లాగే, ఒక శబ్దాన్ని దానితో సాదృశ్యంలేని ఒక ఉద్దేశంతో వినిమయం చెయ్యవచ్చు; అంతేకాక అట్లాంటి స్వభావమే ఉన్న మరొక శబ్దంతోనూ పోల్చవచ్చు. అందువల్ల ఒకశబ్దాన్ని ఒకభావంతో "వినిమయం చేయవచ్చు". అన్నంత మాత్రాన, అంటే, శబ్దానికి అదో ఇదో ఒకసంకేతనం ఉందిఅని చెప్పినంత మాత్రాన దాని విలువను నిర్ధరించినట్లుకాదు; దాన్ని సదృశమైన విలువలతో, దానితో ప్రతియోగితలో ఉన్న ఇతర శబ్దాలతో పోల్చటం కూడా జరగాలి. శబ్దంలోని వస్తువిషయం (content) దానికి బాహ్యంగా ఉన్న ప్రతిపదార్థంతోటి ఏకీభావం కుదిరినప్పుడే నిర్ధారితం అవుతుంది, అది వ్యవస్థలోని ఒకభాగం కావటం చేత దానికి ఒక్క సంకేతనం మాత్రమేకాక ముఖ్యంగా ఒక విలువకూడా ఉంటుంది. అది సంకేతనం కంటె వేరయిన విషయం.

ఇందులోని నిజాన్ని నిరూపించే కొన్ని ఉదాహరణలు చూద్దాము ఆధునిక ఫ్రెంచ్ *mouton* అన్నదానికి ఇంగ్లీషులోని *sheep* అన్నదానికి ఉన్న సంకేతనమే. ఉంది, కాని రెండింటి విలువ ఒక్కటేకాదు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి; ముఖ్యంగా, భోజనానికి సిద్ధంగా వడ్డించుకొన్న మాంసఖండాన్ని ఇంగ్లీషులో *mutton* అంటారే కాని *sheep* అనరు. విలువలో తేడా ఎట్లా వచ్చిందంటే, ఇంగ్లీషులో *sheep* అనేదానికి దానితోపాటుగా మరోపదం ఉండగా ఫ్రెంచ్ పదానికి లేదు.

ఒకేభాషలో కూడా పరస్పర సంబంధం ఉన్న ఉద్దేశాలను వ్యక్తీకరించే శబ్దాలన్నీ పరస్పరం పరిమితులను విధిస్తాయి; ఫ్రెంచ్ లో పర్యాయ పదాలుగాఉన్న

*redouter* 'dread', *craindre* 'fear', *avoir peur* 'be afraid' అన్నవాటికి పరస్పర ప్రతియోగితల వల్లనే విలువ ఏర్పడుతున్నది; *redouter* అనేది లేకపోతే దానిలో ఉన్న వస్తువిషయమంతా దానితో పోటీపడే ఇతర పదాలకే చెందేది. ఇందుకు విపర్యయంగా, కొన్ని శబ్దాలకు ఇతర శబ్దాల సంపర్కంవల్ల సంప న్నత ఏర్పడుతుంది: ఉదా. *décrépit* (unvieillard) *décrépit*, చూ. మొదటి భాగం: అధ్యాయం 3, ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వత) అన్న దానిలో ప్రవేశించిన కొత్తమూలకం *décrépi* (un mur *décrépi*) అన్నదాని సహ-అస్తిత్వం మూలంగానే వచ్చింది. కనక, ఏపదం విలువైనా దాని పరిసరాల ను బట్టి నిర్ధారణ పొందుతుంది, "సూర్యుడు" sun అనే భావాన్ని సంకేతించే పదం విలువదాని పరిసరాలతో ప్రమేయల లేకుండా నిశ్చయించటం సాధ్యం కాదు; కొన్ని భాషలలో Sit in the *sun*" అని అనటం సాధ్యంకాదు.

శబ్దాలను గురించి చెప్పుకొన్నదంతా భాషలోని ఏపదానికైనా వర్తి స్తుంది. ఉదా వ్యాకరణ వస్తువులు: రెండింటి సంకేతనమూ సాధారణంగా ఒకటే అయినా, ఫ్రెంచ్ బహువచనం విలువ సంస్కృత బహువచనం విలువ ఒకటే కాదు; సంస్కృతంలో రెండువచనాల బదులు మూడువచనాలు ఉన్నాయి. (*my eyes, my ears, my arms, my legs* మొ. ద్వివచనం);[4] సంస్కృత ఫ్రెంచ్ బహువచనాలకు ఒకే విలువను ఆపాదించటం తప్పు; విలువ బాహ్యం గానూ, చుట్టునూ ఉన్నదానిమీద స్పష్టంగా ఆధారపడి ఉంటుంది.

పూర్వ స్థితాలయిన భావాలను తెలపటానికే శబ్దాలు వచ్చిఉన్న ట్లయితే ఒకభాషకు మరొభాషకు కూడా ఖచ్చితమైన సమానార్థక శబ్దాలే సామాన్యంగా ఉండేవి; కాని అట్లాలేవు. 'అద్దెచెల్లించటం' ('Pay for'); అద్దెపుచ్చు కోవటం ('receive payment for') అనే రెండు సందర్భాలకూ కూడా ఫ్రెంచ్‌లో *louer* (*une maison*) 'let (a house)' అనే ఉంటారు; జర్మన్‌లో ఇందుకు రెండుశబ్దాలు ఉన్నాయి. - *mieten, Vermieten*: సరియైన అనురూపత లేదనటం స్పష్టం. జర్మన్ క్రియలు *Schätzen, urteilen* అనేవాటి మధ్య అనేక సంకేతనాలలో సామాన్యత ఉంది, అయితే ఆ అనురూపత అనేకాంశాలలో చెల్లదు.


విభక్తిరూపాలలో కొన్ని అతివిస్పష్టమైన ఉదాహరణలు లభిస్తాయి. మనకుఎంతో సుపరిచితాలయిన కాల విభేదాలు కొన్నిభాషలలో లేనేలేవు. అతి ప్రాథమికమైన భూత, వర్తమాన, భవిష్యత్కాలాల విభేదాన్ని హీబ్రూ గుర్తిం చదు. మూల జర్మానిక్‌లో భవిష్యత్తుకు ప్రత్యేకరూపంలేదు: వర్తమాన

---

4. ఇంగ్లీష్‌లో రెండు ఉన్నప్పుడు తరవాచకం, అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు తమ వాచకం (ఉదా. *may the better boxer win: the best boxer in the world*) వాడటం బహుళ ద్విబహు వచనాల మధ్య ఉండే ప్రాచీన విభేదం అవశేషమే అయిఉంటుంది. (అను.)

రూపమే భవిష్యత్తును వ్యక్తీకరిస్తుందని చెప్పటంసరికాదు. జర్మానిక్‌లోని వర్తమానం విలువ, వర్తమానంతోపాటు భవిష్యత్తుకూడా ఉన్న భాషలలో దాని విలువ ఒక్కటేకాదు. స్లావిక్ భాషలలో నియతంగా క్రియయొక్క రెండు ప్రకారాలను (aspects) వేరుచేయటం ఉంది. పూర్ణతావాచి (perfective) చర్యను ఒక బిందువుగా నిర్దేశిస్తుంది, సాకల్యంగా పూర్తిఅయినట్లే చెపుతుంది. కాగా అపూర్ణతావాచి (imperfective) కాలం అనేరేఖవెంట చర్యజరుగుతూ ఉన్నట్లుగా నిర్దేశిస్తుంది. ఈ సంవర్గాలు ఫ్రెంచ్ భాషావక్తకు అర్థంకావటంకష్టం. ఫ్రెంచ్‌లో ఆ విభేదం లేకపోవటమే అందుకు కారణం. ఆ అర్థాలు పూర్వ నిర్ణీతాలే అయి ఉన్నట్లయితే, ఇట్లా ఉండేదికాదు. కనక, పూర్వస్థితోద్దేశాలుకాక ఈ ఉదాహరణాలలో వ్యవస్థలోనుంచి ఆవిర్భవించిన విలువలే కనబడతాయి. అవి భావాలకు అనురూపంగా ఉన్నాయన్నప్పుడు ఆభావాలు కేవలం విభేదాత్మకాలనీ (differential) వాటిలో ఉండే వస్తువిషయం బట్టికాక వ్యవస్థలోని ఇతర పదాలతో వాటికి ఉండే సంబంధాలను పురస్కరించుకొనే వాటినినిర్వచించటం జరుగుతుందనీ గ్రహించవచ్చు. అవి తక్కిన పదాలు కాకపోవటమే వాటి అతి ఖచ్చితమైన విలక్షణ స్వభావం అనవలసి ఉంటుంది.

ఇప్పుడు సంకేతచిత్రం యొక్క యథార్థమైన నిరూపణ స్పష్టమౌతుంది.




ఈ చిత్రంఅర్థం ఏమిటంటే, "to judge" అనే భావం ఫ్రెంచ్‌లో *juger* అనే ధ్వని ప్రతిరూపంతో సంధానితమై ఉంది అని. సంగ్రహంగా, అది సంకేతనాన్ని ప్రతీకగా చూపుతుంది. 'మొదట్లో ఈ భావం అట్లాంటివే ఇతర విలువలతో దానికున్న సంబధాలను బట్టి నిర్ణీతమైన ఒకవిలువ మాత్రమే. అంతకంటేఏమికాదు. ఆ ఇతర విలువలే లేకపోతే ఈ సంకేతనమే ఉండదు అనేది స్పష్టమే. ఒక ధ్వని ప్రతిరూపం ఒక భావంతో సహచరించటం నామనస్సులో ఉన్నప్పుడు ఒక శబ్దం ఏదో ఒకదానిని సంకేతిస్తుంది అని చెప్పినట్లయితే వాస్తవంగా జరుగుతున్న దానినే సూచించే ఒక ప్రతిపాదన నేనుచేసినట్లు; అంతేకాని ఆ భాషాయాథార్థ్యాన్ని సమగ్రంగాను సారభూతంగాను చెప్పినట్లు కాజాలదు.

## 3. భౌతిక దృక్పథంలో భాషాశాస్త్రీయ మూల్యం

విలువకు భావ సంబంధిగా ఉన్న భాగం. భాషలోని ఇతర పదాలతో దానికున్న సంబంధాలు, విభేదాలు ఆధారంగా ఏర్పడింది; భౌతికభాగం విషయంలో కూడ అట్లాగే చెప్పుకోవచ్చు. శబ్దంలోని ప్రధాన విషయం ధ్వనిమాత్రమేకాదు. సంకేతనం విభేదాలతో ఏర్పడేది కనక ఒక శబ్దాన్ని ఇతర శబ్దాల నుంచి భిన్నమైనదిగా చేసే ధ్వన్యాత్మక విభేదాలే.

ఇది ఆశ్చర్యం కొలపవచ్చు; విపర్యయమైన ఇది ఎట్లాసాధ్యం? ఒక భావాన్ని వ్యక్తీకరించటంలో వాడుకచేసే ఏనాద ప్రతిబింబమూ మరోదాని కంటే ఎక్కువ అర్హమైన దేమి కాదుకనక చరమ విశ్లేషణలో భాషలోని ఏఖండమైనా అది తక్కినదానితో అసమానంగా ఉంటేనే కాని ఉపయోగార్హం కాదన్న విషయం ప్రాగనుభవవేద్యంగానే స్పష్టమౌతున్నది. యాదృచ్ఛికత విభేదాత్మకత - ఈ రెండూ సహసంబంధి గుణాలు.

భాషాసంకేతాల పరివర్తన దీన్నిస్పష్టంచేస్తుంది. a, b అనే రెండు పదాలు ఉన్నవి ఉన్నట్లుగా స్పృహస్థాయి (level of consciousness) చేరుకోవటానికి మౌలికంగా అసమర్థాలు-a/b భేదంమాత్రమే మనస్సుకుతడుతుంది. సరిగా ఇందువల్లనే ప్రతి పదమూ దాని సంకేతన ప్రక్రియతో సంబంధంలేని సూత్రాలను అనుసరించి మార్పుపొందే అవకాశం ఏర్పడింది. చెక్ భాషలోని *žen* (చూ. మొదటి భాగం: అధ్యాయం 3, ఉదాహరణ పూర్వకమైన అంతర్ద్వంద్వత) లో షష్ఠీబహువచన ప్రత్యయం ఏదీలేదు; అయినా తత్పూర్వ రూపాలైన *žena:ženp* ఎంతసమర్థంగా పనిజరిపినాయో *žena:žen* అంతే సమర్థంగా పనికి వచ్చినాయి; *žen* భిన్నంగాఉంది కనక దానికి విలువ ఏర్పడింది.

ధ్వన్యాత్మక విభేదాల క్రమస్థిత పాత్రను ఇంకా స్పష్టంచేసే ఉదాహరణ గ్రహిద్దాం; గ్రీక్‌లో *éphēn* అపూర్ణతావాచి; *éstēn* అనిర్దిష్టకాలవాచి, కావటానికి రెండూఒకపద్ధతిలో ఏర్పడినవే. వీటిలో మొదటిది *phēmi* 'I say' అనేదానికి వర్తమాన నిశ్చయార్థక (present indicative) వ్యవస్థకు సంబంధించినది; వర్తమానకాలికరూపం **stēmi* లేదు. వర్తమానానికీ అపూర్ణవాచికీ మధ్య ఉన్నసంబంధంతో అనురూపత ఉన్నది *phēmī: éphēn* అనేసంబంధమే (పో. చూ. *déiknūmi:edīiknun*, మొ.) కనక సంకేతాలు తమలో ఉన్న సహజమైన విలువలద్వారాకాక వాటి సాపేక్షస్థానంద్వారానే పనిచేస్తాయి.

పైగా, భౌతిక మూలకమైన ధ్వని ఒక్కటేభాషకు చెందిఉండటం అసంభవం. అది గౌణ పదార్థం, ఉపయోగించుకోవటానికి వీలయినపదార్థం మాత్రమే. సాంప్రదాయకమైన విలువలన్నీ వాటిని ఆధారంకల్పించే ఇంద్రియ గ్రాహ్యమైన మూలకంకంటే భిన్నాలు-వీటివిషయంలో పారస్పరిక భ్రాంతి (confusion)కి అవకాశంలేదు. ఉదాహరణకు ఒకనాణెంవిలువ అందులోఉండే

లోహంబట్టి నిశ్చయించటానికి వీలులేదు. అయిదుఫ్రాంకుల నాణెంలోఉండే వెండివిలువ అందులో సగంచేయకపోవచ్చు. దానివిలువ రాజకీయ సరిహద్దుల లోపలా, వెలుపలాకూడా దానివాడుకనుబట్టి, దానిమీద ముద్రించినదానిని బట్టి నిశ్చితమౌతుంది. అభౌతికమే కాని ధ్వన్యాత్మకంకాని-అంటే భౌతికపదార్థాల ద్వారా కాక ఇతరమైనవాటినుంచి తన ధ్వనిరూపాన్ని వేరుచేసే విభేదాలద్వారా మాత్రమే ఏర్పడిన భాషాసంకేతకం విషయంలోఇది ఇంకాఎక్కువగా వర్తిస్తుంది.

ఈ నియమం ఎంత ప్రాథమికమైనదంటే, అది భాషలోని అన్ని భౌతికమూలకాలకు, వర్ణాలతోసహా, వర్తిస్తుంది. ప్రతిభాషలోనూ శబ్దాలను శ్రావ్యమూలకాల వ్యవస్థ ఆధారంగా రూపొందించటం జరుగుతుంది. వీటిలో ప్రతి మూలకమూ స్పష్టంగా పరిమితమైన ప్రమాణం ; స్థిరమైన సంఖ్యలో ఉన్న ప్రమాణాలతోటి ఏర్పడినది. వర్ణాల లక్షణం అందరూ అనుకొనే విధంగా వాటిలో ఉన్న ప్రత్యక్ష గుణాన్ని బట్టికాక వాటికి ఇతరాలైన వాటి కంటే ఉన్న విభిన్నతనుబట్టే ఏర్పడింది. అన్నింటికంటె మించి, వర్ణాలు ప్రతి యోగితా లక్షణం కలవి, సాపేక్షకాలైనవి, వ్యతిరేకతాయుతాలైనవి అయిన వస్తువులు.


పరస్పర విభిన్నాలు, నిర్దిష్టాలూ అయిన ధ్వనులను ఉచ్చరించటంలో అభిసరణ బిందువుల (points of convergence) మధ్య వక్తలు అవలంబించే స్వేచ్ఛావైఖరి ఇందుకు నిదర్శనం. ఉదాహరణకు ఫ్రెంచ్‌లో జిహ్వామూలీయ *r* కు ఉన్న సాధారణ వాడుక నాలుకకొనతో చేసే కంపిత ధ్వనికి అడ్డుకాదు, అందువల్ల భాష చెక్కు-చెదరదు భాషలో అవసరమైనది ధ్వని వేరుగా ఉండటమే కాని కించిత్తుకూడా మారకుండా అట్లాగే ఉండటం కాదు. ఫ్రెంచ్ *r*ను జర్మన్‌లో *bach*, *doch* మొ.వాటిలో *ch* మాదిరిగా కూడా అనవచ్చు; అయితే జర్మన్‌లో మాత్రం *ch* బదులు *r* ను ఉపయోగించటానికి వీలులేదు; అక్కడ ఈ రెండు మూలకాలకూ గుర్తింపు ఉన్నందున వాటి ప్రత్యేకత పాటించి తీరాలి. అట్లాగే రష్యన్‌లో *t* ని ఉచ్చరించటంలో *t'* (తాలవ్య t) పక్కకు ఏ మాత్రం మొగ్గుచూపటానికి వీలులేదు; అట్లాచేస్తే ఆ భాషలో వేరువేరుగా ఉన్న రెండు ధ్వనులను కలగాపులగం చేయటమే అవుతుంది (పో. చూ. *govorit'* 'speak' *goverit* 'he speaks'); కాని రష్యన్ వర్ణ వ్యవస్థలో లేదుగనక *th* విషయంలో (*t* ధ్వనికి మహాప్రాణకరణ) స్వేచ్ఛ తీసుకొన్నా ఫరవాలేదు.

సంకేతాలకు సంబంధించిన మరో వ్యవస్థ లేఖనం. ఇందులోనూ ఇట్లాంటి స్థితినే గమనించవచ్చు; ఈ మొత్తం విషయానికి మరింతగా స్పష్టంచేసేటందుకు అందులోనుంచి కొన్ని పోలికలు పరుకొందాం వాస్తవానికి:

1) లేఖన సంకేతాలు యాదృచ్ఛికమైనవి. ఉదాహరణ చెప్పాలంటే *t* అనే లిపి చిహ్నానికే, అది నిర్దేశించే ధ్వనికీ ఏ విధమైన సంబంధమూలేదు.

2) లిపిచిహ్నాల విలువ పూర్తిగా వ్యతిరేకతాయుతమైనదీ, విభేదనాత్మకమైనది. మాటవరసకు ఒకేవ్యక్తి *t* అనేచిహ్నన్ని రకరకాలుగా వ్రాయవచ్చు.

కావలసినదల్లా t అనే దాని గుర్తు l, d. మొ॰ వాటి గుర్తులతో కలిసి పోకూడదు; అంతే.



3) లేఖనంలోని విలువలు కొన్ని నిర్ణీత చిహ్నాలున్న స్థిరవ్యవస్థలోని పరస్పర ప్రతియోగితద్వారానే ఏర్పడతాయి. ఈ మూడో విలక్షణత రెండో దానితో తుల్యమైనది కాకపోయినా, దానికి సన్నిహితంగా సంబంధించినదే ఈ రెండూ కలిసి మొదటిదానిమీద ఆధారపడి ఉన్నాయి. లేఖన చిహ్నం యాదృచ్ఛికం కావటంచేత దాని రూపం ఎట్లా ఉన్నా ఫరవాలేదు; అంటే ఆ వ్యవస్థ విధించిన అవధులకు లోబడి ఉంటే చాలునన్నమాట.

4) సంకేతాన్ని ఎట్లా లిఖిస్తామనేదానికి వ్యవస్థమీద ఎటువంటి ప్రభావమూలేదు. (ఇదికూడా మొదటి విలక్షణతను అనుసరించినదే). అంటే తెలుపులో వ్రాసినా నలుపులో వ్రాసినా ఒకటే; ఉబ్బెత్తుగాఉన్నా లోతుగా ఉన్నా ఒకటే. కలంతో వ్రాసినా, ఉలితోచెక్కినా ఒకటే. వాటి సంకేతనం ఈ విధానాలను బట్టిమార్పు చెందదు.

## 4. సాకల్య దృష్టిలో సంకేతం

ఇంతదాకా చెప్పుకున్న దాని ఫలితార్థం ఇది: భాషలో విభేదాలు మాత్రమే ఉన్నాయి. అంతకంటే ముఖ్యమైనది: విభేదమనగానే సాధారణంగా ఆ విభేదం వేట మధ్యన పాటిస్తామో ఆ ప్రత్యక్ష పదాలు (Positive terms) ఉన్నట్లవుతుంది. కాని భాషలోమాత్రం అట్లాంటి ప్రత్యక్షపదాలు లేకుండానే, విభేదాలు మటుకు ఉన్నాయి. మనం సంకేతితాన్ని తీసుకొన్నా సంకేతకాన్ని తీసుకొన్నా భాషావ్యవస్థకు పూర్వమే స్థితంగా ఉన్నఉద్దేశాలుగాని, ధ్వనులుగాని భాషలో లేవు,ఆ వ్యవస్థనుంచి మాత్రమే ఉద్భవించిన భావాత్మక, ధ్వన్యాత్మక, విభేదాలు మాత్రమేఉన్నాయి. ఒక సంకేతంలో ఉన్న ఉద్దేశంకాని, ధ్వనిపదార్థం కాని, ఆ సంకేతంచుట్టూ ఉన్న ఇతర సంకేతాలంత ముఖ్యంకావు. ఒకపదం యొక్క అర్థంలోకాని, ధ్వనిలోకాని మార్పు లేకుండానే మరో పొరుగుపదంలో పరివర్తన ఏర్పడటం అన్న ఏకైకకారణంతో ఆ పదంవిలువను మార్చవచ్చు ననటమే ఇందుకు రుజువు. (చూ. ఇదే అధ్యాయం, సాంకేతిక దృక్పథంలో భాషా శాస్త్రీయమూల్యం.)

అయితే సంకేతితాన్ని, సంకేతకాన్ని వేరువేరుగా పరిశీలించినప్పుడు మాత్రమే భాషలో ప్రతిదీ అప్రత్యక్షమైనది. (negative) అన్నమాట సత్యమౌతుంది. సంకేతాన్ని సాకల్య దృష్టిలో (in its totality) చూచినప్పుడు తన వర్గంలోతాను ప్రత్యక్షమే అయినది కనబడుతుంది. ధ్వనివిభేదాలశ్రేణి ఉద్దేశ విభేదాలశ్రేణితో కలిసిపోయి ఒక భాషావ్యవస్థ అవుతుంది; అయితే కొన్ని

ధ్వనితతరంగసంబంధి సంకేతాలను సమానసంఖ్యలో ఉన్న ఆలోచనా రాశి ఖండాలతో జతచేయటం వల్ల ఒకమూల్య వ్యవస్థ ఆవిర్భవిస్తుంది. ఈ వ్యవస్థ ప్రతి సంకేతంలోనూ ఉన్న ధ్వన్యాత్మక. మానసిక మూలకాలమధ్య ప్రభావాత్మకమైన లంకెగా ఉపయోగిస్తుంది. సంకేతితమూ సంకేతకమూ రెండూ విడి విడిగాచూస్తే కేవలం విభేదాత్మకమైనవి అప్రత్యక్షమైనవీ అయినా వాటి సమ్మేళనం ప్రత్యక్షయాథార్థ్యం అవుతుంది. భాషా సంస్థయొక్క భేదక ప్రమేయం (distinctive-function) రెండువర్గాల విభేదాల మధ్య సమాంతరతను నిలపటమే కాబట్టి ఇదేభాషకున్న యాథార్థ్యాల ఏకైక తరహా కూడా అవుతుంది.

కొన్ని భిన్నకాలిక యాథార్థ్యాలు ఈ విషయంలో విలక్షణంగా ఉంటాయి. సంకేతకంలో వచ్చినమార్పు వల్ల భావంలో మార్పువచ్చినవి, వివక్షితోద్దేశాల మొత్తం సూత్రప్రాయంగా వివక్షిత సంకేతాల మొత్తంతో అనురూపంగా ఉన్నట్లు స్పష్టంచేసేవి అనేక సందర్భాలు చూడండి. ధ్వనిపరివర్తన మూలంగా రెండు శబ్దాల మధ్య భ్రమప్రమాదాలు ఏర్పడినప్పుడు (ఉదా. ఫ్రెంచ్ (*dēcrepitus*) నుంచి వచ్చిన (*décré pit*), (*crispus*) నుంచి ఏర్పడిన (*dé cré pi*)అవి వ్యక్తంచేసే ఉద్దేశాలు కూడా ఏకాస్త సామ్యంఉన్నవి అయినా అట్లాగే భ్రమప్రమాదాలకు తావిస్తాయి. లేదా ఒకశబ్దానికి వివిధ రూపాలు ఉండవచ్చు. (పో. చూ. *chaise* 'chair'; *chaire* 'desk') కొత్తగా వచ్చిన ఏ విభేదమైనా మొదటి మెట్టులోనే అన్ని సందర్భాలలోనూ పాతుకుపోకపోవచ్చు కాని క్రమంగా అనివార్యంగా ప్రముఖస్థానాన్ని ఆక్రమిస్తుంది. ఇందుకు భిన్నంగా భావగతమైన విభేదం మటుకు మరో విభిన్నసంకేతం ద్వారా అభివ్యక్తి పొందుతుంది. వివక్షకోల్పోయిన రెండు ఉద్దేశాలు ఒకే సంకేతకం కిందికి కలిసిపోయే అవకాశం హెచ్చు.

ప్రత్యక్ష పదాలయిన సంకేతాలను ఒక దానితో మరొకటి పోల్చి చూసినప్పుడు విభేదం (difference) అన్న మాటను ఉపయోగించే వీలులేదు. ఆమాట రెండు ధ్వని ప్రతిబింబాలనో, ఉదా:- *father*, mother, లేదా రెండు ఉద్దేశాలనో ఉదా. "father" అనే ఉద్దేశం, "mother" అనే ఉద్దేశం పోల్చినప్పుడు మాత్రమే ఉపయోగించదగినది. సంకేతితమూ, సంకేతకమూ, ఈ రెండూఉన్న రెండు సంకేతాలు విభిన్నాలనరాదు. విషక్షితాలు (distinct) అనాలి. ఆ రెంటిమధ్య ఉన్నది *ప్రతియోగిత* మాత్రమే.

భాషాయంత్రాంగం యావత్తూ - దీనిని ముందు ముందు పరిశీలిద్దాం- ఇట్లాంటి ప్రతియోగితల మీదనూ, వాటిలో ఇమిడిఉన్న ధ్వన్యాత్మక, భావాత్మక విభేదాల మీదనూ ఆధారపడిఉంది.

విలువలగూర్చి చెప్పుకొన్నదంతా (చూ. ఇదేభాగం: అధ్యాయం 3, ఏకరూపతలు, వాస్తవికతలు, విలువలు), ప్రమాణం (unit) విషయంలోనూ వర్తిస్తుంది. ప్రమాణం వాక్ప్రవాహంలో ఒకానొక భావానికి అనురూపత వహించే ఒకఖండం; స్వతస్సిద్ధంగా రెండూ కేవలం విభేదనాత్మకాలే.

ఈ విభేదన నియమాన్ని ప్రమాణాలకు అనువర్తిస్తే, ఈ విధంగా చెప్పవచ్చు: *ఒక ప్రమాణం యొక్క లక్షణాలు ఆ ప్రమాణంతోనే మేళవిస్తాయి.* తక్కిన సంకేత వ్యవస్థలలో మాదిరిగానే భాషలోనూ ఒక సంకేతాన్ని రూపొందించేది దానిని ఇతర సంకేతాలకంటే భిన్నమైనదిగా చేసినదే. విలువను, ప్రమాణాన్ని రూపొందించినట్లే విభేదం స్వభావాన్నికూడా రూపొందిస్తుంది.

ఈ నియమం ఫలితంగా ఏర్పడి విరోధా భాసంగాతోచే మరో పర్యవసానం ఇది: చరమవిశ్లేషణలో సాధారణంగా "వ్యాకరణ యాథార్థ్యం" అని పేర్కొనేది ఎప్పుడూ పదాల ప్రతియోగితనే వ్యక్తీకరిస్తుంది కనక ప్రమాణానికి ఇచ్చే నిర్వచనానికి సరిపోతుంది. వచ్చేతేడా ఆ ప్రతియోగిత ఒక విశిష్ట ప్రాముఖ్యం ఉన్నది కావటంలోనే (ఉదా. జర్మన్‌లో *Nacht*; *Nächte* వంటి బహువచన నిష్పత్తి). వ్యాకరణ యాథార్థ్యంలో ఉన్న ప్రతిపదమూ (అజ్వి క్రియ. అంతిమ - *ē* ఉన్న బహువచన రూపానికి ప్రతియోగంగా అజ్విక్రియ కాని, అంతిమ - *e* కాని లేని ఏకవచనం) అదే వ్యవస్థలో అనేక ప్రతియోగితల అల్లికతోకూడి ఉంటుంది. విడిగా తీసిచూస్తే *Nacht* కు కాని *Nächte* కు కాని ప్రాముఖ్యమేమీలేదు. కనక ఉన్నదంతా ప్రతియోగితలోనేఉంది. మరోవిధంగా చెప్తే; *Nacht*: *Nächte* సంబంధాన్ని బీజగణిత పద్ధతిలో *a*/*b* అని వ్యక్తంచేయవచ్చు. ఇందులో a, b లు వట్టి పదాలు మాత్రమేకావు. ఒక సంబంధాల సమితికి ఫలితాలు. కనక ఒకవిధంగా చూస్తే భాష సంకీర్ణపదాలతో మాత్రమే ఏర్పడిన ఒక విధమైన బీజగణితమని అనవచ్చు. అందులో కొన్ని ప్రతియోగితలు తక్కిన వాటికంటే ఎక్కువ సార్థకాలు. అయితే ప్రమాణాలు, వ్యాకరణ యాథార్థ్యాలు అనేవి ఒకే సార్వత్రిక యాథార్థ్యానికి ఉన్న వివిధ అంశాలకు నిర్దేశించిన వేరువేరు పేర్లు. ఆసార్వత్రిక యాథార్థ్యమే భాషా ప్రతియోగితలు పనిచేసే తీరు. ఈ మాటనిజం కనక, వ్యాకరణ యాథార్థ్యాలతోటి మొదలు పెట్టికూడ మనం ప్రమాణాలకు సంబంధించిన చర్చకు దిగవచ్చు. *Nacht*: *Nächte* వంటి ఒక ప్రతియోగితను గ్రహించి, ఇందులో చేరిన ప్రమాణాలేవి అనికూడా మనం ప్రశ్నవేసుకోవచ్చు. ఆ రెండు శబ్దాలే ప్రమాణాలా, అట్లాంటి శబ్దాలున్న శ్రేణులా, *a*, *ä* లా లేక అన్ని ఏకబహువచనాలా మొ.

భాషా సంకేతాలు గనక ఒక్క విభేదాల వల్లమాత్రమే ఏర్పడినవి కాకపోతే ప్రమాణాలు, వ్యాకరణ యాథార్థ్యాలు - వీటిమధ్య భ్రమప్రమాదాలు వచ్చేవికావు. కాని భాష ఉన్న స్థితిని బట్టి, మనం ఏవిధంగా చూచినా అందులో సంశ్లిష్టం కానిదేమీ కనబడదు. పరస్పరం నియంత్రించుకొనే పదాలమధ్య ఒకేరకంగా సంకీర్ణమై ఉన్న సమతౌల్యమే ఎక్కడ చూచినా ఎల్లవేళలా కనబడుతుంది. ఇంకో రకంగాచెప్తే, భాషఒకరూపమే (*form*) కాని పదార్థం (*substance*)కాదు (చూ. ఇదేభాగం: అధ్యాయం 4, ధ్వనిపూర్వకమైన వ్యవస్థితాలోచనగా భాష.) ఈ నిజాన్ని ఎంతగట్టిగా చెప్పినా ఇంకా చెప్పవలసే

ఉంటుంది; ఎందువల్లనంటే భాషా దృగ్విషయంలో పదార్థం ఉండితీరాలన్న అయత్న పూర్వకమైన ఊహనుంచే పరిభాషా విషయంగా మనంచేసే అన్ని తప్పులూ, భాషకు సంబంధించిన వస్తువులకు పేర్లుపెట్టటంలో అనుసరించే పొరపాట్లు అన్నీ ఉద్భవిస్తున్నాయి.

## అధ్యాయం 5

# విన్యాసక్రమాత్మక సాహచర్యాత్మక సంబంధాలు

(Syntagmatic and Associative relations)

### 1. నిర్వచనాలు (Definitions)

భాషాస్థితిలో ప్రతివిషయమూ అన్యోన్య సంబంధంమీద ఆధారపడుతుంది. అవి ఏవిధంగా పనిచేస్తాయి?

భాషాశాస్త్రీయ పదాలమధ్య ఉన్న సంబంధాలు, విభేదాలు రెండు ప్రత్యేక వర్గాలుగా విభక్తమవుతాయి. వాటిలో ఒక్కొక్కటి ఒక్కొక్క నిశ్చిత మూల్యవర్గాన్ని ఉత్పాదిస్తుంది. రెండు వర్గాలమధ్యనున్న ప్రతియోగం (opposition) ఒక్కొక్క వర్గస్వభావాన్ని బాగా విశదీకరిస్తుంది. భాషాజీవనానికి ఆవశ్యకమైన మన మానసిక చైతన్యానికున్న రెండు రూపాలకూ అది అనురూపంగా ఉంటుంది.

కథనంలో పరస్పరం శృంఖలితంగా ఉంటాయి కాబట్టి శబ్దాలు భాషా స్వభావంలోని రేఖీయతమీద ఆధారపడి అన్యోన్య సంబంధం సంపాదిస్తాయి. ఇది, రెండు మూలకాలను ఏకకాలంలో ఉచ్చరించే సంభవనీయతను తొలగిస్తుంది. (చూ. మొదటిభాగం, అధ్యాయం 1, భాషాసంకేతస్వభావం). మూలకాల సన్నివేశం వాక్ప్రవాహంలో అనుక్రమంలో ఉంటుంది. విన్యాసక్రమాంశాలు (syntagms)[5] రేఖీయతా లక్షితమైన సంయోజనాలు విన్యాస క్రమాంశం ఎప్పుడూ రెండో అసంఖ్యాకమో అయిన అనుక్రమితాంశాలతో నిర్మితమవుతుంది. ఉదా. ఫ్రెంచ్ భాషలో *re-lire* 're-read(తిరిగి చదవటం)', *contretous* 'against everyone (ప్రతివానికి విరుద్ధం)' *la vie humaine* 'human life (మానవ జీవితం)', *Dieu est bon* 'God is good' (దేవుడు మంచి వాడు)'*s'il fait beau temps nous sortirons* 'if the weather is nice, we will go out etc. (వాతావరణం బాగుంటే మేము బయటకు పోతాం మొదలైనవి)'. విన్యాస క్రమాంశంలో ఒకదానికున్న విలువ

5 విన్యాసక్రమాంశాల అధ్యయనాన్ని కారకాధ్యయనంగా భ్రమించరాదని నిర్దేశించే అవసరంలేదు. కారకం విన్యాసక్రమాధ్యయనంలో ఒక భాగం మాత్రమే.

దాని ముందు వెనకలగాని రెండువైపులా గాని ఉన్న ప్రతిపదంతోనో అన్నిపదాలతోనో దానికున్న ప్రతియోగిత మీద ఆధారపడి ఉంటుంది.

వేరొకపక్క, కథనాత్మకం కానప్పుడు పదాలు మరొకరకమైన సంబంధాలను సంపాదిస్తాయి. కొంతసమానత్వంగల పదాలు స్మృతిబద్ధమై విభిన్న సంబంధ సూచకవర్గాలుగా సహచరిస్తాయి. ఉదాహరణకు ఫ్రెంచ్ పదం *enseignement* 'teaching (బోధించటం)' అబోధపద్ధతిలో ఆనేకేతర పదాలను జ్ఞాపకం తెస్తుంది [*enseigner* 'teach (బోధించు)', *renseigner* 'acquaint (పరిచితమగు)' మొదలైనవి; లేక *armement* 'armament (ఆయుధ సంచయం)', *changement* 'amendment (సంశోధనం)' మొదలైనవి; లేక *éducation* 'education (చదువు)', *apprentissage* 'apprenticeship (పనినేర్చుకోవటం)' మొదలైనవి]. ఆ పదాలన్నీ ఏదో ఒకవిధంగా సంబంధించి ఉన్నవే.

కథనంలో లేని సమానాధికరణాలు, దానిలో ఉన్నవాటితో విస్పష్టంగా భేదిస్తాయని కనిపిస్తుంది. కథన దూరమైన విరేఖీయత (linearity) వల్ల బలపడవు. వాటి స్థానం మెదడులో; అవి ప్రతివ్యక్తి భాషనూ సృష్టించే ఆంతర భాండారంలోని భాగాలే. అవే సాహచర్యాత్మక సంబంధాలు.

విన్యాసక్రమాత్మక సంబంధం ప్రత్యక్షగతం. ప్రభావి శ్రేణిలో ఉపస్థితమయ్యే రెండు లేదా అనేక పదాల మీద అది ఆధారపడుతుంది. దీనికి విరుద్ధంగా సాహచర్యాత్మక సంబంధం పదాలను పరోక్షంగా(in absentia) శక్త స్మరణోపకార శ్రేణి(Potential mnemonic series) లో సంయోజిస్తుంది.

సాహచర్యాత్మకమూ విన్యాసాత్మకమూ అయిన దృక్పథంలో ఒక భాషాంశం సౌధంలోని ఒక స్థిరమైన భాగంవంటిది ఉదా. స్తంభం. ఒకపక్క స్తంభానికి దానిమీద నిలిపిన మేలు దూలానికీ (architranc) ఒకవిధమైన సంబంధముంది. అంతరాళంలో ఈ రెంటి అనుక్రమానికీ ఉన్న సంబంధం విన్యాసక్రమాత్మక సంబంధాన్ని సూచిస్తుంది. వేరొకపక్క,ఆ స్తంభం 'డోరిక్' శైలిది అయితే అంతరాళంలో ఆయాఅంశాలు లేకున్నా (ఇయానిక్,కొరింథియన్ మొదలైన) శైలులతో భావనలో దానికున్న పోలికను సూచిస్తుంది : ఈ సంబంధం సాహచర్యాత్మకం.

ఈ రెండు తరగతుల సమానాధికరణాలలో ప్రతి ఒక్కటీ కొన్ని ప్రత్యేక వ్యాఖ్యానాలను అపేక్షిస్తుంది.

## 2. విన్యాస క్రమాత్మక సంబంధాలు

ముందు పుటలోని ఉదాహరణలు విన్యాస క్రమాంశమనే అభిప్రాయం కేవలం పదాలకేగాక పదసమూహాలకూ, సంకీర్ణమైన విభిన్న దీర్ఘతలకూ రకాలకూ (సమాసాలకు, తద్ధిత రూపాలకు, పదబంధాలకు, పూర్ణవాక్యాలకు) అనువర్తిస్తుందని ఇదివరలోనే సూచించినాయి.

విన్యాసక్రమాల విభిన్నభాగాలను బంధించి ఉంచే సంబంధాన్ని పరిగణించడంతోనే సరిపోదు (ఉదా. ఫ్రెంచ్ *contretous* లోని *contre* 'against

(ఎదురుగా)' *tous* 'everyone (ప్రతివ్యక్తి)' *contre maître* 'foreman (ముఖ్య కార్మికుడు)' లోని *contre, maître* అనేవి).[6] సమస్తంతో దానిలోని వ్యస్త భాగాలను కలిపే సంబంధాన్ని కూడ మనసులో ఉంచుకోవాలి (ఉదా. ఒక పక్క *contre* కు, వేరొకపక్క *tous* కు ప్రతియోగంలో ఉన్న *contretous* గాని, *contre* కు *maître* కు ప్రతియోగంలో ఉన్న *contre maître* గాని).

ఈ విషయంలో ఒక ఆక్షేపణ రావచ్చు. వాక్యం ఆదర్శప్రాయమైన విన్యాసక్రమం. కాని అది భాషణకేగాని భాషకు చెందదు. (చూ. పేజీ (చూ. ప్రవేశిక, అధ్యాయం, 3. భాషా శాస్త్ర ధ్యేయం). విన్యాసక్రమం భాషణకే చెందుతుందని ఇది చెప్పటం లేదా? నేనట్లా అనుకోను. భాషణకు సంయోజనాల స్వేచ్ఛ అనే స్వభావముంది. అందువల్ల విన్యాస క్రమాలన్నిటికీ సమాన స్వేచ్ఛ ఉందా లేదా అని ప్రశ్నించుకోవాలి.

మొదటిదానివల్ల అభివ్యక్తులన్నీ భాషకే చెందుతాయని స్పష్టమవుతూ ఉంది. ఈ నిర్దుష్టపదబంధాలలోని అర్థవంతమైన అంశాలను మనం వేరుపరచగలిగినప్పటికీ వాటిని ఏవిధంగా మార్చటమైనా నిషిద్ధమే (ఉదా. *à quoi bon?* 'what's the use? (ఉపయోగమేమి?)', *allons donc!* 'nonsense! (అర్థరహితం!) *prendre la mouche* 'take offense easily (తప్పుకాయండి),[7] *forcer la main à quelqu'un* 'force someone's hand (ఇతరులను ఇరికించు),' *rompre une lance* 'break a lance (గతం మరచిపో),[8] లేదా *avoir mal* (*à la tete* మొదలైన) 'have a headache (బాధపడు)', *à force de* (*soins*, మొదలైన) 'by dint of (care మొదలైన) (జాగరూకత వలన) *que vous en semble?* 'how do you feel about it? (అదేమనుకుంటున్నావు?)' *pas n'est besoin de......* 'there's no need about it (అక్కరలేదు.)' మొదలుగా సంకేతన వైచిత్రితోనో కారక వైచిత్రితోనో ఉపలక్షితమైన ప్రత్యేకతగల అభివ్యక్తీకరణాల విషయంలో కొంత తక్కువ మేరకే ఈ నుడికారాల మెలికలను అనవధానంతో సంతరించలేము. అవి సంప్రదాయసిద్ధమైనవి. మరికొన్ని పదాలు నిర్దుష్టంగా విశ్లేషణీయ మవుతూనే కేవలం వ్యవహారప్రభావంవల్ల నిలిచిన ఏదో ఒక పదనిర్మాణాత్మక అసంగతితో (morphological anomaly) ఉపలక్షితమవుతున్నాయి (cf. *facilite* 'facility మొదలైన వాటివద్ద *'difficulte* difficulty (ఇబ్బంది)', *dormirai* '(I) shall sleep (నేను నిద్రించాలి)' తోపాటు *mourrai* (I) shall die (నేను చావాలి)[9].

6. ఇంగ్లీష్ శబ్దం *headwaiter* లోని *head*, *waiter* అనేవాటితో పోల్చిచూడండి.

7. శబ్దక్రమంలో 'take the fly (ఈగను తీసివేయి)' ఆంగ్లంలోని take the bull by the horns తో పోల్చండి.

8. ఆంగ్లంలోని bury the hatchet తో పోల్చండి.

9. ఫ్రెంచ్‌లోని కొన్ని భవిష్యత్క్రియా రూపాలలో గ్వరుక్తమైన రేఫ ప్రదర్శించే అసంగతిని, ఆంగ్లంలోని *oxen* వంటి అనియత బహువచన రూపాలతో పోల్చిచూడండి.

మరికొన్ని నిరూపణలు, నియతరూపాధారంతో నిర్మితమైన విన్యాస క్రమభేదాలు భాషకంటె భాషణకే ఎక్కువగా చెందుతాయి. నిజానికి భాషలో అమూర్తమైనదేదీ లేదు. అందువల్లనే ఉచిత సంఖ్యలో భాషలో ప్రతిరూపాలు (specimens) ఆరోపితమైనప్పుడే ఈ విన్యాసక్రమ భేదాలు నిలుస్తాయి. భాషలో *indé corable* వంటి పదం(చూ. మూడోభాగం. అధ్యాయం4. సామ్యం) ఉత్పన్నమయినపుడు దాని ప్రాదుర్భావం ఒక నియతరీతిని ఉద్దేశిస్తుంది. ఈరీతి ఒక భాషలో పర్యాప్తంగా ఉన్న సదృశ శబ్దాలను స్మరించడంద్వారా సాధ్యమవుతుంది. (*impardonable* 'unpardonable' (అక్షమార్హం) *intolé rable* 'intolerable' (అసహనీయం *infatigable* 'indefatigable (అపరిశ్రాంతం మొదలైనవి'). నిశ్చిత నిర్మాణ క్రమం గల-వాక్యాల, పదసమూహాల విషయంలో ఇదే యదార్థం. *la terre tourne* 'the-world turns (భూమి పరిభ్రమిస్తుంది.)' *que vous dit - il* ? 'what does he say to you? (నీతో అతడేమన్నాడు)' మొదలయిన సంయోజనాలు భాషలో మూర్తవస్తు స్మరణలు బలపరిచే సాధారణ రీతులతో సమన్వయిస్తాయి.

కాని సామూహికోపయోగానికి చిహ్నమైన భాషావిషయక వాస్తవికతకూ వ్యక్తిగత స్వాతంత్ర్యం మీద ఆధారపడి భాషణ విషయకమయిన వాస్తవికతకూ మధ్య విన్యాస క్రమాంశానికి సంబంధించి స్పష్టమైన అవధిలేదని మనం గుర్తించక తప్పదు. ఈ రెండుశక్తుల సంయోజనవల్ల ఉద్భవించిన, అవి అనిర్ధార్య నిష్పత్తిలో మేళవించినందువల్ల ఉద్భవించిన ఒకానొక అంశ సంయోజనాన్ని (combination of units) అసంఖ్యాక సందర్భాలలో వర్గీకరించటం కష్టసాధ్యం.

## 3. సాహచర్యాత్మక సంబంధాలు

ఏదోకొంత సమానత్వం గలరూపాలను పోల్చటంమీద ఆధారపడిన వాటితోబాటు ఇతర సమూహాలనుకూడా మానసికసాహచర్యం సృష్టిస్తుంది. భిన్నరూపాలను పరస్పరం నిబంధించే సంబంధాల స్వభావాన్ని గ్రహించటంద్వారా ఎన్ని భిన్నభిన్న సంబంధాలున్నాయో అన్నిసాహచర్యాత్మక శ్రేణులనుమనస్సు సృష్టిస్తుంది. ఉదాహరణకు *enseignemcnt* 'teaching (బోధన'), *enseigner* 'teach (బోధించు)', *enseignons*(we) teach(మనం బోధిస్తాం)' మొదలైనవాటిలో ధాతువనే ఒకఅంశం సమానంగా అన్నిరూపాలలోనూ కనిపిస్తుంది. ఈ పదమే ప్రత్యయమనేసాధారణాంశంతోరూపొందిన మరొక శ్రేణిలోతటస్థించవచ్చు. *cf. enseignement, armement, changement* మొదలైనవి). సంకేతిత సంకల్పాల సాదృశ్యం, వల్లసాహచర్యం ఉత్పన్నం కావచ్చు. *enseignement, instruction, apprentissage éducation* మొదలైనవి). కేవలం శబ్దచిత్రాల సాదృశ్యంవల్ల ఏర్పడవచ్చు (ఉదా. *enseignement, justement* 'precisely' కచ్చితంగా).[10] ఈ విధంగా కొన్నిసమ

10. చివరివిషయం అరుదయింది. సంభాషణ వాక్యసంబంధాల అవగాహన క్షమతను కప్పిపుచ్చేసాహచర్యాలను మనస్సు సహజంగానే తోసిపుచ్చుతుంటె. కాబట్టి చివరిది

యాలలో అర్థానికి రూపానికి ద్వంద్వ సాదృశ్యం ఉంటుంది. ఒకప్పుడు కేవలం అర్థసాదృశ్యమో, రూపసాదృశ్యమో ఉంటుంది. ఒకపదం ఏదో ఒక విధంగా దానితో సాహచర్యం పొందగల ప్రతివిషయాన్నీ అన్ని సమయాలలో బోధించ గలదు.

విన్యాస క్రమాంశం ఒక నిశ్చిత అనుక్రమాన్ని, నిర్ణీత సంఖ్యాక మూలకాలను తక్షణమే సూచిస్తుండగా సాహచర్యాత్మక కుటుంబానికి చెందిన పదాలు నియమిత సంఖ్యలో గాని క్రమంలోగాని ఉపస్థితం కావు. painful (బాధాకర-), delightful (ఆనందప్రద-), frightful (భయంకర-) మొదలైన వాటిని సహచరింపజేస్తే స్మరణ శక్తి నిర్దేశించగల పదాలెన్నో. అవి ఏ క్రమంలో లభ్యపడతాయో ముందుగా చెప్పలేం. ఒక ప్రత్యేక పదం ఒక నక్షత్రరాశిలోని కేంద్రంవంటిది. అది అనియత సంఖ్యాక సమన్వితరూపాల అభిసరణ కేంద్రం. (139-వ పేజీలోని పటాన్ని చూడండి).


కానీ అనిర్ధార్యక్రమం, అనిశ్చితసంఖ్య అనే సాహచర్యాత్మక శ్రేణి లక్షణాలు రెంటిలోనూ మొదటిదాన్ని మాత్రం ఎప్పుడైనా రుజువు చేయవచ్చు; రెండోది పరీక్షకు నిలవలేకపోవచ్చు. సాహచర్యాత్మక సమూహప్రత్యేకతను చాటే ప్రత్యయాత్మక రూపావళి inflectional paradigms) విషయంలో ఇది సంభవిస్తుంది. లాటిన్ *dominus dominī*, *domino*, మొదలైనవి నామ ప్రాతిపదిక *domin* అనే సామాన్యాంశంనుంచి రూపొందిన సాహచర్యాత్మక సమూహమనేది స్పష్టమే.
కాని *enseignement changement* మొదలైన వాటి విషయంలోవలె ఈ శ్రేణి [11] అనిర్దిష్టంకాదు; విషయసంఖ్య నిర్దిష్టమే. దీనికి విపర్యయంగా శబ్దాలకు నిర్ణీతక్ర

---

అసహజమని వర్గీకరించవచ్చు. శుద్ధమైన సంపూర్ణమైన సమరూపత (homonomy) నుంచి ఏర్పడగల హాస్యాస్పద వ్యాకులత్వం మీద ఆధారపడినతక్కువరకం శ్లేషంవల్ల దానికినికి నిరూపితమవుతున్నది. ఉదాహరణకు ఫ్రెంచి వాక్యం; *"Les musiciens produisent les sons* ['sounds, bran'] *et les grainetiers les vendent"* 'musicians produce sons and seedsmen sell them' [చూ. షేక్‌స్పియర్ వాక్యం "Not only the *sole* (చర్మం) but on thy *soul*(ఆత్మ)." ఇది ఆకస్మికమై భిన్న భావాల పోలిక బలపరచిన సాహచర్య విషయంలో వ్యావర్తకమే.(చూ ఫ్రెంచ్ *ergot* 'spur (ములుకోల)': *ergoter* 'wangle (కలహం)' జర్మన్ *blau* 'blue (నీలం); *durch blauen* 'thrash soundly(బాగా దంచు'). అసలు విషయమేమిటంటే ఈ జతలోని ఒకపదానికి కొత్త విశదీకరణ రావటం. ఇటువంటి భ్రామక వ్యుత్పత్తులు (folk etymologies (చూ. మూడో భాగం. అధ్యాయం 6 (భ్రామక వ్యుత్పత్తి) శబ్దార్థవికాసాధ్యయనంలో అభిరుచి కలిగిస్తాయి. కాని సమకాలిక దృక్పథంలో అవి *enseigner* : *enseignement* ల సంవర్గానికే చెందుతాయి. (Ed)

11. ఆంగ్లంలోని *education* ను దాని అనురూప సాహచర్యాత్మక శ్రేణితో సరిపోల్చండి: *educate, educates* మొ; *internship, training* మొ; *vocation, devotion, lotion' fashion* మొ.

మంలేదు. వ్యాకరణవేత్త వీటిని ఒక పద్ధతి కాదనీ మరో పద్ధతిలో ఏకత్రపరచటం యాదృచ్ఛిక చర్యమాత్రమే. వ్యవహర్తల మనస్సులో ప్రథమావిభక్తి




రూపనిష్పత్తి క్రమంలో మొదటిదేమీకాదు. రూప సంగ్రహణ క్రమం పరిస్థితులమీద ఆధారపడింది.

## అధ్యాయం 6.

## భాషారీతి (The mechanism of language)

### 1. విన్యాసక్రమాత్మక ఘనత్వాలు (Syntagmatic Solidarities)

భాషను నిర్మించే ధ్వనిసంబంధి, భావనాసంబంధి భేదాల సమితులు రెండురకాల పోలికలనుంచి ఉత్పన్నమవుతాయి. ఒకప్పుడా సంబంధాలు సాహచర్యాత్మకాలు, వేరొకప్పుడు విన్యాసక్రమాత్మకాలు రెండు. తరగతులలోని వర్గీకరణాలనూ చాలావరకు భాషనిర్ణయిస్తుంది. ఈ సామాన్యసంబంధాల సమితి భాషనునిర్మిస్తుంది. దాని ప్రవృత్తిని శాసిస్తుంది.

భాషా వ్యవస్థీకరణంలో స్పష్టాతిస్పష్టంగా ఉండేవి విన్యాస క్రమాత్మక ఘనత్వాలే; భాషాంశాలలో ఇంచుమించు అన్నీ వాక్ప్రవాహంలోగాని, అనుక్రమిక భాగాలలోగాని తమచుట్టూఉన్న వాటిమీద (పరిసరాలమీద) ఆధారపడతాయి.

పదరూపసిద్ధి (word formation) దీన్ని చూపుతుంది. *painful* వంటి అంశం రెండు ఉపాంశాలు (sub-units)గా పరిక్షీణత పొందుతుంది. (*Pain-ful*) కాని ఇవి కేవలం ఏకీకృతాలయిన (*Pain+ful*) రెండు స్వతంత్ర భాగాలు కావు. అంశమొక ఉపలబ్దం. అది ఒక మహాంశంలో పరస్పర చర్యాద్వారా

మాత్రమే విలువను పొందిన రెండు అన్యోన్య ఆశ్రిత మూలకాలనుంచి ఉపలబ్ధ మయింది (*Pain× ful*). విడిగా పరిగణించినపుడు ప్రత్యయం అవిద్యమానం. భాషలో దానికి స్థానమిచ్చేది *delight-ful, fright-ful* వంటి సామాన్య పదాల శ్రేణిమాత్రమే. ధాత్వంశం (radical)కూడ స్వతంత్రమైనదికాదు. పర ప్రత్యయంతో కలిసి మాత్రమే అది సిద్ధిస్తుంది *gos-ling* లో *gos* అనేఅంశం ప్రత్యయం లేకపోతే అర్థహీనం. వ్యస్తభాగాలద్వారా మాత్రమే సమిష్టికి విలువ. సమిష్టిలో తమకున్న స్థానాన్నిబట్టి వ్యస్తభాగాలకు విలువ కలుగుతుంది. అందువల్లవ్యస్త భాగాల పరస్పర సంబంధం ఎంతముఖ్యమో, సమిష్టితో వ్యస్తభాగాల విన్యాస క్రమాత్మక సంబంధంకూడా అంతేముఖ్యం.

పైన (రెండోభాగం, అధ్యాయం5- విన్యాసక్రమాత్మక సంబంధాలు) చెప్పిన విన్యాసాలలో ప్రతిఒక్క రకానికీ ఈ సామాన్య నియమం వర్తిస్తుంది ఎందుకంటే విస్తృతాంశాలను ఎల్లప్పుడూ పారస్పరిక ఘనత్వసంబంధి అయిన విరళతరాంశాలు నిర్మిస్తాయి.

భాగాలతోగాని, ఇతరాంశాలతోగాని విన్యాసక్రమాత్మక సంబంధాలులేని స్వతంత్రాంశాలు భాషలో ఉన్నాయి. వాక్యసమానాలైన *yes, no, thanks* మొదలైనవి మంచి ఉదాహరణలు. కాని ఈ అపవాదాత్మక వాస్తవికత సామాన్యనియమాన్ని నిర్ధరించదు. నిజానికి మనం స్వయం సంకేతాలయిన వ్యవస్థిత సాకల్యాల (organised masses) ద్వారా, సంకేతాల సముదాయాల ద్వారా వ్యవహరిస్తామే గాని పృథక్కృత సంకేతాల ద్వారాకాదు. భాషలో ప్రతి విషయమూ, విభేదాలుగా సమూహనాలుగా పర్యవసిస్తుంది. ఆనుక్రమికపదాల పరస్పర ప్రభావంవల్ల నిర్మితమైన భాషారీతి ఒకేపరిమితిలో సన్నివిష్టమయినా పారస్పరిక ప్రవృత్తిలో నడిచే (భిన్న) భాగాలుగల యంత్రవ్యాపారాన్ని పోలి ఉంటుంది.

## 2. ద్వివిధ సమూహనాల యుగపన్నిర్వాహం

(Simultaneous functioning of the two types of groupings)


విన్యాసక్రమాత్మక సమూహనాల మధ్య పైననిర్వచించినట్లుగా ఒక అన్యోన్యాశ్రయణబంధం ఉన్నది; అవి ఒకదానినొకటి వ్యవస్థీకరిస్తాయి. నిజానికి స్థలీయసమన్వయాలు సహచారి సమన్వయ సృష్టికి తోడ్పడుతాయి. అవి పర్యాయంలో విన్యాసక్రమభాగాలను విశ్లేషించటంలో అవసరమవుతాయి.

*dé - faire* 'చెడగొట్టు'[12] అనే ఫ్రెంచ్ సమాసాన్ని తీసుకోండి. వాక్ప్రవాహంతో సంవదించే క్షితిజ సమాంతర పట్టం (horizontal ribbon) గా దానిని మనం చిత్రించగలం.


---

12. ఆంగ్లంలో misplace. ఆంగ్లంలోని mistake. misspell, misrepresent మొదలైనవి Place, replace, displace మొదలైనవి ఫ్రెంచ్ శ్రేణులతో సంవదిస్తాయి.


కాని ఆ సమయంలోనే ఇంకొక అర్థంమీద చేతనాచేతనత్వంలో




(sub-conscious) విన్యాసక్రమంతో సమాన మూలకతగల అంశాలతో కూడిన సాహచర్యాత్మక శ్రేణులు ఒకటో, అనేకమో ఉంటాయి.




ఇదేపద్ధతిలో, లాటిన్‌లోని *quadruPlex* ఒక విన్యాసక్రమం. ఎందుకంటే దానిని కూడా ఒక ద్విగుణ సాహచర్యాత్మక శ్రేణి బలపరుస్తున్నది.




*dé faire quadruplex* అనే పదాల ఇతర రూపాలు ఒకవ్యక్తినుంచి మరొక వ్యక్తికి సంక్రమించినంత వరకూ, వాటిని ఉపాంశాలుగా వ్యాకరించ వచ్చు. ఇవి విన్యాసక్రమాలే అని చెప్పటానికి సరిగ్గా ఇది వేరొకమార్గం. ఉదాహరణకు *dè-* గాని *faire* గాని ఉన్న ఇతర రూపాలు భాషలోనుంచి అంతర్హితమయిపోతే *defaire* విశ్లేషణీయంకాదు. అదిఒక సామాన్యాంశమయి ఉంటుంది. దానిలోని రెండు భాగాలనూ ప్రతియోగంలో ఉంచటం వీలుకాదు.

వాక్య సంబంధంలోని ద్వంద్వ వ్యవస్థానిర్వాహం ఇప్పుడు స్పష్టం. అధికంగానో, అల్పంగానో సంకీర్ణమైన విన్యాసక్రమ రూపాలన్నీ వాటి తరగతితో దైర్ఘ్యంతో ప్రమేయం లేకుండానే మనస్మృతిలో నిలుస్తాయి. వాటిని ఉపయోగించవలసిన సమయం వచ్చినప్పుడు మన నిర్ణయాన్ని నిరూపించటంలో సహచారి సమూహాలను (associative groups) స్మరిస్తాం. ఒక

ఫ్రెంచ్‌వ్యక్తి (*marc hons*) అనే విన్యాసక్రమంతో అభిసరించే వివిధ సహచారి సమూహాలను స్మరిస్తాడు. *marche*! 'నీవునడు', *marchez*! '(మీరు) నడవండి'! అనే శ్రేణిలో విన్యాసక్రమం రూపొందుతుంది. *marchons*! కు మిగతా రూపాలకూ మధ్యనున్న ప్రతియోగం వానిఎన్నికను నిర్ణయిస్తుంది. అంతేకాక *marchons*! అన్నది *montons*! '(మనం) మీదకు వెళ్దాం' *mangeons* '(మనం) తిందాం! మొదలైన శ్రేణిని ప్రబోధిస్తుంది. ఇంకా అదే ప్రక్రియలో ఆయాశ్రేణులనుంచి, ఎన్నిక అవుతుంది. ప్రతిశ్రేణిలో, కోరిన అంశానికి సరిపోయేవిభేదాన్ని ఉత్పన్నం చేయటంలో దేనిని మార్చవలెనో వక్త తెలుసుకుంటాడు. వ్యక్తం చేయవలసిన ఉద్దేశాన్ని వక్తమార్చుకుంటే మరొక విలువను వెలిబుచ్చడానికి ఇతర ప్రతియోగాలు అవసరమౌతాయి: ఉదాహరణకు *marchez*! అనో బహుశా *montons*! అనో అనవచ్చు.

ఈ విషయాన్ని స్పష్టంగా పరిశీలిస్తే తాను వ్యక్త పరచదలచిన దానికి అది సంకేతం కనుక వక్త *marchons*! ను ఎన్నుకొన్నాడంటే సరిపోదు. నిజానికి ఉద్దేశం రూపాన్నికాక సంకేత రూపసిద్ధికి ఆవశ్యకమైన ప్రతియోగాలను సుసాధ్యం చేసే సంపూర్ణ గుప్తవ్యవస్థను నిర్మిస్తుంది. సంకేతానికి స్వయంగా సంకేతనం ఉండదు. *marchons*!కు ప్రతిగా *marche*! *marchez*! వంటి రూపాలు లేకపోతేకొన్ని ప్రతియోగాలు అంతర్హితమవుతాయి. *marchons*! విలువ స్వభావ రీత్యా (*ipso facto*) మార్పుపొందుతుంది.

సంకీర్ణతమమైన విన్యాసక్రమ వాక్యభేదాలకు కూడా ఈ సూత్రం అనువర్తిస్తుంది. *que vous* dit-il? (అతడు మీకు ఏమిచెబుతున్నాడు?) అనేప్రశ్నను రూపొందించటంలో వక్త *vous* (మీరు) అనే సర్వనామం తగిందని నిర్ణయించుకొనే దాకా que *te* dit-it? (అతడు నీకు ఏమి చెబుతున్నాడు?), que *nous* dit-il? (అతడు మనకు ఏమిచెబుతున్నాడు?) మొదలైన వాటిలోగల గుప్త వాక్యనిర్మాణక్రమంలో ఒక అంశాన్ని మారుస్తుంటాడు. ఉద్దిష్టస్థలంలో ఉద్దిష్ట విభేదాన్ని వెలిబుచ్చటంలో సహాయపడని ప్రతి విషయాన్ని మనస్సులోనే మినహాయించే ఈ ప్రక్రమంలో సహచారి సమూహనాలు, విన్యాస నిర్మాణ క్రమాలూ (syntagmatic patterns)రెండూ తమ తమ పాత్రలువహిస్తున్నాయి.

విపర్యయంలో నిర్ణయ (fixation). ఈప్సిత (choice) ప్రక్రమం (process) కనిష్ఠాంశాలనేగాక, మూల్యవంతాలయిన వర్ణనిర్మాణాత్మక మూలకాలను (phonological elements) కూడా శాసిస్తుంది. ఒక సామాన్య వర్ణంమీద ఆధారపడిన భేదంగల ఫ్రెంచ్ లోని *Pəti* (పులింగరూపం, లిఖితరూపం *Petit*) కి ప్రతియోగంలో ఉన్న *Pətit* 'చిన్న' (స్త్రీలింగ రూపం, లిఖిత రూపం *Petite*), లాటిన్ *dominō* కు ప్రతియోగంలో ఉన్న *dominī* వంటి విషయాలను గురించే కాక ఒక భాషా-స్థితి (language-state) అనే వ్యవస్థలో ఒకవర్ణం సూక్ష్మతరంగా స్వాభావికంగా వహించే స్వీయపాత్రను గురించికూడా ఆలోచిస్తున్నాను. ఉదాహరణకు గ్రీక్ భాషలో m, p, t వంటివి శబ్దాంతంలో

అసంభవాలయితే శబ్దనిర్మాణంలోనూ వాక్యనిర్మాణంలోనూ ఒక నిర్ణీతస్థానంలో వాటి అస్తిత్వం గాని, అభావంగాని గణనీయమని భావం. అటువంటి ప్రతి విషయంలోనూ అపృథక్కృత ధ్వనిని ఇతర అంశాలన్నిటివలెనే ద్వంద్వ మానసిక ప్రతియోగం (dual mental opposition) తరువాత ఎన్నుకొంటాము. ఉదాహరణకు *anma* అనే ఊహాత్మక సమూహానం (imaginary grouping) లో *m* ధ్వని దాని పరిసర ధ్వనులతో విన్యాసక్రమాత్మక ప్రతియోగంలోనూ, మనసులో భాసించే ఇతర ధ్వనులతో సాహచర్యాత్మక ప్రతియోగంలోనూ ఉంటుంది.

*a n m a*

*v*

*d*

3. నిరపేక్ష సాపేక్ష యాదృచ్ఛికతలు

వేరొక అత్యంత ప్రధాన కోణం నుండి భాషా రీతిని (mechanism of language) వ్యక్తపరచగలము.

సంకేత యాదృచ్ఛికత (arbitrariness of the sign) లోని మౌలిక సూత్రం ప్రతి భాషలోనూ ఏది పూర్తిగా యాదృచ్ఛికమో అంటే అప్రేరితమో - మరేది సాపేక్షంగా మాత్రమే యాదృచ్ఛికమో వ్యక్తీకరించటాన్ని నిరోధించదు. కొన్ని సంకేతాలు నిరపేక్షంగా యాదృచ్ఛికాలు. మిగతావాటిలో దాని పూర్తిలోపాన్నిగాక. భిన్నయాదృచ్ఛికతా కోటుల (degrees of arbitrariness) అస్తిత్వాన్ని గుర్తిస్తాం. సంకేతం సాపేక్షకంగా ప్రేరితంకావచ్చు.

ఉదాహరణకు *vingt* 'ఇరవై', *dix-neuf* 'పందొమ్మిది' అనేవి ఫ్రెంచ్‌లో అప్రేరితాలు గాని ఒకేకోటికోకాదు. ఎందుచేతనంటే *dix-neuf* స్వీయ పదాలను తనతో సాహచర్యంగల (*dix* 'పది', *neuf* 'తొమ్మిది', *vingt-neuf* 'ఇరవై తొమ్మిది' *dix—huit* 'పద్దెనిమిది', *soixante-dix* 'డెబ్భయ్', మొదలైనవి) మిగతా పదాలనూ సూచిస్తుంది. ప్రత్యేకంగా తీసుకొంటే *dix-neuf* అనేవి *vingt* తరగతికి చెందినవే కాని *dix—neuf* అనేది సాపేక్ష ప్రేరణకు (relative motivation) ఉదాహరణ. సామాన్యశబ్దమైన *poire* 'చేకీపండు'నూ, ప్రత్యయంద్వారా *cerisier* 'చెర్రీమొక్క', *pommier* 'ఆపిల్ చెట్టు' [13] మొదలగు వాటిని గుర్తుకు తెచ్చే *poirer* 'చేరీచెట్టు' విషయంలో ఇదే సత్యం ఎందుకంటే *frêne* 'బూడిద,' *chêne* 'సింధూర వృక్షం' మొదలైన వాటితో పోల్చదగినదేదీలేదు. మళ్లీ పూర్తిగా అప్రేరితమయిన *berger* 'గొల్లవాడు' అనేశబ్దాన్ని సాపేక్షంగా ప్రేరితమయిన *vacher* 'గోపాలకుడు' అనే

13. ఆంగ్లంలోని *flax, silken, woolen* మొదలైన వాటిని సూచించే *flaxen* ను పోల్చి చూడండి [అను]

దానితో సరిపోల్చండి[14]. అట్లాగే *geôle* 'జైలు' *cachot* 'చీకటికొట్టు' *hache* 'గొడ్డలి' *couperet* 'మచ్చుకత్తి', *concierge* 'కూలీ': *portier* 'ద్వారపాలకుడు' *jadis* 'పూర్వకాలిక', *autrefois* 'ఇదివరకటి' *souvent* 'తరచుగా', *frequemment* 'బహుళంగా' *aveugle* 'గుడ్డి', *boiteux* 'కుంట' *sourd* 'చెవిటి', *bossu* 'గూని' *second* 'రెండో', *deuxième* 'శ్రేణిలో రెండో' జర్మన్‌లోని l*aub*: ఫ్రెంచ్‌లోని *feuillage* 'సాధారణ పత్రాలు'; ఫ్రెంచ్‌లోని *metier* 'చేతిపని జర్మన్‌లోని' *handiwerk* [15] (అదే) అనేజంటలను గూడ పోల్చిచూడండి. **Men** (మగవాళ్లు) *sheep* (గొర్రెలు) అనే ఆంగ్ల బహువచన శబ్దాలు దీనిని సూచించక పోయినా *ships* 'నౌకలు' అనే బహువచనాంత శబ్దం తద్రూపసిద్ధి ద్వారా *flags* (జెండాలు), *birds* (పక్షులు), *books* (పుస్తకాలు) మొదలైన సంపూర్ణ శ్రేణిని సూచిస్తుంది. గ్రీక్‌లోని *dōsō* 'నేనిస్తా' లో భవిష్యదభిప్రాయాన్ని అభివ్యక్తీకరించటం, *tūso*, *stesō*, *tūpsō*, మొదలైనవాటి సాహచర్యాన్ని గుర్తుకు తెచ్చే సంకేతంద్వారా జరుగుతుంది. వేరొకవైపు *eîme* 'నేను పోవాలి' పూర్తిగా పృథక్కృతమయింది.

ప్రతి సందర్భంలోనూ ప్రేరణను వ్యవస్థితం చేసే శక్తులను వెదకటానికి ఇది అనువైన చోటుగాదు. అయితే విన్యాసక్రమం విశ్లేషణంలోని సౌలభ్యానికి ఉప ప్రమాణాల అర్థస్పష్టతకూ సమనిష్పత్తిలో ఉండటంవల్ల ప్రేరణ మారుతుంది. అయినా *cerisier*, *pommier* మొదలగు వాటికి విరుద్ధంగా *poirier* లోని *-ier* వంటి కొన్ని నిష్పాదక మూలకాలు (formative elements) స్పష్టంగా ఉండగా మిగిలినవి అస్పష్టంగా, అర్థరహితంగా ఉన్నాయి. ఉదాహరణకు ఫ్రెంచ్ శబ్దం *cachot* 'చీకటికొట్టు'లోని అర్థవంతమైన మూలకంతో నిజంగా *-ot* ప్రత్యయం సంవదిస్తుందా? *coutelas* 'వంకరకత్తి', *fatras* 'కుప్ప', *platras* 'చెత్త', *canevas* 'కేన్వాసు' మొదలైన శబ్దాలను పోల్చినపుడు *-as* అనేది విశేష్య విలక్షణత (substantive characteristic) గల నిష్పాదక మూలకమనే అస్పష్ట భావం తప్ప వేరొకటి కలుగదు. ఏమైనా అత్యంతానుకూల విషయాలలోకూడా ప్రేరణ ఎన్నడూ నిరపేక్షం (absolute) కాదు. ప్రేరితసంకేతం (motivated sign) లోని మూలకాలు స్వయంగా అప్రేరితాలే కాక (చూ. *dix-neuf* లోని *dix*, *neuf*) మొత్తం పదానికున్న విలువ దాని వ్యస్త భాగాల విలువల మొత్తంతో ఎప్పుడూ సమానంకాదు. *Teach*+*er* అనేది *teach*×*er* తో సమానం కాదు (చూ. ఇదే అధ్యాయం - ప్రథమ ప్రకరణం).

ఇదే అధ్యాయంలోని రెండో ప్రకరణంలో వివరించిన సూత్రాలు

14. ఆంగ్లంలోని సాపేక్ష ప్రేరితమైన *farmer* (కర్షకుడు) విరుద్ధంగా అప్రేరితమైన *clerk* (గుమస్తా) ను పోల్చిచూడండి [అను]

15. ఆంగ్లంలోనూ ఫ్రెంచ్‌లోనూ సదృశంగా లేని ఉదాహరణలకు సంపూర్ణంగా అప్రేరితాలైన *Jail. slave, then* లనూ సాపేక్షంగా ప్రేరితాలైన *reformatory, servant heretofore* లను పోల్చి చూడండి [అను]

ప్రేరణను (motivation) విశదీకరిస్తాయి. సాపేక్ష ప్రేరణను (relative motivation) అనే అభిప్రాయం రెండు విషయాలను వివక్షిస్తుంది. 1) నిర్దిష్ట పద విశ్లేషణం, అందువల్ల విన్యాస క్రమాత్మకసంబంధం; 2) ఏకపదాన్నో అసంఖ్యాక పదాలనో స్మరణకు తేవటం; అందువల్ల సాహచర్యాత్మక సంబంధం. అది అభిప్రాయ వ్యక్తీకరణకు ఏ పదమయినా ఉపయుక్తమయ్యే రీతి(mechanism)తప్పఅంతకు మించి వేరొక టేమీకాదు. ఇంతవరకూ ప్రమాణాలు (units) విలువలుగా కనబడినాయి. అంటే ఒకవ్యవస్థలోని మూలకాలుగా. అంతేకాదు మనం వాటి ప్రతియోగితకు (opposition) ప్రత్యేక పరిగణన కల్పించినాం. ఇప్పుడు మనం వాటిని బంధించే ఘనత్వాలను (solidarities) గుర్తించినాం. అవి సాహచర్యాత్మకాలే గాక విన్యాస క్రమాత్మకాలు కూడా. అవే యాదృచ్ఛికతను పరిమితీకరిస్తాయి. *Dix - neuf* సాహచర్యాత్మకంగా *dix-huit, soixante - dix* మొదలైన వాటిచేతనూ విన్యాసక్రమాత్మకంగా *dix*, *neuf* అనే అంశాల చేతనూ (చూ. ఇదే అధ్యాయం - ప్రథమ ప్రకరణం) బల పరచబడింది. ఈ ద్వంద్వ సంబంధం (dual relation) దాని విలువలోని కొంత భాగానికి బాధ్యం.

ఒక వ్యవస్థగా భాషకు సంబంధించిన ప్రత్యంశమూ ఈ దృక్పథం నుంచిపరిశీలితం కావాలని నేనువిశ్వసిస్తున్నాను. ఈయాదృచ్ఛికతా పరిమితీకరణం (limiting of arbitrariness)భాషా శాస్త్రజ్ఞులదృష్టిని సరిగాఆకట్టుకోలేదు. భాషను ఒక వ్యవస్థగా భావించి అధ్యయనం చేయటం మొదలు పెట్టడానికి ఇది అత్యుత్తమ ప్రాతిపదిక. నిజానికి భాషా వ్యవస్థ మొత్తం సంకేత యాదృచ్ఛికత అనే హేతు దూర నియమం మీద ఆధారపడింది. ఆ నియమం నిర్నిబద్ధంగా అనువర్తితమైనప్పుడు అనూహ్యమైన చిక్కులకు దారి తీస్తుంది. కాని సంకేత సాకల్యంలోని కొన్ని భాగాలలోకి క్రమనియమాన్ని, నియతిని ప్రవేశపెట్టాలని మనసు యత్నిస్తుంది. సాపేక్ష ప్రేరణం వహించే పాత్రఇదే. భాషారీతి పూర్తిగా హేతుబద్ధమయితే దాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేయటం సాధ్యమయ్యేది. స్వభావసిద్ధంగా అస్తవ్యస్తమైన ఒక వ్యవస్థకు భాషారీతి పాక్షికమైన సవరణ కాబట్టి మనం ఆభాషా స్వభావమే విధించిన దృక్పథాన్ని అనుసరించి అది పరిమితీకరించిన యాదృచ్ఛికతతోనే దాన్ని అధ్యయనం చేస్తాము.

తనలోని ఏ విషయమూ ప్రేరితం కాని భాషే లేదు; అన్ని విషయాలూ ప్రేరితాలైన ఒక భాష ఉందని ఊహించటం మన నిర్వచనం వల్ల అసంభవమవుతుంది. కనిష్ట వ్యవస్థీకరణం(minimum organization), కనిష్ఠ యాదృచ్ఛికత అనే రెండు అవధులమధ్య సంభవనీయ వైవిధ్యాలన్నీ (possible varieties)లభిస్తాయి. విభిన్న భాషలలో ఎప్పుడూ మౌలికంగా యాదృచ్ఛికాలు. సాపేక్షంగా ప్రేరితాలు అనే రెండు రకాల మూలకాలూ ఉంటాయి కానీ వాటినిష్పత్తి అధికంగా మారుతుంటుంది. ఇది వర్గీకరణలో తోడ్పడగల ఒక ముఖ్య విలక్షణత.

ఒకానొక భాషలో అత్యల్ప ప్రేరణలున్న భాషలన్నీ అధికతరంగా కోశ బద్ధాలు (lexicological) అనీ అత్యధిక ప్రేరణలున్నవి అధికతరంగా వ్యాకరణ బద్ధాలు (grammatical) అనీ మనం చెప్పవచ్చు. ఈ భావాన్ని చివరి దాకా సాగ దీయటం తగదు కాని ఇది ప్రతియోగిత ధరించగల విశేష రూపాన్ని వెలిబుచ్చు తుంది. అవి సామాన్య సూత్రబద్ధాలనే గాని ఒక్క ప్రక్క "నైఘంటుకాలు", "యాదృచ్ఛికాలు" అయినా వేరొక ప్రక్క "వ్యాకరణ బద్ధత" "సాపేక్ష ప్రేరణ" లున్నా ఎల్లప్పుడూ సమానార్థకాలుకావు. ఈ రెండు అవధులూ రెండు ధ్రువాల వంటివి. వాటి మధ్యనే మొత్తం వ్యవస్థ ఇమిడిపోతుంది. భాషా చల నాన్ని (movement of language) పంచుకొనే రెండు ప్రతికూల ప్రవాహాల (opposing currents) వంటివి ఈ అవధులు. కోశబద్ధ సాధనాన్ని (అప్రేరిత సం కేతాన్ని) ఉపయోగించాలనే ప్రవృత్తి ఒక అవధి అయితే రెండోది వ్యాకరణ సాధనానికి (నిర్మాణ సూత్రాలకు) ఇచ్చే ప్రాముఖ్యం.

ఉదాహరణకు ఆంగ్లంలో కన్నా జర్మన్‌లో ప్రేరణపాత్ర అధికతరమని మనం చూస్తాం. కాని వ్యాకరణాతి మాత్ర రూపానికి (ultra grammatical type) ప్రోటో-ఇండో-యూరోపియన్ సంస్కృతాలు మచ్చుతునకలైతే కోశ బద్ధాతి మాత్రరూపానికి (ultra-lexicological type) చైనాభాష ప్రతిరూపం (specimen). నిర్దిష్ట భాషలో క్రమ వికాసాత్మక చలనం (evolutionary movement) అంతా ప్రేరణ నుంచి యాదృచ్ఛికతకు, యాదృచ్ఛికత నుంచి ప్రేరణకు జరిగే అవిచ్ఛిన్నగమనం వల్ల ఉపలక్షితం కావచ్చు; ఈ ఆందోళిత చల నం, తరుచుగా ఈ రెండు సంకేత వర్గాల పాళ్ళలోనూ దృగోచరమయ్యే మార్పుగా పరిణమిస్తుంది. ఈ విధంగా లాటిన్‌తో పోల్చి చూసినపుడు ఫ్రెంచ్‌లో మిగతా విషయాలతో బాటు యాదృచ్ఛికతాభివృద్ధి అధికాధికంగా ఉపలక్షితమవు తుంది. లాటిన్‌లోని *inimīcus* అనే శబ్దం *in - amicus* ను గుర్తుకు తెచ్చివాటి చేత ప్రేరిత మవుతుంది. దీనికి విరుద్ధంగా *ennemi* 'శత్రువు' అనే శబ్దం దేని చేతనూ ప్రేరితం కాదు. ఇది నిజానికి భాషా సంకేతానికి ప్రధాన విలక్షణత అయిన నిరపేక్ష యాదృచ్ఛికతగా పరివర్తితమయింది. వందల కొద్ది ఉదాహరణ లలో ఈ పరివృత్తిని (shift) చూస్తాము : *constāre* (*stāre*) : *coûter* 'ఖరీదు', *fabrica* (faber): *forge* (రూపొందించటం), *magister* (*magis*) : *maître* 'యజమాని' *berbicarius* (*berbix*): *berger* 'గొల్లవాడు' మొదలైన వాటిని పోల్చి చూడండి. ఫ్రెంచ్ భాషా విలక్షణ రూపం ఈ వాస్తవికత ఫలితమే.

## అధ్యాయం 7

# వ్యాకరణం-దాని విభాగాలు

### 1. నిర్వచనలు : సాంప్రదాయిక విభజనలు

సహమూల్యాల (coexisting values) పరస్పర ప్రభావాన్ని శాసించే సంకీర్ణమూ వ్యవస్థితమూ అయిన విషయాన్ని గురించిన విచికిత్స వచ్చినపుడు "Grammar of the stock Exchange" వంటి అభివ్యక్తులలో ఆ ('grammar' అనే) శబ్దానికి గల సూక్ష్మతమమూ సాధారణ తరమూ అయిన అర్థంలోనే స్థితిశీల భాషా శాస్త్రం (static linguistics) లేదా భాషాస్థితి (language-state) వర్ణన అనేది వ్యాకరణమే.

భాషని అభివ్యక్తీకరణ సాధన వ్యవస్థగా వ్యాకరణం పరిశీలిస్తుంది. వ్యాకరణం అంటే ఏకకాలికమూ సార్థకమూ (significant) అయినది. ఏ వ్యవస్థ అయినా అనేక దశలను ఒక ఉదుటున దాటదు కనుక చారిత్రక వ్యాకరణమనేది లేదు; అలా గుర్తించబడిన క్రమ పద్ధతి నిజానికి భిన్నకాలిక భాషా శాస్త్రం మాత్రమే (diachronic linguistics)

సాధారణంగా ఈయబడిన సంకుచిత నిర్వచనాలతో నాది అంగీకరించదు. శబ్దార్థ శాస్త్రం లేక పదశాస్త్రం అనేది విడచి పెట్టి పద నిర్మాణ శాస్త్రం, వాక్య నిర్మాణ క్రమం కలిపి వ్యాకరణమని పిలుస్తున్నారు.

కాని మొట్ట మొదట, ఈ విభాగాలు విషయాలకు సరిపోతాయా? ఇపుడే ఉపస్థాపితాలైన సిద్ధాంతాలతో ఏకీభవిస్తాయా?

పద నిర్మాణ శాస్త్రం, వివిధ పద వర్గాలతోను (క్రియలు, నామవాచకాలు, విశేషణాలు, సర్వనామాలు మొదలైనవి) వివిధ ప్రత్యయాత్మక రూపాల (క్రియా రూప నిష్పత్తి, రూప నిష్పత్తి మొదలైనవి) ను చర్చిస్తుంది. వాక్య నిర్మాణ క్రమం నుండి ఈ అధ్యయనాన్ని వేరు చేయటానికి, పదనిర్మాణ శాస్త్రం భాషాంశాల రూపాన్ని పరిగణిస్తూ ఉండగా, వాక్య నిర్మాణ క్రమం యొక్క లక్ష్యం వాటితో ముడిపెట్టబడిన ప్రమేయాలు, అని వ్యపదేశించారు. ఉదాహరణకు, గ్రీక్ *phu'lax* (సంరక్షకుడు) యొక్క షష్ఠీ విభక్తి రూపం *Phú lakos* అని పద నిర్మాణ శాస్త్రం సూక్ష్మంగా చెప్తుంటే, వాక్యనిర్మాణ క్రమం ఆ రెండు రూపాల ఉపయోగాన్ని విశదపరుస్తుంది.

కాని వాటి విభేదం భ్రాంతి మూలకం. కేవలం వివిధ సంబంధులగు ప్రమేయాల సాదృశ్యం ద్వారా విశేష్యమగు Phulax రూపశ్రేణి ప్రత్యయాత్మక రూపావళి అవుతుంది; పారస్పరికంగా, ప్రతి ప్రమేయం ఒక నిర్దుష్ట ధ్వని సంకే

తానికి అనురూపంగా ఉంటేనే ప్రమేయాలు పద నిర్మాణాత్మకాలు. రూప నిష్పత్తి, రూపాల జాబితా కాదు. తార్కిక భావశ్రేణి కూడ కాదు. కాని ఆ రెండిటి సంయోజనం (ఈ అంశం గురించి చూడు రెండో భాగం. అధ్యాయం I ఏకకాలిక భాషా శాస్త్రం, సాధారణ విషయాలు). రూపప్రమేయాలు అన్యోన్యాశ్రయాలు. అసాధ్యం కాకపోయినా, వాటిని వేరుచేయడం కష్టం. భాషా శాస్త్ర పరంగా, పద నిర్మాణ శాస్త్రంలో నిజమగు అనాశ్రిత విషయం లేదు. వాక్య నిర్మాణ క్రమానికి భిన్నమైన వ్యవస్థగా అది రూపొంద లేదు.

రెండవది, వ్యాకరణం నుండి శబ్దార్థ శాస్త్రాన్ని వేరు చేయడం న్యాయం కాదు. నిఘంటువులో ఆరోపితం అవడం వలన, పదాలు అంశాల మధ్యనున్న సంబంధాలకు సాధారణంగా పరిమితమగు వ్యాకరణ అధ్యయనానికి, స్వయంగా లొంగునట్లుగా ప్రథమ వీక్షణంలోనే కనపడవు. కాని వ్యాకరణంచేత ఎంత నైపుణ్యంతో అసంఖ్యాక సంబంధాలు అభివ్యక్తాలో శబ్దాల చేత గూడ అంతేనని మనం గుర్తిస్తాము. ఉదాహరణకు, ఒకే పదం యొక్క రెండు వ్యాకరణ నిష్పన్న రూపాలగు *dicor, dicō*లు ఏ విధంగా పరస్పర ప్రతియోగితాలో లాటిన్ *fīō, faciō* లు కూడ ఆ విధంగానే ప్రతియోగితాలు. సమాపక అసమాపకాల విభేదం రష్యన్ *Sprosít-Sprásivat* 'ask' (అడుగుట) లో వ్యాకరణాత్మకంగను, శబ్దార్థశాస్త్రపరంగా *Skazát': govorít'* 'Say (చెప్పుట)' లోను అభివ్యక్తమయినది. పూర్వ సర్గలు సాధారణంగా వ్యాకరణానికే చెందుతాయి. కాని ఉపసర్గాత్మక వచన (Propositional locution) మగు *en considération de* 'in consideration of (పరిగణంలో)', *considération* అను శబ్దం ఫ్రెంచ్ పద బంధంలో తన అర్థాన్నే నిలుపు కొంటుంది కనుక, ప్రాథమికంగా శబ్దార్థ శాస్త్ర సంబంధమైనది. గ్రీక్ *Peithō: Peithomai* ను ఫ్రెంచ్ *je persuade* (I persuade నేను నచ్చచెప్తాను : *j'obéis* I obey '(నేను అనుష్ఠిస్తాను) తో పోలిస్తే మొదట' దానిలో ప్రతియోగం వ్యాకరణాత్మకంగను, రెండవ దానిలో శబ్దార్థ శాస్త్ర సంబంధంగాను అభివ్యక్తం అయింది. కొన్ని భాషలలో విభక్తుల చేత, ఉపసర్గలచేత అభివ్యక్తాలయిన చాలా సంబంధాలు,మరి కొన్నిటిలో వ్యస్తపదసదృశములగు సమాసముల చేతనూ (ఫ్రెంచ్ *royaume des cieux* 'Kingdom of Heaven (దేవరాజ్యం) ఇంకనూ జర్మన్ (Himmelreich) లేకతద్ధితాల చేత (ఫ్రెంచ్ *moulin a vent* 'windmill (గాలికి తిరుగు మిల్లు)' మరియు పోలిష్ *wiatr-ak*) లేక చివరగ సామాన్య శబ్దాల చేత (ఫ్రెంచ్ *bois de chauffage* 'fire wood (వంట చెఱకు)' ఇంకనురష్యన్ *drova,* ఫ్రెంచ్ *bois de construction* 'timber (కలప)' ఇంకనూ రష్యన్ (*ês*) వ్యక్తం చేయబడతాయి. ఒకే భాషలోని సామాన్య పదాల, పదబంధాల ఆంతర్య మార్పు చాల తరచుగ సంభవిస్తుంది. (ఫ్రెంచ్ considérer 'consider పరిగణించుట' మరియు*Prendre en considération* 'take into consideration(పరిగణనలోకి తీసికొనుట)' *sevengerde*

avenge (శాస్తి) మరియు *tirer vengeance* 'take revenge on' (ప్రతీకారం చేయుట).

అందుచే, ప్రమేయ పరంగా, నైఘంటుక కారక సంబంధిలు మేళవించ వచ్చు. అసామాన్యం, అతుయణీయ అంశం అయిన శబ్దానికి పదబంధానికి మధ్య ప్రాథమికంగా విభేదం లేదనే విషయం కారక సంబంధమైన సత్యం. పద బంధాలలోని పద సమూహాల కూర్పు ఎటువంటి ప్రాథమిక (మౌలిక) సూత్రాలను అనురోధిస్తుందో, శబ్దాలలోని ఉపఅంశాల కూర్పు కూడ వానినే అనురోధిస్తుంది.

సూక్ష్మంగా, వ్యాకరణం యొక్క సాంప్రదాయిక విభాగాలు ఆచరణ యోగ్యాలు కావచ్చు కాని స్వాభావిక విభేదాలకు అనురూపం కావు. వ్యాకరణ నిర్మాణానికి (రచనకు) ఉన్నతోన్నతమైన వేరొక నియమం కోసం వెతకాలి.

## 2. హేతుబద్ధ విభాగాలు

ప్రతీ ఏకకాలీన విషయం తాదాత్మ్యం కాబట్టి పదనిర్మాణ శాస్త్రం, వాక్య నిర్మాణ క్రమం, నిఘంటు శాస్త్రం అంతర్వ్యాపనం చెందుతాయి. ఏ విభజన రేఖనూ ముందుగ గీయలేము. విన్యాసక్రమాత్మక సాహచర్యాత్మక సంబంధాల మధ్యనైన స్థాపించిన విభేదం మాత్రమే బాహ్యంగా నివేశితంగా వర్గీకరణాన్ని సమకూర్చగలదు. వ్యాకరణ పద్ధతికి ఏ ఇతర ప్రాతిపదిక పనిచేయదు.

భాషాస్థితికి ప్రతి విధేయమగు దాని నంతటిని ఒకచోట కూర్చి, దానిని విన్యాసక్రమాంశ సిద్ధాంతంలో, సాహచర్యాత్మక సిద్ధాంతంలో అమర్చాలి. వెను వెంటనే సాంప్రదాయిక సిద్ధాంతంలోని కొన్ని నియత భాగాలు ఏదో ఒక రకం లోకి అప్రయత్నంగా చేరతాయి. నామవిభక్తి, వ్యవహర్తల మనస్సులో తప్పకుండా రూపాల మధ్య ఒక 'విశిష్ట సంబంధాన్ని సూచిస్తుంది; వాక్య నిర్మాణ క్రమం, (అతి సామాన్య నిర్వచనాన్ని అనుసరించి శబ్ద వర్గీకరణల సిద్ధాంతం) విన్యాసక్రమాంశ సిద్ధాంతానికి చెందుతుంది. ఎందుకంటే వర్గీకరణాలు అంతరంలో వ్యాప్తి చెందిన అధమం రెండు అంశాలయినా ఉండాలనుకుంటాయి. ప్రతి విన్యాసక్రమాంశం,కారక సంబంధి కాదు. కాని ప్రతి కారక సంబంధి, విన్యాస క్రమాంశ వర్గానికి చెందుతుంది.

ద్విగుణోపస్థితి ఆవశ్యకతను నిరూపించటానికి ఏ వ్యాకరణ విషయమయినా చాలును. ఉదాహరణకు శబ్దాన్ని గురించి సాహచర్యాత్మక దృక్పథంలో తెలిసికొనటం జరిగిందో లేకవిన్యాస క్రమాంశదృక్పథంలో తెలిసికొనటం జరిగిందో అనే దానిపై ఆధారపడి రెండు విభిన్న సమస్యలను శబ్దోద్దేశ్యం వెలికి తెస్తుంది. ఫ్రెంచ్‌లో విశేషణమగు 'grand (big, పెద్ద) విన్యాస క్రమాంశ దృక్పథం నుండి (grand garcon) (పెద్ద బాలుడు, big boy) లిఖితరూపమగు *grã garcon*, *grand enfant* 'big baby పెద్ద పసివాడు' గా రాసే *grãt ãfã*) ద్విరూపాన్ని ఉద్దేశి

స్తుంది. సాహచర్యాత్మక దృక్పథం నుండి (grand అని రాసే పుంలింగపు *grã*, *grande* అని రాసే స్త్రీలింగ grãd) మరియొక ద్వంద్వాన్ని అందజేస్తుంది.

ఈ విధంగా ప్రతి విషయాన్ని దాని విన్యాసక్రమాత్మక వర్గంలోగాని, సాహచర్యాత్మక వర్గంలో గాని అమర్చాలి. సమస్త వ్యాకరణ విషయాన్ని దాని రెండు స్వాభావిక సమానాధికరణాలతో కూర్చాలి; ఏక కాలీన భాషా శాస్త్ర సాధారణ అమరికలో దేనిని మార్చాలో, ఏ ఇతర విభాగమూ చూపదు. నా ఉద్దేశ్యం, అతి సాధారణ నియమాలను నివేదించడం వరకు పరిమితం కాబట్టి నేనా బాధ్యత తీసికోలేను.

## అధ్యాయం 8

# వ్యాకరణంలోని అమూర్తభావాల పాత్ర

(Role of absttact entities in grammar)

ఏడవ అధ్యాయంలో పేర్కొనబడిన రెండు దృక్పథాల నుండి ప్రతి వ్యాకరణీయ చర్చనీయాంశాన్ని పరిశీలించవలసిన ఆవశ్యకతను, ఇంత వరకు మనం గమనించని ఒక ముఖ్య విషయం చూపుతుంది: అవి వ్యాకరణంలోని అమూర్త భావాలు. మొదటి వాటిని సాహచర్యాత్మకంగా గమనించుదాం.

రెండు రూపాలు ఒకే రకంగా ఉన్నాయని అనుకోటానికే కాక సంసర్గాలకు ఆధారమైన సంబంధాల స్వభావాన్ని ప్రత్యేకించడం కోసం కూడా ఆ రెండింటిని సమన్వయం చేయటం జరుగుతుంది. ఉదాహరణకు *enseigner, enseignement* ల మధ్యను, లేక *Juger, Jugement* ల మధ్యను ఉన్న సంబంధం *enseignement, Jugement* 'Judgment తీర్పు' మధ్యనున్న సంబంధం వంటిది కాదని వ్యవహర్తలకు సువిదితమే. (చూడు. ఈ అంశముపై అధ్యాయం 5 విన్యాస క్రమాత్మక. సహచర్యాత్మక సంబంధాలు). సాహచర్యాత్మక పద్ధతి, వ్యాకరణ పద్ధతికి ఈ విధంగానే ముడిపెట్టబడి ఉంది. చరిత్రను కలపకుండగ భాషా స్థితిని అధ్యయనం చేసే వ్యాకరణ కారుడుచేయు. సచేతన క్రమబద్ధ వర్గీకరణాల మొత్తం భాషణా స్థితమగు సాహచర్యాలతో సచేతనంగానో అచేతనంగానో ఏకీభవించక తప్పదని చెప్పగలం. ఈ సాహచర్యాలు శబ్దకుటుంబాలను, ప్రత్యయాత్మక రూపావళిని సిద్ధరూపమూలకాలను (ప్రాతి పదికలు, పరప్రత్యయాలు, ప్రత్యయాత్మక అంత్యాలు మొదలైన వాటిని) మన మనస్సులతో స్థిరపరుస్తాయి.

(ఈ అంశములపై చూడు, మూడు, నాలుగు భాగాలకు అనుబంధాలు, 2. ఆత్మాశ్రయ విశ్లేషణ, ఉపాంశ నిర్వచనలు).

కాని సహచర్యం కేవలం భౌతిక మూలకాలనే ప్రత్యేకిస్తుందా ? లేదు. బహుశా కాదు. కేవలం అర్థ సంబంధి *enseignement, apprentissage, è ducation* మొదలగు శబ్దాలను ఒకచోట సమకూర్చునని లోగడ చూశాము. అదే వ్యాకరణములో కూడ అన్వయిస్తుంది. *domin-ī, rēg-is, ros-ārum* అనే లాటిన్ షష్ఠి రూపాలను మూడింటిని తీసుకోండి, ఆ మూడు పర ప్రత్యయ ధ్వనులు ప్రాతిపదికలనీయవు. కాని సమానమైన ప్రమేయాన్ని నిర్దేశించే ఒకే రకమయిన విలువ వాటికి కలదనే భావన ఆ అంత్యాలను కలుపుతుంది. భౌతికాధారం లేకున్నా కూడ సహచర్యాన్ని సృష్టించడానికి ఇది చాలును. ఈ విధంగా షష్ఠి భావం భాషలో స్థానాన్ని సంపాదిస్తుంది. ఇటువంటి అనుక్రమం గుండానే, *-us,-ī,-ō* మొదలగు (*dominus, dominī-dominō* మొదలగు) నామ విభక్తి ప్రత్యయాలు మనస్సులో ఒకచోట కూర్చబడి, విభక్తి, విభక్తి ప్రత్యయాలను గురించిన సాధారణ భావాలకు ప్రాతిపదిక అవుతాయి. సజాతీయసహచర్యాలు, ఇంకా పెద్దవి, విశేష విశేషణాదులను సంయోగించి భాషా భాగాల భావాన్ని స్థిరపరుస్తాయి.

ఇవన్నీ భాషలో ఉన్నాయికాని అమూర్త భావాలవలె ఉన్నాయి; వ్యాకరణకారుని విశ్లేషణ మేరకు వ్యవహర్తల గమనిక ఉంటుందో ఉండదో మనకు సరిగా తెలియదుగనుక వాటి అధ్యయనం కష్టం. కాని ముఖ్యవిషయమేమిటంటే, ఆఖరి విశ్లేషణలో అమూర్త భావాలు ఎప్పుడూ మూర్తభావాల మీదనే ఆధారపడతాయి. భౌతిక మూలకాల శ్రేణిని ఆధారంగా తీసుకోనకుండ వ్యాకరణ అమూర్తీకరణం అసాధ్యం. చివరకు ఎప్పుడయినా కానీ ఈ మూలకాలనే ఆశ్రయించాలి.

ఇక మనం విన్యాసక్రమాంశ దృక్పథానికి మరలుదాం. సంయుక్త వర్ణం యొక్క విలువ దాని మూలకాల క్రమంతో అప్పుడప్పుడు జతకూడి ఉంటుంది. విన్యాస విశ్లేషణలో వ్యవహర్త, దాని భాగాలను, ప్రత్యేకించటానికి తనకు తానై పరిమితం చేసుకోడు. వాటిలో నిర్దిష్టమైన అనుక్రమిక పద్ధతి నొకదానిని గుర్తిస్తాడు. వాటిలో ఆంగ్ల *pain - ful*, లాటిన్ *signi - fer* ల అర్థం, వాటి ఉప అంశాలు క్రమాను గతస్థానాలపై ఆధార పడుతుంది. *ful - pain* లేక *fer - signum* అని అనలేము. (*-ful* లేక *-fer*) వంటి మూర్తమూలకాలలో విలువకు సంబంధం లేకపోవచ్చు. కేవలం పదాల కూర్పు వలననే ఉత్పన్నం కావచ్చు. ఉదాహరణకు ఫ్రెంచ్‌లో *Je dois* 'I must నేను తప్పక' ఇంకా *dois-Je*? must I? 'తప్పదా నాకు?' అనే రెండు సంయుక్త వర్ణాలకు, కేవలం శబ్దక్రమాలను బట్టి భిన్న సంకేతాలు ఉన్నాయి. ఒకభాష కొన్ని సార్లు శబ్దక్రమం ద్వారా అభివ్యక్తం చేసే భావాన్ని ఇంకొక భాష ఒకటి గానీ అంతకంటె ఎక్కువ గానీ అయిన మూర్తపదాలతో అభివ్యక్తం చేస్తుంది. ఆధునిక ఫ్రెంచిలో ఉపసర్గలు (*vin de groseilles, montre en or* మొదలగు) వ్యక్తం చేసే సంబంధాలను, *gooseberry wine, gold watch* మొదలగు విన్యాసక్రమాత్మక రీతిలో ఆంగ్లం,

కేవలం పదక్రమం ద్వారా అభివ్యక్తం చేస్తోంది. ప్రత్యేక విభక్తి ప్రత్యయాదులచే ఉపలక్షితమగు ద్వితీయా విభక్తిని లాటిన్, తదితర భాషలు ప్రత్యక్ష పరిపూరక భావ వ్యక్తీకరణకు ఉపయోగిస్తూ ఉండగా, ఆధునిక ఫ్రెంచ్ అనుక్రమంగా ఆ భావాన్ని కేవలం సకర్మక క్రియా పదమగు విశేష్యం ద్వారా అభివ్యక్తం చేస్తుంది.

పదక్రమం నిర్వివాదంగా అమూర్త భావం. కాని ఏక ప్రమాణంలో ప్రవహిస్తున్న దానిలోని మూర్త అంశాల ద్వారా కేవలం దాని ఉనికిని నిలబెట్టుకుంటుంది. అంతరాళవ్యాప్తములగు భౌతికాంశాలకావల అసామగ్ర్య కారకం ఉన్నదనుకోవటం పొరపాటు. ఫ్రెంచిలో *que* (అది) (l'homme *que j'* ai vu) అనేది అభివ్యక్తం చేసే కారక సంబంధి విషయం యొక్క స్థానంలో ఆంగ్లంలోని the man I have seen (నేను చూసిన మనిషి), విస్పష్టంగా సున్న గుర్తును వాడుతుంది. ఆంగ్లాన్ని ఫ్రెంచ్ కారక సంబంధితో పోల్చడం అసత్తు (అభావం) దేనినో యొకదానిని వ్యక్తం చేయగలదు అనే భ్రాంతిని సూక్ష్మంగా ఉత్పన్నం చేస్తుంది. ఒక నిర్దిష్ట మార్గంలో, కూర్చబడిన భౌతికాంశాలు మాత్రమే నిజంగా విలువను సృష్టిస్తాయి. అసంఖ్యాక మూర్త పదాల కావల కారకసంబంధి విలువను అధ్యయనం చేయలేం. భాషాశాస్త్ర సంకీర్ణతను (పైన ఉదహరించిన ఆంగ్ల పదాలు) మనం అర్థం చేసుకున్నాం అనే విషయం, పదక్రమం మాత్రమే భావవ్యంజకం అని చూపుతుంది.

భౌతికాంశం కేవలం అర్థ ప్రమేయాల ద్వారానే ఉనికిని కలిగి ఉంటుంది. అల్పాంశాలు కేవల ద్రవ్యగుణ విలువ చేతనే ఉనికిని కలిగియున్నాయని ప్రలోభిస్తాం కనుక- ఉదాహరణకు, *love* (ప్రేమ) అనేది కేవలం ధ్వనుల చేతనే ఉనికిని కలిగి ఉన్నది కాబట్టి వాటిని అవగాహన చేసికొనడంలో ఈ సిద్ధాంతం విశేష ప్రాధాన్యతగలది. విపర్యయంగా,— మనం ఇపుడే చూసినట్లుగా-ఏదో ఒక భౌతిక రూప ఆధారంతోనే అర్థ ప్రమేయాలు ఉనికిని పొందిఉన్నాయి. వాక్యంలోని పదాల చుట్టూ భ్రమిస్తున్న అభౌతిక భావాలుగా వాటిని చూస్తాడు కనుక గురుతర విన్యాసక్రమాంశాల లేక కారకసంబంధి తీరులననుసరించి ఈ సిద్ధాంతాన్ని నిర్మించారు. పరస్పర పరిపూరకాలవుతూ, ఆ రెండు నియమాలు, అంశాల పరిమితీకరణకి సంబంధించిన నా ప్రతిపాదనలను ధృడపరుస్తున్నాయి. (ఈ అంశం పై చూడు, రెండో భాగం, ఏక కాలిక భాషాశాస్త్రం, అధ్యాయం 2 భాషా విషయక మూర్త వస్తువులు)

మూడవ భాగం

# భిన్నకాలిక భాషాశాస్త్రం

(DIACHRONIC LINGUISTICS)

## అధ్యాయం 1

## సాధారణ విషయాలు

(Generalities)

భిన్నకాలిక భాషాశాస్త్ర అధ్యయనాలు సకాలంలో పారస్పరిక ఉప సర్జితములగు ఆనుక్రమికపదాల మధ్యనున్న సంబంధాలే కాని భాషా స్థితికి చెందిన సహపదాల సంబంధాలు మాత్రంకాదు.

సంపూర్ణస్థిరత అనునటువంటిది నిజానికి లేదు. (ఈ అంశం పై చూడు, మొదటిభాగం, అధ్యాయం 2, సంకేత వికారత, పరిణామశీలత) భాషలో ప్రతి భాగం మార్పుకు లోనవుతూ ఉంటుంది. ప్రతిదశకూ ఏదో ఒక ఆమోదయోగ్య క్రమవికాసం ఉంటుంది. క్రమవికాసం, వేగంలోనూ ఆధిక్యతలోనూ మారవచ్చు కానిఇది నియమాన్ని (వ్యర్థం) నిర్వీర్యం చేయదు. భాషా ప్రవాహం అడ్డులేకుండప్రవహిస్తుంది; దాని మార్గం నిశ్చలమా లేక కల్లోల పూరితమా అనునది గౌణప్రధానమయినది.

గ్రామ్య భాష (సామాన్య భాష) పై, ముందు ముందు కనబడబోవు నట్లుగా, ప్రత్యారోపితమగుచు, ఇతరశక్తులకు లోనగు సాహిత్యక భాషపై మనం చూపించు ఆసక్తివలననే, ఈ అడ్డులేని క్రమ వికాసాన్ని చూడలేక పోతున్నాం.

ఒకమారు రూపొందినచో సాహిత్యకభాష సాధారణంగా చాల నిశ్చలంగా యుండి, తాదాత్మ్యాన్ని నిలబెట్టుకోటానికి మొగ్గు చూపిస్తుంది; లిఖిత పరాధీనత వలన అది రక్షణకు ప్రత్యేక హామీలను పొందుతుంది; అందుచేత సాహిత్య నియమనం నుండి విముక్తి చెందినపుడు సామాన్య భాషలు ఎంత మార్పును చెందుతాయో అది చూపించలేదు.

ధ్వని శాస్త్రం - దానిలోని సమస్తమున్నూ - భిన్నకాలిక భాషా శాస్త్రానికి ప్రధానలక్ష్యం. విషయం ఏమిటంటే, ధ్వనుల క్రమ వికాసం, స్థితుల భావంతో అనుగుణం కాదు; వర్ణాలను గాని వర్ణసమూహాలను గాని, వాటి

పూర్వరూపాలతో పోల్చటం అంటే భిన్న కాలీనతను స్థాపించటమే. ఒకదశకు, తరువాత దానికి సన్నిహితసంబంధం ఉండవచ్చుకాని ఆ రెండూ మేళవించిపోతే భాషాస్థితిలోని ధ్వనుల వర్ణన మినహా ఏదీ మిగలదు. అదే వర్ణనిర్మాణ శాస్త్రానికి సంబంధించిన పని.

ధ్వనిశాస్త్రం యొక్క భిన్నకాలిక స్వభావం, ధ్వని సంబంధియను శబ్దం యొక్క విపుల అర్థంలో, ధ్వని సంబంధియగునదేదియు ముఖ్యం గాదు. వ్యాకరణాత్మకమున్నూ గాదనే సిద్ధాంతంతో సరిపోతుంది. భాషణశాస్త్రం శబ్ద ధ్వనుల చరిత్రను అధ్యయనం చేయడంలో దాని అర్థాన్ని నిర్లక్ష్యం చేయవచ్చు (ఈ అంశంపై చూడు ప్రవేశిక, అధ్యాయం 4, భాషాశాస్త్రం). శబ్దంయొక్క భౌతిక అవగుంఠనాన్ని మాత్రమే పరిగణించడంచేత ఆ ధ్వనులకు సంకేతనం ఉన్నదా యని ప్రశ్నించుకోకుండగ వాటిని ధ్వని ప్రధానమగు ముక్కలుగా కోయవచ్చు; ఉదాహరణకు అటిక్ గ్రీక్‌లో - అర్థరహితవర్గమగు - *ewo* యొక్క జాడతీయుటకు మనం ప్రయత్నించవచ్చు. భాషా వికాసం, అంటే ధ్వని వికాసం కంటె అధికం కానిచో, భాషాశాస్త్ర మందలి రెండు భాగాలలో ఒకొక్కదానికి చెందు విషయాల మధ్యనున్న ప్రతియోగిత వెంటనే విస్పష్ట మవుతుంది. భిన్న కాలికమనేదిది వ్యాకరణ రహితముతోను, ఏకకాలీన మనునది వ్యాకరణాను రూపం తోను సమానమని స్పష్టం.

కాలంతో మారేవి ధ్వనులొకటే కాదు. శబ్దాలువాటి సంకేతాన్ని మారుస్తాయి. వ్యాకరణాను రూప వర్గాలు వికాసమందుతాయి. కొన్ని వర్గాలు, వాటిని వ్యక్తం చేయుటకు ఉపయుక్తాలయిన (లాటిన్‌లోని ద్వివచనం) రూపాలతోపాటు అంతర్హిత మవుతాయి. ఏకకాలీన స్థితిలోని సాహచర్యాత్మక. విన్యాస క్రమాత్మక విషయాలకు చరిత్ర ఉంటే ఏకకాలిక బహుకాలికాల మధ్య నున్న అసలయిన విభేదం ఎట్లాఉంటుంది? మనం ధ్వనిశాస్త్ర ప్రాంగణాన్ని విడిచినపుడు ఇది చాల కష్టమగును.

ఏదయినను, అప్పుడప్పుడు వ్యాకరణాత్మకంగా పరిగణించబడు అనేక మార్పులు నిజమునకు కేవలం ధ్వని సంబంధులని గుర్తించదగును. *Hant* : *Hanti* (ఈ అంశంపై చూడు మొదటిభాగం. అధ్యాయం III స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం.) ఆదేశమగు జర్మన్ *Hand* : *Händi* వంటి వ్యాకరణ సంబంధి సృజనాలు ధ్వని సంబంధి వ్యాఖ్యకు పూర్తిగా సమ్మతంగా ఉంటాయి. *springb runnen*, *Reitschule* ల వంటి సమాసముల ప్రాతిపదికయందు మరియొక ధ్వని సంబంధి విషయంగలదు. పురాతన ఉన్నత జర్మన్‌భాషలో మొదటి మూలకం విశేష్య సంబంధియేకాని క్రియాసంబంధికాదు *Beta - hūs* అనగా 'ప్రార్థనా గృహం (House of Prayer)'; కాని ఒక ధ్వన్యాత్మక పరిణామం అంత్యా అచ్చును లోపింప చేసినది. (*beta*⟶*bct*⟶) *beten* వంటి క్రియతో అర్థసంబంధి సంబంధం స్థాపించబడినది (beten మొదలగు), *bcthaus* 'ప్రార్థన కొరకు (house for praying) గృహము'ను గుర్తించెను.

Old High German (*manno līch,* having appearance of a man (పురుషాకృతికల, *redolī ch,* having the appearance of reason, హేత్వాకృతి కల) లోని *līch* 'outward appearance (బాహ్య ఆకృతి)' అను శబ్దంతో రూపొందిన సమాసాలలో ఇటువంటిదే సంభవించెను. నేడు అనేక విశేషణాలలో, *–lich* అనేది *Pardon-able, believ-able* మొదలగు వాటిలోని పరప్రత్యయముతో పోల్చదగినది. అంత్యఅచ్చు (*redo⟶red-*) లోపం ద్వారా ప్రథమ మూలకాన్ని *reden* నుండి *red* ధాతు సదృశంగా వ్యాఖ్యానించవచ్చు.

*Glaublich* లో *glaub* అదేవిధంగా, *Glaube* తో కంటె *Glauben* తో సంబంధించియున్నది. ధాత్వంశంలో భేదం ఉన్నప్పటికీ, *sichtlich, sicht* తో కాక *sehen* తో సాహచర్యం కలిగి ఉన్నది.

పైన ఉదహరించినటువంటివి, అనేక ఇతర సదృశ ఉదాహరణల లోనూ, ఆ రెండు వర్గాల మధ్యను ఉన్న విభేదం విస్పష్టంగా ఉంది. భాషా శాస్త్రజ్ఞుడు ఈ విభేదాన్ని మనసులో ఉంచుకోవాలి లేక ధ్వని సంబంధి మార్పులను అధ్యయనం చేస్తున్న భిన్నకాలీనత నుండి - నిజంగా అనుక్రమంగా తాను-ఆ మార్పులనుండి ఉత్పన్నములగు విపరిణామాలను పరిశీలించుచోటగు ఏకకాలీనతకు - కదలుచున్న సమయంలో తాను వ్యాకరణాన్ని అధ్యయనం చేస్తున్నానని అనుకోవటాన్ని పరిత్యజించడానికి సిద్ధపడాలి.

ఈ కట్టుబాటు అన్ని కష్టాలను పోగొట్టదు. విన్యాసక్రమాత్మక మయిన లేక వ్యాకరణాత్మక స్వభావమున్నా వ్యాకరణాత్మక విషయక్రమ వికాసం, ధ్వని క్రమవికాసం వంటిదికాదు. అది సామాన్యమయినదయిననూ ధ్వన్యాత్మకమగునవి భాగాలుగా గల ప్రత్యేక విషయాలుగా పరిణతి పొందును. ఫ్రెంచ్‌లో *prendrai* 'I shall take' (నేను తీసికొందును)గా రూపొందిన భవిష్యదర్థకమగు prendre ai 'I have to take (నేను తీసుకోవాలి)' వంటి విన్యాసక్రమాత్మక రీతియొక్క ఉత్పత్తిలో, అథమం రెండు భిన్న విషయాలు గలవు. ఒకటి మనస్తాత్వికం (ఆ భావం యొక్క రెండు అంశాల సంశ్లేషణ), రెండవది ధ్వన్యాత్మకం. ప్రథమాశ్రితం (సంయోజనమందలి రెండు స్వరాలను ఒకటిగా న్యూనీకరణ) : *préndre ai⟶prendraí*

జర్మన్ క్రియ (ఆధునిక జర్మన్ *geben, gab, gegeben* గ్రీక్ *leí po' élipon, léloipa* మొదలగునవి) యొక్క విభక్తి, ధాతుగత అచ్చుల అపశ్రుతి (ablaut) మీద ముఖ్యంగా ఆధారపడి ఉంటుంది. అతి సామాన్య పద్ధతిగా ప్రారంభమయిన ఈ మార్పులు (ఈ అంశంపై చూడు. మూడోభాగం. అధ్యాయం 8. క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు) కేవల ధ్వన్యాత్మక విషయంనుండి నిస్సందేహంగా పరిణమిస్తాయి. ఈ ప్రతియోగితలు అటువంటి ప్రమేయాత్మక ప్రాధాన్యతను పొందాలంటే మూలమగు విభక్తి పద్ధతి వివిధ ప్రక్రియల శ్రేణిలో సూక్ష్మీకరించాలి: వర్తమానకాలమందలి బహువిధముల, తత్సంబంధ అర్థపు సూక్ష్మభేదముల అంతర్ధానం; అపూర్ణ (imPerfect

tense), భవిష్యత్, అనిర్దిష్టకాలం (aorist) ల అంతర్ధానం; పరోక్షభూతకాల పునశ్చరణలోపం వంటివి. ఈ ధ్వన్యేతర మార్పులు, క్రియా విభక్తులను అర్థబోధ యందు అతిప్రాధాన్యతను పొందు మౌలిక మార్పులు గల రూపాల నియమిత సమూహానికి పరిమితం చేస్తాయి. ఈ విధంగా గ్రీక్ *léipo : léloipa* లో *e : o* ప్రతియోగం కంటె *geben : gab* లో e : a ల ప్రతియోగం ఎక్కువగ అర్థయుక్తం. ఎందుకంటె జర్మన్ పరోక్ష భూతకాలం (perfect) తో అభ్యాసం లోపించును. గ్రీక్‌లో లోపించదు.

క్రమ వికాసాన్ని ఏదో విధంగా ప్రభావితం చేసినా ధ్వన్యాత్మక పరిణామం దానిని సంపూర్ణంగా వివరించలేదు. ధ్వన్యాత్మక శక్తి ఒక మారు లోపించిందంటే వ్యాకరణ చరిత్ర అనే అభిప్రాయాన్ని సమర్థిస్తున్నట్లు అగుపడే అవకాశం మనకు లభిస్తుంది. దానిలోనే నిజమయిన కష్టం ఉంది. భిన్నకాలీనత ఏకకాలీనతల మధ్య తప్పకుండా ఉండే ఈ విభేదం ఈ వ్యవహార[1] పరిమితికి ఆవలనున్న సవిస్తరవివరణల ఆవశ్యకతని గుర్తిస్తుంది.

ఈ దిగువ అధ్యాయాల్లో వరుసగా ధ్వన్యాత్మక పరిణామాలను, పరివర్తనను, ఆనుషంగిక విషయాలను అధ్యయనం చేసి భ్రామక వ్యుత్పత్తి శాస్త్రాన్ని, సంయోజనాన్ని గురించిన కొన్ని అనుశాసనాలతో ముగిద్దాం.

---

1. ఈ ప్రబోధాత్మక వ్యాఖ్యాకారణానికి మరొక దానిని చెప్పవచ్చు: ఎఫ్. డి. ససూర్ తన ఉపన్యాసాల్లో భాషణా సంబంధి భాషా శాస్త్రాన్ని ఎన్నడూ (ఈ అంశముపై చూడు. ప్రవేశిక. అధ్యాయం భాషాశాస్త్రం - భాషణశాస్త్రం) ప్రస్తావించలేదు. నవీన భాషణా రూపానికి ఎప్పుడూ వయక్తిక (individual) విషయాల శ్రేణియే మూలంగా ఉంటుందని మనం గుర్తిస్తాం. (ఈ అంశంపై చూడు మొదటిభాగం. అధ్యాయం 3. స్థితిశీల వికసన శీల భాషాశాస్త్రం). సాముదాయిక నిర్మాణాలమీద ఆధారపడే నియోజిత చర్య తప్పకుండ భాషకీ, దాని వ్యవస్థకీ సుదూరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో రచయిత వీటిని వ్యాకరణాత్మకంగా వర్గీకరించ నిరాకరించాడని మనం చెప్పవచ్చు. అవిరళ పునరుచ్చరణ ద్వారా నవప్రవర్తనం (innovation) స్మృతిలో స్థిరంగా నిలబడి భాషా పద్ధతిలో ప్రవేశించినపుడు మాత్రమే విలువల నిశ్చల స్థితిలో అది పరవృత్తి కలుగజేస్తుంది. ఇంకనూ భాష యాదృచ్ఛికంగానూ, స్వభావరీత్యాను మారుతుంది. ప్రవేశికలోని 4 వ అధ్యాయమయిన భాషాశాస్త్రం, భాషణశాస్త్రం లోనూ, మొదటిభాగంలోని 3 వ అధ్యాయమైన స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రములోనూ ధ్వన్యాత్మకక్రమ వికాసాన్ని గురించి చెప్పిన దానిని వ్యాకరణాత్మకక్రమ వికాసానికికూడ అన్వయించవచ్చు. ఈ పద్ధతి క్రమ వికాసంలో వ్యవస్థని ఎప్పుడూ పరిశీలించటం జరగదు కనుక దాని ఆఖరి ఫలితం వ్యవస్థకి ఆవల ఉంటుంది; ఆది ఋణకణానికి ఛేదిస్తుంది. ఈ ప్రయత్న పూర్వక వివరణ మనవైపునించి ఒక సామాన్య సూచన మాత్రమే.

అధ్యాయం 2

# ధ్వన్యాత్మక పరిణామాలు

## 1. వాటి నిరపేక్ష నియతత్వం

ధ్వని సంబంధమగు మార్పు ధ్వనులనే కాని శబ్దాలను అభి భవించదని లోగడ మనం చూశాం. (ఈ అంశంపై చూడు. మొదటి భాగం. 3వ అధ్యాయం. స్థితిశీల. వికసనశీల భాషాశాస్త్రం). పరివర్తన చెందునది వర్ణమే. ఇతర భిన్నకాలీన సంఘటనలవలె వియోజితమైననూ ఈ సంఘటన, ఒకే వర్ణాన్ని కలిగియున్న అన్ని పదాల తాదాత్మ్య పరివర్తనగా పరిణమిస్తుంది. ఈ అర్థంలో ధ్వన్యాత్మక పరిణామాలు నిరపేక్షక నియతాలు.

జర్మన్‌లో ప్రతి *ī, eī,* అయింది తరువాత *aī* : *win, trīben, līhen, zīt wein, treiben, leihen, zeit* గా మారినవి. ప్రతి ū, au అగును : *hūs, zūn, rūch* లు *haus, zaun, rauch* అగును: ఇక్లే *ü, eu* గా మారును: *hüser, Häuser* గా మారును. దీనికి ప్రతికూలంగా, సంధి స్వరమగు *ie,* ఇంకనూ *ie* గా వ్రాయబడు *ī* అగును : *bīegen, lieb, Tier* దీనికి తోడు ప్రతి *uo, ū* గా మారును : *muot* అనునది *Mut* అగును. ప్రతి *z,* (ss గా వ్రాయబడు) s అగును (ఈ అంశంపై చూడు ప్రవేశిక 7 అధ్యాయం. వర్ణ నిర్మాణశాస్త్రం.) *wazer*⟶*wasser, fliezen* ⟶*fliessen* మొదలగునవి. ప్రతి అజ్మధ్య *h* అంతర్ధానమయినది: *lihen, sehen* ⟶ *leien seen* (leihen, sehenగా వ్రాయబడినవి). ప్రతి *w,* దంతోష్ఠ్యమగు (*w* లిఖిత రూపమగు) *v* గా మారును : *wazer*⟶*waser* (wasser)

'ఫ్రెంచ్‌లో ప్రతి తాలవ్యీకృత l, y అగును : piller 'pillar (స్తంభం), మరియు *bouillir* 'boil (ఉడుకుట) *piye, buyir* లుగా ఉచ్చరిస్తారు.

లాటిన్‌లో, ఒకప్పుడు అజ్మధ్య *s* అగునది, మరొక దశలో r గా అగుపడును ; **genesis,* *asēna⟶*generis, arēna* వంటివి.

ఏ ధ్వన్యాత్మక పరిణామమయినా, దాని నిజమగు అర్థములో చూడబడినపుడు, ఈ పరివర్తనల సంపూర్ణ నియతత్వాన్ని బలపరచును.

## 2. వ్యవస్థిత ధ్వన్యాత్మక పరిణామాలు (Conditioned Phonetic Changes)

పైన ఉదహరించిన ఉదాహరణలు, ధ్వన్యాత్మక దృగ్విషయం, నిరపేక్షతకు ఎప్పుడూ దూరమవుతూ, తరచుగా నిర్ణీత పరిస్థితులకు సంయుక్తా

లు అని లోగడ చూపినవి. ఇంకొక విధంగా చెప్పాలంటే, కొన్ని నియత స్థితులలో-పరిసరం, స్వరిత రూపం మొదలగు వాటిలో - ఉపస్థితమైన వర్ణమే పరివర్తన చెందుతుంది కాని వర్ణ నిర్మాణాత్మక విశేషం కాదు. ఉదాహరణకు లాటిన్‌లో అచ్చుల మధ్యను, మరికొన్ని నియతస్థలములలోను *s*, *r* అవుతుంది; తదితరములయందు అట్లే యుండును (est, senex, equos)

నిరపేక్షక పరిణామాలు అతి అరుదు. పరిస్థితుల అస్పష్టమైన లేక అతి సాధారణస్వభావం వలననే మార్పులు తరుచుగా నిరపేక్షకంగా కనబడుతాయి. ఉదాహరణకు, జర్మన్‌లో 'తాన' ఉన్న అక్షరంలోనే *ē* అనునది *ei, ai* గా మారును. మూల ఇండో యూరోపియన్ $k_1$ జర్మన్‌లో h అవుతుంది. (మూల - ఇండో - యూరోపియన్ $k_1$olsom, లాటిన్ *collum*, జర్మన్ *Hals*) కాని s తరువాత ఈ మార్పు రాదు గ్రీక్ *skótos*, గోథిక్ *skadus* 'shadow' (నీడ)'

ఇంకను నిరపేక్షకంగా గాని వ్యవస్థితంగా గాని మార్పుల వర్గీకరణం వస్తువుల బాహ్యాలోకం (superficial) మీద ఆధారపడి ఉంది. పెరుగుతున్న భావంతోపాటు యాదృచ్ఛిక మరల సంయోజకమగు ధ్వన్యాత్మక దృగ్విషయం గురించి చెప్పటం అతితార్కికం. కారణం అంతర్గతమయినపుడు మార్పులు యాదృచ్ఛికాలు ; ఒకటో అసంఖ్యాకమో అగు ఇతర వర్ణాల సాన్నిధ్యం వలన ఉత్పన్నాలయితే సంయోజకాలు. ఇట్లే మూల ఇండో—యూరోపియన్ o, జర్మన్‌లోని a (గోథిక్ skadus, జర్మన్ Hals మొదలైనవి) గా పరిణమించుట యాదృచ్ఛిక విషయమే. జర్మనీయ వ్యంజనా విక్రియలు, లేదా *Lautver - Schiebungen* యాదృచ్ఛిక పరిణామానికి గుర్తుగా ఉంటాయి : మూల - ఇండో - యూరోపియన్ $k_1$, మూల జర్మానిక్ h (లాటిన్ collum, గోథిక్ hals), మరల ఆంగ్లంలో ఉన్న ప్రోటో-జర్మానిక్ t, హైజర్మన్‌లో z అయినది, (గోథిక్ *taihun* , ఆంగ్ల *ten*, జర్మన్ *zehn*). దీనికి మొదటి మూలకం రెండవ దానిలో ఐక్యమయింది. కనుక లాటిన్ *ct*, *pt* లు ఇటాలియన్ *tt* గా మారుట (*factum*⟶*fatto*, *captīvum*⟶cattivo సంయోజక విషయం. జర్మన్ అభిశ్రుతికూడ బాహ్యాకారణమయిన, తరువాత అక్షరంలో వచ్చే '*i*' వలన జర్మన్ అభిశ్రుతి జరుగుతుంది *gast* అనునది మారలేదు గాని gasti అనునది *gesti, Gasti.*

ఏ చర్చయందును ఈ ఫలితం వివాద విషయం కాదు. మార్పు ఉన్నదా లేదా అన్నది ముఖ్యంకాదు. ఉదాహరణకు, గోథిక్ fisks ను లాటిన్ Piscis తోను, ఇంకను గోథిక్ Skadus ను గ్రీక్ skótos తోను, పోల్చునపుడు, మొదటి జతయందు i యొక్క అభివేశాన్ని, రెండవ జతయందు 'o' నుండి a కు మార్పును మనం గుర్తించగలం. రెండవ వర్ణం మారగా మొదటిది అట్లే యున్నది కాని గమనించవలసినదేమనగా ప్రతిది స్వతంత్రంగా పని చేసింది.

మార్పు యొక్క కొన్ని నిర్దిష్ట బలముల లేమిచే వ్యతిరేకార్థంగా వ్యవస్థితమైనది కాబట్టి సంయోజక ధ్వన్యాత్మక విషయం ఎప్పుడూ వ్యవస్థితమైనది. కాని యాదృచ్ఛిక విషయం నిరపేక్షక మైనది కానవసరం లేదు. ఈ విధంగా మూల - ఇండో -యూరోపియన్ $K_2$, లాటిన్‌లో యాదృచ్ఛికంగా *qu* అయినది (*quattuor, inquilīna* వంటిది) కాని o, u లు పరమగునపుడు మాత్రము కాదు. (*cottīdie, colō Secundus* మొదలగునవి). ఇట్లే గోథిక్‌లో *īsks* వంటి వాటిలో మూల - ఇండో - యూరోపియన్ *i,* ఒక స్థితితో సంబంధించి ఉంది -i, r చే గాని h చే గాని అనుగమించరాదు; అట్లయినచో అది, ai గా లిఖితమగు e గా మారును (wair ⟶ లాటిన్ vir, మరియు *naihstus* ⟶ జర్మన్ *Mist*)

**3. విధానానికి చెందిన ముఖ్య విషయాలు (Points of method)**

ధ్వన్యాత్మక పరిణామాలను అభివ్యక్తీకరించటానికి సూత్రాలను చేయడంలో ముందుచెప్పిన విభేదాలను పరిగణించాలి లేకపోతే విషయాలను తప్పుగా ప్రకటించేందుకు సిద్ధపడాలి.

**అయథార్థ్యాలకు కొన్ని ఉదాహరణలు**

వెర్నల్ పద్ధతి యొక్క పూర్వరూప సిద్ధిని అనుసరించి 'స్వరం పరమయినచో జర్మన్‌లో పదాది కానటువంటి ప్రతి 'þ' ð గా మారును.' ఒక పక్క **faper* ⟶ *faðer* (జర్మన్ vater), **liþumé* ⟶ *liðumé* (జర్మన్ litten), వేరొక ప్రక్క þ నిలుచుచోట *þris* (జర్మన్ *drei*), *broþer* (జర్మన్ *Bruder*), *liþo(జర్మన్ *leide* )ఈ సూత్రం స్వరానికి సజీవమగు (active) పాత్ర నిచ్చి,పదాది þ కి విరళిత ఉపరివాక్యాన్ని కల్పించును. జరిగినది మాత్రం దీనికి పూర్తిగ విరుద్ధమైనది. లాటిన్‌లో వలె జర్మానిక్‌లో ఒక పదంలోని þ యాదృచ్ఛికంగ శ్రావ్యత చెందుతుంది. పూర్వ అచ్చుపై నున్న స్వరస్థానం మాత్రమే దానిని నిరోధించగలదు. అందువలన అంతా తలక్రిందులయినది. విషయం సంయోజకంగాదు. యాదృచ్ఛికం. స్వరం అవిమృశ్యకారి యగు కారణం అనుట కంటె అంతరాయం అనాలి. మనమిట్లనవచ్చు 'పూర్వాచ్చుపై నున్న స్వరస్థానం వలన మార్పు ప్రతికూలం అయితే తప్పించి ప్రతి అభ్యంతర þ, ð అవుతుంది.'

యాదృచ్ఛికమగు దానిని సంయోజనమగు దాని నుండి వేరుచేయటానికి పరివర్తనాదశలను విశ్లేషించవలెను. వ్యవహిత విలువను అవ్యవహితంగా పొరబడరాదు. ఉదాహరణకు (లాటిన్ *genesis* ⟶ *generis* ). s కి కాకలీయ ధ్వని లేదు కనుక s ప్రత్యక్షంగా (directly) r కాదు కాబట్టి రెండు అచ్చుల మధ్య నున్న s, r అవుతుందని రేఫీకరణాన్ని విశదపరచటం తప్పు. దానిలో నిజానికి రెండు చర్యలు గలవు. మొదటిది, సంయోజనక పరిణామం ద్వారా s, z అగును. రెండవది, లాటిన్ ధ్వని వ్యవస్థలో z లేదు కనుక

ధ్వని సమీపంలో ఉండే r తో వినిమయమయింది. రెండవ మార్పు యాదృచ్ఛికం. అందుచే అసదృశమగు రెండు విషయాలను ఒకే దృగ్విషయంగా పరిగణించటం చాల పొరపాటు. ఒక ప్రక్క అవ్యవహిత (immediate) ఫలితాన్ని వ్యవహితంగా (mediate) (z ⟶ r బదులు s ⟶ r) పొరపడటం ఒక తప్పు. వేరొక ప్రక్క మొదటి భాగమే సంయోజకం అయితే సంపూర్ణ దృగ్విషయాన్ని సంయోజకంగా పరిగణించడం ఇంకొక తప్పు. ఫ్రెంచ్‌లో అనునాసిక పూర్వమగు e, *a* గా మారుతుందని చెప్పటం వంటిది. విషయమేమంటే, అనుక్రమంలో సంయోజక పరిమాణం - e, *n* చే అనునాసిక్యం చెందడం (లాటిన్ *ventum* ⟶ ఫ్రెంచ్ *vẽnt* లాటిన్ *fẽmina* ⟶ ఫ్రెంచ్ *femə fẽmə*) - ఇంకా ẽ యాదృచ్ఛికంగా ã గా పరిణమించడం (vãnt, fãmə. ఇప్పుడు vã fãm లాంటివి). అనునాసిక హల్లు పూర్వమందే మార్పు జరుగుతుందని ఆక్షేపించడం సబబు కాదు. *e* ఎందుకు అనునాసిక్యమయినదో అని కాదు ప్రశ్న: *ũ*గా ẽ పరివర్తన చెందటం యాదృచ్ఛికమా, సంయోజకమా యని.

పైన చెప్పిన నియమాలకు ఇది సంబంధించక పోయినప్పటికీ - పద్ధతిలో నేను స్మరణకు తెచ్చుకొన్న అతి ముఖ్యమైన పొరపాటు ఏమంటే వర్తమాన కాలంలో ఒక ధ్వని సూత్రానికి లోనయ్యే విషయాలన్నీ, ఒక కాలపరిమితిలో పుట్టి మరణించటానికి బదులుగా, చివర వరకూ నిలచేటట్లుగా రూపొందించటమే. ఈ మార్గంలో సంఘటనల కాలానుసార అనుక్రమం దృష్టిలోపడదు కనుక ఫలితం సంకులతయే. నేనీ సూచనను (ఈ అంశంపై చూడుడు. మొదటి భాగం. అధ్యాయం 3. స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం) లోగడ *trikhos: thrí ksi* ద్వందమును విశదీకరించు అనుక్రమణ దృగ్విషయ విశ్లేషణలో వక్కాణించాను. 'లాటిన్‌లో *s, r* అవుతుంది' అని ఎవరు చెప్పినప్పటికీ భాషలో రేఫీకరణం అంతర్గతమనే అభిప్రాయం కలగజేసి *eausa, rīsus* మొదలగు అపవాదాల వివరణ కష్టంచేస్తుంది. 'లాటిన్‌లో అజ్మధ్య s, *r* అవుతుంది' అనే సూత్రం ఒకటే, s, *r* గా మారినపుడు *causa rī us* మొదలగు వాటిలో s లేదనీ, అందుచేత అవి మార్పుకు లోనుకాలేదనే మన నమ్మికకు న్యాయం చేకూరుస్తుంది. అసలు విషయమేమంటే వ్యవహర్తలు ఇప్పటికీ *caussa, rissus* మొదలైనవి పలుకుతారు. ఇదే విధంగా 'ఇయోనియన్ మాండలికంలో ā, ē గా మారింది *mấter, mḗter* మొదలగు వాటిని' అని చెప్పాలి. లేకపోతే *pâsa, phāsi* మొదలగు రూపాలను (మార్పు కాలంలో ఇంకా *pansa, phansi* మొదలగు వాటిగా ఉన్నవి) ఏం చేయాలో మనకు తెలియదు

## 4. ధ్వని పరిణామ కారణాలు

ధ్వని పరిణామాల కారణాన్వేషణ, భాషా శాస్త్రంలోని కష్టమైన

సమస్యలలో ఒకటి. అనేక వివరణలు ప్రతిపాదించబడినాయి కాని ఏ ఒక్కటి కూడా సమగ్రంగా సమస్యను స్పష్టపరచలేదు.

1. Racial Predispositions (వర్గీయ ప్రవృత్తులు) ధ్వని పరిణామాల కంటె ముందుగనే అనుగమిస్తాయనేదీ ఒక ఊహ. తులనాత్మక మానవశాస్త్రాన్నిగురించి ఇది వివాదం లేవదీస్తుంది. ఒక జాతికి వేరొక జాతికి ధ్వని కారక సామగ్రి మారుతుందా? లేదు. ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి మధ్య మారటం తప్ప అంతకంటె ఎక్కువ ఏమీ మారదు. ఫ్రాన్సుకు తరలివెళ్ళిన కొత్తగాపుట్టిన నీగ్రో, ఫ్రెంచ్ వానివలె ఫ్రెంచ్ మాట్లాడతాడు. ఇంకనూ, "ఇటలీ సంబంధి ముఖయంత్రం (italianvocal apparatus) లేక జర్మన్ మాటాడువారి నోరు దానిని అనుమతించదు" వంటి వ్యక్తీకరణలు వట్టి చారిత్రక విషయమే శాశ్వత విలక్షణమని వివక్షిస్తాయి. ఇది వర్తమాన కాలంలో ధ్వని పరిణామాన్ని ప్రతిపాదించటం లాంటి పొరపాటువంటిదే. ఇయానియన్‌లో ā, ē అవుతుంది అనటం ఎంత దోషమో, ఇయానియన్ ముఖయంత్రానికి దీర్ఘ ā కష్టసాధ్యమని నటించి, దానిని ē గా మార్చటం కూడ అంతే దోషం.

కొన్ని నిర్దిష్ట సందర్భాలలో ā అను ధ్వని ప్రయుక్తం అవుతుంది కాబట్టి ఇయానియన్ ముఖ యంత్రానికి ā ధ్వనిపై వెగటు లేదు. ఇది, వర్గీయ అశక్తతకుకాదు కాని, ఉచ్చారణ అలవాట్లలో మార్పుకు స్పష్టమగు ఉదాహరణ. అదే విధంగ అజ్మధ్య *s* (Genesis → generis)ను నిలబెట్టుకొనని లాటిన్ తరువాత కొంత కాలానికి దానిని ప్రవేశపెట్టుకుంది (*rīssus* → *rīsus*). లాటిన్ ధ్వనియొక్క శాశ్వత స్వభావాన్ని ఈ మార్పులు సూచించవు.

ఒక సాధారణ మార్గంలో ధ్వన్యాత్మక దృగ్విషయం ఒక ప్రత్యేక కాలంలో ఒక నిర్దిష్టమైన దేశంలో నిస్సందేహంగా అధిగమిస్తుంది. ఆధునిక ఫ్రెంచిలోని సంధిస్వరాల ఏక స్వరీకరణాలు ఒకే ఒకప్రవృత్తి యొక్క విశదీకరణలు. కాని రాజకీయ చరిత్రలో ఇటువంటి సాధారణ ప్రవాహాలు మనకు కనిపిస్తాయి. కానీ ప్రత్యక్షంగా ఏ జాతి ప్రభావం లేకుండగ వాటిని కేవలం చారిత్రకమని ఎప్పుడూ ప్రశ్నించము.

2. ధ్వనిత పరిణామాలు, నేల వాతావరణ పరిస్థితులకు సంవిధానాలని అప్పుడపుడు పరిగణించబడతాయి. దాక్షిణాత్య భాషల్లో ఆ భాషలకు సమ ధ్వనినిసమకూరుస్తూ అధికతరంగా అచ్చులు ఉండగా, కొన్నిఔత్తరాహిక భాషల్లో హల్లులు పుష్కలంగా ఉంటాయి. వాతావరణం, జీవన పరిస్థితులు భాషపై బాగా ప్రభావం చూపుతాయి కాని సమగ్ర విచారణకు పూనుకున్న క్షణంలో సమస్య జటిలమవుతుంది: అసంఖ్యాక హల్లులు గల స్కాండినేవియన్ నుడికారాల ప్రక్కనే, ఇటాలియన్ కంటె అజాత్మకమయిన లాప్స్, ఫిన్నులు (Lapps and Finns) నుడికారాలు గలవు. పరిస్వరితాచ్చుల (posttonic) రాలుట వలన అనేక సందర్భాలలో నేటి జర్మన్‌లోని హల్లుల రాశి ఈమధ్య జరిగిన విషయమని మనం గుర్తించాం; ఔత్తరాహిక ఫ్రెంచ్ కంటె

దాక్షిణాత్య ఫ్రెంచ్‌లోని కొన్ని నిర్దిష్ట మాండలికాలు సంయుక్త హల్లులకు తక్కువ ప్రతికూలాలాలు; గ్రేట్ రష్యన్ మొదలగు వాటిలో ఉన్నన్ని సంయుక్త హల్లులు, సెర్బియన్‌లో ఉన్నాయి.

3. ఏ అత్యల్ప యత్నంచే రెండు ఉచ్చారణలకు బదులు ఒకటిగానీ లేదా కఠినోచ్చారణ స్థానే సులభమయినది వినిమయం చేయడానికి చేసే అత్యల్ప యత్నానికే ధ్వన్యాత్మక పరిణామ కారణం గూడ అపాదించటం జరిగింది. దీనిని గురించి పైన చెప్పిన దానిని బట్టి కాకపోయినప్పటికీ, ఈ అభిప్రాయం పరిశీలనా యోగ్యం. ధ్వన్యాత్మక పరిణామాల కారణాన్ని స్పష్టీకరిస్తుంది లేదా దాని అన్వేషణామార్గాన్ని సూచిస్తుంది.

అత్యల్ప ప్రయత్నం కొన్ని నిర్ణీత విషయాలను స్పష్టం చేస్తున్నట్లు కనిపిస్తుంది: స్పర్శ, ఊష్మమగుట (లాటిన్ *habēre*⟶ ఫ్రెంచ్ *avoir* 'కలిగి యుండుట have) అనేక భాషలలోని అంత్యాక్షర సంయుక్త హల్లుల లోపం; వర్ణసమీకరణ సంబంధి దృగ్విషయం (**alyos* ⟶ గ్రీక్ *állos* లోవలె *ly-ll*, **atnos*⟶లాటిన్ *annus* లోవలె *tn⟶nn*) ; వేరొక వర్ణ సమీకరణ విధమగు సంధి స్వరాల ఏకస్వరీకరణం ఫ్రెంచ్ *maizõn⟶mezõ* లిఖితరూపం *maison* (house (ఇల్లు) లోవలె ai→e వంటిది)

దీనికి సరిగా వ్యతిరేకమైన అనేక సందర్భాలను మనం పేర్కొనవచ్చును. ఉదాహరణకు, ఏకస్వరీకరణానికి విరుద్ధంగా *ei, au, eu* లకు జర్మన్ *ī, ū, ü*, ల మార్పును మనం కూర్చగలం. ă ĕ ల లోనికి slavic ā, ē ల హ్రస్వీకరణం అల్పప్రయత్నం వలనయితే, జర్మన్ ఉపస్థాపించు(*fater* ⟶ *vāter* *geben* ⟶*gēben*) ప్రతిలోమ దృగ్విషయం మహాప్రయత్న సంభూతం కావాలి. శ్వాసత కంటె నాదత సులభమైనచో (*opera*⟶దేశీయ *obra*), ప్రతిలోమానికి ఎక్కువ ప్రయత్నం అవసరం. కానీ స్పేనిష్‌లోని z, X కు (hiXo లిఖితరూపం *hijo*) జర్మన్‌లో *b, d, g* లు *p, t, k* లకు మారాయి. మహాప్రాణత్వలోపాన్ని (మూల ఇండో యూరపియన్ **bhero*⟶జర్మన్‌లో *beran*)యత్ననూన్యీకరణంగా పరిగణిస్తే, లేనిచోట మహాప్రాణత్వాన్ని ప్రవేశపెట్టే జర్మన్ గురించి ఏంచెప్ప గలం ? (Thanne, Phute గా ఉచ్చరితాలయే Tanne, Pute వంటివి).

ముందు చెప్పబోయే వచనాలు, ప్రతిపాదించిన పరిష్కారాన్ని నిరాకరిస్తాయని అనిపించదు. నిజానికి, ప్రతిభాషలో ఉచ్చారణలో అతిసులువయినదేదో, కష్టమయినదేదో నిర్ణయించలేము. కాలావధిదృష్ట్యా హ్రస్వీకరణ అంటే అల్పప్రయత్నం, కాని హ్రస్వధ్వనుల ఉచ్చారణలో జాగ్రత్త అవసరమయితే దీర్ఘధ్వనుల ఉచ్చారణకు అంత జాగ్రత్త అవసరం లేకపోవడం కూడ అంతే నిజం. విభిన్న ప్రవృత్తులు ఈయబడినవి కనుక మనం ఒకే దృక్పథం నుండి రెండు ప్రతికూల విషయాలను సమర్పించగలం *k* అనునది *ts* అయ్యే చోట (లాటిన్ cēdere⟶ఇటాలియన్ cedere) మార్పునందలి అంత్య పదాలనే మనం పరిగణిస్తే, స్పష్టంగా ఎక్కువ ప్రయత్నం చేసినట్లు ఉంటుంది కాని

ఆ వరుసను పునర్నిర్మిస్తే ఆ అభిప్రాయం బహుశా(మారవచ్చు)విభిన్నం కావచ్చు. *k* అనునది, పరస్పర సమీకరణంద్వారా తాలవ్యీకృత k′ అయినది; k′ ky గా మారినది ; ఉచ్చారణ కష్టతరం కాలేదు : k′ లోని రెండు జటిలాంశాలు స్పష్టంగా భేదంగా చూపబడ్డాయి. ప్రతిచోట వ్యవహర్తలు అల్పయత్నంతో తరువాత ky నుండి అనుక్రమంగా *ty*, *tX*, *ts* లకు మారారు.

అత్యల్ప యత్న సిద్ధాంతానికి విపులీకృత అధ్యయనం అవసరం. శరీర (ధర్మ) శాస్త్ర దృష్ట్యా (Physiological view Point ఉచ్చారణా చర్చ) నుండి, మానసిక శాస్త్ర దృష్ట్యా (అప్రమత్తతా చర్చ) ఒకేసారి దానిని పరిగణించడం ఆవశ్యకం.

4) అనేక సంవత్సరాలుగా అంగీకరించిన ఒక వివరణ, ఉచ్చారణలోని మార్పులకు బాల్యదశలో మన ధ్వన్యాత్మక శిక్షణ కారణమని ఆరోపిస్తుంది. బాగా తప్పుడు కొన్న తరువాత, ప్రయత్నాలు దిద్దుబాటులు చేసుకొన్న తరువాత, తన చూట్టూ తాను వింటున్న దానిని ఉచ్చరించడంలో పిల్లవాడు కృతకృత్యుడవుతాడు; అన్ని మార్పులకు ప్రారంభకేంద్రం ఇక్కడే ఉంటుంది; కొన్ని దిద్దబడని తప్పులు వ్యక్తిలో స్థాపితం అయి వృద్ధిలో నున్న వంశంలో చిరస్థాయిగా నిలబడి పోతాయి. పిల్లలు తరుచుగా k ను t గా ఉచ్చరిస్తారు. దానికి అనురూపమయిన ధ్వన్యాత్మక పరిణామం మన భాషల చరిత్రలో కనిపించదు. ఇతర లోపాల విషయంలో ఇది నిజంకాదు. ఉదాహరణకు, పారిస్‌లో చాలామంది పిల్లలు fl′eur (*fleur* 'flower పువ్వు) bl′ance (bl′anc 'white తెల్లని') లను తాలవ్యీకృత *l* గా ఉచ్చరిస్తారు. ఇటాలియన్‌లో ఇపుడు ఇటువంటి విధానాన్ననుసరించె *florem*, *fl′ore* గా తరువాత fiore గా మారినది.

ముందు చెప్పిన పరిశీలనలు అప్రమత్త అవలోకనాన్ని అపేక్షిస్తాయి. కాని సమస్యను అచిహ్నితంగనే ఉంచుతాయి. ఒక తరం వారిని కొన్ని తప్పులని మాత్రమే అట్టిపెట్టుకొని, అంత సహజంగానూ కనబడే మరికొన్నిటిని వదలివేయటానికి ప్రేరేపించేదేదో స్పష్టంగా కనబడదు. ఏట్లా చూసినప్పటికీ తప్పు ఉచ్చారణల ఎన్నిక సంపూర్ణంగా యాదృచ్ఛికం, దానికి స్పష్టమయిన కారణం లేదు. ఇంకనూ, దృగ్గోచరమయ్యేది ఒకకాలంకంటె ఇంకొక కాలంలో వ్యాప్తి చెందుతుంది.

ఇదే ప్రశ్న పైన చెప్పిన ధ్వన్యాత్మక పరిణామాల కారణాలన్నిటికీ, అవి యథార్థమని అంగీకరించినట్లయితే వర్తిస్తుంది. వాతావరణ ప్రభావం, జాతి ప్రవృత్తి, అల్ప ప్రయత్నంపై ఆసక్తి అనేవి శాశ్వతమైనవి లేదా చిరస్థాయిగా ఉండేవి. వర్ణ నిర్మాణాత్మక పద్ధతిలోని ఒక కేంద్రంపై ఒకప్పుడు వేరొకదానిపై మరియొకప్పుడు అవిభక్తంగా అవి ఎందుకు చర్య తీసుకుంటాయి? చారిత్రక సంఘటనకు నిశ్చయ కారణం ఉండి తీరుతుంది. కాని ప్రతి సందర్భంలో చాలా కాలం ఒక సాధారణ కారణం చేత జరుగుతూవచ్చిన ఒక మార్పు నుంచి విముక్తి కలుగజేసే అవకాశాలు ఏమిట్లో మనకు

తెలీదు. విశదీకరించటానికి ఇది కష్టమైన విషయం.

5. ఒకొక్కప్పుడు ధ్వన్యాత్మక పరిణామాలు ఒక ప్రత్యేక సమయంలో దేశం యొక్క సామాన్యస్థితికి ముడిపెట్టబడింది. కొన్ని దశల కంటె మరికొన్ని కల్లోలమైన దశలని భాష ఎదుర్కొంటుంది. దేశచరిత్రలోని కల్లోల సమయాలతో ధ్వన్యాత్మక పరిణామాలకు సంబంధం ఏర్పరచటానికి ఈవిధంగా రాజకీయ, భాష అస్థిరత్వాలకి గల సంబంధాన్ని కనిపెట్టడానికి ప్రయత్నాలు జరిగేయి. ఇట్లాచేయటం వలన సర్వజనీనంగా భాషావిషయక తుదినిర్ణయాలను, ధ్వన్యాత్మక పరిణామాలకు వారు అన్వయించగలరని కొందరి భావన. ఉదాహరణకు, ప్రబంధ భాషలలోనికి పెంపొందించటానికి లాటిన్ ఎదుర్కొన్న తీక్షణ సంక్షోభాలు దండయాత్రల మూలంగా ఎక్కువ కల్లోలంగా అయిన సమయంతో ఏకీభవించాయి. రెండు భేదాలు మార్గదర్శకాలుగా పనికి వస్తాయి.

a) భాష మీద రాజకీయ అస్థిరత ప్రభావం చూపించినంతగా, రాజకీయస్థిరత చూపించదు. ఇచట పారస్పరికత లేదు. రాజకీయ సమత్వం భాషా వికాసాన్ని తగ్గించినప్పుడు, బాహ్యమయిననూ రూఢి అయిన కారణం అంతర్గతంగా ఉంటుంది. ప్రతికూలమైన ఫలితం కల అస్థిరత వ్యతిరేకంగా పనిచేస్తుంది. నుడికారాన్ని సాధ్యమయినంతమటుకు నిర్ణయించే (Immobility) స్థిరత్వం, పరోక్షంగా సామాజిక, రాజకీయ సమతాస్థితి మీద ఆధారపడిన బాహ్యకారణాలకు (న్యాయస్థానం, పాఠశాల, సంస్థలు, లేఖనాలు మొ॥ వాటి ప్రభావం) లోనై ఉంటుంది.

జాతీయ సమత్వంను రూపొందించిన ఏదో ఒక బాహ్యసంక్షోభం భాషా క్రమ వికాసాన్ని అవక్షేపిస్తే ఇది, భాష తన స్వతంత్ర స్థితిని చేరి నియతమార్గాన్ని అనుసరించడం వలననే జరుగుతుంది. ప్రాచీన కాలంనాటి లాటిన్ లో కనబడే స్థిరత్వం బాహ్య విషయాల మూలంగా వచ్చింది. ఎట్లయిననూ, కాలక్రమేణ అది లోనయిన మార్పులు, కొన్నినియత బాహ్య నియమ లోపం వలన తాముగా ఉత్పన్నమయినవే.

b) ఇచట మనం ధ్వన్యాత్మక దృగ్విషయం గురించే ప్రస్తావిస్తున్నాం. కాని భాష యొక్క ప్రతి మార్పును గురించికాదు. వ్యాకరణాత్మక మార్పులు స్పష్టంగా ఇటువంటివే. అవి ఎల్లప్పుడూ భావనా సంబంధులు కనుక వ్యాకరణవిషయాలు అధికంగా అవ్యవహిత మనోప్రతిఘాతం కల బాహ్యసంక్షోభాల చేత సులభప్రభావితాలు. కాని నుడికారాల ధ్వనుల ఆకస్మిక వికాసం దేశచరిత్రలోని సంక్షుభిత కాలానికి అనురూపంగా ఉంటుందనే నమ్మకానికి దిట్టమగు ఆధారంలేదు.

కాని ధ్వన్యాత్మక పరిణామాన్ని చూడక ఏ ఒక దశనయినా-స్థిరత్వం వంచక రీతిలో ఉన్న భాషలో సైతం ఉదహరించటం అసాధ్యం.

6) భాషాశాస్త్ర అధస్తరం కూడ ధ్వన్యాత్మక పరిణామాల

కారణంగా చెప్పబడింది. దేశీయ జనాభా ఆగంతుకులతో కలిసిమెలిసి పోవడం వలన కొన్ని మార్పులు కలుగుతాయి. ప్రొవెన్‌కల్ (Provençal) ఫ్రెంచ్‌ల (*langued'oc* మరియు *langued'oil*) మధ్యనున్న భేదం గాల్‌లోని రెండు భాగాల స్వదేశీయ కెల్టిక్ అంశం నందలి విభిన్న అనుపాతానికి, అనురూపంగా ఉంటుంది. లిగురియన్, ఎట్రూస్కన్ మొదలయినవాటి ప్రభావాన్ని, ఇటాలియన్‌లోని మాండలిక భేదాలను కనుక్కోవడానికి ప్రాంతాన్ని బట్టి ఈ సిద్ధాంతం ఉపయోగించటం జరిగింది. కాని మొట్టమొదట ఈ సంకేతం అరుదుగ లభించు పరిస్థితులను ఊహిస్తుంది. రెండవది. ప్రతివాడు ఎక్కువ విశిష్టంగా ఉండాలి. ఆదిమప్రజలు, తమ ఉచ్చారణలోని అలవాట్లను కొత్త భాషలోనికి దానిని అవలంబించిన తరువాత ప్రవేశపెట్టారా? ఇది అంగీకార యోగ్యమైనది అతి సహజమైనది. కాని జాతి మొదలగు వాటి అనిశ్చితశక్తులు అభినవం అయితే లోగడ వర్ణించిన లోటుపాట్లు తిరిగి కనబడతాయి.

7) చరమ వివరణ-నామ అననుగుణమయినది - సొగసు (fashion) లోని మార్పులతో ధ్వని పరిణామాలను పోలుస్తుంది. కానీ ఎవరూ ఈ మార్పులను వివరించలేదు, అని మనస్తత్వశాస్త్రజ్ఞుడికి సంబంధించిన అనుకరణ సిద్ధాంతాలపై ఆధారపడినదని మాత్రం మనకు తెలుసు. ఈ వివరణ, సమస్యను పరిష్కరించ లేకపోయినప్పటికీ, మరియొక గురుతర సమస్యలో అమరుటకు అవకాశంఉండి ధ్వన్యాత్మక పరిణామాలకు మనస్తాత్విక ఆధారాన్ని కల్పిస్తుంది. కాని ఈ అనుకరణకు అభిసరణ కేంద్రమేది? ధ్వని పరిణామాల లోను, సొగసుల మార్పులలోను ఇది నిగూఢ రహస్యం.

## 5. ధ్వని పరిణామాల ప్రభావం అపరిమితం

ధ్వని పరిణామాలు ఎంతవరకు యోగ్యములో నిర్ణయింప ప్రయత్నించినచో మనం అవ్యవహితంగా, అవి అపరిమితాలని, అగణ్యాలని చూస్తాం. అంటే అవి ఎక్కడ ఆగిపోతాయో ముందుగా చూడలేము. శబ్దాన్ని రక్షించగల తత్సంబంధమయినదేదో యున్నట్లుగా, అదికొంత మేరకే మారగలదని అనుకోవటం తెలివితక్కువ తనం. సంకేతితం కంటె విభిన్నమయిన భాషాసంకేతకం[2] (sign) యాదృచ్ఛికత ననుసరించి ధ్వని పరిణామాలుంటాయి.

ఒకానొక క్షణంలో శబ్దాల ధ్వనులు మార్పుకు లోనవుతాయని మనం సులువుగా చూడగలం. దాని వినాశనపు మేరను చూడగలం కాని ముందుగనే, ఎంతవరకు ఆశబ్దం అభిజ్ఞాయోగ్యమయినదో లేక అవుతుందో చెప్పటానికి అశక్తులం.

ఒకే అంత్యం గల ప్రతిశబ్దంవలె, ప్రాచీన ఇండోయూరోపియన్ **aiwom* (లాటిన్ *aevom*) ప్రాచీన జర్మానిక్‌లో aiwan, aiwa, aiw గా మారి

---

2. Signifier (సంకేతనం) అని అర్థం. చూడు మొదటి భాగం, అధ్యాయం 2, సంకేతాధికారత పరిణామశీలత.

నది. తరువాత aiw, సంయుక్తవర్ణం aiw ఉన్న ప్రతిశబ్దంవలె హైజర్మన్‌లో ew గా మారినది; తరువాత చివరదగు w, 'o' లోనికి మారటం, ēo గా పరిణమించి, అది ēo io గా మిగిలిన సమాన సామాన్యసూత్రాలకు అనుగుణంగా మారినది; అఖరుగా io, ie. je గాను నవీన జర్మన్‌లో je (das schönste అనునది ich *je* gesehen habe 'the prettiest that I have *ever* seen' (నేను చూచినంతలో అధిక రమ్యమైనది).

ఆరంభ కేంద్ర, అంత్యఫలముల దృక్పథం నుండి పరిశీలించినపుడు ఆధునిక శబ్దానికి, దాని మౌలిక అంశాలలో ఒకటయినా మిగిలి ఉండదు. వేరు వేరుగా చూసినపుడు ప్రతిమెట్టూ చూపే ప్రభావం సంపూర్ణంగా అసందిగ్ధంగాను, నియతంగానూ పరిమితంగానూ ఉంటుంది; సమిష్టిగా పరిశీలిస్తే, అపరిమితసంఖ్యలో మార్పులు జరుగుతాయనే భావాన్ని శబ్దం కలిగిస్తుంది. మొదటమారిన రూపాలను విడచి లాటిన్ calilum ని ఆధునిక ఫ్రెంచ్ šo తో లిఖితరూపం *chaud* (warm వెచ్చని') పోల్చి, తరువాత కొన్నిమెట్లు వెనుకకు చూపినట్లయితే ఇదేరకమైన పరిశీలన మనం చేయవచ్చు : *calidum, calidu, caldu,* cald, calt, *tsalt, tsaut* šaut, šot, šo. గ్రామ్య లాటిన్ **waidanju*→gẽ (gain లిఖితరూపం, లాభం), *minus*→mwẽ (moins 'less' తక్కువ లిఖిత రూపంలను పోల్చండి. *hoc illī* →wi (లిఖిత రూపం oui 'yes' అవును)లను పోల్చండి.

ధాత్వంశాలు, పరప్రత్యయాలు అనే భేదం లేకుండగ, అన్నిరకాల సంకేతాలను ప్రభావితం చేయడంలో, ధ్వని పరిణామం అపరిమితంగానూ, అగణ్యంగానూ ఉంటుంది. ఇది నిజంగ ప్రాగ్భవం (priori) కాక తప్పదు, ఎందుకంటే వ్యాకరణం జోక్యం కల్పించుకొంటే ధ్వని విషయం, ఏకకాలిక విషయంతో మిశ్రితమవుతుంది. అది మౌలికంగా అసంభవం. ఈ అర్థంలో శబ్దాల క్రమవికాసాల స్వాభావిక అంధత్వాన్ని గురించి మాట్లాడగలం.

ఉదాహరణకు, లాటిన్‌లో n తరువాత వచ్చే s, వ్యాకరణ విలువ లేని చోటగు *khānses* 'geese బాతులు' menses 'months నెలలు' khênes mênes లలోనే కాక అనిర్దిష్టకాలం (aorist) ను గుర్తించు **etensa*, **ephansa* (éteina, é*phēna* మొదలగు) క్రియా రూపాల్లో కూడ లోపిస్తుంది. రణనంలోవిభేదం అనేక ప్రత్యయాంతాలను తెలిపినా మధ్య హైజర్మన్‌లోని అనుతానాచ్చులు (Post-Tonic vowels) *i, e, a, o* లు నియతంగా e గా మారాయి. (gibil→Giebel), *meistar*→*Meister* అవుతాయి. ఈ విధంగానే ద్వితీయా ఏకవచనం *boton*. షష్ఠి, చతుర్థీ ఏకవచనం *boten, boten* లోకి మేళవించడం జరిగింది.

ధ్వని పరిణామాలు, ఒక అంతరాయంచే నిలపివేయబడకపోతే ఈ విధంగా వ్యాకరణ రచనలో ప్రగాఢ సంక్షోభాలను కలిగిస్తాయి. ఇది తరువాత అధ్యాయానికి విషయం కాబోతుంది.

అధ్యాయం - 3

# క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు

(Grammatical Consequences of Phonetic Evolution)

## 1. వ్యాకరణబంధ విచ్ఛేదన (The breaking of the grammatical bond)

రెండు లేదా అంతకు మించిన పదాలను కలిపే వ్యాకరణబంధం యొక్క విచ్ఛేదన ధ్వని దృగ్విషయం ప్రథమ పర్యవసానాల్లో ఒకటి. తత్ఫలితంగా ఏ శబ్దమూ మరొక దాని నిష్పాదకం అనీ ఇక అనుకోనను.

*mansiō* - **mansiōnāticus*

*maison* - 'house ఇల్లు' || *ménage* "house keeping గృహ నిర్వహణ". సమాజంలోని వ్యవహర్తల సామూహిక దృష్టికి **mansiō - nāticus* అనేది *mansiō* నుంచి నిష్పన్నమైనట్లు మొదట తోచింది; తరవాత ధ్వని విపర్యయాలు వాటిని వేరు చేసినాయి. అటువంటిదే.

(*vervēx — vervēcārius*)

గ్రామ్య లాటిన్ *berbīx - berbīcārius*

*brebis* 'ewe మేకపిల్ల' ||*berger* 'shepherd గొల్లవాడు'

వేర్పాటు సహజంగా విలువ మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది, కొన్ని నిర్దిష్ట ప్రాంతీయ భాషలలో *berger* అంటే 'a herder of oxen పశువులు కలవాడు' అనే నిర్దిష్టార్థం.

ఇతర ఉదాహరణలు:

*Grātiānopolis* - *grātiānopolitānus* ||| *decem* - undecim

*Grenoble* || *Grésivaudan* |||||||| dix 'ten పది' || onze eleven పదకొండు' గోథిక్ *bītan* 'bite' కరచుట - bitum, we have bitten మేము కరచితిమి - *bitr* 'bitter, biting' అనునది ఇటువంటి ఉదాహరణమే. ఒక ప్రక్క t, *ts*(z) అవడం వలన వేరొక ప్రక్క సంయుక్తాక్షరంని అట్లానె ఉంచుకోవటంవలన పశ్చిమ జర్మనీలో *bizun, bizum* || *bitr* ఉండేవి.

దానికి తోడు, ధ్వని క్రమవికాసం ఒకే శబ్దం యొక్క రెండు విభక్తి (inflected) రూపాల మధ్యనున్న సామాన్య సంబంధాన్ని విడదీయవచ్చును. ఉదాహరణకు, ప్రాచీన ఫ్రెంచ్‌లో *comes - comitem* అనేవి *cuens* ||

*comte, ba-rõ - barõnem* ⟶ *ber* || *baron, Presbiter - Presbiterum* ⟶ *Prestre* || *Provoire* అయినవి.

లేనిచో అంత్యం రెండుగా చీలవచ్చును. మూల-ఇండో-యూరోపియన్‌లో ద్వితీయావిభక్తి ఏకవచనాలన్నీ ఒకే అంత్య *-m* గుర్తుగాగలవి *$^{*}$ek$_1$ wom, $^{*}$owim, $^{*}$p$_o$dm, $^{*}$māterm* మొదలైనవి)[3] లాటిన్‌లో ఈవిషయంలో చెప్పుకోతగ్గ పరిణామం లేదు. కాని గ్రీక్‌లో నాదధ్వని (sonant) వ్యంజన అనునాసికలను భిన్నంగా చూడటమే. *póda, matera* లకు విరుద్ధంగా *híppon, ó*(w)in అనే విభిన్న శ్రేణుల రూపాలను సృష్టించింది ; ద్వితీయా బహువచనం సదృశవిషయాన్ని ప్రకటిస్తుంది(*híppous, pódas*).

## 2. శబ్దనిర్మాణ క్రమ లోపం (Effacement of the structure of words)

ధ్వన్యాత్మక పరిణామాల వేరొక వ్యాకరణసంబంధమైన ఫలితం ఏమంటే శబ్ద విలువను నిర్ణయించటానికి సహాయంచేసిన విభిన్న భాగాలు అవిశ్లేషణీయాలు. శబ్దం అవిభాజ్యమయిన సమిష్టిరూపం అవుతుంది. ఉదాహరణలు . ఫ్రెంచ్ *ennemi* 'enemy శత్రువు' (లాటిన్ *in-imīcus-amīcus*); లాటిన్ *perdere* (పూర్వతర older *per-dare - dare*), *amiciō* (ambjaciō-jaciōలకు); జర్మన్ *Drittel* (*drit-teil*-Teil కు).

వ్యాకరణ బంధాల విచ్ఛేదనకు పలువిషయాలలో స్పష్టంగా శబ్దనిర్మాణ లోపం సంబంధించి ఉంటుంది. (వ్యాకరణబంధ విచ్ఛేదన చూడు) ఉదాహరణకు, *ennemi* అవిశ్లేష్యం అనిచెప్పటం, సామాన్యమగు *amīcus* నుండి వచ్చిన *in-imīcus* లో భాగాలవలె దాని భాగాలు ఇక మీదట పోల్చబడవు అని చెప్పటమే.

*amīcus-inimīcus*

*ami* || *ennemi* :

ఈ సూత్రం దీనికి సదృశమైనది

*mansiō - mansiōnāticus*

*maison* || *ménage*

*dix* || *onze* కు విరుద్ధంగా *decem-undecim*

ప్రాచీన (classical) లాటిన్‌లోని *hunc, hanc, hāc* మొదలైన సామాన్యరూపాలు *han-ce, hon-ce, ha ce* మొదలైన వాటికి (శిలాశాసన రూపాలచే ప్రమాణీకృతాలు) చెందుతాయి, అవి సర్వనామానికి *-ce* అర్థకంతోగల సంయోజనా ఫలితం.

ఒకప్పుడు *hon-ce* మొదలైనవి ec-ce మొదలైన వాటితో పోల్చ

3. లేక-n ? చూడు మొదటిభాగం అధ్యాయం 3 స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం

దగ్గియుండేవి కాని 'e' లోపల సంభవించిన తరువాత సాదృశ్యం అసంభవం అయింది; *hunc,* hanc, hãc మొదలైన వాటిని అంశాలు ఇకపై విభిన్నాలు (distinct) కావు అని చెప్పడానికి ఇది మరొక పద్ధతి.

ధ్వని క్రమ వికాసం విశ్లేషణాన్ని మొదట మరుగు పరచి, తరువాత పూర్తిగా అసాధ్యం చేస్తుంది. మూల ఇండో యూరపియన్ లోని నామవాచకాల విభక్తి రూపం చర్చనీయాంశం.

మూల-ఇండో-యూరోపియన్ రూప నిష్పత్తి ఈ విధంగా ఉండేది. ప్రథమా ఏకవచనం **pod-s* ద్వితీయా **pod-m,* చతుర్థ **pod-ai,* సప్తమీ **pod-i* ప్రథమా బహువచనం **pod-es* ద్వితీయా ** pod-ns* మొదలైనవి. మొట్టమొదట $ek_1$-*wos* విభక్తి ఒకేరకంగా ఉండేది. **ek wo-s**$ek_1$ *wom,* *$ek_1$ *wo-ai,* *$ek_1$ *wo-i,* *$ek_1$ *wo-es,* *$ek_1$ *wo-ns,* మొదలైనవి; ఆదశలో *Pod- ఎంతసులువుగా ప్రత్యేకించబడెనో, $ek_1$, wo-కూడ అంతియే. కాని అచ్చంకో చాలు తరువాత, చతుర్థిలో *$ek_1$ *wōi* సప్తమిలో *$ek_1$ woi, ప్రథమా బహువచనంలో *$ek_1$ wōs లను ఇచ్చుచు, ఆ స్థితిని మార్చినది. అక్షణంనుండి ధాత్వంశమగు *ek, wo-యొక్క స్ఫుటత్వం స్థిరబడి, విశ్లేషణం పరిహార్యమైనది. ఇంకను తదుపరి, ద్వితియావిభక్తుల (చూడు మూడోభాగం. అధ్యాయం 3, క్రమ ధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు) మధ్యనున్న విభేదం వంటి క్రొత్తమార్పులు మౌలికస్థితియొక్క ఆఖరిజాడను గూడ ప్రక్షాళితం చేసినవి. క్సెనోఫన్ (xenophon) సమకాలికులు మూలం బహుశా *hipp-* అనియూ, ప్రత్యయాత్మక అంత్యాలు అచ్చులు అనియూ *ek,wo-s, *Pod-s వంటి శబ్దాల అంత్యాలు భిన్నంగా ఉండేవి, అనే ఉద్దేశం కలిగి ఉండేవారు. ఇంకొకచోట వలెవికృతిలో కూడ విశ్లేషణతో సంబంధించినదంతయూ వ్యాకరణాత్మక బంధాలను సడలించడానికి తోడ్పడుతుంది.

## 3. ధ్వని జంట మాటలు లేనేలేవు

మనం పరిశీలించిన రెండు విషయాలలో (1, 2 భాగాలు) క్రమ వికాసం, మౌలికంగా వ్యాకరణాత్మకంగా సంయోగించిన రెండు పదాలను ధాతుగతంగా వేరు చేసింది. ఈ దృగ్విషయం, నిరూపణలో తీవ్ర పొరపాటు ఉత్పన్నం చేయవచ్చు. గ్రామ్య లాటిన్‌లోని barō, borōnem సాపేక్ష (relative) ఏక రూపతను, పురాతన ఫ్రెంచ్‌లోని *ber : baron* ల అసాదృశ్యాన్ని పరిశీలించిన మీదట, మౌలికమగు ఒకే ఒక అంశం (bar-) విభిన్న పథముల అభివృద్ధిని గాంచి రెండు రూపాలను ఉత్పన్నం చేసింది అనడంలో సామంజస్యం లేదా? లేదు. ఎందుకంటె ఒకే అంశం, ఒకే కాలంలో ఒకే స్థలంలో రెండు విభిన్న పరివర్తనాలకు లోనవలేదు; అది ధ్వని పరిణామ నిర్వచనానికే విరుద్ధం. ధ్వనిక్రమ వికాసం ఒక రూపానికి ఆదేశంగా రెండు రూపాలను సృజించలేదు.

నా సిద్ధాంతానికి విరుద్ధంగా ఉత్పన్నమవడానికి వీలగు, ఉదాహరణల పద్ధతిలో ప్రవేశ పెట్టబడిన అభ్యంతరాలు ఇక్కడే ఉన్నాయి.

*collocāre* అనేది *coucher* (sleep నిద్ర) ను ఇంకా *colloquer* 'place చోటు' ను రూపొందించినదని కొందరు అనవచ్చును. కాని, అది *coucher* నే రూపొందించింది; *colloquer* అనేది లాటిన్ నుండి విద్యా వంతులు ఎరువు తెచ్చుకొన్నదే (*rançon* 'ransom' జామీను *rédemtion* 'rédemption నిష్క్రమం').

*cathedra* రెండు ప్రామాణిక ఫ్రెంచ్ శబ్దాలను - *chaire* 'pulpit పీఠం', ఇంకను *chaise* 'chair' కుర్చీలను - రూపొందించింది అనేది మరియొక అభ్యంతరం కావచ్చు. *chaise* అనేది మాండలిక రూపం అనే విషయాన్ని మరచిపోయేము. పెర్షియన్ మాండలిక భాష అజ్మధ్య *r* ను 'z' గా మార్చింది. ఉదాహరణకు, వ్యవహర్తలు *pere* 'father తండ్రి' *mere* 'mother తల్లి' లను *pese*, *mese* లని వ్యవహరిస్తారు; సాహిత్యంలోని ఫ్రెంచ్ దేశీయమగు రెండు ప్రతిరూపాలను మాత్రమే నిలుపుకుంది; అవి ఏమంటే *béryl* 'beryl' 'ఆకు పచ్చరాయి' నుండి ఉత్పన్నమయిన *bérscles* 'Spectacles కళ్లద్దాలు' యొక్క జంట పదం *besicles*, *chaise*. ఫ్రెంచ్‌లో వాడుకలోనికి వచ్చినటువంటిన్ని *réchappe* one who has (voluntarily) escaped (from confinement) యాదృచ్ఛికంగా (బంధనం నుండి) తప్పించుకొనిన వాడుకు విరుద్ధంగా నిలచినటువంటి పికార్డ్ రిస్కేప్ (Picard rescape) one who has escaped (death or injury) 'చావునుండి గాని గాయం నుండి గాని తప్పించుకొనినవాడు.' విషయంలో ఇదియే సత్యం. *cavalier*, *cavalcade* లు ఇటాలియన్ నుండి ఎరువు తెచ్చుకొనినని కనుకనే ఫ్రెంచ్ *cavalier* 'rider స్వారిచేయువాడు', *ehevauchee* distance traversed దాటిన దూరం అనేవి ప్రక్క ప్రక్కనే ఉంటాయి. ఫ్రెంచ్‌లో *chaud* 'warm వెచ్చని' గా, ఇటాలియన్‌లో *caldo* గా మారిన *calidum* యొక్క వికాసం ముఖ్యంగా ఇటువంటిదే. ముందుచెప్పబోవు ఉదాహరణలన్నీ ఆదానాలకు సంబంధించినవే.

లాటిన్ సర్వనామం *mē*, ఫ్రెంచ్‌లో *me*, *moi* అను [*il*] *me voit* 'ho sees me వాడు నన్ను చూస్తున్నాడు' మరియు *c'est moi quil voit* (it's me that he seen వాడుచూసేది నన్నే) అనే రెండు రూపాలుగా మారుతుందనే అభ్యంతరానికి ఇది జవాబు; ఊనిక లేని లాటిన్ *mē*, me గాను ఊనికగల mē moi గాను మారేయి; ఊనిక ఉండటం లేకపోవటం అనేది ఇపుడు *mē* ను *me, moi* గా మార్చిన ధ్వని సిద్ధాంతాల మీదగాక, వాక్యంలో శబ్ద ప్రమేయం మీద ఆధారపడుతుంది; అది వ్యాకరణాత్మక ద్వంద్వం ఇట్లే జర్మన్, **ur* ఊనిక ఉన్నపుడు *ur* గా ఉండిపోయి తానపదం (Pretonic) అయినపుడు *er* అగును. (*urlaub, erlauben*); కాని స్వరప్రమేయం స్వయంగా, *ur* ను

నియమంతోను కలసి ఉన్నది. చివరగా, మొదటి ఉదాహరణకు తరగ ఎస్త *ba'rō* : *barōnem* జతలోని రూపస్వర భేదాలు స్పష్టంగా ధ్వనిపరిణామాలకు ప్రాక్తనములే.

నిజానికి, ధ్వని జంటపదాలు లేవు. శబ్దాల క్రమవికాసం పూర్వవిభేదాలను ధృడపరుస్తాయి. ఎక్కడయితే ఈ ఏ భేదాలు బాహ్యామగు కారణజన్యములు కావో (ఎరువు శబ్దాలలోవలె), అవి, నిరపేక్షంగా ధ్వని పరిణామాలకు సంబంధించినటువంటి వ్యాకరణాత్మకం, ఏకకాలికం అగు ద్వంద్వతలను వివక్షిస్తాయి.

## 4. పర్యాయ రూపత (Alternation)

భేదకమూలకాలు (*-ezō*, *cn*) సాదృశ్యానికి బాగుగ సరికావు కనుకనో, లేక ఏ ఇతర జతయూ సమాంతర ప్రతియోగితను ఈయదు. కనుకనో, *maison* : *ménage* వంటి రెండు శబ్దాలు వాటి భేదానికి బాధ్యత దేనిదో కని పెట్టు ప్రయత్నం చేయటానికి ఎన్నడూ ప్రలోభింపచేయవు. కాని సంబంధులగు రెండు శబ్దాలు సులభంగా ప్రత్యేకించదగు ఒకటో రెండో మూలకాలలో భేదించటం తరచు సంభవిస్తుంది. అటువంటి జతల శ్రేణులలో అదే భేదం నియతంగా పునరావృతం అవుతుంది. ధ్వని పరిణామాల పాత్రకల వ్యాకరణాత్మక విషయాలలో గురుతమము, అతి సాధారణము అగు పర్యాయ రూపత ఇదియే.

ఫ్రెంచ్‌లో వివృతాక్షరంలోని ప్రతిలాటిన్ *ō*, ఊనిక కలిగినపుడు *eu* గాను, తానముందు *ou* అగును; ఇది (భేదాత్మకమగు, నియత పరివర్తనశీలయగు అంశాన్ని వేరుచేయటం సులభం అయేచోట) *Pouvons* '(we) can మేముగలము' : *Peuvent* '(they) can వారుగలరు', *oeuvre* 'work పని' : *ouvrier* 'worker పనిచేయువాడు', *nouveau* : *neuf* 'new క్రొత్త' వంటి జతలను, ఉత్పన్నంచేస్తుంది. లాటిన్‌లోని రేఫీకరణం, *gerō* ను *gestus* తోను *oneris* ను *onus* తోను *maeor* ను *maestus* తోను తదితరాలకు పరివర్తనం కలిగిస్తుంది. జర్మానిక్‌లో స్వరస్థానాన్ని బట్టి *s* వేరొక విధంగా చూడబడటం వలన మధ్య హై జర్మన్‌లో *ferliesen* : *ferloren* *kiessen* : *gekoren*, *frieson* : *gefroren* మొదలైనవి కలవు. మూలఇండో - యూరోపియన్ *e* లోపం ఆధునిక జర్మన్ ప్రతియోగాల్లో ప్రతిబింబించింది. *beissen* : *biss*, *leiden* : *litt*, *reiten* : *ritt* మొదలైనవి.

పైన చెప్పిన అన్ని ఉదాహరణంలోను ప్రభావితమయిన భాగం ధాతుగత అంశమే. కాని శబ్దంలో భాగాలన్నిటికి ఇటువంటి ప్రతియోగాలు ఉండవచ్చు. ఉదాహరణకు, ధాత్వంశం యొక్క ప్రథమభాగ రచననుసరించి వివిధ రూపాలను పొందే ఉపసర్గకంటె సాధారణమైన భాగం ఇంకొకటి లేదు. (గ్రీక్ *apo - didōmi* ; *ap - érchomai*, ఫ్రెంచ్ *inconnu* 'unknown తెలియనిది

inutile 'useless నిరుపయోగం అగు'). ఆఖరి విశ్లేషణలో ధ్వన్యాత్మక ఆధారాన్ని తప్పక కలిగియున్న ప్రాచీన-ఇండో-యూరపియన్ పర్యాయరూపత *e : o* అధిక సంఖ్యాకమగు పరప్రత్యయ అంశాలలో కనిపిస్తుంది. (గ్రీక్ *hippos : hippe, pher-o-men ; pher-e-re, gé n-os : gen-e-os,* **genes-os,* కొరకు మొదలైనవి). పురాతన ఫ్రెంచ్, తాలవ్య పరమగు స్వరిత లాటిన్ *a* ను విశిష్ట దృష్టితో చూస్తుంది; అధిక సంఖ్యాకప్రత్యయాత్మక అంతాలలో ఇది *e : ie* పర్యాయ రూపతతో ఫలిస్తుంది. (*chant-er : jug-ier, chant–e : jug–ie, chant-ez : jug–iez* మొదలైనవి)

రెండు నిర్దిష్ట ధ్వనుల మధ్యను లేదా ధ్వనుల సమూహం మధ్యను ఉనికిని కలిగియుండి, సహరూపాల రెండు శ్రేణుల మధ్య నియతంగా వివరిస్తున్న అనురూపతగా పర్యాయరూపత (Alternation) ను నిర్వచించారు.

కేవలం ధ్వన్యాత్మక పరిణామాలే జంట పదాలను వివరించవు; అవి స్పష్టంగా పర్యాయరూపతకు ఏకైక నిమిత్తమూ కావు, ప్రధానకారణమూ కావు లాటిన్ *nov* –, ధ్వన్యాత్మకపరిణామం మూలంగా *neuv* '- *nouv* (ఫ్రెంచ్ *neuve, nouveau*) అయినదని అనినవాడు, భావనా ఐక్యతను రచించుచుండి, పూర్వస్థితమగు ఏకకాలిక ద్వంద్వమును గమనించలేకపోయెను. *nov-us* మరియు *nov-ellus* అను రెండింటిలోని *nov* – యొక్క భిన్నస్థితి, ధ్వని పరిణామానికి పూర్వగామి, స్పష్టంగా వ్యాకరణాత్మకమైనది. (*barō* : *barōnem*). పర్యాయ రూపతను జనింపచేసి, దానిని సుసాధ్యం చేయునది ఏకకాలిక ద్వంద్వమే. ధ్వని దృగ్విషయం ఏ ఐక్యతనూ ఛేదించలేదు : సహపదాలు మధ్యనున్న ప్రతియోగాన్ని. కొన్ని నిర్దిష్ట శబ్దాలను విడచిపెట్టి, మరింత స్పష్టం మాత్రంచేసింది. ధ్వనులు పర్యాయ రూపతా భావాన్ని రచిస్తాయి కనుకనూ, వాటి పరివర్తనల ద్వారా ఉత్పత్తిలో పాత్ర వహిస్తాయి కనుకనూ చాలామంది భాషాశాస్త్రజ్ఞులు అభిప్రాయపడినట్లు పర్యాయ రూపత ధ్వనిసంబంధి అని తలచటం ఒక పొరపాటు . విషయమేమిటంటే, పర్యాయ రూపతను దాని ఆరంభ కేంద్రంనుండి అయినా, చివరి ఫలితం నుండి అయినా గాని పరిగణిస్తే, అది ఎల్లపుడూ వ్యాకరణాత్మకమూ, ఏకకాలికమూ అని తెలుస్తుంది.

## 5. పర్యాయ రూపతా సూత్రాలు (Laws of Alternation)

పర్యాయ రూపత, సూత్రాలలోనికి కుదించబడగలదా? అయితే ఆ సూత్రాల స్వభావం ఏమిటి?

ఆధునిక జర్మన్ లో తరచు సంభవించు *e* : i అనే పర్యాయ రూపతను తీసుకోండి. ఉదాహరణలనన్నిటినీ ఏకీకృతం చేసి, అవివిక్తంగా పరిగణిస్తే (*geben : gibt, feld : gefilde, wetter : wittern, helfen : hilfe, sehen : sieht* మొదలైనవి) మనం ఏ సాధారణ నియమాన్ని రూపొందించలేము. కాని ఈ రాశి నుండి *geben : gibt* అనే జతను వెలికి తీసి *sehelten : sehilt, helfen : hilft-nehmen.*

*iimmt* వంటి వాటితో ప్రతియోగం కూర్చితే పర్యాయ రూపత కాలాల, పురుషాల విభేదాలతో ఏకీభవిస్తుంది అని గమనిస్తాము. *lang* : *Länge, stark*: *'tärke, hart* : *Härte* మొదలైన వాటిలో విశేషాలనుండి విశేష్యాల రూప ఘట ఎనలో; *Hand* : *Hände, Gast* : *Gäste* మొదలైన వాటిలో, ఇంకా జర్మనీ ిద్యార్థులు అవశ్రుతి (ablaut) గా వర్గీకరించే అనేక విషయాల్లోకూడ బహు రూప సాధనలో (*finded* : *fand*, లేదా *finden* : fund, *binden* : *band* లేదా *binden* : *Bund, schiessen* : *schoss* : *schuss, fliessen* : *floss* : *fluss* మొదలైనవి) ఈ విధమైన ప్రతియోగిత కనిపిస్తుంది. వ్యాకరణాత్మక ప్రతియోగంతో ఏకీభవిస్తున్న అవశ్రుతిగాని ధాత్వంశ అజాత్మక పరిణామంగాని (radical vocalic variation) పర్యాయ రూపతకు ప్రధాన ఉదాహరణ; కాని అది ఏ విశేషగుణం చేతనూ సాధారణ దృగ్విషయంనుండి వివక్తం కాలేదు.

తరువాత, సాధారణంగా, పర్యాయరూపత అనేక పదాలమధ్య నియతంగా వ్యాప్తిచెంది ఉండి ప్రమేయం, వర్గం లేదా నిశ్చయం యొక్క ముఖ్య ప్రతియోగంతో ఏకీభవిస్తుంది. పర్యాయరూపతా వ్యాకరణ సూత్రాలను చర్చింప సాధ్యమే కాని ఈ సూత్రాలు నిగూఢమైన ధ్వని విషయాల ఆకస్మిక, ఫలితం మాత్రమే ప్రతియోగమైన మూల్యం (opposition of value) కలపదాల రెండు శ్రేణుల మధ్య నియత ప్రతీయోగాన్ని ధ్వనివిషయాలు సృజించినపుడు, మనస్సు స్థూలభేదాన్ని గ్రహించి, దానికి ప్రాధాన్యతనిచ్చి, దానిని భావనా భేదవాహకంగా చేస్తుంది (చూడు మొదటిభాగం అధ్యాయం 3 స్థితిశీల వికసనశీల భాషాశాస్త్రం). అన్ని ఏకకాలిక సూత్రాల (laws), వలె పర్యాయ రూపతా సూత్రాలు కూడ సామాన్య నిర్మాణ నియమాలు; అవి ప్రార్థనాద్యర్థకములు గావు. చాలమంది అభిప్రాయపడ్డట్టు *Nacht* లోని *a* బహువచన *Nächte* లోని ä గా మారుతుంది అనటం పూర్తిగా తప్పు. ఎందుకంటే ప్రార్థనాద్యర్థక నియమంతో నియమితమైన పరివర్తన, ఒక పదానికి, తరువాత దానికినీ మధ్య వస్తుందనే భ్రాంతిని ఇది కలిగిస్తుంది. ధ్వని క్రమవికాసంనుండి ఉత్పన్నమయే రూపాల సామాన్య ప్రతియోగిత గురించే మాట్లాడుతున్నాం, ఒకే ధ్వని భేదాన్ని చూపించే కొత్తజంటలను రూపసామ్యం (తరువాత ఆరవ అధ్యాయంలో పరిగణించటం జరుగుతుంది) సృష్టించవచ్చు. (Kranz : Kränze, Gast Gäste వంటి రీతిలోనిది). వాడుకను మార్చువరకూ దానిని నియమితం చేసే ఒక సూత్రంవలె ఈ సిద్ధాంతం అనువర్తించేటట్లు కనిపిస్తున్నది. కాని భాషలో ఈ ప్రస్తారాలు (permutation), పరస్పర విరుద్ధాలగు సామ్యసంబంధాలకు ఆశ్రితాలు అని గుర్తిస్తాం. అటువంటి సూత్రాలు ఎపుడూ అనిశ్చితాలు అనియూ ఏకకాలిక న్యాయ నిర్వచనానికి సరిగ్గా అమరుతాయనియూ చూపటానికి ఇది చాలును.

ఒకొక్కపుడు పర్యాయ రూపత యొక్క ధ్వని కారణం ఇంకనూ స్పష్టంగా ఉంటుంది. పూర్వ-హైజర్మన్‌లో, ఉదాహరణకు, పర్యాయ రూపతా

సూత్రాలులో పేర్కొనబడిన జంటలకు *geban* : *gibit*, *feld* : *gefildi* మొదలైన రూపాలు ఉండేవి. ఆ దశలో *i* పరమగు నపుడల్లా ధాత్వంశం స్వయంగా *e* కు బదులు *i* తో కనబడేది కాని ఇతర సందర్భాలల్లో *e* తో కనబడేది. లాటిన్‌లోని *faciō* ; *conficio*, *amius* : *inimicus*, *facilis*: *difficilis* మొదలైన వాటి పర్యాయ రూపత ఇల్లే; వ్యవహర్తలు ఈ విధంగా వ్యక్తం చేసి ఉండేటటువంటి ధ్వని నిబంధనతో సంబంధించి ఉంది : *faciō*, *amicus* వంటి శబ్దాల *a*. అదే కుటుంబంలోని శబ్దాల మధ్యాక్షరాలలోని *i* తో వికల్పిస్తుంది.

కాని అన్ని వ్యాకరణ సంబంధి న్యాయ్యాలవలె, ముందు చెప్పబోవు ధ్వని ప్రతియోగితలు, ఈ రకమైన పరిశీలనలనే సూచిస్తాయి : అవి ఏక కాలికాలు. దీనిని మరచిపోవటం చెప్పిన నిర్దేశం (చూడు మొదటిభాగం అధ్యాయం 3 స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం) లో పొరపాటు చేయ సాహసించుటయె. *faciō*, *conficio* వంటి జంటను ఎదుర్కొని, సహపదాల మధ్యనున్న సంబంధాన్ని భిన్నకాలిక విషయం యొక్క అనుక్రమిక పదాలను బంధించి ఉంచే సంబంధాన్ని పొరపడడం నుండి తప్పక రక్షించుకోవాలి (*confacio* - *conficio*) ధ్వని భేదం, ఇప్పటికీ ఆ జంటలో స్పష్టం కనుక వాటిని గురించి మనం పొరపడ ప్రలోభించవచ్చు కాని ధ్వని విషయం భూతకాలానికి చెందుతుంది; వ్యవహర్తలకు ఏకైక ఏకకాలిక ప్రతియోగం ఉంటుంది.

పర్యాయ రూపతయొక్క ధృఢమగు వ్యాకరణాత్మక స్వభావాన్ని గురించి ఏమి చెప్పటం జరిగిందో దానిని ఇదంతా బలపరుస్తుంది. కొన్ని విధాల్లో సరిపోయే ప్రస్తారం అనే శబ్దం పర్యాయ రూపతకు ఉపయోగించబడుతుంది' కాని ఇది ధ్వని పరిణామాలకి తరచు అనువర్తితం అవటం వల్లనూ కేవలం స్థితి ఉన్నచోట చలనం అనే తప్పు అభిప్రాయాన్ని సూచించటం వల్లనూ దీనిని విడిచిపెట్టాలి.

## 6. పర్యాయరూపత, వ్యాకరణబంధం

శబ్దాల రూపాన్ని మార్పుచేస్తూ శబ్దాలను కలిపే వ్యాకరణ బంధాలను ఛేదించటానికి ధ్వని క్రమవికాసం ఎలాగ కారణమనవచ్చునో మనం చూసేం కాని ఇది *maison* : *ménage*, *Teil* : Drittel వంటి పృథక్కృత జంటల విషయాలలో మాత్రమే గాని పర్యాయ రూపతతో కాదు.

రెండు అంశాల యొక్క ఏ స్వల్పమైన నియత ధ్వని సంబంధ ప్రతియోగం అయినా వాటి మధ్య బంధాన్ని స్థాపించవచ్చునని మొదటినుండి స్పష్టమే. e, i గా పరివర్తన చెందటం చూడటానికి వ్యవహర్తలు అలవడినారు కనుక *wetter* స్వాభావికంగా *wittern* తో సంబంధంకలిగి ఉంది. ధ్వని సంబంధి ప్రతియోగాల్ని నియమిస్తూన్న సాధారణన్యాయం ఒకటి ఉన్నదని వ్యవహర్తలకు తెలియగనే సాంప్రదాయిక అనురూపత, వారి ఆసక్తి తనమీద ప్రవర్తింప చేసుకోట్నంలోన్నూ, వ్యాకరణ బంధనాన్ని సడలించటానికి కాక బిగించటానికి

సహాయంచేయటంలోనూ హేతుబద్ధంగా ఉంటుంది. జర్మన్ అవశ్రుతి, స్వర సంబంధి మార్పులపై ధాత్వంశం యొక్క గుర్తింపులను ఈ విధంగానే బలపరుస్తుంది. (చూడు, మూడో భాగం. 3 క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు)

కేవల ధ్వని సంబంధి వ్యవస్థితికి సంబంధించిన అంతముఖ్యంకాని పర్యాయ రూపతల విషయంలో కూడా ఇదేవిధంగా జరుగుతుంది. ఫ్రెంచ్‌లో పూర్వ ప్రత్యయమగు re-(rependre 'retake మరల తీసుకొనుట' *regagner* 'regain తిరిగి పొందుట', retcucher 'retouch తిరిగి తాకుట' మొదలైనవి) అచ్చుకు పూర్వమందు r గా పరిక్షీణతను పొందుచున్నది (rouv rir reopen తిరిగి తెరచుట', *rachcter* 'buy back అమ్మినదే తిరిగి కొనుట' మొదలైనవి). ఇదేవిధంగా, అవే పరిస్థితులలో, జ్ఞాత ప్రభవమయినా (learned origin) ఇంకనూ సజీవమగు in- పూర్వప్రత్యయంకు రెండు స్పష్టమగు రూపాలు కలవు. ẽ (in*connu* unknown తెలియనిది' *indigne* 'unworthy' తగనిది', *invertebre* 'innvertebrate చంచలమతి' మొదలయినవాటిలోనూ) (inavouable 'inadmissible అంగీకరించని', *inutile* 'useless పనికిరాని' *inesthetique* 'unaesthetic మొదలైన వాటిలోనూ)-అర్థప్రమేయాలు ఏకరూపంగా అవగాహితం అవుతాయి కనుకనూ, ఏ రూపాన్ని ఎక్కడ ప్రయోగించాలో భాష నిర్ణయించింది కనుకనూ ఈ విభేదం భాషైక్యతకు ఏవిధంగానూ భంగం వాటిల్లనీయదు.

## అధ్యాయం 4

# సామ్యం

### 1. నిర్వచనం, ఉదాహరణలు

ధ్వని క్రమవికాసం ఉపరోధశక్తియని ఇపుడు స్పష్టమయినది. పర్యాయ రూపతలను సృజించని చోట అదిశబ్దాల మధ్యనున్న వ్యాకరణ సంబంధులగు బంధాలను సడలించటానికి దోహదం చేస్తుంది; రూపాల మొత్తం సంఖ్యా నిరుపయోగంగా వృద్ధి పొందించి; సాధారణ నిర్మాణ క్రమాల్లో వర్గీకృత రూపాలపై ధ్వని పరిణామ జనిత అనియతత్వాలు విజయం సాధించే మేరకు భాషారీతి అస్పష్టమున్నూ, సంకీర్ణమున్నూ అగును; ఇంకొక విధంగా చెప్పాలంటే, యత్తదర్థక యాదృచ్ఛికతపై, అనన్య సంబంధ యాదృచ్ఛికత విజయం సాధించేవరకూ భాషారీతి అస్పష్టమున్నూ, సంకీర్ణమున్నూ అగును (చూడు

రెండో భాగం అధ్యాయం 6 భాషారీతి)

అదృష్టం కొలది, సామ్యం ధ్వని పరివర్తనా ఫలితాన్ని సమీకృతం (counterbalance) చేస్తుంది. శబ్దాల బాహిరంగకమగు సామాన్య అధ్వన్యాత్మక పరివర్తనలు అన్నియూ, సామ్యం వలన సంభవించినవియే.

సామ్యం ఒక నమూనానూ, దాని నియత అనుకరణనూ ఊహిస్తుంది. ఒక నిర్దిష్ట సూత్రాన్ని అనుసరించి ఒక నమూనా రూపం మీదనో, అనేక రూపాల మీదనో తయారయిన రూపమే తుల్యారూపాత్మక (ఆనుషంగిక రూపం (analogical form),

ఉదాహరణకు, లాటిన్ *honor* యొక్క ప్రథమా విభక్తి రూపం తుల్యారూపాత్మకం. వ్యవహర్తలు మొదట *honōs : honōsem* అనియూ తరువాత s యొక్క రేఫీకరణం ద్వారా *honōs : honōrem* అనియూ వ్యవహరించిరి. ఆ తరువాత ధాతువునకు ద్విరూపం గలిగినది.

*ōrātōrem : ōrātor = hōnōrem* : x

x = honor

అనే అనుపాతంగా తరువాత ఘటించబడవలసిన ఒక ప్రక్రమంద్వారా, *ōrātor: ōrātorem* అనే పద్ధతిలో సృజించబడిన *hōnōr* అనే నవ్యరూపం చేత ఈ ద్వంద్వం లోపం జరిగింది.

ఈ విధంగా ధ్వనిపరిణామం యొక్క నానారూపకారియగు చర్యను సమీకృతం చేయటానికి (*honōs : honōrem*), రూపసామ్యం, తిరిగి రూపాలను ఐక్యం చేసి కలిపింది కనుక ఈ రకమైన మార్పు గమనార్హమే. దీని విపర్యయం-ధాత్వంశాన్ని పరప్రత్యయానికి కలపటం - సర్వసామాన్య విషయం (చూడు, మూడోభాగం. అధ్యాయం 4, సామ్యం క్రమవికాసం)

ప్రత్యయాత్మక అంశంవంటి సామాన్య రూపాన్ని సృజించటానికి అప్పుడప్పుడు రెండులేక మూడు శబ్దాలు చాలును. ప్రాచీన హైజర్మన్‌లో *habēn: lobōn* వంటి నియత క్రియలకు, వర్తమాన ఉత్తమపురుష ఏకవచనంలో -m- ఉంది. నియతవిభక్తిపై అంత్యాన్ని స్వయంగా ప్రయోగించే గ్రీక్-mi క్రియలకు సదృశములగుకొన్ని క్రియల నుండి-m ఉత్పన్నమయింది (*bim, *tām gōm, tuom*) ఇక్కడ సామ్యం ధ్వన్యాత్మక భేదాన్ని లోపింపచేయదుకాని, ఒక రూప నిష్పాదక పద్ధతిని సాధారణీకరణం చేసిందని గుర్తించండి.

## 2. రూపసామ్యా దృగ్విషయాలు మార్పులు కావు

"కృత్రిమ సామ్యం" అని పిలువబడే దృగ్విషయ స్వభావాన్ని మొదటి భాషాశాస్త్రజ్ఞులు అర్థం చేసుకోలేదు. *honor* ని కనిపెట్టడంలో, మూల రూపం అగు *honōs* ను గురించి లాటిన్ ఒక 'పొరపాటు చేసింది'. మౌలిక స్థితినుండి అతిక్రమించిన దంతయూ, వారికి, అనియతత్వమైనదీ, భావనా రూప వికృతి అయినది. ఉన్నవిషయమేమిటంటే వారి కాలానుసారియగు భ్రాంతి

యొక్క మౌలిక స్థితిలో వారు ఒక ఆధిక్యతను, పరిపూర్ణతను చూశారు. తత్ఫలితంగా ఈ స్థితికి పూర్వగామి మరియొకటి ఉన్నదా అని అయిననూ వారు తమలో తాము ప్రశ్నించుకొనరు. ఈ స్థితికి అనువుగ తీసికొనిన ప్రతిస్వాతంత్ర్య చర్యయూ అపుడు అ సంగతి వ్యాకరణాత్మక పరిణామాలతో బాటు, సామ్యం, భాషా వికాసంలో ప్రధాన శక్తి అనియూ, ఒక సంవిధాన స్థితినుండి మరియొక దానికి భాషలు నడచు ఒక అనుష్ఠాన మనియూ చూపుతూ, దానిని తగుస్థానంలో నియోజించుటలో నవీన వ్యాకరణ శాఖ మొట్టమొదటిది.

కాని సరియగు సామ్య దృగ్విషయము లేవి ? జనులు సాధారణంగా వాటిని మార్పులుగా తలుస్తారు. కాని అవి నిజంగా మార్పులా?

ప్రతి రూపసామ్య విషయమూ మూడింటిలో అవి (1) సాంప్రదాయిక యథాన్యాయ ఉత్తరాధికారి (honōs); (2) విరోధి (*honor*) (3) విరోధిని సృజించు రూప నిర్మిత సామూహిక స్వభావం *honōrem, ōrātor, ōrātōrem* మొదలైనవి). *honor* అనునది *honōs* యొక్క వికృతి, మెటాప్లాజమ్ Metaplasm) అని వెంటనే ఊహించవచ్చు. అది honōs నుండి చాల మటుకు దాని సంగ్రహాన్ని గ్రహిస్తుందని చెప్పవచ్చు. కాని *honor* యొక్క ఉత్పత్తిలో ఏ మాత్రం ప్రమేయంలేని ఒకే రూపం ఈ *honōs* ఒక్కటియే.

సామ్య దృగ్విషయాన్ని ఈ పటం ద్వారా చిత్రించవచ్చు.

| సాంప్రదాయిక రూపాలు | | నవీన రూపం |
|---|---|---|
| *Honōs* (ఏ పాత్రనూ వహించనిది) | *honōrem, ōrātor, ōrātōrem* ఉత్పాదకగణం, మొ. | *hōnōr* |

ఇచట మనకు స్పష్టంగా సాంప్రదాయిక రూపానికి ప్రక్కన విరోధి యొక్క ప్రతిష్ఠాపనం అగు నవనిర్మాణం (Paraplasm) ఉంది-సూక్ష్మంగా ఇది ఒకసృష్టి. ధ్వని పరిణామం తత్పూర్వమగు దానిని (honōsem కు honōrem ఆదేశం) లోపింపచేయకుండగ క్రొత్తదానిని ప్రవేశపెట్టదు. సదృశాత్మక రూపం ద్విత్వలోపాన్ని అవశ్యకంగా జనింపచేయదు. Honor, honōs అనునవి కొంత కాలం వరకు సహ ఉనికిని కలిగి ఉండి పారస్పరికంగా వాడబడ్డాయి. ఇంకా, ఒక ఉద్దేశ్యానికి రెండు సంకేతాలను భాష అంగీకరించదు కనుక స్వల్పనియ తత్వంకల మౌలికరూపం, నిరుపయోగం అయి అంతర్ధానమవుతుంది. పరివర్తన ఇచ్చే చిహ్నలే తత్ఫలితం.ఒక పర్యాయం సామ్యం తన పనిని పూర్తిచేసికొనిన దంటే పూర్వస్థితికి( *honōs*, honōrem నూతనస్థితికి(honor : honōrem)మధ్యనున్న ప్రతియోగం స్పష్టంగా శబ్దాల క్రమవికాసమగు ప్రతియోగం వంటిదే. ఎట్లాగ యినా, *honor* ఉత్పన్నమయిన క్షణంలో, honor దేనికిని ఆదేశం కాదు కనుక ఏదీ మారలేదు ; ఈ దృగ్విషయం మొదటిదానికంటె స్వతంత్రమైనది కనుక *honōs* అంతర్ధానమవటం కూడ మార్పుకాదు. భాషాశాస్త్ర సంఘటనల

క్రమాన్ని మనం ఎక్కడ అనుసరించగలిగినా, సామ్య నవప్రవర్తనా ప్రాచీన రూప లోపమున్నూ భిన్న విషయాలని చూస్తాం. ఎక్కడా పరివర్తన చెందటం చూడము.

రూపసామ్యానికి ఒక రూపం, స్థానే మరొక దానిని ఉంచే స్వభావం ఎంతకాలదిగా ఉందంటే అప్పుడప్పుడు అది ఏ ఆదేశాన్ని ఉంచనటువంటి రూపాన్ని ఉత్పన్నం చేస్తుంది. మూర్తభావం కల ఏ విశేష్యం నుండయినా-chen లోని అల్పార్థాన్ని జర్మన్ భాష చేయగలదు; *Elefant chen* రూపాన్ని భాషలో ప్రవేశ పెట్టితే, ఇదివరకే ఉన్నదానిని దేనినీ నిరాకరించదు. ఇల్లే ఫ్రెంచ్‌లో, *Pension* Pension (ఉపకారవేతనం); *Pensionnaire* 'Pensionary *réaction* 'reaction ప్రతి చర్య' : *réaction naire* 'reactionary ప్రతి చర్యాత్మక' మొదలైన నమూనాల మీద 'one who favors intervention మాధ్యస్థాన్ని ఇష్టపడేవాడు' 'one who favors repression నియంత్రణను ఇష్టపడేవాడు' అనే అర్థాన్ని ఇచ్చే *intervention naire, ré pression naire'* మొదలైన వాటిని ఎవరైనా సృజించవచ్చు; ఇది స్పష్టంగా, honor ను జనింపచేసే ప్రవృత్తియే; రెండునూ ఒకేసూత్రాన్ని గుర్తింపచేస్తాయి.

*ré action* : *ré actionnaire* = *ré pression* : *x*

*x* = *répression naire*

ఏ విషయంలో కూడ మార్పును వ్యవహరించుట కొరకు స్వల్పమైన మిషయే లేదు; ఏదియూ *repressionnaire* స్థానే తిరిగి నివేశించబడదు మరియొక ఉదాహరణ : కొందరు ఫ్రెంచ్ వ్యవహర్తలు, అతి సామాన్యమగు *finals* కు బదులు సదృశ రూపమగు *finaux* ను ఉపయోగింతురు; విశేషణమగు *firmamental* ను రూపొందించి దానికి బహువచన రూపం *firmamentaux* ను ఈయవచ్చును. *finaux* లో మార్పు, *firmamentaux* లో సృజనమూ కలవని మనం చెప్పుదుమా? రెండు విషయాలలోను సృజనం కలదు. mur 'wall గోడ': enmurer "wall in" రీతిపై వ్యవహర్తలు *tour* 'turn త్రిప్పు' : entourer 'surround పరిక్షేపించు', ఇంకనూ Jour 'light వెలుగు' : a Jourer 'open వెలుపల' (*untravail a Joure* 'work that admits light, i. e. lace work వెలుగు అవసరమగు పని అనగా లేసుపని మొదలైనవి). రూపొందించిరి ఈ నవీనతద్ధిత ప్రత్యయాలు సృజనాలవలె కన్పడుతాయి. *Torn, Jorn* లపై నిర్మితమయిన *entorner, a jourer* లు ప్రాచీన కాలంలో వాడుకలో ఉండేవని నేను గుర్తిస్తే, నేను అభిప్రాయాల్ని మార్చుకోవాలా? *entourer, a Jourer* అనేవి ప్రాచీన శబ్దాల వికృతులని చెప్పాలా? సామ్య పరిణామ భ్రాంతి నూతన రూపానికీ, దాని వినిమయ రూపానికి మధ్యను సంబంధాన్ని ఏర్పరచడం నుండి జనిస్తుంది. కాని మార్పులుగా (honor వలె) వర్గీకరించబడిన సాధ్యరూపాలు ప్రాథమికంగా నేను సృజనాలని (répressionnaire వంటివి) పిలిచినట్లువంటివే.

3. భాషలో సృజనాత్మక శక్తిగా సామ్యం

సామ్యం ఏది కాదో చూసిన తరువాత అది ఏమిటి? అని అధ్యయనం చేయటానికి మనం ప్రారంభించినపుడు, సామాన్యంగా భాషాశాస్త్ర సృజనాత్మక నియమంతో దానిని మేళవించడం సులువని మనం గమనిస్తాం. ఆ నియమ మేమిటి?

సామ్యం మనస్తత్వ సంబంధమైనది కాని ధ్వని దృగ్విషయం కూడ మనస్తత్వ సంబంధంగా పరిగణింప బడుటచే దీని మూలంగా సామ్యాన్ని ధ్వని దృగ్విషయం నుండి వేరు చేయటం కుదరదు. (చూడు మూడో భాగం, అధ్యాయం 2 ధ్వని పరిణామాలు) మరికొంత వరకు పోయి సామ్యం వ్యాకర ణాత్మకం అనవచ్చు. సావధానతనూ రెండు రూపాల మధ్యనున్న సంబంధావ గాహననూ తెలియవచ్చు. ధ్వని పరిణామాల్లో అర్థానికి పాత్రలేదు కాని సామ్యంలో అర్థానికి తావుగలదు.

మనం చెప్పగలిగినంత వరకు లాటిన్‌లో అజ్మధ్య s, *r* గా రూపొంద టంలో ఇతర రూపాలలో సాదృశ్యానికి కాని, అర్థానికి కాని ఏమి సంబంధం లేదు. *honōsem* రూపం *honōrem* గా మారింది. *honos* తోబాటు *honor* కూడ కనబడటానికి కారణాన్ని చెప్పడానికి ఇతర రూపాలను కూడ ప్రవేశ పెట్టాలి. ఇది ఈ అనుపాతంతో చూపబడింది.

*ōrātōrem : ōrātor = honōrem : x*

*x = honor*

మనస్సు, అర్థాల ద్వారా రూపాలను సహచరింపక పోతే నూతన సంయోజ నానికి ఆధారం ఉండదు.

సామ్యం చివరి వరకూ వ్యాకరణమే కాని దాని అంత్యఫలం-సృజనం-భాషణానికే మొట్టమొదట చెందుతుందని చెప్పడానికి మనం తొందర పడదాం. వేరు చేయబడిన వ్యవహర్త యొక్క ఆకస్మిక ఉపపన్నమే. ఇచట, దృగ్విషయం అన్వేషింపబడవలసినది భాషయొక్క అంచులలో మాత్రమే. కాని రెండు విషయాలని మాత్రం దూరంగా ఉంచాలి (1) ఉత్పన్న రూపాలను బంధించే సంబంధం యొక్క సావధానత (2) సాదృశ్యంని సూచించబడినటువంటిన్ని, తన ఆలోచనను వ్యక్తం చేయటానికి వ్యవహర్తచే అచింతిత పూర్వమగు రూపం అగు ఫలితం. ఫలితమొకటియే భాషణకి చెందుతుంది.

భాషను భాషణనుండి వేరుచేసే మరొక అధిక అధ్యాయం సామ్యం (చూడు. ప్రవేశిక అధ్యాయం 4 భాషాశాస్త్రం-భాషణ శాస్త్రం). రెండవది మొదటిదానిపై ఆధారపడినదని ఇదిచూపుతుంది, (రెండో భాగం; అధ్యాయం భాషారీతి, ద్వివిధ సమూహనాల యుగపన్నిర్వాహం)లో వర్ణించ బడినట్లుగా భాషారీతి సారాంశాన్ని ఇది నిర్దేశిస్తుంది. ఉత్పన్న రూపాలు వాటి విన్యాస క్రమాత్మక, సాహచర్యాత్మక సంబంధాల క్రమంలో కూర్చబడు స్థాన

మగు, భాషాంతర భాండారంలో నిలువ చేయబడిన వస్తువుల బుద్ధిపూర్వకం గాని సాదృశ్యం ఏ సృజనాతకయినా పూర్వమందుండి తీరాలి.

అందుచేత సామ్య దృగ్విషయం యందలి అత్యధిక భాగం; నూతన రూపం రాకపూర్వమే పూర్తిఅవుతుంది. భాషణ అంశాల పృథక్కరణంలో అనవరతం నియోగించబడినది. ఈ చర్యకు ఫలవంతమగు భాషణావకాశం ఉండటమే కాక సామ్యరూప సిద్ధికి అవకాశం కూడఉంది. నూతన రూపసిద్ధి నిజంగా సంభవించి నపుడే ఉత్పాదక ప్రక్రమచర్య ఉంటుందను కోవటం తప్పు. మూల కాలన్నీ అప్పటికే అక్కడ ఉన్నాయి. *in-décorable* వంటి నూతన సిద్ధరూప శబ్దానికి భాషతో బలమైన ఉనికి ఉండనే ఉంది; *décor-er* 'decorate' అలంకరించు కొను*décoration* 'decoration అలంకరణ' *Pardonn-able* 'pradonable క్షమార్హమగు', mani-able 'manageable శాసనీయమగు'; inconnu 'unknown తెలియని', '*in-sensé* 'insane, మతిలేని' మొదలైన విన్యాసక్రమాంశాలలో దాని అంశాలన్నీ లభ్యమవుతాయి. ఆఖరి మెట్టయిన భాషణలో దాని గుర్తింపు, దానిని సాధ్యంచేసే నిర్మాణశక్తులతో పోలిస్తే చాల చిన్న విషయం.

సూక్ష్మంగా సామ్యం, దానితో పరిగణిస్తే. వ్యాఖ్యా దృగ్విషయం యొక్క ఒక ప్రక్క భాగం, తరువాయి ఉపయోగం కోసం అంశాలను ప్రత్యేకించే సాధారణ చర్యయొక్క ఒక అభివ్యక్తి, అందుచేతనే సామ్యం పూర్తిగ వ్యాకరణాత్మకం. ఏకకాలికం అని నేను చెప్తున్నాను.

సామ్యంయొక్క వ్యాకరణాత్మకమగు ఏకకాలీన స్వభావం, నిరపేక్ష, సాపేక్ష, యాదృచ్ఛికతపై నాకు గల అభిప్రాయాల్ని బలపరిచే రెండు నిరూపణలను సూచిస్తుంది. (చూడు రెండోభాగం అధ్యాయం 6, భాషారీతి) 1. స్వయంగా పరిక్షయ మందు వరకు ఇతర శబ్దాలను ఉత్పాదించటానికి సామర్థ్యం కోసం శబ్దాలను పరిగణించగలం. నిర్వచనం చేతనే (ఫ్రెంచ్ *magasin* '*ware house* గిడ్డంగి' *arbre* 'tree చెట్టు' *racine* 'root మూలం' మొదలైనవి సామాన్య పదాలు అనుత్పాదకాలు *magasin magasinier* 'ware house keeper గిడ్డంగి రక్షకుడు'కు ఉత్పాదకం కాదు. 'Prisoner ఖైదీ' *prison* 'prison ఖైదు' మొదలైన రీతుల మీద అది రూపొందించబడినది. ఇదేవిధంగా *cmmagisiner* 'to ware house గిడ్డంగికి' అనునది *maillot* 'swaddnlg-clothes (చాలా పరివేష్టనాలు), *cadre* 'frame క్రీర్తి' *capuchon* 'cowl' మొదలైనవికల *emmailloter* 'swathe దీర్ఘ వస్త్రఖండం,' *encadrer* 'frame చట్రం' *encapuchonner* 'put on a cowl యోగ వస్త్రం ధరించుట' మొదలైనవాటి సామ్యానికి చెందుతుంది.

వివిధ అనుపాతాలలో ప్రతి భాషకు ఉత్పాదక, అనుత్పాదక శబ్దాలు రెండూ ఉంటాయి. నిఘంటు సంబంధి మరియు వ్యాకరణాత్మక భాషల మధ్యనున్న భేదాన్ని మనకు ఇది గుర్తు తెస్తుంది. (చూడు రెండో భాగం. అధ్యాయం 6 భాషారీతి) చైనీస్‌లో అనేక శబ్ధాలు అవిశ్లేషణీయాలు;

ఎలాగయినా కృత్రిమ భాషలో చాలా మటుకు శబ్దాలు అంతే. ఎస్పిరెంటో భాషను అధ్యయనం చేయువానికి ఒకే ధాతువు మీద నూతన శబ్దాలను నిర్మించటానికి అపరిమిత స్వాతంత్ర్యం ఉంది.

(2) ఏ సామ్య సృజనాన్నయినా ఒక అనుపాతానికి సదృశంగా చిత్రించవచ్చు (చూడు మూడో భాగం, అధ్యాయం III, క్రమ ధ్వని పరిణామాల వ్యాకారణ ఫలితాలు). సామ్యసృజన దృగ్విషయాన్ని వివరించటానికి ఈ సిద్ధాంతం తరచు ఉపయుక్తం అవుతుంది, కాని భాషా వ్యక్త అంశాల విశ్లేషణ పునర్నిర్మాణాలలో దీనికి వివరణను మనం వెతికేము.

ఈ రెండు అభిప్రాయాలకు నడుమ వివాదం (conflict) ఉన్నది. అనుపాతం సంతృప్తికరమగు వివరణ అయితే అంశ విశ్లేషణాన్ని ఎందుకు ఆమోదించాలి? *indécorable* ను రూపొందించటానికి, దాని అంశాలను వెలికి తీయడంలో అర్థంలేదు (in-decor-able), మనం చేయవలసినదంతా ఏమిటంటే సమగ్రరూపాన్ని తీసుకొని సమీకరణంలో సరిపెట్టాలి.

*Pardonner : impardonnable*, etc, = *décorer* : x

x = *indécorable*

ఇచట వ్యాకరణకారుని సచేతన విశ్లేషణవంటి ఏ సంశ్లిష్ట వ్యాపారమునూ వ్యవహర్తపట్ల ఊహించలేదు, *Gast* : *Gäste* వంటి వాటిపై రూపొందించబడిన *Krantz* : *Kränze* లో,మూలం రూపం యొక్క ధాతువు Gast లేక Gäst కావచ్చును కనుక పృథక్కరణం అనుపాతం కంటె అల్ప సంభావ్యంగా కనిపిస్తుంది. *Gäste* యొక్క ధ్వని స్వభావం *Kranze* కు కూడ వర్తిస్తుంది.

రెండు సిద్ధాంతాలలో ఏదివాస్తవానికి సరిపోతుంది? (*Krantz* విశ్లేషణను అవశ్యకంగా మినహాయించదని మనసులో ఉంచుకోనుడు.) ధాతు ఉపసర్గలలో పరివర్తనలను గుర్తించలేము. ఇంకను అసందిగ్ధ విశ్లేషణతోబాటు పరివర్తనాభావంకూడా ఉండవచ్చును (చూడు మూడో భాగం. అధ్యాయం 3 క్రమ ధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు)

ఈ రెండు విరుద్ధభావాలు రెండు విభిన్న వైయాకరణ వాదాలతో ప్రతిబింబించేయి. యూరోపియన్ వ్యాకరణాలు అనుపాతంతో పనిచేస్తాయి ; జర్మన్ నిర్దిష్టభూతకాలం (Preterite) యొక్క ఉద్భవాన్ని, సమగ్ర శబ్దాల (whole words)తో ప్రారంభించి వివరిస్తాయి. *Setzen* : *Setzte* మాదిరి ననుసరించి Lachen వంటి శబ్దాల నిర్దిష్ట భూతాకాలాన్ని రూపొందించమని విద్యార్థికి చెప్తారు దీనికి ప్రతికూలంగా, ఒక అధ్యాయంలో హైందవ వ్యాకరణం ధాతువులను (*Setz* -, *lach* - మొ॥వి), మరియొక దానిలో నిర్దిష్ట భూతకాల ప్రత్యయాలని (*te* మొదలైనవి) అధ్యయనం చేస్తుంది. విశ్లేషణా ఫలితాలుగు మూలకాలు ఈయగా, ఈ మూలకాల నుండి సమగ్ర శబ్దాలు పునర్నిర్మాణం చేయాలి. ప్రతి

సంస్కృత పదకోశంలోనూ, ధాతు నిర్దిష్టమగు క్రమంలో క్రియలు కూర్చ బడతాయి.

వైయాకరణ సిద్ధాంతులు, తమ భాషా శాస్త్ర వర్గంలో ఏ పద్ధతి విశిష్టమో దాని వైపుకే మొగ్గు చూపుతారు. ప్రాచీనలాటిన్ విశ్లేషణా పద్ధతినే (analytical procedure) స్పష్టంగా ఆమోదిస్తుంది. ఇది స్పష్టమగు సాక్ష్యం ; *făciō*, మరియు *agō* లు యున్ననూ *făctus*, *āctus* లలో పరిమాణం సమానం కాదు ; *actus* అనునది *ăgtos కు చెందుతుంది అని అనుకొని స్వర దీర్ఘతను తత్పరమగు నాదాత్మ హల్లుకు వర్తింపచేయాలి. ఈ తార్కిక సిద్ధాంతాన్ని రోమాన్సు భాషలు పూర్తిగా బలపరుస్తున్నాయి, *tĕgo* : *tĕctus* లకు విరుద్ధంగా *spĕcciō* : *spĕctus* ల ప్రతియోగం ఫ్రెంచ్‌లో *dépit* 'despite (*despĕctus* ప్రతిరోధం)', *toit* 'roof (=*tĕctum* పై కప్పు) లలో ప్రతిబింబించింది. *conficio* : *confectus* [ఫ్రెంచ్ *canfit* 'candied = నిజాయితీ'); *rego* = *rĕctus* లకు విరుద్ధంగా *dīrĕctus*⟶[ఫ్రెంచ్ *droit* 'straight నేరుగ') **agtos*, **tegtos*, **regtos* లు**aklos*, **tektos* లను నిర్దిష్టంగా కలిగియున్న మూల-ఇండో-యూరపియన్ నుండి అంతర్నిహితాలు గావు; చారిత్రక పూర్వమగు లాటిన్ వాటిని ప్రవేశపెట్టింది. శ్వాసహల్లుకి పూర్వమగు నాద హల్లు ఉచ్చారణా దుస్సాధ్యాన్ని ఇది ప్రతిరోధిస్తుంది. *ag-*, *teg-*, *reg-* లు అనుధాత్వంశాల నిశిత సావధానత (awareness) చే ఇది సుసాధ్యమయింది. శబ్దభాగాల భావన (ధాతువులు, ప్రత్యయాలు మొదలైనవి), వాటి కూర్పులు ప్రాచీన లాటిన్‌లో బలమైనవి. ఆధునిక భాషలలో, సంభావ్యత (probability) అంతటితో ఈ భావన అంత నిశితమైనది కాదు. కాని ఫ్రెంచ్‌లో కంటె జర్మన్‌లో ఎక్కువ ప్రబలం (చూడు. మూడునాలుభాగాలకు అనుబంధాలు).

అధ్యాయం 5

# సామ్యం, క్రమవికాసం

## *1. సామ్యతా నవప్రవర్తన భాషయందు ఏవిధంగా ప్రవేశిస్తుంది*

భాషణలో పరిశీలించినదేదీ భాషయందు ప్రవేశించదు, మరియు ప్రతి క్రమవికాస దృగ్విషయానికినీ మూలాలు వ్యక్తిలో ఉంటాయి. లోగడ నిర్దేశించబడిన ఈ నియమం, (చూడు మొదటిభాగం, అధ్యాయం III స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం) సామ్యతా నవప్రవర్తనలకే విశేషించి అనువర్తిస్తుంది. *honōs* కు ఆదేశమగునంత బలమైన ప్రతిపక్షంగా *honor* మాఁగలిగి యుండే

ముందు, ఒక వ్యవహర్త ఒక నూతన శబ్దాన్ని ఘటించాలి. తరువాత ప్రామాణిక వ్యవహారిక భాషలో స్వయంగా అది ప్రవేశించేవరకూ ఇతరులు అనుకరిస్తూ ఉచ్చరిస్తూనే ఉండాలి.

కాని ప్రతిసామ్యతా నవప్రవర్తనం అంత అదృష్టవంత మగునదికాదు, భాష బహుశా ఎన్నడునూ ఆచరణలో పెట్టని వ్యర్థ సంయోజనాలు ఎల్లపుడూ లభ్యమవుతూ ఉంటాయి. పిల్లలు ప్రామాణిక వ్యవహారానికి వాడుకకు సుపరిచితులు కాకపోవడంచేతనూ, ఇంకనూ దానికి కట్టుబడక పోవటం వలననూ, వారి భాషణను వాటితో సంకులం చేసికొంటారు. ఫ్రెంచ్‌లో *venir* 'come రమ్ము' కు *viendre* అనీ, *mort* 'dead' చనిపోయెను' కు *mouru* అని అంటారు. కాని వయోజనులు కూడ వాటినే ప్రయోగిస్తారు. ఉదాహరణకు. చాలమంది ప్రజలు *trayait* '(he) milked వాడు పితికెను' కు బదులు *traisait* (కార్య వశం వలన రూసో రచనలలో లభించినవి) అంటారు. అటువంటి నవప్రవర్తనాలు అన్నియూ సమగ్రనియతాలే; భాష ఆమోదించినవి ఎట్లు వివరింపబడినవో అవికూడ అట్లే; viendre, ఉదాహరణకు, ఈ అనుపాతం నుండియే జనించినది.

$$\acute{e}teindrai : \acute{e}tendre = Viendrai : x$$

$$x = Viendre$$

*traisait* అనునది plaire 'please సంతసించి' : plaisait '(he) pleased వాడు సంతసింపచేసెను" మొదలైన వాటిమాదిరిగా ఏర్పడింది.

భాషణలోని సృజనాలలో అల్పసంఖ్యాకమైన వాటినే భాష నిలుపుకొంటుంది. కాని దాని పదజాలం వ్యాకరణంల ఆకారాన్ని ఒక దశనుండి తరువాత దానికి మార్చుటానికి సహించునవి మాత్రం అసంఖ్యాకం.

ముందటి అధ్యాయంలో చెప్పబడిన దానినుండి సామ్యం తనకు తానుగా క్రమవికాసానికి దోహదం చేయలేకపోయిందనీ ,పాతరూపాలకూ కొత్త రూపాల అనవరతమగు ప్రతిక్షేపం, భాషల పరివర్తనలోని ఎక్కువ విస్పష్టమైన లక్షణాల్లో ఒకటి అనే విషయం సుస్పష్టం. ప్రతి పర్యాయం ఒక నూతన రూపనిర్మాణం. నిర్దిష్టంగా స్థాపితమయి, తన ప్రతిపక్షాన్ని లోపింపచేసినపుడల్లా, ఏదోఒకటి నిజంగా సృష్టించబడుతుంది. వేరొకటి త్యజించబడుతుంది. తత్ఫలితంగా క్రమవికాస సిద్ధాంతంలో సామ్యం ప్రధానస్థానాన్ని ఆక్రమిస్తుంది. నేను వక్కాణించదలచినది ఈ విషయమే.

## 2. వ్యాఖ్యానంలో పరిణామ లక్షణాలుగా సామ్యతానవప్రవర్తనలు :

భాష, దాని అంశాలను నిర్దేశించడం, పరిశుయం చేయడం ఎన్నడూ ఆపదు. కాని ఒకతరంనుండి తరువాత తరానికి నిర్దేశం ఎందుకు అనవరతంగా

మారుతుంది.? ఒక విశిష్టభాషాస్థితిలో అవలంబించిన విశ్లేషణాన్ని అనవరతం భయపెట్టే శక్తుల మహారాశినుండి పరిణామ కారణాన్ని వెతుకక తప్పదు. వాటిలో కొన్నిటిని స్మరణకు తెస్తాను.

ప్రథమమైన, అత్యధిక ప్రాముఖ్యతగల శక్తి ధ్వనిక్రమవికాసం (రెండవ అధ్యాయం చూడు). కొన్ని విశ్లేషణాలని సందిగ్ధం చేస్తూ, మిగతా వాటిని అసంభవంచేస్తూ ధ్వనిపరిణామాలు పరిక్షయ నియమాలను,ఫలితాలనుకూడ ప్రభావితం చేస్తాయి; తద్వారా అంశాల పరిధులను పూర్విడిచేస్తూ, వాటి స్వభావాన్ని మారుస్తాయి. (చూడు, మూడోభాగం, భిన్నకాలిక భాషాశాస్త్రం, అధ్యాయం I. సాధారణ విషయాలు,) beta-hūs, redo-līch వంటి సమాసాల గురించి మూల ఇండో-యూరోపియన్‌లో నామవాచక వికృతి గురించి చూడు. మూడోభాగం. అధ్యాయం 3. క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు.

ధ్వని విషయానికి తోడు మూలకాల సంయోజనాన్ని ఒక అంశంగా మార్చు బాహ్యాకమైననూ, శబ్దాల విశ్లేషణాన్ని ప్రతి భావనాత్మక పరిస్థితి పరివర్తించు సంయోజనం (తదుపరి చర్చించబోవునది) ఉంది. ఏలననగా పోల్చడంవలన విశ్లేషణ జరుగుతుంది కనక, పదం సాహచర్యాత్మక వాతావరణం మీద నిత్యమూ ఆధారపడుతుంది. మూల-ఇండో-యూరపియన్ 'తమ వాచకం' (superlative) *swād*-is-to-s, 'తరవాచకం (comparative degree) -i- (లాటిన్ mag-is) శ్రేణిలో విషయంయొక్క నిర్దిష్ట స్థానాన్ని వ్యపదేశించు *-to-* (గ్రీకు *tri-to-s* "third మూడవ") అను రెండు స్వతంత్ర ప్రత్యయాలు ఉన్నవి. ఆ రెండు ఉపసర్గలు (గ్రీక్ (hēd-*is*to-s, లేదా అంతకంటె hēd-ist-os) సంయోజించబడినవి. తమ వాచక భావానికి సంబంధించని విషయంతో సంయోజనం అత్యధిక సహాయం పొందింది. -jos లోని సిద్ధరూపాలచే ఆదేశించబడి *is-* లోని తరవాచకాలు వాడుకనుండి అంతర్ధానమైనవి. -is- అను దానిని స్వతంత్రమూలకంగా ఇక గుర్తించకపోవడం వలన *-isto-* లో అది ప్రతేకించబడలేదు.

రూపనిష్పాదకమూలకానికి అనుకూలంగా ధాతువును హ్రస్వం చేయాలనే సామాన్య ప్రవృత్తిని, విశేషించి ధాతువు అజంతమయినపుడు మనం గుర్తించగలం. ఈ విధంగా లాటిన్ ప్రత్యయం -tat-(vēri-tat-em,-vēro-tāt-em కొరకు గ్రీక్ deino-tct-a) vēr-itāt-cm గా విశ్లేషిస్తూ ప్రాతిపదిక *i* ని స్వాధీన పరచుకొనినది ఇదేవిధంగా Rōmā-nus Albā- nus లు(*aesno-s కు aenus) Rōm-ānus మొదలైనవి అయినవి.

ఎట్లా ప్రారంభించబడినా నిర్దేశంలోని మార్పులు సామ్యతా రూపాల ద్వారా ఎల్లప్పుడూ స్పష్టమవుతాయి. నిశ్చయంగా, ఒక నిర్దిష్ట సమయంలో వ్యవహర్తల కగుపడు సజీవ అంశాలు, స్వయంగా సామ్యతా నిష్పాదకాలను ఉత్పన్నం చేయగలిగితే, అంశాల ప్రతి నిర్దిష్టవ్యాప్తికూడ సాధ్యమగు ఉపయోగ

వ్యాకోచాన్ని వివరిస్తుంది. రూప నిష్పాదక మూలకం ఒకానొక సమయంలో ముఖ్యమైన అంశంగా ఉంటుందనేదానికి సామ్యం నిజమగు ఋజువు. *merīdiālis* కు *Merīdiōnālis* (Lactantius) అని అనటం *septentriōnālis, regiōnālis* ల విభజన చూపుతుంది; ధాతువునుండి గ్రహించబడిన *i* మూలకంచే ప్రత్యయం tāt విస్తృతమైనదని నిరూపించుటకు మనం celar - itātem ను ఉదహరించిన చాలును. *Pāg-us* మీద రూపొందించబడిన *pāg-ānus*, లాటిన్ వ్యవహర్తలు ఎలాగ *Rōm - ānus* ను విశ్లేషించాలో చూపుటకు సరిపోతుంది; *redlich* యొక్క విశ్లేషణాన్ని (భిన్నకాలిక భాషా శాస్త్రం చూడు మూడో భాగం, అధ్యాయం 1 సాధారణ విషయాలు) క్రియా ధాతుసిద్ధమగు sterblieh బలపరుస్తుంది,

ఒక విశిష్ట అసాధారణ ఉదాహరణ, దశ నుండి మరియొక దశకు నూతన అంశాలను సామ్యం ఏ విధంగా నిష్పాదిస్తుందో చూపుతుంది. ఆధునిక ఫ్రెంచ్‌లో *somnolent* 'sleepy నిద్రాళు' అది శబ్దార్థ మో యనునట్లు *somnol-ent* గా విశ్లేషించడం జరిగింది. Somnoler 'be sleepy నిద్రాళువు కమ్ము' అను క్రియ దీనికి నిదర్శనం. కాని *succu-lentus* వంటి వాటివలె లాటిన్‌లో *somno-lentus* గావిభజించాలి అంతకుపూర్వంoolērenుండి *Vīn-olentus* 'Smelling of Wine ద్రాక్షరస వాసన' లోవలె అది *somn-olentus* గా ఉండెడిది.

అతి స్పష్టం. ప్రధానమగు సామ్య ప్రభావం ఏమంటే ఈ విధంగా అనియత అప్రచల రూపాలకు బదులు సజీవ అంశాలతో రచితాలగు నియత రూపాలను ఉపసర్జన చేయటం నిస్సందేహమైన విషయాలు ఎల్లప్పుడూ అంత నిరంతరాయంగా నడవవు. అనేకాలగు సంకోచాలు, ఉపగమాలు, అసంపూర్ణ విశ్లేషణాలు భాషా వ్యాపారాన్ని అకులం చేస్తాయి. ఏ సమయంలోనూ నుడికారానికి అంశాల సమగ్ర స్థిర పద్ధతి ఉండదు. (అసంపూర్ణ విశ్లేషణాలు కొన్ని సమయాలలో సందిగ్ధ సమ్యతా సృజనాలకు దారి తీస్తాయని *pods* కు విరుద్ధంగా ekwos యొక్క విభక్తి కార్యాలను (inflection) గురించి చెప్పబడిన దానినుంచి స్పష్టమవుతుంది. *geus-etai, *gus-tos, *gus-tis* అను ప్రాచీన ఇండో యూరోపియన్ రూపాలు *geus-gus, ధాతువును వేరు చేయటానికి మనకు అనుమతినిస్తాయి. గ్రీక్‌లో అజ్మధ్య *s* రాలిపోయినది; తదనుసారంగా *geúomai, geustós* ల విశ్లేషణ అచ్ఛాదిత మయినది. ఫలితంగా చాంచల్యం వచ్చింది వేరుచేయబడిన ధాతువు ఒకప్పుడు *geus-* ఒకప్పుడు *geu* అయింది. *eu* - లోని ధాతువులు సైతం అంత్య - s ను గ్రహించుతాయి. (*pneu* - *Pneûma* ఇంకా ప్రియ విశేషం *pneus - tós*) కనుక సామ్యంద్వారా ఈ రకమయిన చాంచల్యానికి నిదర్శనం కనబడుతుంది.

కాని అన్వేషణ, సంకోచాలు ఉన్నప్పటికీ, సామ్యం భాషను ప్రభావితం చేస్తుంది. ఎందుకంటే, సామ్యం, స్వయంగా తాను క్రమవికాసాత్మక విషయం కాకున్నప్పటికీ భాషా ప్రమేయాన్ని అభిభవించే మార్పులను సర్వ

సాధారణంగా ప్రతిబింబింపచేసి, కొత్త సంయోజనాల ద్వారా వాటిని దృఢీక రిస్తుంది. నుడికార నిర్మాణాన్ని నిత్యం పరివర్తించే అన్నిశక్తులతో ప్రతిభావంతంగ అది సహకరించి ఈ విధంగా అది క్రమ వికాసంలో దోహదకారి అయింది.

3. *నవీకృత, (conservative) సంరక్షక శక్తిగా సామ్యం*

సామ్యానికి, నిజంగా ఇక్కడ ఆపాదించబడిన ప్రాధాన్యత ఉన్నదా, ధ్వని పరిణామాల చర్య ఎంత దూరాతిదూరమో దాని చర్యకూడ అంతేనా అని అడగ టానికి కొన్ని సమయాల్లో ప్రలోభపడతారు. ఉన్న విషయమే మంటే, ప్రతి భాషా చరిత్ర, సామ్యతా విషయాల బహుప్రకార సంచితాన్ని ప్రదర్శిస్తుంది. సామూహికంగా, ఈ అనవరత అపదేశాలు, భాషావికాసంలో, ధ్వని పరిణామాలకంటె ఎక్కువ ముఖ్యమైన పాత్రను వహిస్తాయి.

భాషాశాస్త్రజ్ఞునికి విశేషించి ఒకవిషయం ఆసక్తిదాయకమైనది. శతాబ్దాలనాటి వికాసంద్వారా నిర్మితమయిన సామ్యతా దృగ్విషయ అపరిమితరాశిలో, చాల వరకు అన్ని అంశాలు పరిరక్షితాలు; అవి పలు రకాలుగా మాత్రం వ్యాప్తి చెందాయి. సామ్యతా నవప్రవర్తనాలు నిజమగు వాటికంటె స్ఫుటమైనవి. భాష స్వవస్త్రంనుండి కత్తిరించిన అతుకులతో నిండిన వస్త్రం. వాక్యాలలో ఉండే విషయాన్ని (substance) గురించి ఆలోచిస్తే ఫ్రెంచ్‌లో అయిదింట నాలుగు వంతులు (4/5 భాగం) మూలఇండో-యూరోపియన్ భాషయే, కాని మాతృభాషనుండి ఆధునిక ఫ్రెంచ్‌లోనికి సామ్యతా పరిణామరహితంగ వాటి సమిష్టిలో సంప్రేషితాలగు శబ్దాలు, ఒకపుట స్థలంకంటె తక్కువనే ఆక్రమిస్తాయి (est 'is' = **esti*, *ours* 'bear', *nez* 'nose ముక్కు', *père* 'father తండ్రి', *chien* 'dog కుక్క' వంటి శబ్దాలు, సంఖ్యలు) అత్యధిక సంఖ్యాక శబ్దాలు, ఒక విధంగానో మరియొక విధంగానో, ప్రాచీనరూపాలనుండి విడివడిన ధ్వనిమూలకాల నూతన సంయోజ నాలే. ఈ అర్థంలో పాత సామగ్రిని తన నవ ప్రవర్తనాలకి ఉపయోగించే కారణంగా సామ్యం సాతిశయంగా సంరక్షకశక్తి పాలకం (conservative).

కాని విశుద్ధనిరతిశయ సంరక్షకశక్తిగా సామ్యానికి సమాన ప్రాధా న్యతగల పాత్ర ఉంది. పాత సామగ్రి నూతనాంశాలలో తిరిగి వ్యాప్తిచెందినపుడే కాక రూపాలు పరిణామరహితాలుగా నిలిచినపుడుకూడ అది, మధ్యను కలుగ చేసుకుంటుంది. దీనిని గుర్తించటానికి, సామ్యతా సృజనానికి, భాషణా రీతికి ఒకే ఆధారం ఉందని మనం గుర్తుపెట్టుకోవడం ఆవశ్యకం (చూడు.మూడో భాగం అధ్యాయం 4 సామ్యం)

చారిత్రక యుగం నుండి (Prehistoric period) అఖ్యాయికా యుగాది (Romance Period) వరకు లాటిన్ *agunt* అవికలంగా సంప్రేషితం (ప్రజలు *agonti అన్నప్పుడు). దానికి ఆదేశమగు ప్రతిపక్షరూపం లేకపోవటం వలన ఆ మధ్య కాలంలో తరతరాలుగా ప్రజలు ఆ రూపాన్ని ప్రయోగించారు. ఇచట సామ్యం రూపధారణలో పాత్ర వహించింది. నవప్రవర్తనం ద్వారా

*agunt* రూపానికి ఎంత స్థిరత్వం ఉంటుందో, అంతే స్థిరత్వం సామ్యాం కూడ సాధిస్తుంది. *Agunt* ఒకవ్యవస్థలో కలిసిపోయినది; (*dīcunt, legunt* వంటి వాటిచే) *agimus, agitis* వంటి శబ్దాల చేతను బలపరచటం జరిగింది. ఈచక్రానికి ఆవల, నూతన మూలకాలతో ఘటిత మగు రూపం *agunt* కు సులభంగా వినిమయం కావచ్చును. సంప్రేషిత మయినది *ag-unt* కాని *gunt*. కాదు *ag-,-unt* లు ఇతర శ్రేణులలో నియతంగా అగుపడినవి కనుక రూపం మార లేదు. ఈ రూపాల ఆధారం *agunt* ను తొలినుండి తుదవరకు పరిరక్షించినది. నిబిడ శ్రేణులగు *sex*, *sen-āginte* మొదలైన వాటిచే, ఒకప్రక్కను, *quar-tus, quin-tus* మొదలైన వాటిచే వేరొక ప్రక్కను బలపరచపడిన *sex-tus* ను కూడ సరిపోల్చును.

సామ్యాం చే, రూపాలు నిత్యం నవీకృతము లగుటచే (renewed) రూపాలు అప్పుడు పరిరక్షితాలు. శబ్దాన్ని, ఏకకాలికంగా అంశంగా, విన్యాంస క్రమాంశంగా అనుమానించటం జరిగి దాని మూలకాలు మారనంతవరకు పరి రక్షిత మవుతుంది. విపర్యంగా, వాడుకనుండి దాని మూలకాలు అంతర్థాన మయేంతవరకు మాత్రం ఆ రూపం తర్జితమవుతుంది. లాటిన్ *dic - itis, fac - itis* ల అనులోమాలగు ఫ్రెంచ్ dites '(you) say *faiteso'* (you) do నీవు చేయుము' ల విషయంలో ఏమి జరుగుతున్నదో పరిగణించండి. నేటి క్రియా వికృతులయందు వాటికి ఆధారం లేకపోవటం వలన, వాటి స్థానమందు మరి కొన్నిటిని, భాష, వినిమయం చేయడానికి ప్రయత్నించుచున్నది. *diser faiser* (plaisez 'please దయచేసి', lisez 'read చదువుము' మొదలగు వాటి రీతు లపై) అనునవి నేడు వినవస్తున్నాయి ఇంకనూ నూతన అంత్యాలు ఇదివరకే చాల సమాసాలతో (*contredisez* 'contradict వ్యతిరేకించుట మొ॥) సామా న్యమయిపోయినది.

ఏ విశ్లేషణ కూ, తత్ఫలితంగా స్వమూలక నిర్దేశానికీ లోబడని సంజ్ఞా వాచకాలు విశేషించి స్థలనామాలైన (*Peris, Geneva, Agen* మొద లైనవి)- పృథక్కరణ శబ్దాలు మాత్రమే సామ్యాం స్పృశించలేదు. వాటి ప్రక్కను ప్రతి పక్ష సృజన మేదియు ఉద్భవించదు.

ప్రతికూలంగ (diametrically) ప్రతియోలాలగు రెండుకారణా లలో దేని చేతనైననూ రూపం పరిరక్షితం కావచ్చునని తేలినది. శబ్ద మందలి ప్రాథమిక భాగాలను అవికలంగా వుంచి, దాని రక్షణకు సర్వదా పూనుకొనే సంపూర్ణ పృథక్కరణం లేదా సంపూర్ణ ఏకీకరణం ఉన్నవ్యవస్థ. వాటి పరిపరాలచే సుస్థిరంగా సమర్థితాలు కాని రూపాల మాధ్యస్థ పర్గంలోనే, నవప్రవర్తన సామ్యాం తన ఫలితాలను బహిరంగ పరుస్తుంది.

వివిధ మూలక ఘటిత రూపపరిరక్షణ విషయమున నైననూ, లేదా నూతన నిర్మాణాల్లో భాషాసామగ్రి యొక్క పునర్వ్యాప్తి విషయమున అయి ననూ, సామ్యాం కనబడుతుంది. అది ఎప్పుడునూ ప్రధాన పాత్ర వహిస్తుంది.

## అధ్యాయం 6

# భ్రామక వ్యుత్పత్తి

## (Folk Etymology)

కొన్ని సమయాల్లో మనం అపరిచిత రూపాలు, అర్థాలుగల శబ్దాలను అసమగ్రంగా వాడుతాము. కొన్నిసార్లు వాడుక ఈ అవరూపాలను శాసిస్తుంది. ఈ విధంగా ప్రాచీన ఫ్రెంచ్‌లోని *coute-point* [ecouette (cover-పై మూత) వికృతియగు *coute* నుండి ఇంకను poindre 'quilt తూలిక' యొక్క క్త్వార్థకం *pointe* నుండి], విశేషణమగు *court* 'short పొట్టి' నుండి, నామవాచకమగు Pointe 'point[4] అగ్రం' నుండియూ రూపొందినట్లుగా, *coute-pointe* 'counter - pane' గా మారినది. ఇటువంటి నవప్రవర్తకాలు. ఎంత విపరీతముగ యగుపడినను యాదృచ్ఛికములు కావు; అవి విప్రతీక (refactory) శబ్దాలను, తెలిసిన విషయాలతో సంబంధింప చేసి, వివరించడానికి అపరిణత యత్నాలు.

ప్రథమ వీక్షణంలో భ్రామక వ్యుత్పత్తి అనే ఈ దృగ్విషయాన్ని సామ్యంనుండి వేరుగ గుర్తివలేము. వ్యవహర్త ఫ్రెంచ్ *surdité*' deafness చెమిటితనం ఉందని మరచి, సామ్యతా *sourdite*[5] ను ఘటింప చేసినపుడు, వారు *surdite*' ను అపార్థం చేసుకుని విశేషణమగు *souie* 'deaf చెముడుద్వారా దానికి వికృతిని కల్పించినట్లయిన కలిగే ఫలితమే కనిపిస్తుంది; విస్పష్టమగు ఒకే ఒక భేదమే మనగా సామ్యతా నిర్మాణాలు సంహేతుకాలు; భ్రామకవ్యుత్పత్తి ఒకేవిధంగా అవిచార్యంగా పనిచేసి కేవలం అసర్దక్యాలలో ఫలిస్తుంది.

కాని కేవలం ఫలితాలకు సంబంధించు ఈ భేదం ప్రాథమికమైనది కాదు. వాటి ప్రాథమిక అసాదృశ్యం ఇంకా ఎక్కువైనది. అది ఏమో చూడడానికి భ్రామకవ్యుత్పత్తిలోని ప్రధాన రీతులలోని ఉదాహరణల నిస్తూ ప్రారంభించుదాము;

రూపంలో అనుగుణమగు మార్పు లేకుండగ నూతన నిర్దేశాలను గ్రహించు శబ్దాలు మొదట వచ్చును. జర్మన్‌లో. *durchbläuen* 'thrash

4. ప్రాచీన ఇంగ్ల *scan - facst* 'confirmed inshame సిగ్గులో నిశ్చితం, అభినవ ఆధునిక ఇంగ్లంలో ఇది *shame - fast*, తరువాత *'shame - faced* సిగ్గుపడిన ముఖం'గా మారినది.

5. Footnote *Pronunciation* తో పాటు ఇంగ్ల *Pronouncíation*

కొట్టుట' కి చెందుతుంది. కాని కొరడా దెబ్బలచే ఉత్పన్నమగు blue (నీల వర్ణం) వలన *blau* (blue నీలి) లో సంహాచరించును. మధ్యయుగాల్లో జర్మన్ *adven ture* 'adventure సాహసం' ను ఫ్రెంచ్ నుండి తెచ్చి *ābentü re, Abenteuer* లను నియతంగా రూపొందించబడినదా; వికృతి లేకుండా ఆ శబ్దం *Abend* (సాయంకాల సంబంధికథ) తో సహచరించినది; పదునెనిమిదవ శతాబ్దంలో ఆ శబ్దం *Abentuer* గా లిఖిత మగుట తత్ఫలితం. ప్రాచీన ఫ్రెంచ్‌లోని *soufraite* 'privation' సుఖసాధనలోపం, (subfrangere నుంచి suffracta) తనతో సమాన ధర్మం ఏదీలేనటువంటి *souffrir* 'suffer లు బాధపడుట' తో ఇపుడు సహచరించుచున్న విశేషణమగు *souffreteux* 'sickly అనారోగ్యంగా' ను ఉత్పన్నం చేసింది.[6] ఫ్రెంచ్ *lais,laissor* 'leave విడచు' యొక్క నామవాచకరూపం కాని ప్రస్తుత రోజుల్లో *lé guer* 'bequeath తరువాత తరానికి అప్పచెప్పటం' తో సహచరించు చున్నది; *legs* లిఖితరూపం; కొందరు lé - g - s[7] అనికూడ ఉచ్చరింతురు. రూపపరిణామం, నూతన వ్యాఖ్యా ఫలితమని ఇది సూచించవచ్చును కాని ప్రజలు, ఉచ్చారణను మార్చకుండగ మౌలిక శబ్ద భావాన్ని దేనిద్వారా చూప యత్నించారో ఆ లిఖితరూపం ప్రభావానికి ఆ మార్పు నిజంగా సంబంధించినది. ఇదేవిధంగా ప్రాచీన నోర్స్ *hummar* (డేనిష్ *hummar*) నుంచి తెచ్చుకొనిన ఫ్రెంచ్ *hommard* 'robster-ard ఉన్న ఫ్రెంచ్ శబ్దాల సామ్యం ద్వారా అంత్య '*d* ను చేర్చెను; వర్ణ విన్యాస లక్షితమగు వ్యాఖ్యలోని పొరపాటు ఇచట మాత్రమే సామాన్య ప్రత్యయం (*bavard* "chatter box వాచాలుడు'') తోసభ్రాంతమగు అంత్యాన్ని అభిభవించును.

తాము ఏ అంశాలను ఆ శబ్దాలలో గుర్తించు చున్నాము అని అనుకొందురో ఆ అంశాలకు ఆ శబ్దాలను యోజించటానికి ప్రజలు అతి తరచుగా శబ్దాల వికృతి కలుగ చేయుదురు. జర్మన్ *Sauerkraut* ఫ్రెంచ్‌లో *Choucroute* (chou 'cabbage వస్త్రఖండం' *croute* 'crúst వల్కం') అయినది. జర్మన్‌లో *dromedārius* అనునది అప్పటికే వాడుకలో నున్న *trampeln* Tier అను శబ్దాలలో అభి వ్యాపకమగు నూతన సమాసంతో *trampeltier* 'animal that paws నఖాయుధ జంతువు' అయినది. ప్రాచీన హై జర్మన్, లాటిన్ *margarita* ను, రెండు జ్ఞాత శబ్దాల సంయోజనంతో *mari-qreos* 'Sea-pebble సముద్రపు గులకరాయిగా మార్చినది.

బోధనా శీలయగు అఖరి ఉదహరణ: లాటిన్ *carbunculus* 'చిన్న బొగ్గుముక్క Small piece of coal)', జర్మన్‌లో (*funkeln* 'glow దీప్తి'

---

6. ఆంగ్ల *liquorice* (లాటిన్ *liquiritia* నుండి) నకు liquor (ద్రవం) తో లేఖామాత్ర సంబంధమే కలదు. (*Tr*)

7. (ఫ్రెంచ్ *groseille* నుండి) ఆంగ్ల *goose berry* (*Tr*)

సాహచర్యం ద్వారా), *Karfunkel,* ఫ్రెంచ్‌లో *escarbocule* 'carbuncle (boucle 'buckle, ring లోహపురింగు'తో సహచరించి) గా మారినది. *feutre* 'felt'[8] (అనుభవించెను) ప్రభావానికి లోనయి ఫ్రెంచ్‌లో *calfeter, calfetrer* అనునది calfeutrer 'chink క్వణితం' అయింది, ఉపక్రమంలో విస్పష్టంగా ఉండేది ఏమిటంటే, ప్రతి ఉదాహరణకు, ఇతర ప్రకరణాల్లో సంభవించే సుగ్రాహ్యమగు అంశం ప్రక్కనే, ఇది వరకు యున్నదేదినీ ఉద్దేశించని ఒక భాగాన్ని కలిగి ఉంటుంది. (*Kar-, escar-, cal-*). మూలకాలు పాక్షికంగా సృజనాలనియూ, దృగ్విషయ ఫలితంగా ఏదో క్రొత్తది అగుపడిన దనియూ తలచుట పొరపాటే యగును. ప్రతావృత్తి(Reverse)నిజమయినది.నిరూపణం భాగాలను(*Kar-, escar-, cal-*) స్పృశించ లేకపోయింది. అవి, మధ్యే మార్గమందు ఆగిన భ్రామక వ్యుత్పత్తుల భాగాలని మనం చెప్పవచ్చును. *Karfunkel* అనునది *Abenteuer* వర్గానికి చెందినదే (*-teuer* అవివృత అవశేషంగా పరిగణిత మయినచో); *hom-* తనకు తానుగా అర్థం ఈయనిచో అది *homard* తో కూడ సదృశ యోగ్యమే.

ఈ విధంగా వికృతి పరిమాణం, భ్రామక వ్యుత్పత్తిచేత కలుషిత మయిన శబ్దాల మధ్య మౌలిక భేదాలను సృజించదు. ఈ శబ్దాలన్నీ జ్ఞాత రూప సంకేతాల్లో ఉన్న విసంవాది రూపాల పరిశుద్ధ నిరాడంబర నిరూపణలే.

ఇపుడు వ్యుత్పత్తి సామ్యాన్ని ఎలాపోలి ఉందో చూస్తున్నాము, కాని దాని నుండి భేదిస్తున్నది.

ఈ రెండు దృగ్విషయాలకు ఒకే రకమైన స్వభావం ఉంది; భాష సమర్పించే ముఖ్యమైన అంశాలను, రెండిటిలోను ప్రజలు ఉపయోగిస్తారు, కాని ఆ రెండూ మిగతా ప్రతి విషయంలోనూ విపరీత ప్రతి యోగితాలు. రూప సామ్యం ఎల్లప్పుడూ ప్రాచీన రూపాలను విస్మరిస్తుంది. సామ్యతా రూపమగు *il traisait* యొక్క మూల మందు ప్రాచీన రూపమగు *il trayait* విశ్లేషణ కాలేదు. (చూడు, మూడో భాగం, అధ్యాయం 5, సామ్యం, క్రమ వికాసం) ప్రతిపక్షం కనబడగలిగే లోపలే ప్రాచీన రూపాన్ని విస్మరించక తప్పదు. తాను ఏ సంకేతాలను వినిమయం చేస్తుందో ఆ సంకేతాల సామగ్రినుండి, సామ్యం ఏమియు గ్రహించదు. దీనికి విరుద్ధంగా, భ్రామక వ్యుత్పత్తి ప్రాచీన రూపానికి సూక్ష్మంగా ఒక నిరూపణ; ప్రాచీన రూపస్మృతి, ఆకుల మయిననూ, అది లోనయిన వికృతికి ఉపక్రమకేంద్రం. ఒక సందర్భంలో విశ్లేషణకు మూలం స్మృతి, వేరొక సందర్భంలో విస్మరణ, ఈ విభేదం అత్యధిక ప్రాధాన్యమైనది.

కొన్ని విశిష్ట నియమాల్లోనే భ్రామక వ్యుత్పత్తి పనిచేస్తుంది, తరువాత, వ్యవహర్తలు అసంపూర్ణంగా సమీకరించు అరుదైన, సాంకేతిక లేక విదేశీ శబ్దాలను అభిభవిస్తుంది కాని సార్వత్రిక విషయం అగు సామ్యం భాష

---

ప్రాచీన ఫ్రెంచ్ crevice నుండి నిష్పన్నమైన ఆంగ్ల crayfish

యొక్క సాధారణ ప్రమేయానికి చెందుతుంది. కొన్ని విధాలుగ అతి సాదృశ్యా లగు ఈ రెండు దృగ్విషయాలు, ప్రాథమికంగా విభిన్నం, వాటిని అప్రమత్తతో వేరు చేయాలి.

## అధ్యాయం 7

# సంయోజనం

(Agglutination)

### 1. నిర్వాచనం

ఇదివరకటి రెండు అధ్యాయాల్లో సామ్యం ప్రాధాన్యతను సూచించటం జరిగింది. నూతనాంశాల ఉత్పత్తిలో రూపసామ్యంతోపాటు మరియొక శక్తి **కూడ** కార్యవ్యగ్రమయి ఉన్నది : అది సంయోజనం.

ఈ రెంటిని మినహాయించి, ఏ ఇతర రూప నిష్పాదక పద్ధతి గణన లోనికి రాదు. ధ్వన్యను కరణం, (చూడు, మొదటిభాగం, అధ్యాయం 1 భాషా సంకేత స్వభావం) వ్యక్తిచేత సామ్యం ఆశ్రయం లేకుండగ సచేతనంగా సిద్ధించబడిన శబ్దాలు (*gas*), ఇంకనూ భ్రామక వ్యుత్పత్తి అత్యల్పమైన ప్రాధాన్యత గలది లేదా ప్రాధాన్యత లేనిది.

నిరపేక్షమగు లేదా విశ్లేషించుటకు కష్టమగు ఒక అంశంలోనికి, వాక్యంలోనే తరచుగా విన్యాసక్రమాంశంగా తటస్థించుచూ మౌలికంగా విభిన్నమగు రెండు లేదా అంతకన్న ఎక్కువ పదాలను కలిపి అతుకుటయే సంయోజనం. సంయోజనా ప్రక్రమం అటువంటిది. అది ఒక ప్రక్రమం ; అనుష్ఠానంకాదు, రెండవ శబ్దం ఇష్టాన్నో, ఉద్దేశ్యాన్నో కలిగిఉంటుంది. ఇష్ట లోపం అనేది సంయోజనా స్వభావం.

ఇచట కొన్ని ఉదాహరణలు గలవు. రెండు శబ్దాలను ఉపయోగిస్తూ ఫ్రెంచ్ వ్యవహర్తలు మొదట *ce ci* అనిరి, తరువాత *ceci* 'this ఇది : వస్తువు అవయవాలు మారకపోయినా ఫలితం నూతన శబ్దం. దీనినికూడ పోల్చండి : ఫ్రెంచ్ *tous jours* 'every day ప్రతిదినం', *toujours* 'always ఎల్లపుడూ'' *au jour d' hui* 'on to day's day ఈ రోజున', *aujour d' hui* 'నేడు', *dis ja*, 'since now ఇప్పటి నించి, dejá 'already ఇప్పటికే', *vert jus* 'green juice అకుపచ్చని పండ్లరసం', *verjus*' verjuice sour grapes పుల్లద్రాక్ష'. ప్రాచీన ఇండో యూరోపియన్ 'తమ' వాచకం **swād-is-to-s*, ఇంకను గ్రీక్ 'తమ వాచకం *hḗd-isto-s* విషయంతోమనం చూసినట్లుగా (చూడు, మూడోభాగం,

అధ్యాయం 5, సామ్యం, క్రమవికాసం) సంయోజనం శబ్దం ఉప అంశాలను కూడ కలిపి అతుకవచ్చు.

సునిశిత పరిశీలనాంతరం, సంయోజనా దృగ్విషయంలో మూడు దశలను స్పష్టంగా చూస్తాం.

1. విన్యాస క్రమాంశంలో ఏవిధ పదాలను సంయోజించుట. నూతన విన్యాస క్రమాంశం ఇతర విన్యాసక్రమాంశాల వంటిది.

2. ఉచిత సంయోజనం, లేదా విన్యాస క్రమాంశంలోని అంశాలను నూతనాంశంగా సంశ్లేషించుట. విధానాత్మక పక్షపాతం (mechanical tendency) ద్వారా సంతంత్రంగా సంశ్లేషణ జరుగుతుంది; అతిసాధారణమగు సంకేతక అంశాల అనుక్రమంచేత ఒకసమాసభావం వ్యక్తమగునపుడు, మనసు విశ్లేషణను విడిచిపెట్టి-దగ్గర త్రోవపట్టును-సంకేతాలరాశి అంతకునూ ఆ భావాన్ని అనువర్తింప చేస్తుంది. అవుడు అది సామాన్య అంశం అవుతుంది.

3. పాత సంకేతరాశిని, సామాన్య శబ్దంవలె చేయటానికి ఆవశ్యకమగు ప్రతి ఇతర మార్పు : స్వర ఐక్యత (vért jūs⟶verjus). విశిష్టధ్వని పరిణామాలు మొదలైనవి.

ధ్వని స్వరసంబంధియగు మార్పులు (3) భావనా సంబంధి (2) మార్పులకు పూర్వగాములనియూ శబ్దార్థసంశ్లేషణ, సంయోజనం, వస్తు సంశ్లేషణల ద్వారా వ్యక్తం అగుననియు తరచుగ ప్రతిపాదించటం జరిగింది. కాని ఇది తలక్రిందులు వ్యవహారమని చెప్పవచ్చును. ఒకే అభిప్రాయంగా గ్రాహ్యాలు కనుక *vert jus tousjours* మొదలైనవి సామాన్య శబ్దాలు అయియుండవచ్చు.

## 2. సంయోజనం, సామ్యం

సామ్యం, సంయోజనాల మధ్య భేదం స్పష్టంగా ఉన్నది.

1. సంశ్లేషణ మూలంగా రెండులేక అనేకాలగు అంశాలు సంయోజనంలో ఒకటిగా కలుపటం జరుగుతుంది, (ఫ్రెంచి hanc నుండి encore 'still' ఇంక). లేదా రెండు ఉప అంశాలు ఒకటి అగును. (*swadis-to-s) నుండి *héd - isto - s*), దీనికి విరుద్ధంగా, సామ్యం ఎక్కువ అల్పమైన అంశాలనుండి ప్రారంభించి, గురుతర అంశాలుగా నిర్మిస్తుంది. *pāg - ānus*ను సృజించటానికి సామ్యం, ధాతువగు *pāg* - ను, ప్రత్యయం *-ānus* ను ఏకమొనర్చినది.

2. విన్యాస క్రమాంశాల వలయంలో మాత్రమే సంయోజనం పని చేస్తుంది. అది ఒక ప్రత్యేక సంయుక్త వర్ణాన్నే ప్రభవిస్తుందికాని మరిదేనినీ ఆక్రమించదు. దీనికి ప్రతికూలంగా, సామ్యానికి సాహచర్యాత్మక శ్రేణులూ, విన్యాస క్రమాంశాలుకూడ అవసరం.

3) వీటన్నిటికంటె కూడ సంయోజనం స్వేచ్ఛావర్తనం కలది కాదు, ప్రోత్సాహమైనదియూ (active) కాదు. అది అయాచితంగా అంతర్లీనం సంభవించే సాధారణమైన విధానాత్మక ప్రక్రియ అని నేను ఈ వరకే చెప్పాను. ప్రతికూలంగా, రూపసామ్యం, విశ్లేషణ సంశ్లేషణాలు, నిపుణమగు చర్య, మనోగతం అవసరమయ్యే అనుష్ఠానం.

నిర్మాణం, రూపం (construction and structure) అపుడపుడు శబ్ద నిష్పాదక చర్చలో ప్రయుక్తాలు, కాని అవి సంయోజనానికీ అనువర్తితాలో లేదా సామ్యానికా అనుదానిపై ఆధారపడి వాటి అర్థం భేదిస్తుంది. సంయోజనానికి అనువర్తింపచేస్తే విన్యాస క్రమాంశంలోని సంసక్తమూకాలు మౌలిక అవయవాలు పూర్తిగ పరిమార్జితాలగు నంతవరకు మెల్లగా ఘటించును అనగా సంశ్లేషితాలు అని అవి సూచించును. కాని వాటి సామ్యానికి అనువర్తిస్తే నిర్మాణం (construction) అనగా, భాషణచర్యలో, వివిధ సాహచర్యాత్మక శ్రేణులనుండి ఎరువు తెచ్చిన మూలకాలను కొన్నిటిని పునః మేళవింపుచేత, ఒక అవపాతంలో లభ్యమగు ఏర్పాటు.

ఈ రూప నిష్పాదక రీతులను, రెండిటిని వేరుచేయటంలోని ప్రాముఖ్యత స్పష్టం. లాటిన్‌లో, ఉదాహరణకు, *possum* అనునది *potis, sum* 'I am the master నేను యజమానిని' అను రెండు శబ్దాలను అతుకడానికి మాత్రమే ఇది సంయోజకశబ్దం. దీనికి ప్రతికూలంగా *signifer, agricola* మొదలైనవి సామ్య ఉత్పన్నాలు, భాషచే సజ్జీకృతాలగు రీతులపై ఆధారపడిన నిర్మాణాలు. సామ్యతాసృజనాలను మాత్రమే సమాసములనియూ తద్ధితాలనియు పిలుస్తాము.

---

9. భాషా చరిత్రలో ఈ రెండు దృగ్విషయాలు కలసి కట్టుగా పనిచేస్తాయని ఇది చెప్పుచున్నది. కాని సంయోజనం ఎల్లప్పుడూ మొదటనే సంభవిస్తుంది. సామ్యానికి నమూనాలను సజ్జీకరిస్తుంది. ఉదాహరణకు, ప్రాచీన ఇండో-యూరోపియన్ విభక్తి ప్రత్యయాలు తెలియని కాలంలో పాక్షిక సంయోజనం ద్వారా గ్రీకులో *hippodromo-s* వంటి వాటిని సమర్పించిన ఒక సమాస విధానం బయలుదేరింది (*ekwo dromo*, country house"గ్రామ మందలి ఇల్లు" వంటి సమాసానికి అపుడు సమానం) కాని రూపసామ్యం ద్వారా దాని మూలకాల అతుకుట జరుగకముందే, నూతన సమాసాలను రూపొందించు నిష్పాదక సాధనంగా అయినది. *habēre* క్రియ వర్తమానకాలంతో తుమర్థక సంయోజనంద్వారా *facere habeo* 'I have to do నేను చేయక తప్పదు') గ్రామ్య లాటిన్‌లో ఉద్భవించిన ఫ్రెంచ్‌లోని భవిష్యత్కాల విషయంలో ఇది (*je ferai* ' I shall do మొ' నే చేయుదును) నిజమే. సామ్యతా సంపర్కమూలంగా, సంయోజనం ఈ విధంగా వాక్యనిర్మాణరీతులను సృజించింది. అది వ్యాకరణాత్మకం ; ప్రత్యేకించబడినచో అవిశ్లేషణీయలేక అనుత్పాదక శబ్దాలనుత్పన్నం చేసేవరకు మూలకాలు సమగ్ర అంశాలు అగు కేంద్రం వరకు మూలక సంశ్లేషణాన్ని జరుపును *han hōram*⟶ ఫ్రెంచ్ *encore* 'still ఇంకా') అనగా అది శబ్దార్థ శాస్త్ర సంబంధమైనది (lexiclogical)

విశ్లేషణీయరూపం సంయోజన వలన ఉద్భవించినదా లేదా సామ్యతా నిర్మాణం వలన ఉద్భవించినదా అని చెప్పటానికి అపుడపుడు కష్టమవుతుంది. భాషాశాస్త్రజ్ఞులు, అనంతంగా *es-mi, *es-ti, *ed-mi వంటి ప్రాచీన ఇండో యూరోపియన్ రూపాల ప్రశ్నగురించి చర్చించేరు. అతి పురాతన యుగంలో *es_*, *ed-* వంటి మూలకాలు నిజమగు శబ్దాలుగా ఉండినవా? తదుపరి (*mi,ti* మొదలైన) ఇతర శబ్దాలతో సంయోజితాలా? లేదా సదృశాలగు ఇతర సంకీర్ణ రూపాలనుండి గ్రహించిన మూలకాలు సంయోజనాఫలితాలా? చివర విషయంలో, ప్రాచీన ఇండో యూరోపియన్‌లో విభక్త్యంతాల రూపసిద్ధికి పూర్వగామియే సంయోజనం. చారిత్రాత్మక సాక్ష్య లోపంలో, ఆ ప్రశ్న బహుశా సమాధానం చెప్పలేనిది.


చరిత్ర ఒకటే మనలను భాసింపచేయగలదు. ఒక సామాన్యమూలకం, ఒకప్పుడు, వాక్యంలో రెండు లేక అధికమగు అంశాలుగా ఉండేది అని మనం నిర్దేశించ గలిగినపుడు, మనకు సంయోజిత శబ్దం ఉన్నది : *hon ce* (*ce* అను నది శిలాలిఖితముగా ఉపలబ్ధము) కి చెందు లాటిన్ *hunc* ; కాని చారిత్రక వృత్తాంతం లోపించినపుడు, సంయోజానికి చెందినదేదియో సామ్యతా ఫలిత మేదియో నిర్ణయించుట కష్టం.

అధ్యాయం-8

# భిన్నకాలిక అంశాలు, ఏకరూపతలు, యాథార్థ్యాలు

(Diachronic units, identities, And Realities)


సుస్థిరమగు (అచంచల static) భాషాశాస్త్రం ఏకకాలిక ఏర్పాటుకి సంబంధించిన అంశాలను విశదీకరిస్తుంది. ఇప్పటివరకు చెప్పబడిన ప్రతి విషయమూ, ఈ దిగువ పటం సూచించినట్లు భిన్నకాలిక అనుక్ర




మంలో అంశాలు ఒక పర్యాయమే పూర్తిగా నిరవధికములు గావని నిరూపించుచున్నది.

ఇంకనూ భాషా రంగంలో నటించబడిన సన్నివేశ ప్రయోజనంచేత ఈ దిగువ పఠంలో కుశలతలంగా అధ్యారోపితాలు అనే ఫలితంలో, అంశాలు ఒక క్షణం నుండి మరియొక దానికి ఈ విధంగా వ్యాప్తి చెందినవి.

ధ్వని క్రమవికాసం, సామ్యం, సంయోజనం మొదలైన పరిణామాల గురించి చెప్పిన దంతయు దీనిని బలపరచుచున్నది.




ఈ చివరవరకు ఉదాహృతమగు సుమారు ప్రతి ఉదాహరణ శబ్దరూప సిద్ధికే చెందుతుంది. ఇది వాక్య నిర్మాణక్రమం నుండి తీసుకొన్నది. ప్రాచీన ఇండో యూరపియన్‌లో ఉపసర్గలు లేవు. అవి నిర్దేశించు సంబంధాలు అధిక సాంకేత శక్తిగల అనేక విషయాల (cases) తో అవ్యక్తాలు. క్రియాసంయోజనంలో మూల ఇండో - యూరోపియన్, నుడికారాలను ప్రయోగించలేదు; అది అర్థకాలను (particles) - క్రియా చర్యను పరివర్తించడానికి, సూటిగ ఉద్దేశించడానికి వాక్యానికి చేర్చిన చిన్న శబ్దాలు. ఉదాహరణకు లాటిన్ *ire ob mortem* 'to confront death మృత్యువుకు అభిముఖం కావటానికి' *obīre mortem* నకు సాదృశ్యమైనదేదియూలేదు; ఆ రూపం *ire myorem ob* అయి ఉండవచ్చును. మూల గ్రీక్ స్థితి ఇప్పటికినీ ఇంతే. (1) *óreos baí nō káta,* లో *óreos baínō* కు స్వయమైన అర్థం 'I come from the mountain నేను పర్వతంనుండి వస్తిని; షష్ఠి విభక్తి పంచమీ విలువగలదు; దీనికి *káta* "by coming down దిగివచ్చుటచే" అనే గుణాన్ని చేరుస్తుంది. ఇంకొక దశలో ఆరూపం (2) kata ఉపసర్గగా ప్రవర్తించుచోట *kata óreos baínō* లేదా ఇంకనూ (3) క్రియ, అర్థకంల సంయోజనం ద్వారా క్రియాపూర్వకం అగు *kata - bainō óreos.*

ఇచట, అంశాల నిరూపణంపై ఆశ్రితమగు రెండు లేక మూడు దృగ్విషయాలు లభ్యమయాయి. (1) ప్రస్తుతం ఉన్న అంశాల పరివృత్తిచేత శబ్దాల నూతన వర్గం - ఉపసర్గలు సహజంగా సృజించటం జరిగింది. మౌలికమగు ప్రాధాన్యత లేకుండగ, బహుశా అదృష్టవశాత్తు, ఒక విశిష్టమయిన కూర్పు ఒకనూతన వర్గీకరణాన్ని ఆమోదించింది : మొదట స్వతంత్రతగల *kata* విశేష్యమగు '*óreas* తో మిశ్రమమై పరిపూరకంగా పనిచేయటానికి ఇది అంతయూ *báinō* తో చేరినది. 2) నూతన క్రియావర్గం *katabaínō* అగుపడినది. ఇది, అంశాల ప్రత్యేక వ్యాప్తిచే అంగీకరించబడి, సంయోజనంచే ఏకీకృతమైన మరియొక మనస్తత్వసంబంధిత వర్గీకరణం. సహజ పరిణామంగా, షష్ఠి విభక్త్యంతం అర్థం (óre - os) నియతమైనది (weakened). మొట్టమొదట

కేవలం షష్టిచే నివేదించబడిన ప్రాథమిక ఉద్దేశ్యాన్ని *kata* వ్యక్తం చేయవలసి వచ్చింది; అంత్యప్రాముఖ్యం అనురూప్యంగా తగ్గిపోయింది. os యొక్క భవిష్య దంతర్థానం యొక్క ఆరంభస్థానం ఆఖరి దృగ్విషయంలో ఉంది.

మూడు ఉదాహరణలలోను, అప్పుడు అంశాల క్రొత్తవ్యాప్తి ఉన్నది. పాతసామగ్రికి కొత్త ప్రమేయాలు ఈయటం జరిగింది. ముఖ్యమైనవిషయం ఏమిటంటే ఏపరివృత్తిని తేవడానికికూడా ధ్వని పరిణామం కలగజేసికోలేదు. సామగ్రి మారకపోయినాకూడ అర్థం మాత్రం అభిభూతమయినదని మనం తలచరాదు. ధ్వనిసంబంధి అంశాల నిర్దిష్ట భావనాశ్రేణి కలయిక లేకుండగ కారక సంబంధి దృగ్విషయంలేదు (చూడు, రెండోభాగం. అధ్యాయం 4. వ్యాకరణంలో అమూర్త వస్తువుల పాత్ర). ఇదే సంబంధం పరివర్తితమయినది. ధ్వనులు మిగిలాయి కాని ముఖ్యమైన అంశాలు మాత్రం ఒకటికావు.

సంకేతక సంకేతితాల మధ్యనున్న సంబంధంలో కలిగే పరివృత్తియే సంకేతాన్ని పరివర్తింపచేసేది అని(చూడు, మొదటిభాగం, అధ్యాయం2, పరిణామ శీలత) లోగడ మనం చూశాము. ఈ నిర్వచనం వ్యవస్థలోని పదాల పరివర్తనకే కాక వ్యవస్థ క్రమవికాసానికికూడ అనువర్తించటం జరుగుతుంది. భిన్నకాలిక దృగ్విషయం మొత్తంమీద అంతేకాని అధికమేమీకాదు.

కాని ఏకకాలిక అంశాల నిర్దిష్ట పరివృత్తి పరిశీలన భాషలో సంభవించినదాదికి ఏవిధమగు సమగ్రనివేదనకాదు స్వకీయ అంతర్భూతభిన్నకాలిక అంశం సమస్యకూడా ఉంది. ప్రతి సన్నివేశాన్ని గమనించి, ప్రత్యక్షంగా పరిణామానికి లోనయిన అంశమేదో మనం అడగాలి. ధ్వని పరిణామాల విషయంలో మనం ఇదివరకు అటువంటి సమస్యనే ఎదుర్కొన్నాం (చూడు, మొదటి భాగం, అధ్యాయం3, స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం). అవి, శబ్ద - అంశాన్ని తాకకుండగ ఉంచి పృధక్కృత వర్ణాలనే బాధిస్తాయి. భిన్నకాలిక సన్నివేశాలు పలురకాలు అవటంచేత, అటువంటి ఇతర ప్రశ్నలకుకూడ సమాధానం ఈయాలి. భిన్నకాలంలో అపరిమితమైన (delimited) అంశాలు ఏకకాలంలో అపరిమితమైన వాటితో ఆవశ్యకంగా అనుగుణం కానక్కరలేదు. మొదటి భాగంలో ప్రవేశపెట్టిన సిద్ధాంతాన్ని అనుసరించి, అంశం గురించి మన భావం రెండు విషయాల్లోను ఒకటే అగుటకు వీలులేదు. ఏ సన్నివేశంలో నయినా స్థిరము, వికసాత్మముఅను రెండు దృక్పధాలనుండి అంశాన్ని గురించి మనం అధ్యయనం చేసేటంతవరకు దాన్ని సరిగా మనం నిర్వచించలేము. భిన్నకాలిక అంశం సమస్యను పరిష్కరించే వరకు క్రమవికాస బాహ్య ఆకారంలోకి జొరబడనూలేము. దాని సారాన్ని పొందలేము. భ్రాంతిని యథార్థ్యం నుండి వేరు చేయాలంటే అంశాల అవగాహన ఏకకాలీనంలో ఎంత ముఖ్యమో ఇచ్చటకూడ అంతే ముఖ్యము (చూడు, రెండోభాగం. అధ్యాయం 3, ఏకరూపతలు. వాస్తవికతలు, విలువలు).

కాని భిన్నకాలిక ఏకరూపత ఇంకొక కష్టమయిన ప్రశ్నను ఉత్పన్నం

చేస్తుంది. అయిననూ, ఒక అంశం ఒకేరకంగా మిగిలిపోయిందనియూ, స్పష్టమగు (distinct unit) అంశంగా ఉంటూ తన రూపాన్నికాని అర్థాన్నికాని మార్చిందనీ ఎందుకంటే-రెండు అవకాశాలు ఉన్నవి కనుక-నేను చెప్పగలిగేముందు, ఒక దశలో గ్రహీతమగు అంశం (ఫ్రెంచ్ chaud "warm వెచ్చని"), మరియొక దశలో గ్రహీతమగు దానికంటే భిన్నం కాదని (లాటిన్ calidum) నివేదించ డానికి ఆధారాన్ని నేను తెలిసికొనక తప్పదు.

*calidum* అనునది నియత శబ్దపరిణామాలద్వారా *chaud* అయినదనేది నిస్సందేహంగా సమాధానం. అందుచేత *chaud=calidum.* ఇది ధ్వన్యాత్మక ఏకరూపత ఇదియే *sevrer* 'wean విసర్జించటం'కు, *sēparāre*కు అనువర్తించును. ఏమయినా, *fleurir* 'flower పూవు' అనునది *flōrēre* వంటి విషయంకాదు (*flouroir అయిఉండవలసినది).

భిన్నకాలిక ఏకరూపత తొలిచూపులోనే, ధ్వని అనురూపత సంతృప్తి కరమగు కారణంగా కనబడుతుంది. కాని ఏకరూపతకు ధ్వని ఒకటే కారణం కావడం నిజానికి అసంభవం. ప్రతి *a* కొన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో *e* అవటం, ఊనిక లేని *e* రాలిపోవటం మొదలైన వాటిచేత, లాటిన్ *mare* ఫ్రెంచ్‌లో *mer* 'sea సముద్రం' గా కనబడాలని చెప్పటం నిస్సందేహంగా ఒప్పు. *a* అనేది *e* అవుతుందని, అంత్య 'e' రాలిపోతుందని నిశ్చయించటానికి *mare, mer* ల మధ్య అనురూపతను ఉపయోగిస్తున్నాను కనుక, ఈ అనురూపతలు (a→e, e→ సున్న మొదలైనవి) ఏకరూపతకు కారణాలవటం అనేది విషయాలను తలక్రిందుల చేయటం.

ఫ్రాన్సులో ఒక భాగంలో వసించేవాడు *se facher* అంటూఉండగా, మరొకభాగంలోవుండే ఒకవ్యవహర్త *se fôcher* 'become angry కోపం తెచ్చుకో వటం అనవచ్చును, కాని ఈ రెండు భిన్న రూపాల్లోను ఒకేరకమైన భాషాంశాన్ని గుర్తించటానికి అవకాశం కలిగించే వ్యాకరణ తో పోలిస్తే ఈ భేదం ముఖ్యమయినది కాదు. *calidum, chaud* లు ఎంతగా భేదిస్తాయో అంతగా భేదించే రెండు శబ్దాలు ఒక భిన్నకాలిక ఏకరూపతను కలిగి ఉంటాయి అనేది, ఆనుక్రామిక ధ్వని పరిణామాలు ఉన్నా, భాషణలో ఏకకాలిక ఏకరూప తల శ్రేణి ద్వారా, శబ్దాల సామాన్య బంధనంలో అంతరాయం లేకుండగ, వ్యవహర్తలు ఒకరూపంనుండి మరిఒకదానికి అతిక్రమించేరనే అర్థాన్ని ఇస్తుంది. ఫ్రెంచ్‌లో *pas* (negation వ్యతిరేకత) నామవాచకమగు *pas* కు సరూపం అని తెలుసుకోవటం, *chaud* అనేది calidum సరూపం అని తెలుసుకోవడం ఎంత ఆసక్తిదాయకమో ఉపన్యాసంలో పలుమార్లు పునరుశ్చరించినపుడు *Gentleman* ! అనేది తన ఏకరూపతను ఎలాగ నిలుపుకొన్నదో తెలుసుకోవటం అంతే, (చూడు. రెండోభాగం, అధ్యాయం 3 ఏకరూపతలు, వాస్తవికతలు, విలువలు) ఆసక్తిదాయమని నేను అందుకే నిర్దేశించగలిగి ఉన్నాను; రెండవ సమస్య, మొదటిదాని విస్తారిత రూపం లేదా సంకీర్ణ తారూపం.

# మూడు, నాలుగు భాగాలకు అనుబంధాలు

(Appendices to Parts Three And Four)

## *1. కర్తృబోధక అభివ్యక్త విశ్లేషణ* (subjective and objective analysis)

వ్యవహర్తలు భాషాంశాలని గురించి నిత్యమూ చేసే విశ్లేషణ కర్తృబోధక విశ్లేషణ. చరిత్రాశ్రితమగు అభివ్యక్త విశ్లేషణ, కర్తృసంబంధి విశ్లేషణ అని పొరపడకుండగ జాగ్రత్తపడాలి. గ్రీక్ *hippos* వంటి రూపంలో, వ్యాకరణవేత్త మూడు అంశాలను వేరుచేస్తాడు. ధాతువు, ప్రత్యయం, అంత్యం (hipp-o-s), కాని గ్రీక్ వ్యవహర్తలు రెండే అంశాలను (hipp-os) గుర్తించేరు. (చూడు, మూడోభాగం, అధ్యాయం 3, క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు) అభివ్యక్త విశ్లేషణ నాలుగు ఉపఅంశాలను *amābāls* లో (am-ā-bā-s) వెలిబుచ్చుతుంది; లాటిన్ వ్యవహర్తలు మూడిటినే (amā-bā-s) ను గుర్తించేరు; బహుశా -bās ను ధాతువుకి ప్రతియోగంలో ప్రత్యయాత్మక సమిష్టిగా తలచి ఉండి ఉంటారు. ఫ్రెంచ్‌లో *entier* 'whole అంతయూ' (లాటిన్ in-teger intact అవికలంగా)' *enfant* 'child పసిబిడ్డ' (లాటిన్ in-fans "one who does not speak, మాట్లాడలేనివాడు'), మరియు *enceinte* 'pregnant గర్భిణి అగు' (లాటిన్ *in - cinta* without a girdle మేఖల లేకుండ') లలో లాటిన్ అభావసూచకమైన (privative) in - కు బదులు సామాన్య ఉపసర్గగా ఉన్న en - ను చరిత్రకారుడు ప్రత్యేకించవచ్చును; వ్యవహర్తల కర్తృబోధక విశ్లేషణ ఉపసర్గను పూర్తిగ నిర్లక్ష్యం చేస్తుంది.

భాషయొక్క యాదృచ్ఛికతా విశ్లేషణాలు తప్పు అని వ్యాకరణకారుడు తలుస్తాడు; నిజమేమంటే కర్తృబోధక విశ్లేషణ 'మిథ్యా' సామ్యం (చూడు మూడోభాగం. అధ్యాయం 4 సామ్యం) కంటె అప్రమాణమైనదేమికాదు. భాష ఎన్నడూ పొరపడదు; అది భిన్న దృక్పథాన్ని అవలంబిస్తుంది. వ్యవహర్తలు, చరిత్రకారులు ఒకేరకమైన అంశాలున్న పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, విశ్లేషణలో ఒకే రకమైన కొలత బద్ధ మాత్రం లేదు. రెండు విశ్లేషణలూ న్యాయసమ్మతాలే. ప్రతి ఒక్కటీ తన విలువను నిలుపుకొంటుంది, ప్రత్యక్షంగా, భాష యాదార్థాల మీద వ్యవహర్తల విశ్లేషణ అధారపడి ఉంటుంది కాబట్టి, ఎలాగయినా ఆఖరికి అదే గణనకు వస్తుంది.

చారిత్రక విశ్లేషణం, కర్తృబోధక విశ్లేషణ యొక్క వికృతిరూపం మాత్రమే. ప్రాథమికంగా అది సమతలంమీద వివిధ దశానిర్మాణాలను రూపొందిస్తుంది. శబ్దాల ఉపఅంశాల ఏకరూపణకు ప్రయత్నించటంలో అది యాదృచ్ఛికతా విశ్లేషనాన్ని పోలి ఉంటుంది. కాని అతి ప్రాచీన రూపాన్ని చేరే దృష్టితో కాల ప్రవాహం చేసిన అన్నిభాగాలను సంశ్లేషించటంలో అది భేదిస్తుంది. శబ్దం వివిధ గదుల కూర్పు, ప్రమేయం పలుమార్లు మార్చబడిన ఇంటి వంటిది. అభివ్యక్త విశ్లేషణ ఆనుక్రమిక రచనలను కలుపుతుంది. ఇంకను ప్రణాళికాబద్ధం చేస్తుంది. కాని ఇంటిలో వసించిని వారికిమాత్రం ఎల్లపుడూ ఒకే కూర్పు ఉంటుంది. పైన చర్చించబడిన *hí pp—o—s* విశ్లేషణ, వ్యవహర్తల మనస్సుల్లో నాటుకుపోయింది. కనుక అప్రమాణంకాదు; అది కేవలం కాలనిర్దేశ (anachronistic) పొరపాటు గలది; అది ఆ శబ్దం ఏ దశనుండి స్వీకృతమో దాని పూర్వదశకు చెందుతుంది. ప్రాచీన *hí pp-o-s* కావ్య భాషా సంబంధమైన గ్రీక్ *hípp-os* కు వ్యతిరిక్తం కాదు కాని ఆ రెండు విశ్లేషణలను ఒకే పద్ధతిలో విచారించలేము. భిన్నకాలిక ఏకకాలాల మధ్యనున్న ప్రాథమిక విభేదాన్ని ఇది మళ్లీ స్పష్టంగా చెప్పుతుంది (point up)

భాషాశాస్త్రంలో ఇంకనూ అనిర్ణీతమగు తార్కికపద్ధతి సంబంధమగు విషయాన్ని నిశ్చయించటానికి ఆ విభేదం మనకి వీలు కలుగచేస్తుంది. ప్రాచీన పద్ధతి శబ్దాలను ధాతువులు వికరణాలు (themes), ప్రత్యయాలుగా మొదలైనవిగా విభజించి ఈ భేదాలకి నిరపేక్ష మూల్యాన్ని (value) ఆపాదించింది. (*Bopp*) బాప్, వాని శిష్యుల రచనలను చదవటానికి గ్రీకులు ఏనాడో, శబ్దరచనలలో తాము ఉపయోగించిన ధాతుప్రత్యయ సమూహాలను తీసుకున్నారనీ, భాషించేటప్పుడు తమ శబ్దాలను ఉత్పాదించటానికి ప్రయాస పడ్డారని ఎవరైనా అనుకోవచ్చును. వారికి *páter* అనేది ధాతువు *pā* + - *ter* ప్రత్యయం, dō+so+ఒక పురుష అంత్యాల మొత్తమే *dōsō* మొదలైనవి.

ప్రాచీనశాఖ అపగామితకు విరుద్ధంగా ఒక ప్రతిచర్య ఉండాలి, దానికి తగిన ఉత్తేజితకరనాదం (slagan) ఇది; ఈ నాటి భాషల దినదిన భాషణంలో జరిగేదాన్ని పరిశీలించు; ప్రాచీన దశలకు, ఈనాడు కనబడని ప్రక్రియలుకాని దృగ్విషయాన్ని కాని ఆపాదించకు. బాప్ (Bopp) చేసినటువంటి విశ్లేషణలు వాటికి సజీవభాషకి వర్తించకపోవటం వలన, తమ సూత్రాలకు విధేయులగు నవీన వ్యాకరణకారులు, ధాతువులు వికరణాలు ప్రత్యయాలు మొదలైనవి. కేవలం వివరణా సౌలభ్యానికి ఉపయుక్తం అయ్యే సంక్షేపాలు (abstractions) మాత్రమేనని ప్రకటించారు. ఈ రకాల కూర్పు చేయటానికి సరైన హేతువు ఉంటేతప్ప ఎందుకు చేయాలి? అవికూర్చటం జరిగితే ఉదాహరణకు, *hípp-o-s* వంటి విభజన *hí pp-os* వంటి మరియొక విభజన కంటె శ్రేష్ఠమని ఏ విధంగా నిర్ణయించటం జరుగుతుంది.

ప్రాచీన సిద్ధాంతం లోట్లను నిర్దేశించిన తరువాత - ఇది సులభంగా

ఉండేది - నూతన శాఖ ఆ సిద్ధాంతాన్ని విడిచిపెట్టటానికి సంతృప్తికరంగానే ఉన్నది కాని, విడచిపెట్టటానికి తనకు శక్తిలేక ఒ శాస్త్రీయ సామగ్రికి, ఆచరణలో, బంధితమై ఉండిపోయింది, సంక్షేపాలను, సునిశితంగా పరిశీలిస్తే అవి యాథార్థ్యాల ఏ భాగానికి నిజంగా చెందుతాయనేదీ, వ్యాకరణకారుని సాధనాలకు (expedients) కి సరియగు, హేతుబద్ధమగు అర్థాన్ని ఈయటానికి సామాన్య శోధకమానం పరియయినదనీ మనం గుర్తిస్తాం. సజీవభాష కర్తృబోధక విశ్లేషణతో సన్నిహిత సంపర్కంగల అభివ్యక్త విశ్లేషణకు భాషాశాస్త్ర పద్ధతి అధ్యయనంలో నిర్దిష్టమగు, యోగ్యస్థానం ఉన్నదని తెలుపుతూ పైన నేను చేసిన ప్రయత్నమిదే.

## 2. కర్తృబోధక విశ్లేషణ, ఉపఅంశాలను నిర్వచించుట

తదుపరి విశ్లేషణలో, ఏకకాలిక దృక్పథాన్ని అవలంబించిన తరువాతనే, ఒక పద్ధతిని ఘటించి నిర్వచనాలను రూపొందించగలము. శబ్దభాగాల ఉపసర్గలు, ధాతువులు, ప్రాతిపదికలు, ప్రత్యయాలు విభక్త్యంతాలు, పరిశీలన ద్వారా నేను చూపగోరునది అదే[10].

మొట్టమొదట, విభక్తి ప్రత్యయాత్మక అంత్యలులు, అనగా నామవాచకానిది గాని క్రియా రూపావళిది గాని విభిన్న రూపాలను విభిన్నంగా చూపే పరిణామశీలయగు శబ్ద-అంత్య-అంశము. *zeugnū-mi*, *zeúgnū-s* *zeúgnū-si*, *zeúgnū-men* మొదలైన వాటిలో 'I harness నేను సజ్జీకృతుడను వంటివి', *-mi*, *-s*, *-si*, మొదలైన ప్రత్యయాత్మక అంశాలు ఒకదానికొకటియూ, శబ్ద (*zeugnū́-*)పూర్వభాగంతోనూ, ప్రతియోగంలో ఉండటంవల్లనే ప్రత్యేకంగా నిలచినవి. జెక్‌లో ప్రత్యయాత్మక అంత్యలోపం నియతమగు అంత్యంతో సమానమైన పాత్రనే ధరిస్తుందని (ప్రథమా ఏకవచనం žena కు ప్రతియోగంలో షష్టిబహువచనం žen (చూడు, మొదటిభాగం, అధ్యాయం 3, స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం). (చూడు, రెండోభాగం, అధ్యాయం 4, భాషా శాస్త్రీయ మూల్యం). ఇదేవిధంగా zéugnu-te, (you) *harness' 'నీవు సిద్ధపడు' కు విరుద్ధంగా గ్రీక్ *zeúgnu*! 'thou harness!' లేదా *rhêtor-os* మొదలైనవాటికి విరుద్ధంగా *rhêtor*, మరియు ఫ్రెంచ్‌లో *maršõ*! "let's walk

10. ఎఫ్. డి. ససూర్ సమాసాల గురించి అధ్యయనం చేయలేదు. ఏ విధంగానూ ఏకకాలిక దృక్పథం నుండి కాదు. అందుచేత సమస్యలోని ఈ భాగాన్ని ప్రక్కకు ఉంచాలి. అయిననూ, పైన ఉదాహరించినటువంటి, సమాసాలకు సంయోజక శబ్దాలకు మధ్యనున్న విభేదం, భాషాస్థితికి సంబంధించిన విశ్లేషణకి అనువర్తింపదు. ఉపఅంశాల ఈ గణన శబ్దాంశ నిర్వచనానికి సంబంధించి పైన ఉత్పన్నమయిన ఎక్కువ కష్టమైన ప్రశ్నకు జవాబు ఇస్తున్నట్లు నటించదు అని నిర్దేశించుట ఆవశ్యకం కాదు (చూడు: రెండోభాగం, అధ్యాయం 3, పరిమితి నిర్ణయంలోని వాస్తవిక బాధలు)

మనం నడుద్దాం''కు విరుద్ధంగా *marche* '(thou) walk నీవు నడువు!' గా లిఖితమగు marš ! అనునవన్నియూ శూన్యం అంత్యంగాగల ప్రత్యయాత్మక రూపాలు.

ప్రత్యయాత్మక అంత్యాన్ని లోపింపచేసి మనం ప్రత్యయాత్మక వికరణం (theme) లేదా ధాత్వంశం పొందుతున్నాము. ఇది సాధారణంగా సంబంధి శబ్దాల శ్రేణులను, వికృతులయిననూ కాక పోయిననూ పోల్చినపుడు యాదృచ్ఛికంగా ఉద్భవించునటువంటిన్నీ, ప్రతి శబ్దానికి ఒకే రకమగు ఉద్దేశాన్ని ప్రతిపాదించు ఒక సామాన్య అంశమే. ఉదాహరణకు, ఫ్రెంచ్ శ్రేణులలో *roulis* 'roll దొర్లు', *rouleau* 'దొర్లుసూది; *roulage* 'దొర్లేది', *roulement* 'rolling దొరలు నటువంటి' లలో ధాత్వంశమగు *roul-* నిలచిపోతుంది. కాని వ్యవహర్తలు వారి విశ్లేషణలో అప్పుడప్పుడు ఒకే శబ్దకుటుంబంలోని ధాత్వంశాలను పలురకాలుగా విడగొడ్తారు. *zeúgnū-mi, zeúgnū-s* మొదలైనవాటినుండి వేరు చేసిన *Zeugnū́-* ప్రథమ ధాత్వంశము, *zeúgnu* ను ఇతర శ్రేణులలో (ఒక ప్రక్క *zeúgnūmi, zeuktós, zeûksis, zeuktḗr, zugón* మొదలైన వాటితోను. వేరొక ప్రక్క *zeúgnumi, deíknūmi, órnūmi* మొదలైన వాటితోను) పోలిస్తే *zeúg-nu* అనే విభాగం స్వతః ప్రకాశితం కనుకనే అది అక్షయ ణీయం కాదు. అందుచే *zeug-* (దాని పర్యాయ రూపాలగు *zeug-, zeuk, zug-*, (చూడు, మూడో భాగం, అధ్యాయం 3, పర్యాయ రూపత, వ్యాకరణ బంధం) ద్వితీయ శ్రేణికి చెందు ధాత్వంశం కాని *Zeug-* అక్షయణీయం. సంబంధి రూపాల సాదృశ్యంతో దాని పరిక్షయం ఇంకా సాధించడం అసాధ్యం.

ఒకే కుటుంబలోని అన్ని శబ్దాలకు ఒకే రకంగా ఉన్న ధాతువు అక్షయణీయం. కాని ఏ కర్తృబోధక ఏకకాలిక విశ్లేషణ, ప్రతి అంశానికి సరిపడే అర్థాన్ని పరిగణించి వాస్తవిక (material) అంశాలను వేరుచేస్తుంది; ఈ విషయంలో సంబంధి శబ్దాలన్నిటికీ ఒకేరకంగా ఉండే అర్థం అమూర్తీకరణం, సామాన్యతల అధికోటి (highest degree) ని చేరుకునే అంశం ధాతువు. సహజంగా, అనిర్దిష్టత ఒక ధాతువుకూ మరొక దానికీ మారుతూ ఉంటుంది, కాని ఒక విధంగా అది ధాత్వంశం ఎంతవరకు న్యూనీకరణమో దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ధాత్వంశం ఎంత హ్రస్వీకరణమవుతూ ఉంటే అంత అధికంగా దాని అర్థం అమూర్తం అవడానికి అవకాశం ఉంది. ఈ విధంగా, *zeugmátion* ఒక చిన్న యుగ్మాన్ని, *zeûgma* ఏ యుగ్మాన్ని అయినాసరే, *zeug* కాడికికట్టుట లేదా గుర్రాన్ని బండికి కట్టుట అనే అనిర్దిష్ట అభిప్రాయున్ని సూచిస్తాయి.

ధాతువు, శబ్దాన్ని కలిగి ఉండదనీ, ప్రత్యక్షంగా దానితో సంసక్తమయే ప్రత్యయాత్మక అంత్యాన్ని కలిగిఉంటుందనీ తెలుస్తున్నది. అయిననూ, ఒక శబ్దం కనీసం వ్యాకరణాత్మక దృక్పథం నుండి అయినా, ఒక నుంచి నిర్దిష్ట భావానికి చిహ్నం; ఇది ధాతుగతమగు సామాన్య అమూర్త స్వభావానికి

ప్రతికూలం. కాని స్పష్టంగా మేళవించే అసంఖ్యాక ధాతువులు, ప్రత్యయాత్మక వికరణ విషయం ఏమిటి? ఒకే కుటుంబంలోని ప్రతి శబ్దంలో లభ్యమయే ధాతువు *phleg - phlog* - కి విరుద్ధంగా గ్రీక్ షష్ఠి *phlogós* ని తీసుకోండి. (*Phleg-ō* మొదలైన) మనం ఇపుడే ఉద్ఘాటనం చేసిన విభాగానికి ఇది వ్యతిరేకం గాదా? కాదు సామాన్య అర్థంతో *phleg - phlog* - ను విశిష్టార్థం ఉన్న *phlog*- నుండి వేరు చేయాలి లేదా అర్థానికి మాత్రమే పరిమితంచేసి వస్తుసంబంధి material) రూపాన్ని ఒకటిగానే పరిగణించే సాహసం చేయాలి, ఒకే వస్తు సంబంధి అంశానికి ఇక్కడ విభిన్న విలువలు ఉన్నాయి. అందుకే అది రెండు విభిన్న భాషా శాస్త్రీయ అంశాలను కలిగి ఉంటుంది (చూడు, రెండోభాగం, అధ్యాయం 2 భాషా విషయక మూర్త వస్తువులు). పైన *zeúgnū*! అనేది శూన్యం (zero) అనే ప్రత్యయాత్మక అంత్యం గల శబ్దం అని చూపటం జరిగింది. ఇదేవిధంగా, *phlog*- అనేది శూన్యమనే ప్రత్యయంకల వికరణం. వ్యాకుల పాటుకు అవకాశంలేదు. ధ్వన్యాత్మకంగా ఏక రూపం అగునపుడు కూడా ధాత్వంశం ధాతువుతో భేదిస్తుంది.

అపుడు ధాతువు, వ్యవహర్తల మనస్సునందు యాథార్థ్యం నిశ్చయంగా వ్యవహర్తలు దానిని సమాననియతత్వంతో ఎప్పుడూ ప్రత్యేకించరు. ఈ విషయం గురించి ఒకే భాషలోగాని, రెండు భాషల మధ్యకాని భేదాలు ఉన్నాయి.

కొన్ని నుడికారాల్లో, నిర్దిష్టగుణాలు వ్యవహర్తల దృష్టిలోకి ధాతువును తెస్తాయి. ఉదాహరణకు, జర్మన్‌లో ధాతువు చాలవరకు ఏకరూపం; ఎప్పుడూ చాలావరకు ఏకాక్షరం (streit-, *bind*-, *haft*- మొదలైనవి) అది కొన్ని నిర్మాణ సంబంధి నియమాలను అనుసరిస్తుంది; వర్ణాలు అసమీక్షకంగా కనబడవు; *occlusive* + *liquid* (స్పర్శధ్వని + పార్శ్వికం) వంటి కొన్ని హల్లుల శబ్ద-అంత్య సంయోజనాలు తొలగించటం జరుగుతుంది; *werk*-సాధ్యమే, *wekr*-కాదు; *helf* - *werd*- లు మనకు లభిస్తాయి గాని *hefl*-, *wedr* లు కావు

నియత పర్యాయ రూపతలు, విశేషించి అచ్చుల మధ్య ధాతువులు. ఉప అంశాల విషయంలో మనభావాన్ని బలహీన పరచటానికి కంటె, బలపరచటానికే సాధారణంగా దోహదం చేస్తాయి అని మనం గుర్తుంచుకొంటాము. ఇక్కడ కూడ. తన అపశ్రుతుల (చూడు మూడో భాగం, అధ్యాయం 3 క్రమ ధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు) పరివర్తన శీలమగు చర్య - ప్రతిచర్యల మూలంగా జర్మన్, ఫ్రెంచ్ భాషనుండి అధికంగా భేదించు చున్నది. సెమిటిక్ ధాతువులు అవే గుణాలను ప్రదర్శించును అత్యధిక ప్రమాణాల్లో కూడాను. ఇచట పరివర్తనాలు పూర్తిగా నియతాలు; అధిక సంఖ్యాక సంకీర్ణ ప్రతియోగాలను శాసిస్తాయి (హెబ్రూ *qā̆ṭal*, *qṭaltem*, *qṭōl*, *qiṭlū* మొదలైనవి ఒకే క్రియ యొక్క అన్ని రూపాలు అర్థం 'kill చంపుట') అంతియె కాక సెమెటిక్ ధాతువులకు, జర్మన్ ఏకాక్షరతకు సదృశ్యమగు, అంతకంటె కూడ

విస్పష్టమగు, గుణం ఉంది. అవి ఎల్లప్పుడూ మూడు హల్లులతో సంస్కృతమయి ఉంటాయి. (చూడు అయిదో భాగం అధ్యాయం 5. భాషాకుటుంబాలు, భాషా రూపాలు).

ఫ్రెంచ్ పూర్తిగా విభేదమయినది. దానికి బహుస్వల్పంగా పర్యాయ రూపతలు ఏకాక్షర ధాతువు (*roul-, march-, mang-*) లతో బాటు రెండు లేదా మూడు అక్షరాలతో ఉన్న ధాతువులు కూడా ఉన్నాయి (*commenc-, hésit-, épouvant-*) అంతియేకాక, నియమాలకు తగ్గించబడదగని వివిధ సంయోజనాలను ఈ ధాతువులు ముఖ్యంగా అంత్యస్థానంలో కలిగిఉంటాయి (*tu-er* 'kill' చంపుట', *regn-er* 'reign పరిపాలించుట', *guid-er* 'guide మార్గదర్శకం', *grond-er* 'growl గర్జించుట'. *souffl-er* 'blow దెబ్బ', *tard-er* 'delay ఆలస్యం', *entr-er* 'enter ప్రవేశించుట', *hurl-er* 'bark చెట్టు బెరడు' మొదలైనవి). ధాతుభావం ఫ్రెంచ్‌లో ఉండదనేది ఆశ్చర్యకర విషయంకాదు.

ఉపసర్గను, పర ప్రత్యయాన్ని నిర్వచించట మనేది ధాతువుని నిర్వచించటానికి ఒకభాగంగా ఉంది. ధాత్వంశంగా గుర్తించిన (*hupo-* గ్రీక్ hupo-*zeu'gnūmi* లో) శబ్దానికిముందు ఉపసర్గ ఉంటుంది. ప్రత్యయం అనేది, ధాత్వంశం చేయటానికి ధాతువుకి చేర్చే అంశం (ఉదా: *zeug-mat-*) లేదా ద్వితీయశ్రేణి ధాత్వంశం రూపొందించటానికి ప్రథమశ్రేణి zeug-mat) ధాత్వంశానికి చేర్చేఅంశం (ఉదా zeugmat-io-) ప్రత్యయం, ప్రత్యయాత్మక అంత్యం వలె, శూన్యం కావచ్చునని మనం పైనచూసేము. ప్రత్యయాన్ని నిష్కర్షించటం (extracting) ధాత్వంశ విశ్లేషణానికి మరియొకభాగం మాత్రమే.

*zeuk—tēr*లో,-ter- అనునది కర్తనిగాని లేదా పని చేసిన వాడనిగాని చెప్పటం లాగ, ప్రత్యయానికి కొన్నిసార్లు, ఒకమూర్తభావం, ఒకఅర్థం ఉంది. మిగతా సమయాల్లో *zeúg nū* (-mi) లో-nū వర్తమాన భావాన్ని వ్యక్తం చేయటం లాగా ప్రత్యయానికి వ్యాకరణాత్మక ప్రమేయం ఉంటుంది. ఉపసర్గ రెండు పాత్రలను కూడా నిర్వహించవచ్చు. కాని మనభాషలలో వీటికి వ్యాకరణాత్మక ప్రమేయం అరుదుగా ఉంటుంది. ఉదా:- జర్మన్ క్వార్థకాల (*ge - setzt* మొదలైనవి) *ge-* అనేది స్లేవిక్‌సాధక ఉపసర్గలు (perfecting prefixes) (రష్యన్ *na-pisát* మొదలైనవి)

ఉపసర్గకూడ, అతిసాధారణమైననూ, సాపేక్షంకాని గుణంద్వారా ప్రత్యయంతో భేదిస్తుంది. శబ్దంనుండి సమిష్టిగా ఉపసర్గను వేరుచేయటం సులభం కాబట్టి ఉపసర్గ సునిశిత పరిధికలది. ఉపసర్గస్వభావరీత్యా ఇది జరుగుతుంది. ఉపసర్గను తొలగించిన తరువాత సాధారణంగా సమిష్టిశబ్దం అట్లాగే ఉంటుంది. ఫ్రెంచ్ *recommencer* 'recommence పునః ప్రారంభం'; *commencer* 'commence ప్రారంభించు', *indigne* 'unworthy తగని'; *digne* 'worthy తగిన' *maladroit* 'unskilled నేర్పులేని'; *adroit* 'skilled నేర్పుగల', *contrepoids* 'conterweight ప్రతితూకం'. *Poids* 'weight తూకం' మొదలైనవి). లాటిన్, గ్రీక్, జర్మన్

విస్పష్టమగు ఉదాహరణలను ఇచ్చునవి. ఇంకనూ, అనేక ఉపసర్గలు స్వతంత్ర శబ్దాలుగా వ్యవహరిస్తాయి: ఫ్రెంచ్ *contre* 'against విరుద్ధంగా', *mal* 'ill చెడుగా', *avant* 'before ముందుగా' *sur* 'on మీదను', జర్మన్ *unter, vor* మొదలైనవి, గ్రీక్ *katá*, *pró* మొదలైనవి. కాని ప్రత్యయం పూర్తిగ విభిన్నమైనది. ప్రత్యయాన్ని తొలగించగా మిగిలిన ధాత్వంశం సంపూర్ణ శబ్దంకాదు : ఫ్రెంచ్ *organisation* 'organisation సంవిధానం' : *organis–* జర్మన్ *Trennung* : *trenn* - గ్రీక్ *zeúgma* : *zeug–* మొదలైనవి [11]. ఇంకొక విశేషమేమిటంటే ప్రత్యయానికి స్వతంత్రమగు ఉనికి లేదు.

ఫలితమేమంటే ధాత్వంశం మొదటిభాగాన్ని సాధారణంగాముందుగనే ఒక పరిధిలో ఉంచటం జరుగుతుంది. తదితర రూపాలతో పోల్చక ముందుగనే, వ్యవహర్తకు ఉపసర్గకు, తరువాయి భాగానికి మధ్య ఎక్కడ అడ్డుగీత గీయాలో తెలుస్తుంది. శబ్దం ఆఖరిభాగం విషయంలో ఇది నిజంకాదు. ఒకే ధాత్వంశాన్ని గాని ప్రత్యయాన్ని గాని కలిగియున్న రూపాలను మొదట పోల్చకుండగ సరిహద్దు రేఖను గీయనేలేము; పోల్చిన పదాల స్వభావాన్ని బట్టి తత్ఫలితాలగు పరిమితి నిర్ణయాలు (delimitations) భేదిస్తాయి.

కర్తృబోధకంగా (subjectively) ప్రత్యయాలు, ధాత్వంశాలు, విన్యాస క్రమాత్మక సాహచర్యాత్మక ప్రతియోగాలనుండే తమ విలువను గ్రహిస్తాయి. శబ్దంయొక్క ఏ రెండు ప్రతియోగిత భాగాలనుండి అయినా, సాధ్యమగు ప్రతియోగం అనేది ఉంటే, మనకు నిష్పాదకమగు రూపం, ధాత్వంశం సాధారణంగా కనబడతాయి ఉదాహరణకు, లాటిన్ *dictā tōrem* ని మనం *consul-em, ped-em* మొదలైన వాటితో పోలిస్తే ధాత్వంశం *dictā tō r-*(em)ని చూస్తాం; దానిని *lic - tōrem, scrip - tōrem* వంటి వాటితో పోలిస్తే *dictā - (tō rem)* ను; *pō - tā tō rem, can-tūtō rem* వంటి వాటిని అనుకుంటే (dic-*tā tō rem*) ను చూస్తాము. సాధారణంగా అనుగుణమయిన పరిస్థితుల్లో, వ్యవహర్త ప్రతిభావనా గమన విభజన చేయవచ్చును. (ఉదా am - ōrem, *a*^r^*d* - *ōrem* మొదలగు వాటినుంచి dictāt -ōrem ను; *ōr-ātōrem ar-ātōrem* మొదలైన వాటినుండి *dict - ā tō rem*). ప్రతికాలంలోని సామ్యతా నిష్పాద కాలలోను ఈ యాదృచ్ఛికతా విశ్లేషణా ఫలితాలు అగుపడతాయని మనకు తెలుసు (చూడు, మూడో భాగం, అధ్యాయము 5, సామ్యాను క్రమవికాసం) వాటి ద్వారా భాష గుర్తించి విలువలను ఆపాదించిన ఉపఅంశాలనూ (ధాతు

11. ఈ పద్ధతి, జర్మన్ మూలాల నుండి నిష్పన్నం అయే ఆంగ్ల శబ్దాలకు *(teach-er, sad-ly, hope-less)* తప్పకుండా అనువర్తితాలు కాకున్నప్పటికీ, రొమాన్స్ మూలాల నుండి *(duch-ess, appari-tion, cap-able)* నిష్పన్నమయే ఆంగ్ల శబ్దాల స్వాభావిక గుణం.

వులు, ఉపసర్గలు, ప్రత్యయాలు, అంత్యాలు) మనం వేరుచేయగలం.

3. వ్యుత్పత్తిశాస్త్రం (Etymology).

వ్యుత్పత్తి శాస్త్రం స్పష్టమైన ఒక అనుశాసనమూ కాదు; క్రమవికాసాత్మక భాషాశాస్త్ర విభాగమూ కాదు. భిన్నకాలిక ఏకకాలిక విషయాలకు సంబంధించిన సిద్ధాంతాల ప్రత్యేక అనువర్తనం మాత్రమే. శబ్దాలను వివరించడానికి ఏదో ఒక దానిని పొందేవరకు అది శబ్దాల చరిత్రని ఆధారంగా తీసుకుంటుంది.

శబ్దంయొక్క మూలం గురించి మాట్లాడటం, అది మరియొక దాని నుండి "వచ్చింది" అని చెప్పటం వివిధ విషయాలను వివక్షింప చేయవచ్చు; ఈ విధంగా ఫ్రెంచ్ *sel,* సామాన్యమగు ధ్వని పరిణామం ద్వారా లాటిన్ *sal* నుండి వచ్చింది; *labourer* 'prough దున్నటం', ప్రాచీన ఫ్రెంచి *labourer* 'work పని' నుండి, కేవలం అర్థంలో మార్పుద్వారా వచ్చింది. couver 'brood లాటిన్ 'iobeinbed' నుండి - అర్థం ధ్వని - రెండింటిలో మార్పు ద్వారా వచ్చింది; చివరగా ఫ్రెంచి *pommier* 'apple-tree ఆపిల్ చెట్టు' apple 'ఆపిలీ నుండివచ్చిందన్న ప్రతిపాదన వ్యాకరణాత్మక రూపనిష్పత్తి సంబంధాన్ని చూపుతుంది. మొదటి మూడు ఉదాహరణలు భిన్నకాలిక రూపతలను గురించినవి. నాల్గవది అనేక విభిన్న రూపాలఏకకాలిక సంబంధంమీద ఆధారపడుతుంది. ఈ సంబంధం వ్యుత్పత్తి పరిశోధనలో అతి ముఖ్యమైనదని భాగమని సామ్యత గురించి చెప్పిన ప్రతి విషయం చూపుతుంది.

*bonus* వ్యుత్పత్తిని అంతకు ముందున్న *duenos* ని తిరగ తోడటం వలన నిర్ణయించటం అసాధ్యం. కాని *bis* అనేది *duo* తో సంబంధాన్ని వివక్షిస్తూ *dvis* కిచెందినట్లు తెలిస్తే, అపుడు పద్ధతి వ్యుత్పత్తి సంబంధి అవుతుంది. సాదృశ్యం *oiseau, auis* ల మధ్య సంబంధాన్ని తెలిపింది. కనుక ఫ్రెంచి *oiseau 'bird'* పక్షి లాటిన్ avicellus లను పోల్చటానికి ఇదే అనువర్తిస్తుంది.

వ్యుత్పత్తి శాస్త్రం అనేది ముఖ్యంగా శబ్దాలకు ఇతర శబ్దాలతో గల సంబంధం గురించి చారిత్రాత్మక అధ్యయనం ద్వారా, వాటిని వివరించడమే. ధ్వనికి, అర్థానికి (సంకేతం యొక్క యాదృచ్ఛిక స్వభావం యొక్క నియమం ఘటం చూడు) మధ్యను ఆవశ్యకమగు సంబంధాలు లేవు కనుక వివరించడం అంటే తెలిసిన పదాలకు సంబంధం చూపడం. భాషా శాస్త్రంలో శబ్దాన్ని *వివరించటం అంటే దానిని ఇతర శబ్దాలతో సంబంధింప* చేయటం (సంకేతం యొక్క యాధృచ్ఛిక స్వభావ నియమం చూడు. మొదటి భాగం అధ్యాయం 1, నియమం 1. సంకేతం. యాధృచ్ఛిక స్వభావం)

వ్యుత్పత్తి శాస్త్రం కేవలం పృథక్కరణ శబ్దాలను వివరించి, ఆగిపోదు. అది శబ్దకుటుంబాల చరిత్రను నిష్పాదక అంశాల కుటుంబాల-ఉపసర్గలు మొదలైన వాటి చరిత్రను సంకలనం చేస్తుంది.

స్థితిశీల, క్రమవికాసాత్మక భాషా శాస్త్రంవలె వ్యుత్పత్తి శాస్త్రం 'విషయాలను వర్ణిస్తుంది. కాని ఈ వర్ణన అనువర్తనీయం కాదు, ఎందుకంటే ఇది ఏ నిర్ణీత క్రమాన్ని అనుసరించ లేదు. శబ్ద చరిత్రను సంకలనం చేయటంలో ,వ్యుత్పత్తి శాస్త్రానికి కావలసిన దత్తాంశాలు ధ్వని శాస్త్రం నుండి, గాని పద నిర్మాణ శాస్త్రంనుండి గానిశబ్దార్థ శాస్త్రం మొదలైన వాటినుండి గాని స్వీక రిస్తుంది (వ్యుత్పత్తిశాస్త్రం). తన లక్ష్య సాధనలో భాషాశాస్త్రం సమకూర్చిన ప్రతి సాధనాన్ని ఉపయోగిస్తుంది, కాని భాషాశాస్త్ర ప్రక్రియల స్వభావంతో దానికి ప్రమేయంలేదు.

నాల్గవ భాగం

# భౌగోళిక శాస్త్రం

## మొదటి అధ్యాయం

## భాషా విభిన్నత

భాషాశాస్త్ర దృగ్విషయాల భౌగోళిక సంబంధాలను గురించిన ప్రశ్న నుమనం ఆలోచిస్తూ ఉంటే సమకాలిక భాషాశాస్త్రాన్ని వదలి తులనాత్మక భాషాశాస్త్రంలోకి ప్రవేశిస్తాం. బాహ్య భాషాశాస్త్రం యొక్క పరిధి గురించి ఉపోద్ఘాతం అయిదవ అధ్యాయంలో ఆకార మాత్రంగా పేర్కొనటం జరిగింది.

భాషాధ్యయనంలో విస్పష్టమయిన విషయం ఏమంటె వాటి విభిన్నత-ఒక దేశానికి మరొక దేశానికి మధ్య లేదా ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య కనబడే భాషా విభేదాలు. కాలావసరణలు తరచుగా పరిశీలకుని కంట బడవు. కాని స్థలావసరణలు అవ్యవహితంగా ప్రభావితం చేస్తాయి. ఆటవికులు కూడా భిన్నభాషలను మాట్లాడే ఇతర తెగల తమకున్న సంబంధాలవల్ల తాము వాటిని అవగాహన చేసుకొంటారు. నిజానికి ఒక జాతి తన నుడికారాలను గుర్తించేటట్లు చేసేవి ఈ సాదృశ్యాలే.

ఈ భావన ఆదిమ జనులు భాషను, వస్త్రధారణ గానో ఆయుధాల వలెనో ఒక అలవాటుగాగాని ఆచారంగాగాని పరిగణించేటట్లుగా చేసిందని మనం గుర్తిస్తాము. నుడికారం (*idiom*) అనే పదం భాషను సమాజంలోని విచిత్ర లక్షణాలను ప్రతిబింబింప చేసేదిగా సరిగా ఉపలక్షించింది. (గ్రీక్‌లోని *idiōma* ఈ వరకే 'ప్రత్యేక ఆచారం' (special custom) అనే అర్థాన్ని పొందింది). ఈ అభిప్రాయం సరిఅయినదైననూ శరీరపు రంగు లేదా తల ఆకారంలాగా భాష, అనేది ఒక దేశ లక్షణాన్నికాక ఒక జాతి లక్షణంగా గుర్తించేటప్పుడు పొరపాటులకు దారితీసింది,

ప్రతిదేశం తన నుడికారపు అధిక్యాన్ని గుర్తిస్తుందనీ ఇతర భాషలు మాట్లాడేవారు మాట్లాటానికి అశక్తులని భావిస్తుందని గుర్తించాలి. ఉదాహరణకు, గ్రీక్ *bárbaros* కు 'అస్పష్టంగా మాట్లాడే వాడు' అని స్పష్టంగా

అర్థం; అది లాటిన్ *balbus* కి సంబంధించినది. రష్యన్‌లు జర్మనులకు *Nê mtsy* 'mutes మూగవారు' అని అంటారు.

అపుడు భాషాశాస్త్రంలో చేసిన మొదటి పరిశీలన భౌగోళిక విభిన్నతయే. అది భాషలోని శాస్త్రీయ పరిశోధన రూపాన్ని గ్రీకుల్లో సైతమూ, నిర్ణయించింది. నిశ్చయంగా గ్రీసు సరిహద్దులకు ఆవల సాధారణంగా వారికి ఆసక్తిదాయకం కాదు కాబట్టి వివిధ హెలెనిక్ మాండలికాల విభిన్నతలోనే కేవలం గ్రీకులు సంబంధించి ఉన్నారు.

కాని రెండు నుడికారాలు భేదించాయి అని గుర్తించగనే సహజంగా సాదృశ్యాలకోసం వెతుకుతారు. ఇది వ్యవహర్తల సహజస్వభావం. కర్షకులు, తమ అపభాషను, పొరుగు గ్రామంలో వ్యవహరించబడే దానితోనే పోల్చడానికి ఇష్టపడతారు. వివిధ భాషలను మాట్లాడే ప్రజలు తమ సామాన్య లక్షణాలని గుర్తిస్తారు. కాని ఒక విశిష్ట కారణంచేత విజ్ఞానశాస్త్రం అటువంటి పరిశీలనా ఫలితాలను ఉపయోగించడానికి చాలాకాలం నిరీక్షించింది. ఉదాహరణకు, గ్రీకులు లాటిన్, పదజాలానికీ, తమ పదజాలానికి మధ్య ఉన్న అనేక పోలికలను గుర్తించారు. కాని ఏ భాషాశాస్త్ర నిర్ధారణలను చేయలేక పోయారు.

భాషాశాస్త్ర సాదృశ్యాల శాస్త్రీయ పరిశీలన, రెండు ఎక్కువ నుడికారాలకు ఉన్నదని నిరూపిస్తుంది. అంటే వాటికి ఒకే మూలం ఉంటుంది, అని నిరూపిస్తుంది. సంబంధి భాషల వర్గం ఒక కుంటుంబం అవుతుంది. ఆధునిక భాషాశాస్త్రం చాలా కుటుంబాలను ఒకదాని తరువాత ఒకదానిని గుర్తించింది. ఇండో - యూరోపియన్ సెమెటిక్, బంటో [1] మొదలైనవి. క్రమంగా ఒకదానితోఒకటి పోల్చటంవల్ల ఎక్కువ ప్రాచీనమైన విశాలమైన అనుబంధాలు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తాయి. ఫినో్న యుగ్రియన్, [2] ఇండో యూరోపియన్ కుటుంబాల మధ్యనూ, ఇండో యూరోపియన్ సెమెటిక్‌లు మొదలైన వాటి మధ్యను సాదృశ్యాలను పొందటానికి ప్రయత్నాలు జరిగాయి. కాని అటువంటి సాదృస్యాలు ఎల్లప్పుడూ దుర్తరమైన అవ్యాఘాతాలను (insuperable barriars) ఎదుర్కొంటాయి. సంభావ్యమగుదానిని,సిద్ధాంతీకరించ కలిగిన దానిగా ఎవరూ భ్రమించరాదు. భాషల విశ్వజనీన సంబంధం సంభావ్యం కాదు కాని అది నిజమయి నప్పటికీ ఇటాలియన్ భాషాశాస్త్రజ్ఞుడు

---

1. దక్షిణ ఆఫ్రికాలోని కొన్ని తెగలు ముఖ్యంగా ఖఫీర్లు మాట్లాడే భాషల సమూహం బంటూ.

2. ఇతర భాషలలో — అసలైన ఫిన్నిష్ లేదా సేమీమోర్ ద్వచియన్, లాప్ మొదలగు భాషలను చేర్చుకొనెనటువంటి, ఉత్తర రష్యా సైబీరియాలలో వ్యవహరించే ఒక భాషాకుటుంబం. నిస్సందేహంగా ఈ భాషలన్నీ ఒక సామాన్యమైన మూలక నుడికారానికి చెందుతాయి. అన్నిటిలోనూ సామాన్య లక్షణాలు కనబడుతున్ననూ అనురూపితమగు మూలంగల యూరల్ - అల్‌టైక్ భాషావర్గంలోని భాగమే ఈ కుటుంబము.

ట్రొంబెట్టి[3] నమ్మినట్లు - వ్యవహితమగు అధిక సంఖ్యాక పరిణామాల చేత అవి నిరూపితం కాలేదు.

సంబంధి వర్గాలలోని విభిన్నత కాక, అవుడు నిరపేక్షమైన విభిన్నత ఉంది - గుర్తింప వీలుకాని లేదా నిర్దేశించ లేనటువంటి బాంధవ్యంకల భాషా విభేదాలు కలవు. వివిధ తరగతులకు చెందిన వీటికి ప్రతి ఒకదానితో భాషా శాస్త్రం ఏపద్ధతిని ఉపయోగించాలి? అతి సామాన్యమగు రెండవదానితో ప్రారంభిద్దాము. మనం ఇప్పుడే గమనించినట్లు అసంఖ్యాకమగు భాషలు భాషాకుటుంబాలు అసంబంధీకములు. ఇండో-యూరోపియన్ భాషలను చూస్తే చైనీస్ ఒక మంచి ఉదాహరణ. సాదృశ్యం ఎప్పుడూ సంభవమూ, ఉపయోగకరమూ కాబట్టి అవి భేదిస్తున్నాయి అనే విషయానికి, అవి పోల్చటానికి వీలులేనివి అని అర్థం కాదు; అవి వ్యాకరణాత్మక అవయవాలకు, అభిప్రాయవ్యక్తీకరణలోని సాధారణమార్గాలకు ధ్వని రీతులకు కూడ అనువర్తిస్తాయి; భిన్నకాలి విషయాలు, రెండు భాషల ధ్వన్యాత్మక క్రమవికాసం, మొదలైనవి కూడ దాని లోనే చేరతాయి. అగణనీయ మయినా కూడ సాదృశ్యం యొక్క సంభవనీయతలు, భాషా పెరుగుదలను నిర్ణయించే నిత్యమగు ధ్వని, మనస్తత్వ సంబంధము అగు దత్తాంశాలచేత అపరిమితం అవుతాయి; పారస్పరికంగా ఈ నిత్యమగు దత్తాంశం ఎప్పుడూ సంబంధి భాషల ఏ సాదృశ్యానికయినా ప్రదానలక్ష్యం.

భాషా కుటుంబాలలో ఉన్నటువంటి విభేదాల ఇతర వర్గం, సాదృశ్యానికి అపరిమితమగు తావును కలిగి ఉంది. ఏ స్థాయిలోనయినా రెండు నుడికారాలు భేదించవచ్చు. జెండ్ సంస్కృతములవలె అవి ఒకదానితోనొకటి స్పష్టమగు పోలికను కలిగి ఉండవచ్చు లేదా సంస్కృతం, గ్రీక్‌ల వలె పూర్తిగా అసదృశాలు కావచ్చు. మధ్యస్థ రకాలు అన్నియూ సంభవాలే. గ్రీక్ లాటిన్‌లు, సంస్కృతం వంటి వాటితో కంటె పారస్పరికంగా అధికంగా సంబంధించినది. స్వల్పమైన నుడికారాల భేదాలు ఉన్న వీటిని మాండలికాలు అంటారు. కాని ఈ శబ్దాన్ని తేలికగా ఉపయోగించాలి. భాషలు, మాండలికాలు, పరిణామాత్మకంగా (quantitatively) భేదిస్తాయి కాని స్వాభావికంగా కాదు. (చూడు నాలుగో భాగం. అధ్యాయం 3. భౌగోళిక విభిన్నతకు కారణాలు.)

3. అతని L' unita' d'origine del linguaggio, Bologna 1905 చూడండి.

# అధ్యాయం 2

## భౌగోళిక విభిన్నతలోని చిక్కులు

(Complications of Geographical Diversity)

### 1. ఏకస్థలంలో అనేక భాషల సహజీవనం

(Coexistence of several languages at the same point)

ఇప్పటి వరకు భౌగోళిక విభిన్నతను, తన ఆదర్శ రూపంలో చూపించటం జరిగింది. ఎన్ని భిన్న భిన్న భాషలుండిన అన్ని రాజ్యాలు (territories) ఉండినవి. భాషావిభిన్నతలో భౌగోళిక విభజన (separation) ఇప్పటికినీ ఎక్కువ సామాన్యమైన శక్తి కాబట్టి మన పద్ధతి న్యాయమైనదే. కాని ఆదర్శనీయమగు సంబంధాన్ని కల్లోల పరచేటటువంటి ఒకే ప్రాంతంలో వివిధ భాషల సహజీవనానికి కారణ భూతాలు అయే గౌణ విషయాలు ఉన్నాయి.

మనం రెండు విషయాలను పరిశీలిద్దాము. మొదటిది, రెండు నుడికారాల, సహజమైన మిశ్రమం లేదా వ్యవస్థలో మార్పుగా పరిణమించే అంతర్-వ్యాప్తి, (నార్మనుల విజయం తరువాత ఆంగ్లం) స్థలం స్పష్టంగా విభజింపబడిననూ, స్విట్జర్లాండులో వలె, ఒకే రాజ్యపు సరిహద్దులలోనే ఉన్నటువంటి వివిధ భాషల రాజకీయ ఉపప్లవం రెండవది. ఒక దానిలో ఒకటి అంతర మేళనం లేకుండగ ఒకే స్థలంలో ప్రక్కప్రక్కనే (side by side) రెండు నుడికారాలు ఉండగలవనేది మనకు కావలసిన విషయం. ఇది తరచు సంభవమే కాని ఇది రెండు రకాలుగా ఉన్నది.

మొట్ట మొదట కొత్తగా వచ్చిన వారు వారి భాషను దేశీయ భాషపై అధ్యారోపించవచ్చు. ఉదాహరకు, దక్షిణఆఫ్రికాలో, రెండు అనుక్రామిక వలసలు, ఈనాడు వివిధ నీగ్రో మాండలికాలతో సమానంగా ఉన్న డచ్, ఆంగ్లములను ప్రవేశ పెట్టాయి: అదే విధంగా మెక్సికోలో స్పానిష్ ప్రవేశ పెట్టడం జరిగింది. అటువంటి భాషా ఆక్రమణలు ఆధునిక కాలంలో విశేషమేమీ కావు. శతాబ్దాల తరబడి దేశాలు అంతర్ మేళనం చెందినప్పటికీ తమ తమ నుడికారాలను భిన్నంగానే ఉంచుకుంటున్నాయి. ఈ విషయాన్ని గ్రహించటానికి ఆధునిక యూరప్ పటాన్ని చూడటం మాత్రం ఆవశ్యకం; కేల్టిక్, ఆంగ్లాలతో ఐర్లాండు; చాలామంది ఐరిష్ ప్రజలు రెండు భాషలనూ మాట్లాడుతారు. బ్రెటానీలు ఫ్రెంచ్, బ్రెటన్‌లు (బ్రిటానీ లోని కెల్టిక్ భాష) బాస్క్- (Basque) ప్రాంతంలో ఫ్రెంచ్ స్పానిష్‌లు బాస్క్-భాషలు, ఫిన్‌లాండ్‌లో,

చాలాకాలం వరకు స్వీడిష్, ఫ్రెంచ్‌లు కలసి ఉండేవి, క్రొత్తగా రష్యన్, కూడా చేరింది. కోర్లాండ్ (Courland) లివోనియాలతో, లెటిష్,జర్మన్,రష్యన్, మాట్లాడటం జరుగుతున్నది: మధ్యయుగాల్లో హాంసియాటిక్ లీగ్ (Houseatic league) ల పాలనతో వలసవచ్చినవారు ఏర్పరచిన జర్మన్,జనాభాలో ఒక ప్రత్యేక భాగానికే చెందుతుంది. తరువాత విజయాలవల్ల రష్యన్ ప్రవేశించింది. లిథుయానికి పోలెండులో గల పూర్వ సంపర్క ఫలితంగా పోలిష్ భాషా ప్రతిష్ఠాపన అనుబంధఫలితంగా రష్యన్ ప్రతిష్ఠాపన జరిగింది. పదునెనిమిదవ శతాబ్దం వరకూ స్లేవిక్ జర్మన్‌లు ఎల్బికి తూర్పున ఉన్న జర్మనీ ప్రాంతంలో వాడుకలో ఉండేవి. ఇతర దేశాల్లో భాషలు ఇంతకంటె మిశ్రితమైనాయి: మేసిదోనియాలో ఊహకి అందిన ప్రతి భాష లభ్యమవుతుంది. టర్కిష్, బల్గేరియన్, సెర్బియన్, గ్రీక్, ఆల్బేనియన్, రుమేనియన్ మొదలైనవి-విభిన్న ప్రాంతాల్లో విభిన్న మార్గాల్లో ఆ భాషలు మిశ్రితమయినాయి.

సహవర్తినులగు భాషలు ఎల్లప్పుడూ నిరపేక్షంగా మేళవించవు. వాటికి తగిన ప్రాంతీయతా వ్యాప్తి ఉండవచ్చును, రెండు భాషల్లో ఒకటి నగరంలోను, రెండవది గ్రామంలోను వ్యవహరింపబడవచ్చును కాని అటువంటి వ్యాప్తి ఎప్పుడూ విస్పష్టంగా ఉండదు.

ప్రాచీన కాలంలో కూడా ఈ విషయం ఇట్లానే ఉండేది. రోమను సామ్రాజ్యం యొక్క భాషా సమ్మత విభజన పటం ఇంతవరకు వివరించిన ఇటువంటి విషయాలను ప్రదర్శిస్తుంది. ఉదాహరణకు, రిపబ్లిక్ ముగియు సరికి, కేంపేనియాలో మూడు లేదా నాలుగు భాషలు ఏర్పడినాయి. పోంపై (Pompeii) శిలాశాసనాల చేత గుర్తించబడిన ఆస్కన్, నేపల్స్, మొదలైన వాటిని స్థాపించిన వలసీయుల భాష యగు గ్రీక్; లాటిన్ బహుశా రోమన్స్ రాకకు పూర్వం ప్రసిద్ధినొందిన భాషయగు ఎట్రూస్కన్ (ఇటలీలోని ఎట్రూరియా భాష) కార్తేజ్‌లు ప్యూనిక్ లేదా పొనీంగియన్ లాటిన్ (అరబ్బుల దండ యాత్రా కాలంలోకూడా ఉనికిని కలిగిఉన్నది)తో బాటు నిలచినవి; ఇంకను కార్తేజియన్ ప్రాంతంలో ద్యూమిడియన్ నిశ్చయంగా వ్యవహరించటం జరిగింది. ప్రాచీన కాలంలో మెడిటరేనియన్ డెల్టాలోని ఏక భాషా దేశాలను అపవాదాలుగా పరిగణించవచ్చు.

అధ్యారోపణకు సాధారణ కారణం దండయాత్ర, కాని వలస రూపంలో శాంతియుతంగా చొరబడటం కూడా రావచ్చు, లేదా దేశదిమ్మరి జనము (nomadic tribes) తమ మాండలిక భాషను తమతోబాటు కొని పోవచ్చు. విశేషించి నిబిడమైన గ్రామాలను రూపొందించి, హంగేరిలో స్థిరపడిన జిప్సులు చేసింది అదే; వారి భాషల పరిశీలన వల్ల వారేనాడో ఇండియా నుంచి వచ్చినవారని తెలుస్తున్నది. డాన్యూబ్ ముఖం వద్దనున్న జోబ్రూజాతో చెదురు మదురుగా ఉన్న టాటార్ గ్రామాలు, ప్రాంతీయ భాషా సమ్మత విభజన పటంలో చిన్న ముక్కలుగా కనబడతాయి.

2. సారస్వత భాష, స్థానిక నుడికారం

మరింత వివరంగా పరిశీలించినప్పుడు, సహజ నుడికారంపై సారస్వత భాషా ప్రభావం చూపినపుడు భాషాధిక్యతకు భంగం వాటిల్లవచ్చు. దేశ నియమితమైన ఒక నాగరికతదశను చేరినప్పుడల్లా ఇది జరుగకుండా ఉండదు. సాహిత్యపరమైన భాష అంటే కేవలం సాహిత్యంలో వాడిన భాషేకాదు; అంతకంటే సామాన్య భావంతో సమగ్ర జాతి అంతటికి ఉపయుక్తమయే-అధికారక భాషో లేదా మరొకటో ఏదోరకమైన శిష్ట భాష అని నా భావము. పూర్తి స్వేచ్ఛనిస్తే భాషకు, ఒకదానికంటె ఇంకొకటి ఉపయుక్తంకాని మాండలికాలు మాత్రమే ఉంటాయి; ఈ కారణంచేత అది మామూలుగా విభజన అవటం జరుగుతుంది. కాని అభివృద్ధిపొందుతున్న నాగరికతతో సందేశ ప్రేషణాలు(Communications)కూడా అభివృద్ధిలో ఉన్నవి కనుక ఏదో విధమైన నిర్వివాద ఆచారము వాడుకలో ఉన్న మాండలికాల్లో ఒక దానిని, దేశం యావత్తును ప్రభావితం చేసే ప్రతి విషయం యొక్క సాధనంగా ఎన్నుకుంటుంది. ఈ ఎన్నికకు కారణాలు చాలా వరకు భేదిస్తాయి. ఒక్కొక్కప్పుడు నాగరికత ప్రబలిన ప్రాంతం, మాండలికాన్ని గాని లేదా రాజకీయంగా ఆధిక్యతను పొంది కేంద్రంలో శక్తిమంతమైన రాష్ట్రం యొక్కమాండలికాన్నిగాని ఎన్నుకోవడంజరుగుతుంది. ఒకప్పుడు న్యాయస్థానం (court) తన మాండలికాన్ని దేశంపై అరోపిస్తుంది. అధికారిక ప్రామాణిక స్థితికి పెరిగిన తరువాత విశేషాధికార యుక్తమైన (Privileged) మాండలికం, చాలా అరుదుగా పూర్వం ఉన్నట్లు ఉంటుంది. ఇతర ప్రాంతాల నుంచి మాండలిక అంశాలను పొందుతుంది; మౌలిక స్వభావాన్ని పూర్తిగా విడవక పోయినప్పటికీ అధికంగా సంకలితమవుతుంది. ఐల్‌డిఫ్రాంస్ మాండలికాన్నే ఈ విధంగా సాహిత్యపర మయిన ఫ్రెంచ్‌లోనూ ప్రయాణ మయిన ఇటాలియన్‌లో టాస్కిన్ని స్పష్టంగా గుర్తించడం జరుగుతుంది. కాని సాహిత్యపరమైన భాష ఒక రోజు లోనే ఆరోపితం కాదు: అధిక సంఖ్యాకమైన జనాభా ప్రమాణ భాషను, స్థానిక అప భాషను వ్యవహరించే ద్విభాషీయులే. ఫ్రాన్స్‌లోని సవాయ్ (Savoy) వంటి అనేక భాగాల్లో ఇంకనూ ప్రాంతీయ అపభాషను తొలగించుకొనకుండ వివక్షితమైన భాషగా ఫ్రెంచ్ ఉన్నచోట అధికారక భాషతో బాటు మాండలికాలు నిలచి ఉన్న జర్మనీ, ఇటలీలలో ఇది సాధారణంగా సంభవిస్తుంది.

నాగరికత ఒక నియత దశకు చేరిన దేశాలన్నిటిలో ఇది సామాన్యవిషయము. గ్రీకులకు, అటిక్ ఇయానియాన్‌లనుంచి నిష్పన్నమయిన(*koinè*,)సహజీవనం గడపుతున్న స్థానికమాండలికాలతోబాటు ఉన్నది. బహుశా ప్రాచీన బాబిలోన్‌కి కూడా తన అధికారిక భాష, ప్రాంతీయ మాండలికాలు ఉండి ఉండేవి.

ప్రామాణికభాష లేఖనప్రయోజనాన్ని ఆవశ్యకంగా సూచిస్తుందా? సూచించదని హోమర్ పద్యాలు నిరూపిస్తునట్లు కనిపిస్తున్నాయి. లేఖనం అత్యల్పంగా ఉపయోగించటం జరిగిన, లేదాపూర్తిగా ఉపయోగించటం జరగని కాలంలో ఆ పద్యాలు రచించటం జరిగినా కూడా వాటి భాష రూఢంగాను,

సాహిత్య భాషా లక్షణాలతోను ఉన్నది.

ఈ అధ్యాయంలో చర్చించిన విషయాలు, భాషల చరిత్రలో సాధారణ శక్తులుగా చలామణి అవగలిగినంత సామాన్యమైనవి. కాని మన ప్రయోజనం కోసం స్వాభావిక భౌగోళిక విభిన్నతిని గురించిన ప్రాథమిక దృగ్విషయాన్ని కప్పిపుచ్చే ప్రతి విషయం నుంచి వైదొలగాలి; విదేశ భాష లేదా సాహిత్య ప్రభావం నుంచి భాష యొక్క ఏ రూపస్థితినుంచి అయినా ఆ దృగ్విషయాన్ని విడిగా పరిగణించాలి. రీతి బద్ధమైన ఈ సామాన్యీకరణం యథార్థ్యానికి ప్రతికూలంగా ఉన్నట్లు అగుపడుతుంది కాని సహజ సత్యాన్ని మొదట దానితోనే అధ్యయనం చేయక తప్పదు.

ఈ నియమానికి అనుకూలంగా, బెల్జియంలోని ఫ్లెమిష్ భాగంలో ఉన్నది కనుక బ్రస్సెల్స్, జర్మానిక్ అని మనం చెప్పాలి. అక్కడ ఫ్రెంచ్ వ్యవహరించటం జరిగినా కూడా ఫ్లెమిష్, వాలూన్, ప్రదేశాల నడుమనున్న సరిహద్దే ఇచట ముఖ్యమైనది. ఈ కారణంవల్లనే లైజే (Liége) వాలూన్ ప్రదేశంలో ఉన్నప్పటికీ రొమాన్సుభాష అయింది. ఫ్రెంచ్ అదేజాతికి చెందిన మాండలికంపై అధ్యారోపితం చేయటం జరిగిన విదేశభాష అయింది. ఇదేవిధంగా భాషా శాస్త్రీయంగా బ్రెస్ట్, బ్రెటాన్‌కి చెందుతుంది. అక్కడ వ్యవహరించబడే ఫ్రెంచ్‌కి బ్రెటానీ ప్రదేశ స్థానిక నుడికారంతో ఏమాత్రం పోలికలేదు. చాలావరకు కేవలం హైజర్మన్ వినబడే చోటగు బెర్లిన్,తో జర్మన్ మొదలైన వాటికి చెందినది.

అధ్యాయం-3

# భౌగోళిక విభిన్నతకు కారణాలు


## 1. *ప్రాథమిక కారణం, కాలం*

నిరపేక్ష విభిన్నత కేవలం నిరాధారమైన సమస్యలను తెచ్చిపెడితే (చూడు. నాలుగోభాగం. అధ్యాయం 2 భౌగోళిక విభిన్నతలోని చిక్కులు), సంబంధిభాషలమధ్య విభిన్నత పరిశీలన యోగ్యమవుతూ ఐక్యతను సూచిస్తుంది. గ్రామ్యలాటిన్. గాల్‌లోని ఉత్తర దక్షిణ భాగాలలో విభిన్నంగాఉంది. అనటం ఫ్రెంచ్, ప్రోవెన్‌షాల్ (provencial)ల ఏక మూలాన్ని విశదీకరిస్తుంది.

సాధ్యమైనంతవరకు సిద్ధాంత పరిస్థితిని సూక్ష్మీకరించడం ద్వారా స్థల భేదాల ప్రాథమికకారణాన్ని మనం గ్రహించగలము. స్పష్టమైన పరిమితీ కృత కేంద్రం (ఉదా॥ ఒక చిన్న ద్వీపం)వద్ద వ్యవహరింపబడిన భాషను వలసీయులు మరో స్పష్టమైన పరిమితీ కృతకేంద్రానికి (ఇంకొక ద్వీపానికి) తీసుకుపోతే ఏం జరుగుతుంది? కొంత కాలపరిమితి తరువాత పదజాలం, వ్యాకరణం ఉచ్చారణ మొద

లైనవాటిపై ప్రభావం చూపే వివిధరకాలయిన భేదాలు మూలభాషను (source, S) స్థిరీకృత (settlement, S') భాషనుంచి వేరుచేస్తాయి.


మౌలికమైన నుడికారం స్థిరంగా నిల్చి ఉండి ఆరోపిత నుడికారం మాత్రమే మార్పు పొందుతుందని కాని దానికి విపరీతంగా జరుగుతుందని కాని ఊహించటం పొరపాటు . నవప్రవర్తనం. ఏదో ఒకపక్షంలో లేదా ఉభయ పక్షాల్లో ఒకే కాలంలో ప్రారంభంకావచ్చు. *b,c,d*,లు మొదలైనవి ఆదేశాలు కాగల ఒకభాషాలక్షణం '*a*' ను తీసుకోండి. మూడు భిన్నమార్గాల్లో విభేదం సంభవించవచ్చు.




ఏ భాషలోని నవప్రవర్తనాలయినా సమాన ప్రాధాన్యత కలవి కాబట్టి ఏకపక్షవాదం సరిపోదు.

ఈ విభేదాలను ఏది సృష్టించింది? కేవలం స్థలమే కారణ భూతమని అనుకోవటం భ్రమ. స్థలం, తానుగా భాషను ప్రభావితం చేయలేదు. s' కు చేరిన మరుసటి రోజు, s నుంచి వలస వచ్చిన వారు తాము సరిగా క్రిందటి రోజున మాట్లాడిన భాషనే మాట్లాడారు. కాలం స్థలంకంటె అల్పమూర్తం (concrete) కాబట్టి దాని గురించి మర్చిపోవటం సులభం కాని భాషా విభేదానికి అదేనిజమైన కారణం. భౌగోళిక విభిన్నతను కాలబోధక (temporal) విభిన్నత అనాలి.

విభేదాత్మకమైన *b c* అనే గుర్తులను తీసుకోండి. ఏ వ్యవహర్తలు మొదటి ధానినుంచి రెండవదానికి, రెండవదానినుంచి మొదటిదానికి మారరు. ఐక్యత ఏవిధంగా విభిన్నతకి దారితీసిందో కనుక్కొనేందుకు, *b, c* లు ప్రత్యామ్నాయాలుగావచ్చిన మూలకము *a*ని చూడాలి. *a* అనేది తరువాతి రూపాలయిన *b, c* లకు దారి చూపింది. ఇటువంటి విషయాలన్నింటికీ పనికి వచ్చేది ఈదిగువన ఉన్న భౌగోళిక విభిన్నతల పటము.



రెండు నుడికారాల వేర్పాటు దృగ్విషయం యొక్క స్పష్టవ్య రూపాన్ని చూపుతుంది. కాని దానిని విశదపరచదు. నిశ్శంశయంగా అంతరంలో అపసరణం ఎంత చిన్న దయినాసరే ఆవశ్యకమైన నియమము; కానీ దూరం తనకు తానుగా విభేదాలను సృష్టించదు. ఘన పరిమాణాన్ని కొలవటం లోతు అనే మూడవ ముఖం (dimension) చేత జరుగుతుంది; కాని ఏకతలంచేత కాదు; అదే విధంగా భౌగోళిక విభిన్నత కాల సహితంగా బహిర్వర్తితం అయినపుడు మాత్రమే సమగ్రంగా చిత్రించటం జరుగుతుంది.

పరిసరాలు, వాతావరణం, స్థానవర్ణన స్థానిక ఆచారాలలోని (నావికా జన ఆచారాలు పర్వత ప్రాంతాల వారి ఆచారాలతో పోల్చినవి.) విభేదాలు భాషపైన ప్రభావం చూపుతాయి కనుక మార్పులు భౌగోళికంగా నియమనం నియబడినాయి అనేది ఒక అభ్యంతరం అయి ఉండవచ్చు. ఏమయినప్పటికీ అటు వంటి ప్రభావాలు తర్కానికి దారితీస్తాయి. (చూడు మూడోభాగం అధ్యాయం 2) ధ్వని పరిణామ కారణాలు ఒకవేళ నిరూపితాలయినా, మరొక విభేదం క్రమంలో ఉంటుంది. రూఢి పరచలేని వర్ణనీయం కాని చాలక శక్తులతో ప్రతి అడుగులోను శాసించబడిన చాలక శాసనం (*direction of movement*) పరిసరానికీ ఆరోపించవచ్చు. ఒక నిర్దిష్ట సమయంలో, ఒక నిర్దిష్ట పరిసరంలో *u*, *ü* అయింది. ఆ సమయంలో ఆ స్థలంలో అది ఎందుకు మారింది, '*o*' కు బదులు *ü* గా ఎందుకు మారింది? అ ప్రశ్నకు మనము సమాధానము ఇవ్వలేము. కాని స్వయంగా మార్పు అనేది (అవి అనుసరించే ప్రత్యేక విధానాన్ని, దాని విశిష్ట అభివ్యక్తులనూ విడిచిపెట్టి) - సూక్ష్మంగా భాషా అస్థిరత - కాలం వల్లనే కలుగుతుంది. అపుడు భౌగోళిక విభిన్నత సామాన్య దృగ్విషయం యొక్క గౌణ పక్షమవుతుంది. సంబంధి భాషల ఐక్యత కాలాన్ని పరిశీలించినప్పుడే కనిపిస్తుంది. తులనాత్మక భాషాశాస్త్రజ్ఞుడు ఈ నియమాన్ని సమగ్రంగా ఆకళింపు చేనుకొనకపోతే తనను తాను వంచించు కొనే అవకాశం కలుగుతుంది.

### 2. అవిచ్ఛిన్న ప్రదేశం పైన కాలప్రభావం


(Effect of Time on Continuous territory)


క్రీ. శ 450 ప్రాంతంనాటి గౌలీ వంటి ఏకభాషా, దేశాన్ని (ఆదేశ మంతటా లాటిన్ భాష సుస్థిరంగా నెలకొని ఉనప్పుడు) అంటే ఒకే ఒక భాషను కలిగినటువంటి స్థిరమైన జనాభా కలదానిని తీసుకొండి. ఏంజరుగుతుంది?

1. నిరపేక్ష స్థిరత్వం (absolute immobility) వంటిది భాషలో (చూడు మొదటి భాగం. అధ్యాయం II సంకేతావికారత పరిణామశీలత) లేదు కాబట్టి, కొంత కాలానంతరం భాష అదేవిధంగా ఉండదు.

2. ప్రదేశం అంతటా క్రమవికాసం ఒకే మాదిరిగా ఉండదు కాని మండలానికీ, మండలానికీ మారుతుంది; ఏ భాష అయిన ప్రదేశం అంతటా ఒకే

విధంగా మారిందని ఏ దాఖలాలూ సూచించవు. అందుచేత ఆ మార్పును ఈ పటము సూచించదు. కాని నిజమైన స్వరూపాన్ని చిత్రిస్తుంది.








ఎక్కువగా భిన్నంగా ఉన్న మాండలిక రూపాలలో కనిపించు విభేదాలు ఎట్లా ఉద్భవిస్తాయి? వాటి క్రమ వికాసం ఏ నమూనాను అనుసరిస్తుంది? మొట్టమొదట కనిపించినంత సులువుగా ఉండని కాలానుగత భేద కల్పనకు రెండు ప్రధాన స్వాభావిక లక్షణాలున్నాయి.


1. క్రమవికాసము వాటి స్వభావానికి, అనుగుణంగా (ధ్వన్యాత్మక, నైఘంటిక, పదనిర్మాణాత్మక కారకసంబంధమైనవాటికి అనుగుణంగా) పరిగణించదగినటువంటి వర్ణనీయ వర్గీకృతపాఠిక విషయాలను చేర్చుకొనే అనుక్రామిక, పరిచ్ఛిన్న నవప్రవర్తకాల రూపాన్ని పొందుతుంది.

2. ప్రతి నవప్రవర్తకమూ ఒక నిర్దిష్టమగు, పరిమితశీలమగు స్థలాన్ని ఆవరిస్తుంది. దీనికి రెండు సంభావ్యతలు ఉన్నాయి : నవప్రవర్తకస్థలం సమప్రదేశాన్ని ఆక్రమించి మాండలిక భేదాలనే సృష్టించదు (స్వల్పసాధారణా సంభవత)

లేదా ప్రతి మాండలిక విషయానికి తన ప్రత్యేక పరిమితి (zone) ఉండగా, మార్పు. ప్రదేశంలో ఒక భాగాన్ని ప్రభావితంచేస్తుంది. (సాధారణంగా జరిగే సంఘటన) ధ్వని పరిణామాలతో మనం ఉదాహరించవచ్చు కాని ఇతర నవప్రవర్త కాలుకూడా అదేమాదిరిగా ఉంటాయి. ఉదాహరణకు, e గా a యొక్క మార్పు




ఒక ప్రదేశంలో ఒకభాగంలోనే కనబడగా ఆదే ప్రాంతంలో కాని ఇతర పరిమితులలో *z* — *s* గా మారటం వంటి ఇతర మార్పు సంభవించటం సాధ్యమే.




మరియు ఈ విభిన్న ప్రాంతాల (areas) ఉనికి, సహజంగా వికాసం చెందటానికి వదిలివేసిన భాషయొక్క యావత్ప్రదేశంలోని ప్రాంతీయ వ్యవహార రూపాల విభిన్నతను విశదపరుస్తుంది. ఈ స్థల విభాగాలను (zones) ముందుగా చూడడానికి మార్గంలేదు; అవి ఏ మార్గంలో వ్యాపిస్తాయో ఏదీ సూచించదు; మనం చేయగలిగేదేమంటే వాటిని స్థిరంగా లిఖించటమే (record). సరిహద్దులు ఒకదాని నొకటి ఖండించుకొంటూ, పునఃఖండన చేస్తూ దేశపటం (map) మీద చిత్రితాలై అవి అధిక సంకుల పద్ధతులుగా రూపొందును. ఒక్కొక్కప్పుడు వాటి ఆకృతి విరోధాభాసాత్మకము e,g,u అల్లే నిలిచిపోయిన నార్మండీభాగం లోను, పికార్డీలోను మినహాయించి ఉత్తరఫ్రాన్సు అంతటా *a* ముందు e, g లు *tš*, *dž* లు గను తరువాత *š*, *ž* (*cintum* →*chant* 'song పాట', *viga*→*verge* 'rod') లుగను మారాయి. (*chat* కు బదులు పికార్డ్ *cat* 'cat' పిల్లి' ఇటీవలనే ఫ్రెంచ్[4] స్వీకరించిన *sréchappé* కు *rescapé*, పైన ఉదాహరించిన *virga* నుండి *vergue* మొదలైనవి)

కాలప్రకారంగా వచ్చిన విభిన్నత ఫలితమేమిటి ? చరిత్రలో ఒక సమయంలో ఒక ప్రత్యేక ప్రదేశంలో ఒకేఒకభాష ఉండవచ్చు; కాని

4. చూడు, మూడో భాగం. అధ్యాయం III. క్రమధ్వని పరిమాణాల వ్యాకరణ ఫలితాలు.

అయిదు లేక పదిశబ్దాల తరువాత ఆ ప్రదేశం యొక్క రెండు కొనల నివాసులు పరస్పరం అవగాహన చేసుకోలేరు. ఏమైనప్పటికీ ఏదో ఒక నిర్దిష్ట ప్రాంతంలో పొరుగు ప్రాంతాల వ్యవహార రూపాలను వ్యవహర్తలు అవగాహన చేసుకొంటూనే ఉంటారు. దేశం ఒక చివరనుంచి మరొక చివరకు ప్రయాణించే ప్రయాణికుడు, ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య స్వల్ప మాండలిక భేదాలనుమాత్రమే గుర్తిస్తాడు. కాని ఈ భేదాలమొత్తం వృద్ధి అయి, తత్పరిణామంగా, తాను బయలుదేరిన ప్రాంత వాసులు అవగాహన చేసుకొనలేని భాషకు చేరతారు. లేదా ఆ ప్రదేశంలో ఒక నిర్ణీత స్థలంలో బయలుదేరి ఒకసారి ఒక దిశలోను మరొకసారి మరోదిశలోను వెలుపలికి ప్రయాణిస్తే ఈ విభేదాల మొత్తము ఒక్కొక్క దిశలో - ఒక మొత్తం మరొక మొత్తంతో భేదిస్తూ - వృద్ధి పొందుతున్నట్లుగా అతడు తెలుసుకొంటాడు.


ఒక గ్రామంలోని మాండలికాలలో లభ్యమయ్యే విశిష్టతలు పొరుగు ప్రాంతాలలో తిరిగికనబడతాయి, కాని ఒక్కొక్క విశిష్టత ఎంతతీవ్రంగా ఉంటుందో సరిగ్గా చూపేది ఏదీ లేదు. ఉదాహరణకు, ఎగువసేవమ్ విభాగంలోని ఒక ప్రాంతమైన డొవైన్ (Douvaine) లో జెనీవా అనే పేరు (*ఠenva*) గా ఉచ్చరించబడుతుంది. ఈ ఉచ్చారణ తూర్పు, దక్షిణ పర్యంతం వినవస్తుంది కాని 'తాక్ జెసీయ' కి ఆవలిప్రక్క వ్యవహర్తలు *dzvena* అంటారు. మరో దృగ్విషయ సరిహద్దులు భేదాత్మకాలు అయి ఉంటాయి ఇంకా కనుక అవి రెండు స్పష్టమైన భిన్న మాండలికాలనేది ప్రశ్నగాదు. దొవైనీలో వ్యవహర్తలు *deux* 'two రెండు' కు బదులు *daue* అంటారు కాని *ఠenva* కంటె ఈ ఉచ్చారణకు ఎక్కువ పరిమితమైన మండలం(none)లోనే ఉన్నది. కొన్ని కిలోమీటర్లదూరంలో ఉన్న సాలేవ్ (*salève*) మొదట్లో వ్యవహర్తలు '*due*' అంటారు.

## 3. మాండలికాలకు సహజావధులు లేవు

మన సంప్రదాయానికి భిన్నంగా ప్రస్తుతం అన్ని దిక్కులలోను పటంలోను బంధింపబడి ప్రక్క-ప్రక్క నేఉన్న స్థలభాగాలను ఆవరించేటటువంటి సంపూర్ణ నిర్వచిత భాషారీతులుగా మాండలికాలను చిత్రించడం ఆచరణలోఉంది. (a,b,c,d మొదలైన) కాని సహజ మాండలిక పరివర్తనాలు పూర్తిగా భిన్న ఫలితాలనిస్తాయి. ప్రతి దృగ్విషయాన్ని విడిగా అధ్యయనంచేసి, దాని వ్యాప్తిని నిశ్చయించిన తక్షణం, మన పాత అభిప్రాయం కొత్తదానికి తావు ఇవ్వవలసివస్తుంది. కేవలం సహజ మాండలిక లక్షణాలు ఉంటాయే, కాని సహజ మాండలికాలు ఉండవు; ఇంకొక విధంగా చెప్పాలంటే ఎన్ని ప్రాంతాలు ఉంటాయో అన్ని మాండలికాలు ఉంటాయి.

అందుచేత సహజ మాండలికాలు అనే ఉద్దేశం స్థిర సువ్యక్త మండల మనే ఉద్దేశానికి విరుద్ధమైనది. ఇది మనకు రెండు ఈప్సితాలను (choices) ఇస్తుంది : 1) దేశపటంమీద ఒక కేంద్రాన్ని ఎన్నిక చేయటం, ఒకే విశిష్టతలు

కేంద్రానికి ఆవల వ్యాప్తిని చెందవు కనుక ఒకే ప్రాంతపు ప్రాంతీయ వ్యవహార రూపాలను మాత్రమే పరిచ్ఛేదించటంతో కూడుకొన్న దాని స్వాభావిక గుణరాశిచే మాండలికాన్ని నిర్వచించవచ్చు: 2) లేదా ఒక మాండలికాన్ని




దాని స్వాభావికగుణాల్లో ఒక దానిచే నిర్వచించవచ్చు ; ఆ స్వాభావిక గుణవ్యాప్తిని సులభంగా చిత్రించవచ్చు - కాని మనము గుర్తించిన సరిహద్దులు ఏమాండలిక యాథార్థ్యానికి అనుగుణాలు కావు కనుక అది స్పష్టంగాకృత్రిమ ప్రక్రియే అవుతుంది.


భాషా పట చిత్రణకు సంబధించిన రచనలలో మాండలికాల స్వాభావిక గుణపరిశీలన, వేర్పాటు బిందువు గిల్లి యారన్ (*Atlas*) *linguistique de la France*అనేదిభాషాసంబంధమైన అట్లాసు నమూనా: వెంకర్ (wankar) జర్మనీ దేశపటాన్ని కూడా పేర్కొనాలి.[5] దేశాన్ని ప్రాంతాల వారీగా మనం అధ్యయనం చేయాలి.ప్రతిప్రాంతపు కొన్ని మాండలిక లక్షణాలను మాత్రమేదేశపటం చేర్చుకుంటుంది. కనుక అట్లాసు రూపం పూర్ణనిర్ణీతము; పరస్పర అధ్యారోపితాలు అగు ధ్వన్యాత్మక, కోశగత, రూపసామ్యాది విశిష్టతలను స్పష్టపరచటానికి ప్రతిప్రాంతపు విషయాలను విమర్శనా దృష్టితో పరిశీలించి తీరాలి. అటువంటి బాధ్యతాయుతమైన కార్యానికి మేధావులగణం, ప్రణాళిక బద్ధమైన ప్రశ్నావళులు స్థానిక ప్రతినిధుల సహకారం మొదలైనవి కావాలి. స్విట్జర్లాండులో అపభ్రంశపు ఫ్రెంచ్‌ని గుర్తించి చేసిన పరిశోధన చెప్పుకోదగిన కార్యక్రమము (project). మాండలిక శాస్త్రగ్రంథాలకు సామగ్రిని అందచేయటంలో భాషా సంబంధి అట్లాసులు ఉపయుక్తాలు. ఈ మధ్య వచ్చిన అనేకమైన నుహా వ్యాసాలు గిల్లి యరన్ అట్లాసుమీద ఆధారపడినవి.

మాండలిక లక్షణాల సరిహద్దులను ఐసోగ్లాస్ రేఖలు (isog lasslines) లేక ఐసోగ్లాసెస్ (isoglosses) అంటారు. ఐసోథెరమ్ (isotherme) నమూనాపై సిద్ధించిన ఈ పేరు అస్పష్టమూ, అసంగతమున్నూ. ఎందువల్లనంటే 'ఒకే భాషను కలిగి ఉండటం' అని దాని అర్థం కాబట్టి *glossme* అంటే నుడికారాత్మక స్వభావం (ldimatic character) కనుక *so glassematic lines* అనేది ఆచరణలో అయితే, బాగా తగి ఉంటుంది. జెమ్మిట్ (schmidt) కు చెందిన వర్ణనా


5. వైగండ్ (weigand) *Linguistischer Atlas des dakorumani schen Gebiets* (1909) మిల్లర్ డెట్, *Petit atlas linguistique dúne ré gion des Landes* (1910)

త్మక అభివ్యక్తి కరణమయిన *innovating waves* 'నవప్రవర్తనా తరంగాల'ను ఉపయోగించటం నాకు ఇష్టము.నా అభిరుచికి కారణాలను మూడవ అధ్యాయం చూపుతుంది.

ఒక పర్యాయం చూస్తే అట్లాసు వైపు చాలావరకు ఏకీభవించే లేదా ఒకే విభాగంలో ఒకదానిపైన ఒకటి అతిపాతమయ్యే రెండు లేదా మూడు తరంగాలు, భాషా సంబంధమైనవిగా కనబడతాయి.




అటువంటి విభాగంలో వేరుచేయబడిన A, B అనేరెండు కేంద్రాలు కొన్ని అప సరణలకు స్పష్టంగా కలిగిఉండే రెండు స్పష్టమైన భిన్న భాషారూపాలను కలిగి ఉంటాయి. ఈ పద పట్టికలు (concordances)' పాక్షికం కావటానికి బదులుగా రెండు లేక అధిక సంఖ్యాక విభాగాల యావత్తు పరిధిని సంలక్షించ వచ్చు.



స్థూలంగా చెప్పాలంటే, మాండలికాన్ని అటువంటి పదపట్టికల పర్యాప్తమైన సంచితమని నిర్వచించటం జరుగుతుంది. ఆ క్షణంలో మనకు సంబంధించక పోయినా, పూర్తిగా ఎన్నడూ తుడిచి వేయకుండా, ఒక విభాగానికి ఇంకొక విభాగానికి మధ్యగల భేదం యొక్క ప్రాథమిక మైన సహజవిషయాన్ని మరుగు పరిచే సాంఘిక రాజకీయ మతాది విషయాలు వాటి పునాదులు.

### 4. భాషలకు సహజావధులు లేవు

భాష నిర్దిష్టంగా ఏ విధంగా మాండలికంతో భేదిస్తుందో విశేషంగా నిర్దేశించటం కష్టము. సాహిత్యోత్పాదక మైన మాండలికాన్ని కూడా అప్పుడప్పుడు భాష అంటాము. పోర్చుగీస్, డచ్ ల విషయంలో ఈవిధంగా జరిగింది. అవగాహనా శక్తికూడా దోహదంచేస్తుంది. పరస్పరం అవగాహన చేసుకోలేని జనులు భిన్న భాషలను మాట్లాడతారని అందరూ అంగీకరిస్తారు. ఇంకా, అవిచ్ఛిన్న ప్రదేశం

లోను, స్థిర జనాభా మధ్యను ఉత్పన్నమయిన భాషలు, స్థూల పరిమాణంలో మాండలికాలవలెనే విషయాలను ప్రదర్శిస్తాయి. నవప్రవర్త తరంగాలు ఇక్కడకూడా కనబడతాయి, కాని వాటిలో ఈ భేదం కనబడుతుంది. వివిధ భాషలకు సామాన్యమైన ఒకే ప్రదేశ విభాగాన్ని (zone) అవి ఆదరిస్తాయి.

ఊహాత్మక ఉదాహరణలలో అయిన, మాండలికాలమధ్య సరిహద్దులను నిర్మించటం అసంభవము. సంబంధిభాషలకు కూడా ఇదే అనువర్తిస్తుంది. ప్రదేశ పరిమాణం వల్ల భేదం ఉత్పన్నంకాదు. ఎక్కడ హైజర్మన్ మొదలవుతుందో లోజర్మన్ ముగుస్తుందో మనము చెప్పలేము: జర్మన్ డచ్‌లమధ్య లేదా ఫ్రెంచ్ ఇటాలియన్‌ల మధ్య విభజన రేఖ గీయడం ఎంత అసంభవమో అది అంతేనని తెలుసుకుంటాము; "ఇక్కడ ఫ్రెంచ్ ప్రధానమైనది. ఇక్కడ ఇటాలియన్" అని మనం ప్రతిపాదించదగిన అత్యంత స్థానాలు (extreme points) ఉన్నాయి కాని మధ్యంతర ప్రాంతంలో ఈ విభేదం అంతర్హిత మవుతుంది. రెండు భాషల మధ్య, నిబిడము అధికతర నియమితము అయిన స్థిత్యంతర స్థలవిభాగాన్ని మనం ఊహించవచ్చు. ఉదాహరణకు ఫ్రెంచ్, ఇటాలియన్‌ల మధ్య ప్రొవెన్షల్ కాని అటువంటిది సామాన్యంగా ఉండదు. ఒకచివరనుంచి మరొక చివరకు క్రమంగా భేదిస్తున్న మాండలికాలలో నిండిన ప్రదేశంపైన సరియైన భాషా సరిహద్దును మనం చిత్రించటం ఎట్లా సంభవము ? భాషలమధ్య విభజన రేఖలు, మాండలికాల మధ్యనున్న వాటి వలె స్థిత్యంతరంలో మరుగున పడ్డాయి. మాండలికాలు కేవలం భాషయొక్క స్థూలరూపంలోని యాదృచ్ఛిక ఉపభాగాలు అయినట్లుగానే రెండు భాషలను వేరుచేసేటట్లు ఊహించే సరిహద్దు రూఢమైనది మాత్రమే.

అంతేకాక, ఒక భాషనుంచి మరొక భాషకు ఆకస్మిక (abrupt) స్థిత్యంతరాలు, అదృశ్య స్థిత్యంతరాలను నశింపజేసిన పరిస్థితుల మూలంగా, సర్వసాధారణమే: జనాభా మార్పిడి ముఖ్యమైన విచ్ఛేదన శక్తి. దేశాలు ఎప్పుడూ మారుతూనే ఉంటాయి. శతాబ్దాల తరబడి వాటి మార్పులు ప్రతిచోటా గందరగోళం సృష్టించాయి, అనేక స్థలాల్లో భాషా స్థిత్యంతరం జాడ కూడా తుడిచి పెట్టబడినది. ఇండో - యురోపియన్ కుటుంబం ఈ రీతికి చెందునదే. మొట్టమొదట దాని భాషలు, భాషా విభాగాల అవిచ్ఛిన్న గొలుసు కట్టుతో, సన్నిహితంగా సంబంధించి ఉండేవి. పెద్ద విభాగాల విశాలమైన రేఖా చిత్రాన్ని మనం పునర్నిర్మించగలము. స్లేవిక్ (Slavic) ఇరానియన్ జర్మానిక్‌లు రెండింటితో అతివ్యాప్త స్వాభావికగుణాలు ఉన్నాయి. ఇది మూడుభాషల భౌగోళిక వ్యాప్తి అనురూపంగా ఉంది; ఇదేవిధంగా స్లేవిక్, కెల్టిక్‌లను కలిపే మధ్యస్థబిందువువంటి జర్మానిక్; ఇటాలిక్‌కు సన్నిహితంగా సంబంధించినది: ఇటాలిక్, కెల్టిక్ గ్రీకులకు మధ్య ఉంటుంది. దానినిబట్టి భాషా శాస్త్రజ్ఞుడు ప్రతి నుడికారాన్ని, దాని భౌగోళిక స్థానం తెలుసుకోకుండా దానినే సరియైన స్థానంలో అమర్చగలడు. రెండు నుడికార వర్గాలమధ్య సరిహద్దును పరిగణించిన తక్షణం (జర్మానిక్ - స్లేవిక్‌ల సరిహద్దు).

ఏ స్థిత్యంతరం లేకుండానే ఆకస్మిక విభాగం ఏర్పడుతుంది. (మధ్యంతర మాండలికాలు అంతర్ధానమయ్యాయి కనక) ఆ రెండు వర్గాలు అతి వ్యాప్తమవటానికి బదులు సంహరించుకొంటాయి. స్లేయ్‌వ్‌లు, జర్మనులుకూడా స్థిరవాసులుకారు; వారు విదేశాలనుంచి వచ్చి స్థిరపడి, ఒకరి తరువాత మరొకరు ఇంకొకరిని కూలదోసి ప్రదేశాన్ని జయించినారు. ఇరుగుపొరుగు అయిన నేటి స్లేవిక్, జర్మానిక్ జనులు సత్సంపర్కంకలిగిన ఆనాటి వారివలె లేరు. కేవా్రబియాలోనివసించే ఇటాలియన్‌లు ఫ్రెంచి సరిహద్దు పై స్థిరపడి ఉండి నట్లయితే ఆ మార్పు సహజంగా ఇటాలియన్ ఫ్రెంచ్‌ల మధ్య అగోచరంగా ఉండే స్థిత్యంతరాన్ని నశింప చేసేది. మూల ఇండో యూరోపియన్ వ్యాప్తికి ఇటువంటి అనేక విషయాలు కారణాలు.

అంతేకాక మరికొన్ని ఇతర శక్తులు స్థిత్యంతరాన్ని తుడిచి పెట్టటానికి సహాయభూత మవుతాయి. అపభాషను త్రోసివేసి ప్రమాణ భాషలు వ్యాప్తి చెందే విషయాన్ని తీసుకోండి. (చూడు నాలుగో భాగం. అధ్యాయం 2 భౌగోళిక విభిన్నతలోని చిక్కులు) నేడు సాహిత్య ఫ్రెంచ్ (ఇదివరకు ఇలోడి ఫ్రాన్స్ భాష) అధికారిక ఇటాలియన్ (టస్కన్ మాండలిక సామాన్యకృత రూపము)తో వైరుధ్యంచెందే అంచువరకు వ్యాపిస్తున్నది: అనేకములగుఇతర భాషాసరిహద్దులతో పాటు మధ్యంతర భాషా రూపాల జాడ పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయింది. కాని పశ్చిమ అల్ప్సులతో ఇంకా సాంప్రదాయిక అపభాష నిలిచి ఉన్నదంటే అది కేవలం యాదృచ్ఛికమే (through chance).

అధ్యాయం-4

# భాషా తరంగ వ్యాప్తి

## 1. ఏకీకరణశక్తి,[6] ప్రాంతీయత

భాషాశాస్త్ర దృగ్విషయ వ్యాప్తిని శాసించే సూత్రాలు (laws), ఆచారాలను (పద్ధతి) ఉదా: ఫ్యాషన్, శాసించే సూత్రాల వంటివే. ప్రతి మానవ సమాజంలోను రెండు శక్తులు ఏకకాలికంగా విరుద్ధ దిశలో ఎప్పుడూ పనిచేస్తూ ఉంటాయి. ఒక ప్రక్క వ్యక్తిత్వము లేదా ప్రాంతీయత [*espirit de clocher*] వేరొకప్రక్క ఏకీకరణశక్తి - మానవుల మధ్య సందేశ ప్రేషణం -

6. ససూర్, తన ఉపన్యాసాల్లో ఆంగ్లపదం intercourse ని వాడినారు.

ప్రాంతీయత, తన సంప్రదాయాలకుకట్టుబడి పరిమిత భాషా సంబంధి సమాజాన్ని నిలుపుతుంది. వ్యక్తి బాల్యంలో అలవరచుకొనే పద్ధతులు బలీయమైనవి, శాశ్వతమైనవి. అనేవిధంగా కొనసాగితే, అనేక భాషణ వైచిత్రాలను సృష్టించి ఉండేవి.

కాని ప్రతికూలశక్తి అయిన ఏకీకరణ శక్తి దాని ప్రభావాన్ని పరిమితం చేసింది. ప్రాంతీయత మానవులను అవ్యవసాయికులు (Sedentary) గా చేయగా, ఏకీకరణశక్తి వారిని వ్యవసాయికులుగా చేస్తుంది. ఇతర స్థలాలనుంచి వచ్చేవారిని కలుపుకోంటం గ్రామంలోకి తేవటం, ఒక ఉత్సవంకాని, ప్రదర్శనకాని ఉన్నప్పుడల్లా కొంత జనాభాను ఒక ప్రదేశంనుంచి మరోచోటికి పంపి కలపటం. సైన్యంలో వివిధ రాష్ట్రాల మనుష్యులను ఏకీకృతం చేయటం మొదలైనవి ఏకీకరణశక్తి వల్ల సాధ్యమవుతాయి. ఒక మాటలో, చెప్పాలంటేఅది ప్రాంతీయత యొక్క విభంజన శక్తికి ప్రతిరూపంగా పనిచేసే బంధన శక్తి.

ఏకీకరణశక్తి భాషను వ్యాపింపచేసి దానికి ఐక్యతను ఆపాదిస్తుంది. అది రెండు విధాలుగా పనిచేస్తుంది; వ్యతిరేకమార్గం లో నవప్రవర్తకం ఎక్కడ ఎప్పుడు ఉత్పన్నమయినా దానినితుడచిపెట్టేమాండలిక విదళనాన్ని ఆపుతుంది. సునిశ్చితమైనమార్గంలోనవప్రవర్తనాన్ని స్వీకరించివ్యాపింపజేసిఐకత్యను పెంపొందింప జేస్తుంది. వ్యవహార భేదక రేఖాత్మకగీత తరంగిత ప్రవాహంయొక్క చిట్టచివరి అంచు వంటిది కనక ఏకీకరణశక్తి పొందే రెండవ రూపము, మాండలిక విషయ భౌగోళిక సరిహద్దులను తెలియజేయటానికి తరంగం (wave) అనే శబ్దం వాడటాన్ని (చూడు, నాలుగోభాగం, అధ్యాయం 3). సమర్ధిస్తుంది.

ఆశ్చర్యం ఏమిటంటే, ఒకే భాషలో చాలా భిన్నంగా ఉండే మాండలికాలకు ఒకే రకమైన భాషాలక్షణం ఉంటుందని మనం ఒకొక్కప్పుడు తెలుసుకొంటాము. ప్రదేశంలో ఒకచోట ఉత్పన్నమయిన ఒక మార్పు వ్యాప్తిలో ఏ నిరోధాన్ని ఎదుర్కొనక, క్రమంగా తాను బయలువెడలిన కేంద్రానికి బహు దూరంగా వ్యాపించటమే దీనికి కారణము. అగోచరమైన స్థిత్యంతరాలు గల భాషా పుంజంలో ఏకీకరణ శక్తి చర్యను ఏదీ ప్రతిరోధించదు.

ఒక విశిష్ట - విషయాన్ని - మండల పరిమాణ పరిగణన లేకుండగ - సామాన్యీకరించటానికి, 'కాలం' అవసరం మరియు అపుడపుడు ఆ కాలం లెక్కించ తగ్గది. ఈ విధంగా జర్మనీ భూభాగం అంతటా వ్యాపింపచేసిన þ, *d*గా మారడం క్రీ. శ. 800 - 850 మధ్యలో ఫ్రాంకోనియంలో మినహా మొదటగా దక్షిణభాగం అంతా వ్యాపించింది. ఫ్రాంకోనియాలో þ మృదు ఠ గా నిలచి చాలాకాలంవరకు *d*కు తావీయలేదు. *t* జర్మన్ *z* గా మారడం(*t s* గా ఉచ్చరిత పరిమితమైన హద్దులతో సంభవించి ప్రథమ లిఖిత గ్రంథాలు రాకముందు ప్రారంభమయింది. సుమారు క్రీ. శ. 600 లో ఆల్ప్స ప్రారంభమ

లాంబర్ట్ వరకు ఉత్తర దక్షిణాలుగా వ్యాపించి ఉండి ఉంటుంది. ఎనిమిదవ శతాబ్దానికి చెందు తురింగియన్ ఛార్టరు (Thuringian charter) లో ఈ *t* ఇంకా కనిపిస్తుంది. తరువాత కాలంలో జర్మానిక్ i u లు సంధీకృతాలయేయి (*mīn* కు *mein*, *brūn* కు *braun*); సుమారు క్రీ. శ. 1400 లో బొహీమియాలో మొదలయి అద్రృగ్విషయం రైన్‌కు చేరి దాని ప్రస్తుత స్థలభాగాన్ని ఆక్రమించటానికి 300 సంవత్సరాలు పట్టింది.

ముందు చెప్పిన భాషా విషయాలు అంతర మాండలిక ప్రభావంద్వారా వ్యాపించాయి; బహుశా అదే తరంగాలన్నిటి విషయంలోను యథార్థం. అవి ఒక చోట మొదలయి అంతట ప్రసరిస్తాయి. ఇది మనకు ప్రధానమయిన పరిశీలనను తెలుపుతుంది.

జర్మనీ వ్యంజన విక్రియ (mutation) మళ్లీ నిదర్శనాత్మకం. జర్మానిక్ ప్రదేశంలో *t*, *ts* గా మారడం ఒకచోట మొదలయి ఆ క్రొత్త ధ్వని దాని ప్రారంభ ప్రదేశంనుంచి అంతటా వ్యాపించసాగినప్పుడు *ts*, మౌలిక *t* కు లేదా ఇతరచోట్ల దానినుండే ఉత్పత్తి అయి ఉండేటటువంటి ఇతర శబ్దాలకు ప్రతిపక్షంగా మారింది. మూలస్థానంలో అటువంటి నవప్రవర్తనం కేవలం ధ్వన్యాత్మకం మే కాని వేరొకచోట అది కేవలం భౌగోళికంగాను అంతర మాండలిక ప్రభావం వలననూస్థాపితం అవుతుంది. ఈ సరళ చిత్రం (diagram) మిగిలిన విష

t

↓

t s

యాలను కాకుండా కేవలం మూలాన్ని మాత్రమే సూచించడానికి ఉపయోగపడుతుంది. ఈ చిత్రం విస్తృతం చేయటానికి ప్రయత్నిస్తే చిత్రం రూపు మారుతుంది.

అందుచేత ధ్వని శాస్త్రజ్ఞుడు మూలానికి ప్రభావితం చెందిన మండలాలకు మధ్య భేదాన్ని జాగరూకతతో గుర్తించాలి. మూలంలో వర్ణం (Phonome) కేవలం కాల అక్షం మీదనే వికాసాన్ని పొందుతుంది. ధ్వన్యాత్మక విషయాలు కాల, అంతరాల పరస్పర చర్యచే సంభవిస్తాయి. కనుక ప్రభావిత మండలాలను విశదపరచవు. బాహ్యమూల జనితం అయిన *t* కు ఆదేశం అగు *ts*ను తీసుకోండి. ఇది మూల రూపం సంబంధం లేకుండ పొరుగు మాండలిక అనుకరణకు ఉదాహరణేకాని సాంప్రదాయిక మూలరూప వికృతికి ఉదాహరణ కాదు. *Herza* 'heart గుండె' అల్ప్సనుండి ఉత్పన్నమయి తురింగియాలో ఎక్కువ ప్రాచీనమైన రూపం అయిన *herta* కు ఆదేశం అయింది. ఇక్కడ మనం వర్ణాన్ని ఎరువు తెచ్చుకోవటం గురించేకాని ధ్వన్యాత్మక పరిణామం గురించి మాట్లాడరాదు.

## 2. రెండు శక్తులను ఒకటిగా న్యూనీకరణం

ఒకే ఒక భౌగోళిక కేంద్రం — కేంద్రం అంటే ఒక చుక్క (చూడు. నాలుగో భాగం అధ్యాయం 3. భౌగోళిక విభిన్నతకు కారణాలు) అనగా గ్రామంలో సదృశ్యం అయే ఒక చాలా చిన్న భాగం అని నా భావం. ప్రాంతీయత ఏకీకరణం అనే రెంకు శక్తులకు ఏది అపాద యోగ్యమో ప్రత్యేకించడం సుళువు. ఏ విషయ మయినా ఏదో ఒక శక్తి మీదనే ఆధార పడుతుంది కాని రెండిటి మీద ఎప్పటికీ కాదు. ఒక మాండలికం ఇంకొక మాండలికంతో ఏ లక్షణ మయినా పాలుపంచుకోవటం అనేది ఏకీకరణం వలననే జరుగుతుంది. ప్రస్తుతం పరిగిగణిస్తున్న కేంద్రంలోని మాండలికానికి మాత్రమే చెందే ప్రతి లక్షణం ప్రాంతీయత వలననే జరుగుతుంది.

కాని పెద్ద ప్రదేశానికి; అనగా కేంటిన్-చూపీనట్లయితే ఒక కొత్త సమస్యని ఎదుర్కోవాలి. దత్త దృగ్విషయానికి ఏ శక్తి కారణమో చెప్పటం అసంభవం. రెండు శక్తులు, వ్యతిరేకత లోనయినా నుడికారం ప్రతి లక్షణంలోను కనబడతాయి. A అనే కేంటిన్‌కి ఏది ప్రత్యేకమో అది దాని అన్ని భాగాలకు వర్తిస్తుంది. అచట వ్యక్తిగత శక్తి, కేంటిన్ B లోని దేనినయినా అనుకరించటానికి, కేంటిన్ *A* ను అదే క్రమంలో A నుండి అనుకరణకు B ను నిషేధిస్తుంది కాని ఐక్యంచేసే శక్తియగు ఏకీకరణ A యొక్క వివిధ భాగాల్లో ($A^1$ $A^2$ $A^3$ మొదలైనవి)నూ ప్రదర్శితం కనుక అదికూడ అభిభూతమే. అందుచేత ఆ రెండు శక్తులూ, పెద్దప్రదేశాలలో (భిన్న నిష్పత్తులలో) పనిచేస్తాయి. ఏకీకరణ నవ ప్రవర్తనాన్ని ఏకీకరణ సమర్థించిన కొద్దీ దాని మండలం ఎక్కువవుతుంది. ప్రాంతీయతా భాషా విషయాన్ని పోటీ దారులనుండి కాపాడుతూ తన మండలం అంతటా రక్షిస్తుంది. రెండు శక్తుల చర్యల అంతిమ ఫలితాలను మనం ముందుగా చూడలేము. ఆ ఆల్ప్సల నుండి ఉత్తర సముద్రం వరకు వ్యాపించిన జర్మానిక్ ప్రదేశంలో దక్షిణంలో *t*, *ts* గా మారగా *d* గా *p* మారడం సర్వ సాధారణమైనది. (చూడు. నాలుగో భాగం. అధ్యాయం 4. ఏకీకరణశక్తి ప్రాంతీయత) దక్షిణ ఉత్తరాల మధ్య ప్రాంతీయత ప్రతికూలతను సృష్టించింది; కాని ప్రతి ప్రాంతంలోని, భాషా ఘనత్వానికి ఏకీకరణకారణభూతమైనది. ఈ విధంగా ఈ రెండవ, మొదటి దృగ్విషయాల మధ్య ప్రాథమిక విభేదం ఏమీలేదు. అవేశక్తులు ఉన్నవి కాని వాటి చర్యయొక్క తీవ్రతమాత్రమే మారుతూ ఉంటుంది.

ప్రతియోగికంగా భాషా క్రమవికాసాల అధ్యయనంలో వ్యక్తిగత శక్తిని నిర్లక్ష్యం చేయవచ్చు అని దీనిఅర్థం. అనగా దానిని, ఐక్యతాశక్తి వ్యతిరేకార్థ పక్షంగా పరిగణించవచ్చు. ఐక్యతాశక్తిమొత్తం ప్రదేశాన్ని ఐక్యం కలిగేంత బలమైనది కావచ్చు. కానిచో ప్రదేశంలో ఒక భాగాన్ని మాత్రమే ఐక్యం చేసినపిదప దృగ్విషయము ఒక నియత స్థానంకు చేరుతుంది. ఎలాగనయినా

ఆంతరంగికంగా ఐక్యం చేయబడ్డ భాగం అనురూప సమగ్రభాగంగా రూపొందుతుంది. ప్రతిప్రాంతానికి ప్రత్యేకమైన ఆగు ఏకీకరణా శక్తి కంటె అధికం ఏమీ కానటువంటి ప్రాంతీయతను అమలు చేయకుండ ప్రతిదానిని ఏకైక ఐక్యతా శక్తిగా న్యూనీకరణం చేయటానికి కారణం అదే.

*3. భిన్న ప్రదేశాలలోని భాషావిభేదనం*

రెండు విభిన్న ప్రదేశాల్లో అనుషంగికంగా వృద్ధిని పొందుతున్న భాషను, సఫలీకృతంగా అధ్యయనం చేయగలగటానికి ముందుగా మూడు విషయాలను గుర్తించక తప్పదు. 1) ఏకైక భాషాపుంజంలో దృగ్విషయా లన్నింటికీ సంసంజనం ఒకమాదిరిగా ఉండదు. 2) అన్ని నవప్రవర్తనాలు వ్యాప్తిచెందవు. 3) భౌగోళిక అవిచ్ఛిన్నత అంతులేని విభేదాలను విరోధించదు.

అటువంటి అనుషంగిక అభివృద్ధి సర్వసాధారణం. ఉదాహరణకు, జర్మానిక్ తన భూభాగం నుండి బ్రిటిష్ దీవులకు దాటినపుడు ద్విగుణ క్రమ వికాసం ప్రారంభమయింది. ఒకపక్క జర్మన్ మాండలికాలు, వేరొకపక్క ఆంగ్లభాషను పెంపొందింప చేసిన ఆంగ్లోసక్సన్, కెనడాలో నాటుబడిన తరువాత ఫ్రెంచ్ మరియొక ఉదాహరణ. విభిన్నత ఎప్పుడూ వలస వలనగానే జయించడం వలనకానీ సంభవించేది మాత్రమే కాదు: అది పృథక్కరణం నుండి కూడా జరగవచ్చు స్లెవిక్ జనాభా మధ్యస్థత (interposition) ద్వారా రుమీ నియన్‌లు, లాటిన్ ప్రజలతో సంబంధం తెంచుకున్నారు. కారణం, అప్రధానం. విడిపోవుటకు భాషలచరిత్రలో పాత్ర ఉందా లేదా, దాని పరిమాణాలు అవిచ్ఛి న్నతగలచోట కనపడు పరిణామాలనుండి భేదిస్తాయా లేదా అనేది ప్రధానమైనది.

అంతకుముందుగ, కాలానికి కల ప్రజల ప్రభావం చూపటంకోసం మనం క్రమ మగు వ్యాప్తికి పరిగణించని చోట్ల మన ఉదాహరణలో రెండు పరిమిత కేంద్రాల్లో - రెండు చిన్న ద్వీపాల్లో అనుషంగికంగా వృద్ధిపొందవచ్చునని ఒక నుడికారాన్ని ఊహించాము ఎలాగయినా, ఇప్పుడు విశాలమగు స్థలాన్ని ఆక్ర మించు రెండు ప్రదేశాలలో క్రమమైన వ్యాప్తి మాండలిక విభేదాలను తెస్తుం దని మరొకసారి తెలుసుకొనటం జరిగింది. రెండు ప్రదేశాలు విభిన్నాలు అనేది కొంచెంగా కూడా సమస్యను సూక్ష్మం చేయదు. వేర్పాటు లేకుండ గనే మనం విశదీకరించగల విషయాన్ని ఏర్పాటుకు ఆపాదించకుండ మనం జాగరూకత వహించాలి.

ప్రాచీన ఇండో యురోపియన్ పండితులు చేసిన పొరపాటు ఇది. (చూడు. ప్రవేశిక. అధ్యాయం I భాషాశాస్త్ర చరిత్ర - ఒక పరిశీలన.) ఒక పెద్ద భాషా కుటుంబానికి చెందిన భాషలు భౌగోళిక విభేదనంవల్లనే కాక వేరే ఇతర కారణాలవల్ల కూడా అపసరణ చెంది ఉండవచ్చునన్న విషయం వారు గుర్తించలేక పోయారు. అందరిలాగా వారుకూడా

విభిన్న ప్రాంతాల్లో భిన్న భాష లుంటాయి అని ఊహించటం సాధారణం. విభేదాన్ని పైపైనే విశదీకరించటానికి అంతకంటె ఎక్కువ అవసరం లేకపోయింది. కానివారు ఇంకాముందుకు వెళ్ళారు. భాషను విశదీకరించటానికి జాతీయతను ఉపయోగిస్తూ ఆ రెంటినీ అనుసంధించారు. ఈ విధంగా వారు స్లేవ్‌లు, జర్మనులు, కెల్టులు, మొదలైనవారి నందరినీ, ఒకే తేనెపట్టునుంచి వెలువడిన తేనెటీగల గుంపులుగా చిత్రించారు. ఈ తెగలు మౌలికరాశినుంచి విడిపడి, దేశాంతర గమనంచే మూల ఇండో యూరోపియన్ భాషను భిన్న భిన్న ప్రదేశాలకు కొనిపోయినాయని ఊహించారు.

ఈ పొరపాటు బహుకాలానంతరం గాని చక్కదిద్దబడలేదు. 1877లో జోహానెస్ ష్మిట్ *Die verwandtschaftsverhältnisse der Indogermanen* అన్న గ్రంథంలో అవిచ్ఛిన్నత లేదా తరంగాల (waves) (*Wellentheorie*) సిద్ధాంతాన్ని ప్రతిపాదించి భాషాశాస్త్రజ్ఞుల కళ్ళు తెరిపించిన తరవాతగాని గుర్తింపపడలేదు. అప్పుడు వారు స్థానిక ఖండనం, ఇండోయూరోపియన్ భాషల పారస్పరిక సంబంధాల విశదీకరణకు పర్యాప్తమని, భిన్నదేశాల ప్రజలు క్రొత్తస్థలాలకు కదిలారు అని అనుకోవటం అనవసరమనికూడా గ్రహించారు. (చూడు. నాలుగో భాగం. అధ్యాయం 4. భౌగోళిక విభిన్నతకు కారణాలు) ఈ ప్రజలు వివిధ దిశలలో జీవించే లోగానే ఈ మాండలిక విభేదాలు తప్పకుండా ఉత్పన్నమయి ఉంటాయి అందువల్ల తరంగసిద్ధాంతం ప్రోటో ఇండోయురోపియన్ యొక్క నిజ స్వరూపాన్ని చిత్రించటమేకాక, విభేదాల కారణాలను, భాషా సంబంధాన్ని (kinship) నిర్ణయించే నియమాలనుకూడా తెలియచెప్పింది.

తరంగ సిద్ధాంతం, వలస సిద్ధాంతానికి ప్రతికూలమే కానిదానిని తోసి పుచ్చదు. ఇండో-యూరోపియన్ భాషల చరిత్రలో వలస ద్వారా మూల కుటుంబ సంపర్కాన్ని కోల్పోయిన దేశాల గురించిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. ఇది విశిష్ట ప్రభావాలను ఉత్పన్నం చేసి ఉంటుంది. కాని సంపర్క మున్నచోట విభేద పరిణామాలతో ఈ పరిణామాలు కలుస్తాయి. వాటిని గుర్తించటంలో ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితి విడివిడి ప్రదేశాలలోని నుడి కార క్రమ వికాస సమస్యను మనకు జ్ఞాపకం చేస్తుంది.

ప్రాచీన ఆంగ్లాన్ని తీసుకోండి. అది వలస ఫలితంగా జర్మానిక్ ప్రకాండంనుండి విడిపోయింది. అయిదవ శతాబ్ద కాలంలో ఆయా భాగంలో శాక్సన్స్ (Saxons) స్థిరపడి ఉంటే బహుశా అది ఈ ప్రస్తుత రూపాన్ని పొంది ఉండదు. కాని విడిగా ఉండటం వల్ల ఏ విధమైన విశిష్ట ప్రభావాలు కలిగి నాయి? భౌగోళిక సంపర్కం ఉన్నచోట ఇటువంటి మార్పు ఉత్పన్నం కాక పోవచ్చునా అని మొట్టమొదట మనం అడగాలి అనిపిస్తున్నది. బ్రిటిషు దీవులను బదులుగా జట్ లాండును ఆంగ్లేయులు ఆక్రమించి ఉంటే, నిరపేక్ష వేర్పాటుకు ఆపాదించిన విషయాల లోకాన్ని, ఈ సన్నిహిత భూభాగానికి చెంది ఉండేది. P ధ్వని భూభాగం అంతటా d (ఆంగ్లంలో *thing* 'వస్తువు' జర్మనీలో

*Ding*) గా మారగా ఆంగ్లం ప్రాచీన P ను నిలుపుకొనేటట్లు చేసిన విచ్ఛిన్నతయే అని నిరూపించేది ఏదీ లేదు. జర్మానిక్ భూభాగంలో మార్పును సామాన్యీకరించటానికి భౌగోళిక అవిచ్ఛిన్నత తప్పకుండా కారణభూతం కాదు; అవిచ్ఛిన్నత ఉన్ననూ అది చాలావరకు నివారించబడి ఉండి ఉండేది. పృథక్కృతము అవిచ్ఛిన్నము అగు మాండలికాలను పోల్చటంవంటి సాధారణ పొరపాటు ఇది. జట్‌లాండ్‌లోని మన ఊహాగత ఆంగ్లప్రాంతం అంతటనూ *d* వ్యాపించటానికి అంతర – మాండలిక ప్రభావమే కారణమని ఏదీ నిజంగా నిరూపించదు. ఉదాహరణకు ఫ్రెంచ్ భాషాప్రదేశంలో, పికార్డీ నార్మండీలచే ఏర్పడిన కోణంలో K (+a) నిలచిఉండి ఇతరచోట్ల నిభృతమైన (hushing) క (ch) అయినదని మనం గమనించినాము. అందుచే పృథక్కరణము నామ మాత్రంగాఇచ్చే అసంతృప్తికరమైన విశదీకరణమే. అది లేకుండానే విభేదాన్ని ఎప్పుడువిశదపరచగలం. పృథక్కరణం చేయగల దానిని, భౌగోళిక అవిచ్ఛిన్నతకూడా చేయగలదు. ఈ దృగ్విషయంలోని రెండు వర్గాలమధ్య భేదం ఉన్నా, మనం దానిని గ్రహించలేము.

రెండు సంబంధి నుడికారాలను వాటి భేదాల వ్యతిరేకార్థక దృక్పథం నుంచి కాక వాటి ఏకత్వ ధనాత్మక దృక్పథం (Positive view point) నుంచి పరిగణించినపుడు ఆ చిత్రం మారుతుంది. విస్పష్టమైన విభిన్న ప్రాంతీయ వ్యవహార రూపాల మధ్యకూడా, అవి మాధ్యస్థ మాండలికాలచే కలుపబడిన పక్షంలో, భౌగోళిక అవిచ్ఛిన్నత ఏకత్వాన్ని బలపరుస్తూఉండగా, వేర్పాటు (separation) లక్షణం ప్రతి సంబంధియొక్క సంభవనీయ విశ్లేషణానికి త్రోవ చూపుతుందని అపుడు మనం గమనిస్తాము.

భాషలమధ్య తరగతులవారీ సంబంధాలను నిర్ణయించటంకోసం మనం అవిచ్ఛిన్నత ను పృథక్కరణాన్ని వేరుచెయాలి. రెండు పృథక్కృత భాషలు వాటి వారసత్వం (heritage) నుండి బాంధవ్యాన్ని ఋజువుచేసే అసంఖ్యాక లక్షణాలను నిలుపుకుంటాయి కాని ప్రతి భాష స్వతంత్ర వికాసం కలది కనక ఒకదానిలో కనబడే నూతన లక్షణాలు రెండవదానిలో కనబడవు. (వేర్పాటు అనంతరం ఉత్పన్నములయి, కేవలం యాదృచ్ఛికంగా రెండు భాషలలోను సరూపాలయిన కొన్ని గుణాలు మినహా). ప్రతి ఉదాహరణలోను అంతర మాండలిక ప్రభావంద్వారా ఈ గుణాలు వ్యాప్తి చెందడమనేదానిని పరిహరించినాము. సంబంధి భాషల అందుబాటులో లేకుండా పెంపొందిన భాషకు సాధారణంగా, ఇతరవాటినుంచి దానిని భేదింపచేసే కొన్ని గుణగణాలు ఉంటాయి. తిరిగి ఈ భాష ఖండ విచ్ఛిన్నమయి, ఏర్పడిన మాండలికాలు వాటిని పరస్పరం బంధించి ఉంచి ఇతర ప్రాంతం మాండలికాల నుంచి వాటిని వేరుచేసే ఒకే రకమైన లక్షణాలద్వారా అధిక సన్నిహిత బంధుత్వాన్ని రుజువు చేస్తాయి. అవినిజానికి కాండంనుండి విడివడిన ఒక విభిన్న శాఖగా రూపొందుతాయి.

అవిచ్ఛిన్న ప్రదేశంలోభాషల సంబధాలుచాలా విభిన్నంగా ఉంటాయి. వాటి ఉమ్మడి లక్షణాలు, వాటిని భిన్నంగా చూపే లక్షణాలకంటె ప్రాచీనమైన వికానవసరం లేదు. అయినా, ఒక దత్త కేంద్రంవద్ద ప్రారంభమయిన ఒక నవప్రవర్తకం ఏ క్షణంలోనయినా వ్యాపించవచ్చు; యావత్ ప్రదేశాన్ని ఆవరించనూ వచ్చు. ఇంకా, రెండు పొరుగు నుడికారాలు ప్రత్యేక వర్గంగా రూపొందకుండానే, ఉమ్మడివిశిష్టతతో, ఉండేటట్లుగా నవప్రవర్తన మండలాలు విస్తీర్ణంలో భేదిస్తాయి. అంతేకాక, ఇండో యూరోపియన్ భాషలు చూపించినట్లుగా, ప్రతి స్థల విభాగమూ ఇతర లక్షణాలద్వారా సన్నిహిత నుడికారాలతో సంబంధించి ఉండవచ్చు.

అయిదో భాగం

# అనుదర్శి భాషాశాస్త్రం

## అధ్యాయం 1

## భిన్నకాలిక భాషాశాస్త్రానికి చెందిన రెండు సమ్యగ్దృష్టులు

ఏకకాలిక భాషాశాస్త్రానికి వ్యవహర్తల సమ్యక్ దృష్టి మాత్రమే ఉన్నది; తత్ఫలితంగా ఒకే పద్ధతి ఉన్నది; భిన్నకాలిక భాషా శాస్త్రానికి ఆగామి (prospective) దృక్పథం, అనుదర్శి దృక్పథంకూడా కావాలి (చూడు, మొదటి భాగం, అధ్యాయం 3, స్థితిశీల వికాసనశీల భాషాశాస్త్రం.)

భాష లేదా భాషల చరిత్రనుగురించిన విషయాభివృద్ధికి మనం ఉపయోగించవలసినది సంఘటనల సరియైన గతికి అనురూపమైన భావ్యాపేక్ష పద్ధతి ఒకటే. ఇది, లభ్యమగు పత్రాలను మాత్రమే పరీక్షిస్తుంది. భిన్నకాలిక భాషా శాస్త్రంలో అనేక సమస్యలను ఈ భావ్యాపేక్ష పద్ధతి ఎదుర్కొనలేదు.

నిజానికి, కాలప్రవాహంలో దాని గతిని (course) అనుసరిస్తూ భాష యొక్క సమగ్ర చరిత్రను తెలియచెప్పటంకోసం భిన్నకాలాల్లో తీయబడిన అసంఖ్యాక ఛాయాచిత్రాలు ఆవశ్యకము. ఈ అవశ్యకత ఎప్పుడూ తీరలేదు. ఉదాహరణకు రోమను పండితులు, తమ పరిశోధనా ప్రారంభ కేంద్రమైన లాటిన్ భాషను తెలుసుకొనే అవకాశాన్ని అనేకములగు అనుక్రామిక శతాబ్దాలకు పర్యాప్తమగు పత్రాల అద్భుతవ్యూహాన్ని పొంది ఉన్నప్పటికీ, తమ పత్ర రచనలలో చాలా ఖాళీలు ఉండటం ఎప్పుడూ చూస్తూనే ఉన్నారు. వారప్పుడు ప్రత్యక్ష సాక్షీభూతమైన ఈ ఆగామిపద్ధతిని విడిచిపెట్టి కాలంజాడ తిరిగి కనుక్కోటానికి అనుదర్శి పద్ధతిని ఉపయోగిస్తూ ప్రతికూల దిశలో పనిచేయాలి. దీని అర్థం, ఒక ప్రత్యేక దశను ఎన్నుకోవటం, ఒక రూపం ఎలాగ వృద్ధిపొందిందో అని కాక, అది దేనినుంచి ఉత్పన్నమైనదో ఆ ప్రాచీన రూపాన్ని నిర్ణయించటానికి ప్రయత్నించటం అన్నమాట.

ఆగామి పద్ధతి, మౌలిక వ్యాఖ్యపైనే పూర్తిగా ఆధారపడే సామాన్యకథనము కాని అనుదర్శి దృక్పథానికి, సాదృశ్యంచే బలపరుచబడే పునఃనిర్మాణ పద్ధతి అవసరం ఏకైకము, పృథక్కృతము అగు సంకేతంయొక్క మౌలిక రూపాన్ని స్థాపించటం అసంభవము కాని ఒకే మూలం కల రెండు

భిన్న సంకేతాలను (లాటిన్ *pater*, సంస్కృతం (*pitar* - లేదా లాటిన్ *ger-ō ges - tus* ల ధాత్వంశాలు) పోల్చటం, ఆగమనంగా పునర్నిర్మాణ సాధ్యమైన మూలరూపానికి రెండు సంకేతాలనూ సంబంధింపజేసే భిన్నకాలిక ఐక్యతను తక్షణం తెలియబరుస్తుంది. సాదృశ్యాలు బహుళమవుతున్నకొద్దీ అదే నిష్పత్తిలో ఆగమనాలు యథార్థమవుతాయి; - పర్యాప్తమైన దత్తాంశం (data) సిద్ధంగా ఉంటే - ఫలితాలు నిజమైన పునర్నిర్మాణాలవుతాయి.

ఇదియే అన్ని భాషలకూ అనువర్తిస్తుంది. బాస్క్ (Basque) పృథక్కృతను, దానితో పోల్చటానికి మరేదీ లేదుకనక దాని గురించి మనమేమీ నిర్ణయానికి రాలేము. గ్రీక్, లాటిన్, ప్రాచీన స్లావిక్ వంటి సంబంధి భాషల వర్గాన్ని పోల్చడంవల్ల, పండితులు వాటి ఉమ్మడి మౌలిక అంశాలను వేరుచేయగలిగి, అంతరంలో భేదం ఏర్పడకపూర్వం మూల ఇండో - యూరోపియన్ ఏ విధంగా ఉండేదో ఆ అంశాలను పునర్నిర్మించగలిగినారు.యావత్తు కుటుంబానికి భారీఎత్తున ఏ పద్ధతిలో జరిగిందో అదే పద్ధతిలో అల్ప పరిమాణంలో ఆవశ్యకత, సంభవత ఉన్న ప్రతి భాషాభాగానికి పైన వివరించినట్లే మూలరూపాలను పునర్నిర్మించవచ్చు. లేఖ్య ప్రమాణము (documents) ల ద్వారా మనకు అనేకములగు జర్మానిక్ నుడికారాలు ప్రత్యక్షంగా తెలుసు, కాని - ఈ విభిన్న నుడికారాలకు మూలమైనదగు - మూల జర్మానిక్‌ను కేవలం ఈ పునర్నిర్మాణ పద్ధతిద్వారా పరోక్షంగా మాత్రమే ఎరుగుదుము. ఈ పద్ధతిని ఉపయోగిస్తూ భాషా శాస్త్రజ్ఞులు ఫలితాలు రకరకాలుగా ఉన్నా ఇతర కుటుంబాల మౌలిక ఐక్యతను కూడా అన్వేషించారు (చూడు, నాలుగో భాగం - అధ్యాయం 2. భౌగోళిక విచ్ఛిన్నత లేని చిక్కులు).

అనుదర్శిపద్ధతి భాషా చరిత్ర జాడ కనుక్కోవడంలో ప్రాచీన లేఖ్య ప్రమాణాలకంటె కూడా పూర్వ విషయాలను మనకు తెలుపుతుంది. ఈ విధంగా క్రీ.పూ.మూడవ లేక నాల్గవ శతాబ్దానికి పూర్వంకూడా చరిత్ర ప్రారంభం కాని లాటిన్ యొక్క భావ్యాపేక్ష రేఖాపటాన్ని గీయటం, పూర్వ - ఇండో - యూరోపియన్ పునర్నిర్మాణంవల్ల,మౌలిక ఐక్యతాదశకు మొట్టమొదటి లాటిన్ లేఖ్య ప్రమాణాల దశకూ మధ్యను ఏమి జరిగి ఉంటుందో కించిత్ బోధపడిన తరవాత మాత్రమే సాధ్యమయింది.

పునర్నిర్మాణంద్దృష్ట్యా, క్రమ వికాసాత్మక భాషాశాస్త్రం భూగర్భశాస్త్రం వలె మరొక చారిత్రకశాస్త్రం. ఒకప్పుడు భూగర్భశాస్త్ర కాలప్రవాహంలోని మార్పులను పరిగణించ నక్కరలేకుండానే నిశ్స్థితులను (ఉదా. జినీవా బేసిన్ సరస్సు యొక్క ప్రస్తుత స్థితి) వర్ణించ వస్తుంది. కాని భిన్నకాలీనతను తెలిపే సన్నివేశాల పరంపర పరివర్త వరుస క్రమం దాని ప్రధాన విషయము. భావ్యాపేక్ష భూశాస్త్రం సంభావనా యోగ్యము (conceivable) కాని నిజానికి ద అనుదర్శి దృక్పథం మాత్రమే. భూమిమీద ఒక దత్తకేంద్రం వద్ద

జరిగి ఉంటుందో పునర్గణన చేయకముందు, భూగర్భ శాస్త్రజ్ఞుడు సంఘటనల వరుసను పునర్నిర్మించి భూగోళం యొక్క ఆద్భాగ ప్రస్తుత స్థితికి ఏది కారణమో నిర్ణయించటానికి ప్రయత్నించాలి.

ఈ రెండు సమ్యక్ దృష్టుల పద్ధతులు అత్యంత విభేదాత్మకాలు బోధనలోకూడా ఏకకాలంలో, ఒకే వివరణంలో వాటిని ఉపయోగించటం అప్రయోజనకరము. ఉదాహరణకు, సమ్యక్ దృష్టి దృష్ట్యా ధ్వన్యాత్మక పరిణామ అధ్యయనము, అతిభిన్నమైన రెండురూపాలను ప్రదర్శిస్తుంది. భావ్యాపేక్ష దృక్పథంతో ప్రబంధ లాటిన్‌లోని *ĕ* ఫ్రెంచ్‌లో ఏవిధంగా మారిందో తెలుసుకోవచ్చు. ఒకేధ్వని కాలక్రమంలో వికాసం చెందుతూ మారి పలు వర్ణాలను ఉత్పన్నం చేసినట్లు మనం చూడగలము ; *pĕdem⟶pye,* (pied 'foot' అడుగు), *vẹntum* ⟶*vã* (*vent* 'wind గాలి'), *lĕctum* ⟶ *lit* (lit 'bed శయ్య') *nĕcāre*⟶*nwayẹ* ( *noyer* 'drown' మునిగిపోవుట) మొదలైనవి. దానికి విరుద్ధంగా, ఫ్రెంచ్‌లోని వివృత *e* లాటిన్‌లోని దేనికి ఆదేశమో తెలుసుకోవటానికి, అనుదర్శి ఉపయోగిస్తే ఈ ఏకధ్వని అనేకమైన మౌలికమైన భిన్న వర్ణాలకు అంతిమ (terminal) కేంద్రం అని చూడగలము ; *ter* (terre 'earth భూమి') = *tĕrram, vẹrž* (verge 'rod) = *vĭrgam, fe* (*fait* 'fact విషయం') = *factum* మొదలైనవి. రూపనిష్పాదక అంశాల క్రమవికాసాన్ని మనం రెండు విధాలుగా చూపించగలిగినాము ఆ రెండు దృశ్యాలు విభేదంగానే ఉండి ఉండేవి; సామ్యరూపాలగురించి చెప్పబడిన దంతా (చూడు. మూడోభాగం. అధ్యాయం 5. సామ్యం, క్రమవికాసం) ఆద్యప్రమాణము. ఈ విధంగా *-é* అంత్యంగల కృదంత విశేషణాల నవప్రవర్తనలు ప్రత్యమమూలం కొరకు చేసిన (అనుదర్శి) పరిశోధన తెస్తుంది; లాటిన్ -ātum ని జ్ఞప్తికి తెలుస్తుంది. లాటిన్ ప్రత్యయం వ్యుత్పత్తి పరంగా *-a* ఉన్న స్త్రీలింగ విశేష్యాలకు ప్రధానంగాచెందే *-āre* ఉన్న లాటిన్ అభిధేయక్రియలకు సంబంధించి ఉన్నది. (*plautere* : *planta, grāk tīmaō* : *tīmā* మొ॥వి). అంతేకాక మూల ఇండో - యూరోపియన్ ప్రత్యయమైన *-to-* గ్రీక్ *klu-tó-s,* లాటిన్ *in-clu-tu-s,* సంస్కృత *cru-ta-s* మొదలైనవి). సజీవమూ; ఉత్పాదకమూ కాకపోతే *-ātum* ఉండేదికాదు; చివరగా *-ātum* అనే దానికి. ద్వితీయైక వచనం (చూడు. మూడోభాగం, అధ్యాయం 3. క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు) యొక్క *—m* అనే రూపనిష్పాదక అంశం చేరిఉన్నది. విపర్యంగా మౌలిక ప్రత్యయమైన *-to-* ను కలిగి ఉన్న ఫ్రెంచ్ రూపాల కొరకు జరిపిన భావ్యాపేక్షశోధన. క్త్వార్థకం యొక్క విభిన్న ప్రత్యయాలే -ఉత్పాదకమయినా కాకపోయినా - *aimé* 'loved ప్రేమించబడెను *amātum, fini* 'ended ముగిసెను' = *fīnītum, clos* 'closed మూయబడెను',= *cloudtum* కొరకు *clausum* మొదలైనవి) కాక, *-u* = *-ūtum* (*cornu* 'horned'

=*cornūtum*), - *tif* (సాధ్యప్రయత్నం) లాటిన్ *tivum* (*fovgitif*=*fugitīvum*, *sensitif, negatif* మొదలైనవి) వంటి అనేక ఇతర ప్రత్యయాలు, *point* 'dot చుక్క'=లాటిన్ *punctum*, *dé* 'die చచ్చుట' *datum* chetif 'wretched' నికృష్ట=*ceptivum* మొదలైన వాటి వంటి, అవిశ్లేషనీయాలైన అసంఖ్యాక శబ్దాలు ఉన్నవని, చూపుతుంది.

## అధ్యాయం 2

# ప్రాచీనతమ భాష, మూలరూపం

ఇండో-యూరపియన్ భాషాశాస్త్ర తొలిదశలలో పండితులు పోలిక యథార్థ ఉద్దేశ్యాన్ని కాని, పునర్నిర్మాణ రీతి (చూడు ప్రవేశిక. అధ్యాయం I) భాషాశాస్త్ర చరిత్ర-ఒక పరిశీలన) ప్రాధాన్యతను కాని అవగాహన చేసుకో లేదు. అది వారిస్థూల పొరపాట్లలో ఒకదానిని విశదపరుస్తుంది. వారు సంస్కృతానికి చాలా అతిశయం అధిక్యత ఇచ్చినారు. ఇది మూలఇండో-యూరపియన్ ప్రాచీన-లేఖ్య ప్రమాణం. కాబట్టి సంస్కృతానికి వారు మూలరూప స్థితిని కలిగించినారు. ప్రాచీన-ఇండో-యూరపియన్, సంస్కృతం, గ్రీక్, స్లేవిక్, సెల్టిక్, ఇటాలిక్ మొదలైన వాటిని ఉత్పాదించినదని ఊహించడం ఒకవిషయం; మూల ఇండో-యూరపియన్ స్థానే వీటిలో ఒకదానిని ప్రక్షేపించటం పూర్తిగా వేరొక విషయం. పూర్వ పండితుల విస్పష్టమైన పొరపాటు వివిధ సుదూర పరిణామాలకు దారితీసింది. కాని వారి సిద్ధాంతము నేను వివక్షించినంత స్పష్టంగా వర్గీకరింపబడలేదు. కాని ఆచరణలో నిర్వికల్పంగా ఆమోదించబడినది. సంశయాత్మకంగా ఉన్నప్పటికీ, అటువంటి ఊహ (supposition) ను నిష్పాదించే అవకాశం ఉన్నట్లుగా "సంస్కృతం ఉమ్మడి మూలమయి ఉంటుందని" తాను భావించడం లేదని బాప్ (Bopp) వ్రాసేరు.

ఇది ఒక భాషకంటె మరొక భాష పురాతనమైనదనే నిర్దేశం యొక్క భావం ఏమిటని అడగటానికి ప్రేరేపిస్తుంది. సిద్ధాంత పరంగా మూడు నిరూపణలు సంభవం :

(1) 'పురాతన' అనేది భాష ప్రారంభ స్థానాన్ని ఉద్దేశిస్తుంది ప్రతి భాష, తనకు ముందు వ్యవహారితమైనదాని అనుబంధం కనక ఒక దశను ఏ భాషకు నిర్ణయించలేము అని స్వల్ప తార్కిక శక్తి చూపుతుంది. మానవ జాతికి నిజమైనదంతా భాషకు వర్తించదు; దాని నిరపేక్ష అనుబంధ అభివృద్ధి దానిలోని తరాలు గుర్తించ నివ్వదు. ఇది అంతరాయాలను ఊహిస్తుంది కనక

పుత్రికా భాషలు, మాతృభాషలు అనే అభిప్రాయాన్ని వ్యాఖ్యానించటంలో గౌస్టనీ పారిస్లు కృతకృత్యు లయ్యారు. ఈ అర్థంలో పురాతనతరం అనేది అర్థ రహితం.

(2) మనం అధ్యయనం చేస్తున్న ఒక భాష యొక్క ఒక దశ, అదే భాషయొక్క మరొక దశకంటె పూర్వమైనది అనికూడా 'పురాతన తరం' అనేది సూచించవచ్చు. ఈ విధంగా అకామేనియన్ (Achamenian) శిలా శాసనాల లోని పర్షియన్ భాష ఫిర్దౌసీ పర్షియన్ కంటె పురాతనమైనది. ఒక నుడికారం, వేరొకదానినుంచి నిర్దిష్టంగా వృద్ధిని పొందినటువంటి రెండూ సమానంగా ప్రసిద్ధిని పొందినటువంటివిన్ని చోటు ప్రత్యేక విషయంలో మనం కేవలం పూర్వ నుడికారంతోనే లెక్కించాలి. కాని రెండు నిబంధనలు కలవక పోతే, కాల ప్రాధాన్యానికి విలువ (Priority in time) లేదు. ఈ విధంగా కేవలం 1540 నుంచి ఆమోదించబడిన లిథువేనియన్, పదియవ శతాబ్దిలోనే లిఖితమయిన ప్రాచీన స్లావిక్ కంటె ఋగ్వేద సంస్కృతం కంటె కూడా తక్కువ విలువకలవి కాదు.

(3) చివరగా, "పురాతనతరం" అనేది ప్రాచీనతర భాషాస్థితిని ఉపలక్షించవచ్చు. అనగా తారీఖులతో సంబంధం లేకుండా మౌలిక నమూనా రూపాలకు అతి సన్నిహిత రూపాలలో గల స్థితి. ఈ అర్థంలో, క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దినాటి లాటిన్ కంటె పదహారవ శతాబ్దంనాటి లిథువేనియన్ పురాతన తరమైనది.

సంస్కృతము, పైన చెప్పిన ఈ రెండవ మూడవ అర్థాలతో మాత్రమే ఇతర భాషలకంటె పురాతనమైనది. రెండు నిర్వచనాలకు అది సరిపోతుంది. ఒక ప్రక్క వేదఋక్కులు, ప్రాచీన తమ గ్రీక్ గ్రంథాలకంటె పూర్వమైనవని సామాన్యంగా అంగీకృతం అయినదే. వేరొకప్రక్క - ఇది ప్రత్యేక ప్రాధాన్యత కలది. ఇతర భాషలలోని నిక్షిప్తం అయిన ప్రాచీన లక్షణాలతో సరిపోలిస్తే సంస్కృతంలో పరిగణించతగు సంఖ్యగల ప్రాచీన లక్షణాలు గలవు (చూడు ప్రవేశిక అధ్యాయం 1, భాషాశాస్త్ర చరిత్ర - ఒక పరిశీలన).

కాని మొట్టమొదటి భాషా శాస్త్రజ్ఞులు కాలం గురించి వారికిగల సందేహాస్పద అభిప్రాయంచేత, సంస్కృతాన్ని మొత్తం కుటుంబానికి తలమానికంగా చేసినారు. దాని ఫలితం ఏమిటంటే తరవాతి భాషా శాస్త్రజ్ఞులు, సంస్కృతం మాతృభాష అనే అభిప్రాయాన్ని మార్చుకొన్నా, సహోత్పన్న భాషగా దానికి అధిక ప్రాధాన్యత నివ్వసాగారు.

లెస్ ఒరిజిన్స్ ఇండో - యూరోపీన్స్‌లో (*Les Origines indo - européennes*) (చూడు, అయిదో భాగం, అధ్యాయం 4 మానవశాస్త్ర ప్రాక్ చరిత్రలకు భాష చేసిన సేవ) పిక్టెట్, ఒక ఆదిమదేశ ఉనికిని స్వభావంతో స్పష్టంగా గుర్తించేటప్పుడు, సంస్కృతాన్ని మొదట పరిగణించక తప్పదని నిర్బంధంగా చెప్పినా; ఆ భాష సమర్పించే ప్రమాణాలు అనేక ఇతర ఇండో

యూరోపియన్ భాషలు అన్నీ కలిసి సమర్పించే ప్రమాణాలకంటె అధిక విలువ గలవి. అనేక సంవత్సరాలవరకు ఈ భ్రమ, మూల ఇండో - యూరోపియన్ అజీకరణం (vocalism) వంటి ప్రముఖ ప్రాధాన్యతగల విషయాలను కప్పి వేసింది.

ఈ పొరపాటు కొంతవరకు విశదంగానే పునరావృత్తమయింది. ఇండో - యూరోపియన్‌లోని ప్రత్యేక భాగాలను అధ్యయనం చేసిన వారు, మొదట తెలిసిన నుడికారము దాని వర్గానికంతటికి పరిపూర్ణమైన సంతృప్తి కరమయిన నమూనా అని తలచి మూలస్థితిని అధికంగా తెలుసుకోవటానికి ప్రయత్నించలేదు. ఉదాహరణకు ఇతర జర్మానిక్ మాండలికాలకంటె గోథిక్ చాలా శతాబ్దాలు పూర్వమైనది కనక జర్మానిక్‌ను గురించి మాట్లాడటానికి బదులు గోథిక్‌ను ఉదహరించటానికి, అక్కడితో అగిపోవటానికి వారికి సంశయం కలుగ లేదు. అది మూలరూప స్థానం ఆక్రమించి, ఇతర మాండలికాలకు మూలం అయింది. స్లేవిక్‌ను గురించి అయితే, ఇతర స్లేవిక్ మాండలికాలు తరవాత కాలం నుండి ఉపలబ్ధాలు కనక, వారు వారి పరిశోధన కేవలం పదో శతాబ్దంనుంచి గుర్తించబడిన స్లేవిక్ లేదా ప్రాచీన స్లేవిక్ పైననే ఆధారపడి ఉంది.

ఆనుక్రామిక కాలాల్లో లిఖితాలయిన రెండు భాషా నమూనాలు (specimens) ఒకే నుడికారాన్ని భాషాచరిత్రలో రెండు దశల్లో అతి అరుదయిన సమయాల్లో మాత్రమే అధ్యారోపిస్తాయి. మాండలికాల్లో ఒకటి మరొక దానికి భాషాపరంగా ఉత్తరాధికారి (successor) కాదని చాలా తరచుగా మనం తెలుసుకుంటాము. అపవాదాలు నియమాన్ని నిరూపిస్తాయి. లాటిన్‌ను ఉద్దేశించి రొమాన్స్ భాషల సమూహం అతి ప్రసిద్ధమయిన అపవాదం: లాటిన్ నుంచి ఫ్రెంచ్‌ని గుర్తించటంలో నూటి మార్గాన్నే అనుసరిస్తాము; రొమాన్స్ భాషల ప్రాంతం, లాటిన్‌ను వ్యవహరించే ప్రాంతంతో కలియడం సంభవిస్తుంది; ఇక ప్రతి నుడికారం లాటిన్ ఉత్తరకాల (later) స్థితికంటె మరొకటి కాదు. ఈ నియమానికి మరొక అపవాదం పర్షియన్; డరయస్ శాసనాల పర్షియన్ మధ్యయుగాల పర్షియన్ వంటి మాండలికమే. కాని చాలా తరచుగ దీనికి వ్యతిరేకమే సంభవిస్తుంది. భిన్నకాలీన లిఖిత ప్రమాణాలు సామాన్యంగా ఒకే కుటుంబంయొక్క విభిన్న మాండలికాలకు చెందుతాయి. ఉదాహరణకు, జర్మానిక్ అనుక్రమికంగా ఉల్ఫిలిస్ (దాని ఉత్తరాధికారి తెలియదు) గోథిక్‌లోను, తరవాత ప్రాచీన హై జర్మన్ గ్రంథాలలోను, ఆ తరవాత ఆంగ్లోసాక్సను, ప్రాచీన నార్స్ గ్రంథాలు మొదలైన వాటిలోను కనిపిస్తుంది. ఈ మాండలికాలలో కాని, మాండలిక వర్గాలలో కాని ఏదీ ఉపలక్షి మాండలికం అనుక్రమంకాదు. మాండలికాల స్థానంలో అక్షరాలు, ఆనుక్రామిక దశల స్థానంలో చుక్కల గీతలు గుర్తింపబడిన కింది పటం సాధారణరీతిని సూచిస్తుంది.

| | |
|---|---|
| ...............A......... | 1 వ దశ |
| ............B............ | 2 వ దశ |
| ........C......D......... | 3 వ దశ |
| ..................E....... | 4 వ దశ |

ఈ నమూనా భాషాశాస్త్రజ్ఞులకు అమూల్యమయిన సంపద. అనుక్రమం తిన్నన అయితే, మొట్టమొదట తెలిసిన A అనే మాండలికంలో అనుక్రామిక దశా విశ్లేషణతో మనం నిర్ణయించగల ప్రతి విషయం ఉండి ఉండాలి. ఆ నమూనాలో కల అన్ని మాండలికాల (A,B,C,D మొదలైన) అభిసార కేంద్రాన్ని వెతకటంతో A కంటె ప్రాచీనతరమైన రూపం (X అనే మూల రూపం మనకు లభించవచ్చు; మనం A, X ల మధ్య భ్రమపడటం పరిహరించుకోవచ్చు.

అధ్యాయం 3

# పునర్నిర్మాణాలు

(Reconstructions)

## 1. వాటి స్వభావాలు, లక్ష్యాలు

సరిపోల్చటమే పునర్నిర్మాణ ప్రధానసాధనం. సరిపోల్చటంయొక్క ఒకేఒక లక్ష్యం పునర్నిర్మాణము. వివిధ రూపాల సంబంధాలను కాలదృష్టితో చూడకపోతే, ఏకైక రూప పునః స్థాపనిలో కృతకృత్యులం కాకపోతే మన ప్రక్రియ నిష్ఫలము. నేను చాలాసార్లు ఈ విషయాన్ని (చూడు. ప్రవేశిక. అధ్యాయం 1. భాషాశాస్త్ర చరిత్ర ఒక పరిశీలన; చూడు నాలుగో భాగం అధ్యాయం 3. భౌగోళిక విభిన్న కారణాలు) నొక్కి వక్కాణించినాను. ఈ విధంగా మూల ఇండో యూరోపియన్ని పరిశీలించకుండానే గ్రీక్ *mésos* బదులుగా లాటిన్ *medius* రెండిటికి మూలమయిన ప్రాచీనరూపం *methyos* ను నిర్ణయిస్తూ మనం వివరిస్తాము. లేదా భిన్న భాషలలోని రెండు శబ్దాల కంటె ఒకేభాషలోని రెండు రూపాలను మనం సరిపోల్చవచ్చు; లాటిన్ *gerō*, *gestus* లు, ఒకప్పుడు ఆ రెండు రూపాలను ఉమ్మడిగా ఉన్న *ges-* అనే ధాత్వంశానికి చెందుతాయి.

ధ్వన్యాత్మక పరిణామాలతో సంబంధించి ఉంటాయి. కనక తుల్యతలు అధికంగా పదనిర్మాణాత్మక సమీకులపై ఆధారపడతాయి అని మనం గుర్తిస్తాము.

లాటిన్ *potior, passus* ల పరీక్షలో *factus, dictus* మొదలైన వాటిని నేను పరిశీలిస్తున్నాను. ఎందుకంటే *possus* అదే వర్గరూప నిష్పాదకం, *faciō, factus* లు, *dicō, dictuso* మొదలైన వాటి మధ్య నున్న పదనిర్మాణాత్మక సంబంధం మీద నా తుది నిర్ణయాలను అధ్యారోపించి, *patior, pat-tus* ల మధ్యను కూడ అదే సంబంధాన్ని, చాలా పూర్వదశకు నేను స్థాపించగలను.పారస్పరికంగా, పద నిర్మాణాత్మక తుల్యతను ప్రకాశింపచేయటానికి నేను ధ్వనిశాస్త్రాన్ని ఉపయోగించి తీరాలి. లాటిన్ *meliōrem* ను గ్రీక్ *hēdiō* తో నేను పోల్చగలను ఎందుకంటే లాటిన్ రూపం ధనాత్మకంగా **meliosem, *meliosm* లకు గ్రీక్ రూపం **hādioa, *hādiosa, hādiosm* లకు చెందుతాయి.

భాషాపరంగా పోల్చటం, కేవలం యాంత్రిక వ్యాపారం కాదు. అది అవసరమైన దత్తాంశమంతటిని ఒకచోట కూరుస్తుందన్నమాట. కాని ఏదో ఒక సూత్రంచే మనం వ్యక్తం చేయగల్గినటువంటి, అంతకు పూర్వం ఉన్న ఏదో ఒకదానిని పునఃస్థాపించటం లక్ష్యంగా గలిగి నటువంటి ఒక ఊహగా అది ఎప్పుడూ నిలచిపోక తప్పదు; అది ఎప్పుడూ రూపాల పునర్నిర్మాణలో సాక్షాత్కరిస్తూ ఉంటుంది.

కాని సంపూర్ణ పునర్నిర్మాణం అంతకు ముందటి మూర్తరూపాల పునర్నిర్మాణం గతాన్ని పర్యవేక్షించటంయొక్క ఉద్దేశ్యణా? శబ్దభాగాలను గురించిన అమూర్తమైన, పాక్షిక అంగీకారసూచకాలకు (లాటిన్ *fūmus* లోని *f* మూల - ఇటాలిక్ *p* స్థానంలో నిలచిందనీ, *állo*, లాటిన్ *aliud* ల లోని పదాది అంశం మూల-ఇండో యూరోపియన్‌లో *a* గా ఈవరకే ఉండిన దనే పరిశీలనకూ) మాత్రమే పరిమితమా? పునర్నిర్మాణము,రెండవ రకపుపరిశోధనకు, నియమితం కావచ్చు; దాని విశ్లేషణాత్మక పద్ధతికి, పాక్షిక పరిశీలనల కంటె వేరే లక్ష్యంలేదు. ఇంకా, మొత్తం పృథక్కృత విషయాల నుంచి, మనం సామాన్య తుదినిర్ణయాలను చేయగలం. *fūmus* కు చెందే విషయాలకు సదృశాలైన అనేక విషయాలు, మూల ఇటాలిక్ ధ్వన్యాత్మక వ్యవస్థలో *p* కి స్థానం ఉందని, నిశ్చయంగా చెప్పటానికి వీలుకల్పిస్తున్నాయి. ఇదేవిధంగా, మూల-ఇండో యూరోపియన్ తద్ధిత రూపనిష్పత్తికి, విశేషణాల *-m* కంటె విభిన్నమైన నపుంసక ఏకవచనాంతమైన *-d* ఉందని మనం చెప్పగలము. పద నిర్మాణాత్మకమైన ఈ విషయాన్ని మనము పృథక్కృత పరిశీలనల వర్గంనుంచి (లాటిన్ *bonum* కు ప్రతికూలంగా *istud aliud*, గ్రీక్ *tó-*tod, kalón* కు ప్రతికూలంగా *állo - allod*, ఆంగ్లంలోని *that* మొదలైనవి) మనం ఉపలక్షిస్తాం. ఈ పరిశీలనలో మనం ఇంకా ముందుకు కూడా పోవచ్చు. ఈ విభిన్న విషయాలను మనం పునర్నిర్మించిన తరువాత సమగ్రరూపానికి సంబంధించిన వాటిని సంశ్లేషింపచేయటం, పూర్తిశబ్దాలను (మూల ఇండో యూరోపియన్ **alyod*) ప్రత్యయాత్మక రూపావళి మొదలైన వాటిని పునర్నిర్మించటం సంభవము. సంపూర్ణ పృథక్కృత నిర్దేశాలను ఒకచోట చేర్చటం సంశ్లేషణకు సాధ్యము. ఉదాహరణకు

*alyod వంటి పునర్నిర్మిత రూపంయొక్క విభిన్నభాగాలను మనం పోల్చినపుడు, వ్యాకరణ సంబంధి సంశయాన్ని ఉత్పన్నం చేసే -d, వ్యాకరణాత్మక ప్రాధాన్యతలేని a-, లకు నడుమ అధిక భేదాన్ని మనం గుర్తిస్తాము. పునర్నిర్మిత రూపం సమగ్ర ఘనరూపంకాదు. ఎప్పుడూ ధ్వన్యాత్మక విశ్లేషణీయమైన మొత్తమే అది. దాని ప్రతిభాగమూ ప్రత్యాదేశమూ (revocable) ; ఆ తరువాత పరిశీలన చేయబడేది. అందుచే, ప్రత్యర్పిత రూపాలు ఎప్పుడూ, తమకు అనువర్తించే తుదినిర్ణయాలకు అనువైన ప్రతిబింబం. గుర్రానికి (horse) మూల-ఇండో యూరోపియన్ శబ్దం అనుక్రామికంగా *akvas, *ak, vas, *ek, vos, చివరగా *ekwos లుగా ఆదేశించబడింది; కేవలం a, కొన్ని వర్ణాలుమాత్రం నిర్వివాదంగా నిలచిపోయినాయి.

అప్పుడు పునర్నిర్మాణలక్ష్యం, ప్రతిక్షణంలో లబ్ధమయ్యే ఫలితాలనుంచి తార్కికంగా అనుసృతాలుగా కనిపిస్తున్న తుది నిర్ణయాల వర్గాన్ని సంక్షేపించి ఘనీభవింప చేయటమేకాని రూపాన్ని దానికోసమే ప్రత్యాదేశించటం కాదు. ఇది చెప్పటానికి హాస్యాస్పదంగానే ఉండవచ్చు. సూక్ష్మంగా, మనశాస్త్ర పురోగతిని లేఖ్య ప్రమాణం చేయడమే దాని లక్ష్యం. భాషాశాస్త్రజ్ఞులను వారు మూల ఇండో యూరపియన్‌ను ఉపయోగించ గోరినారన్నట్లు, ఆ భాషను ప్రత్యాదేశించ అభిలషించటం అనే అన్యాయ నేరారోపణ నుంచి ఎవరూ రక్షించనవసరంలేదు. చారిత్రాత్మకంగా ఉపలబ్ధాలైన (చక్కగ మాట్లాడటం కోసం లాటిన్‌ను భాషాశాస్త్ర యుక్తంగా ఎవరూ అధ్యయనం చేయరు) భాషల అధ్యయనంలోకూడా వారికి ఈ ఆశయంలేదు. చరిత్ర పూర్వభాషల అవ్యాపక శబ్దాల విషయంలో దానికి స్వల్పతర అపదేశం కూడా కలదు.

పునః సంశోధనకు ఎప్పుడూ గురి అవుతున్నప్పటికీ, పునర్నిర్మాణం, అధ్యయనం చేసే భాష దాని భాషా శాస్త్ర సంబంధరీతి పట్లా దృష్టికోసం అత్యవసరం; ఏకకాలీనము, భిన్నకాలీనము అయి అసంఖ్యాక సామాన్య విషయాలను సాపేక్ష సౌలభ్యంతో చిత్రించటానికి, అది తిరుగులేని (indispensable) సాధనం. అవ్యవహితంగా ఆ పునర్నిర్మాణ వర్గమంతా మూల ఇండో-యూరోపియన్ యొక్క స్థూలరూపాన్నిస్తుంది. ఉదాహరణకు, కొన్నిటిని మినహాయించి ఇతర అంశాలనుంచి (t,s,r మొదలైనవి) ప్రత్యయాలు రూపొందినవనీ, జర్మన్ క్రియల అజీకరణ సంకలిత రీతి (*werden, wirst, ward, wurde, worden*) ఒకే మౌలిక పరివర్తనాన్ని నియమనం చేసే సూత్రాలను (rules) ఆవరిస్తుందని మనకు తెలుస్తుంది. ఫలితంగా పునర్నిర్మాణం లేకుండా చరిత్రకు పూర్వదశనుంచి సంభవించిన మార్పులను విశదపరచటం ఇంకా కష్టతరం అయి ఉండేది కనుక తరువాయిదశల చరిత్ర అధ్యయనంలోపునర్నిర్మాణం చాలా సహాయకరం.

## 2. పునర్నిర్మాణం, తులనాత్మక యాథార్థ్యాలు
(Relative Accuracy of Reconstructions)

కొన్ని పునర్నిర్మిత రూపాలు పూర్తిగా నిస్సంశయాత్మకాలే కాని తక్కినవి వివాదాస్పదాలు లేదా పూర్తిగా సమస్యాత్మకాలు. సంశ్లేషణ చెందే పాక్షిక ప్రత్యాదేశాలకు విధేయంకాగల సాపేక్ష యాథార్థ్యం మీద, అన్ని రూపాల యాథార్థ్యం ఆధారపడుతుందని మనం ఇప్పుడే చూసాం. ఈ లెఖ్ఖను రెండు శబ్దాలు దాదాపు ఎన్నడూ సరూపాలుకావు. *esti 'వాడు గలడు (he is)', *didōti 'వాడు ఇచ్చును (he gives)' అనేవి ఎంత ప్రకాశవంతాలో అంతే ప్రకాశవంతాలగు మూల - ఇండో యూరోపియన్ రూపాలమధ్య విభేదం కలదు. రెండవ రూపం యొక్క అభ్యాసిత (reduplicated) స్వరము సంశయానికి తావు కలిగిస్తున్నది; (సంస్కృత 'దదాతి', గ్రీక్ didōsi).

సాధారణంగాపునర్నిర్మాణాలను, వాటి యాథార్థ్యానికన్నా తక్కువగా పరిగణించటం జరుగుతుంది. మూడు విషయాలు మన విశ్వాసాన్ని బలపరచాలి.

ప్రముఖ ప్రాధాన్యతగల మొదటి విషయం ఇదివరకే (చూడు. అనుబంధము, అధ్యాయం 1, వర్ణ నిర్వచనము) చెప్పబడింది. ఒక శబ్దం యొక్క ధ్వనులను, సంఖ్యను పరిమితీకరణాన్ని మనం స్పష్టంగా గుర్తించగలం. కొందరు భాషాశాస్త్రజ్ఞులు ధ్వనులపట్ల శ్రద్ధ చూపకుండా కలుగజేసే అంతరాయాలను ఎట్లా మనం పరిగణించాలో కూడ చూసినాము. (చూడు. అనుబంధము, అధ్యాయం 2, వాక్ప్రవాహంలో ధర్మాలు). -sn- వంటి అనుక్రమంలో నిస్సంశయంగా నిభృతి లేదా స్థిత్యంతర ధ్వనులు ఉన్నవికాని వాటికి ప్రాధాన్యత ఈయటం భాషాశాస్త్ర విరుద్ధం; సాధారణ శ్రోత వాటిని గుర్తించలేడు, అంతకంటె ప్రధానమైనది - అటువంటి అనుక్రమంలోని అంశాల సంఖ్య విషయంలో వ్యవహర్తలు ఎప్పుడూ ఏకీభవిస్తారు. అందువల్ల *$\breve{e}\,k_1\,w\,\breve{o}\,s$ అనే ఇండో యూరోపియన్ రూపానికి, వ్యవహర్తలు శ్రద్ధ వహించవలసిన స్పష్టమైన విభేదాత్మక అంశాలు అయిదు మాత్రమే కలవని మనం నిర్దేశించగలం.

రెండవ విషయం ప్రతి భాష యొక్క ధ్వన్యాత్మక అంశాల పద్ధతికి సంబంధించేది. ఏ భాష అయినా స్పష్టమైన పరిమితీకృత వర్ణాలతో వ్యవహరించబడుతుంది (చూడు. ప్రవేశిక. అధ్యాయం 7, వర్ణ నిర్మాణ శాస్త్రం). మూల ఇండో యూరోపియన్‌లో కొంచెం తరచుగా వచ్చే అంశాలు డజను రూపాలకంటె తక్కువ కాకుండా - ఎక్కువ తరచుగా వచ్చే అంశాలు వేలలోను - పునర్నిర్మాణంలో కనబడతాయి. దీనితో మనము అవి అన్ని తెలుసుకోవచ్చని నిశ్చయమవుతుంది.

చివరగా, ధ్వని అంశాలకు సహజంగా ఉండాల్సిన గుణాలను వాటిని గురించి తెలుసుకోవటంకోసం, మనం వర్ణించనవసరంలేదు. వాటిని మనం, విస్పష్టత అనే స్వభావం గల విభిన్న భావాలుగా పరిగణించాలి. (చూడు, రెండో భాగం, అధ్యాయం 4, భౌతిక దృక్పథంలో భాషా శాస్త్రీయ మూల్యం). అంకెలచేగాని, ఏవయినా సంకేతాలచేగాని మనం ఇది పునర్నిర్మితంకావలసిన నుడికారపు ధ్వన్యాంశాలను, ఉపలక్షించగలిగినంత మౌలికమైనది. *$\check{e}k_1w\check{o}s$ లోని $\check{e}$ నిరపేక్ష గుణాన్ని నిశ్చయించటానికిగాని, $\check{e}$, ఎంత ముందుకు ఉచ్చరితమయిందో అనిగాని అది సంవృతమా, వివృతమా అని గాని వ్యాకులపడే అవసరం లేదు. $\check{e}$ వివిధ రూపాలు ఏకరూపం చెందితే తప్ప ఇది అంతా అప్రధానము. ముఖ్య విషయం ఏమంటే అది, భాషచే ప్రత్యేకించబడిన ఇతర అంశమని ($\check{a}$, $\check{o}$, $\check{e}$ మొదలైనవి) భ్రమించరాదు. $\check{e}k_1w\check{o}s$ లోని మొదటివర్ణం, *$m\check{e}dhy\check{o}s$ లోని రెండవ వర్ణం కంటె *$ag\check{e}$ లోని మూడవ వర్ణం కంటె భిన్నమయినది కాదనీ, దాని ధ్వని సంబంధి స్వభావాన్ని తెలుసుకోకుండానే దానిని శ్రేణిలో నిర్ణయించగలమనీ, మూల ఇండో యూరోపియన్ వర్ణ పట్టికలో దానికి ఒక సంఖ్య నిర్ణయించగలమనీ చెప్పటానికి ఇది వేరొక మార్గము. అందుచే లాటిన్ *equos*, సంస్కృత మొదలైనవాటి మూల ఇండో యూరోపియన్ రూపం, మౌలిక నుడికార ధ్వన్యాత్మక గ్రాము (gam) నుంచి గ్రహించబడిన అయిదు నిర్దిష్ట వర్ణాలచే పునర్నిర్మిత రూపమైన * $ek_1w\check{o}s$ ఏర్పడినదని అర్థము.

పైన రేఖామాత్రంగా పేర్కొనబడిన ఈ పరిమితులలో పునర్నిర్మాణాలు తమ పూర్తి విలువ కలిగి ఉంటాయి.

అధ్యాయం *4*

# మానవ శాస్త్ర, ప్రాక్చరిత్రలకు భాష చేసిన సేవ

(The Contribution of Language to Anthropology and Pre-history)

## *1.* భాష, జాతి

అనుదర్శి పద్ధతివల్ల భాషా శాస్త్రజ్ఞుడు శతాబ్దాలు వెనుకకు పోగలిగి, కొన్ని దేశాలలో వ్యవహరింపబడిన భాషలను వాటి లిఖిత చరిత్ర ప్రారంభం కాకముందే పునర్నిర్మించ గలుగుతాడు. కాని పునర్నిర్మాణాలు దేశాల గురించి— వాటి జాతి, అనుబంధము (filiation), సాంఘిక సంబంధాలు,

ఆచారాలు, సంస్థలు మొదలైన వాటిని - వృత్తాంతాన్ని సమకూర్చలేక పోతాయా ? సూక్ష్మంగా, మానవశాస్త్రంలో, సంస్కృతి శాస్త్రంలో (ethnography) పూర్వ చరిత్రల అధ్యయనంలో ఉదయించే ప్రశ్నలకు కొన్ని సమాధానాలను భాష సమకూరుస్తుందా? చాలామంది జనులు అట్లాగే భావిస్తారు కాని ఇది చాలావరకు భ్రాంతి అని నా భావం. ఈ సాధారణ సమస్యలో కొంతను సూక్ష్మంగా పరిశీలిద్దాము.

మొదట జాతి. భాషా కుటుంబం మానవ శాస్త్ర సంబంధి కుటుంబానికి సరిపడి ఉమ్మడి భాష రక్తసంబంధితను వివక్షిస్తుందని అనుకోవటం తప్పు. సత్యాలు అంత సులభమైనవి కావు. ఉదాహరణకు, విభిన్న మానవశాస్త్ర సంబంధ గుణాలు కల జర్మన్ జాతి ఉన్నది. పలుచని జుట్టు, పొడవైన పుర్రె ఎముకలు, ఆజానుబాహుత్యము మొదలైనవి; దానికి సరియైన ఉదాహరణ స్కాండినేవియన్. ఇంకా, జర్మను భాషలు మాట్లాడే జనులందరూ ఈ వర్ణనకు సరిపోరు; ఈ విధంగా ఆల్ప్సు పర్వతాల కిందినించి జర్మన్ భాషకి స్కాండినేవియన్‌కి స్పష్టంగా భేదం కనిపిస్తుంది. ఒక నుడికారం కేవలం ఒక జాతికి మాత్రమే చెందినదను. ఇతర జాతుల దేశాలు ఆ నుడికారాన్ని వాడితే కేవలం అది ఆక్రమణద్వారా వారిపై అధ్యారోపితమనీ మనం కనీసం అనుకోవచ్చునా ? నిస్సంశయంగా దేశాలు అప్పుడప్పుడు తమ విజేతల భాషను స్వీకరిస్తారు లేదా ఆ భాషకు బలవంతంగా లొంగిపోతారు. (రోమనుల విజయం తరువాత గాల్స్), కాని ఇది ప్రతిదానిని విశదపరచదు. ఉదాహరణకు, జర్మానిక్ తెగలు వివిధ జనాభాలన్నిటినీ వశపరచుకొన్నప్పటికీ వారు వారందరినీ కలుపుకోలేకపోయి ఉండేవారు; పూర్వ చారిత్రక ఆధిపత్యం సుదీర్ఘ కాలాన్ని ఇతర అప్రతిపాదిత పరిస్థితులను మనం ఊహించాలి. రక్తసంబంధానికి, భాషా సమాజానికి విస్పష్టంగా ఎటువంటి సంబంధం లేదు. ఒకదాని నుంచి తుది నిర్ణయాలను గ్రహించి ఇంకొకదానికి అనువర్తించలేము; తత్ఫలితంగా, మానవశాస్త్ర సంబంధము భాషాశాస్త్ర సంబంధము అయిన ఋజువులు కలలేని అనేక సందర్భాలలో ఆ రెండు విధాల రీతులను ప్రతియోగం అమర్చటంగాని వాటిలోనుంచి ఒకదానిని ఎన్నుకోటంగాని అవసరం కాదు; ప్రతి రీతి తన విలువను నిలుపుకొంటుంది.

## 2. సాంస్కృతికైకత్వం (Ethnic unity)

భాషాల ద్వారా కలిగిన ఋజువు వల్ల మనం ఏం నేర్చుకోగలం ? గౌణశక్తి అయిన కేవల జాత్యైక్యం భాషా సమాజానికి ఏవిధంగానూ ఆవశ్యకం కాదు. కాని అనంత ప్రాధాన్యం గలిగిన సామాజిక అధికతరమైన బంధం కలిగి మరో విధమైన ఏకత ఉంది : *ethuic nnity* [et'hni sme]. ఇది ఏ రాజకీయ బంధం లేని పక్షంలోకూడా విభిన్నజాతులుగ దేశాల మధ్య కూడా ఉదయించే

మతం, నాగరకత, సామాన్య రక్షణ మొదలైన బహువిధ సంబంధాల మీద ఆధారపడే ఏకత అని నా భావం.

సాంస్కృతికైకత్వం భాషల మధ్య ఇంతకు క్రితం (చూడు ప్రవేశిక. అధ్యాయం 5. భాషలోని అంతర్బహిర్మూలకాలు) చెప్పబడిన పారస్పరిక సంబంధం నెలకొల్పటం జరిగింది. సాంఘిక బంధం భాషా సమాజాన్ని సృష్టించ గోరుతుంది; బహుశా సామాన్య నుడికారానికి కొన్ని లక్షణాలను నియోజి స్తుంది; తద్విరుద్ధంగా, సాంస్కృతికైకత్వం విషయంలో కొంతవరకు భాషా సమా జానికి బాధ్యత ఉంది. సాధారణంగా సాంస్కృతికైకత్వం ఎప్పుడూ భాషాసమా జాన్ని విశదపరచటానికి చాలును. ఉదాహరణకు ఏ రాజకీయ బంధం లేనపుడు మధ్యయుగాల ప్రారంభంలో అధిక తమ మౌలిక విభిన్నతకల దేశాలను రోమాన్సు సాంస్కృతికైకత్వం కలిపింది. పారస్పరికంగా సాంస్కృతికైకత్వం విషయంలో, మొట్టమొదట మన భాషని సంప్రదించాలి. అది సమర్పించేవృత్తాం తం మిగిలిన ప్రతివిషయానికీ పూర్వగామి. ఇక్కడ ఒక ఉదాహరణ ఉంది. ప్రాచీన ఇటలీలో ఎట్రూషియన్‌లు (Etrucians) లాటిన్‌లతో బాటు నివసిం చేరు ఒకే మూలానికి రెండూ చెందుతాయి, అని చెప్పటానికి రెండు దేశాలకు ఉమ్మడిగా ఉన్నదేదో నిర్ణయించటానికి మనం ప్రయత్నిస్తే అవి ప్రసరించిన ప్రతివిషయాన్ని జ్ఞాపకార్థాలు (monuments), మత సంబంధ కర్మలు. రాజ కీయ సంస్థలు) పరిశీలించి నప్పటికీ భాష అవ్యవహితంగా సమర్పించు హామీ కొరవపడుతుంది. ఎట్రూస్కన్ నాలుగు పంక్తులు, ఆ భాషా వ్యవహర్తలు లాటిన్ మాట్లాడే సాంస్కృతిక వర్గం కంటె విభిన్నమయిన దేశానికి చెందిన వారని చూపడానికి చాలును.

ఈ విధంగా భాష-సూచితపరిమితులలో-చారిత్రక లేఖ్యప్రమాణం. ఉదాహరణకు ఇండో-యూరోపియన్ భాషలు ఒక కుటుంబంగా రూపొం దేయి అనేది నేడు ఈ భాషలలో ఏదో ఒక దానిని మాట్లాడే ప్రతిదేశానికినీ సాంఘిక రక్షణద్వారా చాలామటుకు ప్రత్యక్షంగా ప్రసారితమయిన ఆదిమ సాంస్కృతిక ఏకత్వానికి నిదర్శనం.

### 3. పురాజీవ భాషాశాస్త్రం (linguistic paleontology)

భాషాసమైక్యత మనం సామాజిక వర్గాన్ని ఆఖ్యానించటానికి అను మతించవచ్చు కాని భాష ఈ సామాన్య సాంస్కృతికైకత్వస్వభావాన్ని తెలియపరు స్తుందా?

చాలాకాలంవరకు భాషలను, వాటిని మాట్లాడే దేశాలకు, వాటి పూర్వచరిత్రకు సంబంధించిన లేఖ్య ప్రమాణాల అసంఖ్యాకమైన మూలాలుగా చూడటం జరిగేది. కెల్టిజమ్ (celtism) మార్గదర్శకుడైన అడోల్ఫ్ పిక్టెట్ విశేషించి *Les origines indo - européennes* (1869-63) అనే తన గ్రంథానికి

సిద్ధి. అతని గ్రంథం అనేకులకు నమూనాగా ఉపయోగపడింది). ఇంకనూ ది అందరినీ ఆసక్తులను చేసింది. పిక్టెట్ ఆర్యన్ నాగరికతా ప్రాథమిక లక్ష ాలను తెలియబర్చే దత్తాంశంకోసం ఇండో-యూరోపియన్ భాషలను పరిశీ ంచి సామగ్రి (సాధనాలు, ఆయుధాలు, పెంపుడు జంతువులు), సామాజిక వనం (వారు పర్యటనశీలులా (nomadic) లేదా వ్యవసాయకులా), కుటుంబం, ప్రభుత్వం మొదలైన విభిన్న నిర్దిష్ట విషయాలను తాను నిర్ణయించ గలనని మ్మేడు. బాక్ట్రియానాను ఆర్యుల జన్మస్థానంగా నిర్దేశించడానికి ప్రయత్నిం ేడు. వారు నివసించిన దేశ వన్యప్రాణి జాతాన్ని (flora and fauna) అధ్య యనం చేసేడు. ఈరకపు ప్రవృత్తిలో అతని గ్రంథం అత్యధిక ప్రాధాన్య యినది. అతడు స్థాపించిన ఈ విజ్ఞాన శాస్త్రాన్ని పురాజీవ భాషాశాస్త్రం ంటారు.

అప్పటినుంచి అదే దిశలో ఇతరప్రయత్నాలు జరిగేయి. హెర్మన్ ర్ట్ (Hermann Hirt) die indogermanen (1905-1907) [1] అనే గ్రంథం ఈ మధ్య వచ్చిన వాటిలో ఒకటి. జె. స్మిడ్త్ (J. Schmidt) సిద్ధాంతం తన పరి ోధనను ఆధారంచేసుకొని, హెర్ట్ ఇండో-యూరోపియన్‌లు వసించేదేశాన్ని ిర్దేశించటానికి ప్రయత్నించాడు. కాని అతడు పురాజీవ భాషాశాస్త్రాన్ని ఉపేక్షించలేదు. కోశగత విషయాలు ఇండో యూరోపియన్లు కర్షకులని చూపేయి. పర్యటన జీవితానికి అధికతరంగా అనువైన దక్షిణ రష్యాలో వారిని స్థిరపరచ అతడు నిరాకరించాడు. వృక్షనామాల-విశేషించి కొన్నిరకాల (దేవ దారు, భూర్జ, బీచ్, జాక్)- ఉపస్థితి పౌనః పున్యం. వారిది వన్యదేశం అనీ అది హార్జ్ పర్వతాల, విస్తులాల మధ్యను, ఇంకను ప్రత్యేకించి బ్రాండెన్‌బర్గ్, బెర్లిన్ ప్రాంతాలలో ఉన్నదనియూ అతడు తలచేటట్లు చేసింది. పిక్టెట్‌కంటె ముందుగా అడల్‌బర్ట్, కుహన్, మరికొందరు ఇండో యూరోపి యన్‌ల ఇతిహాసమత పునర్నిర్మాణానికి భాషాశాస్త్రాన్ని ఉపయోగించారు.

ఈ క్రింది కారణాలచేత భాష వలన అటువంటి సమాచారం లభిస్తుం దని మనం ఆశించనవసరంలేదు.

వ్యుత్పత్తి శాస్త్రం యొక్క అనిశ్చయత మొదటిది. ఎట్టకేలకు సుస్థాపిత మూలాలుగల శబ్దాలు ఎంత అరుదో విజ్ఞులు గుర్తించి అధికతర జాగ రూకులైరి. ఒకనాటి అవిమృశ్యకారితకు ఒక ఉదాహరణ. *servus, seruare* లు ఈయబడగా విజ్ఞులు ఆ రెంటిని పోల్చి - బహుశా అలాచేయటానికి వారికి హక్కులేదు-మొదటి శబ్దానికి "రక్షకుడు (guardian)" అనే అర్థాన్ని ఇస్తూ

1. *d' Arbois de Jubainville* యొక్క *Les Premiers habitants de l' Europe* (1877), o *Schrader* యొక్క *Sprachver - gleichung und urgeschichte Reallexicon der indogermanischen Altertumskunde* (హిర్ట్ గ్రంథంకంటె కొలదిగా ప్రాచీన మైనవి); S. Faist *Europa in Zichte derVorgesenichte* (1910) (Ed)

బానిస (slave) అనేది మౌలికంగా "రక్షించుట (to guard)" అనేభావంలో ప్రయుక్తమనే తుది నిర్ణయానికి రాగలిగిరి. దానితో సరిపోలేదు. శబ్దముల అర్థాలు పెంపొందాయి. ఒకజాతి తన నివాసస్థానాన్ని మార్చినపుడల్లా శబ్దం అర్థం తరచు మారుతుంది. శబ్దలోపం, ఆ శబ్దం సూచించే వస్తువునగురించి ఆదిమ సమాజానికి ఏమీ తెలియదనే విషయం నిరూపిస్తుందని నిర్ధారణచేసి కొనటం పండితుల పొరపాటు కూడను. ఈ విధంగా "to plow (నాగలితో భూమి దున్నుట)" కు శబ్దం ఆసియాభాషలలో లభించదు కాని ప్రారంభదశలో దున్నుటయే తెలియదని దీనిభావం కాదు; తమ పురోగాములు దానిని విడిచి పెట్టి ఉండరు లేదా భిన్ననామాలుగల భిన్నపద్ధతులలో దానిని నిర్వహించి ఉందురు.

ఎరువు శబ్దాల సంభవత అనిశ్చితత్వానికి మూడవ కారణం. ఎరువు తేబడిన వస్తువు తనతోబాటు తన పేరును కూడా తేవచ్చును. ఉదాహరణకు మధ్యధరా ప్రాంతానికి భంగా (hemp) అనే మొక్క ఆలస్యంగాను, ఉత్తర దేశాలకి ఇంకనూ ఆలస్యంగనూ ప్రవేశించినది. ప్రతి పర్యాయం. మొక్కతో బాటు హెంప్ పేరుగూడా వచ్చింది. భాషేతర కారణాల దత్తాంశం లోపం వలన అనేక ఉదాహరణలలో, వివిధ భాషలలో ఒకే శబ్దం యొక్క ఉపస్థితి ఎరువు వలననా లేక సామాన్య మౌలిక నిరూపణయా అని నిర్ణయించటానికి వీలుకాదు.

పూర్వ పరిమితులు మనం కొన్ని సామాన్య గుర్తులను, కొంత ఖచ్చితమగు దత్తాంశాన్నికూడా గుర్తించటాన్ని నిషేధించవు. ఉదాహరణకు సంబంధ సూచక సామాన్య పదాలు కోకొల్లలు; అతి స్పష్టంగా ప్రసారం చేయ బడ్డవి. ఇండో యూరోపియన్‌ల యందు కుటుంబం సంకీర్ణము స్థిరను అగు సంస్థ అని మనం నిర్దేశించటాన్ని అవి అంగీకరిస్తున్నాయి! ఎందుకంటే మన భాషలు వ్యక్తీకరించలేని సూక్ష్మతలను వారి భాష వ్యక్తీకరించగలదు. హోమర్ లో *einátéres* అర్థం అనేక సోదరుల భార్యలను ఉద్దేశించి "వదినలు (sisters - in - law). ఇంకనూ *galóōi* అనేది భార్యకు. భర్త సోదరికి గల బాంధవ్య బోధకం. లాటిన్ *Janitrīces* రూప సంకేతాల్లో *eināteres* కు అనుగుణంగా ఉన్నది. ఇదేవిధంగా "బావమరిది (brother-in-law సోదరి భర్త)" అనే శబ్దంతో "brothers-in-law (సోదరీల భర్తల బాంధవ్యాన్ని సూచిస్తూ) అనే పేరుతో పిలువబడదు. ఇచట మనం సూక్ష్మమగు సమగ్రవిషయాన్ని (detail) నిర్దేశించగలం కాని సాధారణంగా సాధారణ సమాచారంతో మనం తృప్తిపడక తీరదు. జంతువుల విషయంలోకూడ ఇదే అనువర్తిస్తుంది. ప్రధానమగు "గోవు" జాతి కొరకు గ్రీక్ *boûs* జర్మన్ *Kuh,* సంస్కృత *gau-s* మొదలగు వాటి సహ ఘటనపై ఆధారపడి మూల - ఇండో యూరోపియన్ రూపం. **g2o`us* ను పునర్నిర్మించాలి. వాటితోబాటు ఆ శబ్ద విభక్తికి ప్రతి భాషలోను ఒకే లక్షణాలు ఉన్నవి. అది మరియొక భాషనుండి తరువాయి కాలంలో ఎరువు తేబడిన దయి నచో ఇది అసంభవము,

ఒక నిర్దిష్ట ప్రాంతానికి పరిమిత మవటం, సాంఘిక సంస్థ విషయాన్ని ఉద్దేశించటం అనే ద్విస్వభావంగల మరియొక పద నిర్మాణానుగత విషయాన్ని ఇచట మనం పరిగణించవచ్చు.

*dominus*, *domus* ల సంబంధాన్ని గురించి ప్రతి విషయం చర్చించ బడినా భాషా శాస్త్రజ్ఞులు గౌణ నిష్పాదక రూపాలు (secondary derivatives) నిష్పాదనలో *-no-* ప్రత్యయ ఉపయోగ విషయంలో పూర్తిగ తృప్తిచెందినట్లు అగుపడకపోవటం అసాధారణం. గ్రీక్‌లోని **oîkos* నుండి **oiko-no-s* లేదా **oike-no-s*, సంస్కృత *acva* నుండి **acva-na* వంటి రూప నిష్పన్నాలు లేవు. కాని ఈ అధిక అపూర్వత *dominus* ప్రత్యయానికి విలువను, ప్రాధాన్యతను ఇచ్చింది. కొన్ని జర్మానిక్ శబ్దాలు ప్రదర్శకాలని నేను తలుస్తాను.

1. **þeuða-na-z* 'head of the **þeuðo* రాజు,' గోథిక్ *þiudans*, ప్రాచీన సాక్షన్ *thiodan* (* *þeuðo*, గోథిక్ *þiuda* = అస్కన్ *touto* 'జనులు people').

2. * *druχ - ti - na - z* (పాక్షికంగా * *druχ - ti - na - z* గా మారినది) '*drux-ti-z* (army, సైన్యం) యొక్క అధికారి' (యజమానికి క్రైస్తవ నామం, భగవంతుడు 'God'). cf ప్రాచీన నార్స్ *Drottinn*, ఆంగ్లో సాక్షన్ '*Dryhten*' రెండును అంత్య – *ina* – *z* తోనే.

3. * *kindi - na - z* '**kindi-z* అధికారి = లాటిన్ *gens*' **þeuðō* అధికారి విషయంలో *gens* అధికారి ఉపపాలకుడుగా ఉండేవాడు కనుక *kindins* (మిగతాచోట్ల లేకుండా పోయింది) అనే జర్మానిక్ శబ్దాన్ని రోమను గవర్నరుని పిలవటానికి ఉల్ఫిలాస్ ఉపయోగించారు, ఎందుకంటే వాని జర్మానిక్ ఆలోచనా విధానంలో *þiudans* కు సంబంధించి చక్రవర్తి ప్రతినిధి ఆ తెగ అధికారి. చారిత్రకదృష్ట్యా ఆ సాహచర్యం ఎంత ఆసక్తిదాయకమయినా కావచ్చునుకాని రోమన్‌లోని ప్రతి విషయంతోనూ సరిపోలని *kindins* శబ్దం *kindi-z* గా జర్మానిక్ జనుల విభజనని సూచించటం నిస్సంశయం.

ఈ విధంగా గౌణప్రత్యయం (secondary suffix) *-na-* ఏరూపాలకు జర్మానిక్ విషయానికి చేరినా 'ఒక సంస్థ నాయకుడు' అనియే అర్థం. ఇదే విధంగా లాటిన్ *tribūnus* అనగా *tribus* నాయకుడనియూ, *þiudans* అనగా *þiuda* నాయకుడనియూ, చివరగా *dominus* అనగా *domus* నాయకుడనియూ *touta* ఆఖరి విభాగమే *þiuda* అనియూ వాచ్యార్థము. *Dominus* తన ఏకవచన ప్రత్యయంతో ఒక భాషాసమూహానికి చెందినదేగాక ఇటాలిక్ జర్మానిక్ సాంస్కృతిక వర్గాలలోని సంస్థల గణానికి కూడ చెందిన అఖండనీయ నిరూపణను అంద చేస్తున్నట్లు నాకు తోస్తున్నది.

కాని భాషలను సరిపోల్చటంవలన ఇటువంటి లక్షిత విషయ సూచికలను అరుదుగా ఇస్తుందనే విషయం గమనార్హం.

### 4. భాషారూపం, సామాజిక గణ మనస్సు

(Linguistic Type and Mind of the Social group)

వ్యవహార్తల సంస్థలనుగురించి సరియైన ప్రమాణ సిద్ధమైన సమాచారాన్ని సమకూర్చడంలో భాష విఫలమయినా, అధమ పక్షంలో దానిని మాట్లాడు సామాజిక గణ మనస్సును సంరక్షించటానికి అయినా పనికొస్తుందా ? దేశ మనస్తత్వాన్ని భాష ప్రతిబింబిస్తుందనేది ప్రచారంలో ఉన్న అభిప్రాయము. కాని ఒక తీవ్ర ప్రతిఘటన ఈ దృక్పథానికి ప్రతికూలం : మనస్తత్వ కారణాలు భాషా శాస్త్ర పద్ధతులకు మూలాధారాలు కానవసరం లేదు.

సెమెటిక్ భాషలు, నామవాచకంతో విశేష్య సంబంధమగు నిర్ధారకానికి (substantival determinant to its naun) గల సంబంధాన్ని ఒకసామాన్య సంస్థితి చేత వ్యక్తం చేస్తాయి. (ఫ్రెంచ్ *la parole de ieu* 'భగవద్వాక్యం the word of god' నిర్ధారకమగు నామవాచకానికి ''నిర్మాణదశ(constuct state)' అనే విశేషరూపం ఉండి విశేష్యానికి పూర్వం ఉంటుంది. హెబ్రూ *dabar* 'శబ్దం', ? *elōhīm*[2] 'దేవుడు' : *dabar elohim* అంటే 'దేవుని మాట'. అటువంటి కారకసంబంధియగు విధానము సెమిటక్ మనస్సును గురించి ఏమయినా తెలియపరుస్తుందని మనం చెప్పవలెనా? ప్రాచీన ఫ్రెంచ్ నియతంగా సదృశ నిర్మాణాన్నే ఉపయోగించింది కనుక అది అసమీక్ష్యవచనం అవుతుంది : *le cor Roland* 'రోలండు కొమ్ము Roland's horn', *les quatre fils Aymon* 'అయ్‌మన్ నలుగురు కుమారులు' మొదలైనవి. రొమాన్స్ భాషలలో ఇపుడు ఈ పద్ధతి పదనిర్మాణాత్మకము మరియు ధ్వన్యాత్మకము కేవలం యాదృచ్ఛికంగా ఉదయించింది. విభక్తుల నిశితమగు తగ్గింపు. భాషలో నూతన-నిర్మాణాన్ని బలవంతంగా ప్రవేశపెట్టింది. ఇదే పంథాలో ఇటువంటి అయత్న పూర్వకం మూలసెమిటిక్‌ను ప్రారంభించటం పూర్తిగా సంభవమే. ఈ విధంగా స్పష్టంగా తనయొక్క స్థిరమైన లక్షణాల్లో ఒకటి అగు కారకసంబంధి విషయం సెమెటిక్ మనస్సు గుర్తించడానికి సరియగు ఆమోక్షిని ఈయరు.

మరియొక ఉదాహరణ : మూల - ఇండో - యూరోపియన్‌లో క్రియాసంబంధి అంశం శబ్దం మొదట్లో గల సమాసాలు లేవు. జర్మన్‌లో అటువంటి సమాసాలు ఉన్నాయి (*Bethaus, Springbrunnen* మొదలైనవి) అనేది తమ పూర్వీకులనుండి వారసత్వంగా సంక్రమించిన పద్ధతిని జర్మన్లు ఒకప్పుడు పరివర్తన చేసేరని నిరూపించదు. నవప్రవర్తకం కేవలం వాస్తవికమే కాక *betahūs* లో *a* లోపించిన వ్యతిరేకార్థకం కూడా అయిన అయత్నమని (చూడు.

---

2. ['] అనే సంకేతం గ్రీకు లోని మృదుశ్వసనము (soft breathing) నకు అనురూపమగు కంఠ మూలీయ స్పర్శాన్ని ఉపలక్షిస్తుంది.

నాలుగోభాగం-అధ్యాయం II. భౌగోళిక విభిన్నతలోని చిక్కులు) మనసుకు ఆవలను, ఆలోచనపై నిబిడ ఆ బంధమును వెంటనే విధించి, సంకేతాల వాస్తవికస్థితి కనబరచు ప్రత్యేకమార్గంలో దానిని ప్రవేశింపచేయు ధ్వని పరిణామాల పరిధిలో ప్రతివిషయమూ ఉపస్థితి కలిగి యుండును. అధిక సంఖ్యాకములగు సదృశ పరిశీలనలు ఈ నిర్ణయాన్ని బలపరుస్తాయి. అచ్చులోపం, స్వగంలోని మార్పు, ఏఋణంలో అయిననూ సంకేతానికినీ ఏ రకమైన భాషారూపంలోనైనా ఉన్న ఉద్దేశ్యానికీ మధ్యనున్న సంబంధాన్ని తల్లక్రిందులు చేయు అనేక ఇతర సదృశవిషయాలతో సరిపోలిస్తే భాషా సమూహం యొక్క మనస్తత్వ సంబంధమగు స్వభావం అప్రధానము.

చారిత్రకంగా ధ్రువపరుచబడిననూ లేదా పునర్నిర్మితములయిననూ భాషల వ్యాకరణ స్వభావాన్ని నిర్ణయించటం, తమ ఆలోచనను వ్యక్తంచేయటానికి ఉపయోగించు పద్ధతినిబట్టి భాషలను వర్గీకరించటం ఎప్పుడూ ఆసక్తిదాయకమే. కాని భాషానిర్మాణాలతో పరిచితులమై వాటిని వర్గీకరించిన తరువాత కూడా భాషాశాస్త్రమునకు ఆవల సరియైన నిర్ణయాలను తీసికొనలేము.

అధ్యాయం 5

# భాషాకుటుంబాలు, భాషారూపాలు[3]

## (Language Families and Linguistic Types)

భాష వ్యవహర్తల మనస్సుచే ప్రత్యక్షంగా శాసించబడదని మనమిపుడే చూశాము. ముగింపుగా ఈ సిద్ధాంత పరిణామాలతో ఒక దానిని వక్కాణింపనియ్యండి : భాషల కుటుంబంలో ఏదికూడా ఒక భాషా రూపానికి శాశ్వతంగా చెందదు.

భాషల వర్గం ఏ రకానికి చెందుతుంది అని అడగటం భాషలు క్రమవికాసం చెందుతాయని మరచిపోవటమే. దాని నిహితార్థం ఏమిటంటే క్రమవికాసంలో స్థిరత్వం అంశ ఉన్నది. పరిమితులు లేని ఒక చర్యమీద పరిమితులను నిర్ణయించటం ఎలా సంభవం?

ఒక కుటుంబ స్వాభావిక గుణాలను గురించి మాట్లాడునపుడు ప్రజలకు బహుశా మౌలికనుడికార లక్షణాలు మనసులో ఉంటుంది. ఒకేభాష ఒకేదశను ప్రస్తావిస్తున్నారు కనుక వారి సమస్య అవిలసీయం కాదు. కాని కాలంగాని

3. ఈ అధ్యాయం అనుదర్శి భాషాశాస్త్రం గురించి చర్చించక పోయిననూ ఈ సంపూర్ణగ్రంథానికి ముగింపుగా పనికి వస్తుంది కనుక అయిదవదిగా చేర్చబడినది.

స్థలంగాని ఏ విధంగానూ మార్చలేని కొన్ని శాశ్వతలక్షణాలు ఉంటాయని మనం అనుకున్నప్పుడు క్రమవికాస భాషాశాస్త్ర మౌలికసిద్ధాంతాలతో మనం శిరస్సు పగులగొట్టుకుంటాము. ఏ స్వాభావిక గుణానికిని శాశ్వత ఉనికికి హక్కు లేదు. కేవలం అదృష్టం చేతనే అది నిలుస్తుంది.

ఇండో-యూరోపియన్ కుటుంబాన్ని తీసికొండి. అది నిష్పన్నమైన భాషలోని ప్రత్యేకలక్షణాలు మనకు తెలుసు. మూల ఇండో-యూరోపియన్ ధ్వని వ్యవస్థ అతి సామాన్యమైనది. హల్లుల, ద్విరుక్తహల్లుల సంకీర్ణ సంయుక్త వర్ణాలు దానిలో లేవు. దాని ఏకస్వరవ్యవస్థ అత్యధిక నియతమూ, ప్రగాఢమూ అగు వ్యాకరణాత్మక పరివర్తనాల అన్యోన్య పరిమాణాన్ని ఉదయింపచేస్తుంది. (చూడు మూడో భాగము. అధ్యాయం III, క్రమధ్వని పరిణామాల వ్యాకరణ ఫలితాలు, అయిదోభాగం అధ్యాయం III, పునర్నిర్మాణాలు). తాన స్వరాన్ని సిద్ధాంతరీత్యా శబ్దంలోని ఏ అక్షరంమీద నయినా నిలబెట్టగలం. అందుచే తాన స్వరానికి వ్యాకరణాత్మక ప్రతియోగాల పరస్పర ప్రభావంలో పాత్రఉంది. పరిమాణాత్మకలయ దీర్ఘములగు హ్రస్వములగు అక్షరముల ప్రతియోగాల మీదనే కేవలం ఆధారపడింది. సమాసాలు, తద్ధితములు సుళువుగా రూపొందినవి; నామ ప్రత్యయాలు, క్రియా ప్రత్యయాలు అనేకము ఉన్నాయి. వికృతిని పొందిన శబ్దం తన స్వీయ నిర్ధారకులతో, నిర్మాణ సాతంత్ర్యాన్ని అంగీకరిస్తూ మూల్యనిర్ధారకము, లేదా మూల సంబంధంతో (పూర్వక్రియలు, పూర్వసర్గలు, మొదలైనవి) వ్యాకరణాత్మక శబ్దాలసంఖ్యను అధికంగాని నియమిస్తూ వాక్యంలో స్వతంత్రమైనది.

ఇదివరలో పేర్కొనబడిన లక్షణాల్లో ఏదీకూడను తన మూల రూపంలో వివిధ ఇండో-యూరోపియన్ భాషలలో నిలువలేదని ఇవుడు స్పష్టం అయినది. ఆ వర్గంలో దేనిలోనూ వాటిలోని పలురకములు (ఉదా : పరిమాణాత్మకలయ తానస్వరాల పాత్ర) కనబడుటలేదు. కొన్ని భాషలు మూల-ఇండో-యూరోపియన్ లక్షణాలను పూర్తిగ విభిన్నమగు భాషా రూపాలను సూచించినంతగా మార్చినాయి (ఆంగ్లము, ఆర్మేనియన్, ఐరిష్ మొదలైనవి)

ఒకే కుటుంబానికి చెందు విభిన్న భాషలను ప్రభావితం చేయు కొన్ని పరివర్తనాల గురించి మాట్లాడుట ఇంకను ఉచితమగును. ఉదాహరణకు, ఇండో యూరోపియన్ భాషలలో స్పష్టమగు విభేదాలు ఉన్ననూ, ప్రత్యయాత్మక వ్యవస్థయొక్క వర్ధమానార్థక న్యూనత ఆ భాషల స్వాభావిక గుణము. ఆంగ్లమందు విభక్తి చాలవరకు తగ్గిపోగా, స్లావిక్ ప్రబలతమమగు ప్రతిరోధాన్ని కలిగించింది. దీనిని సమీకరించటానికి స్థిరమగు శబ్ద క్రమం పెంపొందింది. వ్యక్తీకరణం యొక్క విశ్లేషణ ప్రక్రమాలు, సంశ్లేషణ ప్రక్రమాలస్థానే రాదలచినవి, విభక్తి విలువలను పూర్వ సర్గలు వ్యక్తపరచాయి (చూడు, మూడోభాగం, అధ్యాయము VIII భిన్నకాలిక ప్రమాణాలు, ఏక రూపతలు). సహాయకములు సమస్త క్రియారూపములు మొదలగువాని స్థానమును ఆక్రమించినవి

కొన్ని నిష్పన్నమైన భాషలలో మూలరూపలక్షణం కనబడక పోవచ్చునని మనం చూసేము. దీనికి విపర్యయంకూడ అంతే నిజము. ఒక కుటుంబానికి చెందిన అన్ని ప్రతినిధుల సామాన్య లక్షణాలు మౌలిక నుడికారంలో కనబడక పోవచ్చునని తెలిసికోవడంకూడ అసాధారణంకాదు. అజాకర్షణ (ప్రతి ప్రత్యయ అచ్చు రణనానికి, ధాత్వంశం యొక్క అంత్యాచ్చుకి మధ్య ఏదో ఒక రకమైన సాదృశ్యం విషయంలో ఇది నిజము. ఉరాల్ ఆల్టిక్ (యూరపు, ఆసియాలలో మాట్లాడబడేటటువంటిన్ని, ఫిన్ లాండ్ నుండి మంచూరియా వరకు వ్యాప్తమగు భాషల విస్తృతివర్గం) లో ముఖ్య లక్షణం కనిపించింది. కాని బహుశా అది తరువాయి అభివృద్ధులవలన కావచ్చును. అపుడు అజాకర్షణ ఒక ఉమ్మడి మూలాన్ని (ఎక్కువ చర్చనీయము) నిరూపించటానికి మనం సంయోజనం కంటె ఎక్కువ ఆచరించలేము. చైనా భాష ఎప్పుడూ ఏకాక్షరమగునది కాదని కూడ మనకు తెలియును.

సెమెటిక్ భాషలను, వాటి పునర్నిర్మిత మూలరూపంతో పోల్చినపుడు మనకు స్పష్టంగా కనబడే విషయం నియత లక్షణాల పర్యవసానము. ఏ ఇతర కుటుంబం కంటెనుకూడ సెమెటిక్ భాషలు ప్రతి భాషలోను అంతర్నిహితంగా సంక్రమించిన కుటుంబ లక్షణాలతో అపరిణామ యోగ్యము,శాశ్వతము అగు ఒక రూపాన్ని ఏర్పరుస్తున్నట్టు కనిపిస్తున్నాయి. ఈ క్రింద చెప్పబడిన లక్షణాలలో అనేకములు మూల ఇండో - యూరోపియన్ లక్షణాలతో సునిశితంగా భేదిస్తూ మూల-సెమెటిక్‌ను దూరంగా ఉంచుతాయి. అభ్యాసికంగా సమాసాలకు ఉనికి లేదు. రూప నిష్పత్తికి స్వల్పమగు పాత్రయే ఉన్నది. ప్రత్యయాత్మక వ్యవస్థ చాల స్వల్పంగా వృద్ధిపొందింది. (ఎలాగయినా నిష్పన్న భాషలలో (daughter languages) కంటె మూల సెమెటిక్‌లో ఎక్కువగా) తత్ఫలితంగా కఠిన నియమాలు శబ్ద క్రమాన్ని నియమిస్తాయి. ప్రత్యేక లక్షణం ధాతురూప నిర్మాణానికి సంబంధించినది (చూడు. మూడు నాలుగు భాగాలకు అనుబంధాలు). అది నియతంగా, ఒక దత్తభాషలో ప్రతీ రూపంలోనూ నివేశితాలు అగునటువంటి (హెబ్రూ *qāṭal, qāṭlā, qṭōl, qiṭlī* మొదలైనవి) ఒక భాషనుండి మరొకదానిలోనికి మారనటువంటి (అరబిక్ *qatala, qutila* మొదలైనవి) మూడు హల్లులను (*q - ṭ - l* "kill చంపుట") చేర్చుకుంటుంది. ఇంకొకవిధంగా చెప్పాలంటే అచ్చు, ఉపసర్గలు ప్రత్యయాల సహాయంతో పర్యాయరూపతల పరస్పరపు భావం ద్వారా వ్యాకరణ విలువలను సూచించు అతివ్యాప్తమగు పాత్ర కలిగి ఉండగా (హెబ్రూ *qāṭal* 'వాడు చంపెను', *qṭol* చంపుట; ప్రత్యయంతో, *qṭāl-ū* 'వారు చంపిరి'; ఉపసర్గతో *ji - qṭōl* 'వాడు చంపును; రెండిటితో *i - qṭl - ū* 'వారు చంపబోవుచున్నారు మొదలైనవి). హల్లులు "మూర్త భావాన్ని" లేదా శబ్దాల నైఘంటుక విలువను వ్యక్తీకరిస్తాయి.

పైన చెప్పిన విషయాలకు ప్రతికూలంగానూ, అవి వెలిబుచ్చిన ఉపపాదనలు ఉన్ననూ మనం మన నియమాన్ని సంరక్షించుకోవాలి. అపరిణామ్య

ములగు స్వాభావిక గుణాలు లేవు. శాశ్వతం కేవలం అదృష్ట ఫలితం; కాలాను సారంగా రక్షితమయిన గుణం కూడ కాలంతోబాటు అంతర్ధాన మవవచ్చును. కాని సెమటిక్‌ని తిరిగి పరిశీలి స్తే ఇతర కుటుంబాల్లో ఆనుషంగికమగు దృగ్విషయం కనిపిస్తున్నది కనుక మూడు హల్లుల 'సూత్రం' సెమిటిక్ కుటుంబపు స్వాభావిక గుణం కాదని మనకు తెలుస్తూంది. మూల ఇండో యూరోపియన్‌లో కఠిన సూత్రాలు కూడ ధాతువుల హల్లుల నిర్మాణాన్ని శాసిస్తాయి. ఉదాహరణకు *i, u, r, l, m, n,* ల శ్రేణిలోని రెండు ధ్వనులు *e* ను ఎన్నడూ అనుసరించవు **serl* వంటి ధాతువు అసంభవం. సెమెటిక్ అచ్చుల ప్రమేయం అంతకంటె ఉపదేశకము. ఇండో యూరోపియన్ అంతే దృఢమయినటువంటిన్ని, తక్కువ విలువగల అచ్చుల గణం ఉన్నది. హెబ్రూ *dab̄ar* 'శబ్దం', *dāb̄r-im* 'శబ్దాలు', *dib̄re-hem*'వారి శబ్దాలు' మొదలైన ప్రతియోగితలు జర్మన్ *Gast: Gäste, fliessen: floss* మొదలైన వాటిని గుర్తుకు తెస్తాయి. రెండు సందర్భాలలోను వ్యాకరణ అనుష్ఠాన ఉత్పత్తి ఒకటే. కేవలం గుడ్డిగా వెంపొందిన ధ్వన్యాత్మక పరిణామాలు పర్యాయ రూపతలుగా మారుతాయి. మనసు పర్యాయ రూపతలను గ్రహించి, వాటికి వ్యాకారణ విలువలను ఆపాదించి యాదృచ్ఛికం అగు ధ్వన్యాత్మక పురోభివృద్ధి సమకూర్చు సరూప—నమూనాలను ఉపయోగించుచూ వాటిని వ్యాపింపచేస్తాయి. సెమటిక్‌లోని మూడు హల్లుల అవికారిత దృఢమైనది (hand-and-fast) కాక ఒక సామాన్య సూత్రము మాత్రమే. పూర్వానుభవాన్ని బట్టి ఇది నిశ్చయంగా చెప్పగలం కాని మన దృక్పథాన్ని విషయాలు బలపరుస్తున్నాయి. హెబ్రూలో ఉదాహరణకు '*anās-im* 'మనుష్యులు' అనే దాతువులో ఉండాల్సిన మూడు హల్లులు ఉన్నవి కాని మూడు హల్లులుగల ప్రాచీన రూపానికి న్యూనీకరణం చెందిన రూపం కనుక ఏకవచనం '*i.s.*' కి రెండే హల్లులు ఉన్నాయి. సెమెటిక్ ధాతువులు పాక్షికంగా అవికారిత గలవి అని మనం అంగీకరిస్తేకూడ వాటికి అంతర్నిహిత గుణం ఉన్నదని దీని అర్థం కాదు. సెమెటిక్ భాషలు మిగిలినవాటికంటె స్వల్ప ధ్వన్యాత్మక పరివర్తనలకు లోనయిన వియూ, ఇతర చోట్లకంటె ఈ భాషావర్గంలో హల్లులు అధికతర పరిరక్షితములు అనియూ సూక్ష్మంగా దీని అర్థము. వ్యాకరణాత్మకం లేదా శాశ్వతం అయిన దాని గురించి కాక వికాసాత్మకం, ధ్వన్యాత్మకం అగు దానిని గురించి మనం చర్చించాం. ధాతువులు అవికారితను చాటాలనటం, అవి ఏ ధ్వన్యాత్మక పరిణామానికి కాని, మరి దేనికీగాని లోనవలేదు అని చెప్పటమే. మార్పులు ఎన్నడూ సంభవించవని ప్రతిజ్ఞా పూర్వకంగా చెప్పలేము. సాధారణంగా చెప్పాలంటే, కాలం చేసిన ప్రతిదానినీ కాలమే నశింపచేయగలదు, లేదా మార్చగలదు.

Schleicher భాషని, దానికి ప్రత్యేకంగా క్రమ వికాస సూత్రం ఉన్న సావయవ (organic విశిష్ట) వస్తువుగా చూడటంలో పొరపడ్డాడని మనం ఇపుడు గుర్తించాము. కాని సందేహించకుండగ ఒక జాతి లేదా సాంస్కృతిక వర్గంయొక్క 'మేధ (genius)' భాషను కొన్ని నిర్దిష్ట స్థిరమైన మార్గాల్లో నడిపించటానికి అవి

రాముంగా ప్రయత్నిస్తుందని అనుకుంటూ భాషను సావయవ వస్తువుగా చేయ ప్రయత్నిస్తున్నాము.

మన శాస్త్ర సరిహద్దులలోనికి మనం చేసిన అభిద్రవములనుండి ఒక పాఠం స్పష్టంగా తెలుస్తుంది. అది పూర్తిగా విరుద్ధమైనది కాని ఈ ప్రక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అయిన భాషాశాస్త్రం యొక్క యథార్థమగునటువంటి అనదృశ అశయం తనతో తనకొరకు అధ్యాధీతమగు భాషయే అన్నదానితో అంగీకరిస్తుంది. కనుక ఇది ఇంకా ఎక్కువ ఆసక్తిదాయకం.

# పారిభాషిక పదకోశం

## (ఇంగ్లీషు - తెలుగు)

aberrant— అపగామి
aberration— అపగామిత
ablaut— అపశ్రుతి
absence— అభావం
absolute immobility — నిరపేక్ష స్థిరత్వం
abstraction— అమూర్తత్వం
abstractions —అమూర్తీకృతాలు
abstract unit— అమూర్త ప్రమాణం
acoustic- ధ్వనితరంగ సంబంధి-
acoustical— ధ్వనితరంగ సంబంధి
acoustical quality — ధ్వని తరంగాత్మక గుణం
acoustic elements — ధ్వని తరంగ మూలకాలు
acoustic units — ధ్వని తరంగ ప్రమాణాలు
acoustic motor units — ధ్వని తరంగ చాలక ప్రమాణాలు
accentuation— స్వరకల్పన
actes de parole— భాషణ వ్యాపారాలు
affricates— స్పృష్టోష్మాలు
agraphia— లేఖనశక్తి
agreement— అన్వయం
alliteration— అనుప్రాస
alphabetic system— వర్ణాత్మక వ్యవస్థ
alphabets— వర్ణాత్మకాలు
alternation— పర్యాయ రూపత
alveolor ridge— దంతమూల కటకం
analogical form— ఆనుషంగిక రూపం
analogical reasoning — సామ్యాధారిత హేతువాదం
antepenult— ఉపధా పూర్వం
anthropology— మానవ శాస్త్రం
aorist— అనిర్దిష్టకాలం
aperture— వివరం
aphasia— వచోఘాతం
apriori— ప్రాగనుభవ వేద్యం
arbitrariness— యాదృచ్ఛికత
arbitrariness of sign — సంకేత యాదృచ్ఛికత
articulatory act— ఉచ్చారణాత్మక చర్య
articulatory mechanism — ఉచ్చారణరీతి
articulatory moments — ఉచ్చారణ క్షణాలు
articulatory movements — ఉచ్చారణాత్మక చలనాలు
artificial realization — కాల్పనిక సంసిద్ధి
ascending diphthongs — ఆరోహి సంధి స్వరాలు
aspirated occlusive — మహాప్రాణ స్పర్శధ్వని
association— సహచారిత
associative bond— సహచారి బంధం
associative centre — వక్తృ సాహచర్య కేంద్రం
assonance— స్వరావృత్తి
assumption— అభిగ్రహణం

auditory– శ్రవణసంబంధి
aural impressions — శ్రుతి గోచర ముద్రలు
autonomy– స్వయం తంత్రత
back articulation– అంత్యోచ్చారణ
bifurcation– ద్విధాకరణం
binary combinations — ద్విధాభూత సంయోజనలు
bony hard palate- కఠిన తాలువు
broca– బ్రోకా
categories- సంవర్గాలు
centres of localisation — స్థానీకరణ కేంద్రాలు
chaotic- అవ్యవస్థితం
classical grammar- ప్రాచీన వ్యాకరణం
closure- సంవృతి
coexistence- సహజీవనం
coexisting values- సహమూల్యం
combination- సంయోజనం
combination of units — అంశ సంయోజనం
combinatory phonology — సంయోజనాత్మక వర్ణ నిర్మాణ శాస్త్రం
complete closure— సంపూర్ణ సంవృతి
complex— సంకీర్ణం
complex graphs—సంకీర్ణ సంకేతాంశాలు
conceivable— సంభావన యోగ్య
concept— భావం, భావన
concommitant features — సహవర్తి లక్షణాలు
concordance— పదపట్టిక
concrete— మూర్తం
concrete entities– మూర్త వస్తువులు
concrete unit— మూర్త ప్రమాణం
construct state— నిర్మాణదశ
coincidence— సహఘటన
conditioned phonetic change— వ్యవస్థిత ధ్వన్యాత్మక పరిణామం
constituents— సంఘటనాంశాలు
content— వస్తు విషయం
convention– రూఢి
counter balance— సమీకృతం
counter part — తుల్య విభాగం, తుల్యాంశం, పరిపూరకం.
data— దత్తాంశం
daughter languages — నిష్పన్న భాషలు
definitions— నిర్వచనాలు
degrees of arbitrariness — భిన్న యాదృచ్ఛికతా కోటులు
delimit— సీమితం చేయడం
dental— దంత్యం
depositaries— న్యాసధారులు
diachronic— భిన్నకాలిక
diachronic linguistics — భిన్నకాలిక భాషాశాస్త్రం
diachrony— భిన్నకాలికత
diacritics— విశేష చిహ్నాలు
dialect splitting— మాండలిక విదళనం
differential properties — భేదక ధర్మాలు
diphthong— సంధి స్వరం
direction of movement — చాలక శాసనం
directly— ప్రత్యక్షంగా
direct observation– ప్రత్యక్ష పరిశీలన
discipline— శాసనం
discourse— కథనం
distinctive symbols—వ్యావర్తక ప్రతీకలు
document— లేఖ్య ప్రమాణం
domain of articulations — ఉచ్చారణల పరిధి క్షేత్రం

double entry— ద్వైధ వస్తువు
double sounds— ద్విధ్వనులు
double symbol— ద్వైధ ప్రతీక
dual acoustical effect — ధ్వని తరంగాత్మక ద్వంద్వ ప్రభావం
dual function— ద్వంద్వ ప్రవృత్తి
dual system of terminology — పరిభాషా ద్వంద్వవ్యవస్థ
dual treatment— ద్వివిధ పరిగణనం
duplication— ద్విగుణనం
emission of sound— ధ్వన్యుద్గారం
enunciation— ప్రతిజ్ఞాపనం
eon–sonantic— ఘోషవంత
equal beats— సమాన విస్పందనాలు
ethnic unity— సాంస్కృతికైకత్వం
ethnography— మానవ సంస్కృతి శాస్త్రం
ethnology— సంస్కృతి శాస్త్రం
evolutionary linguistics — వికసనశీల భాషాశాస్త్రం
evolutionary movement — వికాసాత్మక చలనం
executive— నిర్వాహకం
expiration— ఉచ్ఛ్వసనం
explosion— బహిఃస్ఫోటనం
explosive— బహిఃస్ఫోటక
external linguistics — బాహ్య భాషాశాస్త్రం
factors— కారకాలు
faculty of speech— భాషాశక్తి
false diphthongs — మిథ్యా సంధి స్వరాలు
false etymology— మిథ్యా వ్యుత్పత్తి
filation— అనుబంధం
first units— ప్రథమ ప్రమాణాలు
folk etymology— భ్రామక వ్యుత్పత్తి
form— రూపం
formative elements — నిష్పాద మూలకాలు
fricatives or spirants— ఊష్మాలు
front articulation— అగ్రోచ్చారణ
furtive— నిభృతం
furtive sound— నిభృత ధ్వని
general— సార్వత్రికం
generic sign— జాతివాచక సంకేతం
geographical diversity— భౌగోళిక విభిన్నత
glottal vibration — కంఠమూలీయ కంపనం
glottis— కంఠబిలం
grammarians— వైయ్యాకరణులు
grammatical— వ్యాకరణ బద్ధ
grammatical bond— వ్యాకరణ బంధ
graphic form— లేఖ్యరూపం
graphic symbol— లేఖ్యప్రతీక
guttural— కంఠ్యం
harmonious relation— సమ సంబంధం
hiatus— ప్రకృతి భావం
historical linguistics — చారిత్రక భాషాశాస్త్రం
holds— ఆయామాలు
homogeneity— సాధర్మ్యం
homogeneous auditory beats — స్వజాతీయ శ్రవణ సంబంధివిస్పందనాలు
homogeneous quantities — సజాతీయ పరిమాణాలు
homonomy— సమరూపత
humanists— మానవ స్వభావ శాస్త్రజ్ఞులు
human speech— మానవభాష
hybrid— కలగూర
idea— ఉద్దేశ్యం
identity— ఏకరూపత
ideograms— భావ సంకేతాలు

ideography— భావలిపి
idiom— భాషా విశేషం
idiosynchronic— వైయక్తికైకకాలిక
immediate— అవ్యవహిత
immobility— స్థిరత్వం
immutability — అవికారిత
imperfect tense— అపూర్ణ
implosion— అంతఃస్ఫోటనం
implosive— అంతఃస్ఫోటక
impression— ముద్ర
impression of acoustical unity — ధ్వని తరంగాత్మకైకతా ముద్ర
impulse— ప్రచోదన
indirect data— పరోక్ష దత్తాంశాలు
indirect spelling— పరోక్షలిపి క్రమాలు
indistinct— నిర్విభేదకం
inflectional paradigm — ప్రత్యయాత్మక రూపావళి
inner image— ఆంతర ప్రతిరూపం
innovation— నవప్రవర్తనం
inner system— అంతర్ వ్యవస్థ
interchangeable sounds — పరివర్తనీయ ధ్వనులు
inter dependence— ఆంతరాధీనత
interjections— ఆశ్చర్యార్థకాలు
intermediate pronunciation— మధ్యాస్థోచ్చారణ
intermediate stretches — మాధ్యమి కాయతులు
interplay— వ్యూహంగా ఏర్పడటం
intonation— తానకల్పన
isolated— వివిక్త
isolated sounds— పృథక్కృత ధ్వనులు
jaws— హనువులు
labiality — ఓష్ఠత్వం
labio dentals— దంతోష్ఠాలు
langage— మానవ భాషావ్యవహారం
language— భాష
language-state - భాషాస్థితి
langue— సామాజిక భాష
laryngeal sound— కాకలకీయ ధ్వని
larynx— కాకలకం
lateral— పార్శ్వికం
language families— భాషా కుటుంబాలు
law— సూత్రం
laws of alternation — పర్యాయ రూపతా సూత్రాలు
law of consonantal mutation — హల్వి క్రియా సూత్రం
level of consciousness— స్పృహస్థాయి
lexicological— కోశ బద్ధలు
limiting of arbitrariness — యాదృచ్ఛికతా పరిమితీకరణం
linear— రేఖీయ
linearity— విరేఖీయత
lingual articulation — జిహ్వోయోచ్చారణ
linguistic entity— భాషావస్తువు
linguistic habits— భాషాభ్యాసాలు
linguistic history — భాషాశాస్త్ర చరిత్ర
linguistic paleontology — పురాజీవ భాషా శాస్త్రం
linguistic unit— భాషాంశం
linguistics of speaking— భాషణశాస్త్రం
liquids— పార్శ్వికాలు
long syllable— దీర్ఘాక్షరం
material— అనుభవనీయం
mechanism of language— భాషారీతి
metaphors— అతార్కిక రూపకాలు
minimum organization — కనిష్ఠ వ్యవస్థీకరణం
modality— ప్రకారత

morphological anomaly— పదనిర్మాణ అసంగతి
motivated sign— ప్రేరిత సంకేతం
motivation— ప్రేరణం
movement of language—భాషాచలనం
movements – చలనాలు
muscular image— మాంసల ప్రతిరూపం
musical series— సంగీత శ్రేణి
mute— అనుచ్చరితమైన
mute vowels— అనుచ్చరితాచ్చులు
nasal cavity— నాసావివరం
nasal channel— నాసా నాళం
nasal fossae— నాసా ఖాతలు
nasal resonance— నాసానురణనాలు
nasal resonance— నాసానురణనం
natural faculty— సహజశక్తి
natural instinct — ప్రాకృతిక సహజత్వం
natural sequence— సహజానుక్రమం
negative— అప్రత్యక్ష
neutralisation— తటస్థీకరణం
noise— రొద
nomadic - పర్యటన శీలులు,దేశదిమ్మరులు
non—sonants consonants — నాదేతరాలు
notation— అంకనం, అంకం
notion— అభిప్రాయం
nounform— విశేష్యరూపం
occlusive— స్పర్శ ధ్వని
occlusives— స్పర్శాలు
opening— వివృతత్వం, తెరపి
operation— పరికర్మ
opposing currents — ప్రతికూల ప్రవాహాలు
opposing organs— విరుద్ధావాయవాలు
opposition— ప్రతియోగం
oral articulation— మౌఖికోచ్చారణం
oral cavity— ఆస్య వివరం
oral noise— మౌఖికరవం
oral tradition— మౌఖిక సంప్రదాయం
order of contact— సంపర్కక్రమం
palatal— తాలవ్యం
palate— తాలువు
pantomime— మూకాభినయం
parole— మౌఖికం
pathology— నిదాన శాస్త్రం
perceptible— ప్రత్యక్షణీయమైన
perfect— పరోక్ష భూతకాలం
permutations— ప్రస్తారాలు
phenomenon— ఆదృగ్విషయం
philology— ప్రాచీన భాషాశాస్త్రం
phonation— ధ్వననం
phonational act— ధ్వనన చర్య, ధ్వననాత్మక చర్య
phonational mechanism — ధ్వననపద్ధతి
phonational movements — ధ్వన్యాత్మక చలనాలు
phonemes— వర్ణాలు
phonemics— వర్ణ శాస్త్రం
phonetic chain— ధ్వని ప్రవాహం
phoneticians— ధ్వని శాస్త్రజ్ఞులు
phonetics— ధ్వని శాస్త్రం, ధ్వని విధేయం
phonetic transcription — లిప్యంతరణం
phonic elements— ధ్వని భాగం
phonological alphabet — వర్ణానుసారి లిపి
phonological elements — వర్ణనిర్మాణాత్మక మూలకాలు
phonological exactitude— వర్ణానుసరణ సూక్ష్మత

phonological method— వర్ణ నిర్మాణాత్మక విధానం
phonological species— వర్ణ నిర్మాణాత్మక జాతులు
phonologists— వర్ణ నిర్మాణ శాస్త్రజ్ఞులు
phonology— వర్ణనిర్మాణ శాస్త్రం
physical— భౌతిక
physiological— శారీరక
physiological productions— శారీర కోత్పాదనలు
physiological transmission — శారీరక ప్రసారం
physiology of articulated sounds— ఉచ్చరిత ధ్వని ధర్మశాస్త్రం
physiology of sounds — ధ్వనిధర్మశాస్త్రం
place of articulation — ఉచ్చారణస్థానం
points of convergence — అభిసరణ బిందువులు
positive terms— ప్రత్యక్ష పదాలు
possible variations — శక్యరూపాంతరతలు
possible varieties — సంభవనీయ వైవిధ్యాలు
posttonic— పరిస్వరితాచ్చులు
post-tonic vowels— అనుతానాచ్చులు
potential mnemonic series — శక్త స్మరణోపకార శ్రేణి
pre-existing ideas — భాష ఏర్పడక పూర్వం పూర్వస్థితోద్దేశాలు
pre-history—ప్రాక్చరిత్ర
presence— అస్తిత్వం
present indicative — వర్తమాన నిశ్చయార్థకం
present participle— శతృర్థకం
pretonic— తానపదం
primordial —ఆద్య
priori— ప్రాగ్భవం
process— ప్రక్రమం
pronounce— ఉచ్చరించు
pronunciation— ఉచ్చారణ
propositional locution — ఉపసర్గాత్మక వచనం
prothetic vowel— ఆద్యాగమచ్చు
psychological— మానసిక
psychological association — మానసిక సాహచర్యం
psychophysical — మానసిక భౌతికం
quality — గుణం
quantitative — పరిమాణాత్మకం
radical — ధాత్వంశం
ready-made ideas ఉపస్థితోద్దేశాలు
realization — భాషాసిద్ధి
receptive — గ్రహణశీలం
reconstruction — పునర్నిర్మాణం
recorded specimens — లిఖిత ప్రతిరూపాలు
reduplicated — అభ్యాసితం
regular coincidence —క్రమబద్ధ సహఘటన
regularity of phonetic evolution— ధ్వని సంబంధి పరిణామనియతి
rejuvenation — పునఃప్రౌఢత
relative — సాపేక్షం
relative chronology — సాపేక్ష కాలక్రమం
relative motivation— సాపేక్ష ప్రేరణ
release - మోచనం, మోచన
resonator — అనురణకం
retracted lips— ప్రత్యాకర్షితోష్ఠాలు

reverse— విపర్యం
reverse series— విపర్యస్తశ్రేణి
revocable— ప్రత్యాదేశం
rhyme— అంత్యప్రాస
rounded lips— వర్తులితోష్ఠాలు
rudiment— అల్పాంశం
samples— ప్రతిచయనాలు
schematic— కల్పనాత్మకం
schematic drawing — కల్పనాత్మక చిత్రం
science of language states — భాషాస్థితుల శాస్త్రం
secondary derivatives — గౌణ నిష్పాదక రూపాలు
secondary suffix— గౌణప్రత్యయం
self contained— స్వయం పుష్టం
semantics—శబ్దార్థశాస్త్రం
semiology— సంకేతశాస్త్రం
semi-vowels— అంతస్థాలు
sensory— జ్ఞానాత్మకం
sequences of phonemes — వర్ణానుక్రమాలు
shift— పరివృత్తి
sign— సంకేతం
significant— సార్థకం, ఉద్దిష్టం
signified— సంకేతితం
signifier— సంకేతకం
sign–mechanism— సంకేత పద్ధతి
silbisches— అక్షరిక
silent— అనుచ్చరితం
simple enumeration — సామాన్య పరిగణనం
simple units— సామాన్య ప్రమాణం
slice of sound— ఒక ధ్వని ఖండం
social crystallization — సామాజిక నిశ్చితరూపం
social psychology — సామాజిక మనస్తత్వ శాస్త్రం
sosiology— సమాజశాస్త్రం
soft palate— మృదుతాలువు
sonantic— నాదవంత
sonantic quality— నాదగుణం
sonants— నాద ధ్వనులు
souud— ధ్వని
sound-chain— ధ్వని శృంఖల
sound—image— ప్రతిరూపం
sounds in contact— సంపృక్త ధ్వనులు
span—కాలావధి
speaking— భాషణం
speaking circuit— భాషణ వలయం, వాగ్వలయం
specimens— ప్రతిరూపాలు, నమూనాలు
specialization— విశిష్టీకరణం
speech—వాగ్వ్యవహారం
speech sounds— ఉచ్చరిత ధ్వనులు
spelling— లిపిక్రమం
spoken chain— వాక్ప్రవాహం
spoken sound— ఉచ్చరిత ధ్వని
spontaneous— ఉద్దేశ విరహితం
static linguistics — స్థితిశీల భాషాశాస్త్రం
succession of the chain — ప్రవాహానుపూర్విక
successive aperture — ఆనుక్రమిక వివరం
successor— ఉత్తరాధికారి
subject—case—కర్తృవిభక్తి
substantive— సంజ్ఞ
substitution— ప్రతి విధానం
sub-units— ఉపాంశాలు, ఉపప్రమాణాలు
superficial— బాహ్యాలోకం
superimposed— అధ్యారోపితం

supposition— ఊహ
syllabic accent— అక్షరీయ స్వరం
syllabic boundary— అక్షరావధి
syllabic unit— అక్షరీయ ప్రమాణాలు
syllable— అక్షరం
symbol— ప్రతీక
synchronic— ఏకకాలిక
synchrony— ఏకకాలిత
syncope మధ్య ధ్వని లోపం
syntagmatic patterns — విన్యాస నిర్మాణక్రమాలు
syntagmatic solidarities — విన్యాస క్రమాత్మక ఘనత్వాలు
synthesis— సంశ్లేషణ
teratology— అసమాన్య నిర్మాణం
the mechanism of language — భాషారీతి
third frontal convolution— వాగ్ వ్యవహారశక్తి మూడో పురస్సంవలనం
timbre— రణనం
transliteration— లిప్యంతరణం
type— రకం
ultra-grammatical type — వ్యాకరణాదిమాత్రరూపం
ultra-lexicological type — కోశబద్ధాతి మాత్రరూపం
umlaut— అజ్విక్రియ
uniformity— ఏక విధత్వం
uniform system— ఏకవిధ వ్యవస్థ
unique— అద్వితీయం
unit— అంశం, ప్రమాణం
units of sound— ధ్వన్యంశాలు
uniqueness of the diphthong — సంధి స్వరాద్వితీయత
unsilbisches— అనక్షరిక
upper alveolar ridge— ఊర్ధ్వ దంతమూల కటకం
uvula— లంబిక
value— మూల్యం
variations— రూపాంతరతలు, విచరణాలు
varieties— వైవిధ్యాలు
velar— కంఠ్యం
verbal form— క్రియారూపం
vibrant articulation — స్పందనోచ్చారణ
vibration— కంపనం
visual image— దృశ్య ప్రతిరూపం
visual impressions — దృశ్యమానముద్రలు
visual opposition — దృశ్యమాన ప్రతియోగిత
vocal— మౌఖిక
vocal apparatus— ముఖయంత్రం
vocal chords— నాద తంత్రులు
vocalic peak— స్వరశిఖరి
vocalism— అజీకరణం
vocal sign— ఉచ్చారణ సంకేతం
vocal vibration— స్వర కంపనాలు
voiced consonant— నాద హల్లులు
voiced nasalised occlusives — నాదాను నాసిక స్పర్శాలు
voiced nasalised sounds— నాదఅను నాసిక ధ్వనులు
voiced sounds— నాద ధ్వనులు
voiceless dental fricative — అఘోష దంతోష్మం
voiceless lateral— శ్వాస పార్శ్వికం
voiceless nasal— శ్వాసానునాసికం
voiceless nasalised sound — శ్వాసఅన నాసిక ధ్వనులు

voiceless sound— శ్వాసధ్వనులు
voicing— నాదత
weak vowels— ఊనికలేని అచ్చులు
whispered vowels— శ్వాసాచ్చులు
whole— సమస్తం
wholeset— సమస్త సమితి
word formation— పదరూపస్థితి
word unit— శబ్ద ప్రమాణం
written symbols— లేఖన ప్రతీకలు
zero inflection— ప్రత్యయ శూన్యత

# పారిభాషిక పదకోశం

## (తెలుగు - ఇంగ్లీషు)

అంకం— notaton
అంకనం— notation
అంతఃస్ఫోటనం— implosion
అంతర్ వ్యవస్థ— inner system
అంతస్థాలు— semi-vowels
అంతస్ఫోటక— implosive
అంత్యప్రాస— rhyme
అంతోచ్చారణ— back articulation
అంశ సంయోజనం — combination of units
అక్షరం— syllable
అక్షరావధి— syllabic boundary
అక్షరిక— silbisches
అక్షరీయప్రమాణాలు— syllabic unit
అక్షరీయ స్వరం— syllabic accent
అగ్రోచ్చారణ— front articulation
అఘోష దంతోష్మం — voiceless dental fricative
అజీకరణం— vocalism
అజ్వికియ— umlaut
అతార్కిక రూపకాలు— metaphors
అద్వితీయం— unique
అధ్యారోపితం— superimposed
అనక్షరిక— unsilbisches
అనిర్దిష్టకాలం— aorist
అనుచ్చరితం— silent
అనుచ్చరితమైన— mute
అనుచ్చరితాచ్చులు— mute vowels
అనుతానాచ్చులు— post-tonic vowel
అనుప్రాస— alliteration
అనుబంధం— filation
అనుభవనీయం— material
అనురణకం— rcsonator
అన్వయం— agreement
అపగామి— aberrant
అపగామిత— aberration
అపశ్రుతి— ablaut
అపూర్ణ— imperfect tense
అప్రత్యక్ష— negative
అభావం— absence
అభిగ్రహణం— assumption
అభిప్రాయం— notion
అభిసరణ బిందువులు— points of convergence
అభ్యాసితం— rcduplicated
అమూర్తత్వం— abstraction
అమూర్త ప్రమాణం— abstract unit
అమూర్తీకృతాలు— abstractions
అల్పాంశం— rudiment
అవికారిత— immutability
అవ్యవస్థితం— chaotic
అవ్యవహిత— immediate
అసామాన్య నిర్మాణం— teratology
అస్తిత్వం— presence
ఆంతర ప్రతిరూపం— inner image
ఆంతరాధీనత— interdependence
ఆంశం— unit
ఆద్య— primordial

ఆద్యాగమచ్చు— prothetic vowel
అనుక్రమిక వివరం— successive aperture
ఆనుషంగిక రూపం— analogical form
ఆయామాలు— holds
ఆరోహి సంధిస్వరాలు— ascending diphthongs
ఆశ్చర్యార్థకాలు— interjections
ఆస్య వివరం—oral cavity
ఉచ్చరించు— pronounce
ఉచ్చరిత ధ్వని— spoken sound
ఉచ్చరిత ధ్వని ధర్మశాస్త్రం— phisiology of articulated sounds
ఉచ్చరిత ధ్వనులు— speech sounds
ఉచ్చారణ— pronunciation
ఉచ్చారణ క్షణాలు— articulatory moments
ఉచ్చారణ రీతి — articulatory mechanism
ఉచ్చారణల పరిధిక్షేత్రం— domain of articulations
ఉచ్చారణ సంకేతం— vocal sign
ఉచ్చారణ స్థానం— place of articulation
ఉచ్చారణాత్మక చర్య— articulatory act
ఉచ్చారణాత్మక చలనాలు— articulatory movements
ఉచ్ఛ్వాసనం— expiration
ఉద్దిష్టం— significant
ఉద్దేశం— idea
ఉద్దేశ విరహితం— spontaneous
ఉపధాపూర్వ— antepenult
ఉప ప్రమాణాలు— sub–units
ఉపసర్గాత్మక వచనం— propositional locution
ఉపస్థితోద్దేశాలు— ready-made ideas
ఉపాంశాలు— sub-units
ఊనికలేని అచ్చులు— weak vowels
ఊర్ధ్వ దంతమూల కంటకం— upper alveolar ridge
ఊష్మాలు— fricatives or spirants
ఊహ— supposition
ఏకకాలిక— synchronic
ఏకకాలిత— synchrony
ఏకరూపత— identity
ఏకవిధత్వం— uniformity
ఏకవిధ వ్యవస్థ— uniform system
ఒక ధ్వని ఖండం— slice of sound
ఓష్ఠత్వం— labiality
కంఠబిలం— glottis
కంఠమూలీయ కంపనం— glottal vibration
కంఠ్యం— velar, guttural
కంపనం— vibration
కఠిన తాలువు— bony hard palate
కథనం— discourse
కనిష్ఠ వ్యవస్థీకరణం— minimum organization
కర్తృ విభక్తి— subject-case
కలగూర— hybrid
కల్పనాత్మకం— schematic
కల్పనాత్మక చిత్రం — schematic drawing
కాకలకం— larynx
కాకలకీయ ధ్వని— laryngeal sound
కారకాలు— factors
కాలావధి— span
కాల్పనిక సంసిద్ధి— artificial realization
కోశబద్ధ— lexicological
కోశబద్ధాతి మాత్రరూపం— ultra-lexicological type

క్రమబద్ధ సహఘటన— regular coincidence
క్రియారూపం— verbal form
గుణం— quality
గౌణ నిష్పాదక రూపాలు— secondary derivatives
గౌణప్రత్యయం— secondary suffix
గ్రహణశీలం— receptive
ఘోషవంత— con-sonantal
చలనాలు— movements
చారిత్రక భాషాశాస్త్రం— Historical Linguistics
జాతివాచక సంకేతం— generic sign
జిహ్వోయోచ్చారణ — lingual articulation
జ్ఞానాత్మకం— sensory
తటస్థీకరణం— neutralisation
తానకల్పన— intonation
తానపదం— pretonic
తాలవ్యం— palatal
తాలువు— palate
తుల్యవిభాగం— counterpart
తుల్యాంశం— counterpart
తెరపి— opening
దంతమూల కటకం— alveolar ridge
దంతోష్ఠాలు— labio dentals
దంత్యం — dental
దత్తాంశం— data
దీర్ఘాక్షరం— long syllable
దుర్బలాచ్చులు— weak vowels
దృగ్విషయం— phenomenon
దృశ్య ప్రతిరూపం— visual image
దృశ్యమాన ప్రతియోగిత — visual opposition
దృశ్యమాన ముద్రలు — visual impressions
ద్వంద్వ ప్రవృత్తి— dual function
ద్విగుణనం— duplication
ద్విధాకరణం— bifurcation
ద్విధాభూత సంయోజనలు— binary combinations
ద్విధ్వనులు— double sounds
ద్వివిధ పరిగణనం— dual treatment
ద్వైధ ప్రతీక— double symbol
ద్వైధ వస్తువు— double entry
ధాత్వంశం— radical
ధ్వననం— phonation
ధ్వనన చర్య —phonational act
ధ్వనన పద్ధతి— phonational mechanism
ధ్వననాత్మక చర్య— phonational act
ధ్వని— sound
ధ్వని తరంగ చాలక ప్రమాణాలు— acoustic-motor units
ధ్వని తరంగ ప్రమాణాలు— acoustical units
ధ్వని తరంగ మూలకాలు — acoustic elements
ధ్వని తరంగ సంబంధి— acoustic
ధ్వని తరంగ సంబంధి—acoustical
ధ్వని తరంగాత్మక గుణం— acoustical quality
ధ్వని తరంగాత్మక ద్వంద్వ ప్రభావం— dual acoustical effect
ధ్వని తరంగాత్మకైకతా ముద్ర— impression of acoustical unity
ధ్వని ధర్మశాస్త్రం – physiology of sounds
ధ్వని ప్రవాహం— phonetic chain
ధ్వని భాగం—phonic element
ధ్వని విధేయం— phonetic
ధ్వని శాస్త్రం— phonetics

ధ్వని శాస్త్రజ్ఞులు— phoneticians
ధ్వని శృంఖల— sound-chain
ధ్వని సంబంధి పరిణామ నియతి— regularity of phonetic evolution
ధ్వన్యంశాలు— units of sound
ధ్వన్యాత్మక చలనాలు— phonational movements
ధ్వన్యుద్గారం— emission of sound
నవప్రవర్తనం— innovation
నాదగుణం— sonantic quality
నాదత— voicing
నాద తంత్రులు—vocal chords
నాద ధ్వనులు— voiced sounds
నాద ధ్వనులు— sonants
నాదవంత— sonantic
నాదఅను నాసిక ధ్వనులు— voiced nasalised sounds
నాద హల్లులు— voiced consonant
నాదానునాసిక స్పర్శాలు— voiced nasalised occlusives
నాదేతరాలు— non-sonants consonants
నాసాఖాతలు— nasal fossae
నాసానాళం— nasal channel
నాసానురణనం— nasal resonance
నాసావివరం— nasal cavity
నిదాన శాస్త్రం— Pathology
నిభృతం— furtive
నిభృత ధ్వని— furtive sound
నిరపేక్ష స్థిరత్వం — absolute immobility
నిర్మాణదశ— construct state
నిర్వచనాలు— definitions
నిర్వాహకం— executive
నిర్విభేదకం— indistinct
నిష్పన్న భాషలు— daughter languages
నిష్పాద మూలకాలు — formative elements
న్యాసధారులు— depositaries
పదనిర్మాణ అసంగతి— morphological anomaly
పదపట్టిక — concordance
పదరూపస్థితి— word formation
పరికర్మ— operation
పరిపూరకం— counterpart
పరిభాషా ద్వంద్వ వ్యవస్థ— dual system of terminology
పరిమాణాత్మకం— quantitative
పరివర్తనీయ ధ్వనులు— interchangeable sounds
పరివృత్తి— shift
పరిస్వరితాచ్చులు— post tonic
పరోక్ష దత్తాంశాలు— indirect data
పరోక్ష భూతకాలం— perfect
పరోక్ష లిపి క్రమాలు— indirect spelling
పర్యటన శీలులు— nomadic
పర్యాయ రూపత— alternation
పర్యాయ రూపతా సూత్రాలు— laws of alternation
పార్శ్వికం— lateral
పార్శ్వికాలు— liquids
పునఃప్రౌఢత— rejuvenation
పునర్నిర్మాణం— reconstruction
పురాజీవ భాషాశాస్త్రం— linguistic paleontology
పృథక్కృత ధ్వనులు— isolated sounds
ప్రకారత— modality
ప్రకృతి భావం— hiatus
ప్రక్రమం— process
ప్రచోదన— impulse

ప్రతికూల ప్రవాహాలు— opposing currents
ప్రతిచయనాలు— samples
ప్రతిజ్ఞాపనం— enunciation
ప్రతియోగం— opposition
ప్రతిరూపం— sound-image
ప్రతిరూపాలు – specimens
ప్రతి విధానం— substitution
ప్రతీక— symbol
ప్రత్యక్షంగా— directly
ప్రత్యక్షణీయమైన – perceptible
ప్రత్యక్ష పదాలు— positive terms
ప్రత్యక్ష పరిశీలన— direct observation
ప్రత్యయ శూన్యత— zero inflection
ప్రత్యయాత్మక రూపావళి— inflectional paradigm
ప్రత్యాకర్షితోష్ఠాలు— retracted lips
ప్రత్యాదేశం— revocable
ప్రథమ ప్రమాణాలు— first units
ప్రమాణం— unit
ప్రవాహానుపూర్వి— succession of the chain
ప్రస్తారాలు— permutations
ప్రాకృతిక సహజత్వం— natural instinct
ప్రాక్చరిత్ర— pre-history
ప్రాగనుభవవేద్యం— apriori
ప్రాగ్భవం— priori
ప్రాచీన భాషాశాస్త్రం— philology
ప్రాచీన వ్యాకరణం— classical grammar
ప్రేరణ— motivation
ప్రేరిత సంకేతం— motivated sign
బహిఃస్ఫోటక— explosive
బహిఃస్ఫోటనం— explosion
బాహ్య భాషాశాస్త్రం— external linguistics
బాహ్యలోకం— superficial
బ్రోకా— broca
భావం— concept
భావన— concept
భావ లిపి— ideography
భావ సంకేతాలు— ideograms
భాష— language
భాష ఏర్పడకపూర్వం పూర్వస్థితోద్దేశాలు— pre-existing-ideas
భాషణం— speaking
భాషణ వలయం— speaking circuit
భాషణ వ్యాపారాలు— actes de parole
భాషణశాస్త్రం— linguistics of speaking
భాషాంశం— linguistic unit
భాషా కుటుంబాలు— language families
భాషా చలనం - movement of language
భాషాభ్యాసాలు— linguistic habits
భాషారీతి— mechanism of language
భాషా వస్తువు— linguistic entity
భాషా విశేషం— idiom
భాషా శక్తి— faculty of speech
భాషాశాస్త్ర చరిత్ర— linguistic history
భాషా సిద్ధి— realization
భాషా స్థితి— language-state
భాషాస్థితుల శాస్త్రం— science of language states
భిన్నకాలిక— diachronic
భిన్నకాలికత— diachrony
భిన్నకాలిక భాషాశాస్త్రం— diachronic linguistics
భిన్న యాదృచ్ఛికతా కోటులు – degrees of arbitrariness
భేదక ధర్మాలు— differential properties

భౌగోళిక విభిన్నత— geographical diversity
భౌతిక— physical
భ్రామక వ్యుత్పత్తి— folk etymology
మధ్యధ్వనిలోపం— syncope
మధ్యస్థోచ్చారణ— intermediate pronunciation
మహాప్రాణ స్పర్శధ్వని— aspirated occlusive
మాండలిక విదళనం— dialect splitting
మాంసల ప్రతిరూపం— muscular image
మాధ్యమికాయతులు— intermediate stretches
మానవ భాష— human speech
మానవ భాషా వ్యవహారం— language
మానవశాస్త్రం— anthropology
మానవ సంస్కృతి శాస్త్రం— ethnography
మానవ స్వభావ శాస్త్రజ్ఞులు— humanists
మానసిక— psychological
మానసిక భౌతికం— psychophysical
మానసిక సాహచర్యం— psychological association
మిథ్యా వ్యుత్పత్తి— false etymology
మిథ్యా సంధిస్వరాలు— false diphthongs
ముఖ యంత్రం— vocal apparatus
ముద్ర— impression
మూకాభినయం— pantomine
మూర్తం— concrete
మూర్త ప్రమాణం— concrete unit
మూర్త వస్తువులు— concrete entities
మూల్యం— value
మృదు తాలువు— soft palate
మోచనం— release
మౌఖిక— vocal
మౌఖికం— parole
మౌఖికరవం— oral noise
మౌఖిక సంప్రదాయం— oral tradition
మౌఖికోచ్చారణం— oral articulation
యాదృచ్ఛికత— arbitrariness
యాదృచ్ఛికతా పరిమితీకరణం— limiting of arbitrariness
రకం— type
రణనం— timbre
రూఢి— convention
రూపం— form
రూపాంతరతలు— variations
రేఖీయ— linear
రొద— noise
లంబిక— uvula
లిఖిత ప్రతిరూపాలు— recorded specimens
లిపి క్రమం— spelling
లిప్యంతరణం— phonetic transcription
లేఖన ప్రతీకలు— written symbols
లేఖన శక్తి— agraphia
లేఖ్య ప్రతీక— graphic symbol
లేఖ్య ప్రమాణం— documents
లేఖ్య రూపం— graphic form
వక్తృసాహచర్య కేంద్రం— associative centre
వచోఘాతం— aphasia
వర్ణ నిర్మాణశాస్త్రం— phonology
వర్ణనిర్మాణ శాస్త్రజ్ఞులు— phonologists
వర్ణ నిర్మాణాత్మక జాతులు— phonological species
వర్ణనిర్మాణాత్మక మూలకాలు— phonological elements
వర్ణ నిర్మాణాత్మక విధానం— phonological method
వర్ణశాస్త్రం— phonemics
వర్ణాత్మక వ్యవస్థ— alphabetic system
వర్ణాత్మకాలు— alphabets

వర్ణానుక్రమాలు— sequences of phonemes
వర్ణానుసరణ సూక్ష్మత— phonological exactitude
వర్ణానుసారి లిపి— phonological alphabet
వర్ణాలు— phonemes
వర్తమాన నిశ్చయార్థకం— present indicative
వర్తులితోష్ఠాలు— rounded lips
వస్తు విషయం— content
వాక్ప్రవాహం— spoken chain
వాగ్వ్యవహారం— speech
వాగ్వ్యవహారశక్తి మూడో పురస్సంవలనం— third frontal convolution
వాగ్వలయం— speaking circuit
వికసనశీల భాషాశాస్త్రం — evolutionary linguistics
వికాసాత్మక చలనం— evolutionary movement
వివరణాలు— variations
విన్యాస క్రమాత్మక ఘనత్వాలు— syntagmatic solidarities
విన్యాస నిర్మాణ క్రమాలు— syntagmatic patterns
విపర్యం— reverse
విపర్యస్త శ్రేణి— reverse series
విరుద్ధావయవాలు— opposing organs
విరేఖీయత— linearity
వివరం— aperture
వివిక్త— isolated
వివృతత్వం— opening
విశిష్టీకరణం— specialiazation
విశేష చిహ్నాలు— diacritics
విశేష్యరూపం— noun form
వైయక్తికైకకాలిక— idiosynchronic
వైయాకరణులు— grammarians
వైవిధ్యాలు— varieties
వ్యవస్థిత ధ్వన్యాత్మక పరిణామం conditional phonetic change
వ్యాకరణ బంధ— grammatical bond
వ్యాకరణ బద్ధ— grammatical
వ్యాకరణాతిమాత్రరూపం— ultra grammatical type
వ్యావర్త ప్రతీకలు— distinctive symbo ls
వ్యూహంగా ఏర్పడుట— inter play
శక్తస్మరణోపకార శ్రేణి— potential mnemonic series
శక్యరూపాంతరతలు— possible variations
శత్రర్థకం— present participle
శబ్దప్రమాణం— word unit
శబ్దార్థశాస్త్రం— semantics
శారీరక— physiological
శారీరక ప్రసారం— physiological transmission
శారీరకోత్పాదనలు— physiological productions
శాసనం— discipline
శ్రవణ సంబంధి— auditor y
శ్రుతిగోచర ముద్రలు— aual impressions
శ్వాసధ్వనులు— voiceless sound
శ్వాసపార్శ్వికం— voiceless lateral
శ్వాసవదను నాసిక ధ్వనులు— voiceless nasalised sound
శ్వాసాచ్చులు— whispered vowels
శ్వాసానునాసికం— voiceless nasal
సంకీర్ణం— complex
సంకీర్ణ సంకేతాంశాలు— complex graphs
సంకేతం— sign

సంకేతకం— signifier
సంకేతపద్ధతి— sign-mechanism
సంకేత యాదృచ్ఛికత— arbitrariness of sign
సంకేత శాస్త్రం— semiology
సంకేతితం— signified
సంగీత శ్రేణి— musical series
సంఘటనాంశాలు— constituents
సంజ్ఞ— substantive
సంధి స్వరం— diphthong
సంధిస్వరాద్వితీయత— unequeness of the diphthong
సంపర్క క్రమం— order of contact
సంపూర్ణ సంవృతి - complete closure
సంపృక్త ధ్వనులు — sounds in contact
సంభవనీయ వైవిధ్యాలు— possible varieties
సంభావనయోగ్య— conceivable
సంయోజనం— combination
సంయోజనాత్మక వర్ణనిర్మాణ శాస్త్రం— combinatory phonology
సంవర్గాలు— categories
సంవృతి— closure
సంశ్లేషణ— synthesis
సంస్కృతి శాస్త్రం— ethnology
సజాతీయ పరిమాణాలు— homogeneous quantities
సమరూపత— homonomy
సమసంబంధం— harmonious relation
సమస్తం— whole
సమస్త సమితి— whole set
సమాజ శాస్త్రల— sociology
సమాన విస్పందనాలు— equal beats
సమీకృతం— counter balance
సహఘటన— coincidence
సహచారిత— association
సహచారి బంధం— associative bond
సహజశక్తి— natural faculty
సహజానుక్రమం— natural sequence
సహజీవనం— coexistence
సహమూల్యం— coexisting values
సహవర్తి లక్షణాలు— concommitant features
సాంస్కృతికైకత్వము— ethnic unity
సాధర్మ్యం— homogeneity
సాపేక్షం— relative
సాపేక్ష కాలక్రమం— relative chronology
సాపేక్ష ప్రేరణ— relative motivation
సామాజిక నిశ్చితరూపం— social crystallization
సామాజిక భాష— language
సామాజిక మనస్తత్వ శాస్త్రం— social psychology
సామాన్య పరిగణనం— simple enumeration
సామాన్య ప్రమాణం— simple units
సామ్యాధారిత హేతువాదం — analogical reasoning
సార్థకం— significant
సార్వత్రికం— general
సీమితం చేయటం— delimit
సూత్రం— law
స్థానీకరణ కేంద్రాలు— centres of localisation
స్థితిశీల భాషాశాస్త్రం — Static Linguistics
స్థిరత్వం— immobility
స్పందనోచ్చారణ— vibrant articulation
స్పర్శధ్వని— occlusive
స్పర్శాలు— occlusives

స్పృష్టోష్మాలు— affricates
స్పృహస్థాయి— level of consciousness
స్వజాతీయ శ్రవణ సంబంధి విస్పందనాలు— homogeneous auditory beats
స్వయంతంత్రత— autonomy
స్వయంపుష్టం— self-contained
స్వర కంపనాలు— vocal vibrations
స్వరకల్పన— accentuation
స్వరశిఖరి— vocalic peak
స్వరావృత్తి— assonance
హనువులు— jaws
హల్విక్రియా సూత్రం— law of consonantal mutation

# పదసూచిక


అంతస్థాలు, 51
అంతస్ఫోటనం, 55 నుంచి
అంతర్బహిస్ఫోటనల దీర్ఘత 64 నుంచి.
అక్షరం, 53, 62 నుంచి;
అక్షర నిష్పాదకం, అక్షరిక, 63, 66.
అక్షరావధి 61 నుంచి
అచ్చులను హల్లులతో పోల్చటం, 50-51;
అచ్చులని నాదధ్వనులతో పోల్చటం, 62 నుంచి; వివృత, సంవృత అచ్చులు, శ్వాసాచ్చులు, 52 నుంచి
అజ్విక్రియ, 25, 91 నుంచి,
అజ్వ్యవస్థల క్రమ వికాస దశలు, 4.
అనక్షరిక, 66.
అనునాసిక ధ్వనులు, 46.
అనునాసికాలు, 48;
శ్వాసానునాసికాలు, 48.
అన్యదేశ్యం, 22, 38, 244
(ఎరువుశబ్దాలు)
అపశ్రుతి, 173 నుంచి, 175.
అవిచ్ఛిన్నత లేదా తరంగాల సిద్ధాంతం, 227.
అవిచ్ఛిన్న ప్రదేశంలో భాషా విభేదం, 215 నుంచి;
భిన్నప్రదేశాల్లో భాషావిభేదం, 226 నుంచి.
అసంబంధిభాషల తులనాత్మక పరిశీలన, 208;
సంబంధి భాషల తులనాత్మక పరిశీలన, 4, 215, 233.
అయామాలు 56, అధోజ్ఞాపిక.
ఆశ్చర్యార్థకాలు, 75.
ఆసియాలోని కొన్ని భాషలతో సంస్కృతానికి సంబంధం ఉన్న విషయం ఆవిష్కరించటం, 2 నుంచి;
సంస్కృతానికి ఆధిక్యత ఇచ్చినారు, 233 నుంచి; సంస్కృత భాష వయఃపరిమితి 234.
ఇండో యూరోపియన్ భాషలలక్షణాలు, 248.
ఉచ్చార సంబంధి, శ్రవణసంబంధిముద్రలు, 8;
వీటి రెండు అర్థాలు, 10, 123; వీటి విభిన్నత 45 నుంచి; ధ్వని వర్గీకరణలో ఉచ్చారణ విలువ 46; దీని కండర సంబంధ ప్రతిరూపం, 71;
ఉచ్చారణ చలనాన్ని సుగమం చేయటం, 59.
ఉచ్చారణ సూత్రాలు 46—47.
ఉచ్ఛ్వసనం 45.
ఉపసర్గ 203 నుంచి
ఉఫ్రెక్ట్ 3.
ఉరాల్ అల్టిక్ భాషలలో అజాకర్షణ 249.
ఉల్ఫ్ 1.
ఊష్మాలు 48 నుంచి
ఎట్రూషియన్‌లు, లాటిన్‌లు 242
ఎస్పర్సన్ 43 లో అధోజ్ఞాపికలు
ఏకకాలిక ఏకరూపత 117 నుంచి;
భిన్నకాలిక ఏకరూపత 196 నుంచి.
ఏకకాలికత, చూ. ఏకకాలిక భాషాశాస్త్రం
ఏకకాలిక, భిన్నకాలిక సమ్యగ్దృష్టి 88,96,98;
పురోగామి, అనుదర్శి సమ్యగ్దృష్టి 230 నుంచి.
ఏకకాలిక వాస్తవికత 119;
భిన్నకాలిక వాస్తవికత
ఏకీకరణ శక్తి లేదా ఐక్యత 222 నుంచి;
రెండురకాలైన ఏకీకరణ శక్తి 223.

ఐసోగ్లాస్ రేఖలు 219.
ఓష్ఠ్యాలు 48.
ఓస్తాఫ్ 5.
కంఠ బిలం 43
కంఠ్యం 46, 47, 49, అధోజ్ఞాపిక.
తాలవ్యాలు 46, 49.
కంఠ్యాలు 47, 48
కంపితమైన r, burr 50
కంపితాలు 50.
కర్టియస్, జి. 3.
కాకలకం 43 నుంచి.
కాకలక కంపనం 43 నుంచి.
కుహన్ 3.
కొయినె లేదా సాహిత్యక గ్రీకు 213.
క్రియాప్రకారములు 128.
గిల్లియరన్ 33 అధోజ్ఞాపికలు 219.
గోథిక్ 235.
గ్రామన్ట్ 34 అధోజ్ఞాపిక.
గ్రిమ్ 3, 25.
చదరంగాన్ని భాషావ్యవస్థతో పోల్చటం, 23 నుంచి, 96, 120.
చదవటం, రాయటం 35 నుంచి.
జంటపదాల ధ్వన్యేతర స్వభావం 126 నుంచి.
జర్మానిక్ భాషలు 5, 235;
రొమాన్సు భాషలు 5, 235;
సెమెటిక్ భాషలు 246, 249.
జాతి, భాష 240 నుంచి.
జెండ్ 22.
జోన్స్ 2.
ట్రాంబెట్టి 209.
డామినస్ వ్యుత్పత్తి శాస్త్రం 245.
డార్మ్ స్టేటర్ 33.
డియజ్ 5
తద్ధితాలు సామ్య ఉత్పన్నాలు, 193.
తాలవ్యాలు 49 నుంచి.
తాలువు 47.
తులనాత్మక పద్ధతి 3 నుంచి;
అంతర్బాహ్య భాషాశాస్త్ర పద్ధతి 22 నుంచి;
ఏకకాలిక, భిన్నకాలిక భాషాశాస్త్ర పద్ధతులు, 98 నుంచి; పురోగామి, అనుదర్శి పద్ధతి, 230 నుంచి.
తులనాత్మక ప్రాచీన భాషా శాస్త్రజ్ఞుల తప్పిదాలు, 4 నుంచి, 226 నుంచి, 233.
దంత్యమైన, తాలవ్యమైన, కంఠ్యమైన, అనునాసికమైన $\underline{l}$, 50.
దంత్యాలు 48, 49.
దంత్యోష్ఠ్యాలు 49.
దెన్‌షాంప్స్ 25
ధాతువు నిర్వచన 201 నుంచి ; జర్మను భాషలో ధాతువు లక్షణాలు 202 నుంచి ;
ఫ్రెంచ్‌లో ధాతువు లక్షణాలు 203 నుంచి;
సెమిటిక్ భాషలో ధాతువు 202, 249 ;
ధ్వని క్రమవికాసంలో పిల్లల పాత్ర, 163.
ధ్వని ధర్మశాస్త్రం చూ. వర్ణనిర్మాణ శాస్త్రం.
ధ్వని పరిణామానికి అత్యల్ప యత్నం కారణం, 162.
ధ్వని ప్రతిరూపం, 12, 15, 71 అధో జ్ఞాపిక;
ధ్వని ప్రతిరూపం మనస్తాత్విక మైనది 71;
ధ్వని ప్రతిరూపం సంకేతకం అని పిలువ బడ్డది 73.
ధ్వని విధేయ లిఖిత రూపాలు 24.
ధ్వని శాస్త్రం 34 నుంచి ;
ధ్వని శాస్త్రం, వ్యాకరణం, 166 ;
ధ్వనులు ముఖ్యంకాదు, 19, 153 నుంచి ;
ధ్వని శాస్త్రం భిన్నకాలిక భాషాశాస్త్రంలో ఒక భాగం 153.
ధ్వని శృంఖల, 40 నుంచి ; వాక్ప్రవాహంలోని ధ్వనులు 53 నుంచి ; వాక్ప్రవాహాలు, 56 నుంచి.
ధ్వని సంకీర్ణత 8–9 ;
ధ్వని శ్రవణ ముద్ర 40 నుంచి ;
కాకలకీయ ధ్వని, 44 నుంచి ;

ధ్వని, రవం 51 ;
ధ్వని భాష కాదు, 130.
ధ్వనుల వర్గీకరణం, 45 నుంచి ;
సంవృత, వివృత ధ్వనులు, 55 ;
నిభృత ధ్వని 59 నుంచి, 339 ;
ఆకృత విరహితమైన ధ్వనులు, 122.
ధ్వన్యనుకరణం, 74.
ధ్వన్యాత్మక పరిణామాలు, 157–175 ;
ధ్వన్యాత్మక పరిణామాలకు భాషా వ్యవస్థతో సంబంధం లేదు, 18 నుంచి ;
ధ్వన్యాత్మక పరిణామాలు ధ్వనులనే ప్రభావితం చేస్తాయికాని శబ్దాలనుకాదు, 102 ;
వాటి నియతత్వం, 157 ; నిరపేక్ష, వ్యవస్థిత యాదృచ్ఛిక, సంయోజకములైన ధ్వన్యాత్మక పరిణామాలు, 157–158.
ధ్వన్యాత్మక ప్రవాహం, 41 ;
వాక్ప్రవాహం, 53.
ధ్వన్యాత్మక వ్యవస్థ, 35 నుంచి.
నవప్రవర్తనా తరంగాలు, 220, 223.
నవ్య వ్యాకర్తలు, నవీన వ్యాకరణ కారులు, 5, 199.
నాదతంత్రులు, 44.
నాదధ్వని (సరళం), 62 ; మూల ఇండో యూరోపియన్‌లోని నాదధ్వనులు 55,68.
నిభృత ధ్వని, 59, 239.
నిరోప్, 38.
నిర్మాణం, రూపం, 193.
నుడికారం, 207 నుంచి.
నెవిల్లె, 17 అధోజ్ఞాపిక.
పద నిర్మాణంలో పరివర్తనలు, 13, 101
అర్థ పరిణామం, 101;
వాక్యనిర్మాణంలో పరివర్తన 101.
పద నిర్మాణశాస్త్రం వాక్య నిర్మాణశాస్త్రంతో భేదించదు, 147 నించి.
పద్య రచనా వ్యవస్థ, 38
పరిమితసంఖ్యాక వర్ణాలు 15, 36, 42, 130, 239,
వాటి సీమితం 40, 45 నుంచి,
వాటి వర్ణన 41 నుంచి,
వర్ణాలు భేదకమూలకాలు 58, 130, 240
వర్ణాలు, ధ్వనులు, 71
వాటి విన్యాస క్రమాత్మక సాహచర్యాత్మక సంబంధాలు 141 నుంచి,
పరోక్ష లిపి క్రమాలు 30
అస్థిరమైన పరోక్ష లిపిక్రమాలు 30నించి; చూ. లేఖనం
చంచల లేఖన సంప్రదాయం 30 నించి; చూ. లేఖనం
పర్యాయరూపత, 171, 174
నిర్వచనం, 172
పర్యాయ రూపతా సూత్రాలు 172
ఏకకాలిక వ్యాకరణ సంబంధి 173
పర్యాయరూపత వ్యాకరణబంధాన్ని బిగిస్తుంది 174 నుంచి
పాట్, 3
పార్శ్వికాలు 46, 50 నించి
పాల్ 5
పిక్‌టెట్ 234, 242
పురాజీవ భాషాశాస్త్రం 242
పూర్వచరిత్ర, భాషాశాస్త్రం, 7, 240 నుంచి
ప్రకృతి భావం 64 నుంచి
ప్రక్రమానికి అనుష్ఠానానికి మధ్యగల భేదం 191.
ప్రతియోగిత, విభేదం 132.
ప్రతీకని సంకేతంతో పోల్చటం 74 నుంచి.
ప్రత్యయం 192
శూన్యప్రత్యయం 202
ప్రత్యయాత్మక రూపావళి 138.
ప్రత్యయాత్మక వికరణం లేదా ధాత్వంశం 201 నుంచి.
ప్రాంతీయత, ఏకీకరణశక్తి, 222 నించి
ప్రాచీనతమ భాష, 233 నించి

ప్రాచీన భాషాశాస్త్ర పద్ధతి, 1, 7
తులనాత్మక ప్రాచీన భాషాశాస్త్రం 2
ప్రాచీన స్లావిక్, 22, 235
ప్రేరణ, 143 నుంచి
బహిఃస్ఫోటన, 59 నించి
బహిఃస్ఫోటన దీర్ఘత 64
బహువచనం, ద్వివచనం 127
బాప్, 2, 25, 90, 199
బెన్‌ఫే, 3
బెర్తలాట్, 25
బ్రగ్‌మన్ 5
బ్రోకా 11
భావం 12, 71; సంకేతితం 73, 112, 124 నుంచి
భాష ఒక సామాజిక సంస్థ 10, 16
భాషకి ధ్వననానికి సంబంధంలేదు 18 నుంచి
భాషణం ఒక వైయక్తిక చర్య 14;
భాషణం భాషనుంచి భేదిస్తుంది, చూ. భాష; భాషణఅస్తిత్వ విధానం 20; భాషను పరిణమింప చేసేది భాషణమే, 19, 107, 156 లో అధోజ్ఞాపిక, 182
భాషణం, భాష 83;
భాషణం విజాతీయమైనది 10; వాగ్వ్యవహారం ఒక సహజశక్తి 10 నుంచి, భాషణం ఉచ్చరింపబడుతుంది 10–11;
భాషణ వలయం 11 నుంచి
భాషమీద కాలప్రభావం 80, 84, 213 నుంచి
భాషల భౌగోళిక వ్యాప్తి, 21; చూ. భౌగోళిక భాషాశాస్త్రం
భాషలో మార్పులు, భాషణంలోనించి ప్రారంభమయితాయి 18, 107;
భాషలో మార్పులు ఎప్పుడూ పాక్షికం 92
భాషాంశాల పరిమితీకరణ, 114 నుంచి;
వర్ణాల పరిమితీకరణ, 40.
భాషా కుటుంబం, రక్త సంబంధిత, 241.
భాషా కుటుంబాలు, 6, 208 నుంచి;
ఇండోయూరోపియన్ భాషా కుటుంబం 3, 221 నుంచి, 227 నుంచి; బంటో కుటుంబం 208; ఫిన్నోయుగ్రియన్, 208; భాషా కుటుంబాలకి శాశ్వత లక్షణాలు ఉండవు 247 నుంచి; యురల్ అట్లాంటిక్ కుటుంబం, 249.
భాషా క్రమవికాసం, 9;
భాషాశాస్త్రం, భాషణ నించే ప్రారంభమవుతుంది, 18, 107; వ్యాకరణాత్మక విషయ క్రమవికాసం, 155; చూ. ధ్వన్యాత్మక పరిణామాలు.
భాషాపట చిత్రం, 219.
భాషా పునర్నిర్మాణాలు, 236 నుంచి.
భాషా ప్రమాణం, 112 నుంచి.
భాషా భాగాలు, 119, 151.
భాషా యాథార్థ్యాలలో నియమాలు, 9;
భాష సామాజికమూ, సజాతీయము, అయినటువంటిది, 15 నుంచి; భాష, భాషణతో భేదిస్తుంది, 14 నుంచి, 18 నుంచి, 83, 179; భాష, నామకరణం చేసే వ్యవస్థకాదు, 16-17; 70; భాష, భాషణ పరస్పర ఆధారితాలు 19; భాష ఎట్లా ఉంటుంది? 19; భాష రూపమే కాని పదార్థం కాదు, 123, 133; భాషలు, మాండలికాలు, 220–222.
భాషా రీతి, 139 నించి, 179
భాషారూపం, సామాజిక గణ మనస్సు, 246 నుంచి; భాషా రూపాలు, భాషా కుటుంబాలు, 248 నుంచి.
భాషారూపాలు, పరిరక్షితాలు, 187.
భాషా విభిన్నత, 207 నుంచి;
సంబంధి భాషలలో విభేదాలు, 209, 213;
నిరపేక్షమైన విభిన్నత, 209.
భాషా విషయక మూర్త వస్తువులు 112నుంచి;
అమూర్త భావాలు, 150 నుంచి; భాషా వ్యవస్థ 9, 23 నుంచి, 78 నుంచి

భాషాశక్తి 9 నుంచి
భాషాశాస్త్రం, ధ్వని ధర్మశాస్త్రం 7
భాషాశాస్త్రం, సంకేత శాస్త్రంలో భాగం. 16; బాహ్య, అంతర భాషాశాస్త్రం 20 నుంచి; ఏకకాలిక లేదా స్థితిశీల భాషాశాస్త్రం 88, 108 నించి; చారిత్రక, భిన్నకాలిక లేదా స్థితిశీల భాషాశాస్త్రం 88,153 నించి;భౌగోళిక భాషాశాస్త్రం 207 నించి.
భాషాశాస్త్ర అధస్తరం, ధ్వన్యాత్మక పరిణామాలు, 164.
భాషాశాస్త్ర చరిత్ర 1 నుంచి, 89 నుంచి; రాజకీయ చరిత్రకి ధ్వన్యాత్మక మార్పులకి మధ్యగల సంబంధాలు 163.
భాషాశాస్త్ర పరిభాష సరిగాలేదు, 6 లో అధోజ్ఞాపిక. వర్ణ నిర్మాణ పరిభాష అనిర్దిష్టంగా ఉంది 46.
భాషాశాస్త్ర సూత్రాలు 99 నించి; ఏకకాలిక సూత్రాలు సార్వత్రికమే కాని విధ్యాత్మకం కాదు 101 నుంచి; భిన్నకాలిక సూత్రాలు విధ్యాత్మకమేకాని సార్వత్రికంకాదు 103; ధ్వన్యాత్మక సూత్రాలు 102 నుంచి; అయథార్థ్యాలైన ధ్వన్యాత్మక సూత్రాలు 159 నించి; పర్యాయరూపతా సూత్రాలు 172;
భాషాశాస్త్రీయ విలువ 121 నుంచి ; సాంకేతిక దృక్పథంలో భాషాశాస్త్రీయ మూల్యం 124 నుంచి; భాషాశాస్త్రీయ మూల్యం సంకేతనం నుంచి భేదిస్తుంది; భౌతిక దృక్పథంలో భాషా శాస్త్రీయ మూల్యం 129.
భాషాసంకేతం, దాని సంఘటన 71 నుంచి దాని అవికారిత 76 నుంచి; దాని పరిణామ శీలత 80 నుంచి; సాకల్యదృష్టిలోసంకేతం 131 నుంచి; అప్రేరితాలైన సాపేక్షకంగా ప్రేరితం అయిన భాషా సంకేతాలు 143 నుంచి; శూన్య సంకేతం 94, 201, 202
భాషా సంబంధి ద్వైవిధీభావాలు 9
భాషా స్థితి యొక్క సంతత కాకతాళీయ స్వభావం 92,
భిన్నకాలిక 88 ; చూ. భిన్నకాలిక భాషాశాస్త్రం
భౌగోళిక భేదాలు, భాషా విభేదాలు 225 నుంచి.
భ్రామక వ్యుత్పత్తి 188 నుంచి.
మహాప్రాణులైన h వర్ణాలు 52.
మాండలిక ఆదాన రూపాలు 170.
మాండలిక పరిమితి 217 నుంచి.
మానవ శాస్త్రం, భాషాశాస్త్రం 7.
మానవ సంస్కృతి శాస్త్రం, భాషాశాస్త్రం 7, 20, 241.
మారిస్ 17 లో అధోజ్ఞాపిక.
మిల్లర్ డెట్ 219 లో అధోజ్ఞాపిక.
మిల్లెట్ 100 లో అధోజ్ఞాపిక.
ముఖ యంత్రం 43 నుంచి.
మూల ఇండోయూరోపియన్ 246 నుంచి.
మూల ఇండోయూరోపియన్ భాషలో ఉపసర్గలు లేవు 195.
మూల ఇండోయూరోపియన్ భాషలో నుడికారాలను ప్రయోగించలేదు 195.
మూల ఇండోయూరోపియన్ భాషలో సంబంధసూచక పదాలు 244 నించి.
మూలర్ 3.
యాదృచ్ఛికతా పరిమితీకరణం భాషాధ్యయనానికి ప్రాతిపదిక, 145 నుంచి.
రాజకీయ ఆర్థికశాస్త్రం 86.
రాజకీయ స్థిరత, ధ్వన్యాత్మక పరిణామాలు, 164 నుంచి.
రిచ్చల్ 2.
రూడెట్ 43 లో అధోజ్ఞాపిక.
రేఫీకరణం 159, 160.
లంబిక 44 నుంచి.
లార్చ్ 105 లో అధోజ్ఞాపిక.

లిథుయేనియన్ 24, 234.
లెస్కిన్ 5.
లేఖనం, ఉచ్చారణ 30 నించి ;
ఉచ్చారణని చరిత్ర నిర్ణయిస్తుంది 32 ; లేఖనం వలన తప్పుగా ఉచ్చారణ చేయటం సంభవిస్తుంది 32 నుంచి ; ఉచ్చారణలో సాపేక్షస్వేచ్ఛ 130.
లేఖనం, భాష 15;
లేఖన అధ్యయన ఆవశ్యకత 24 ; లేఖనం, భాషనుంచి భేదిస్తుంది 24 ; లేఖనం భాషా సుస్థిరతకి అవసరం కాదు 24; లేఖనం సారస్వత భాష 26; భాషకంటె లేఖనం అరుదుగా మారుతుంది 28; వ్యుత్పత్తిశాస్త్ర విధేయ లేఖనం 29; లేఖనం వలన ఉత్పన్నమయ్యే సమస్యలు 30; వర్ణానుసారి లేఖనం 35 నుంచి; లేఖనం వివరణ 35 నుంచి; అంతస్స్ఫోటన బహిస్స్ఫోటనలను గ్రంథస్థం చేయటం 55 నించి, 64 నించి; లేఖన వ్యవస్థను భాషా వ్యవస్థతో పోల్చటం, 130 నుంచి.
లేఖన వ్యవస్థలు 26 నుంచి; భావలిపి (చైనీస్), ధ్వని విధేయ లిపి 26; అక్షరాత్మక లిపి (సైప్రియట్లు) 26, 41, 53; హల్లుల లిపి (సెమైట్) 42.
లేఖన శాస్త్రం 26 నించి చూ. లేఖనం, అక్షర క్రమం
వక్తల సమూజం 85:
వచోఘాతం 10 నుంచి
వర్ణనిర్మాణ జాతులు 40 నించి, 54; వర్ణ నిర్మాణ జాతులు అమూర్తాలు 57 నుంచి
వర్ణనిర్మాణ శాస్త్రం 33-69;
ధ్వని ధర్మశాస్త్రమని తప్పుగా పిలవడం 34 నుంచి: వర్ణనిర్మాణ శాస్త్రం భాషణలో భాగం 34; సంయోజనాత్మక వర్ణనిర్మాణ శాస్త్రం 55 నుంచి;
వర్ణమాల, 29; ఎరువుతెచ్చుకొన్న వర్ణమాల 29; గ్రీకు వర్ణమాల 28, 41;
వలస (మార్పులు) 221 నుంచి; వలస సిద్ధాంతం 227 నుంచి
వాక్యం, 136;
వాక్యం ఒక ప్రమాణం 116; వాక్య సమానాలు 140.
వాక్య నిర్మాణం 147 నుంచి.
వాతావరణం, భాషా పరిణామాలు 161 నుంచి, 215.
వికరణం లేదా ధాత్వంశం 201 నుంచి.
విట్నే, 5, 10, 82.
విన్యాస క్రమాంశ నిర్వచనం 134 నుంచి.
విన్యాస క్రమాత్మక, సాహచర్యాత్మక ఘనత్వాలు 139 నుంచి, 145.
విన్యాస క్రమాత్మక, సాహచర్యాత్మక సంబంధాలు 134 నుంచి;
వాటి అన్యోన్యాశ్రయణ బంధం 140 నుంచి ; వర్ణాలను నిర్ణయించటంలో వాటి పాత్ర 142 నుంచి; విన్యాస క్రమాత్మక, సాహచర్యాత్మక సంబంధాలు, వ్యాకరణ విభాగాలకి ప్రాతిపదికలు 149 నుంచి.
విభక్తి 200 ;
శూన్యవిభక్తి 201.
విలువలు సృష్టించడంలో విభేదాల పాత్ర 124 నుంచి, 129 నుంచి ;
భాషలో విభేదాలు మాత్రమే ఉన్నాయి, 131.
వివరం, ఆస్య, 43;
నాసా, 43.
వివరం, ధ్వనుల వర్గీకరణానికి ఆధారం 47 నుంచి; సంవృత, వివృత ధ్వనులు 55.
వివృత ధ్వనులు 55.
విశ్లేషణ, అభివ్యక్త 198 నుంచి;
కర్తృబోధక 198 నుంచి ; ఉపఅంశాల నిర్వచన 200 నుంచి.
వెంకర్, 219.
వెర్నల్ పద్ధతి 159 నుంచి.
వైగండ్ 219 లో అధోజ్ఞాపిక.

వ్యవహర్తృ సమాజం, 85.

వ్యాకరణ నిర్వచనం, 147;
సాంప్రదాయిక లేదా ప్రాచీన వ్యాకరణం 1, 90; వ్యాకరణం అధికారికమైనది, స్థితి శీలమైనది 1, 90; చారిత్రక వ్యాకరణం 147, 155, 156లో అధోజ్ఞాపిక.

వ్యాకరణ యాథార్థ్యాలు 133 నుంచి.

వ్యుత్పత్తి శాస్త్రం, లిపి 29, 32;
వ్యుత్పత్తిశాస్త్ర అనిశ్చయత 243 నుంచి; నిర్వచనం 188.

శత్రర్థకం 105

శబ్దాంశం, ధ్వన్యాత్మక పరిణామాలు 102-103

శబ్దార్థశాస్త్రం 16లో అధోజ్ఞాపిక

శబ్దార్థశాస్త్రం వ్యాకరణంలో ఒక భాగం 148

శబ్దాల ఉపప్రమాణాలు 115, 139 నుంచి, 141, 200 నుంచి

శబ్దాలు, అంశాలు పోల్చటం 115 నుంచి, 124 నుంచి.

ష్మిట్, 219, 227, 243.

సంకీర్ణ ప్రమాణాలు 115 నుంచి, 135 నుంచి;
ప్రమాణాలనునిర్వచించటంలో సమస్యలు 118 నుంచి; అంశాల విభేదనాత్మకలక్షణం 132 నుంచి; అంశాలు, వ్యాకరణ యాథార్థ్యాలు 133, 195; భిన్నకాలిక అంశం 194, 196

సంకేతం, యాదృచ్ఛిక స్వభావం, నిర్వచనం, 73 నుంచి;
మరియు భాషా అవికారిత 78 నుంచి; మరియు మార్పు 80 నుంచి; నిరపేక్ష సాపేక్ష యాదృచ్ఛికతలు 143 నుంచి; మరియు ధ్వన్యాత్మక పరిణామం 165, 175; మరియు సామ్యం 180.

సంకేతకం నిర్వచనం 73;
సంకేతకం రేఖీయ స్వభావం 75, 134; సంకేతకం సంకేతితం ద్వారానే అస్తిత్వం కలిగిఉంటుంది. అదేవిధంగా సంకేతితం కూడా సంకేతకం మీద ఆధారపడి ఉంటుంది 112 నుంచి.

సంకేతనం 124 నుంచి.

సంకేత పరిణామశీలత 80 నుంచి.

సంకేతపు మార్పు 80;

భాషా సంబంధమార్పు పాక్షికం 91, 92, 95.

సంకేతశాస్త్ర నిర్వచనం 16;
యాదృచ్ఛికమైన భాషా సంకేతాలమీద ఆధారపడి ఉన్నది 73 నుంచి.

సంకేతావికారిత 76 నుంచి

సంకేతితం 73, 112 నుంచి; చూ. సంకేతకం.

సంకేతిత, సంకేతకాల మధ్య ఉండే సంబంధంలో పరివృత్తి 81;

సంధిస్వరం, అంతః స్ఫోటిత సహలగ్నం 66.

సంయోజనం 191;
మూడు దశలు 192; సంయోజనం, సామ్యం 192 నుంచి; సంయోజనం ఎల్లప్పుడూ మొదటనే సంభవిస్తుంది, 193 అధోజ్ఞాపిక.

సభ్యతా సూత్రాలు 74.

సమన్వయకారి శక్తి 13.

సమాజశాస్త్రం, భాషాశాస్త్రం 7

సమాన విస్పందనాలు, ధ్వని శృంఖలు 40.

సమాసాలు, సామ్యంయొక్క ఉత్పాదకాలు193;
జర్మను సమాసాలు 155 నుంచి; ప్రాచీన ఇండోయూరోపియను సమాసాలు 194. అధోజ్ఞాపిక, 246 నుంచి.

సహజ మాండలికాలు ఉండవు 218; మాండలికాలకి భాషకు మధ్యగల భేదం 220 నుంచి; మాండలికాలు, సాహిత్యభాష 21, 212.

సాంస్కృతికేకత్వం 241 నుంచి.

సామాజిక మనస్తత్వ శాస్త్రం, భాషాశాస్త్రం 7, 16.

సామ్యం 175, 187;

దాని ప్రాముఖ్యం 184; సామ్యం ధ్వని పరివర్తనాఫలితాన్ని సమీకృతం చేస్తుంది 176; అనుపాతంగా సామ్యం 176, 179, 181; సామ్యమూ నిష్పాదక మూలకాలు 176, 184; సామ్యానికి సంబంధించిన దోషాలు 176 నుంచి; సామ్యం మార్పడం కాదు సృజించడం 177 నుంచి; దానిపద్ధతి 177; సామ్యం వ్యాకరణాత్మకం 179; సామ్యం భాషణలో జనిస్తుంది 179, 182; సామ్యానికి రెండు సిద్ధాంతాలు 180 నుంచి; సామ్యం పరిణామంలో శక్తిగా 184, 186 నుంచి; వివరణలో మార్పులు సూచిస్తుంది 183 నుంచి; భాషా సంప్రదాయాలని సంరక్షించేశక్తిగా 188 నుంచి; భ్రామక వ్యుత్పత్తితో భేదించేదిగా 188 నుంచి; సంయోజనంతో భేదించేదిగా 192 నుంచి.

సార్వకాలిక దృక్పథం 104 నుంచి.

సాహచర్య శక్తి 13.

సేవార్స్ 5, 43 లో అధొజ్ఞాపిక, 63,66,67.

స్పర్శాలు 47 నుంచి.

స్వరశిఖరి 61.

స్వరితం 93 ;
అక్షరీయ స్వరం 63.

స్థిరరూపం లేని ఆలోచన 122.

స్లేషర్ 3, 4, 250.

హల్లు 50, 62 నుంచి ;
మధ్య హల్లులు 37.

హల్విప్రక్రియ 25, 158, 224.

హెర్మన్‌హిర్ట్ 243.